# శ్రీనాథ యుగంలోని కథాకావ్యాలు:
# జాతి వార్తా చమత్కారాలు

పరిశోధన

ఇనగంటి భాగ్యరేఖ

పర్యవేక్షణ

పేరిమి రామనరసింహం

తెలుగులో పిఎచ్. డి. పట్టం కొరకు
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారికి సమర్పించిన
సిద్ధాంత గ్రంథం

ఫిబ్రవరి 1998

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD 500 046

Date: 13th February 1998

# DECLARATION

This is to certify that I, *INAGANTI BHAGYA REKHA,* have carried out the research work embodied in the present thesis entitled *śrīnātha yugamlōni kathā kāvyālu : jāti vārthā camatkārālu,* for the full period prescribed under Ph.D. Ordinance of the University.

I declare to the best of my knowledge that no part of the thesis was earlier submitted for the award of research degree of any university.

I Bhagya Rekha
INAGANTI BHAGYA REKHA
Regn. No. 92 HTPHO2

13/2/98
P. RAMANARASIMHAM
Research Supervisor

R. Seetharam 16/2
Head,
Department of Telugu
University of Hyderabad

Dr R. SR[illegible]
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

K K Ranganathan 18/2/98
Dean, School of Humanities
University of Hyderabad

DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad.
Hyderabad-500 134

# కృతజ్ఞతలు

ఈ నా పరిశోధనలో ఆద్యంతాలు సహాయ సహకారాలు అందించిన నా గురుదేవులు డాక్టర్ పరిమి రామనరసింహం గారికి, నా చదువు సవ్యంగా సాగటానికి ప్రధాన కారకులైన శ్రీమతి పరిమి లీలా కుమారి మేడమ్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధనాంశం ఎంపికలో సాయపడిన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, నా పరిశోధనలో సహకారం అందించిన పెద్దలు శ్రీనివాస శర్మ (R.A. సంస్కృత అకాడమి), శ్రీ రామశాస్త్రి A.P. Govt OML & RI), శ్రీ D.K. శ్రీనివాసాచారి (రీసర్చ్ ఆఫీసర్ AP Govt OML&RI) Prof నేతి అనంత రామ శాస్త్రి (నాగార్జునా యూనివర్సిటీ) Prof బేతవోలు రామబ్రహ్మం గారు (పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం), డాక్టర్ G.S. భాస్కర రావు (లెక్చరర్, తెలుగు యూనివర్సిటి) డాక్టర టి. గౌరీశంకర (తెలుగు యూనివర్సిటీ) Prof చల్లా రాధా కృష్ణ శర్మ గారు, డాక్టర్ పొన్నెకంటి హనుమంత రావు (Rtd Principal గుంటూరు) డాక్టర్ పసుపులేటి విజయ కుమార్ (లెక్చరర్ బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్), శ్రీ అన్నం వెంకట రాఘవయ్య (లెక్చరర్ బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్) శ్రీ ప్రేమకుమార్ (సారస్వత పరిషత్తు లైబ్రరీ) వారికి,

నా చదువుకు సాయం చేసిన శ్రీ K. నాగయ్య శెట్టి, శ్రీమతి K. నాగరత్నమ్మ (రత్న ఎడ్యుకేషనల్ అకాడమి), డాక్టర్ తిప్పేని సుధ గారు, శ్రీ పసుపులేటి నాగరాజు గారు, శ్రీమతి శారద, బొమ్మిశెట్టి యం.బాలా

పుష్పలత నా సోదరి శ్రీమతి S. కనక దుర్గ, అరుణకుమారి దాస్యన్ గారికి,

నా పరిశోధనకు అవకాశం కల్పించిన సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు డిపార్టుమెంటు వారికి, శ్రీ రవ్వా శ్రీహరి గారికి, రాజు గారికి, మదిగొండ వీరభద్రయ్య గారికి, శ్రీమతి శరత్‌జ్యోత్స్న గారికి,

నా సోదరుడు మధు గారికి (సెంట్రల్ యూనివర్సిటీ) శ్రీ అనిల్, శ్రీ ప్రసాద్, శ్రీ పరమేశ్వర్, శ్రీ భవానీ శంకర్, అయూబ్, మూర్తి గార్లకు,

వేటపాలెం సారస్వత నికేతన్ గ్రంథాలయం, తెలుగు అకాడమి, సంస్కృత అకాడమీ, నాగార్జునా విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఆంధ్ర సారస్వత పరిషత్ గ్రంథాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లైబ్రరీ, సిటీ సెంట్రల్ లైబ్రరీ హైదరాబాద్, A.P. Govt OML & RI గ్రంథాలయం హైదరాబాదు వారికి,

నా చదువు కొనసాగింపుకు కారణమైన మా అమ్మకు

ఈ రీసర్చి విషయంలో సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన నాగభూషణం, K. బాలకృష్ణ, B. బాలయ్య, కాలచలము శ్రీనివాస్, S. ఉదయ్‌శంకర్ గార్లకు నా కృతజ్ఞతాంజలి.

# విషయసూచిక


## 1. పరిచయం 1-34

1.1. అధ్యయన విషయం పరిధి 1

1.2. శ్రీనాథయుగపు కథాకావ్యాలలోని ఇతివృత్తం 7

1.2.1. విక్రమార్క చరిత్రము .. .. .. 7
1.2.2. భోజరాజీయము .. .. .. 10
1.2.3. సింహాసన ద్వాత్రింశిక .. .. .. 17
1.2.4 పంచతంత్రము .. .. .. 21
1.2.5. షోడశ కుమార చరిత్రము .. .. .. 24
1.2.6 సకలనీతి కథానిధానము .. .. .. 27

## 2. కథాకావ్యాలు 35-66

2.1. కథాకావ్యాల పుట్టుపూర్వోత్తరాలు 36

2.1.1. సంస్కృత వాఙ్మయంలో కథాకావ్యోద్భవక్రమం. 36
2.1.2. వైదిక వాఙ్మయంలో కథారచన - సంవిధానం 37
2.1.3. వేదకావ్యం - శ్రుతిప్రసిద్ధి .. .. .. 38
2.1.4 లౌకిక వాఙ్మయంలో కథాభ్యుదయం .. .. 40
2.1.5 సంస్కృత కథాకావ్య పరిచయం .. .. 47

2.2. తెలుగులో కథాకావ్య ప్రక్రియ 55

2.2.1. తెలుగులో కథాకావ్యాలు .. .. .. 57
2.2.2 తెలుగులో కథాకావ్యాలు 15వ శతాబ్దిలోనే ఎక్కువగా రావటానికి కారణాలు .. .. .. 60

2.3. కథాకావ్యం - ఇతర ప్రక్రియలు 63

2.4. కథాకావ్య లక్షణాలు 66

## 3. జాతి వార్తా చమత్కారాలు: సిద్ధాంత చర్చ 67-124


| | | |
|---|---|---|
| 3.1. | తెలుగు కావ్యావతారికలలో జాతి వార్తా చమత్కారాల ప్రస్తావన | 69 |
| 3.2. | జాతి : సిద్ధాంత చర్చ | 75 |
| 3.2.1. | జాతి : శబ్ద వ్యుత్పత్తి | 75 |
| 3.2.2. | జాతి శబ్దాన్ని లాక్షణికులు ప్రయోగించిన తీరు - విమర్శకులు వివరించిన వైనం | 78 |
| 3.3. | వార్త : సిద్ధాంత చర్చ | 91 |
| 3.3.1. | వార్త శబ్ద వ్యుత్పత్తి | 91 |
| 3.3.2. | వార్తకు ఆయా విమర్శకులిచ్చిన అర్థాలు, వివరణాలు | 102 |
| 3.3.3. | జాతి వార్తల మధ్యగల భేదం | 107 |
| 3.4 | చమత్కారం : సిద్ధాంత చర్చ | 111 |
| 3.4.1. | తెలుగు కావ్యావతారికలలో చమత్కార ప్రసక్తి | 118 |


## 4. శ్రీనాథ యుగపు కథా కావ్యాలలో జాతి 125-209


| | | |
|---|---|---|
| 4.1. | విక్రమార్క చరిత్రములో జాతి వర్ణన | 125 |
| 4.2. | భోజ రాజీయములో జాతి వర్ణన | 153 |
| 4.3. | సింహాసన ద్వాత్రింశికలో జాతి వర్ణన | 166 |
| 4.4. | పంచతంత్రములో జాతి వర్ణన | 186 |
| 4.5. | షోడశ కుమార చరిత్రములో జాతి వర్ణన | 196 |

4.6. సకల నీతి కథా నిధానములో జాతి వర్ణన 200


## 5. శ్రీనాథ యుగపు కథా కావ్యాలలో వార్త 210-299


5.1. విక్రమార్క చరిత్రములో వార్తా చిత్రణ 210

5.2. భోజరాజీయములో వార్తా చిత్రణ 228

5.3. సింహాసన ద్వాత్రింశికలో వార్తా చిత్రణ 244

5.4 పంచతంత్రములో వార్తా చిత్రణ 277

5.5. షోడశకుమార చరిత్రములో వార్తా చిత్రణ 283

5.6. సకల నీతి కథా నిధానములో వార్తా చిత్రణ 286


## 6. శ్రీనాథ యుగపు కథా కావ్యాలలో చమత్కారం 300-431


6.1. విక్రమార్క చరిత్రములో చమత్కారం 300

6.2. భోజరాజీయములో చమత్కారం 330

6.3. సింహాసన ద్వాత్రింశికలో చమత్కారం 359

6.4. పంచతంత్రములో చమత్కారం 397

6.5. షోడశ కుమార చరిత్రములో చమత్కారం 413

6.6. సకలనీతి కథానిధానములో చమత్కారం 423


## 7. ముగింపు 432-434

## ఉపయుక్త గ్రంథసూచి 435-439

# 1.0. పరిచయం

## 1.1. అధ్యయన విషయం - పరిధి

"కావ్యం యశసే అర్థకృతే, వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే"

మమ్మటుడు.

కావ్యం యశస్సును కలిగించటంతోపాటు వ్యవహార దక్షతను అందిస్తుంది. అర్థకృతం, శివేతరక్షతి, సద్యః పరనిర్వృతి కలిగించి కాంతలాగ ఉపదేశం చేస్తుంది. కావ్యానికి కావలసిన అలంకారిక రస వస్తు సామగ్రినంతా ఎందరోమంది లాక్షణికులు విపులంగా వివరించారు.

"నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిల క్రీడా మధుపాన రతోత్సవైః
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః
మంత్రదూత ప్రయాణాజి నాయకాభ్యుదయైరపి"

(కావ్యాదర్శః 1-16,17)

అన్న అష్టాదశ వర్ణనలు ఉన్నకావ్యం మహాకావ్యమని సంస్కృత లాక్షణికులు పేర్కొన్నారు.

కావ్యం యొక్క విస్తృత స్వరూపమే కథాకావ్యాలు, ప్రబంధాలు మొదలైనవి. కావ్యాంలో ఉండే వర్ణనలు శృంగారాది రసాలు, అలంకారాలు, శైలి, కవి ప్రతిభా పాండిత్యాలు వీటిల్లోనూ ఉంటాయి. రసానంద జనకత అనే కావ్య ప్రయోజనం ఈ కావ్యాల నుంచికూడా సిద్ధిస్తుంది. అటువంటి

కావ్యాలలోని ప్రభేదమే కథాకావ్యాలు.

ఒక కథను గద్యంగానో, పద్యంగానో కూర్చటం వేరు. దానికి కావ్యలక్షణాన్ని సంతరింప చేయటం వేరు. కావ్యమనగానే దానికి వివిధ లక్షణాలుంటాయి. రసం, ఔచిత్యం, వర్ణనలు, సంభాషణా చాతురి, కథాసంవిధానం, పాత్రచిత్రణం మొదలైనవి తగుపాళ్ళలో అమరితే గాని కావ్యం శోభించదు. ప్రధానమైన కథాశరీరానికి కావలసిన వివిధ అంగాలకు హెచ్చుతగ్గులు రాకుండా కావ్య శిల్ప సౌందర్యాన్ని మలుచుకోవటంలోనే కవియొక్క ప్రజ్ఞాపాటవాలు తెలుస్తాయి. శిల్ప సౌందర్యం లేని కావ్యం సర్వాంగ సుందరంగా భాసించదు. కవిత్రయం వారి లాగే కథాకావ్య కర్తలు కావ్యశిల్పం తెలిసినవారు. కాబట్టే కథాకావ్యాలు కావ్యలక్షణాన్ని సంతరించుకొని ఒక ప్రత్యేకతను సంపాదించాయి. కథాకావ్య కర్తలు ఔచిత్య భంగం కాకుండా ఆహ్లాదక వర్ణనలను చేశారు. వీర, అద్భుత, శృంగారాది రసాలను పోషించారు.

కథాకావ్య ప్రక్రియ సాహిత్యంలో చాల విస్తృతమైనది. రెండువేల ఏళ్ళనాడే పైశాచీ ప్రాకృతంలో గుణాఢ్య రచించిన 'బృహత్కథ' వెలసింది. దానిని ఆధారంగా చేసుకొని సోమదేవుని 'కథాసరిత్సాగరం', క్షేమేంద్రుని 'బృహత్కథా మంజరి' రచించబడ్డాయి. సంస్కృతంలో ఉన్న పంచతంత్ర హితోపదేశాలు కూడా కథాప్రధానాలే. విక్రమార్క చరిత్రలోని కథలు, బుద్ధుని జాతక కథలు సుపరిచితాలు. ఈ విధంగా సంస్కృత ప్రాకృత భాషలలో ఈ ప్రక్రియలో ఎన్నో కథాకావ్యాలు వెలువడ్డాయి.

తెలుగులో మొట్టమొదటి పద్యమయ కథాకావ్యం మూలఘటిక కేతన అనువదించిన 'దశకుమార చరిత్రము'. తరువాత చెప్పుకోదగినది

మంచన రచించిన 'కేయూరబాహు చరిత్రము'. సంస్కృతంలో రాజశేఖరుడు రాసిన విద్ధసాలభంజిక అనే నాటకం ఆధారంగా గ్రహించి దానికి కొన్ని స్వకపోల కల్పితమైన నీతికథలను చేర్చి రాసిన గ్రంథమిది. తరువాత పేర్కొనదగినది జక్కన 'విక్రమార్క చరిత్రము'. ఇది సంస్కృతంలో విక్రమార్క చరిత్రకు కేవలానువాదం కాక, కేయూరబాహు చరిత్రవలెనే చాల వరకు స్వతంత్ర కథాకావ్యంగానే చెప్పుకోవచ్చు. సంస్కృత 'విక్రమార్కచరిత్ర'కు అనువాదమని చెప్పదగినది కొఱవి గోపరాజు రచించిన 'సింహాసన ద్వాత్రింశిక'. జక్కనకు ఇంచుమించు సమకాలికునిగా చెప్పదగిన అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయము' చెప్పుకోదగినది. తరువాత చెప్పదగినవి దూబగుంట నారాయణకవి, బైచరాజు వెంకటనాథుల 'పంచతంత్రము'లు. కదిరీపతి 'శుకసప్తతి' అయ్యలరాజు నారాయణకవి 'హంసవింశతి' మొదలైనవి చక్కని కథాకావ్యాలు.

తెలుగులో కథాకావ్య ప్రక్రియ 13వ శతాబ్దిలోనే బయల్దేరింది. తిక్కన ప్రోత్సాహంలోనే కేతన 'దశకుమార చరిత్ర'ను రచించాడు. 13వ శతాబ్దిలోనే కొత్త ప్రక్రియగా తెలుగులో బయల్దేరిన ఈ ప్రక్రియ 14వ శతాబ్దిలో స్తబ్ధంగా ఉండి తిరిగి 15వ శతాబ్దిలో విస్తారంగా ప్రబలింది.

15వ శతాబ్ది శ్రీనాథకవి యుగం. శ్రీనాథుడు అనేక ప్రక్రియలు చేపట్టి యుగకర్త అయినాడు. 'మరుత్తరాట్చరిత్ర', 'శాలివాహన సప్తశతి' అన్న కథాకావ్యాలను[1] రాసి, ఈ ప్రక్రియ విషయంలో కూడా అనుయాయులను

1. ఈ కావ్యాలు అలభ్యాలైనప్పటికి, వాటిపేర్లను బట్టి అవి కథాకావ్యాలనే భావించవచ్చు.

సృష్టించుకున్నాడు. 15వ శతాబ్దిలో వచ్చిన సామాజిక నేపథ్యం, రాజనీతంత్ర కారణాల వల్ల ఎక్కువ కథాకావ్యాలు ఈ కాలంలోనే వచ్చాయి. శ్రీనాథుని తరువాతి కాలంలో 'శుకసప్తతి', 'హంసవింశతి' వంటి కథాకావ్యాలు జాతి వార్తలను పరిపూర్ణంగా సంతరించుకొని వెలుగు చూశాయి. జాతి వార్తా ప్రయోగం శ్రీనాథుని చాటువులలో పుట్టి పెరిగి కథాకావ్యాలకు పట్టుగా నిలిచింది. జాతివార్తా చమత్కార ప్రయోగాన్ని గురించి ఎంతో మంది కవులు తమ కావ్యావతారికలలో పేర్కొన్నారు. గణపవరపు వెంకట కవి తన 'శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసంలో' వీటికి లక్ష్యాలను చూపించాడు. అయితే లక్షణ గ్రంథమేదీ తెలియదు. అలభ్యం. మొత్తం మీద జాతి వార్తా చమత్కార ప్రస్థానమన్నది ఒకటి ఉన్నదని, ఆ ప్రస్థానానికి బలాన్ని చేకూర్చిన ప్రక్రియ కథాకావ్య ప్రక్రియ అని చెప్పవచ్చు.

ప్రాచీన సాహిత్యం మీద మక్కువతో పురాణ, స్వతంత్ర అనువాద కావ్య, కథాకావ్య, వీథి మొదలైన పేరొందిన అనేక ప్రక్రియలు వీర విహారం చేసిన శ్రీనాథయుగం మీద శ్రద్ధవల్ల, తెలుగులో ప్రక్రియా పరమైన విమర్శలు, అనుశీలన అధ్యయనాలకు మరింత అవకాశం లభించేటట్లు చేయాలన్న దృష్ట్యానే 'శ్రీనాథయుగంలో కథాకావ్యాలు - జాతి వార్తా చమత్కారాలు' అన్న అంశాన్ని పరిశీలనకు స్వీకరించాను.

పై అంశాన్ని శ్రీనాథయుగానికే మాత్రమే పరిమితం చేసుకొని ఆ యుగంలో వచ్చిన ఆరు కథాకావ్యాలనూ పరిశోధనకు ఎన్నుకొన్నాను. అవి

1. విక్రమార్క చరిత్రము : జక్కన.
2. భోజరాజీయము : అనంతామాత్యుడు.

3. సింహాసన ద్వాత్రింశిక : కొరవి గోపరాజు.

4. పంచతంత్రము : దూబగుంట నారాయణకవి.

5. షోడశ కుమార చరిత్రము : వెన్నెలకంటి అన్నయ

6. సకలనీతి కథానిధానము : కూచిరాజు ఎర్రయ్య

వీటిలో విక్రమార్క చరిత్రకు సంస్కృతంలోని విక్రమార్క చరిత్ర పేరుకు మాత్రమే మూలం. ఇది దానికి అనువాదం కాదు. వల్లా దుర్గయ్యగారి మాటల్లో, "నేను చూచినంత వరకు సంస్కృత విక్రమార్క చరిత్రము నందలి కథలు స్వల్పముగ జక్కన విక్రమార్క చరిత్రము నందును గోచరించినను ఇందలి మెక్కు కథలందు లేవు. అందలి కథలనేకము లిందగుపడవు. తెలుగు విక్రమార్క చరిత్రము నందలి కొన్ని కథలకు మూలము లనదగిన కొన్ని కథలు బృహత్కథ యందును దాని సంస్కృతాంధ్రానువాదములగు 'కథాసరిత్సాగర' సంగ్రహము లందును గోచరించును. ఆంధ్రదేశము నందుఁ దన కాలమునఁ బ్రజలలో ప్రచారము నందున్న విక్రమార్కుని కథలను గూడ జక్కన తన కావ్యమునందుఁ జేర్చియుండునని యూహింపఁబడుచున్నది" (దుర్గయ్య 1968 : 14).

'భోజరాజీయము' పూర్తిగా స్వతంత్ర కథాకావ్యం. తెలుగు జాతీయాలు, పలుకుబళ్ళు కలిగి సూత్రకథా నిర్మాణాలోనూ, కథాను సంధాన విషయంలోను నూటికి నూరుపాళ్లు స్వతంత్ర పద్ధతిలో నడచిన కథాకావ్యమిది.

'సింహాసన ద్వాత్రింశిక' సంస్కృత విక్రమార్క చరిత్రకు యథానువాదం. ఒకటి రెండు చోట్ల మూలంలో లేని కథలను చేర్చి రచించాడు గోపరాజు.

'పంచతంత్రం' సంస్కృత పంచతంత్రానువాదం. అయితే పూర్తిగా అనుసరణ కావ్యం కాదిది.

'షోడశ కుమార చరిత్ర'కు ఇతమిత్థమైన మూలం లేదు. దీనికి అనువాదం, అనుసరణం కాదీకావ్యం. ప్రధానకథ ఎందులోనూ కావ్యానికి శీర్షిక ఉంచటంలోను 'దశకుమార చరిత్ర'కు అనుసరణ అనిపిస్తున్నది. దీనిలో కూడ పురవర్ణనాదులు అన్నీ ఉన్నాయి.

'సకలనీతి కథానిధానం'లో 'బృహత్కథ', 'దశకుమార చరిత్ర', 'కాదంబరి', 'పంచతంత్రం' మొదలైన వాటిలోని కథలేకాక కలియుగ రాజుల చరిత్రలు కూడ కొన్ని వర్ణించబడ్డాయి. అనుప్రసక్తాలుగా చిన్నచిన్న నీతికథలేకాక, బేతాళ కథలు కూడ చేర్చబడినాయి. ఎక్కడెక్కడివో నీతి శ్లోకాలకు అనువాద నీతిపద్యాలు కోకొల్లలుగా ఉన్నాయి.

పరిశోధనకు ఎంచుకున్న ఆరు కథాకావ్యాలలోని కథలను రేఖామాత్రంగా ఈ తర్వాతి పరిచ్ఛేదంలో ప్రదర్శించటం జరుగుతుంది.

## 1.2. శ్రీనాథ యుగపు కథాకావ్యాలలోని ఇతివృత్తం.

### 1.2.1. విక్రమార్క చరిత్రము.

తెలుగులో 'దశకుమారచరిత్ర', 'కేయూరబాహుచరిత్ర'ల తరువాత చెప్పుకోదగిన కథాకావ్యం విక్రమార్క చరిత్ర. ఇది పై రెండిటికన్నా భిన్నమైన కథాకావ్యం. సంస్కృతంలో విక్రమార్క చరిత్ర, బేతాళ పంచవింశతి మొదలైన పద్య కావ్యాలలోని కథలను కొన్నింటిని, కథాసరిత్సాగరంలోని కథలను కొన్నింటిని తీసుకొని తెలుగులో జక్కన కథాకావ్యంగా తీర్చిదిద్దాడు. ఈ కావ్యం పూర్తి స్వతంత్ర కథాకావ్యం కాదు. సంస్కృత 'విక్రమార్క చరిత్ర'కు అనుసరణం. కేవల అనువాద గ్రంథం కాదు.

ఈ కావ్యంలో మొత్తం 8 ఆశ్వాసాలు, 1528 గద్య పద్యాలు ఉన్నాయి.

ప్రథమాశ్వాసంలోని కథాంశం:

భర్తృహరి, కథానాయకుడైన విక్రమార్కుడు, భట్టి వరరుచుల జన్మవృత్తాంతాలు ఉన్నాయి.

ద్వితీయాశ్వాసంలోని కథాంశాలు:

1. విక్రమార్కుని దిగ్విజయ యాత్ర, వింధ్యవాసినిని దర్శించి, ఆ బిలయ బహిఃప్రదేశంలో వాలి సుగ్రీవులనే రాక్షసులను వంచించి దివ్యమహిమలు గల యోగదండం, పాదుకలు, రత్నపాత్ర మొదలైన వస్తువులను గ్రహించటం.

2. విక్రమార్కుడు యోగదండం ప్రభావంతో మేరుపర్వతం వద్ద చంద్రగిరి అనే నగరాన్ని నిర్మించి పరిపాలించటం.

3. పాదుకల సహాయంతో బ్రహ్మ సభకు వెళ్ళి, అతనిని మెప్పించి

బ్రహ్మాస్త్రాన్ని సంపాదించటం.

4. ఉజ్జయిని లోని కాళికాలయానికి వెళ్ళి, అక్కడి కాలను పైన వ్రేలాడ గట్టిన ఉట్టి చేరులను ఒక్క వేటులో తెగవేసి, కాళికా దేవిని మెప్పించి, భట్టితో కలసి వెయ్యేళ్ళు ఉజ్జయిని రాజ్యాన్ని పరిపాలించేటట్లు వరాన్ని, విక్రమార్క సాహసాంకుడనే బిరుదును పొంది, ఉజ్జయినికి రాజు కావటం.

5. ఇంద్రుని ఆహ్వానంలో స్వర్గానికి వెళ్ళి, రంభా, ఊర్వశుల నాట్యాన్ని గురించి సరైన తీర్పు చెప్పి ద్వాత్రింశత్సాల భంజికలు గల దివ్య సింహాసనాన్ని బహుమతిగా పొంది దానినధిష్ఠించి రాజ్యపాలన చేయటం.

6. కనకస్తంభాన్ని ఎక్కి సూర్యమండలానికి వెళ్ళి, సూర్యుని నుంచి బంగారాన్ని ఇచ్చే రత్న కుండలాలను పొంది, వాటిని ఒక అర్థికి దానమివ్వటం.

7. మాయా వరాహాన్ని వెంబడించి, పాతాళ బిలంలోనికి ప్రవేశించి బలిచక్రవర్తి వలన రసాయనాలు కానుకగా పొంది, వాటిని ఒక విప్రునికి కానుకగా ఇవ్వటం.

8. మధురకు వెళ్ళి రాక్షసునితో పోరాడి, కమలావతి అనే అప్సరసను రక్షించి, ఆమెనుండి దివ్యమణిని గ్రహించి, దానిని పురందరుడనే వైశ్య కుమారునికి ఇవ్వటం.

తృతీయాశ్వాసంలోని కథాంశాలు.

1. భార్యా మోహితుడైన భర్తృహరి వైరాగ్యంతో తపస్సుకు బయలు దేరటం.

2. భర్తృహరి విక్రమార్కునకు చెప్పిన, బహుశ్రుతుడను మంత్రి నందభూపతిని బ్రహ్మహత్యా దోషంనుండి కాపాడటం.

చతుర్థాశ్వాసంలోని కథాంశాలు

1. నారద మహాముని ఆదేశంతో విక్రమార్కుడు సిద్ధపురరాజును యుద్ధంలో ఓడించి, విదర్భరాకుమారి అనంగవతిని వివాహమాడటం.

పంచమాశ్వాసంలోని కథాంశాలు.

1. విక్రమార్కుడు చిత్రకూటాద్రికి వెళ్ళి కాళికాదేవిని మెప్పించి మౌనవ్రతుడైన మునికి వరాలను ఇప్పించటం.

2. విక్రమార్కుడు అశ్వమేధ యాగం చేయటం, సముద్రుడు కానుకగా పంపిన నాలుగు దివ్యరత్నాలను విప్రునకు ఇవ్వటం.

3. విక్రమార్కుని ఔదార్య గుణానికి సంబంధించిన కథ

4. నరమోహిని అనే వారకాంతను రాక్షసుని బారి నుండి రక్షించి, ఆమెను కమలాకరునకు ఇచ్చి వివాహం చేయటం.

షష్ఠాశ్వాసంలోని కథాంశాలు

1. మౌనవ్రతయగు కళావతి అను పాంచాల రాజపుత్రిక వృత్తాంతం.

2. కళావతికి మౌనభంగం కలిగించటానికి విక్రమార్కుడు దీపకంబం చేత రాగమంజరి సింహళ రాకుమారుల కథ చెప్పించటం.

సప్తమాశ్వాసంలోని కథాంశాలు

1. కళావతి మౌనాన్ని రెండవసారి భంగం చేయటానికి విక్రమార్కుడు కర్పూర కరండం చేత చెప్పించిన రాజశేఖరుడనే రాజకుమారుని కథ

2. పై కథలకు అనుబంధంగా కీరశారికల వివాదంలో పుట్టిన చిన్నకథలు

అష్టమాశ్వాసంలోని కథాంశాలు

మూడవసారి కళావతి మౌనాన్ని భంగం చేయటానికి విక్రమార్కుడు సువర్ణ కలశంచేత చెప్పించిన పద్మావతి, గుణావతి, లీలావతి అనే ముగ్గురు అక్కచెల్లెళ్లైన రాజపుత్రికల అనంగశాస్త్ర వైదగ్ధ్యమును ప్రదర్శించే కథ. ఈ కథలో సభ్యతాలోపం, అవినీతి కనిపిస్తాయి. సభ్యతలేని ఇటువంటి కథలు కొన్ని ఇతర కథాకావ్యాలలోను, క్షేత్ర మాహాత్మ్య కావ్యాలలోను, ప్రసిద్ధ లాక్షణికుడైన దండి దశకుమార చరిత్రలోను ఉండటం వల్ల ఈ కావ్యాలలో ఇటువంటి కథలు ఉండటం వల్ల ఈ కావ్యాలలో ఇటువంటి కథలు ఉండటం కూడ ఒక సంప్రదాయమేమో అని పల్లా దుర్గయ్యగారు విక్రమార్క చరిత్ర పీఠికలో తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇటువంటి కథలు రాయటానికి మరొక కారణం కూడ దుర్గయ్యగారు వివరించారు. అది మహాభారతం వంటి కథల్లోలాగ విజ్ఞానాన్ని అందించటం కాక వినోదమే ప్రధానంగా ఎంచుకొన్నందువల్ల కథాకావ్యాలలో ఇటువంటి అశ్లీల కథలకు చోటు దొరికి ఉంటుందని పల్లా దుర్గయ్యగారు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు (దుర్గయ్య 1968:18).

విక్రమార్క చరిత్రలో ఇంచుమించు 23 కథలున్నాయి. వస్తైక్యం, వర్ణనలు మొదలైన కావ్య లక్షణాలను పాటించి ఉత్తమ కావ్యంగా రూపుదిద్దుకొన్న కథాకావ్యమిది.

## 1.2.2. భోజరాజీయము.

ఒకటైన 'విక్రమార్క చరిత్రము' తరువాత చెప్పుకోదగిన కావ్యం అనంతుని 'భోజరాజీయము'. జన సామాన్యంలో ప్రచారంలో ఉన్న

ఆయా కథలను ఆధారంగా చేసుకొని పురాణ కథల పోకడలను పోషించుకొని స్వప్రతిభా వశమున సంవిధానములను ఏర్పరచుకొని స్వతంత్రంగా రచించినట్టిదే ఈ భోజరాజీయము.

"సూత్ర కథ భోజరాజ చ
రిత్రము, యానడుమ ధర్మశీలుల నీతుల్
చిత్రకథలై తలిర్పఁగ
శ్రోత్ర సుఖముగా నానర్పఁ జొప్పడి యుండున్"

(భోజరాజీయము 1-85)

ఇందులో సూత్రకథ భోజరాజ చరిత్రమని కవి చెప్పారు కాని ఆ భోజరాజు చరిత్ర ఈ కావ్యంలో కొంతవరకైనా వివరించబడలేదు. భోజకాళిదాసు కథలలో చెప్పుకొనబడు పుక్కిటి పురాణాలు చారిత్రకాంశాలుగా పరిగణించ దగినవి కావు.

భోజుడు ధారానగరం రాజధానిగా మాళవదేశాన్ని పరిపాలించాడు. ఇతడు 11వ శతాబ్ది నాటివాడు. గొప్ప కళాపోషకుడు. స్వయంగా 'సరస్వతీ కంఠాభరణమ్', 'చారుచర్య', 'రామాయణ' చంపువు మొదలైన సంస్కృత గ్రంథాలను రాశాడు. పలువురు కవులను సన్మానించాడు. ఇతని గురించిన చారిత్రక సత్యాలేవీ ఈ భోజరాజీయంలో ప్రస్తావించబడలేదు.

మదనుడు కాంభోజ దేశపురాజు. ఈయనకు కుష్ఠువ్యాధి సంక్రమిస్తుంది. హేమకూటంలో ఉన్న శ్రీమన్నారాయణుని అవతారం అయిన దత్తాత్రేయుని సేవించి ఆయన మహిమవల్ల రోగవిముక్తుడౌతాడు. అప్పుడు దత్తాత్రేయ స్వామి శ్రీరంగ, హేమకూట, ప్రయాగల ప్రభావాలను మదనునికి వివరిస్తాడు. ఇదే ఈ భోజరాజీయకావ్యంలోని ఇతివృత్తం. వక్త దత్తాత్రేయుడు, శ్రోత మదనుడు.

దత్తాత్రేయుడు చెప్పే సూత్రకథలో ప్రాసంగికంగా ఎన్నో ఉపకథలు కూడ వస్తాయి.

భోజరాజీయంలోని కథలు ఒక ఆశ్వాసంలో ప్రారంభింపబడి మరొక ఆశ్వాసంలోకి వ్యాపించిన వైనం కనిపిస్తుంది. అందువల్ల ఈ కావ్యంలోని కథలను ఆశ్వాస పరంగా కాక ఒకొక్క కథను వేర్వేరుగా వివరించడం సముచితంగా ఉంటుంది.

సూత్రకథ - ఉపకథలు

పైన చెప్పినట్లుగా దత్తాత్రేయుడు యదునికి వివిధ పుణ్యక్షేత్ర మాహాత్మ్యాలను వివరిస్తూ ప్రాసంగికంగా సూత్రకథ అయిన భోజుని చరిత్రను చెబుతాడు. భోజునికి సర్పటి అనే సిద్ధుడు చెప్పే ఆఖ్యానోపాఖ్యానాలే ఈ కావ్యంలోని ఉపకథలు.

భోజునికథ: భోజుడు పూర్వజన్మలో దరిద్రబ్రాహ్మణుడు. అతి సంతానవంతుడు. అతని భార్య కూడ బుద్ధిహీనురాలు. మరుజన్మలో తమకు సర్వలక్షణా వరుడు కావాలని నలుగురు తరుణులు ప్రయాగలో ప్రాణాలు విడుస్తారు. ఆ బ్రాహ్మణుడు కూడ జన్మచాలించి తరువాతి జన్మలో భోజుడై పుట్టి సుగంధి, పద్మగంధి, కనకవతి, చంద్రప్రభ అన్న పేర్లతో జన్మించిన రాచకన్యలను వివాహమాడుతాడు. ఒకసారి భోజునికి సర్పటి అనే సాధువు కనిపిస్తాడు. సర్పటి ధూమవేధి విద్యతో రాజప్రాసాదాన్ని బంగారు సౌధంగా మార్చివెళ్ళిపోతాడు. రాజు సర్పటి సిద్ధుని కోసం వెతికి తనవద్ద శబ్దభేది విద్య ఉందని చాటింపు వేసి సిద్ధుని నుండి ధూమవేధి విద్యను స్వీకరిస్తాడు. శబ్దభేదిని తిరిగి సిద్ధునికివ్వకుండా మోసం చేస్తాడు. సిద్ధుడు భోజుని శపించి, ముక్తిశాపాన్ని

ఉపసంహరింపు కొంటాడు. సిద్ధుడు కూడా ఒక వేశ్యను మోసగించి ఆ విద్యను నేర్చుకున్నారు. సిద్ధుడు అన్నదాన మాహాత్మ్యాన్ని గురించి పుష్పగంధి కథను భోజునికి చెబుతాడు.

పుష్పగంధి కథ: పుష్పగంధి ఒక రాకుమారి. తల్లిదండ్రులకు ఏకైక సంతానం. వివాహమైన ఏడవనాడే ఆమె భర్త రాక్షసుని బారిన పడతాడని జాతకంలో ఉన్నా ఆమె రత్నమండనుని ప్రేమించి వివాహమాడింది. అనుకున్నట్లుగానే ఏడవరోజు రత్నమండనుడు బ్రహ్మరాక్షసుని బారిన పడతాడు. తల్లిదండ్రులకు చివరగా ఒక్కమాట చెప్పివస్తానని, అప్పుడు నువ్వు నన్ను నిరభ్యంతరంగా తినవచ్చునని రాక్షసుని వేడుకొంటాడు. గోవ్యాఘ్రముల కథ చెప్పి ఒట్టు పెట్టుకొని వెళతాడు. తిరిగి వచ్చేటప్పుడు భార్యను కూడ వెంటబెట్టుకొని వస్తాడు. ఆమె రాక్షసుని పతిభిక్ష పెట్టమని అర్థిస్తుంది. తన ఆకలిని కూడ లెక్కచేయక ఆ రాక్షసుడు తన అశనమైన రత్నమండనుని పుష్పగంధి కోరిక మేరకు వదిలిపెడతాడు.

గోవ్యాఘ్రాల కథ: సత్యసంధతను గూర్చి బ్రహ్మరాక్షసునికి రత్నమండనుడు చెప్పిన కథ ఇది. గోవు మేతకు వెళ్ళి పులినోటికి చిక్కుతుంది. తనకు ఏడురోజుల పుత్రుడున్నాడని వానికి చన్నుగుడిపి వచ్చి ఆహారమౌతానని పులిని వేడుకొంటుంది. కాదని వాదించిన పులికి నేను అసత్యవచనురాలననుకొంటివా? అంటూ మదనరేఖ కథను చెప్పింది గోవు (మదనరేఖ కథ దిగువన వివరించబడుతుంది). తరువాత గోవు కొడుకు వద్దకు వెళ్ళి చన్నుగుడిపి, బుద్ధులు చెప్పి తిరిగి పులివద్దకు వెళుతుంది. పులి, గోవు సత్యనిష్ఠకు ఆశ్చర్యపడి దానిని ఆహారంగా స్వీకరించటానికి నిరాకరిస్తుంది. అప్పుడు విష్ణుమూర్తి

ప్రత్యక్షమై వాటి సత్యసంధతకు మెచ్చి వాటికి పరమపదాన్ని ప్రసాదిస్తాడు.

గోవు పులికి చెప్పిన మదనరేఖ కథ: అంభీరుడనే మగధరాజు పుత్రకామేష్టి యాగం చేసి పావకలోయుడనే కొడుకును, మదనరేఖ అనే కూతురిని పొంది వారికి సకలవిద్యలు నేర్పిస్తాడు. మదనరేఖ యౌవనవతి అయిన పిదప గురుపుత్రుడు ఆమెను కామించి బలవంతపెట్టాడు. మదనరేఖ తిరస్కరించింది. ఆమెమీద మోహాతిరేకం వల్ల గురుపుత్రుడు మూర్ఛపోతాడు. వివాహం కాగానే భర్త అనుజ్ఞతో వస్తానని వివరించి అతన్ని ఊరడిస్తుంది ఆమె. అనుకున్నప్రకారం ప్రథమసమాగమ వేళ గురుపుత్రుని ఇంటికి బయల్దేరి దారిలో రాక్షసుని బారిన పడుతుంది. తిరిగి వస్తానని రాక్షసునికి మాట యిచ్చి గురుపుత్రుని వద్దకు వెళుతుంది. గురుపుత్రుడు లజ్జచెంది, దీవించి పంపిస్తాడు. చెక్కుచెదరకుండా వచ్చిన ఆమెను చూసి రాక్షసుడు ఆశ్చర్యపోయి ఆమె ద్వారా ధర్మోపదేశం పొందుతాడు. ఆ భార్యాభర్తలిద్దరికీ దేవతలు కూడా వరాలు ఇచ్చారని పులికి గోవు చెప్తుంది. గోవు చెప్పిన కథవిని పులి ఆ పతివ్రత సోదరుడైన పావకలోయుని కథకూడ చెప్పుమని కోరుతుంది.

గోవు పులికి చెప్పిన పావకలోయుని కథ: పావకలోయుడు, మంత్రి కుమారుడైన కుంభి స్నేహితులు. ఈ ఇరువురు అనుమతి అనే రాకుమారి స్వయంవరానికి వెళ్తారు. స్వయంవరంలో యంత్రపు హంసపై రాకుమార్తెను కూర్చోపెట్టి అది ఆకాశంలో ప్రయాణిస్తుండగా హంసమెడలోని రత్నహారాన్ని బాణంతో కొట్టి, కింద పడకుండా ఆ హారాన్ని చేతిలోకి తీసుకొన్నవాడినే తన కుమార్తె వరిస్తుందని రాజు చాటింపు వేస్తాడు. పందెంలో పావకలోయుడు గెలుస్తాడు. కుటిలమతి కుంభి రాకుమార్తెను పావకలోయుని నుంచి తప్పిస్తాడు. దార్లో ఆమెను రాక్షసుడు ఎత్తుకు-

పోతాడు. పావకలోచనుడు ఆ రాక్షసుని చంపి అనుమతిని తీసుకొస్తుండగా దారిలో కుంభ ఆమెను మోసంతో దారి మళ్ళించి పావకలోచనుని నుండి వేరుచేస్తాడు. చివరకు యోగి వల్ల పావకలోచనుడు అనుమతిని కలుసుకోవటం, ఆమెతో వివాహం జరుగుతాయి. కుంభికి శిక్షపడుతుంది. ఈ కథను శివ ప్రతికి చెప్పిందని రత్నమండనుడు బ్రహ్మరాక్షసునికి వివరిస్తాడు.

<u>అన్నదాన పరుడగు</u> <u>విప్రునికథ</u>: భోజుడు అతిథి సపర్యా ఫలాన్ని తెలుపమని కోరగా సర్వజ్ఞయోగి అన్నదాన పరుడగు విప్రుని కథను చెప్తాడు. ఒక బ్రాహ్మణునికి ముగ్గురు కొడుకులు. మూడవవాడు నిరతాన్నదాన పరుడు. ఇది సహించలేని అతని వదినెలు వేరు కాపురాలు పెట్టిస్తారు. అయినా అతడు అన్నదానం మానలేదు. అన్నదాన ఫలితాన్ని తెలుసుకోవటానికి కాశీ అన్నపూర్ణాదేవి వద్దకు బయల్దేరాడు. దారిలో ఒక చర్మకారుని ఇంటికి వెళ్తాడు. ఆ చర్మకారుడు గంగాదేవిని అడిగినట్లు చెప్పమని, ఆమె ప్రత్యుత్తరాన్ని తిరిగి తనకు అందించమని కోరుతాడు. విప్రుడు కాశీ చేరాడు. అన్నపూర్ణాదేవి అతనితో ఇలా చెప్తుంది. హిమవద్గిరి వద్ద హారాగంగ అనే నది ఉంది. దాని ఒడ్డున అంగీరుడు సుమతి అనే రాజదంపతులకు జన్మించే రాకుమారుని అడిగి తెలుసుకోమన్నది. బిడ్డ పుట్టగానే అన్నదాన మహిమ గురించి అడిగి, ఆ శిశువు ద్వారా ఫలితాన్ని తెలుసుకోమంటుంది. విప్రుడు హిమవత్ పర్వతానికి బయల్దేరి దారిలో ఒక వ్యాధుని కలుస్తాడు.

<u>వ్యాధుని కథ</u>: వ్యాధుడు తనవద్ద ఉన్న బాలిచియ్యం, తేనె యిచ్చి అతిథిని తృప్తిపరుస్తాడు. భార్యను, బ్రాహ్మణుని మంచెలపైఉంచి తాను కాపుగా ఉంటాడు. ఆసమయంలో వ్యాధుడు దురదృష్ట వశాత్తు పులిబారిన పడతాడు. వ్యాధునితో పాటు అతని భార్యకూడ సహగమనం చేస్తుంది.

తర్వాత బ్రాహ్మణుడు అప్పుడే పుట్టిన శిశువును సందర్శిస్తాడు. ఆ శిశువు ఇలా చెప్తాడు. నీకు చిరబియ్యాన్నిచ్చి అతిథి సత్కారాలు చేసినందుకు ఫలితంగా నాకే ఉత్తమ జన్మ వచ్చింది. ఇక నిరతాన్న దానానికి లభించే ఫలితం ఎంత అనేది ఈశ్వరునికే తెలియాలి అని చెప్తాడు.

మళ్లీ గంగవద్దకు వచ్చి విప్రుడు మాదిగ వాని కథ చెప్పమని కోర్తాడు. గంగానది మాదిగ వాని కథను చెప్తుంది.

<u>మాదిగ వాని కథ</u>: పూర్వం ఒక ఆడ ఎద్దు ఒకరోజు మాటల సందర్భంలో గంగానది మహిమను గురించి తన కొడుకుకు చెప్తుంది. అది విని ఆ ఎద్దు పిల్లవాడు గంగాస్నానానికి బయల్దేరతాడు. దారిలో ఒక ఖగం ఆ ఎద్దుపిల్లవాణ్ణి మింగివేస్తుంది. అతడు తరువాత జన్మలో రాజుగారి ఆలమందలో ఒక కోడెదూడగా జన్మిస్తాడు. ఆ తర్వాత జన్మలో సింహదత్త రాజుకు వంజరుడనే పుత్రునిగా జన్మిస్తాడు. పూర్వ జన్మ వాసనల వల్ల గంగాస్నానాభిలాషియై తండ్రి అనుమతితో బయలు దేరుతాడు. పుత్ర వియోగం వల్ల అతని తండ్రి మరణిస్తాడు. మంత్రులు వంజరుని తిరిగి తెచ్చి అతని తండ్రికి సంస్కారాదులు చేయిస్తారు. విశ్వకర్మ తరువాత వంజరుడు రాజ్యాన్ని స్వీకరిస్తాడు. ఒకసారి ఒక స్త్రీ కోసం నలుగురు వ్యక్తులు వివాదం తీర్చమని అతని వద్దకు వస్తారు. వంజరుని తీర్పు వారిలో ముగ్గురికి అనుకూలంగా లేని కారణంగా వారు వంజరుని శపిస్తారు. వారి శాపం వల్ల వంజరుడు ఒక స్త్రీకి భర్త, తోబుట్టువు, శిశువు అయి వరుసనియుక్తుడై వహ్నితప్తుడు కావలసి వస్తుంది. తరువాత వంజరుడు మరొక రాజపుత్రిని చేపట్టి ఆమె శాపంతో ఖండాలుగా పడతాడు. ఆ రాజకన్య కూడా వంజర సంసర్గం చేత ఖండాల యువతిగా పడుతుంది. ఆ వంజర దంపతులతే ఈ ఖండాల దంపతులని గంగ

చెబుతుంది. ఈ కథనంతా బ్రాహ్మణుని ద్వారా విని ఛందాల దంపతులు ముక్తి పొందుతారు. ఆ విప్రుడు అన్నదాన ఫలితం వల్ల విశ్వరూపుడైనాడని సద్గతి అన్నదాన ఫలితాన్ని భోజునికి వివరిస్తాడు.

## 1.2.3. సింహాసన ద్వాత్రింశిక

కొఱవి గోపరాజు రచించిన ఈ కావ్యం సంస్కృత విక్రమార్కచరిత్ర కు అనువాదం. అయినా గోపరాజు సందర్భానుసారంగా అక్కడక్కడా అనేక విషయాలను, మరికొన్ని కథలను చేర్చాడు. విక్రమార్కుని దివ్యసింహాసనాన్ని భోజుడు అధిష్ఠించబోగా విక్రమార్కుని గుణగణాలను గురించి సింహాసన సోపానాల మీద ఉన్న ముప్పైరెండు సాలభంజికలు ముప్పైరెండు కథలుగా చెప్తాయి. ఈ కథలను .. శంకరుడు పార్వతికి చెప్పినట్లు రచించి కథలకు ఏకసూత్రత కల్పించాడు గోపరాజు. కావ్యంలో పన్నెండు ఆశ్వాసాలున్నాయి. అవి కవి ఆశ్వాసాంత గద్యాలలో చెప్పినట్లుగా ఈ దిగువ వివరించబడుతాయి.

ప్రథమాశ్వాసం

"పార్వతీ పరమేశ్వరుల ప్రశ్నోత్తరంబులును భర్తృహరి వైరాగ్యంబును విక్రమార్కుని రాజ్యసామ్రాజ్యంబును, శాలివాహన విజయంబును భోజునికి సింహాసన ప్రాప్తియు మంత్రి గుణ ప్రశంసయు నందోపాఖ్యానంబును నన్నది కథావతారిక ప్రథమాశ్వాసము" (సింహాసనద్వాత్రింశిక, 1-319)

ద్వితీయాశ్వాసం

"సుదర్శనోపాఖ్యానంబును, విక్రమార్కుని మహౌదార్యంబును, దరియ నల్లు సాహస మహత్త్వంబులును, గాలికోపాఖ్యానంబును, సాహసాంక

దాంత్రత్వంబును నన్నది ద్వితీయాశ్వాసము" (సింహాసన ద్వాత్రింశిక 2-184).

తృతీయాశ్వాసం

"విక్రమార్కుని కృతజ్ఞత్వ దాంత్రత్వ ప్రశంసనం బన్నది తృతీయాశ్వాసము" (సింహాసన ద్వాత్రింశిక, 3-211)

చతుర్థాశ్వాసం

"రత్నదత్తు కథయును యాగశాలోపాఖ్యానంబును విక్రమార్కుని సాహసికత్వ మహోదార్యంబులును కమలాకరు కథయునన్నది చతుర్థాశ్వాసము" (సిం.ద్వా. 4-289)

పంచమాశ్వాసం

"విక్రమార్కు మహోదార్యంబును జీమూత వాహనోపాఖ్యానంబును సాహసాంకుని సాహసౌదార్యంబులును నన్నది పంచమాశ్వాసము" (సిం.ద్వా. 5-327)

షష్ఠాశ్వాసం

"విక్రమార్కుని ధైర్య సాహసౌదార్య ప్రశంస యన్నది షష్ఠాశ్వాసము" (సిం. ద్వాత్రింశిక, 6-145).

సప్తమాశ్వాసం

"విక్రమార్కుని దాన మహోపకార సాహసౌదార్య ప్రశంసం బన్నది సప్తమాశ్వాసము" (సిం. ద్వాత్రింశిక, 7-153).

అష్టమాశ్వాసం

"సాహసాంకు వీర సాహస మహోదారత్వ ప్రశంసనం బన్నది యష్టమాశ్వాసము" (సిం. ద్వాత్రింశిక 8-126)

నవమాశ్వాసం

విక్రమార్కు సాహస . పరోపకార స్వప్న శాంతి వైభవ దాన శూరత్వ

ప్రశంసనం బన్నది నవమాశ్వాసము" (సిం. ద్వా. 9-144)

దశమాశ్వాసం

"విక్రమార్కుని దివ్య సామర్థ్యంబును సర్వ వాంఛితార్థంబును మరియింతో పాఖ్యానంబును సాహసాంకు సర్వోపకారత్వంబు నన్నది దశమాశ్వాసము" (సింహాసన ద్వాత్రింశిక 10-166)

ఏకాదశాశ్వాసం

"సాహసాంకుని సాహసోపకారంబులును విడువం జని వంచకత్వంబును గర్వంబుడింగని శాప మోక్షణంబును విక్రమార్కు నౌదార్యంబు నన్నది యేకాదశాశ్వాసము" (సింహాసన ద్వాత్రింశిక 11-180)

ద్వాదశాశ్వాసం

"బేతాళ యాగంబును, బధ్ధాపలి యితిహాసంబును, విక్రమార్కుని యష్ట ప్రసిద్ధి సంసిద్ధియుఁ దన్నయా సామర్థ్యంబును, బొమ్మల శాపాంగయున మోక్ష ప్రకారంబును దదీయ నిజస్వరూప ప్రాప్తియు నన్నది సర్వంబును ద్వాదశాశ్వాసము" (సింహాసన ద్వాత్రింశిక, 12-118)

సింహాసన ద్వాత్రింశికలోని సూత్రకథ – ఉపకథలు:

సూత్రకథ

పూర్వం ఉజ్జయిని రాజు భర్తృహరి భార్య అనంగసేన దుష్ప్రవర్తనకై విరక్తుడై విక్రమార్కునికి పట్టంగట్టి అడవులకు పోతాడు. విక్రమార్కుడు తన సాహసాలతో భేతాళుని వశం చేసుకుంటాడు. స్వర్గానికి వెళ్ళి రంభాఊర్వశుల వివాదం తీర్చి దివ్యసింహాసనాన్ని పొందుతాడు. చిరకాలం రాజ్యపాలన చేసి రెండువేల సంవత్సరాల వయస్సుకల కన్యకు పుట్టిన శాలివాహనుని చే

మరణిస్తాడు. మంత్రులు ఆ సింహాసనాన్ని అక్కడే ఆ భాగంలో భూస్థాపితం చేసి, ఆ భూమిని బ్రాహ్మణునకు దానంగా ఇస్తారు.

భోజుని కాలంలో ఆ బ్రాహ్మణ వంశీయుడు ఆ పొలంలో విక్రమార్క సింహాసనం భూస్థాపితమై ఉన్నచోట నిర్మించిన మంచెపై కూర్చుని ఉండగా ఒంట్లో ఔదార్యంలో భోజుని సైన్యాలను ఆతిథ్యానికి పిలవటం మంచె మీదనించి దిగినప్పుడు వారిని దూషించటం జరుగుతుంది. అప్పుడు భోజుడు ఆ భూమిని కొని తవ్వించి చూడగా విక్రమార్కుని సింహాసనం బయట పడుతుంది. భోజుడు దానికి శాంతులు చేసి సింహాసనాన్ని గ్రహిస్తాడు. ఒక శుభముహూర్తాన భోజుడు విక్రమార్క సింహాసనాన్ని అధిష్ఠించబోగా ఆ సింహాసనం మెట్లమీద ఉన్న ముప్పైరెండు సాలభంజికలు విక్రమార్కుని గుణగణాలను తెలుపుతూ ముప్పైరెండు కథలను చెప్పటమే ఈ కావ్యంలోని సూత్రకథ.

ఉపకథలు

సాలభంజికలు చెప్పే కథలకు ముందే భోజుని మంత్రి రాజ్యానికి మంత్రి అవసరాన్ని తెలిపే ససేమిరా కథను భోజునికి చెప్తాడు. ససేమిరా కథలో నరుని నమ్మకూడదని పులి ఎలుగుబంటుకు హితవు చెప్తూ చెప్పిన యెకలుని కథ, ఆ పులికథకు బదులుగా పులులను నమ్మకూడదని తెలుపుతూ ఎలుగుబంటు ఆ పులికి చెప్పిన పులి-పులుగు కథ ఉపకథలుగా వస్తాయి.

సాలభంజికలు చెప్పేకథలు:

ఇవి ముప్పై రెండు కథలు. ఇవి అన్నీ విక్రమార్కుని ఔదార్యాన్ని, దానగుణాన్ని గొప్పతనాన్ని తెలిపే కథలు.

## 1.2.4. పంచతంత్రము

శ్రీనాథ యుగంలో చెప్పుకోదగిన కావ్యాలలో దూబగుంట నారాయణ కవి రాసిన పంచతంత్రం ఒకటి. నారాయణకవి పంచతంత్రానికి మూలం సంస్కృతంలోని 'హితోపదేశమ్'. నారాయణకవి స్వతంత్రించి మూలంలోని అధ్యాయాలను కొన్నింటిని తారుమారు చేసి రాశాడు. ఇందులో మహాభారతం నుంచి గ్రహించిన కథలు కూడ కొన్ని ఉన్నాయి. అవి: హంసడిభకోపాఖ్యానం, హంసకాకీయోపాఖ్యానమ్, మూడుచేపలకథ, మూషిక మార్జాలాలసంవాదం కోతి-మొసలి మొదలైనవి. మూలంలోని దంతిలుడు కౌలికుడు, నక్క-నీలిబాన ఘటకం కాష్టకుట్టి మొదలైన కథలను నారాయణకవి విడిచి పెట్టాడు. నారాయణకవి కావ్యం నీతులకు జాతులకు ఆలవాలం దీనిలోకి కథలు మూడు రకాలు - 1. కేవలం జంతుకథలు. 2. మానవులకథలు. 3. మానవులు-జంతువులకథలు. మొత్తం ముప్పై ఎనిమిది కథలున్నాయి.

పంచతంత్రంలోని కథలు

ప్రథమాశ్వాసం: మిత్రభేదము

సుదర్శనుడను రాజు తన పుత్రులకు నీతిశాస్త్రమును వివరించమని విష్ణుశర్మను నియోగిస్తాడు. వక్త విష్ణుశర్మ, శ్రోతలు రాకుమారులు. ఇదే ఈ కావ్యంలోని ప్రధాన సూత్రకథ.

మిత్రభేదం అంటే ఇద్దరు స్నేహితుల మధ్య ఉన్న స్నేహాన్ని భేదించటం. పింగళకుడు అనే సింహానికి, సంజీవకుడు అనే ఎద్దుకు మొదట సఖ్యాత కలిగించి వారిరువురి స్నేహాన్ని కరటక దమనకులు ధ్వంసం చేస్తారు.

దీనిలో —

పింగళకుడు - కరటక దమనకుల కథ

కోతి తగని పని కథ

నక్క - భేరి ధ్వని కథ

ఆషాఢభూతి - గురువు కథ

తంతువాయుని కథ

కాకి పాము కథ

కొక్కెర ఎండ్రి కథ

సింహం - కుందేలు కథ

నల్లి-పేను కథ

ఒంటె - కాకి - నక్క - పులి కథ

టిట్టిభ దంపతుల కథ

తాబేలు - హంసల కథ

మతి మంతుని కథ

కోతి సూచీముఖుల కథ

దుష్టబుద్ధి - సుబుద్ధుల కథ

కొంగ - ముంగిస కథ

ఇరువురు వైశ్యపుత్రుల కథ ఉన్నాయి.

రెండవ ఆశ్వాసం : 'సుహృల్లాభము'

అనుకున్న మిత్రలాభంలో సకల సౌఖ్యాలు పొందవచ్చు. కాకి, తాబేలు, లేడి, ఎలుక మిత్రులై లాభము పొందుతాయి. రెండవ తంత్రమైన సుహృల్లాభంలో ప్రధాన కథ ఇదే. ఎలాగో—

చిత్రగ్రీవోపాఖ్యానము

ఇరువురు సన్యాసుల కథ

శాండలి అను బ్రాహ్మణి కథ

పేరంటాల్ వచ్చిన నక్కకథ

చిత్రాంగుని ఆత్మ కథ ఉన్నాయి.

తృతీయాశ్వాసం : 'సంధి విగ్రహము'

సంధి విగ్రహమంటే ఇతర రాజులతో సంధి చేసుకోవడం లేక యుద్ధం చేయడం. కాకులకు గుడ్లగూబలకు మధ్య జరిగిన కలహమే ఇందులోని ప్రధాన కథ. ఈ తంత్రంలో తనశక్తి, రాజుశక్తి దేశకాలాలను వివరించి, అదను చూసి కార్యమాసన్న వైనన్యుడు శత్రువుని చంపటం అనేది ప్రధానంగా చెప్పబడింది.

దీనిలోని కథలు –

కాకోలూకముల కథ

గాడిద-పులితోలు కథ

ఏనుగు – కుందేలు కథ

శశక కపింజలకముల కథ

విప్రుడు ధూర్తుల కథ

చోర బ్రహ్మరాక్షసుల కథ

రథకారుడు- జారిణియగు అతని భార్య కథ

ముని – ఎలుక కథ

పాము – కప్పల కథ ఉన్నాయి.

చతుర్థాశ్వాసం : లబ్ధ నాశనము

లబ్ధ నాశనమంటే లభించిన దానిని ఇతరుల మాటవిని పోగొట్టుకోవడం దీనిలోని విషయం. దీనిలో నక్క - గాడిద - సింహం కథకూడ ఉంది.

పంచమాశ్వాసం : 'అసంప్రేక్ష్యకారిత్వము'

బాగా ఆలోచించి చేసిన పనులు ఫలిస్తాయి. నిజమేంటన్నో తెలియక క్రోధంతో చేసే పనులన్నీ నిష్ఫలాలే అవుతాయి - అనేది ఇందులోని నీతి. బ్రాహ్మణుడు విశ్వాసపాత్రమైన ముంగిసను చంపడమే దీనిలోని ప్రధానకథ. దీనిలో సోమశర్మ పేలపిండి కథ, వైశ్యకుమారుడు - మంగలి కథ ఉన్నాయి.

## 1.2.5. షోడశకుమార చరిత్రము

కథల పరంపర మాత్రమే ఏకసూత్ర సంధానంగా భాసించే కథాకావ్యాలలో ఏకనాయకాశ్రయం లేకపోవటం అతి సాధారణమైన అంశం. ఉన్నా అది నామమాత్రం.

వెన్నెలకంటి అన్నయ తన గ్రంథానికి షోడశకుమార చరిత్ర అని పేరు పెట్టటంలో దశకుమారచరిత్ర ప్రభావం ఉంది అని చెప్పవచ్చు. షోడశకుమార చరిత్రలో పదహారుగురు యువకుల కథలున్నాయి. కథాసరిత్సాగరాదుల నుంచి కొన్ని కథలను గ్రహించి తన కవితా చమత్కారంచే రసపుష్టిని, వర్ణనాధిక్యతను మేళవింపజేసి అన్నయ షోడశ కుమార చరిత్రకు రూపు దిద్దారు.

ఈ కావ్యంలో జనమేజయుని రెండవ కుమారుడైన కమలాకరుడు నాయకుడు. ఇతనితోపాటుగా బుద్ధిసహాయుడు, వివేకనిధి, కాంతిమంతుడు, యశఃకేతుడు, కరుణాకరుడు, ప్రభాకరుడు, చిత్రకరుడు, నీతిమంతుడు అనే

ఎనిమిది మంది మంత్రికుమారులు; భీమభటుడు, దీర్ఘబాహుడు, దృఢ ముష్టి, విక్రమ కేసరి అనే నలుగురు దండనాయకుని పుత్రులు; మతిమంతుడు, కళానిధి, వసంతకుడు, అనే ముగ్గురు పురోహితుని పుత్రులు మొత్తం పదహారుగురు యువకుల సాహసాలతో కూడిన చమత్కార వంతమైన నీతి కథలివి.

భోగదంశకుమార చరిత్రలోని కథలు

ఈ కావ్యంలో మొత్తం ఎనిమిది ఆశ్వాసాలు ఉన్నాయి. కాని వాటిలో తృతీయ, చతుర్థాశ్వాసాలు అలభ్యం.

ప్రథమాశ్వాసంలో జనమేజయునికి మొదటి భార్య ప్రభావతి యందు శతానీకుడు, రెండవ భార్య కమల యందు కమలాకరుడు జన్మించటం, శతానీకునికి రాజ్యాభిషేకం చేయటం, కమలాకరునికి రాజుగా పట్టం కట్టటం అనే అంశాలు ఉన్నాయి.

ద్వితీయాశ్వాసంలో రాజకుమారుడైన కమలాకరుడు, మంత్రి, దండనాయక పురోహిత పుత్రులు పదహారుగురు సిద్ధుల్ని కలవటం, దివ్యౌషధాలను పొందటం; కమలాకరుని అనుభవాల కథ, ముసలిది - యువల ధాన్యం కథ. కమలాకరుడు నెమలిగా మారిన వానికి శాపవిమోచనం కలగచేయటం, చిత్రకరుని వృత్తాంతం, చిత్రకరుడు చిత్రపురాన్ని నిర్మించటం కమలాకరుని రాజుగా చేయటం కమలాకర చిత్రకరులు ఉన్నచోటికే భీమభటుడు కరుణాకరుడు వచ్చి కలవటం, వారంతా కమలాకరుని సేవించటం, ఇంతలో కాంతిమంతుడు బుద్ధిసహాయుడు రావటం, కమలాకరుడు మధిరావతి కథ చెప్పటం, బుద్ధిసహాయుడు - యామినీకాంతల కథ, వసంతకుని కథ, వారకాంతల జీవనం,

మూర్ఖ నష్టకాలు, కుంపటి కథ, స్త్రీ బలి అనే అంశాలున్నాయి.

తృతీయాశ్వాసం అలభ్యం

చతుర్థాశ్వాసం అలభ్యం

పంచమాశ్వాసంలో భోజవనితా నయ్యాచంగల కథ, జ్ఞాన విజ్ఞాన కుమారుల కథ, మదమంజరి కథ, దేవసేన కథ, వైశ్యకన్య కథ, ధర్మరాజు కథ ఉన్నాయి.

షష్ఠాశ్వాసంలో ప్రతీహారిణి రాక, పంజరంలోని చిలుక చేత కథ చెప్పించటం చిలుక రెండర్థాలలో పద్యం చదవటం (ఇది శ్రీమదష్టమైశ్వరి) ఆ రెండర్థాలు రాజకాలికపై వివరించటం, సుకాసిగల శాపవృత్తాంతాన్ని వివరించటం; చిత్రకారుడు తన మాయ చేత రాజకీరాన్ని సృష్టించటం ప్రభాకరుని కథ; దివ్య విమానంలో నుండి ప్రభాకరుడు దిగటం, తన అనుభవాలను చెప్పటం, ప్రభాకరుడు కనకనగరం చూశానని అబద్ధం చెప్పటం, గగనరేఖ ప్రభాకరుని తిరస్కరించటం, అతని సముద్రంలోని చేప మింగటం. మత్స్యకారుడా చేపను పట్టి తెచ్చి కోయగా ప్రభాకరుడు ప్రాణాలతో బైటకు రావటం. ఆ చేపలవాడు ఉన్న ఊరే ఉత్కల దేశమని తెలుసుకోవటం ప్రభాకరుడు హేమనగరం చూడటానికి బయల్దేరి సముద్రంలో చిక్కుకోవటం, అశరీరవాణి చెట్టుగా మారిన యక్షుని గురించి చెప్పటం, మానవ భాష మాట్లాడే పక్షిరెక్కలలో దూరి స్వర్ణపురాన్ని చూడటం, చంద్రప్రభ, రుక్మరేఖ, శశిప్రభ, సుప్రభలను ప్రభాకరుడు నలుగురు కన్యలను వివాహమాడటం ఉన్నాయి.

సప్తమాశ్వాసంలో దృఢముష్టి దీర్ఘబాహుల కథ, దీర్ఘబాహుడు రత్నప్రభను రక్షించటం అన్న కథలున్నాయి.

అష్టమాశ్వాసంలో కమలాకరుడు, కమల మంజరుల వివాహంతో కావ్యం ముగుస్తుంది.

## 1.2.6. సకలనీతి కథానిధానము

ఈ కావ్యకర్త కూచిరాజు ఎర్రయ. ఇతనికి 'అష్టభాషాకవితా ప్రవీణ', 'నవఘంటా సురత్రాణ' అనే బిరుదులు ఉన్నాయి. ఇతడు కొక్కోక పండిత కృత రతిరహస్యాన్ని తెనిగించాడు. పురాణసారమనే గ్రంథాన్ని రచించాడు. ఇది అలభ్యం. ఈ సకలనీతి కథానిధానాన్ని శ్రీవేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చాడు.

ఈ కావ్యంలో ఐదు ఆశ్వాసాలున్నాయి. ఇందులో బృహత్కథ, దశకుమార చరిత్ర, కాదంబరి మొదలైన కావ్యాలలోని కథలే కాక కలియుగ రాజుల చరిత్రలు కూడ కొన్ని వర్ణించబడ్డాయి. సందర్భానుగుణంగా చిన్నచిన్న నీతి కథలే కాక భేతాళ కథలు కూడ చొప్పించటం జరిగింది. అనేక నీతి శ్లోకాలను ఈ కవి ఆంధ్రీకరించి ఈ సకలనీతి కథానిధానంలో కూర్చాడు.

బలి చక్రవర్తిని సందర్శించటానికి వచ్చిన నారద మహర్షి బలిచక్రవర్తికి చెప్పిన కథలివి. కలియుగంలో ప్రజలకు దాన, భోగ, శౌర్య, ధైర్య, ధర్మాచార, సాహస ప్రతాప, సత్యనీతి, బుద్ధి, కపటగుణాలు ఉంటాయని ఈ అంశాలను చెప్పే భూత, భవిష్యద్వర్తమాన కథలు కలవని వాటిని వివరించాడు. మొట్టమొదటి కథ నందయ చక్రవర్తి కథ. ప్రథమాశ్వాసంలో మొత్తం 16 కథలు, ద్వితీయాశ్వాసంలో 38 కథలు, తృతీయాశ్వాసంలో 36 కథలు, చతుర్థా

శ్వాసంలో 12 కథలు, పంచమాశ్వాసంలో 17 కథలు ఉన్నాయి. మొత్తం 120 కథలతో సాగిన రచనయిది.

ప్రథమాశ్వాసం

అవతారిక

బలిచక్రవర్తిని నారదుడు సందర్శించటం కథలు చెప్పటం (సూత్రకథ)

తొండయ చక్రవర్తి కథ

శ్రీశైల ప్రశంస

చంద్రగుప్తుని కథ

విక్రమార్కుని కథ

కమలాకరుని కథ

ధనపాలుని కథ

ధనదత్తుని కథ

కమలాలయుని కథ

మణిభద్రుని కథ

సువిచారుని కథ

మణిస్తంభ కథ

భిల్లుని కథ

కనకవర్మ కథ

శుద్ధబుద్ధి కథ

ద్వాత్రింశికా వృత్తాంతం

భోజుని కథ

ద్వితీయాశ్వాసం

భోజుని జన్మవృత్తాంతం

ససేమిరా కథ

బృహత్సేనుని కథ

భేతాళుని కథ

వజ్రముకుటుడు, బుద్ధిశరీరుల కథ

విక్రమసింహుని కథ

వసుమతి కథ

శూద్రకుడు, మానవతీరుల కథ

సుకుమార వివేకుల కథ

కన్యారత్నముకైన శూరుని కథ

ధవళుడనే చాకలి కథ

ప్రతిష్ఠపుర సింహుని కథ

లఘుభుజుని కథ

వీరబాహుని కథ

ధర్మధ్వజుని కథ

యశఃకేతుని కథ

వీరవతీ చోరుల కథ

ఘనసారాయి, చంద్రికల కథ

గరుడుడు, జీమూతవాహనుల కథ

విశారదుని కథ

యోగీంద్రుని కథ

చోరుడు, పిండి ప్రదానం కథ

బలిపురుషుని కథ

జారిణి, విప్రులకథ

నలుగురు సోదరులు, సింహంకథ

కందుకావతి కథ

పెద్దడుగులు, చిన్నడుగులకథ

రత్నసుందరి, కళావంతులకథ

బియ్యము, నూనె కథ

దక్షుని కథ

వారవనిత, చతురిక కథ

లాండు ఏనుగులకథ

తేనె కుండ, జనవధ కథ

హంసలు కాకి కథ

క్షౌర బ్రాహ్మణి, చాకి కథ

దరిద్రుడు, చోరులకథ

రాజు కోతి కథ

కళావతి, మృగాంక వర్మల కథ

## తృతీయాశ్వాసం :

పులి వడ్రంగి పిల్లల కథ

యశోహరిణి కథ

బొరాపేడుడు, శూద్రకుల కథ

వజ్రుని వృత్తాంతం

తాబేలు - హంసలు - నక్క కథ

నల్లి, పేనుల కథ

కొంగ - ఎండ్రి కథ

కాక జంబుకముల సంవాదం

టిట్టిభముల కథ

పులికాశికథ

విప్రుడు, నూతిలో చిక్కిన వ్యాఘ్ర మనుజాదుల కథ

లొట్టిపిట్ట, సింహవాయసముల కథ

చిలుక, మునిఋషుల కథ

తాబేళ్ళు. గరుడుని కథ

పక్షులచే భంగమందిన ఏనుగు కథ

పాము కప్పల కథ

గర్భిణి, జారుల కథ

లోభి కథ

చింపోతు సింహముల కథ

కాక దంపతుల కథ

పక్షికులము, నాయకుని ఎన్నిక

రవిగుప్తుడు, కల్లుమాటల కథ

ఉపాయమెరుగల చిలుక కథ

బోయ చిలుకల కథ

కొంగ, చేపల కథ

మొసలి, కోతుల కథ

నక్క, గాడిదల కథ

పిశాచాల సంవాదం

దేవదత్తుని కథ

పద్మాంకుడు, కుసుమావతుల కథ

జయంతుని కథ

బుద్ధిహీనమగు సింహం కథ

రాజకన్య, సన్యాసుల కథ

వేశ్యమాత అల్లుని కథ

రెండు మేకపిల్లల కథ

స్వైరిణి, చెలికత్తెల కథ

చతుర్థాశ్వాసం

రాజసింహుని కథ

దశకుమారులకు రాజహంసుడు మంత్రులును, చెప్పిన నానానీతులు

రాజహంసుడు – అవంతీకన్యక కథ

చండవర్మ కథ

అపహారవర్మకథ

ఉపహారవర్మ కథ

అర్థపాలుని కథ

మూల్య గుప్తుని కథ

విప్రయుని కథ

అశోకదత్తుని కథ

సూర్య ప్రభుని కథ

విక్రమ సేనుని కథ

పంచమాశ్వాసం

కళింగ దత్తుడు, తారాదత్తుల కథ

సోమప్రభ, సులోచన కథ

సేన జిలుని కథ

వత్సరాజు కథ

నరవాహన దత్తుడు, మదనమంచిక కథ

వాయుదత్తుడు, కాంతిమతి కథ

శశాంక వతి కథ

ధర్మసేనుడు, అతనిభార్య హంసమిథునం కావడం

కమలాకరుడు కనకమంజరి కథ

భోగదత్త, గార్ధభాల కథ

ఇందు ప్రభుని కథ

యక్షిణి విప్రుల కథ

ఉషా, అనిరుద్ధుల కథ

శ్రీదర్శనుడు, పద్మిష్ఠల కథ

ఉగ్ర భటుడు, మనోరమల కథ

ధనదత్తుడు, శంఖదత్తుల కథ

హంసావళి కథ అన్న కథలున్నాయి.

## 2.0. కథాకావ్యాలు *

'కథాకావ్యం' అనే పేరును గురించి దాని ఔచిత్యాన్ని గురించి హరిశివకుమార్ గారి మాటలు స్మరించదగినవి.

"కథాకావ్య మన్నంతనే యీ మాటలందు మనకొక వైరుధ్యము గోచరించును. కథలేని కావ్యముండునా? కావ్యమునకు వస్తువుండి తీరవలయును. వస్తువు లేని కావ్యరచనము ఉండదు. కావ్య చమత్కారతి చూపించుటకు వస్త్వాధారము. చిత్ర రచనమునకు కుడ్య మెట్టిదో, కావ్యరచనమునకు కథ యట్టిది. వృక్షాది వర్ణనములు బాల్య విచేష్టాది వర్ణనములు, మొదలైనవి కూడ కావ్యములే కదా! కథ యుండవలసిన యవసర మేమియని యడుగవచ్చును. కథ వస్తుపర్యాయము. అప్పుడు వృక్ష బాల్య విచేష్టాదులు వస్తువు లగుట వలన నవి కూడ కథలే. అందుచేత కథలేని కావ్యముండదు. కాబట్టి కథాకావ్యమన్న మాటకు అర్థము వేరు. కథాకావ్యము లన్నంతనే మనదృష్టికి తగులునది కాదంబరి, దశకుమార చరిత్రము, శుకసప్తతి మొదలైనవి. కాని రామాయణ భారతాదులు గావు. రామాయణ భారతాదులయందలి కథలు ప్రసిద్ధములైనవి పురాణ వ్యక్తులకు సంబంధించినవి. కథాకావ్యముల యందలి కథలిట్టివి కావు. ఈ కథలన్నియు కల్పితములు. నమ్మరాని అద్భుత సంఘటనలలో అమానుష కృత్యములలో గూడియున్నవి. ఈ కథల యందు అలౌకికకల్పము కంటె లౌకికకల్పము మిక్కుటముగా నుండును. ఈ లౌకికకల్పనమైన కథాకథనము. కథాచమత్కారము అనగా వస్తురసము. అది బహుశః

---

*ఈ అధ్యాయంలోని సంస్కృత కథాకావ్యాల గురించి రాసిన అంశాలకు మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి "సంస్కృత వాఙ్మయచరిత్ర", సుజాతారెడ్డి, గోపాలరెడ్డిగార్ల 'సంస్కృత సాహిత్య చరిత్ర' అనే గ్రంథాలు ఆధారం.

అద్భుత రసము. తత్ర తత్ర ఇతర రసములు. రచయిత లౌకికజ్ఞుడైనచో లోకానుభవము నంతయు పరచి చూపించును. కవితా గుణము కల వాడైనచో కావ్య గుణము లను సంధానించును. కాని ప్రధానమైనది కథ యొక్క వైచిత్ర్యమగుట. అద్భుతావహ మగుట. ఈ గుణములను బట్టి కథాకావ్యము లన్న మాట పుట్టినది" (శివకుమార్ 1973:15)

## 2.1. కథాకావ్యాల పుట్టుపూర్వోత్తరాలు

మిగతా సాహిత్య ప్రక్రియల వలె కథాకావ్య ప్రక్రియకు కూడ సంస్కృత సాహిత్యమే మూలం. సంస్కృత కథాకావ్యాలకు మూలం దేశీయ సారస్వతమైన బృహత్కథ.

"కథా సారస్వత మంతా సామాన్య జనజీవనంలో వారి అనుభవాలలో, వారి సాఫల్య వైఫల్యాలలో, జీవితాన్ని గూర్చిన వారి అనుభవాలనుంచి ఉద్భవిస్తుంది" అని అనుమాండ్ల భూమయ్యగారి అభిప్రాయం (భూమయ్య 1983: పీఠిక) ఈ కథానాయకుడు శృంగార వీరాద్భుతాలకు స్థానమౌతాడు. తరువాత భావుకు లెవరో ఏదో ఒక ప్రధాన సూత్రంలో ఈ కథలను అనుసంధించి కథాసంపుటాలను ఏర్పరుస్తారు. అట్లా ఏర్పడ్డ కథా సంపుటాలే భేతాళ పంచవింశతి, దశకుమార చరిత్ర, సింహాసన ద్వాత్రింశిక, విక్రమార్క చరిత్ర, శుకసప్తతి మొదలైనవి.

### 2.1.1. సంస్కృత వాఙ్మయంలో కథాకావ్యోపక్రమము

ఏ సాహిత్యమైనా అనేక ప్రక్రియలతో కూడి ఉంటుంది. ఒక రచనా విధానం కాని, ఒక నిర్మాణ విధానంగాని ప్రక్రియ అనిపించుకోవాలంటే

అది ఇతరపూర్వ విధానాలన్నింటికంటె భిన్నమైన విశిష్టమైన విధానం అయి ఉండాలి. ఒక విధమైన ప్రక్రియలో వస్తువు వేదోపనిషత్తుల నుండి గ్రహించి కథగా అల్లి ఉపదేశాత్మకం అయి పురాణమనిపించుకొన్నది. దీనికి భిన్నంగా రాజవంశాలను, ఆ వంశ మూల పురుష చరిత్రలను చతుర్విధ పురుషార్థ ఫలప్రాప్తిలో నడచి ఇతిహాసమని మరో ప్రక్రియ నిలబడింది. సర్గోపసర్గలలో అష్టాదశ వర్ణనలలో ఏకనాయకాశ్రయాది ఉత్తమ కావ్యలక్షణాలను సంతరించుకొని మహాకావ్యం అనే ప్రక్రియ బయల్వెడలింది. మరికొంత కాలానికి కొన్ని పూర్వ ప్రక్రియలలోని లక్షణాలు కొన్ని కొత్త లక్షణాలను మేళవించి అనేక ప్రక్రియలు వెలువడినాయి. అలా పూర్వపు మహాకావ్యలక్షణాలను మేళవించుకొని కొంతమేరకు రూపంలో నూతన పరిణామాన్ని సిద్ధింపచేసుకొని బయల్వెడలిన ప్రక్రియయే కథాకావ్య ప్రక్రియ.

### 2.1.2. వైదిక వాఙ్మయంలో కథారచన సంవిధానం

మానవ జాతికి వేదజ్ఞానాన్ని పంచిపెట్టిన అపర నారాయణుడు వేదవ్యాసుడు. పంచమ వేద స్రష్ట కూడ వేదవ్యాసుడే. సనాతన ధర్మానికి మూలం వేదం. వేదం మహర్షులచే మననం చేయబడ్డ దేవతా సంబంధమైన మంత్ర సముచ్చయం. మహర్షి మననం చేసేది దేవతనే. ఆ మనన సాధనం మంత్రం. అట్టి వేదం అలౌకిక వాఙ్మయంలో అనాది కావ్యం. అపౌరుషేయం. అందుచేత వేదాన్ని

"అన్తి సన్తం న జహాత్యన్తి సంతం న పశ్యతి।
దేవస్య పశ్య కావ్యం న మమార న జీర్యతి॥"

(అథర్వవేదం - కాండం : 10 - సూక్తం : 8 - మంత్రం : 32)

అని అజరామరమైన కావ్యంగా పేర్కొన్నది.

## 2.1.3. వేదకావ్యం - శ్రుతిప్రసిద్ధి

శ్రుతియే తనను కావ్యమని ప్రకటించుకొంటూ ఇట్లా పెక్కు చోట్ల పేర్కొన్నది.

"అయం కృత్నురగృభీతో విశ్వజిదుద్భిదిత్ సోమః।

ఋషిర్విప్రః కావ్యేన"

(ఋగ్వేదం మండలం:8 - సూక్తమ్:79 - మంత్రం:1
తైత్తరీయ బ్రాహ్మణం 2-4-7-6)

ఋషి మేధావి అయిన సోముడు (పరమేశ్వరుడు) కావ్యం (వేదమంత్రం) చేత స్తుత్యుడౌతున్నాడు. వాఙ్మయం, కావ్యరూపం అయిన ఆ స్తోత్రాన్ని ఇంద్రుని(పరమేశ్వరుని) కి అనుశంసనం చేయాలి.

"ఆత్మా యజ్ఞస్య రంహ్యా సుష్వాణః పవతే సుతః

ప్రత్నం నిపాతి కావ్యమ్"

(ఋగ్వేదం 9-6-8)

ఈ మంత్రంలో వేదకావ్యం అతి పురాతన (ప్రత్నం) కావ్యం అని, యజ్ఞానికి ఆత్మభూతుడైన సోముడు (సుతః = రసః) ఈ పురాతన కావ్యాన్ని రక్షిస్తున్నట్లుగాను కీర్తింపబడింది.

వేద మంత్రాలు కావ్యాలు కూడా కనుక అనేక కథలను వర్ణించి వివరించాయి. వైదిక వాఙ్మయంలోని ఋగ్వేదంలో ఆర్ష సంప్రదాయంలో ప్రియదర్శియని ప్రసిద్ధికెక్కినవాడు దీర్ఘతముడు. ఇతడు రచించిన పెక్కు సూక్తములలో ఇతని వృత్తాంతం సూచితమై ఉన్నది (ఋగ్వేదం 1-140-161). ఇతడు అంగరాజు మహిషియొద్ద దాసిగా ఉన్న ఉశిక్కు అనే స్త్రీయందు కక్షీవంతుడను సుతుని కనెను.

ఈ బాలునికి బీజమును బట్టి దైర్ఘతమసుడు అని, క్షేత్రమును బట్టి ఔశిజుడు అని పేర్లు ఏర్పడ్డాయి. రూపసంపన్నుడు, విద్యాపూర్ణుడైన ఇతనికి భావయవ్య పుత్రుడైన స్వనయుడను రాజు తన తనయలనిచ్చి పెళ్ళి చేశాడు (బృహదారణ్యకోపనిషత్ (3-143-146). హరిశ్చంద్ర శునశ్శేపుల కథ ఋగ్వేదంలో ఉంది (ఋగ్వేదం 1-24-30) ఈవిధంగా ఎన్నో కథలను కథనం చేయటం అనేది వేదాలలో కనిపిస్తుంది.

మంత్రాలను యజ్ఞాది క్రియలకు సమన్వయింపజేసే వ్యాఖ్యాన రూపాలు వాక్య గ్రంథాలైన బ్రాహ్మణాలలో కూడ అనేక కథలు చెప్పబడ్డాయి. ఋగ్వేదీయ ఐతరేయ బ్రాహ్మణంలో హరిశ్చంద్ర, శునశ్శేపుల కథ ఉన్నది. పరీక్షిత్తు కుమారుడైన జనమేజయుని ప్రసక్తి ఉన్నది. శుక్ల యజుర్వేదీయ శతపథ బ్రాహ్మణంలో కద్రూ, సుపర్ణ, పురూరవ, ఊర్వశి, అశ్విని కుమారుల కథలు ఉన్నాయి (సజ్జారెడ్డి, గోపాలరెడ్డి 1986 : 48)

కౌషీతకి బ్రాహ్మణంలోని ఆరవ అధ్యాయానికి సరస్వతీకాండ మని పేరు. ఇందు ప్రజాపతి తన తపశ్శక్తి వలన అగ్ని, వాయువు, సూర్య చంద్రాదులు ఉదయించినట్లు, భవ, శర్వ, పశుపతి, మహాదేవాది సంజ్ఞలు గల శివమూర్తికి అలాటి నామాల కారణమైనట్లు చెప్పే చిన్నచిన్న కథలు అనేకాలు ఉన్నాయి (సూర్యనారాయణ శాస్త్రి 1982 a: 266).

కృష్ణ యజుర్వేదం యొక్క కఠసంహితలోని కఠోపనిషత్తులో రెండు అధ్యాయాలు, ఆరు వల్లులు ఉన్నాయి. ఇది గంభీరమైన అద్వైత తత్త్వానికి ప్రసిద్ధమైనది. నచికేతుని వృత్తాంతం దీనిలోనే ఉన్నది.

సామవేదం కౌథుమ శాఖకు సంబంధించిన కౌథుమ బ్రాహ్మణంలో పది అధ్యాయాలకే 'ఛాందగ్యోపనిషత్తు' అని పేరు. దానిలో సందర్భానుకూలంగా ఎన్నో ఆఖ్యానాలు ఉన్నాయి. యాజ్ఞవల్క్యుడు ఈ ఉపనిషత్తులో ప్రధాన ఉపదేష్ట. ఆరుణి, సత్యకామ, రైక్వులకు సంబంధించిన కథలెన్నో దార్శనిక రహస్యాలను బోధిస్తున్నాయి (ఛాందగ్యోపనిషత్తు 4వ ప్రపాఠకం 1-9 ఉపఖండాలు)

బృహదారణ్యకోపనిషత్తులోని రెండవ అధ్యాయంలో గార్గ్య, కాశిరాజు అజాతశత్రువుల సంవాదమున్నది. దానిలోనే యాజ్ఞవల్క్యుడు, అతని ఇద్దరు భార్యలు కాత్యాయని, మైత్రేయిలకు సంబంధించిన కథఉన్నది (బృహదారణ్యకోపనిషత్తు 2వ అధ్యాయం)

ఈ విధంగా వైదిక సాహిత్యం లౌకిక వాఙ్మయంలోని కథాకావ్య రచనకు పూర్వరంగంగా నిలిచింది అనటంలో సందేహం లేదు.

## 2.1.4. లౌకిక వాఙ్మయంలో కథాభ్యుదయం

“మానవుని మస్తిష్కంలో కథ ఉద్భవం ఎప్పుడు జరిగిందో చెప్పటం కష్టం. మానవుని భాష ఎంత ప్రాచీనమో కథకూడ అంత ప్రాచీనమైందని చెప్పవచ్చు. మాటలు నేర్చిన నాటినుంచే తనతోటివారికి, తనకంటె చిన్నవాళ్లైన వారికి తన అనుభవాలను, తాను చూసిన వింతలను, అద్భుత సంఘటనలను చెప్పడం ప్రారంభించి ఉంటాడు. అదే కథ ప్రాదుర్భావానికి నాంది పలికిందని చెప్పాలి” (సుజాతా రెడ్డి, గోపాలరెడ్డి 1986:757)

మనోరంజనాన్ని కలిగించడంతో పాటు నీతిని ధర్మాన్ని బోధించటమే

కథల ఉద్దేశం. యజమానిరంజనంతో పాటు కథలు రక్తికట్టాలి.

కథా రచన ప్రస్తావనని రాజా రాధాకాన్త దేవుని శబ్దకల్పద్రుమం అనే సంస్కృతాల నిఘంటువు - 'కథా స్త్రీలింగం. 'కథ + చింతి పూజి కథి కుంబి చర్చిశ్చేతి (3-3-105/ అఙ్, టాప్ చ)' అని తెలియజేసింది (శబ్దకల్పద్రుమః. 2వ భాగం). ఈ సందర్భంలోనే అమరసింహుని ప్రబంధకల్పన అనే అర్థాన్ని, సారసుందరి అనే గ్రంథం పేర్కొన్న "ప్రబంధేన కల్పనా అథవా ప్రబంధస్య అభిధేయస్య కల్పనా స్వయం రచనా" అనే వాక్యాన్ని, "ప్రబంధస్య కల్పనా రచనా బహూన్యత్ర స్తోక సత్యా" అనే భరతుని మతాన్ని, "ప్రబంధ కల్పనాం స్తోక సత్యాం ప్రాజ్ఞాః కథాం విదుః। పరంపరాశ్రయా యా స్యాత్ సా మతాఖ్యాయికా క్వచిత్" అనే కోలాహలాచార్యుని భావాన్ని శబ్దకల్పద్రుమం పేర్కొన్నది (శబ్దకల్పద్రుమః - ద్వితీయో భాగః)

అగ్నిపురాణం గద్యాత్మక శ్రవ్యకావ్య ప్రభేదాలను తెలియజేస్తూ కథను కూడా పేర్కొన్నది.

ఆఖ్యాయికా కథా ఖండకథా పరికథా తథా।
కథానికేతి మన్యన్తే గద్యకావ్యం చ పంచధా॥
కర్తృ వంశ ప్రశంసా స్యాద్యత్ర గద్యేన విస్తరాత్।
కన్యాహరణ సంగ్రామ విప్రలంభ విపత్తయః॥
భవన్తి యత్ర దీప్తాశ్చ రీతి వృత్తి ప్రవృత్తయః।
ఉచ్ఛ్వాసైశ్చ పరిచ్ఛేదో యత్ర యా చూర్ణకోత్తరా॥
వక్త్రం వా పరవక్త్రం వా యత్ర సాఖ్యాయికా స్మృతా।

శ్లోకైః స్వవంశం సంక్షేపాత్కవిర్యత్ర ప్రశంసతి॥
ముఖ్యస్యార్థావతారాయ భవేద్యత్ర కథాన్తరమ్।
పరిచ్ఛేదో న యత్ర స్యాద్భవేద్వా లంబకైః క్వచిత్॥
సా కథా నామ తద్గర్భే నిబధ్నీయాచ్చతుష్పదీమ్।
భవేత్ఖండకథా యాసౌ పరికథా తయోః
అమాత్యం సార్థకం వాపి ద్విజం వా నాయకం విదుః।
స్యాత్తయోః కరుణం విద్ధి విప్రలంభశ్చతుర్విధః॥
సమాప్యతే, తయోర్నాద్యా సా కథా మనుధావతి।
కథాఖ్యాయికయోర్మిశ్రభావాత్పరికథా స్మృతా॥
భయానకం సుఖపరం గర్భే చ కరుణో రసః।
అద్భుతోఽన్తే సుక్లృప్తార్థో నోదాత్తా సా కథానికా

(అగ్ని పురాణం 12-20)

ఆఖ్యాయికా, కథ, ఖండకథ, పరికథ, కథానిక అని గద్యకావ్యం ఐదు విధాలు. కవియొక్క వంశప్రశస్తి అధికంగా ఉండి కన్యాహరణ సంగ్రామ విప్రలంభ విపత్తుల వర్ణనలలో వైదర్భ్యాది రీతులు, భారత్యాది వృత్తులు ప్రవృత్తులు కలిగి ఉచ్ఛ్వాసాలు అనే పేరుగల పరిచ్ఛేదాలు ఉన్న గద్యకావ్యం ఆఖ్యాయిక. కవి తన వంశాన్ని శ్లోకాలలో సంక్షిప్తంగా చెప్పి, ముఖ్యార్థాన్ని, అంటే చతుర్విధ పురుషార్థాలను ప్రవేశపెట్టటానికి మరొక కథ చెప్పి, పరిచ్ఛేదాల విభజన చేయకుండా గాని, ఒకవేళ పరిచ్ఛేద విభజన చేసినా ఆ పరిచ్ఛేదాలకు లంబకాలనే పేర్లు ఉంచి రచించిన గద్యకావ్యం

కథ. కథా ఖండం మాత్రమే ఉన్నది ఖండకథ. ఖండకథా పరికథలలో మంత్రి లేదా వైశ్యుడు లేదా బ్రాహ్మణుడు నాయకుడుగా ఉంటాడు. కరుణారసం ప్రధానం. నాలుగు విధాలైన విప్రలంభం వర్ణింపబడుతుంది. కథ, ఆఖ్యాయికల లక్షణాలు కలిసి ఉన్నది పరికథ. ప్రారంభంలో భయానకం, మధ్యలో కరుణ, అంతంలో అద్భుత రసాలలో కూడినది కథానిక. అని అగ్నిపురాణం వివరించింది.

భామహుడు గద్యకావ్యాలను ఆఖ్యాయిక, కథ అని రెండే విధాలుగా విభజించి వివరించాడు.

"సంస్కృతానాకుల శ్రవ్య శబ్దార్థ పదవృత్తినా ।
గద్యేన యుక్తో దాత్తార్థా సోచ్ఛ్వాసా ఖ్యాయికా మతా॥
వృత్తమాఖ్యాయతే తస్యాం నాయకేన స్వచేష్టితమ్।
వక్త్రం చాపరవక్త్రం చ కాలే భావ్యర్థ శంసి చ॥
కవేరభిప్రాయ కృతైః కథనైః కైశ్చిదంకితా।
కన్యాహరణ సంగ్రామ విప్రలంభోదయాన్వితా॥
న వక్త్రాపర వక్త్రాభ్యాం యుక్తా నోచ్ఛ్వాసవత్యపి।
సంస్కృతా సంస్కృతా చేష్టాకథాపభ్రంశ భాక్తథా॥

(భామహుడు - కావ్యాలంకారః I.25-28)

సంస్కృత భాషలో అనాకులాలు, శ్రావ్యాలు (వినటానికి ఇంపైనవి), అయిన శబ్దార్థాలు పదవృత్తులు కల గద్యంలో కూడినది. ఉదాత్తమైన అర్థం కలది ఉచ్ఛ్వాసాలు (అధ్యాయాల విభజన) అయిన రచన ఆఖ్యాయిక. పదవృత్తులంటే పదాలకు సంబంధించిన సమాస

తర్జిలాంటి వృత్తులు శబ్దార్థాలు అనాకులంగాను, పదవృత్తులు శ్రవ్యంగాను ఉండాలంటారు భామహుడు. ఈ ఆఖ్యాయికలో నాయకుడు జరిగిన తన కథను తానే చెప్పుకొంటాడు. అప్పుడప్పుడు భావి విషయ సూచనకై వక్త్ర - అపరవక్త్ర ఛందస్సులలో శ్లోకాలుంటాయి. ఆఖ్యాయికలో, కవియొక్క అభిప్రాయ ప్రకటనలు కల కొన్ని కథనాలలో (statements) చిహ్నితమై ఉంటుంది. ఇందులో కన్యాహరణం, యుద్ధం విప్రలంభం, నాయకుని అభివృద్ధి వర్ణితాలు.

ఇక కథలో వక్త్రాపరవక్త్ర ఛందస్సుల ప్రయోగంగాని ఉచ్ఛ్వాస విభాగం కాని ఉండదు. సంస్కృతంలోనూ, ప్రాకృతంలోను చివరికి అపభ్రంశంలో కూడ ఈ ప్రక్రియ ఉండవచ్చు.

"అన్యైః స్వచరితం తస్యాం నాయకేన తు నోచ్యతే
స్వగుణావిష్కృతిం కుర్యాదభిజాతః కథం జనః"

(భామహుడు - కావ్యాలంకారః. I. 29)

కథలో నాయకుని చరిత్రను ఇతరులు చెబుతారు. ఉత్తమ వంశ సంజాతుడు తనను గురించి తానే స్వయంగా ఎట్లా చెప్పుకొంటాడని భామహుడు అంటాడు. దీనిని బట్టి చూస్తే భామహుని ఉద్దేశ్యంలో ఆఖ్యాయికలోని నాయకుడు సర్వసాధారణ వ్యక్తి అని తెలుస్తుంది. సాధారణుడు కాబట్టి తన కథ తానే చెప్పుకొంటాడు.

ఇక దండి, భామహుడు చెప్పిన కథాఖ్యాయికా భేదాలు నిరసించి ఈ రెంటిని కథ అనటమే ఉచితమంటారు.

అపాదః పద సన్తానో గద్య మాఖ్యాయికా కథా ।
ఇతి తస్య ప్రభేదౌ ద్వౌ తయోరాఖ్యాయికా కిల ॥
నాయకేనైవ వాచ్యాన్యా నాయకేనే తరేణ వా ।
స్వగుణావిష్క్రియా దోషో నాత్ర భూతార్థ శంసినః ॥
అపిత్వ నియమో దృష్ట స్తత్రాప్యన్యై రుదీరణాత్ ।
అన్యో వక్తా స్వయంవేతి కీదృగ్వా భేద కారణమ్ ॥
వక్త్రంచాపరవక్త్రంచ సోచ్ఛ్వాసత్వంచ భేదకమ్ ।
చిహ్న మాఖ్యాయికా యాశ్చేత్ప్రసఙ్గేన కథాస్వపి ॥
ఆర్యాదివత్ ప్రయోగః కిం న వక్త్రా పర వక్త్రయోః ।
భేదశ్చ దృష్టో లమ్భాది రుచ్ఛ్వాసో వాస్తు కిం తతః ॥
తత్ కథాఖ్యాయికే త్యేకా, జాతిః సంజ్ఞా ద్వయాఙ్కితా ।
అత్రైవాన్తర్భవిష్యన్తి శేషాశ్చాఖ్యాన జాతయః ॥
(దండి - కావ్యాదర్శః - I - 23-28)

పాద విభజన లేని పదముల సముదాయమే గద్యము. అది ఆఖ్యాయిక, కథ అని రెండు భేదాలు కలిగి ఉంటుందట! ఇక్కడ కిల (అట!) పద ప్రయోగాన్ని బట్టి ఈ భేదం దండికి అభిమతం కాదని స్పష్ట మవుతున్నది.

ఆఖ్యాయికలో నాయకుడు తానే స్వయంగా కథను చెప్పుకొంటాడు. కథలో నాయకుడు స్వయంగా కథను చెప్పుకోవచ్చు, లేదా అలాకాని కథను ఇతరులెవరైనా చెప్పవచ్చు. నాయకుడే చెప్పుకొంటే జరిగిన

యథార్థాలనే చెప్పుకొంటున్నాడు కాబట్టి తన గుణాలను తానే చెప్పుకోవటం అనే దోషం అంటదు. ఆఖ్యాయికకు కథకు ప్రాచీనులు చెప్పిన భేదాలు అసంగతాలు అంటాడు దండి. ఆఖ్యాయిక విషయాన్ని పరిశీలిస్తే కొన్ని ఆఖ్యాయికల్లో నాయకేతరులు కథను చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాబట్టి వక్త అన్యుడా? నాయకుడా అనేది భేదకారణం కాదంటాడు దండి. వక్త్రచ్ఛందం, అపరవక్త్రచ్ఛందం ఉచ్ఛ్వాసాలనే ప్రకరణాలు కలిగి ఉండటమే ఆఖ్యాయిక లక్షణమైతే, మరి కథలలో కూడా ప్రసంగవశాన వక్త్రాపరవక్త్ర ఛందాల ప్రయోగం ఉండకూడదని నియమం లేదు. ఆర్యా ఛందం వాడినట్లే వీటిని వాడవచ్చు. పైగా కథల్లోనూ ప్రకరణాలు ఉన్నాయి. కథలో లంబక విభాగం ఉన్నది. ప్రకరణాల పేర్లే తేడా. ఈ కారణాల చేత కథ, ఆఖ్యాయిక అని రెండు సంజ్ఞలతో చిహ్నితమైన గద్యం వాస్తవానికి ఒకే ప్రక్రియ. ఇక అగ్నిపురాణాదులలో చెప్పిన ఆఖ్యాయికా కథా ఖండకథా, పరికథా, కథానికా అనే జాతులన్నీ కథయందే అంతర్గతాలు.

'గద్యం కవీనాం నికషం వదన్తి' అన్న నానుడికి కారకుడైన బాణభట్టుకు కథాకావ్య నిర్మాణంలో అభిరుచి, చాతుర్యం ఉన్నవనే విషయంలో సందేహం లేదు. ఆయన తన 'కాదంబరి' గ్రంథ ఉపోద్ఘాతంలో కథా ప్రశంసలతో పాటుగా స్వరచనా సాఫల్యాన్ని కూడా ఈ విధంగా ప్రకటించాడు.

"స్ఫురత్కలాలాప విలాస కోమలా కరోతి రాగం హృది కౌతుకాధికమ్।
రసేన శయ్యాం స్వయమభ్యుపాగతా కథా జనస్యాభినవా వధూరివ ॥
హరన్తి కం నోజ్జ్వల దీపకోపమైర్నవైః పదార్థైరుపపాదితాః కథాః।
నిరన్తర శ్లేష ఘనాః సుజాతయో మహాస్రజశ్చమ్పక కుడ్మలైరివ ॥"

(కాదంబరి పూర్వభాగం పు.5 ఉపోద్ఘాతం శ్లో॥ 8,9)

ఇలాంటి మతాన్ని అనుసరించి కథలు (కథాకావ్యాలు) సకల జన హృదయానందదాయకములు, రుచిర స్వర వర్ణపద యోజనములు వివిధ రసభావ భాసితములు అయి సకలజన మనోహారిణులుగా ఉండాలని తెలుస్తున్నది.

## 2.1.5. సంస్కృత కథాకావ్య పరిచయం

మహాకావ్య లక్షణాలను స్వీకరించి ఉత్తమ కావ్యస్థాయిని అందుకొన్న కథాకావ్య ప్రక్రియ సంస్కృతంలో ఉద్భవించి పరిణత దశకు చేరిన మార్గంలో ఏయే కథాకావ్యాలను ఏయే కవులు రచించారో రేఖామాత్రంగా పరిశీలించవలసిఉంది. తద్వారా తెలుగులోని ఈ ప్రక్రియకు సంస్కృతమే మూలం కనుక ఈ పరిశీలన అవసరం.

సంస్కృత కథాకావ్యాలకు తల్లి ప్రాకృత రచన అయిన బృహత్కథ. అందుకే 'దశకుమార చరిత్ర' కథాకావ్య నిర్మాత అయిన దండి —

'భూత భాషా మయీం ప్రాహురద్భుతార్థాం బృహత్కథామ్'

అని గుణాఢ్యుని బృహత్కథను ప్రశంసించాడు.

మహామహేశ్వర జయద్రథుని 'హరచరిత చింతామణి'లో కొన్ని అభూతోక్తులతోపాటు సత్యమైన చారిత్రకాంశాలు ఉన్నాయి. దీనిలో 27వ కథ గుణాఢ్యుని వృత్తాంతాన్ని తెలుపుతున్నది

"సముద్దీపిత కందర్పాకృత గౌరీ ప్రసాదనా,
హరలీలేవ నో కస్య విస్మయాయ బృహత్కథా"

అని భట్టబాణాది కవులు బృహత్కథను ప్రశంసించారు. క్రీ.శ. 3వ శతాబ్దిలో రాయబడిందని విమర్శకుల అభిప్రాయం. క్రీ.శ. 12వ శతాబ్ది వరకు ప్రచారంలో ఉండి తరువాత భ్రష్టమైన రచన యిది (సూర్యనారాయణ శాస్త్రి 1982b: 295-298). అనేక కథలను గుదిగ్రుచ్చి వాటిలో నీతులు రాజకీయ తంత్రాలను రసోచితంగా తీర్చిదిద్ది పైశాచీ ప్రాకృతంలో కథాకథనాన్ని నడిపించాడు గుణాఢ్యుడు. కాలక్రమేణా కథలను వరుసగా అల్లడమే ఒక ప్రక్రియగా భాసించి, మహాకావ్య లక్షణాలను అలంకరించుకొని కథాకావ్య ప్రక్రియగా వికసించింది.

బృహత్కథ తరువాత చెప్పుకోదగినది 'బృహత్కథామంజరి'. దీని కర్త ఔచిత్య విచార చర్చ రాసిన క్షేమేంద్రుడు. ఇతను కాశ్మీర రాజైన అనంత వర్మ ఆస్థానకవి. క్రీ.శ. 1060 నాటివాడు.

మూడవది 'కథాసరిత్సాగరం'. 18 లంబకాలతో 124 తరంగాలలో రాయబడింది. క్రీ.శ 1080 కాలం నాటిది. కర్త సోమదేవభట్టు. ఇతను కూడ కాశ్మీర రాజైన అనంత వర్మ ఆస్థానంలోని వాడు. ఆ రాజు భార్య అయిన సూర్యవతీ దేవి కోరికపై ఈ గ్రంథాన్ని రాసినట్లు గ్రంథాంత శ్లోకాల వల్ల తెలుస్తున్నది.

ఈ మూడు గ్రంథాలు అన్ని భాషలలోకి అనువదించబడినా

ముఖ్యంగా కథాసరిత్సాగరానికి విశేష ప్రచారం లభించింది.

ఇక 'పంచతంత్రమ్' సకలజన మెరిగిన మహాగ్రంథం. దక్షిణా దేశంలోని మహిళారోప్యాన్ని పాలించిన అమరశక్తిరాజు కుమారులకు రాజనీతిని బోధించటానికి విష్ణుశర్మ దీనిని రచించాడు. ఇది క్రీ.శ. 6వ శతాబ్దినాటిది. మను, బృహస్పతి శుక్ర, పరాశర, చాణక్యాది పూర్వుల గ్రంథాలలోని ఐహిక లౌకిక, పారలౌకిక రాజకీయ నీతుల సారాన్ని బృహత్కథ లోని కథలలో ఇమిడ్చి రాసిన గ్రంథమిది. మిత్రభేదము, మిత్రలాభము, కాకోలూకీయము, లబ్ధనాశనము, అపరీక్షిత కారకము అనే అయిదు తంత్రాలలో సర్వవిధ జ్ఞానాన్ని కరతలామలకం చేస్తున్నది.

"సకలార్థ శాస్త్ర సారం జగతి సమాలోక్య విష్ణుశర్మేదమ్
తన్త్రైః పఞ్చభిరేతచ్చకార సుమనోహరం శాస్త్రమ్"

అని విష్ణుశర్మ చెప్పుకొన్న మాట యదార్థం.

'హితోపదేశమ్' అన్న మరొక కథాకావ్యమున్నది. దీని రచయిత నారాయణుడు. ఈ గ్రంథం పంచతంత్రము యొక్క రూపాంతరాలలో ఒకటి. పంచతంత్రంలోని కథలన్నీ ఇందులో ఉన్నాయి (సుజాతారెడ్డి, గోపాలరెడ్డి 1986 : 788)

'వేతాల పంచవింశతి' కథాకావ్య రచయిత శివదాసుడు అనీ, కాశ్మీర గాథలలో వల్లభదాసుడని ఉన్నది. వేతాలుడు అను పిశాచాలరాజు విక్రమార్కునకు చెప్పినట్లుగా కల్పింపబడిన ఇరవై అయిదు కథలివి.

ఇది బృహత్కథా మంజరిని అనుసరించి వ్రాయబడింది.

'వేతాల పంచవింశతి' అని ఇంకొక కథాకావ్యమున్నది. దీనికర్త జంభదత్తుడు. ఈ రెండు గ్రంథాలలో శృంగారవీర అద్భుతాది రసాలతో జీమూతవాహనాది మహాపురుషుల గాథలు వివరించబడినాయి.

'విక్రమార్క చరిత్రము' అన్న కథాకావ్యం ద్వాత్రింశత్సాలభంజిక అన్న నామాంతరంతో కూడ ప్రచారాన్ని పొందింది. ఇదే పేరుమీద పద్యకావ్యం, గద్యకావ్యం రెండూ ఉన్నాయి. వీటిలో పద్యకావ్యకర్త నందికేశ్వరుడు. నందికేశ్వర యోగి అని వ్రాతప్రతులలో ఉంది. గద్యకావ్యకర్త తెలియదు. కాలయాపనార్థం పార్వతికి ఈశ్వరుడు చెప్పినకథలివి. ఈ పద్య గద్య కావ్యాలలో ఒకే కథలు ఉన్నాయి. భోజుడు తనకు లభించిన విక్రమార్కుని సింహాసనాన్ని అధిరోహించబోగా ఆ ముప్పైరెండు సాలభంజికలు చెప్పిన కథలివి.

శాలివాహన కథ పేర 24 సర్గలుగల ప్రసిద్ధ కథాకావ్యమున్నది. వేతాల పంచవింశతి కర్త శివదాసు దీనిని రచించినట్లు ఈ కావ్య గద్యలవల్ల తెలుస్తున్నది.

'విక్రమసేన చరితము' కర్త తెలియదు. ఇదికూడ విక్రమార్కుని కథలే. విక్రమసేనుడనే రాజుకు వేతాలుడు చెప్పినట్లుగా ఏక సూత్రతను సంధానించుకొని నడచిన కథలివి.

శుకసప్తతి అనే మరొక చిత్రమైన కథాకావ్యం ఉన్నది. కర్త తెలియదు. దీనిలో నీతి మార్గాన్ని ఉపదేశించే డెబ్బై కథలున్నాయి.

కందర్పుడు అనే రాజకుమారుడు తన సేవకుడైన దేవశర్మను కార్యాంతరం దూరప్రాంతానికి పంపి, అతని భార్యను పొందాలని వెళ్తాడు. ఆ రాకుమారుని బుద్ధిని గ్రహించిన ఆ సేవకుని పెంపుడు చిలుక రోజుకొక నీతికథ చెప్పి ఆ రాకుమారుని వెనుకకు మళ్ళించి, యజమాని భార్య శీలాన్ని కాపాడుతుంది. ఈ కావ్యంలో మునివైరాగ్యం, స్త్రీ సాహసం శ్రీశైల మాహాత్మ్యము, రజకీ గాథ, విప్రకథ, పితాపుత్ర సంవాదము, శూద్రమాహాత్మ్యం మొదలైన కథలున్నాయి. చివరిసారిగా ఆ సేవకుని భార్య ప్రభావతి కోసం వచ్చిన రాకుమారుడు ఆసీనుడై ఉండగా తనను మింగవచ్చి తినలేక ఆగిపోయిన పిల్లిలో ఆ చిలుక ఇలా అంటుంది.

"కిం త్వం రోదిషి మార్జార నచారిర్నచ తస్కరః
నంద భూప కుమారోయం పరనారీ సహోదరః"

ఈ మాటలకు రాకుమారుడు లేచి వెళ్ళిపోతాడు. చిలుక కథలు విన్న అన్ని జంతుజాలాలను నీతిమార్గ వర్తనలో చైతన్యవంతులను చేసాయి. మిగిలిన కథాకావ్యాలకన్నా సంస్కృతంలో శుకసప్తతి భిన్నమైన కథాకావ్యం. మిగిలిన కావ్యాలలో రాజులు సాహసౌదార్యాదులు వర్ణితాలు. కాని దీనిలో నీతి, శాంతి, ధర్మస్థాపన కోసం సాధారణజన జీవనోదాహరణలలో వర్ణితమైన కథలున్నాయి. బహుశా తెలుగులో స్వతంత్ర కథాకావ్యంగా పేరు తెచ్చుకొన్న అనంతుని భోజరాజీయానికి ఇది ఒక వెలుగు బాటను చూపించింది అనవచ్చు. అనంతుడు కూడ నీతికి, జాతికి ప్రాముఖ్యమిచ్చారు. గోవ్యాఘ్ర సంవాదాన్ని, శ్రీశైల మాహాత్మ్యాన్ని

సందర్భ వశంగా అనువాదం చేసే విప్రనికథ, యాత్రికుడు, వంటరుల కథలు ఉన్నాయి. ఇవి అనుకరణాలు, అనుసరణాలు కాకపోవచ్చు. కథావస్తువును ఎంచుకోవడంలో ఒకింత సాదృశ్యమున్నది. అనంతుడు సత్యవ్రతం అనువాదం మొదలైన వాటికి ప్రాముఖ్యమిచ్చాడు.

సంస్కృత కథాకావ్య సాహిత్యాన్నంతటినీ ప్రధానంగా నాలుగు విభాగాలు చేయవచ్చు. 1. ఆలంకారిక శైలిలో రచింపబడిన గద్యకావ్యాలు – సుబంధుని 'వాసవదత్త', బాణుని 'కాదంబరి', దండి దశకుమారచరిత్ర మొదలైనవి. 2. సాహసాద్భుత కథలు – ఇవి కాల్పనికతతో (Romanticism) కూడిన కథలు. ఈ విభాగంలో బృహత్కథ, శుకసప్తతి, విక్రమార్కుని కథలవంటివి గణింపబడతాయి. 3. రాజనీతి వ్యవహార జ్ఞానాన్ని బోధించటానికి పుట్టిన కథలు – పంచతంత్రాది కథలు. 4. ధర్మ బోధనకై పుట్టిన మత సంబంధమైన నేపథ్యంలో రచింపబడిన కథలు. ఈ విభాగంలో బౌద్ధ, జైన కథలను గ్రహించవచ్చు. లౌకిక వాఙ్మయం లోని కొన్ని కథాకావ్యాలు –

| కథాకావ్యం | కవి |
|---|---|
| బృహత్కథ | : గుణాఢ్యుడు. |
| బృహత్కథా మంజరి | : క్షేమేంద్రుడు. |
| కథాసరిత్సాగరం | : సోమదేవ సూరి. |
| పంచతంత్రం | : విష్ణుశర్మ. |
| హితోపదేశం | : నారాయణుడు. |

| | |
|---|---|
| అవధాన శతకం (బౌద్ధ సంబంధ కథలు | : —— |
| కల్పిహోణా కథలు (బౌద్ధ సంబంధ కథలు | : శివస్వామి |
| జాతకమాల (బోధిసత్త్వుని పూర్వ జన్మ కథలు) | : —— |
| సూత్రాలంకారం (కల్పనా మండితము) | : కుమారలాతుడు |
| భావ ప్రపంచ కథ | : —— |
| వేతాల పంచ వింశతి | : శివదాసుడు (వల్లభదాసుడు) |
| వేతాల పంచ వింశతి | : జంభదత్తుడు |
| సింహాసన ద్వాత్రింశిక కథలు | : జైముని క్షేమంకరుడు |
| పంచ దండ ఛత్ర ప్రబంధం | : —— |
| విక్రమార్క చరిత్ర (పద్యకావ్యం) | : నందికేశ్వరుడు (నందీశ్వరయోగి) |
| విక్రమార్క చరిత్ర (గద్యకావ్యం) | : —— |
| మాధవానల - కామ కందల కథ | : ఆనందుడు |
| విక్రమోదయం | : —— |
| విక్రమ సేన చరితము | : —— |
| శాలివాహన కథ | : శివదాసు |
| వీర చరిత్ర | : అనంతుడు |
| పురుష పరీక్ష | : విద్యాపతి |

| | |
|---|---|
| ధూర్తాఖ్యానం (ప్రాకృతం) | : హరిభద్రుడు |
| కథాకౌతుకం | : శ్రీవర కవి |
| శుక సప్తతి | : —— |
| భోజ ప్రబంధం | : బల్లాల దేవుడు |
| భరటక ద్వాత్రింశిక | : — |
| విద్ధసాలభంజిక (ప్రాకృతం) | : రాజశేఖరుడు. |

## 2.2. తెలుగులో కథాకావ్య ప్రక్రియ

సాహిత్యంలో ఒకానొక యుగంలో ఒకానొక ప్రక్రియ ప్రబలంగా ఉంటుంది. అనేక ప్రక్రియలు ఒకే కాలంలో తలయెత్తితే వాటిలో కొన్ని మాత్రమే అగ్ర స్థానంలో నిలబడతాయి. మరికొన్ని పరిణతి చెంది వ్యాప్తిని సంపాదించినా అగ్రగాములుగా నిలబడలేవు. మరికొన్ని పరిణతి చెందక ఆరంభ స్థాయిలోనే ఉంటాయి. శ్రీనాథుని యుగంలో అనేక సాహిత్య ప్రక్రియలు వెలువడిన మాట చారిత్రక సత్యం. అందులో కావ్య ప్రక్రియ అగ్రగామి. కథాకావ్యం, వీథి, పురాణాది ప్రక్రియలు పరిణతి చెందినప్పటికీ అవి అగ్రస్థానంలో నిలువలేక పోయాయి. పద సాహిత్య ప్రక్రియాదులు ఆరంభదశలోనే నిలిచిపోయాయి. శ్రీనాథ యుగంలోనే కథాకావ్య ప్రక్రియ చెప్పుకోదగినంత ప్రాచుర్యాన్ని పొందటానికి మధ్యయుగాలలోని రాజులు, వారి పాలనకు సంబంధించిన రాజకీయ, చారిత్రక నేపథ్యాలు కారణాలైనాయి. ఈ అంశం మరింత విపులంగా 2.2.2. లో చర్చించటం జరిగింది.

తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో కథాకావ్య ప్రక్రియా లక్షణాన్ని ప్రయోగించాడని, 13వ శతాబ్ది నడిమి కాలంలో తిక్కనగారు తెలుగు సాహిత్యంలో కథాకావ్య ప్రక్రియను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాడని, కథాకావ్య ప్రక్రియ మీద తిక్కనకు ఉన్న అభిమానం కారణంగానే మూలఘటిక కేతనను ప్రోత్సహించి, దశకుమార చరిత్రను ఆంధ్రీకరింప

చేయించి, దాన్ని అంకిత మందుకొన్నాడని ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు భావించారు (సుబ్రహ్మణ్యం 1991: 52-53). ఈ విధంగా తెలుగులోని కథాకావ్య ప్రక్రియకు తిక్కన బీజావాపం చేయగా కేతన ప్రయత్నంలో అది మొలకెత్తింది అని భావించవచ్చు.

వంశ కథాకావ్యం - కథాకావ్యం

నాచన సోమన చెప్పుకొన్న తన నవీన గుణ సనాథత్వాన్ని గురించి చర్చిస్తూ అతని ఉత్తర హరివంశం 'వంశకథాకావ్యమని' అది కథాకావ్య ప్రక్రియలో ఒక విశిష్ట ప్రయోగమని ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు భావించారు (సుబ్రహ్మణ్యం 1991: 88). వంశ కథాకావ్యంలో మూడు తరాల కథ ఉండాలని వంశ కథాకావ్యానికి లక్షణాన్ని వివరించారు (సుబ్రహ్మణ్యం 1991: 89). ఉత్తర హరివంశంలో అంగిరసం వీరరసం కాబట్టి అది వంశ కథాకావ్యమేనని వారు వివరించారు. కథాకావ్యంలో కథలు వేరైనా నాయకుడు ఒక్కడే ఉన్నట్లు భాసిస్తుందని ఈవిధంగా కథాకావ్యానికి వంశకథాకావ్యానికి తేడాను వివరించారు (సుబ్రహ్మణ్యం 1991: 99)

విలాస కావ్యం కథాకావ్యంలోని ఒక ప్రయోగం

శ్రీనాథుని కావ్య స్పృహ గురించి వివరిస్తూ - శ్రీనాథుడు కథాకావ్యానికి అభినవ ప్రయోగం చేశాడని, శ్రీనాథుని కలం సాహిత్యంలో విజృంభించేనాటికి కథాకావ్య ప్రక్రియ పరిణతి చెందుతూన్న ప్రయోగ దశలో ఉన్నదని ఆచార్య సుబ్రహ్మణ్యంగారు (1991: 109) వివరించారు.

శ్రీనాథుని హరవిలాసకావ్యం ఒక విచిత్రమైన కథాకావ్య ప్రయోగంగా కీర్తికెక్కిందని, శ్రీనాథుని నవ్య ప్రయోగానురక్తికి హరవిలాసకావ్యం ఒక మచ్చు తునక అని, విలాసకావ్యం అనే పేరులో కథాకావ్య ప్రక్రియకు ఒక వినూత్న ప్రయోగాన్ని శ్రీనాథుడు అందించాడని సుబ్రహ్మణ్యం గారు (1991:123) వివరించారు. దీనిలో వీరశైవ మతానికి సంబంధించిన షట్స్థల జ్ఞాన లక్ష్యం ప్రతి కథలో ప్రబంధ ధ్వనిగా ప్రతీయమానమైనది. అంటే ఈ కావ్యంలోని కథలన్నింటికీ అంతస్సూత్రత శైవ మతాభక్తి.

ఇదేవిధంగా నిశ్శంక కొమ్మన చేసిన కథాకావ్య ప్రయోగం శ్రీనాథుని ప్రయోగం కంటె విలక్షణమైనదని, అతని శివలీలా విలాస కావ్యంలో 36 శివలీలలను కాలక్రమంగా అమర్చడమే అంతస్సూత్రమని సుబ్రహ్మణ్యం గారు (1991:123) వివరించారు.

## 2.2.1. తెలుగులో కథాకావ్యాలు

'తెలుగులో కేతన చంపూరూపంలో దశకుమార చరిత్ర ను రచించి కథాకావ్యాలకు శ్రీకారం చుట్టాడు. అది దండి మహాకవి సంస్కృతంలో రచించిన గద్య కావ్యానికి అనువాదం. తరువాత మంచన 'కేయూరబాహు చరిత్ర'ను రాశాడు. రాజశేఖరుని 'విద్ధసాలభంజిక' అనే సట్టకానికి మార్పులు చేర్పులు చేసి కొన్ని నీతి కథలను చెప్పి మంచన దీన్ని కథాకావ్యంగా రాశాడు. తర్వాత జక్కన 'విక్రమార్క చరిత్ర' ఈ కోవలో చూడదగింది. అనంతుని 'భోజరాజీయము', కొరవి గోపరాజు 'సింహాసన ద్వాత్రింశిక', పుల్లేటి రామభద్రుని 'సకలకథాసార సంగ్రహము', వెన్నెలకంటి అన్నయ

'షోడశకుమార చరిత్ర', కూచిరాజు ఎర్రన 'బేతాళపంచవింశతి', పాలవేకరి కదిరీపతి 'శుకసప్తతి', అయ్యలరాజు నారాయణ 'హంసవింశతి', ఎర్రన 'సకల కథానిధానము' తెలుగు సాహిత్యంలో చెప్పుకోదగ్గ కథాకావ్యాలు. "ఇవి తనదు కల్పనా సామర్థ్యముతో ప్రబంధ ఫక్కీలో వ్రాయబడిన మనోహర కావ్యములు" అని గడియారం రామకృష్ణ శర్మగారు అన్నారు (రామకృష్ణశర్మ 1982: i, ii)

కథాకావ్యాలన్నీ సంస్కృత కథాకావ్యాలకి అనువాదాలు కావు. "స్వతంత్ర సంపుటీకరణాలు కూడ వీటిలోకి చేరుతై" అని అన్నకొని మాధవరావు గారు వివరించారు (మాధవరావు 1976:12).

'దశకుమార చరిత్ర', 'కథాసరిత్సాగరం', 'కేయూర బాహు చరిత్ర', 'భోజరాజీయము', 'విక్రమార్క చరిత్ర', 'షోడశకుమార చరిత్ర', 'ద్వాత్రింశత్సాల భంజికలు', 'శుకసప్తతి', 'హంసవింశతి' మొదలైన కథాకావ్యాలలోని కథలకు మూలం సంస్కృత వాఙ్మయం. సంస్కృత కథలకు కేవలం అనువాదాలు కాకపోయినా, అనుకరణలైన కథలు కొన్ని తెలుగులో ఉన్నై. ఇవి కాక మరికొన్ని స్వతంత్ర కథాసంపుటాలు - ఆరగా వెంకయరాజు మర్యాదరామన్న కథలు, భేతాళపంచవింశతి కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, కాశీమజిలీ కథలు, మర్యాదరామన్న కథలు, రామేశ్వర మజిలీలు, భట్టివిక్రమార్కుల కథలు, భోజకాళిదాసకథలు, నీతిచంద్రిక మొదలైనవి కూడ కథాకావ్య ప్రక్రియకు సంబంధించినవే. "అట్టి కథాకావ్యాలలో నీతి ప్రతిపాదకములు, ధర్మబోధకములు కొన్ని, మఱికొన్ని సాహస పరాక్రమ వీరోదాత్తాది గుణశోభితము లయిన అద్భుత రస సమన్వితములు" అని అన్నకొని మాధవరావు గారు విశ్లేషించారు (మాధవరావు 1976 : 12)

తెలుగు కథాకావ్యాలు.

| కృతికర్త | కాలం | కృతి | కృతిభర్త |
|---|---|---|---|
| 1. మూలఘటిక కేతన | 13శ॥ | దశకుమారచరిత్ర | తిక్కన |
| 2. మంచన | 13శ॥ | కేయూర బాహుచరిత్ర | గండయ మంత్రి |
| 3 జక్కన | 15శ॥ | విక్రమార్క చరిత్రము | వెన్నెలకంటి సిద్ధయ మంత్రి |
| 4 అనంతుడు | 15శ॥ | భోజరాజీయము | అహోబల దేవుడు (నృసింహ దేవుడు) |
| 5. కొఱవి గోపరాజు | 15శ॥ | సింహాసన ద్వాత్రింశిక | హరిహర నాథుడు |
| 6. దూబగుంట నారాయణుడు | 15శ॥ | పంచతంత్రం | బసవరాజు (ఉదయగిరి ప్రభువు) |
| 7. కూచిరాజు ఎర్రన | 15శ॥ | సకలనీతి కథానిధానము | తిరుమల వేంకటేశ్వరుడు |
| 8 వెన్నెలకంటి అన్నయ | 15శ॥ | షోడశకుమార చరిత్రము | సూరామాత్యుడు (తండ్రికే అంకితం, పీఠిక అలభ్యం) |
| 9 బైచరాజు వెంకటనాథుడు | 16శ॥ | పంచతంత్రం | హరిహర నాథుడు |
| 10 భానయ | 16శ॥ | పంచతంత్రం | బండారు లక్ష్మీనారాయణ (సంగీత సూర్యోదయ కర్త) |
| 11 కదిరీపతి | క్రీ.శ 1660 | శుకసప్తతి | శ్రీరాముడు |
| 12 పవరంచిన నారాయణకవి | 1650 | కువలయాశ్వచరిత్ర | నారాయణ రాజు (పెంపుడు తండ్రి) |
| 13 అయ్యలరాజు నారాయణుడు | 19శ॥ | హంసవింశతి | ——— |

## 2.2.2. తెలుగులో కథాకావ్యాలు 15వ శతాబ్దిలోనే ఎక్కువగా రావటానికి కారణాలు

కథాకావ్య ప్రక్రియ క్రీ.శ. 13 నుండి 17 శతాబ్దాల మధ్య విస్తరిల్లింది. ఐతే 15వ శతాబ్దిలోనే ఎక్కువ కథాకావ్యాలు వెలువడినాయి. ఆంధ్ర సారస్వతంలో ప్రత్యేకత సంతరించుకొన్న శ్రీనాథయుగము 15వ శతాబ్ది. శ్రీనాథయుగానికి పూర్వమే భారత రామాయణాది పురాణాల ఆంధ్రీకరణ పూర్తయింది. తత్కారణంగా ఈ యుగంలోని కవులు వినూత్న ప్రక్రియా రచనలకై ప్రయత్నించారు. ఫలితంగా ఈ యుగంలోనే ప్రధానమైన కవితా ధోరణులు వెలువడినాయి. విద్వదౌషధంగా పేరొందిన హర్ష నైషధాన్ని శ్రీనాథుడు ఆంధ్రీకరించాడు. ఈ విధంగా శృంగార రస ప్రధానమైన ఒక కావ్యం ఈ కాలంలో వెలువడింది. పురాణ ఘట్టాల ఆధారంగా స్థలమాహాత్మ్య గ్రంథరచన ఈ కాలంలోనే జరిగింది. పదకవితా రచనకు ఆరంభం ఈ కాలమే. వైయుక్తికమైన కవి ప్రతిభా పాండిత్యాలకు ప్రాధాన్యం కలగటం ఈ యుగంలోనే మొదలైంది. ధర్మ ప్రబోధాలకు కాక అనేక విధాలైన ఇతివృత్తాలకు, సాహిత్య రచనా రీతులకు కవులు ప్రాధాన్యం ఇచ్చారు. పద్యరచనలో ఎన్నో సొగసులకు స్థానం కల్పించబడింది. యుగకర్త శ్రీనాథుని 'మరుత్తరాట్చరిత్ర', 'శాలివాహన సప్తశతి' అలభ్యమైనప్పటికీ పేర్లను బట్టి కథాకావ్యాలు అని గ్రహించవచ్చు. "అద్భుత వీర సాహస కృత్యాలలో ఒప్పే ఈ కథాకావ్యాలు వినోద ప్రధానాలై మనస్సులను అలరించి తెలుగు భాషా సాహిత్యాల పట్ల అభిరుచిని పెంపొందించే

ఉద్దేశంతో ఈ కాలంలో ఎక్కువ సంఖ్యలో వెలువడి ఉంటాయి" అంటారు భూమయ్య గారు (భూమయ్య 1983:15,16).

"కథా కావ్యాలలో రస భావ నిరంతరత్వం లేకపోయినా వస్తు వైచిత్రి చేత మానవ హృదయాల్లోని నిగూఢమైన ఉద్వేగ కార్య చిత్రణ చేత ఎక్కువ మంది సహృదయులకు ఆహ్లాదం కలిగించ గలిగాయి. ఇంతేకాక వస్తు గవేషణా పరులైన నాటి కవులను ఈ రంగం విస్తృతమైన భిన్న భిన్న కథాసమూహంలో" ఆకర్షించి ఉంటుందని కూడ భూమయ్యగారు వివరించారు (భూమయ్య 1983: 15,16).

రాజు యొక్క రాజకీయ అధికారాల సామ్రాజ్య పోషణ, కవి తన స్వతంత్రతను నిలబెట్టుకోవాలనే కోరిక వల్ల 15వ శతాబ్దిలోనే కథా కావ్యాలు ఎక్కువగా వచ్చాయి అని కనకదుర్గగారు భావించారు.

అసలు ఈ కథాకావ్యాలు 15వ శతాబ్దిలోనే ఎక్కువగా రావటానికి కారణం అప్పటి రాజ్యం బాగా బలపడి రాజు అధికారుడు అనే భావన స్థిరపడటమే. కవి పండిత పోషకుడైన రాజు తన అధికారాన్ని ప్రచారం చేసుకోవటానికి జనంలో వ్యాపింప చేయటానికి సాహిత్యాన్ని సాధనంగా వాడుకోవటం కథా కావ్యాల రచనకు ప్రోద్బలమైందని కనకదుర్గగారు అన్నారు (కనకదుర్గ 1992: 8,9).

తన కీర్తింపు కోసం రాజు యొక్క ప్రోత్సాహంలో కవి తన ప్రతిభా పాండిత్యాలను కథాకథన నైపుణ్యాన్ని నిరూపించుకోవటానికై కాల్పనిక కథల్లో ఎక్కువగా రాజుల చరిత్రను చెప్పటం ప్రధానంగా పెట్టుకొని

సాగిన ప్రక్రియ యిది. “జనజీవితంలోని అనుభవాలకి అద్దం పడుతూ విశిష్ట పంథాలో నూతనోల్లాసాలను కల్పించే విధంగా కథలను కూర్చి, కథా కథన పాటవంలో కావ్యరచన చేయటం” కనిపిస్తుందని, తమ ఉనికి గుర్తింపుకోసం రాజు, కవి ఇద్దరూ కలిసి పూనుకోవటమే దీని ఆవిర్భావానికి మూలకారణం. శ్రీనాథుని వంటి ప్రసిద్ధ కవుల రచనలలో పోటీ పడలేక పోయినా సామాన్య కవి తన స్వతంత్రత, గుర్తింపుకోసం పడిన తాపత్రయ ఫలితమే కథాకావ్య ప్రక్రియ ఆవిర్భావం (కనకదుర్గ 1992: 8,9).

## 2.3. కథాకావ్యం ఇతర ప్రక్రియలు

కథాకావ్యాలలో ఒక కథను అంటి వేరొకకథ, దానిని అంటి వేరొక కథ మాలు దారాలవలె ఒకదానిలో ఇంకొకటి అల్లుకొని పెద్ద కథగా రూపొందుతుంది.

ఇతిహాసం – పురాణం – కథాకావ్యం.

ఇతిహాసంలో ప్రధానమైన కథ ఒకటి. అందులో భిన్న ప్రయోజనాలను ఉద్దేశించి పెక్కు ఉపాఖ్యానాలు ఉంటాయి.

పురాణాలలో ఇతిహాసంలోలాగ ప్రధానకథ ఉండదు. పెక్కు కథల సమాహారమది. ఈ కథలు ధర్మ, నీతి శాస్త్రాలను, సంసార తరుణోపాయాలను బోధిస్తుంటాయి. ఈ కథలకి ఒకదానితో ఒకదానికి సంబంధం ఉండదు. అన్ని కథలు భగవంతుని లీల అనే స్థూల సూత్రానికి కట్టుబడి ఉంటాయి.

కథాకావ్యంలో పై రెండు ప్రక్రియలలోకన్నా కథ చెప్పే తీరులో భిన్నత కనిపిస్తుంది. **కథ ముగియక ముందే అవాంతరంగా కథలో కథ** ఇట్లా పెక్కు కథలు హారంగా అల్లబడతాయి. అట్టి హారంలో దారంగా సూత్రకథ ఉన్నా దానికి ఎక్కువ ప్రాధాన్యం ఉండదు. కథలన్నీ అనేక కోణాలలో మానవ జీవితాన్ని చిత్రిస్తాయి. నవరస వర్ణన అద్భుత చర్యలు గోచరిస్తాయి.

**కథా కావ్యాలలోలాగ పురాణేతిహాసాల్లో** ఉపాఖ్యానాలు పైకి గోచరించినా మధ్యమధ్య వచ్చే ఉపకథలన్నీ వివిధ సందర్భాలలో

ప్రధాన కథకు పోషకాలుగా కూర్చబడి ఉంటాయి. అట్టి ఉపకథలు ప్రధాన కథలోని భావాలను విపులపరచి విశదీకరించటానికి ఉపమానాల వలె ఉపకరిస్తాయి. అట్టివి లేకపోయినా ప్రధానకథ స్వయం సంపూర్ణమే అంటారు విన్నకోట మాధవరావుగారు(మాధవరావు 1976: 13,14)

ప్రబంధాలు - కథాకావ్యాలు

ప్రబంధాలలో ప్రధానకథ పోషించబడినా అవి వర్ణనా ప్రధానాలు కావటంతో కథాకథనానికి అంత ప్రాధాన్యం కనిపించదు. కథ ద్వితీయ స్థానం మాత్రమే ఆక్రమిస్తుంది.

పురాణాలలోని ప్రబంధాల్కు కాలైన విషయాలను రసోచితంగా వెలయించేవి కథాకావ్యాలు.

ప్రబంధంలో ఒకే కథ కావ్యవస్తువుగా ఉంటుంది. వర్ణనలు అధికంగా ఉంటాయి. కథా కావ్యంలో పెక్కుకథలుంటాయి. కథకు సరిపడేవి, రసపోషణకు ఉపకరించేవి అయిన వర్ణనలు కొద్దిగా మాత్రమే ఉంటాయి.

"ప్రబంధము కావ్యమే అయినను ప్రబంధమందు వస్త్వైక్యము, ఏక నాయకాశ్రయత్వం, రసాధిక్యత, నాటకీయత, అలంకారిక రచన, స్వతంత్ర రచన మున్నగు కళాధర్మముల కధిక ప్రాధాన్యముండుటచే... ప్రత్యేక కావ్య ప్రక్రియా భేదముగా పరిగణింపబడుచున్నది" (నాగయ్య 1983: 548)

కథాకావ్యాలలో ఏకనాయకాశ్రయం ఉండదు. ఉదాహరణకు దశకుమార చరిత్రలో పదిమంది రాజులు నాయకులు. అష్టాదశ వర్ణనా నిబంధన లేదు. స్వతంత్ర కథారచనయే కాని ప్రబంధాలలో వలె బీజప్రాయపు

కథను పెంపొందించటం ఉండదు. పూర్తి కల్పనాయుక్తమైన అనేక కథల సంపుటి ఇది. శృంగార రసాధిక్యత ఒక నిబంధన కాదు. వీటిలో వీర అద్భుతాలు ప్రధానాలు. శృంగార హాస్యాలు గౌణం. ఉదాహరణకు భోజరాజీయంలో కథఅంతా భోజసంబంధిగా భాసించి ఏకనాయకత్వం పైకి కనిపించినా, అంతకన్నా ఆ కావ్యంలో నీతిబోధకమైన ఇతర కథలకే ప్రాధాన్యం అధికంగా ఉంది. అదే ప్రబంధంలో అయితే నాయకునికి సంబంధించే కథమాత్రమే నడుస్తుంది. అదీ శృంగార రస ప్రధానంగా నాయక ప్రాముఖ్యం కలిగి మాత్రమే ఉంటుంది. కథకు నాయకుడే కేంద్ర బిందువు.

అంటే ప్రబంధాల్లో నాయకుని కోసం కథ సృష్టించబడితే కథాకావ్యాలలో కథ కోసం పాత్రలు సృష్టించబడతాయి.

## 2.4. కథాకావ్యాలు లక్షణాలు

కథా కావ్యాలపై ఇంతవరకు జరిగిన చర్చ ఆధారంగా కథాకావ్య లక్షణాలను ఈ క్రింది విధంగా గుర్తించవచ్చు.

1. ఒక సూత్ర కథలో అవాంతర కథలు చొప్పించటం.
2. వస్తువు దేశీయం కావటంలో కావ్యాలలో కనిపించని పామర జాన పదుల పాత్రలు ప్రముఖంగా చిత్రించబడటం. అందుకే జాతీ వార్తల ప్రయోగానికి అవకాశం ఎక్కువ అయింది.
3. కథాకథనం, కథన చమత్కారం ప్రాణం
4. వస్తు ప్రధానం
5. కథ అద్భుతావహం అయ్యుంటుంది.
6. ఒక నీతిని, లేదా ఒక సత్యాన్ని లేదా ఒక తత్త్వాన్ని తేలికగా బోధించే సాధనంగా కథ అమరటం ( శివకుమార్ 1973 :17).
7. కథ కవి లోకజ్ఞతకు నిదర్శనంగా ఉండటం.

## 3.0. జాతి వార్తా చమత్కారాలు : సిద్ధాంత చర్చ

15వ శతాబ్దిలో తెలుగు సాహిత్య గతిలో చెప్పుకోతగ్గ మార్పు వచ్చింది. "సమకాలీన సమాజంలోని వాస్తవిక జీవితాన్ని అనుభవిస్తూ సాహిత్య జీవితంలోకూడ దానిని ప్రతిఫలింప చేయాలన్న తపన, ప్రయత్నం ఈ యుగరచనలలో కనబడుతుంది. ఈ విధమైన ప్రవృత్తికి శ్రీకారం చుట్టినవాడు శ్రీనాథుడు" (సుబ్రహ్మణ్యం 1991 :156). సమాజంలో కనిపించే కొన్ని వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా తన అనుభవాన్ని జోడించి ఆశువుగా చాటురూపంలో వెలువరించడం ఈ మహాకవి ప్రత్యేకత. ఈ అనుభవ పూర్వకమైన వాస్తవికతను చమత్కారోక్తులుగా చాటువులలో మాత్రమే చెప్పడం కాకుండా తన గ్రంథాలలో ప్రతిఫలింప చేసిన మొదటి వ్యక్తి కూడా శ్రీనాథుడే.

ఈ విధమైన సామాజిక వాస్తవాలకు స్పందించి, ఆ స్పందనలను కవిత్వ రూపంలో వెలువరించటం, కావ్యాలలో పొందుపరచటం అనే నూతన కవిత్వ రచనా ధోరణి క్రీడాభిరామంలో కూడ కనిపిస్తుంది. ఈ ధోరణి శ్రీనాథ యుగంలోని కథాకావ్యాలయిన విక్రమార్క చరిత్రము, భోజరాజీయము, సింహాసన ద్వాత్రింశిక మొదలైన కావ్యాలలోను శ్రీనాథయుగానంతర కథాకావ్యాలైన శుకసప్తతి, హంసవింశతి లలోను మరికొంత ముందుకు వెళ్ళి కృష్ణదేవ రాయలలోను కనిపిస్తుంది.

శ్రీనాథ యుగంలోని కథాకావ్యాలన్నీ, సామాజిక వాస్తవిక

స్థితి నిరూపణ (జాతి) ఉద్యోతన (వార్త) చమత్కార యుక్తంగా చెప్పడం అనే విషయంలో శ్రీనాథుని చాటువులో నడచినవే.

“ఆంధ్ర సాహిత్యములో జాతి వార్తలను విరివిగా ప్రయోగించిన వారు దక్షిణాంధ్రయుగ కవులని చెప్పవచ్చును. జాతి వార్తలకు సంస్కృతాలంకారికులు నైఘంటికులును ఆయా లక్షణములను చెప్పినను దక్షిణాంధ్ర యుగ కవులే వీటికి మిగుల ప్రాచుర్యమును కల్పించి తెలుగులోనికి తెచ్చి యున్నారని చెప్పవచ్చును” అని లూకానందంగారు వివరించారు (లూకానందం 1993: 405). ఈ ప్రయోగ ఆరంభ వికాసాలు శ్రీనాథ యుగంలోనే జరిగినా అవి ఆ కావ్యాల అవతారికలలో స్పష్టంగా వ్యాఖ్యానం చేయబడలేదు. ఇవి అనంతర కవులచేత వ్యాఖ్యానం చేయబడినాయి.

జాతి వార్తా చమత్కారాలు వివిధ అర్థాలలో ప్రయోగించబడినా శ్రీనాథుని కాలంనాటికి వీటికి ఒక ప్రత్యేకమైన అర్థం స్థిరపడటమే కాక సాహిత్యంలో ఒక ప్రస్థానంగా ఏర్పడ్డాయి.

## 3.1. తెలుగు కావ్యాలంకారికలలో జాతి వార్తా చమత్కారాల ప్రస్తావన

పరస్పర సంబంధం కలిగిన ఈ జాతి వార్తా చమత్కారాలను ముఖ్య కవితా లక్షణాలుగా శ్రీనాథయుగానంతర కవులు గుర్తించారు. కావ్యాలంకారికలలో తమ కవిత్వ లక్షణాలను వివరిస్తూ 'జాతి వార్తా చమత్కారము'లనే పదాలను వాడిన మొదటికవి చేమకూర వేంకటకవి.

"తారస పుష్టి మై ప్రతి పదంబున జాతియు వార్తయున్ చమ
త్కారము నర్థగౌరవము గల్గ ననేక కృతుల్ ప్రసన్న గం
భీర గతిన్ రచించి మహి మించినచో నిక శక్తు లెవ్వర
య్యా! రఘునాథ భూప రసికాగ్రణికిన్ జవిసేయ చెప్పఁగాన్"

(విజయ విలాసము I-31)

చేమకూర వేంకటకవి తరువాత జాతివార్తలకు అధిక ప్రాముఖ్య మిచ్చినవాడు సవరము చిననారాయణ కవి.

ఒకచో శబ్ద నిగుంఫనంబు, ఒకచో యుక్తిక్రియా గౌరవం
బొకచో నద్భుత జాతి వార్తలొకచో నుల్లంఘితార్థ ప్రస
ప్రకరంబుం గనిపించినన్ మదికి సంభావింప నర్థంబుగా
కకటా! యేమియు లేని కబ్బమది యాహ్లాదంబు గావించునే

(కువలయాశ్వ చరిత్రము: 1-12)

పైగా సవరం చిననారాయణకవి ఆశ్వాసాంత గద్యాలలో తనను తాను

"... జాతి వార్తా కథ లనొ మొదట సంధాయకుడు ..."నని చెప్పుకొన్నాడు కూడ (లక్ష్మీనరసింహారావు 1988:26)

అట్లాగే కొఱ్ఱా వేంకటేశ్వర్లు తన 'విమలాంగీ పరిణయం' లో ప్రయోగించినట్లు ఆరుద్రగారు ఉదహరించి చూపారు. (ఆరుద్ర 1966: 270)

"ప్రతిపద ప్రాపితార్థ గౌరవము గాక
రీతి వృత్తి 'చమత్కార జాతి వార్త'
లలర చేసిన గతి గూర్చి -"

బైచరాజు వెంకటనాథుడు తన 'పంచతంత్రం' అవతారికలో

సీ. "... ... ఒకడు వార్తా సమున్నతి వెలుంగు
... ... ఒకడు జాతి శ్లాఘ కుబ్బుచుండు"

(బైచరాజు పంచతంత్రము- అవతారిక 14)

అని ప్రయోగించాడు.

సారంగు తమ్మయ్య "జాతుల వార్తల ఉపమల రీతుల బహు బంధముల... కృతులొనరించు ..." అని ప్రాచీన కవులను స్తుతించాడు (వైజయంతీ విలాసము. అవతారిక-12 పద్యం)

శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో తన ఇతర రచనలను వివరిస్తూ -

సీ. "పలికితి ముత్ప్రేక్షోపమల జాతి పెంపెక్క
రసికులౌనన మదాలస చరిత్ర..."

(ఆముక్తమాల్యద 1-13)

గణపవరపు వేంకటకవి రాసిన లక్షణ గ్రంథమేదీ తెలియదు గాని. వివిధ కావ్య లక్షణాలకు, రచనా ప్రయోగాలకు లక్ష్యాలను మాత్రం తన 'శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము' అన్న కావ్యంలో రాశాడు. అందులో 'జాతి', 'జాతియుక్తులు', 'జాతివార్తా వచనము' మొదలైన పేర్లతో అనేక పద్యాలు రాశాడు. అవతారికలో తన కావ్య లక్షణాలను పేర్కొన్నాడు.

సీ॥ "... జాతి వార్తా పాక కేళి శయ్యల మేళి ..."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసము 1-23)

"ఒప్పు గలిగిన చోటనె యొప్పు గలుగు
సరస కవితా చమత్కార సరణి యందు ..."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసము - 1-19)

"ప్రతి పద్యంబునఁ జమత్కృతి
ప్రతి పదమును ప్రౌఢి యుక్తులఁ బరగిన కృతి స ..."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసము 1-21)

అని జాతి వార్తలతోపాటు చమత్కార ప్రాశస్త్యాన్ని కూడ పేర్కొన్నాడు. గణపవరపు వెంకటకవి ద్రాక్షాపాకానికి ఉదాహరణగా చెబుతూ —

"ఔరా! హరి వచోరసస్ఫూర్తి ... ... ... శయ్యాకేళులాహా! చమ
త్కారంబద్భుత జాతివార్తలు భళీ! ... ... ... ... ..."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసం 1-39)

జాతివార్తా చమత్కారాలను కవితా ప్రస్థానంగా మార్చినకవి శ్రీనాథుడే. కవిసార్వభౌముని ప్రయోగాలలో ఇవి బాహుళ్యంగా కనబడతాయి

కాని లక్ష్యాన్ని మాత్రం రాసి ప్రస్థానంగా రూపు గట్టించాడు. గణపవరపు వేంకటకవి ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసంలో పూర్వ కవి స్తుతిలో ఆయా కవుల లక్షణాలు వివరిస్తూ ఈ విషయాన్ని ధ్రువ పరిచాడు.

సీ॥ "అల చిన్నకోట పెద్దన లక్షణాఖ్యల
శబ్ద శాసన కవి శబ్ద శుద్ధి
ప్రాబంధిక పరమేశ్వరు నర్థ మహిమంబు
భయ కవి మిత్రుని పదలలితము
శ్రీనాథు 'వార్తా ప్రసిద్ధి' నాచన
సోమయ భూరి కాంతిస్వరంబు, పోతరాజు
యమక విధము మల్లయ మనీషి చి
త్రంబుఁ, పింగళి సూరకవివరు శ్లేష
గీ. నాంధ్ర కవితా విలాసము నల్లిక బిగి
ముక్కు తిమ్మన తేటయు భూషణుని య
లంకృతియు, నీకె గండౌ తలయ లక్ష్య -
ణా కవి యయ్యయ వేంకట సుకవి చంద్ర."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసం 1-34)

ఈ కవితా లక్షణాలన్నీ ఈ కవిలో ఉన్నట్లు భగవంతుడే వర్ణించినట్లుగా పై పద్యంలో కవి చెప్పుకొన్నాడు.

"... కుకవి ప్రబంధములు మర్యాద జాతి వార్తా శూన్యంబై..."

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసం 1-40)

ఉంటుందని గణపవరపు కవి విమర్శించాడు.

'దక్షిణా దేశీయాంధ్ర వాఙ్మయం' అన్న గ్రంథానికి 'సాంఘిక సమీక్ష' అన్నపేరుతో పీఠిక రాస్తూ నిడుదవోలు వెంకటరావు గారు జాతి వార్తా చమత్కారాలను కవితా లక్షణాలు గా పేర్కొన్న మరికొందరు కవులను ఉదహరించారు.

విజయ రాఘవ నాయకుని రక్తాళ్ళ లేక హేయాళ్ళ నాయికా విలాస యక్షగాన నాటకం లో రాజగోపాల స్వామి స్తుతిలో

సీ॥ "శ్రీరమణీ సముజ్జృంభమాన కటాక్ష
హార మణీల సద్భూరి వక్ష
'వార్తా చమత్కార' వైభవ ప్రదనాయ
మార్తాండ మండల మహిత ధామ
... ... ... ... ... ... ..

(వెంకటరావు 1960: 167,168)

బాల కవి సుబ్బన్న తన లీలావతీ శాయారాజీయము లో గద్యలో "ఇత్థంబున మధ్యాంబుయార 'వార్తా చమత్కృతి' వెలయు సరి కవులెన్న బాలకవి సుబ్బన్న..."

(వెంకటరావు. 1960: 231)

విజయరంగ చొక్క భూపాలుని ఆస్థాన మంత్రి వెలిదండ్ల అళఘుర కవి తన సుదంతా పరిణాయం అన్న ప్రబంధంలో తన పితా మహాదులను వర్ణిస్తూ –

"... లలిత 'వార్తా చమత్కృతి' లక్ష్మీపతియు ననగ..."
(వెంకటరావు 1960: 396, 397)

అని లక్ష్మీపతి కవి రచన లలిత వార్తా చమత్కృతి కలిగినదని వివరించాడు.

కామరసు వేంకటపతి సోమయాజి తన 'విజయరాఘవ చంద్రికా విలాసం' అనే నాటకంలో చోళదేశ వర్ణన, విజయ రాఘవ నాయకుని వర్ణన చేసిన సందర్భంలో –

... ... ... ... ...

జాతివార్తల మేటి – శౌర్యకిరీటి

సరసుండు నెఱజాణ – చక్కని వాఁడు

(వెంకట్రావు. 1960 : 130)

ఇలా అనేకానేక మంది శ్రీనాథ యుగానంతర కవుల 'జాతివార్తా చమత్కార' ప్రయోగం గురించి తమ కావ్య అవతారికలలో పేర్కొన్నారు. వీరిలా గణపవరపు వేంకట కవి ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసంలో వీటిని పేర్కొనటమే కాక వీటిని శీర్షికలుగా ఉంచి పద్య వచనాదులను లక్ష్యాదులుగా రాశాడు. పై కవుల ప్రయోగాలను, వివరణలను, ఉక్తివిశేషాలను పరిశీలిస్తే జాతివార్తా చమత్కార ప్రయోగానికి ఉన్న విశిష్టత ఎంతటిదో అవగతమౌతుంది. అంతేకాదు కథాకావ్యాలకు ఈ ప్రయోగం ఎంతో ముఖ్యమైన అంశంగా నిలిచింది.

## 3.2. జాతి : సిద్ధాంత చర్చ

### 3.2.1. జాతి : శబ్దవ్యుత్పత్తి

'జాతి' శబ్దం జన్ ధాతు నిష్పన్నం. 'జనీప్రాదుర్భావే' అనగా పుట్టుక అని అర్థం. 'జాయతే ఇతి జాతిః' అని గురుబాల ప్రబోధిక. ఇది 'సామాన్యమ్' అనే పదానికి సమానార్థకం. సామాన్యం అంటే "సమానములైన పదార్థములయొక్క భావము" (గురుబాల ప్రబోధికా పు: 110) అంటే ఏ పదార్థాలు ఒక సమాన ధర్మాన్ని వ్యక్తపరుస్తాయో ఆ సమాన ధర్మం జాతి అని ఈ అర్థం నుంచి గ్రహించవచ్చు.

ఈ పదానికి గురుబాల ప్రబోధిక మరొక వివరణ ఇచ్చింది. "జాయతే భిన్నేష్వభిధాన ప్రత్యయా వనయేతి, జననం చ జాతిః. స్త్రీ. జనీ ప్రాదుర్భావే. భిన్నములైన వస్తువులయందు అభిన్నములైన నామజ్ఞానములు దీనిచేత పుట్టును గనుకను, పుట్టుక గనుకను జాతి" (గురుబాల ప్రబోధిక పు. 756) గురుబాల ప్రబోధిక 'జాతి' శబ్దానికి జాజి అనే అర్థం కూడ ఇచ్చింది (గురుబాల ప్రబోధికా పు: 275) కాని అది మనకు ప్రకృతం కాదు.

జాతి అంటే ఛందస్సు, పుట్టుక, వంశము, తనకు విరోధకరమైన మాటకును, గోత్ర బ్రాహ్మణాద్యులు, జాజి తీగెను సామాన్యములని నానార్థ రత్నమాల చెబుతున్నది (నానార్థరత్నమాల, ద్వ్యక్షర కాండమ్ పు. 43)

క్రాయుతే శరణాగయం

"ఆకృతిగ్రహణా జాతిః లింగానాంచ న సర్వభాక్
సకృదాఖ్యాత నిర్గ్రాహ్యా గోత్రంచ చరణైః సహ"

అని జాతిని నాలుగు విధాలుగా గుర్తించవచ్చని చెప్పినట్లుగా శబ్ద కల్పద్రుమం పేర్కొన్నది (శబ్దకల్పద్రుమః పుట.530) 1. ఆకృతి గ్రహణం చేత అంటే ఆకార వర్ణన వల్ల మనుష్య, మృగ, గో, హంసాది జాతులుగా గ్రహించడం 2. లింగాన్ని బట్టి స్త్రీలింగం, పుంలింగం, నపుంసకలింగం ఇత్యాదులు గ్రహించవచ్చు. 3. గోత్రాన్ని బట్టి అంటే వంశాన్ని బట్టి జాతిని నిర్ణయించటం 4. పాదాలను బట్టి జాతులను నిర్ణయించటం. ఉదాహరణకు ద్విపద- మనుష్య, పక్షి; చతుష్పద- పశువులు; షట్పద- తుమ్మెదలు మొదలైనవి.

జాతి అంటే ఎట్లా గుర్తించాలో, దేనిని జాతిగా గ్రహించి వర్ణించాలో శబ్దకల్పద్రుమం ఇట్లా చెబుతున్నది.

"... సకృదాఖ్యాత నిర్గ్రాహ్యేతి, సకృదేకవారం ఆఖ్యాతేన ఉపదేశేన నిర్నిశ్చయేన గ్రాహ్యాః గ్రహీతుం శక్యాః ఇత్యర్థః" (శబ్దకల్ప ద్రుమః పుట. 530) అంటే ఒక్కసారి చూసిన వెంటనే గ్రహించదగినది జాతి. దీని ప్రకారం జాతి అంటే కొన్ని వస్తువులలోని సామాన్య ధర్మమని ఒకసారి చూసిన వెంటనే గుర్తించగలిగేలా చేసే స్థితి అని — అంటే యదార్థ స్థితి లేదా స్వభావం అని అందువల్లనే ఆలంకారికులు జాతిని స్వభావోక్తి విశేషంగా గుర్తించటం జరిగింది.

సూర్యారాయాంధ్ర నిఘంటువు జాతి అంటే 1. జన్మము, 2. వంశము,

3. వర్ణము, 4. రీతి, విధము, 5. గోత్రాది జాతి. 6 అర్థాలంకారం, 7. సప్తస్వరాలు. 8. ఛందం మొదలైన అర్థాలనిచ్చింది. చేమకూర వేంకటకవి చెప్పిన పద్యంలోని 'జాతి'కి అర్థాలంకార విశేషంగా చెప్పి "ఊరస పుష్టిపై.... జాతియు వార్తయు చమత్కారము నర్థగౌరవము.." అని విజయ విలాసంలోని పద్యాన్ని ఉదాహరించింది (సూర్యరాయాంధ్ర నిఘంటువు, తృతీయ సంపుటము: పుట 381)

జాతి అంటే Birth; Race; caste; The properties which are peculiar to a class and distinguish it from all others, the essential charecteristics of a species; as ... see గుణ, క్రియ and ద్రవ్య అన్న అర్థాలను The students Sanskrit English Dictionary సూచించింది (The students sanskrit English Dictionary page: 503). దీనిప్రకారం సాహిత్యపరంగా జాతి అనేది ఆకార వస్తు పాత్ర చిత్రణాదుల వర్ణనమని స్వభావోక్తి భేదమని గ్రహించవచ్చు.

మోనియర్ విలియమ్స్ రాసిన English Sanskrit Dictionary లో జాతికి caste అన్న అర్థాన్ని సూచించారు (English Sanskrit Dictionary page: 82). జాతికి కులము, పుట్టుక సామాన్యము, అర్థాలంకారము జాజి మొదలైన అర్థాలున్నట్లు శబ్దరత్నాకరం పేర్కొన్నది.(శబ్దరత్నాకరము పు. 299)

ఇంతవరకు 'జాతి' శబ్దానికి గల వ్యుత్పత్త్యర్థాన్ని ఆయా నిఘంటువుల ఆధారంగా వివరించడం జరిగింది. ఇక మీదట

లాక్షణికులు చెప్పిన అంశాలను, వాటి గురించి ఆయా విమర్శకులు వెలువరించిన అభిప్రాయాలను పరిశీలించ వలసి ఉంది.

## 3.2.2 జాతి శబ్దాన్ని లాక్షణికులు ప్రయోగించిన తీరు విమర్శకులు వివరించిన వైనం

జాతిని నిరూపించిన ఆలంకారికులలో రెండు మతాలు కనిపిస్తాయి. విశ్వేశ్వర కవి వరకు గల ఆలంకారికులు జాతిని ఒక అలంకారంగా పేర్కొన్నారు. కాగా విశ్వేశ్వర కవి జాతిని ఒక అభివ్యక్తి మార్గంగా గుర్తించాడు.

నానావస్థం పదార్థానాం రూపం సాక్షాద్వివృణ్వతీ
స్వభావోక్తిశ్చ జాతిశ్చేత్యాద్యా సాలంకృతిర్యథా

(దండి కావ్యాదర్శం II-8)

అని దండి స్వభావోక్తికి పర్యాయపదంగా జాతిని పేర్కొన్నాడు. దీని వ్యాఖ్యలో "సా అలంకారేషు ప్రసిద్ధా ఆద్యా ప్రథమ ముద్దిష్టా అలంకృతిః స్వభావోక్తిశ్చ జాతిశ్చేతి నామ ద్వయవతీ లాన్వయః పదార్థానాం జాతి గుణ ద్రవ్యాణాం నానా అనేక అవస్థా విశేషోయస్య తద్రూప వర్ణ సంస్థానాద్యాత్మక మసాధారణం ధర్మ్య మిత్యర్థః. వర్ణనా విశేషేణ వస్తునః సూక్ష్మ స్వరూప స్ఫుటీకరణం స్వభావోక్తిరితి లక్షణం". అంటే వస్తువుయొక్క సూక్ష్మ స్వరూపాన్ని స్పష్టంగా వర్ణించడమే స్వభావోక్తి లేదా జాతి అలంకారంగా వివరించింది. ఇది జాతి, క్రియ, గుణ ద్రవ్యాది భేదాలలో భాసిస్తుందని వివరించబడింది.

దీనికి ఉదాహరణగా -

"లుంఠైః రాజాస్త్ర కుటిలైః పక్షైః హరితకోమలైః
త్రివర్ణ రాజిభిః కంఠైః ఏతే మంజు గిరశ్శుకాః"
(దండి - కావ్యాదర్శం II-9)

అని జాతి స్వభావోక్తిని వివరించారు.

భోజుడు తన 'సరస్వతీ కంఠాభరణం'లో అర్థాలంకారాలను ముందుగా చెప్తూ మొట్టమొదట జాత్యాలంకారాన్ని చెప్పి 'జాతి'కి పెద్దపీట వేశాడు. ఇతడు జాత్యలంకారం ముఖ్యంగా మూడు భేదాలని చెప్పాడు. అవి 1. స్వరూపము, 2. ఆశ్రయము, 3. హేతువు. తిరిగి వీటిలో అవాంతర భేదాలున్నాయని కూడ చెప్పాడు. స్వరూప జాతిలో 1. సంస్థానం, 2. అవస్థానం, 3. వేషము. 4. వ్యాపారము అనే భేదాలు; ఆశ్రయ జాతిలో 1. ముగ్ధాంగనా, 2. అర్భక, 3. తిర్యగాది, 4. నీచపాత్రలు అనే భేదాలు; హేతు జాతిలో 1. దేశహేతు జాతి, 2. కాలహేతు జాతి, 3. శక్తిహేతు జాతి, 4. సాధనహేతు జాతి అనే భేదాలు సూచించాడు (సరస్వతీ కంఠాభరణమ్ - తృతీయ పరిచ్ఛేదం - 1-12 శ్లోకాలు)

మమ్మటుని కావ్యప్రకాశికలోని స్వభావోక్త్యలంకార వ్యాఖ్యలో "ఏనామేవ జాతిరితి కేచిద్ వ్యవహరంతి" అని చెప్పబడింది. అంటే స్వభావోక్తినే జాతి అని కొందరు వ్యవహరిస్తున్నారని దాని అర్థం. తన పూర్వ అలంకారికులు జాతిని ఒక అలంకార భేదంగా పేర్కొనగా విశ్వేశ్వర కవిచంద్రుడు తన చమత్కారచంద్రికలో యథావస్థలలో సిద్ధించిన

వస్తు స్వరూపాలను ప్రత్యక్షంగా వర్ణించేది జాతి అని చెప్పారు -

"నానావస్థాసు సిద్ధాని యాని రూపాణి వస్తునః
స్వాభావ్యవధృతి జాని జాతి రిత్యాఖ్యా తీయతే"

(విశ్వేశ్వర కవిచంద్రుడు . 'చమత్కారచన్ద్రిక' - సప్తమోవిలాసః - 4 శ్లో)

ఇదే భావాన్ని రామరాజభూషణుడు తన కావ్యాలంకార సంగ్రహములో -

"సహృదయ హృదయంగమమై
మహి నున్నది యున్నయట్ల మాటల లోలన్
బహుళంబులుగాఁ జెప్పిన
మహితోక్తియె జాతియయ్యె మహి నెల్లన్నన్"

(కావ్యాలంకార సంగ్రహము - పంచమాశ్వాసము -112)

ఆధునికుల వివరణ

"బాలకాదుల యొక్క క్రియ, రూపముల నున్నవున్నట్లుగా వర్ణించుట స్వభావోక్తి. క్రియ యనఁగా చేష్ట రూపమనఁగా నీల పీతాది వర్ణమును, ఆకారమును నగును కాఞ్చనశాల, యువతి, మృగ, కాంతర, తిర్యగ్జాతి, హీనపాత్రాదుల యొక్క చేష్టలును, రూపమును, ఆకారమును హృదయంగమముగా నున్నవున్నట్లుగా వర్ణించుట స్వభావోక్తి యని నిష్కృష్టార్థము. దీని జాత్యలంకారమని ప్రాచీనులు" వ్యవహరించారని కావ్యాలంకార వ్యాఖ్యాత సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు (1987:632) వివరించారు.

'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' పదవ సంపుటిలో జాతి అంటే జోక్ అని చెప్పారు ఆరుద్ర (ఆరుద్ర 1966 : 102-109). జి.వి. సుబ్రహ్మణ్యం గారు ఈ అభిప్రాయాన్ని ఖండిస్తూ "ఆరుద్ర గారి అర్థాన్ని కూడా 'జోక్' గానే మనం తీసుకోవాలేమో! అన్నారు (సుబ్రహ్మణ్యం 1991 : 158)

ఇక్కడ సుబ్రహ్మణ్యంగారు ఆరుద్రమాటలను సందర్భవిరహితంగా (out of context) ఉట్టంకించటంవల్ల అవి పఠితలను కొంత తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఆరుద్ర "నాయకరాజుల కాలంలో జాతి అంటే హాస్యోక్తి అని అర్థం. జాతి చెప్పి నవ్వించడం అప్పుడు పరిపాటి" (ఆరుద్ర 1966 : 99) అని చెప్పి దీనికి ఉపబలకంగా ఆ కాలం నాటిదే అయిన కువలయాశ్వ చరిత్రలోని (క్రీ శేటు నాడి)

"మనవులు విన్నవించిన వినునోయంచు జేరుకన్నియ యెన్ను చిన్నబోవ
ననబంతి కామ కిచ్చిన బూచునోయంచు వచ్చు నెచ్చెలి తలవంచుకొనగ
నెనరులో హెచ్చరించిన బల్కునోయంచు గదియుపైదలి సిగ్గునాంచియొదుగ
గనివెంటి జాతి చెప్పిన నవ్వునోయంచు నరుదెంచు నెలనాక్షి యవలి కరుగ
వినక చూడక పలుకక వేదసాక్షి-నవ్వకా పద్మనయన కాంతవరాగ్ని
తప్త కిసలయ ముక్తమూలనపునః ప్ర-వాళకృతశయ్యనొరగాడు వేళయందు"

(కువలయాశ్వచరిత్ర 4-4)

అనే పద్యాన్ని చూపించారు. చూపించి "ఈ పద్యం వల్ల ఆనాటి

జాతికి ఈనాటి జోక్ అని అర్థం చెప్పవచ్చు. కవిత్వంలో నవ్వించే గుణాలుండాలని జాతి అనే మాటలో చేమకూర వెంకటరాజు గారు భావించారని నికరంగా నిర్ణయించవచ్చు" అన్నారు ఆరుద్ర (ఆరుద్ర 1966:100). దీనిని బట్టి ఆరుద్ర జాతికి అర్థాలు మారుతూ వచ్చాయని భావించినట్లుగా మనం గ్రహించవచ్చు.

జాతిని గురించి డాక్టర్ ధర్మారావు గారు "జాతినే స్వభావోక్తి అంటారు. జాతికి స్వభావోక్తికి స్వల్పమైన భేదము లేకపోలేదు" (ధర్మారావు 1968:60) అని వివరించారు. అయితే మరొకచోట "జాతి అంటే స్వభావ వర్ణనలు" అని పేర్కొన్నారు (ధర్మారావు 1968:59).

"జాతి యనగా పాత్రలయొక్క సమయమునకనుగుణముగా మనోహరముగా చిత్రింపబడు విధము" అన్నారు ఎస్. గంగప్పగారు (గంగప్ప 1972).

"Jati is the old name of Svabhavokti" అని డాక్టర్ రాఘవన్ గారు వివరించారు (Raghavan 1973:103).

"స్వాభావికమై కృత్రిమం కాని వర్ణనలు" జాతి అని డాక్టర్ M. కులశేఖర రావు గారు చేమకూర కవితావైభవంలో వివరించారు (కులశేఖర రావు 1975:ii)

సవరం చిననారాయణ కవి రచించిన కువలయాశ్వ చరిత్రకు సంపాదకీయాన్ని రాస్తూ దేవళ్ళ చిన్నికృష్ణయ్యగారు 'జాతి'ని వార్తలో కలిపి జంటపదంగా గ్రహించి వివరించారు. "జాతివార్తలు ఒక

జంట పదము. దీనిని Idiom and phraseology అనవచ్చును. ఒక పదబంధమందున్న పదములకంటె విలక్షణమును విశిష్టమును అగు అర్థము వ్యక్తీకృతమగుట జాతి. ఇది ప్రాంతీయ, మాండలిక లక్షణోపేతము ... జాతి భాషణములోని వైచిత్రి. ఉదాహరణ కడుపారకనుడు" (చిన్ని కృష్ణయ్య 1982: 12).

R.L. కామేశ్వరరావుగారు తమ 'మహాకవి రఘునాథ భూపాలుడు' అన్న సిద్ధాంత గ్రంథంలో మనోహరములగు పాత్రల స్వభావములను సహజ సుందరములుగ ఆకర్షణీయములగు రీతిలో వర్ణించుటను 'జాతి' అని అందురు — అని వివరించారు (కామేశ్వరరావు 1987: 69).

కామేశ్వరరావుగారు జాతి అంటే పాత్రల స్వభావ చిత్రీకరణగా భావించారు. 'జాతి' గూర్చి కేవలం పాత్ర చిత్రణగానే కాక ఇంకా అనేక విధాల అభిప్రాయాలను కూడ కామేశ్వరరావుగారు భావించారు.

శ్రీరుద్రగారు చెప్పిన 'జాతి' అంటే జోక్ అన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని జాతిని మరొక కోణంలోనుండి కూడ వివరించ టానికి కామేశ్వరరావుగారు యత్నించారు. "నవ్వులో స్వభావ రమ్యతయే ప్రాధాన్యముగ ఉండవలయును. దర్శనీయములగు వివిధ జాతుల స్వభావములు సృష్టియందు ఎల్లప్పుడును మనోరంజకములే! ఆ సహజత్వము నవ్వు కలిగించుచు రామణీయకమును పొందియుం డును. కావున హాస్యయుత స్వభావ విశేషోక్తి 'జాతి' అని భావింప వచ్చును. కాని హాస్యోక్తి మాత్రమే కాదు" (కామేశ్వరరావు 1987: 69) అని వివరించారు.

జాతి అనేది మహాకవి రఘునాథుని రచనలలో ప్రతిఫలించిన తీరును వివేచిస్తూ "మహాకవి జగన్నాథుడు నిర్వచించిన 'రమణీ' యార్థ ప్రతిపాదక శబ్ద ప్రయోగమును తెలుగు కవులు పాటించి పాత్రల స్వభావములు ఆంతరిక మనః పరిణామములను ప్రవర్తనలను బాగుగా చిత్రించారని కామేశ్వరరావుగారు (కామేశ్వరరావు 1987: 69) వివరించారు. ఇదే భావాన్ని నరసభూపాలీయ కర్తకూడా పేర్కొన్నాడని "సహృదయ .... జాతియయ్యె మహి నెల్లన్నన్ (కావ్యాలంకార సంగ్రహం 5-112) ని ఉటంకించారు. దీనివలన తేటమాటలు తెనుగు లనయములో ఒప్పుచుండగ హృదయంగమ భావప్రకటన చేయుటను 'జాతి' అని అనవచ్చునని తెలియుచున్నది. అని కామేశ్వరరావుగారు (1987: 69) జాతికి మరొక నిర్వచనాన్ని కూడా చెప్పారు. మొత్తంమీద కామేశ్వర రావుగారి అభిప్రాయం ప్రకారం జాతి అంటే 1. స్వభావోక్తి అనే అలంకారమని, 2. అది పాత్రల స్వభావాలను సహజ సుందరంగా, ఆకర్షణీయంగా చిత్రించాలని, 3. అది హాస్యయుతమై ఉండి ఉండాలని, 4. తేట తెలుగు మాటలలో హృదయంగమమైన భావాన్ని ప్రకటించ గలగాలని తెలుస్తున్నది. ఇదే విషయం వారి వివరాలలో మరొకచోట గమనించవచ్చు.

రఘునాథుని అన్ని కావ్యములందును ఈ పరిస్థితి పాత్రల చిత్రీకరణయందు గోచరించినది. పాత్రలయొక్క స్వభావములను వారివారి స్వభావములకు తగినట్టుల వర్ణించుటయే గాక వారి మానసిక

రూపములను కూడ దృగ్గోచర మొనర్చు రీతి కనబడుచున్నది" (కామేశ్వరరావు 1987: 69) "... రామాయణమునందు, వాల్మీకి చరిత్రయందు బోయజాతుల జీవిత విధానములను వివరించునప్పుడును ఇది కనబడుచున్నది. హాస్యము అంతర్లీనమై ఉన్నది" (కామేశ్వరరావు 1987: 70) అని వివరించారు

కామేశ్వరరావు గారు చెప్పినట్లు జాతి అనేది హాస్యయుతం. వీరు "రమణీయార్థ ప్రతిపాదకః"... అని జగన్నాథుడు ప్రవచించిన అంశాన్ని తెలుగు కవులు పాటించారన్న వివరణను బట్టి జాతివార్తలు చమత్కార యుక్తాలై కావ్య లక్షణాన్ని సాధించాయనటం అతిశయోక్తి కాదనిపిస్తున్నది.

ప్రయూర్వీరు లక్ష్మీనరసింహారావు గారు కూడ 'జాతి' అంటే 'జాతీయం' అని భావించినట్లుగా తెలుస్తున్నది. వీరు తమ 'కువలయాశ్వ చరిత్రము - ఒక పరామర్శము' అన్న సిద్ధాంత గ్రంథంలో సవరం చిననారాయణ కవి రచనా పద్ధతిని వివరిస్తూ "ఎన్ని నేర్చినది తానిన్నటి మెయిటికగా!..." (కువలయాశ్వ చరిత్ర 2-26) అనే పద్యాన్ని ఉటంకించి, 'ఈ పద్యము జాతీయముల ప్రోవు, నిన్నటి మొయిటిగా, పరుచు దూడల చేతఁ బనులౌనె, మేఁడు లెక్కరమ్మ, ఉట్టిపడిన సరణిని, చెట్టునఁ బెగిపడ్డ కరణిని ఇవి యన్నియు నచ్చపు జాతీయములు. ఇవి అవయవార్థములను వీడి అర్థాంతరములందు పర్యవసించుచున్నవి. జాతీయములను ప్రయోగించుటలో లౌకికములో

స్త్రీలదే మేటి చేయి. ఈ సంగతి నెఱిగిన నెఱజాణా నారాయణా స్త్రీ ప్రకృతిని పట్టి చూపుచున్నాడా యనవచ్చిచట జాతీయ సముచ్చయమును నిబంధించినారు. అద్భుత జాతివార్తల కాలమాల మగునట్లు తన కబ్బమును రూపొందింతునని చేసిన ప్రతిజ్ఞను (1-12)* ఏమరని గడుసరి యితడు" అని వ్యాఖ్యానించారు (లక్ష్మీనరసింహారావు 1988:165)

కవి "అద్భుత జాతివార్తల కాలమాలములగునట్లు" రచించాడంటూ ఉదాహరణగా జాతీయాల ప్రయుక్తమైన పద్యాన్ని ఉల్లేఖించటం చేత లక్ష్మీనరసింహారావుగారు 'జాతి' అంటే 'జాతీయం' అని భావిస్తున్నారని మనం గ్రహించవచ్చు.

కాని 'జాతి'ని జాతీయంగా భావించటం సరిగాదు. ఇట్లాంటి వివరణను సమర్థించేందుకు ఏ ఆధారాలు లేవు.

కువలయాశ్వ చరిత్రలో ఎక్కడం చూసినా కవికి ఉన్న అసమాన వస్తు పరిశీలనా శక్తి గోచరిస్తుందని కోడిపందాలు, కొల్లారు బళ్లు, ఆలవ బల్లాలు ఇలాంటివెన్నో కనబడుతాయని అనటం వల్ల 'జాతి' అంటే దేశీయ విషయాలను (సాంఘికాంశాలను) యథాతథంగా రికార్డు చేయటమే ననిపిస్తుంది. ఈ విధంగా కవి చెప్పుకొన్న 'జాతి' ప్రయోగం సమర్థించవచ్చు. అంతేకాని జాతీయాల ప్రయోగమే 'జాతి' లక్షణంగా సమర్థించటం సరికాదు.

---

* "ఒకనాఁటి శబ్ద నిగుంభనంబు..." అనే పద్యాన్ని 3-1 పుట. 55 లో ఉదహరించాను.

జాతి వార్తా చమత్కారాల గురించి మరింత లోతుగా పరిశీలన జరిపిన విమర్శకులు ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు. వీరు "సమాజంలో కవి చూచిన వాస్తవాన్ని వాస్తవంగా వాఙ్మయంలో రికార్డు చేయటం పడిపోనివ్వని కళాత్మక సాహిత్య చైతన్యంలోని శక్తిమంతమైన ధారణ. దీనికి తరువాతి కాలంలో 'జాతి' అని పిలిచినట్లు తెలుస్తున్నది" (సుబ్రహ్మణ్యం 1991:157) అంటూ దీనికి ఉదాహరణగా "చిన్నచిన్నరాళ్లు చిల్లర దేవుళ్లు..." అన్న శ్రీనాథుని చాటువును చూపించారు.

జాతిని ఇంకా విపులంగా వివరిస్తూ "... అంటే వర్ణించబడే వస్తువు యొక్క జాతిలక్షణం లేదా స్వరూప స్వభావాలు తేటపడేటట్లు సహజ సుందరంగా సాహిత్య స్ఫూర్తి కలిగేటట్లు చెప్పడం జాతి.... వర్ణ్య వస్తువు సమకాలీన సమాజంలోని జీవిత వాస్తవం అయి ఉండాలి అప్పుడే సామాజిక సాహిత్య స్వరూపంగా లెక్కించబడుతుంది" (సుబ్రహ్మణ్యం 1991:157)

ఇదే గ్రంథంలో మరొకచోట జాతివార్తలను ఆధునిక కావ్యాలలో చూపిస్తున్న సందర్భంలో, "సమాజంలోని ఒకానొక అవస్థా విశేషాన్ని వాస్తవంగా ఉక్తి చమత్కారంలో ఆవిష్కరించేది జాతి" (సుబ్రహ్మణ్యం 1991:660) అంటూ ఉత్పల సత్యనారాయణాచార్యుల కావ్యం నుండి ఉదాహరణాలు చూపారు.

> "సినిమాల ఖర్చుకై లేవ పుస్తకాలయ్యె
> డింబాకి డబ్బు గడించు చోటు ... ...
> సాహుకారులు చోటు చోరులకే నాడు
> వ్యాపార రంగమైనట్టి చోటు ... "

(సుబ్రహ్మణ్యం 1991 - 660) అంటూ సెకండ్ హాండ్ పుస్తకాల షాపు వర్ణన జాతికి మంచి ఉదాహరణగా వివరించారు.

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు చెప్పిన అంశాలను పరిశీలించినట్లయితే జాతి అంటే 1. సమాజంలోని ఒకానొక అవస్థా విశేషం అని 2. ఆ సామాజిక వాస్తవాన్ని ఉన్నదున్నట్లుగా సాహిత్యంలో ఆవిష్కారం చేయటమేనని. 3. ఇది సామాజిక సాహిత్య స్వరూపంగా పరిగణించబడుతున్నదని అవగతమవుతున్నది. 4. జాతి చమత్కారాన్ని కలిగించాలని కూడా వీరు చెప్పారు.

జాతివార్తలను వివేచిస్తూ ఈ రెండూ కావ్యంలో ఎంత ముఖ్యమో వాటిని చమత్కారంగా వ్యక్తీకరించటం కూడా అంతకంటే ముఖ్యం (సుబ్రహ్మణ్యం 1991: 157) అని అన్నారు.

"జాతి అంటే స్వభావోక్తి అని అర్థం చెప్పుకోవచ్చు" అని రాచపాళెం చంద్రశేఖర రెడ్డి 'ప్రాచీనాంధ్ర కవుల సాహిత్యాభిప్రాయాలు — అభిరుచులు' అన్న గ్రంథంలో వివరించారు (చంద్రశేఖరరెడ్డి 1992: 121).

జంగా లూకానందం గారు "జాతి యనగా సజాతీయ వస్తు వాస్తవిక స్వరూప స్వభావములకు యథార్థముగ మనోహరమైన పద్ధతిలో చమత్కారయుత పదసమూహములతో వర్ణించునదని" చెప్పారు. (లూకానందం 1993: 441).

జాతి వార్తా చమత్కారాల విషయంలో పూర్తిగా భిన్నమైన ధోరణి

చూపించిన విమర్శకులు ఆరుద్రగారు, ఆచార్య సుబ్రహ్మణ్యం గారూను. జాలి వార్తల విషయంలో వీరు భిన్నధృవాలుగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరి అభివ్యక్తులను బట్టి చూస్తే జాలి వార్తా చమత్కారాలు వివిధ సాహిత్య యుగాల్లో విభిన్నార్థాలను సంతరించుకున్నట్లుగా ఉన్నది. ఈ ఇరువురి అభిప్రాయాలను పరిశీలించిన పిదప ఎంతవరకు సమంజసమో వెల్లువడే అవకాశమున్నది.

నాయక రాజుల యుగంలో జాలి అంటే హాస్యోక్తి అని అర్థం. జాలి చెప్పి నవ్వించటం అప్పుడు పరిపాటి (ఆరుద్ర 1966:99-100) అని ఆరుద్ర చెప్పినట్లుగా నాయకరాజుల యుగంలో జాలి జోక్ అన్న అర్థంలో రూఢి యైనట్లు తెలుస్తుంది.

కాని నిజానికి జాలి అంటే జోక్ అని అసలు అర్థం గాదు. జాలి యథార్థ కథనమే. కువలయాశ్వ చరిత్రలో కవి చెప్పినట్లు అద్భుత యథార్థకథనం (ఒకనాఁ డద్భుత జాలి వార్తలు ....' కువలయాశ్వ చరిత్ర 1-12)

ఆ కథనాన్ని చమత్కారంలో ముంచి చెప్పటం వల్ల ఒక నూతనశైలి సిద్ధించింది.

దక్షిణాంధ్ర యుగానికి పూర్వం జాలి కేవలం వృభాయోక్తి భేదంగా మాత్రమే కనిపించేది. దక్షిణాంధ్ర యుగకవుల కావ్యాల ఒరవడిలో పడి జాలి వార్తలు చమత్కారాన్ని సంతరించుకొని ఒక ప్రయోగంగా ఉత్తమ కావ్య లక్షణాలుగా మారి ప్రస్థానంగా నిలబడటానికి యత్నించాయి.

చమత్కార యుక్తమైన యథార్థకథనం కావటం వల్లనే జాతికి విలువ పెరిగింది. యథార్థచిత్రణ వల్ల ఆనాటి జనజీవన చిత్రణమంతా ఆ కాలపు కావ్యాలలోకి ఎక్కింది. చమత్కారాన్ని సంతరించుకోవటం వల్ల దీనికి కావ్య లక్షణాలు చేకూరింది.

శ్రీనాథుని యుగం వరకు ప్రవేశించి పరిశీలిస్తే సమాజంలో కవి చూచిన వాస్తవాన్ని వాస్తవంగా వాఙ్మయంలో రికార్డు చేయటం పదిహేనవ శతాబ్ది సాహిత్యం లో శక్తిమంతమైన ధోరణి (సుబ్రహ్మణ్యం 1991:157) గా శ్రీనాథయుగంలో జాతి అనేది సామాజిక సాహిత్య స్పృహ గల్గిన చమత్కార యుక్తమైన యథార్థ వర్ణనగా ప్రవర్తిల్లింది అని మనం నిర్ధారించవచ్చు.

## 3.3. వార్త : సిద్ధాంత చర్చ

### 3.3.1. వార్త : శబ్ద వ్యుత్పత్తి

'వార్త' అన్నది కూడా ఒక కావ్య లక్షణంగా తెలుగు కవుల ప్రయోగాల వలన, అవతారికా పద్యాల వలన తెలుస్తున్నది. వార్తా శబ్దాన్ని, దాని వ్యుత్పత్తి అర్థాలను, కాలానుగుణంగా అది సంతరించుకున్న మార్పులను పరిశీలించ వలసి ఉన్నది. అది కావ్య లక్షణంగా ఎట్లా స్థిరపడిందో గ్రహించ వలసి ఉన్నది.

సంస్కృతంలో వృత్ అనే ధాతువుకు ప్రజ్ఞాశ్రద్ధార్చావృత్తిభ్యోణః అన్న సూత్రం చేత "ణః" అను దాని చేత తరువాత టాప్ అనే ప్రత్యయం వచ్చి వార్తా అయింది. ఇది ఆకారాంత స్త్రీలింగ శబ్దం.

'వార్త' నపుంసక లింగ శబ్దమని వృత్ + అణ్ యొక్క రూపమని వాచస్పత్యం పేర్కొన్నది. వార్తకు ఆరోగ్యం, అసారం, నిరామయం, వృత్తి, శీలం అన్న అర్థాలను అమరం చెప్పిందని; పశుపాలనమన్న అర్థంలో దేవీపురాణం నుండి ప్రయోగాన్ని కూడ వాచస్పత్యం వివరించింది. వృత్తి అని జనశ్రుతి (అని అమరంలో ఉందని) వృత్తాంతం అని కాలకర్తృక భూతల నాశనే చ స్త్రీ అని కూడ వాచస్పత్యం అర్థాలను చెప్పింది (వాచస్పత్యం పుట. 4884)

వార్తను కథకు సమానార్థకంగా వాడారని శబ్దకల్పద్రుమం పేర్కొన్నది (శబ్దకల్పద్రుమః 2వ భాగం పుట. 17).

"వార్తా ప్రవృత్తి ర్వృత్తాన్త ఉదంతాః స్మృతాః," "వార్తా వృత్తం వధ్యతే ఽ త్రేతి వార్తా" లోకం యొక్క నడత దీనియందు కలదు. వార్తా, ప్రవృత్తి, వృత్తాన్తం, ఉదంతం అనేవి వార్తకి పేర్లుగా అమరంలో చెప్పబడ్డాయి (గురుబాల ప్రబోధికా పుట.129). ప్రవృత్తి శబ్దానికి ప్రవర్తించునది అనియు, వృత్తాన్తమంటే అనువర్తించి వచ్చునట్టి సమాప్తి కలిగినదని, ఉదంతం అంటే ఉత్కృష్టమైన నిశ్చయము కలిగినదని అమరకోశంలో అర్థాలు చెప్పబడ్డాయి.

"ఆజీవో జీవికా వార్తా వృత్తిర్వర్తన జీవనే
వృత్తిః ప్రాణ ధారణా, సాస్య మస్తీతి వార్తా"

(గురుబాల ప్రబోధికా పుట.533)

వృత్తి అంటే ప్రాణాధారమని జీవనోపాయం (బ్రతుకు) అని నామలింగానుశాసనం చెప్పింది. అదే మరొకచోట "వార్తా వృత్తౌ జన శ్రుతౌ" (గురుబాల ప్రబోధికా పుట. 760) – వార్తా శబ్దము జీవనోపాయమునకు ను, లోక వార్తకును పేరైనప్పుడు వార్త అనబడుచుండునని చెప్పింది.

వర్తతే అనయా, వర్తతే చేతి వర్తనం చ వార్తా వృతు వర్తనే (గురుబాల ప్రబోధికా పుట.760) దీని చేత వర్తింతురు గనక వర్తించు శక్తి గనక, వర్తనము గనుకను వార్త అనబడునని అమరకోశంలో ఉంది.

"వార్తో నిరామయః కల్య ఉల్లాఘో నిర్గతో గదాత్" వార్తః, నిరామయః, కల్యః, ఉల్లాఘః, నిర్గతః అన్నవి పర్యాయపదాలని, వృత్తిః పునర్జీవన మస్యాస్తీతి వార్తః వార్త అనగా మరల బ్రతుకుట. అది కలవాడు అని కూడ నామలింగానుశాసనం వివరించింది (గురుబాల ప్రబోధికా పు.385

వార్తావహుడు - "వార్తా వాణిజ్యాది జీవికాయాం శ్లాఘ్యా ఖ్యాత్యాదిరపి వార్తా తాం వహతీతి వార్తావహః. వహ ప్రాపణే" (గురుబాల ప్రబోధికా పుట. 604) వార్తయనగా బేరము మొదలైన జీవనోపాయము, లబ్ధములైన ఖ్యాత్యాదులు వార్త అనబడును. ఆ ఖ్యాత్యాదుల మోయువాడు కనుక వార్తావహుడు అని నామలింగానుశాసనం వివరించింది.

వార్తకు 1. Healthy hale. doing well. 2. light weak, Unsubstantial. 3. Following a profession, welfare, good health, skill, dexterity అని వార్తా అంటే staying. abiding. 2. Tidings, news, intelligence, livelihood, profession. Agriculture, the occupation of a vaisya అన్న అర్థాలున్నట్లు Vaman shivram Apte గారి The students sanskrit-English Dictionary (పుట:203) చెబుతున్నది.

English లో News అనే మాటను తెలిపే సంస్కృత పదాలు వార్తా, వృత్తాన్తః, సమాచారః, సన్దేశః, సన్దిష్టం, సంవాదః, వృత్తం, వర్తమానం, ప్రవృత్తిః మొదలైనవని M. Monier williams తన English sanskrit Dictionary (పుట : 532) లో పేర్కొన్నారు.

శబ్దరత్నాకరం వార్తను ఆకారాంత స్త్రీలింగ శబ్దంగాను, అకారాంత నపుంసక లింగ శబ్దంగానూ పరిగణించి ఈ క్రింది అర్థాలను పేర్కొన్నది.

వార్త : ఆకారాంత స్త్రీలింగం 1. వృత్తాంతము; 2. వర్తనము, 3. జీవనోపాయము; 4 అర్థానర్థవివేచనవిద్య - 5. వార్తాకము. అకారాంత నపుంసకలింగం - 1. పొల్లు, 2. ఆరోగ్యము, (విశేషణము) 1. రోగములేనిది 2. జీవనోపాయము గలది.

సూర్యరాయాంధ్ర నిఘంటువు వార్తకు ఈ క్రింది అర్థాలను పేర్కొన్నది.

వార్త: సంస్కృత విశేష్య ఆకారాంత స్త్రీలింగము. 1. ఉనికి, 2. వృత్తాంతము, సమాచారము. 3. జీవిక, వృత్తి. 4. వైశ్యవృత్తి. 5 వాణిజ్యము, సేద్యము, కృషి. 5. ఆన్వీక్షక్యాది విద్యలలో నాలవది. 6. వంగచెట్టు. 7 దుర్గ, 8. (అలం) వర్తనావైభవము.

పై అర్థాలతో పాటుగా సూర్యరాయాంధ్ర నిఘంటువు ఆంధ్ర గ్రంథాలలో మాత్రమే కనిపిస్తున్నవి అని ఇచ్చిన అర్థాలు: 1. ప్రసిద్ధి, వార్తకెక్కు = పేరు పడు, 2. లోకోక్తి. 3. నీతి

అకారాంత నపుంసక లింగంలో 'వార్తము' అనే పదాన్ని ఇచ్చి ఈ క్రింది అర్థాలు పేర్కొన్నది.

వార్తము: 1. ఆరోగ్యవంతము, నెమ్మదిగానున్నది. 2. అసారము, దుర్బలమైనది. 3. వృత్తి (జీవిక) ననుసరించినది

(విశేష్యం) అకారాంత నపుంసకలింగం - 1. క్షేమము, ఆరోగ్యము, 2. ప్రావీణ్యము, నేర్పు. 3. పొట్టు, ఊక.

ఆంధ్ర వాచస్పత్యము కూడా వార్తా శబ్దానికి దాదాపుగా పై నిఘంటువులు ఇచ్చిన అర్థాలనే ఇచ్చింది. ఈ నిఘంటువు ఇచ్చిన అర్థాలు: 1. వృత్తాంతము, 2. నడవడి, 3. జీవనోపాయము. 4. అర్థానర్థముల తెలుపు శాస్త్రము. 5. వంగ

ఇంతవరకు ఆయా ప్రామాణిక నిఘంటువులు వార్తా శబ్దానికిచ్చిన వేర్వేరు అర్థాలు వివరించబడినాయి. ఇక వార్తకు

ఏయే ఆలంకారికులు ఏయే అర్థాలను చెప్పారు? కావ్య ప్రయోగాలలో వార్త ఎట్లా ఉన్నది? దానికి ఆధునిక విమర్శకులు చెప్పిన అర్థాలేమిటి? ఏయే కాలాలలో 'వార్త' ఏయే అర్థాలను సంతరించుకున్నది? 15వ శతాబ్ది నాటికి అది పొందిన నూతన పరిణతి ఎట్లాంటిది? జాతీయాలతో పాటుగా వార్త కూడ కావ్యలక్షణాంగా మారిన తీరు మొదలైన అంశాలు పరిశీలించటం జరుగుతుంది.

వార్తను ఏయే అర్థాలలో ఎవరెవరు ప్రయోగించారు అన్న అంశ పరిశీలనలో భిన్నమైన మతభేదాలు కనిపిస్తున్నాయి. మొదటి అభిప్రాయం ప్రకారం వార్త శబ్దాన్ని వృత్తివిద్యాపరంగా ప్రయోగించిన సందర్భాలను పరిశీలించవలసి ఉన్నది.

"ఆన్వీక్షికీ త్రయీవార్తా దణ్డనీతిశ్చేతి విద్యాః।"

(అర్థశాస్త్రం 1-2-1)

ఆన్వీక్షకి* త్రయీ (ఋక్, యజు స్సామవేదాలు) వార్త (కృషి పశుపాలనం వాణిజ్యం) దణ్డనీతి అని విద్యలు నాలుగు అని కౌటిల్యుడు చెప్పాడు.

వృత్తి అనగా జీవనాధారం. ఏపని చేయడంవల్ల మనం జీవించడానికి కావలసిన అర్థం లభ్యమవుతున్నదో అదే వృత్తి. వృత్తినుంచి పుట్టింది వార్త (సుందర రామయ్య 1990: 74) అని వార్తను చూపాడు

---

* ఆన్వీక్షకి తత్త్వశాస్త్రము. ఇందులో ప్రతిపాదింపబడిన తత్త్వమునకు హేతువాదము ఆధారము కాని ఇది తర్కశాస్త్రము కాదు (వెంకటరంగయ్య 1981: 6)

వృత్తి పరంగా వాడినట్లు ఆచార్య సుందరరామయ్యగారు వివరించారు.

మనుస్మృతిలో సప్తమోఽధ్యాయంలో రాజు అధ్యయనం చేయవలసిన విద్యలను చెప్పే సందర్భంలో వార్తా శబ్ద ప్రయోగం కనబడుతున్నది.

శ్లో॥ త్రైవిద్యేభ్యస్త్రయీం విద్యాం దండనీతించ శాశ్వతీమ్,
ఆన్వీక్షికీం చాత్మవిద్యాం వార్తారంభాంశ్చ లోకతః
(మనుస్మృతి - 7-43)

ఈ శ్లోకంలోని వార్తా శబ్దాన్ని కుల్లూకభట్టు తన వ్యాఖ్యలో ఇలా వివరించారు.

"... శిక్షేత కృషి వాణిజ్య పశుపాలనాది వార్తా తదారంభాన్ ధనోపాయార్థాన్ తదభిజ్ఞ కర్షకాదిభ్యః శిక్షేత" (వేంకట సుబ్బరాయశాస్త్రి. పుట. 307).

మనుధర్మశాస్త్రాన్ని ఆంగ్లంలోకి అనువదించిన G.C. Haughton ఈ శ్లోకాన్ని ఇల్లా అనువదించారు.

"From those, who know the three Vedas, let him learn the triple doctrine comprised in them, together with the primeval science of criminal justice and sound policy, the system of logic and metaphysics, and sublime theological truth: from the people he must learn the theory of agriculture, commerce, and other practical arts."

(Haughton 1982: 155)

దీన్ని బట్టి వార్త అంటే కృషి, వర్తకం మొదలైన అర్థసముపార్జనా వృత్తులని మనం గ్రహించవచ్చు.

శ్లో: "వేదాభ్యాసో బ్రాహ్మణస్య క్షత్రియస్య చ రక్షణమ్
వార్తాకర్మైవ వైశ్యస్య విశిష్టాని స్వకర్మసు"

(మనుస్మృతి 10-80)

అన్న శ్లోకంలో మనువు 'వార్త' కర్మలను వైశ్యులకు ప్రాధాన్యంగా నిర్దేశించటం కూడ కనిపిస్తుంది.

వార్తను గురించి సన్నిధానము సూర్యనారాయణా శాస్త్రిగారు 'కావ్యాలంకార సంగ్రహము' అన్న గ్రంథ వివరణలో ఇలా పేర్కొన్నారు. "వార్త పురుషార్థములలో నొకటైన యర్థమును గురించి వివరించు శాస్త్రము. కృషి (వ్యవసాయము) గోరక్షణ (పశు శాస్త్రము) వాణిజ్యము (క్రయ విక్రయాది వ్యవహారము) లిందే చేరును" (సూర్యనారాయణశాస్త్రి 1987: 276) అని వార్తను కేవలం వృత్తికి పర్యాయ పదంగా కాక అర్థశాస్త్రానికి పర్యాయ పదంగా పేర్కొన్నారు. వృత్తుల వలన లభించేది అర్థమే కనుక ఆ అర్థశాస్త్రమే 'వార్త' అని సన్నిధానం వారు వివరించారు (సూర్యనారాయణా శాస్త్రి 1987: 276).

"వార్త సం. వి. ఆ. స్త్రీ అని దీనికి 1. ఉనికి, 2. వృత్తాంతము, సమాచారము, 3. జీవిక, వృత్తి 4. వైశ్యవృత్తి, వాణిజ్యము, సేద్యము, కృషి. 5. ఆన్వీక్షక్యాది విద్యలలో నొకటి దీనియందు లాభాలాభములు తెలియ వచ్చు" నని సూర్యరాయాంధ్ర నిఘంటువు పేర్కొన్నది (1992: 160,161).

వార్త శబ్దానికి వృత్తిపరంగా నన్నయ ప్రయోగం కూడ ఉంది.

"వార్తయందు జగము వర్తిల్లుచున్నది
యదియు లేని నాడ యఖిల జనులు
నంధకార మగ్నులగుదురు గావున
వార్త నిర్వహింప వలయు పతికి"

(ఆంధ్ర మహాభారతము - సభాపర్వము - ప్రథమాశ్వాసము 51)

ఇది ధర్మరాజుకు నారదుడు రాజనీతిని ఉపదేశించిన సందర్భంలోనిది కనుక ఇక్కడ వార్త అంటే అర్థశాస్త్ర, మనుధర్మశాస్త్రాలలోని అర్థాన్నే చెప్పుకోవాలి.

ఈ విధంగా నిఘంటువులు, శాస్త్రగ్రంథాలు ఇచ్చిన వివరణలో 'వార్త' శబ్దం వృత్తిపరంగా వివరించబడింది. వార్త రాజకీయవిషయాలలో కాక, కేవల సాహిత్య పరమైన ప్రయోగంలో చూస్తే భిన్నమైన అర్థాలలో కనిపిస్తున్నది. కావ్యపరమైన నిర్దేశంలో 'వార్త' అన్నది ఒక రచనాపద్ధతిగా సంస్కృత లాక్షణికులు పేర్కొన్నారు. అంటే సాహిత్యంలో వార్త కేవలం వృత్తిపరంగానే కాక అలంకారపరంగా కూడ ప్రయోగింపబడిందని స్పష్టమవుతున్నది. ఇకమీదట వార్తను ఆలంకారికులు ఏ విధంగా పరిగణించారో పరిశీలించటం జరుగుతుంది.

దండి కాంతి అనే కావ్య గుణాన్ని వివరించిన సందర్భంలో 'వార్త'ను గురించి ప్రస్తావించాడు.

శ్లో॥ "కాన్తం సర్వ జగత్కాన్తం లౌకికార్థానతిక్రమాత్
తచ్చ వార్తాభిధానేషు వర్ణనాస్వపి దృశ్యతే"
(దండి - కావ్యాదర్శః - 1-85)

ఆబాలగోపాలం అందరికీ తెలిసిన విషయాలను మనోహరంగా వర్ణించినచో అది కాంతి గుణమని, ఆ కాంతి గుణము వార్తయందు, వర్ణనలయందు కనబడుచున్నదని దండి అంటారు. ఈ శ్లోకంలో దండి ప్రయోగించిన 'వార్త' కు విషయములను చెప్పుట అని పుల్లెల శ్రీరామ చంద్రుడు గారు తమ వ్యాఖ్యానంలో వివరించారు (శ్రీరామ చంద్రుడు 1979: )

వార్త అనే మాటను భామహుడు కూడ ప్రయోగించాడు. అయితే సామాన్యమైన 'విషయనివేదనం' అనే అర్థంలోనే వార్తను వాడాడు కాని ఎక్కడా ఆలంకారిక అర్థంలోనూ వాడలేదు.

భామహుడు వార్తా శబ్దాన్ని ప్రయోగించిన సందర్భమిది.

"గతో2స్తమర్కో, భాతీన్దుర్యాన్తి వాసాయ పక్షిణః
ఇత్యేవమాది కిం కావ్యం వార్తామేనాం ప్రచక్షతే."
(కావ్యాలంకారః 2-87)

దీనికి పుల్లెల శ్రీరామచంద్రుని వ్యాఖ్యయిది- 'సూర్యుడు అస్తమించినాడు; చంద్రుడు ప్రకాశించుచున్నాడు. పక్షులు గూళ్ళకు వెళ్ళుచున్నవి" ఇదికూడ కావ్యమేనా? దీనిని వార్తాలాప మందురు' (శ్రీరామచంద్రుడు 1979 :67)

భట్టి 'వార్త' అనే ఒక అలంకారానికి ఉదాహరణం ఇచ్చినట్లు (10-45) జయమంగళ వ్యాఖ్య ద్వారా తెలుస్తున్నది. కాంతి గుణాన్ని గూర్చి

ప్రాసే సందర్భంలో దండి "తచ్చ వార్తాభిధానేషు వర్ణనాస్వపి దృశ్యతే" (1-85) అన్న ఈ వాక్యంలో ఈ వార్తను గూర్చియే ఉటంకించి ఉంటాడు. అయితే దండి వార్తకు లక్షణోదాహరణాలు ఇవ్వలేదు. ఇది స్వభావోక్తిలో చేరియుండదని అతని అభిప్రాయం కావచ్చు"నని పుల్లెలవారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు (శ్రీరామచంద్రుడు 1979:47).

దండి శ్లోకంలోని వార్తాభిధానేషు (1-85) విషయములను చెప్పుట అనే అర్థం చెప్పారు పుల్లెల శ్రీరామచంద్రుడు. కానీ దండి చెప్పిన వార్తకు ప్రశంస అన్న అర్థం సరియైనదిగా అమరేశం రాజేశ్వర శర్మగారు వివరించారు. "వార్తాభిధానము నకు ప్రశంసయను నర్థమును వ్యాఖ్యాతలు చెప్పినారు. ప్రశంసలో కాంత పొగడ్త తప్పదు. దానికయిన నాక నియమముండ వలెనని దండి మతముగా నున్నది. ఆ నియమము నొడులలో లేదు కనుక అనకది సమ్మతము కాదని దండి సూచన" అంటారు రాజేశ్వరశర్మగారు (రాజేశ్వర శర్మ 1980: 8).

భట్టికావ్యం అనే లక్షణ గ్రంథం వార్తను ఒక అలంకారంగా పేర్కొన్నది.

శ్లో॥ "విషధర నిలయే నివిష్టమూలం శిఖర శతైః పరిమృష్ట దేవలోకమ్।
ఘన విపుల నితమ్బ పూరితాశం ఫల కుసుమాఽఽచిత వృక్షరమ్య
కుఞ్జమ్" (భట్టికావ్యం 10-46)

'రామలక్ష్మణులు వానరులతో కలసి మహేంద్రగిరిని చేరిన సందర్భమిది. ఆ పర్వత మూలము పాతాళలోకంలోకి చొచ్చుకొని ఉన్నది. దాని శిఖరాలు

దేవలోక స్పర్శను కలిగి ఉన్నాయి. దాని మధ్యభాగం నిరంతర విస్తీర్ణ యుతమై దిశలకు వ్యాపించి ఉన్నది. పుష్ప ఫల సమన్వితమైన వృక్షాలలో కూడ అది రమ్యంగా భాసిస్తున్నది:

అనే శ్లోకాన్ని ప్రస్తావించి "అత్ర తత్త్వార్థ కథనా ద్వార్తాఽలఙ్కారః। సా ద్వివిధా, విశిష్టా నిర్విశిష్టా చ। తత్రయా పూర్వోక్త స్వభావోక్తి రుచితా। యథీయమేవ। తథా చోక్తమ్ -

స్వభావోక్తిరలఙ్కార ఇతి కేచిత్ప్రచక్షతే।
అర్థస్య తాదవస్థ్యే చ స్వభావోఽభిహితో యథా॥ ఇతి

జయమఙ్గళః। పుష్పేత్యత్ర వార్తమ్ (భట్టికావ్యం పుట. 241)
చన్ద్రకళా విద్యోతినీ వ్యాఖ్య కూడ ఈ శ్లోకంలో వార్తాలంకారం ఉన్నదని చెప్పింది. ఈ వార్తాలంకారం రెండు విధాలు. అవి 1. విశిష్టవార్త. 2. నిర్విశిష్ట వార్త. విశిష్టవార్తనే స్వభావోక్త్యలంకారంగా చెబుతారు. నిర్విశిష్ట వార్త వార్తాలంకారం అని పై వివరణ వల్ల తెలుస్తున్నది. "అత్ర తత్త్వార్థ కథనా ద్వార్తాలఙ్కారః" అనడం వల్ల తత్త్వార్థ కథనమే వార్తాలంకార లక్షణం అని గ్రహించవచ్చు.

విష్ణు ధర్మోత్తర అనే గ్రంథం వార్తను 'యథా స్వరూప కథనం' అని చెప్పినట్లుగా రాఘవన్ గారి ఉటంకింపు వలన తెలుస్తున్నది. "The visṇudharmottara, in its small section on Alamkara, calls it vartā: యథా స్వరూప కథనం వార్తేతి పరికీర్తితమ్ (Raghavan 1973:107).

## 3.3.2. వార్తకు ఆయా విమర్శకులిచ్చిన అర్థాలు, వివరణలు

### 1. వార్త = లోకసముదాచారముల చిత్రణ

వేదాల తిరువెంగళాచార్యులు గారు "వార్త యనగా లోక సముదాచారముల చిత్రణము. దేశకాల పాత్రాదికమును చిత్రించెడి విచిత్రమగు సంప్రదాయ విశేషము, మర్యాదలు మొదలగునవి వార్త." అని వివరించారు. (తిరువెంగళాచార్యులు 1964 : 996) ఈ అభిప్రాయాన్ని సమర్థించినవారు ఎస్.గంగప్పగారు. ఆయన, "వార్తయనగా లోకమందు సముదాచారముల చిత్రణము." అని చెప్పారు. (గంగప్ప 1972)

### 2. వార్త = సామెత

ఆరుద్ర చేమకూర వేంకటకవి చెప్పిన కవిత్వలక్షణాలలోని జాతివార్తా చమత్కారాలను గురించి విపులీకరిస్తూ వార్త అంటే సామెత అని అన్నారు. ఆరుద్ర ఈ పద్యాన్ని ఉదహరించి "ఈపద్యంలో 'మోక్షానికి పోతే మొసలి ఎత్తుకు పోయిందనే' సామెతను వాడుతూ దానిని వార్త అని వెంకటరాజుగారు అన్నారు. రసపుష్టికల కావ్యాంలో జాతితోపాటు వార్త ఉండాలనడంలో వారి ఉద్దేశం సముచితమైన సామెతలు వాడడమే అనవచ్చు" (ఆరుద్ర 1966 : 99-100) అని వివరించారు.

ఈ పద్యాలలోని వార్త సామెత అనే అర్థంలో వాడినంత మాత్రాన సామెత అని నిర్ధారించలేం. విజయవిలాసంలో 'వార్త' శబ్దం

ఇంకా ఇతరత్రా ప్రయోగించబడింది. తానొచ్చిన వార్తను ఎరిగించుమని చెప్పే సందర్భంలో ప్రథమాశ్వాసంలో వార్త విషయం, వర్తమానం అన్న అర్థంలో వాడబడింది. ఈ విధంగా అక్కడక్కడా చేమకూర పద్యాలలోనే కనిపించే వార్తకు '... జాతియు వార్తయు చమత్కారము...' అప్పకవి సూచించిన వార్తకు భేదం ఉంది. ఉదాహరణకు విజయవిలాసం లోని ఈ క్రింది పద్యాలను చూడవచ్చు.

ఉ॥ వాసవిరూప చిహ్నముల వార్తలు మున్ వినియుండుటుంగదా
యా సొబగెల్ల నేఁడు గగనయ్యెనిదు శిరలయందు నైనస
న్న్యాస మసంగతం బగు; మహా సుకుమారుఁడురా కుమారుఁడే
గాసికి నోర్చునే? కలరె కాయలి యానిసిఁ బోలు మానుసుల్

(విజయవిలాసము -2- 139)

ఇక్కడ వార్త అంటే యథార్థ వర్ణన.

"మోక్షమునకు బోవ మొసలెత్తుకాని పోయెననెడు వార్త నిక్కమగునటంచు
గ్రుంకవెఱలు రెవ్వరును, మీరలటు పోకుఁ డనిన నవ్వుకానుచు నర్జునుండు"

(విజయవిలాసం 2-43)

ఇక్కడ వార్త అంటే సామెత.

"అప్పుడు నృపుఁడు ... మలయధ్వజక్షితీశ
కమలహితునకు మామకాగమన వార్త దెల్పు మనుచు"

(విజయవిలాసం -1-152)

ఇక్కడ వార్త అంటే సమాచారం.

వార్త అంటే లోకోక్తులతోను, సామెతలతోను కూడిన రచన అనే అభిప్రాయాన్నే తెలిపారు ఆర్. ఎల్. కామేశ్వరరావు గారు. ఆయన తనకు ముందువారి అభిప్రాయాలను సమన్వయం చేస్తూ "అన్నిటి సమన్వయముగ లోకజ్ఞాన బోధకము, లోకోక్తులతో, సామెతలతో కూడిన రచనా విధానమనవచ్చును. వార్తలను (News) తెలుపు వార్తలు పాఠకులను మేధావులుగ తీర్చగలవు. దేశకాల పాత్రాదికమును చిత్రించెడి ఉచిత సంప్రదాయ విశేషము, మంచిదారి చూపును: ఈ జ్ఞానము లేని కవిత్వము రాణించదు. పాత్రల గూర్చిన వాతావరణము పాఠకునకు కలిగి, అతడు ఆయా భావనలలో రససిద్ధిని పొందును." (కామేశ్వరరావు 1987: 71).

3. వార్త = కథను నడిపించు నేర్పు ; కథాకథన నైపుణ్యం

చేమకూర వేంకటకవి విరచిత విజయవిలాసమను కావ్యానికి హృదయోల్లాస వ్యాఖ్య రాసిన తాపీ ధర్మారావు గారు తారసపుష్పమై అన్న పద్యానికి (విజయవిలాసం 1-31) వ్యాఖ్యానం చేస్తూ వార్తయన్ అనగా కథను నడిపించు నేర్పు అనే అర్థాన్ని రాశారు.

"వార్త అనగా వర్ణిస్తున్న విషయంగాని, కథావస్తువు గాని కంటికి కట్టినట్లు హృదయానికి హత్తినట్లు అనుగుణమైన దేశకాలాది వాతావరణంలో వాస్తవమా అనిపించేలాగ రచించడం అనవచ్చును. సూక్ష్మంగా చెప్పాలంటే కథాకథన నైపుణ్యమనవచ్చును" (ధర్మారావు 1968: 60)

చేమకూర చెప్పిన వార్తకు కథను నడిపించే నేర్పు అన్న అర్థాన్ని కులశేఖరరావు గారు కూడ సమర్థించారు (కులశేఖరరావు 1975: 11).

4. వార్త = ఉక్తి వైఖరి

దేవళ్ళ చిన్నికృష్ణయ్యగారు "వార్తయనగా ఉక్తివైఖరి, అర్థావర్థములను వ్యక్తీకరించుటలోని వైలక్షణ్యము. వాక్యనిబంధము" అని అన్నారు. (చిన్నికృష్ణయ్య 1982: — )

5. వార్త = ప్రసంగయుక్తి భావాన్వయమైన చమత్కారం

"కథాసన్నివేశమును, సందర్భోచితిని పాత్ర స్వభావమును మున్నగు వానిని పురస్కరించుకొని మఱియొక పాత్రలోని ప్రసంగ సందర్భమున ప్రవర్తిల్లగలుగునట్టి భావాన్వయమైన చమత్కారమే వార్తయనవచ్చును." అనే అభిప్రాయాన్ని ప్రకటించారు కలిదిండి వెంకటరాయరాజు గారు. (వెంకటరాయరాజు 1983: 231)

6. వార్త = సమకాలీన జనజీవన చిత్రణ

కథాకావ్యాల ప్రక్రియ గురించి జాతి వార్తా చమత్కార ప్రయోగం గురించి విశ్లేషణ చేస్తూ ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు - "సామాజిక సాహిత్య స్వరూపంలో రచించే కవిత్వంలో ఉండవలసిన ముఖ్య లక్షణం 'వార్త.' వార్త అంటే సమకాలీన సమాజంలోని జనజీవన విధానానికి సంబంధించిన వివరణ అని అన్నారు. (సుబ్రహ్మణ్యం 1991: 157). ఇలా సమకాలీన సజీవ సమాజ చిత్రణ చేయగలగటమే సామాజిక సాహిత్యస్వభావం. అది జాతి వార్తలతో కూడి తెలుగు కావ్యాలలో నిలదొక్కుకున్నట్లు తెలుస్తున్నది. సుబ్రహ్మణ్యం గారి ఉద్దేశానికి దగ్గరగా ఇంచుమించు ఇదే అభిప్రాయాన్ని

R.L. కామేశ్వర రావుగారు కూడ వ్యక్తీకరించారు. కామేశ్వరరావుగారు వార్త అంటే 'దేశకాల పాత్రాదికలను చిత్రించే ఉచిత సంగ్రహాంశ విశేషంగా' భావించారు. దేశకాల పాత్రాదికల సమకాలీనాంశ వివరణను చేకూర్చటం లో వార్త సాహిత్యాభివ్యక్తిగా మారింది. ఈ జాతి వార్తా చమత్కారాలు కేవలం కథాకావ్యాలలోనే కాదు ఆధునిక కావ్యాలలో కూడ చోటు చేసుకున్నాయని వివరిస్తూ ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు వార్తను మరింత విస్తృతీకరించారు. "సమాజంలోని ఒక వ్యవస్థావిశేషాన్ని వ్యంగ్య చమత్కారంగా వ్యాఖ్యానించేదే, లేదా తరాల వారికి సమకాలీన జీవన స్వభావాన్ని చలన చిత్రంలా కన్నులకు కట్టేటట్లు అందించేదే వార్త" అని అన్నారు. (సుబ్రహ్మణ్యం 1991: 660). జాతి వార్తలను చమత్కారంగా వ్యక్తీకరించటం కూడ ముఖ్యాంశమే. ఆధునిక కావ్యాలలో ఈ జాతివార్తలు చమత్కారాన్ని సింధుకాన్ని పైనాన్ని వివేచిస్తూ – "సమాజంలోని అవస్థా విశేషాన్ని వాస్తవంగా ఉక్తి చమత్కారంలో జాతి ప్రదర్శిస్తే, సమాజంలోని వ్యవస్థా విశేషాన్ని వ్యంగ్య చమత్కారంలో వార్త వ్యాఖ్యానిస్తుందని సుబ్రహ్మణ్యం గారు వివరించారు (సుబ్రహ్మణ్యం 1991: 660).

### 3.3.3. జాతి వార్తల మధ్య గల భేదం

"జాతి వార్తలలో ఒకటి సాలంకృతము మరియొకటి నిరలంకృతము" అని పయిడిపాటి వెంకటరమణగారు వివరించారు. (వెంకటరమణ 1962:11).

"జాతియు స్వభావోక్తియు నాక తెగకు చెందినవే కాని కొంత భేదమున్నది. స్వభావోక్తి యనగా నాకపాత్రయొక్క స్వాభావిక మగు నవస్థను చిత్రించునది. ఈ పాత్రల స్వభావమే కాక్క తాత్కాలిక మనః పరిణామములకు లోనై వానిని నియుక్తముగా చిత్రింపబడునప్పుడు జాతియన వలెను. వార్తయనగా లోక సముదాచారముల చిత్రణము. దేశకాల పాత్రాది కమును చిత్రించెడి విచిత్రమగు సంప్రదాయ విశేషము, మర్యాదలు మొదలగు నవి వార్త." (తిరువెంగళాచార్యులు 1964:996)

"నవ్వు పుట్టించే జాతి నలుగురికీ తెలిసే సామెత లాంటి వార్త సందర్భాల చమత్కారాలు ఉన్న కావ్యంలో నిజానికి పొల్లుమాటలు ఉండకూడదు. ప్రతిపదం సముచితంగా ఉండాలి దీనికే అర్థగౌరవం అన్నారు." అని ఆరుద్రగారు జాతి వార్తా చమత్కారాల పరస్పర సంబంధాన్ని వివరించారు. (ఆరుద్ర 1966:102). జాతి అంటే జోక్ లేదా హాస్యోక్తి అని, వార్త ఒక సామెత లాంటిదని ఆరుద్రగారు ఈ రెండింటి భేదాన్ని వివరించారు (ఆరుద్ర 1966: 99-100)

ఎస్. గంగప్పగారు వేదాల తిరువెంగళాచార్యులు గారి అభిప్రాయాన్ని (తిరువెంగళాచార్యులు 1964:996) సమర్థిస్తూ జాతియనగా పాత్రలాయా

సమయానుగుణముగా మనోహరముగా చిత్రింపబడు విధము ....
వార్తయనఁగా లోకమందు సముదాచారముల చిత్రము" అని
వివరించారు. (గంగప్ప 1972).

జాతివార్తలు ఒక జంట పదము. దీనిని Idiom and phraseology అనవచ్చు" అని దివళ్ళ చిన్నికృష్ణయ్య గారు వివరించారని జాతిని వివరించే సందర్భంగా చెప్పటం జరిగింది. (చూ 82,83).

"జాతి వార్తా చమత్కార ప్రదర్శనముపై ప్రత్యేక దృష్టి నుంచిన కవులలో నగ్రస్థానీయులు దక్షిణాంధ్ర యుగ కవులు. స్వభావోక్తియే జాతి యన వచ్చును. రమణీయమైన వస్తువు యొక్క యథార్థ వర్ణనమే స్వభావోక్తి నిరలంకృతమై, సాంఘిక ప్రతిపత్తి సాధకములలోనివైన నయ్యనైగ నిగ్గము, పదబంధ చాతురి మున్నగునది లేక కథాసన్నివేశమును, సందర్భోచితిని పాత్ర స్వభావమును మున్నగువానిని పురస్కరించుకొని మఱియొక పాత్రతోడి ప్రసంగ సందర్భమున ప్రవర్తిల్లునటువంటి భావాశ్రయమైన చమత్కారమే వార్త యనవచ్చును" అని కలిదిండి వెంకట రామరాజుగారు వివరించారు. (వెంకట రామరాజు 1983:231)

జాతి వార్తలనేవి సామాజికాంశాలకు సంబంధించినవి. సామాజిక సాహిత్య స్పృహ గలిగిన జాతివార్తల ప్రయోగం శ్రీనాథుని యుగంనాటి కథాకావ్య ప్రక్రియలోని ఒక సూక్ష్మ ప్రయోగంగా జి.వి. సుబ్రహ్మణ్యం గారు అభివర్ణించారు. వాటి భేద సాదృశ్యాలి నిలా వివరించారు.

"జాతివార్తలు క్రమంగా సమకాలీన జనజీవన చిత్రీకరణలో

ఛాయా చిత్రగ్రహణం, చలన చిత్ర గ్రహణం లాంటివి. స్థిర చిత్రాలను ఒకటి పరిచయం చేస్తే స్థిరచిత్రాలతో పాటు చలన చిత్రాలను కూడా మరొకటి ప్రదర్శించవచ్చు. జాతి ఒక అవస్థను వ్యక్తం చేసినట్లే వార్త ఒక వ్యవస్థను వివరిస్తుంది. ఈ రెండు కవిత్వాలలో ఎంత ముఖ్యమో వాటిని చమత్కారంగా వ్యక్తీకరించటం కూడ అంత కంటే ముఖ్యం" అని అంటారు ఆచార్య సుబ్రహ్మణ్యం గారు. (సుబ్రహ్మణ్యం 1991: 157)

రాచపాలెం చంద్రశేఖర రెడ్డిగారు, "...జాతి అంటే స్వభావోక్తి అని అర్థం చెప్పుకోవచ్చు. వార్త అంటే కాల్పనిక విషయం, కల్పన అలంకారం అని అర్థం చెప్పవచ్చు" అని జాతి వార్తలకున్న భేదాన్ని తెలియచేశారు (చంద్రశేఖర రెడ్డి 1992: 121).

"సజాతీయ వస్తు వాస్తవిక స్వరూప స్వభావములను యదార్థముగ మనోహరమైన పద్ధతిలో చమత్కారయుత పద సమూహములతో వర్ణించునది జాతి అని, అలతి అలతి పదములతో సరళార్థ యుక్తమై అతిశయోక్తి రహితమై ఉండునది వార్త" అని జంగా యోగానందంగారు పేర్కొన్నారు. (యోగానందం 1993: 411)

పై విమర్శకుల అభిప్రాయాలు, ఆయా ఆలంకారికులు చెప్పిన అంశాలు, ఆయా కవుల జాతివార్తల ప్రయోగాలను పరిశీలిస్తే జాతి వార్తల మధ్య భేదాన్ని ఈ క్రింది విధంగా నిర్ణయించవచ్చు.

జాతి అంటే సమాజంలోని వ్యక్తుల, వస్తువుల, దృశ్యాల, స్వరూప స్వభావాలను అవస్థలను యథాతథంగా వర్ణించటం.

వార్త అంటే సమకాలీన సామాజిక జనజీవన చిత్రణ. జీవితా సందర్భానుగుణంగా కవి తన సమకాలీన సమాజంలోని జనజీవన పద్ధతులను చూపిస్తూ కథను నడిపిస్తారు.

పాత్ర చిత్రణలోను, కథాకథనంలోను సమాజాన్ని ప్రవేశ పెట్టడానికి జాతివార్తలు ఉపకరిస్తాయి. జాతివర్ణనలో ఒకొక్కప్పుడు వార్త వర్ణన మిళితమై ఉండవచ్చు. దీనికారణం వ్యక్తిని అలౌకికంగా కాక లౌకికంగా చిత్రించటం జాతిలక్షణం కనుక వ్యక్తిచిత్రణలో కాని సామాజికాంశాలు ప్రతిబింబించే అవకాశం కూడ ఉంది.

## 3.4.0. చమత్కారం : సిద్ధాంత చర్చ

"చమత్ కరోతీతి చమత్కారః" అని శబ్దకల్పద్రుమం. ఇది చమ్ ధాతువు యొక్క వర్తమాన కాల అసమాపక క్రియా రూపం.

చమత్కార శబ్దం సంస్కృతంలో అకారాంత పుంలింగ శబ్దం (చమత్కారః) ఇది 'చమత్' అనే చమ్ ధాతురూపానికి కృ ధాతు రూపం చేరి ఏర్పడ్డది. చమ్ అనే ధాతువుకు తినటం, ఆ అనే ఉపసర్గ చేరినప్పుడు తాగటం అనే అర్థాలున్నాయి. 'చమ్ అదనే' ఆ అనే ఉపసర్గ చేరిన రూపాలు ఆచమించు, ఆచమనం అనేవి తెలుగు భాషలో వాడుకలో ఉన్న పదాలే. ప్రసిద్ధ నిఘంటుకారుడైన ఆప్టే చమత్కార శబ్దానికి 1. admiration, surprise; 2. show, spectacle; 3 poetical charm, that which constitutes the essence of poetry అనే అర్థాలు ఇచ్చారు (The students Sanskrit-English Dictionary).

చమత్కారము సంస్కృతంలో అకారాంత పుంలింగ శబ్దమనీ, విశేష్యమనీ తెలిపి దీనికి 1. "లోకాతీతమగు వస్తువును చూడగా చిత్తమునకు కలుగు నానంద హేతువైన వికాసము, విస్మయము, అబ్బురపాటు; 2. నేర్పు" అనే అర్థాలను ఇచ్చింది సూర్యారాయాంధ్ర నిఘంటువు.

చమత్కారానికి నేర్పు, హరువు అన్న అర్థాలను శబ్దరత్నాకరము చెప్పింది.

ఆంధ్రవాచస్పత్యము నేర్పు, సామర్థ్యము అన్న అర్థాలను ఇచ్చింది.

చమత్కార శబ్ద వ్యుత్పత్తి గురించి వివరిస్తూ రాఘవన్ గారు[1] వాస్తవానికి చమత్కార శబ్దం ధ్వన్యనుకరణ పదం (onomato poeic word) అని. ఏదైనా రుచి చూసేటప్పుడు నాలుక చేసే చ్ అనే చప్పరింత (clicking sound) శబ్దం ఉత్పత్తి నుండి ఏర్పడిందని ఈ కారణంగా ఇది మౌలికంగా రసశబ్దం వలె పాక శాస్త్రానికి సంబంధించిన పదమని తరువాత ఇది విస్మయం, కావ్యానందం. అనే అర్థాలలో అలంకార శాస్త్రంలోకి ప్రవేశించిందని, నిఘంటువులు మొదటి అర్థాన్ని వదిలివేసి అలంకార శాస్త్ర సంబంధి అర్థాన్ని ఇస్తున్నాయని తెలిపారు.

---

[1] It is a striking coincidence that, like the concept of Rasa, the concept of Camatkāra also came into the Alaṃkāra-sāstra from the Pāka-sāstra. Its early semantic history is indistinct and dictionaries record only the later meanings, the chief of which are astonishment and poetic relish. It appears to me that originally the word camatkāra was an onomatopoeic word refering to the clicking sound we make with the tongue when we taste something delectable, and in the course of its semantic enlargements Camatkāra came to mean a sudden fillip to any feeling of a pleasurable type. (Raghavan 1973: 293–294)

'చమత్కారం' ధ్వన్యనుకరణపదం అనటానికి ఆధారంగా చంపూ రామాయణానికి రామచంద్ర బుధేంద్రుని "సచమత్కారం చమత్కార సహితం యథా తథా చమదిత్యనుకరణ శబ్దః..." అనే వ్యాఖ్యాన వాక్యాలను ఉల్లేఖించారు (Raghavan 1973: 293-294)

చమత్కార శబ్ద ప్రయోగం మొదట అగ్నిపురాణంలోనే కనిపిస్తున్నది.

"ఆనందః, సహజస్తస్య, వ్యజ్యతే, స కదాచన
వ్యక్తిః, సా, తస్య, చైతన్య చమత్కార రసాహ్వయా"

(అగ్నిపురాణం 339వ అధ్యాయం - 2 శ్లోకం)

ఈ అగ్నిపురాణ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ రాఘవన్ ఈ విధంగా వివరించారు.

"The Agni-purāṇa equates the caitanya of the ātman, camatkāra and Rasa (ch. 339, v. 2.)"

చమత్కారాన్ని నిర్వచించిన ఆలంకారికులలోని ప్రధానమైన వారు ఆనందవర్ధనుడు, క్షేమేంద్రుడు, భట్టనాయకుడు, కుంతకుడు, విశ్వనాథుడు మొదలైనవారు. వీరందరుకూడ దాదాపు ఒకే విధంగా చమత్కారాన్ని గురించి తెలిపారు. వీరిలో సాహిత్యదర్పణకారుడైన విశ్వనాథుని పూర్వీకుడైన నారాయణుడు చమత్కారాన్ని చిత్తవిస్తారమని రసానందానికి మూలమని తెలిపినట్లుగా రాఘవన్‌గారు వివరించారు (Raghavan 1973: 294).

చమత్కార భావనను విశ్లేషణాత్మకంగా వివరించిన ఆలంకారికుడు

క్షేమేంద్రుడు. అతడు చమత్కారాన్ని పది విధాలుగా విభజించాడు. అవి: అవిచారిత రమణీయం, విచారిత రమణీయం, సమస్త సూక్తవ్యాపి, సూక్తైక దేశదృశ్యం, శబ్దగతం, అర్థగతం, శబ్దార్థ గతం, అలంకార గతం, రసగతం, ప్రఖ్యాత వృత్తి గతం.

ఔచిత్యమే రసానికి జీవం. ఇదే చమత్కారానికి తోడై కావ్యరంజనకు ఆస్పదం కల్పిస్తుందని క్షేమేంద్రుడు చెప్పాడు.

"ఔచిత్యస్య చమత్కార కారిణశ్చారు చర్వణే
రసజీవిత భూతస్య విచారం కురుతేఽధునా ॥"

(క్షేమేంద్రుడు - ఔచిత్య విచారచర్చ)

కుంతకుడు–

శ్లో॥ "లోకోత్తర చమత్కార వైచిత్ర్య సిద్ధయే
కావ్యస్యాయ మలంకారః, కోఽప్యపూర్వో విధీయతే"

(వక్రోక్తి జీవితము : 1-42)

కావ్యానికి అపూర్వమైన అలంకారం లోకోత్తర చమత్కార వైచిత్ర్యమేనన్నాడు.

చమత్కారాన్ని కావ్యలక్షణ నిరూపణంగా గ్రహించిన వారిలో రసగంగాధర కర్త జగన్నాథుడు ఒకడు. ఇతడు కావ్య లక్షణాలుగా నాల్గింటిని పేర్కొన్నాడు. అవి ఈ దిగువన ఇచ్చి వాటికి శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యుల వారి తెలుగు అనువాదం ఇవ్వటం జరుగుతుంది.

"ప్రథమ కావ్య లక్షణము రమణీయార్థ ప్రతిపాదకః శబ్దః కావ్యమ్. అనగా రమణీయమగు నర్థమును ప్రతిపాదించు శబ్దము కావ్యము. రమణీయతా చ లోకోత్తరాహ్లాద జనక జ్ఞాన గోచరతా లోకోత్తరత్వం చ ఆహ్లాదగతో వైశే

మత్కార పర్యాయోఽనుభవ సాక్షికో జాతి విశేషః కారణంచ తదవచ్ఛిన్నే భావనా విశేషః పునః పునరనుసన్ధానాత్మా 'పుత్రస్తే జాతః, ధనంతే దాస్యామి' ఇతి వాక్యార్థధీ జన్యస్యాహ్లాదస్య న లోకోత్తరత్వం 'అతోనతస్మిన్ వాక్యే కావ్యత్వ ప్రసక్తిః'.

ద్వితీయ కావ్యలక్షణము - ఇత్థంచ చమత్కార జనక భావనా విషయార్థ ప్రతిపాదక శబ్దత్వమ్.

తృతీయ కావ్యలక్షణము - యత్ప్రతిపాదితార్థ విషయక భావనాత్వం. చమత్కార జనకతావచ్ఛేదకం తత్త్వమ్

చతుర్థ కావ్యలక్షణము - స్వవిశిష్ట జనకతావచ్ఛేదకార్థ ప్రతిపాదకతా సంసర్గేణ చమత్కారత్వ వత్త్వమేవవా కావ్యత్వమితి ఫలితమ్.

శబ్దము బోధించిన యర్థము తెలిసి లోకోత్తరమగు నాహ్లాదము గల్గినప్పుడాయర్థము రమణీయమగును. ఆహ్లాదము లోకోత్తరమని సహృదయులు తమ యనుభవములో నిర్ణయింతురు. ఆ యాహ్లాద మందున్న ఆ యసాధారణ ధర్మమునకే - లోకోత్తర మగుటకే 'చమత్కారత్వము' అని మరొక పేరు. ఇదొక విశిష్టమగు జాతి. ఈ చమత్కార మెట్లు పుట్టును? అర్థమును మాటిమాటికిని అనుసంధింపవలెను. ఆ యనుసంధానమే విశిష్టమగు భావన. లోకములో 'నీకు కొడుకు పుట్టినాడు'. 'నీకు డబ్బిత్తును' అను నీరసపు మాటల యర్థము తెలిసినను గూడ ఆహ్లాదము కల్గును. కాని అది లౌకిక సామాన్యపు భావనలతో. కనుక నా మాటలు కావ్యము కావు. కాగా చమత్కారమును కల్గించు భావనలో గోచరమగు నర్థమును ప్రతిపాదించు శబ్దము కావ్యము. ఏది ప్రతిపాదించిన యర్థములు భావించుట యందు వైశిష్ట్యము

చమత్కారము నాపాదించుటలో ప్రయోజకమగునో అట్టి శబ్దము కాని కావ్యము అని తేలినది. అథవా చమత్కారలక్ష్యమును కల్గియుండు శబ్దమే కావ్యము. ఎట్లనగా చమత్కారమును పాదవించు నర్థమును ప్రతిపాదించుట యను వ్యుత్పత్తికము శబ్దమునకే కదా యుండును. కనుక ఈ సంబంధమును బట్టి చమత్కారమే కావ్యమును గుర్తింపజేయును కాగా పైచెప్పిన చమత్కారలక్ష్యమే కావ్యమునకు లక్షణము." (తిరువేంగళాచార్యులు 1969: 10-11)

ఇన్ని విధాలుగా ఆలంకారికులు చర్చకు కారణభూతమైన చమత్కారం తరువాత విశ్వేశ్వర కవి చంద్రుని చేత కావ్యప్రస్థానంగా గుర్తించబడింది.

"వాగర్థౌ సచమత్కారౌ కావ్యం కావ్యవిదో విదుః।"

(చమత్కార చంద్రిక 1-11)

చమత్కారస్తు విదుషా మానన్ద పరీవాహకృత్।
రసం రీతిం గుణం వృత్తిం పాకం శయ్యామలంకృతీః ॥

(చమత్కార చంద్రిక 1-6)

సప్తైతాని చమత్కారకారణం బ్రువతే బుధాః।
గుణాదీనాం వాక్యాశ్రయాభాక్త్వతో సాధర్మ్యయోగతః॥

(చమత్కారచంద్రిక 1-7)

శబ్దార్థాలను ఆశ్రయించి ఉండే చమత్కారానికి గుణ, రీతి, రస, వృత్తి, పాక, శయ్య, అలంకారములు కారణం అవుతాయని. ఆ విధంగా ఇవి ఏడు

విధాలు అని విశ్వేశ్వరుడు వివరించారు.

చమత్కారపు పాళింపులను అనుసరించి కావ్యాలు మూడు రకాలని విశ్వేశ్వర కవి చంద్రుడు విభజించాడు. అవి: చమత్కారి, చమత్కారి తరం, చమత్కారి తమమ్.

"శబ్దార్థ రూపం తదిదం కావ్యం శబ్దార్థగామిభిః ।
త్రై విధ్యేన చమత్కారి చమత్కారితరం యథా ॥"
"చమత్కారి తమం చేతి త్రయమిత్థం నిరూపితమ్ ।
శబ్ద చారుత్వ తాత్పర్యే చమత్కారీతి కథ్యతే ॥" (3-36,37)

పద్యాలలో కనుక శబ్దాలంకార యుక్తులతో మనోహరత్వం సాధిస్తే అది చమత్కారి అనబడుతుంది.

"వాచ్య చారుత్వ తాత్పర్యే చమత్కారితరం మతమ్"
(చమత్కార చంద్రిక 3-38)

వాచ్య చారుత్వంలో కూడినది చమత్కారితరం.

"వ్యంగ్యస్య చ గుణీభావే తదేవాహుర్మనీషిణః..."
(చమత్కారచంద్రిక 3-39)

ఈ 'చమత్కారి తరం' లో గుణీభూత వ్యంగ్యం కూడా ఉంటుంది. ఆ గుణీభూత వ్యంగ్యం అప్రధానంగా ఉన్నా సరే అది చమత్కారి తర కావ్యమే.

"ప్రత్యేయార్థస్య చారుత్వే చమత్కారి తమం మతమ్"
(చమత్కారచంద్రిక 3-40)

మూడవది చమత్కారి తమం అంటే ధ్వని కావ్యం.

## 3.4.1. తెలుగు కావ్యావతారికలలో చమత్కార ప్రసక్తి

1. నన్నెచోడుడు : నన్నెచోడుడు తన కుమారసంభవంలో చమత్కారానికి సమానార్థకమైన అక్రజము అనే పదాన్ని వాడాడు.

"అక్రజమై మహార్థనివహంబు సదుక్తుల మెచ్చు జూపినన్
గ్రక్కదమైన సత్కవులయు గూర్పుగ గాకల జేకు లాఘ్యకం
ప్రాక్రజనయిత్ను నీరద గాలముబోల్ పురిగాల్పగ నందులేని నా
నాకృతులు సకలనైన కృతియుం గృతియందురె దాని మెత్తురె"

(కుమారసంభవము అవతారిక - 38)

ఎక్కడో ఒక్క పద్యం అందంగా రాస్తే, అది ఉత్తమ కావ్యం కాదు. ఆద్యంతాలు మహార్థాలతో కూడుకొని 'అక్రజం' కలిగించేలా అంటే చమత్కార భరితంగా ఉండాలన్నారు నన్నెచోడుడు.

2. జక్కన : నన్నెచోడుడు అక్రజం అనే పదాన్ని వాడితే జక్కన చోద్యం అనే మరొక చమత్కార సమానార్థక పదం వాడాడు.

"ప్రతి పద్యము చోద్యముగా
గృతి జెప్పిన నొప్పుగాక కృతినొక పద్యం
బతి మాధుర్యమైన జిత్రత
బ్రతి పాదింపదె ఘుణాక్షర న్యాయమునన్"

(విక్రమార్క చరిత్రము - అవతారిక - 17)

3. గౌరన: గౌరన కవితా చమత్కృతితో ఎదుటి కవుల్ని శిరః కంపం చేయించి వీనుల విందు చేస్తానన్నాడు.

"కవితా చమత్కృతి గాంచి హర్షించి
కవులందఱును శిరఃకంపంబు సేయ
ప్రచరించి వీనుల పండువు గాఁగ
రచియింతు ... ... ... ... ..."

(హరిశ్చంద్రోపాఖ్యానము - దైవప్రార్థన 16,17)

4. నంది మల్లయ ఘంట సింగయ్యలు: నందిమల్లయ ఘంట సింగయ్యలను ఆ కృతి భర్త "ప్రతి పద్యముఁ జారుఫణితి జెప్పగలరు చాటువు కాగన్" (వరాహపురాణం 1-13) అని అభినుతించాడు.

5. కాకుమాను మూర్తికవి: కాకుమాను మూర్తికవి "గజాస్యుండిచ్చు కృతి కిష్టమగున్ రచనా చమత్కృతుల్; ఇచ్చుగాత ప్రతి భారతీ మతల్లి కిం చమత్కృతిన్" (రాజవాహన విజయము 1-5,6) అని దేవతా స్తుతి చేశాడు. కాకుమాని కవిని వెంకటేశ్వరుడు "కృతిలోఁ బ్రతి పద్య చమత్కృతి గలుగగ బలుకనేర్చు కృతి" (రాజవాహన విజయము - అవతారిక -19) ఇమ్మన్నాడు.

6. రఘునాథ నాయకుడు: రఘునాథ నాయకుడు నవార్థ చమత్కార భవ్యమైన కావ్యాన్ని రాయాలని సంకల్పించి వాల్మీకి చరిత్ర రాశాడు (వాల్మీకి చరిత్ర - అవతారిక - 17)

7. మల్లన: ప్రౌఢకవి మల్లన కావ్యంలో బంధ చాతుర్యంతోపాటు

చమత్కారం కూడా ఉండాలన్నాడు (రుక్మాంగద చరిత్ర, అవతారిక-24)

8. చేమకూర వేంకటకవి: రఘునాథనాయకుడు చేమకూర వేంకటకవిని –

"ప్రతిపద్యము నందు చమ
త్కృతి గలుగం జెప్పనేర్తు; వెళ్లెడ బెళుకౌ
కృతి వింటి మపారముగా;
క్షితిలోపల నీ మార్గమెవరికిన్ రాదు సుమీ"
(విజయవిలాసము.1-50)

అని అభినుతించాడు. ఇక చేమకూర వేంకటకవి "ఆరసపుష్టమై జాతియు వార్తయు చమత్కారము నర్థగౌరవము ..." (విజయవిలాసము 1-31) లో రఘునాథుని కవిత్వం ఒప్పారు తుందన్నాడు.

9. గణపవరపు వేంకటకవి: గణపవరపు వేంకటకవి "నేనా తెఱఁగని పేరను నానావిధ శబ్ద సంఘటన చమత్కృతిఁగాఁ ......" (శ్రీప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము 1-41) రచించెద నన్నాడు.

"ప్రతి పద్యంబుఁ జమత్కృతి
భ్రతి పదంబును ప్రౌఢి మిన్నలఁ బరగిన కృతి స
త్కృతి గాక చెల్లిమాటల
యతకడువుం దడిక సభల కర్ణాభంగనే"
(శ్రీప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం-అవతారిక-21)

అనికూడ ప్రశ్నించాడు. అతడు కవితా చమత్కృతి వల్ల కలిగే ఉపయోగాల నిలా వివరించాడు – "... ఇలా శ్రీరంగ నవత్కృతి నికాయంబునకు సహాయంబును, భావికవి కలాపంబునకు నాచార్య రూపంబును,

నిఖిల భాషా విశేషంబుల కున్మేషణంబును, మూఢ జాతులకు బోధ హేతువును, వీరధ తతికి సమ్మతియును, సర్వజన కరంబున కాశ్చర్య కరంబును, బహువిధాగ్ర చమత్కృతి కవితా చమత్కారాలికి వసతియును,...”
(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయ విలాసము – అవతారిక – 63)

కావ్యంలో చమత్కారం నిండి ఉంటే –

“తప్పు గలిగిన బోటనే యొప్పు గలుగు
సరస కవితా చమత్కార సరణి యందు
గప్పు గలిగిన నీహారు కరుని వలన
నమృత ధార ప్రవృత్తమై యలరి నట్లు”

(శ్రీ ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసం 1–9) అని చమత్కార ప్రయోజనాన్ని తెలియ జేశాడు.

ఇలాగ పూర్వం చెప్పినట్లు దక్షిణాంధ్ర యుగ కవులు పెక్కురు జాతీయార్థ చమత్కారాలను తీర్చినారు. చమత్కార ప్రాముఖ్యాన్ని సంతరించుకొననిదే కావ్యానికి శోభ చేకూరదు. ఈ చమత్కారాన్ని జాతి వార్తలలో నింపటం అన్నది ఒక నూత్న ప్రయోగం. ఇది శ్రీనాథుని కాలం నాటి కథాకావ్యాలలోనే ప్రారంభమై నిలదొక్కుకున్నది. శ్రీనాథయుగానంతరం తరువాతి కవుల చేత అవతారికలలో ‘జాతి వార్తా చమత్కార’ ప్రయోగం వ్యాప్తం చేయబడింది.

శ్రీనాథ యుగ కావ్యాలలో ప్రయోగంగా భాసించి, చేమకూరాదుల చే వ్యాప్తం చేయబడిన ‘జాతి వార్తా చమత్కారం’ లేని చమత్కార

విషయాన్ని పరిశోధించిన విద్వాంసులు పలువిధాలుగా వ్యాఖ్యానించారు. చమత్కారం గురించి వివిధ ఆధునిక విమర్శకుల అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

చేమకూర కవిత్వంలోని చమత్కారాన్ని వివరిస్తూ నిడదవోలు వేంకటరావుగారు "... ఈ పదమే చమత్కృతి నాలుగు విధాలుగా సాగిందని, అవి: 1. జాతీయముల కూర్పు. 2. యమకము (గమకము)ల పేర్పు, 3. శ్లేషల నేర్పు, 4. సామెతల చేర్పు. అని వింగడించారు (వెంకటరావు 1960: 59).

రఘునాథ రాయల కవితలలోని జాతీయాల్లో చమత్కారాలను వివరిస్తూ పమిడిపాటి వెంకటరమణ గారు చమత్కారమంటే-

"విశాలార్థమున ఇది కావ్యమున సర్వాంతర్యామియే అయినను ఇట ఉక్తి చమత్కృతి మాత్రమే ఉద్దిష్టము" అని వివరించారు (వెంకట రమణ 1962)

ఈ చమత్కారం సవ్యార్థాలను కూర్చాలంటాడు ఆరుద్ర. చమత్కారము అన్న పదానికి విస్మయం, నేర్పు అనే రెండు అర్థాలు నిఘంటువుల్లో కనబడతాయని, బహుశా ఈ రెండు అర్థాలను వెంకటరామరాజు గారు నిర్దేశించి ఉంటారని, చేమకూర దృష్టిలో నేర్పు అంటే శ్లేష అని వివరించారు ఆరుద్ర. అద్భుతమైన కొత్త విరుపులకు ఆస్కారముండే రచననే చేమకూర చమత్కారం కింద భావించారని ఆరుద్ర అభిప్రాయం (1966: 101-103).

చేమకూర వేంకటకవి కవితా వైభవాన్ని వివరించిన సందర్భంలో Dr. M. కులశేఖరరావు గారు 'జాతీయార్థ చమత్కారాలు' ఉన్న సందర్భాన్ని చర్చిస్తూ - శాబ్దిక విన్యాసంతో కూడిన చమత్కారం. ప్రతి పదంలోను చమత్కారం ప్రదర్శించటం 'అంటే శబ్దాలలోనో, అర్థాలలోనో భావాలలోనో చమత్కృతిని పొందుపరచి కవిత్వం వ్రాయడం' అని వివరించారు. (కులశేఖరరావు 1975: 11-12).

ఆధునికులలో చమత్కారంపై విస్తృతమైన అనుశీలన జరిపిన పొన్నెకంటి హనుమంతరావు గారు చమత్కారంలో సమాసగతము, ధ్వనిగతము, సన్నివేశగతము, సమశైలీగతము, కవిసమయగతము, విభక్తిగతము, వ్యాకరణగతము, నాటకీయ వ్యంగ్యము, వస్తుగతము అని మరికొన్ని అవాంతర భేదాలు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు (హనుమంతరావు 1982: 5).

R.L. కామేశ్వరరావు గారు రఘునాథరాయల రచనలలోని జాతీయార్థ చమత్కారాలను విశ్లేషించి చూపారు. 'లోకోత్తరాహ్లాద జనక చమత్కృతి - రమణీయత' అన్న జగన్నాథుని నిర్వచనం ఇక్కడ పొసగుతుందని, సాధారణ భావాన్ని ప్రదర్శించునప్పుడు స్వరూపాన్ని కాని, సంఘటనలను కాని, వర్ణించునపుడు సహజ రీతిని అతిక్రమించి ఉత్కర్షణీయమగు రచనా విధానమును చేపట్టి విస్మయమును ప్రదర్శించుట చమత్కారమగునని కామేశ్వరరావు గారు వివరించారు. (కామేశ్వరరావు 1987: 72).

చమత్కారం శబ్దాలంకారం వల్లగాని, అర్థాలంకారాల వల్లగాని

శ్లేష వల్లగాని, వక్రోక్తి వల్లగాని కవిత్వంలో వ్యక్తం కావచ్చు. ఇటువంటి కవి వ్యాపారవిస్తారం జరిగినప్పుడే సామాజికమైన వాస్తవం సాహిత్య స్వరూపంలో సాక్షాత్కరిస్తుందని జి. వి. సుబ్రహ్మణ్యం గారు వివరించారు (సుబ్రహ్మణ్యం 1991: 158)

ఇందరు చెప్పిన అంశాలను వివేచించినట్లయితే చమత్కారమన్నది రామణీయకతను దర్శింప చేయగలిగిన కావ్యహేతువని, అది కావ్యంలో సర్వే సర్వత్రా వ్యాపించి ఉంటుందని, దాని అభివ్యక్తి నానా ముఖాలుగా విలసిల్లి ఉంటుందని స్పష్టమవుతున్నది.

## 4.0. శ్రీనాథ యుగపు కథాకావ్యాలలో జాతి

జాతి అంటే 'సమాజంలోని వ్యక్తుల, వస్తువుల, దృశ్యాల, స్వరూప స్వభావాలకు అవస్థలను యథాతథంగా వర్ణించడం' అని 3.3.3 (పుట.110) లో చెప్పటం జరిగింది. ఈ అధ్యాయంలో శ్రీనాథయుగపు కథాకావ్యాలలోని జాతి చిత్రణ ఏ విధంగా జరిగిందో ప్రదర్శించబడు తుంది.

## 4.1. విక్రమార్క చరిత్రము జాతి వర్ణన

స్వాభావిక నవకవితా ప్రాభవాన్ని వెలయించగలిగిన జక్కన కవితలో సమకాలీన జాతి చిత్రాలు రసపోషణతో ఆనందాన్ని చేకూరుస్తాయి. వీటిలో కొన్ని రూపవర్ణనలు కాగా కొన్ని దృశ్యవర్ణనలు కొన్ని అవస్థావర్ణనలు.

1. విక్రమార్క చరిత్రలో కథాప్రారంభంలో మధురాపురవర్ణన చేశాడు జక్కన. ఆ నగరంలో సంచరించే పుష్పలావికల శృంగారవిభ్రమలను గురించి ఇలా వివరించారు.

ఉ. "వత్తుల యొప్పుకంటె సరమొత్తుట యొప్పుగఁ, జొక్కి విల్వకా
డొల్లడిఁ బుష్పముల్ కానరకూరక యునికి నల్ల నవ్వుచున్
విత్తములాఁచి చిత్తములు వేగ హరింతురు నేర్పు మీఱఁగాఁ
జిత్తజు వేఁట తీమముల చెల్వునఁ దత్పురిఁ బుష్పలావికల్." (1-83)

ఇది ఒక దృశ్యవర్ణన. పుష్పలావికలు పూలమాలలు కాలవటం, పూలను

కాసరే వారికి నవ్వుల కాసరులు వేస్తూ, వారి వద్దనుండి విత్తంతో పాటు చిత్తం కూడా వేగంగా హరించే వేశ్యలు. చూడగా వారు వేటగాడు తనవేట కోసం పెంచిన పక్షి (డేగము) వలె, మన్మథుడు పెంచిన డేగముల లాగ పుంశ్చలు అన్న స్త్రీలు ఉన్నారని అలంకారిక చమత్కారాలని కూడ చూపించాడు కవి. ఈ పద్యంలో తిక్కన కాలం నాటి వేశ్యానాయికలు, వారు చేసే వ్యాపారం లోని కిటుకులు వారి చిత్తంలోని సరసతను వాస్తవికంగా చిత్రించటం వల్ల ఇది జాతి చిత్రాం అయింది.

2. తిక్కన కాలంలో శైవ మతానికి మంచి ప్రచారం ఉంది. విక్రమార్కుని ఆస్థానానికి వచ్చిన శైవ తపసి రూపాన్ని తిక్కన చక్కగా చిత్రించాడు.

సీ. " అచ్చు వెన్నెల మీరు నపహసించు విభూతి
యంగరాగంబుగా నలవరించి
యంగ మోచితముగా నవయవంబుల యందు
లలిత రుద్రాక్ష భూషలు వహించి
పొంబట్టు పుట్టంబు పొట్ట నందంబుగా
ఘన జటా జూటంబు గలయ( బొదివి
యడుగుల గెంజిమ్మ్ల చెడ(గు రెట్టింప(గా(
గాంచన మణి పాదుకలు దొడిగి

తే. జమిలి మెయిల క్రాలు నీరుకచ్చపుట మర్చి
కరతలంబున( గమ్మ భాగమున( బూని
తరుణ శశి మౌళి యపరావతార మనగ
ధరణి పతి పాలి కేతెంచె( దపసి యొకడు." (2-97)

ఆ తపసి తెల్లని విభూతిని ఒళ్ళంతా అలుముకున్నాడు. శైవ ఆగమాలలో చెప్పినట్లు రుద్రాక్షలు భూషణములుగా ధరించాడు. పాంబట్టు వస్త్రాన్ని పొట్టమీద కట్టుకొన్నాడు. పెద్దదైన జటాజూటాన్ని పొదివి శిఖగా చుట్టాడు. కాంచన మణి పాదుకలు ధరించాడు. జయిలి మొలత్రాటికి ఇనుపకచ్చడాన్ని అమర్చుకొన్నాడు. చంకన జోలెను ధరించి అపర శశిమౌళిగా భాసిస్తున్నాడని అతని వేషధారణా వర్ణనలో ఈ పద్యంలో చాలా చిత్రణ జరిగింది. ఆ తపసి తరుణ శశిమౌళి అపరావతారంగా భాసించినట్లు చెప్పడంలో ఉక్తి చమత్కృతి భాసిస్తున్నది.

3. సీ. "వళులతి కార్శ్యాల నేత్ర పర్యంత రేఖల
పొదివి వ్రేలాడిన బొమలతోడ
దంత పంక్తుల నెంతయు స్రుక్కిన కపోల
తలముల నెలకొన్న వళులతోడ
నవగల కేశాళి ముంగంబు తెలఁకులం
దూఁగాడు నరప వెండ్రుకలతోడఁ
గ్రొవ్వాఱ కంఠ్లాప మాంకారలఁ గనుపట్టు
నస్నిగ్ధమైన దేహంబుతోడ
తే. శత శతచ్ఛిద్ర జీర్ణవస్త్రములతోడ
నల్లిలర పర్ణయుతుల వంశయష్టితోడ
యతి సహస్ర నామోచ్చారణాంలతోడ
వచ్చి యొక వృద్ధ భూసుర వరుఁడు గఱిసె" (2-117)

కళ్ళచుట్టూ ముడుతలు రేఖలుగా ఏర్పడినాయి. కనుబొమలు వ్రాలి పోయి ఉన్నాయి. దంతాలు ఊడిపోవటం చేత కపోలములు ముడుతలు పడినాయి. తలపై వెంట్రుకలన్నీ ఊడి పక్కల మాత్రం నెరసిన వెంట్రుకలు మాత్రం గాలికి తూగాడుతున్నాయి. క్రౌంచపక్షి కంఠంలా మెడ యొక్క నునుపుదనాన్ని పటుత్వాన్ని కోల్పోయి ఉన్నది. ఇక దేహంమీద ధరించిన వస్త్రం, వందవంద ముక్కలుగా జీర్ణమై పోయింది. చేతిలో చిన్నచిన్న కణుపులతో ఉన్న కర్రతో భగవన్నామ స్మరణ చేస్తూ ఉన్న ఆ వృద్ధుని రూపాన్ని కడు రమ్యంగా చిత్రించాడు. వికారం, వృద్ధాప్యాల వర్ణనను సంతరించుకొన్న పై పద్యం జాలికి చక్కని ఉదాహరణ.

4 రాజదర్శనానికి వచ్చిన చెంచు యొక్క రూపవర్ణన ఆ కాలం నాటి చెంచువారి రూపచిత్రణమే.

సీ. "అలతికోఁ దట పైరవినఁ దనరారు నునుఁజెంక,
యమ్ములాంకు రేఖ చందమున నమర
మోపిన రేణువు మొయి సింధుఁగాఁ బట్టి
భసితాంగ రాగ సంపద వహింప
జుంజు వెండ్రుకలెత్తి చుట్టిన లేఁదీఁగ
యన్నగా ఖీల్బరు పగిది మెఱయఁ
గరమొప్పు నుదుటిపై గైరిక తిలకంబు
ఫాలలోచన భాతిఁ బరగుచుండ
తే. శబరుఁడొక్కరుఁ డేతెంచె సంభ్రమమున
శంకరుఁడు వోల్కి శబరవేషము వహించె

వంచు మెఱుఁగుఁదీగ నీసు ధరించి లాను

నీసు నాళ్ళలిఁ త్రికాన్ను యెఱుకనంగ" (2-123)

ఈ పద్యాలలో అలంకారిక చమత్కృతిని చూపించాడు కవి. యెఱుక శివుడుగా భావించుకున్నారని చెబుతూనే అలాను ఈశు నాళ్ళలి త్రికాన్ని శబరుడని భేదాన్ని కూడ స్పష్టపరిచాడు. అలాటి వేషము ఈశుని లాలిత్య చేస్తున్నది. దీనికి కారణం పూర్వం అర్జునునివద్దకు కిరాతవేషంలో వెళ్ళి శివుడు యుద్ధం చేశాడు. వనజాతి వేషధారణ ధరించి శివుడు కిరాతుడుగా పేరొందాడు. ఆ ఊర్ధ్వంలో ఈ కిరాతుడు ఇప్పుడు ఈశ్వరుని వేషం ధరించాడని హేతువు కానిదానిని హేతువుగా చూపించి చమత్కరించాడు కవి. ఆ చెంచు తలమీద నుడుపెంక (గిల్ల)ను ఉమర్చుకొన్నాడు శరీరమంతా మట్టి అంటినది, చింపిరి జుట్టుని సిగలాగ ముడిచి అది జారకుండా తీగ తీగలతో ముడి వేశాడు. నుదుటిపైన గైరిక తిలకాన్ని ఉద్దాడు. ఈ వేషధారణమంతా చెప్పటం వలన ఇది జాతీక ఉదాహృతి. చెంచు శిరసున ఉన్న గిల్ల అర్ధచంద్రునిలా, మట్టి అంటిన శరీరము భస్మాంగరాగ మలదినట్లు, సిగకు చుట్టిన తీవగ పన్నగము వలె, గైరిక తిలకము ఫాలలోచనముగా కవి పోల్చి చమత్కరించాడు.

5 విక్రమార్కుడు శబరుని పొలాలకు వేటకువెళ్ళాడు. అక్కడ వన వరాహమును వేటాడిన సందర్భంలోని వర్ణనయిది. వెళ్ళివెళ్ళి తాని చిలుము పసిగట్టాడు రాజు –

ఉ. "కోలలు గాంచె నిర్నృపలి కుంజాయుఁ, కుంజన త్రోయ విగ్రహ

భీలముఁ, బోత్ర సంధన విభేదిత భూమియుం బాలకో

త్తాలము, ఘుర్ఘుర ధ్వని విదారిత శైల గుహాంతరాళమున్,

లోల విలోచనాంచల విలోకిత రోషమహాగ్ని కీలయున్" (8-133)

వరాహ చలన వర్ణనయిది. ఇక్కడ ఔదార్య గుణంతో కలసిన శబ్దచమత్కారం భాసిస్తున్నది. కాన్ని సంయుక్తాక్షరాల బంధము ఔదార్యం[1]. పదముల కూర్పు సంగతి వికటత్వము ఉదారత అని వామనుడు కావ్యాలంకార సూత్రవృత్తిలో వివరించాడు. పై పద్యంలో ధ్వనులు చేస్తూ పరుగెత్తుతున్న వరాహచలనము స్ఫురింప చేయు వికటత్వము ఉన్నది. కావున ఇది ఔదార్యగుణ శోభితం. శబ్దచమత్కారి. ఘుర్ఘుర ధ్వనులు చేస్తూ క్రోధంతో కళ్ళలో నిప్పులు చెరుగుతూ శత్రువులో అలజడి వరాహవర్ణన వలన ఇది జాతికి ఉదాహరణ. ఆనాటి కాలంలో పందివేటలు మొదలైన సమాజ నిత్య విషయాలు ఇవన్నీ లక్ష్యజాతులే.

6 సీ. "అంతంత నగపడి నల్ల చేరంగ నిచ్చుఁ
బైకొనఁ జూచినఁ బరువు వెట్టుఁ
బటు పరిక్రాంతిలోఁ బడినలాగు నటించు,
కైదువు వేయ డగ్గఱిన సుడిగొను
బొదల మాటున నుండి యదలించుచును అగ్పు,
కదియంగఁ జూచినఁ బెదరి పాఱఁగు
నవనీతలము మోర నలుగిఁ గోరాడుఁ,
దాఁపఁ గట్టినఁ దప్పుఁ ద్రోవ సుడియుఁ
తే. చేరఁ దప్పఁగఁ బాఱును, చేరనీక,

---

1. కతిపయ సంయుక్తాక్షర, వికటత్వం ఔదార్యమయిస్తే--" కావ్యాలంకార సంగ్రహం. పుట. 534.

యల్లినల్లన నడపొందు, నాస గాలుపు;
మనుజపతి నిల్చు తెలయించుకొనుచు నరిగి
యయ్యుగ్రహో కాలి మవని గవ్వారము చొచ్చె" (2-135)

ఈ పద్యాలు పంటి వేరును వివరిస్తున్నాయి. ఆ సూకరము యొక్క ఆకృతి పొందు చేష్టలు. స్వభావాన్ని వివరించే ఈ పద్యాలు జాతి అలంకారములు.

7 రసాయనమును రత్నములను దానము పుచ్చుకొన్న బ్రాహ్మణుని వార్ధక్యాన్ని చిత్రించి స్వభావసిద్ధంగా వర్ణించాడు కవి.

చ. "పలుకని మోముఁ దాల్చుపడు పొందము లనే వగరంపు టూర్పులన్
వలువలనైన దుంపములు వంగిన మేను వణంకు మస్తమున్
నిలువఁగ రాని యుక్కసము నెమ్మెయి నిక్కను దప్పి పంపులకే
వెలుఁగు గునఁ జూచు చూపుఁగల వృద్ధ మహీసురుఁ డయ్యెడోటుయునే" (2-155)

దగ్గులో ఉక్కిరిబిక్కిరి ఔతున్నాడు. అడుగులు తడబడుతున్నాయి. మాట్లాడేటప్పుడు లేని వివర్ణమైన ముఖం. బాగా వొంగిపోయాడు. కళ్ళమీద చేయి నీడగా పెట్టుకొని, ఆ చేవెలుగులో చూస్తున్నాడా వృద్ధుడు. ఈ వార్ధక్యస్థితి వర్ణనలో జాతి ఉన్నది.

8 పురంధరుడను ప్రఖ్యాతుడు కుల ఆచారానికి వ్యతిరేకంగా దానధర్మాలు చేయడం ప్రారంభించాడు. అది తెలిసిన వైశ్యకులపెద్దలు అతని కులనీతిని తన అవివేకతను వివరించారు. హరిశ్చంద్రు దంతటివాడు అనుచిత వ్యయమొనర్చి ఆలుబిడ్డలను విక్రయించి, అంత [illegible] కాలోచాడు. అందుకే ధనాన్ని జాగ్రత్తగా కూడబెట్టాలన్నారు.

ఉ. వృత్తులిసుమంత లేదనిరఁ బాదలు టెంకఁగి,

పుడుకఁ బుడుకంగఁ గాడుక పోకఁ బూచి
చిత్త సయము పొర్లన వ్యాయ వృత్తులందుఁ
చిత్తమిడిన వర్తకునకుఁ జేటు గలదె? ” (2-170)

వర్తకుడు ధనార్జనలో శ్రద్ధ చూపాలని కాస్తంకాస్తగా కూడబెట్టి కొండంత చేయాలని కులశీలిని ఉపదేశించారు. ఈ పద్యాలలో జాతి నీతి ఉన్నాయి. వర్తక లక్షణాన్ని వర్ణించటం వల్ల ఇది జాతి.

9 ధనహీనుడికి కలిగే అవస్థల గురించి వారు అనుభవ పూర్వకంగా వివరించారు.

ఆ. “పిల్లగట్టు నలకుబేరుండు తానైన, నాయమునకు వెచ్చమధిక మైన
పేదయైన ధనదు పెన్నిధి యైచను, నాయమునకు వెచ్చమల్పమైన” (2-171)

క. “తనయొడలంగల నెత్తురు, ధనహీనుని విడిచిపోవు, దాయాది సహా
జ్జనముల విడుచుట యరుదే? మను పీనుగు నిర్ధనుండు మహిఁ బరికింపన్ ”
(2-172)

ఆదాయానికన్నా వ్యయం ఎక్కువైతే కుబేరుడంతటివాడు కూడ పిల్లగట్టు (గడ్డి పోచ)గా మారతాడు. ఆదాయానికన్నా వ్యయం తక్కువగా ఉంటే పేదవాడు కూడ ధనవంతుడు గా మారతాడు. డబ్బు లేనివాడిని వాడి ఒంట్లో నెత్తురు కూడ వాడిని వదలి పోతుంది. ఇక భార్య, పుత్రులు విడిచిపెట్టటంలో ఆశ్చర్యం ఏమీలేదు. నిర్ధనుడు చచ్చినవాడితో సమానం. డబ్బు విలువ తెలీకపోతే జీవితాలు ఎలా మారతాయో వివరించే లోకవృత్త పరిశీలన గల ఈ పద్యాలలో జాతి, నీతి ఉద్దిష్టమైనాయి. ఇది స్వభావ వర్ణనాత్మకమైన జాతి.

క. "పోసిన యప్పుడు పోయుదు, రాసలఁ జేరుదురు చేరినప్పుడు చుట్టల్
డాసిన చుట్టము సుమ్మీ శ్రీసతి యెప్పాటికైన సిద్ధము జగతిన్" (2-173)

క. "ధనమూలము జగమంతయు, ధనవంతుని కిష్టమగు పదార్థము లెల్లం
ధన చేతఁ గాని దొరకను, ధనయుక్తింపగ నెయ్యిధంబున దెలయుక్" (2-174)

క. "శ్రీమంతుఁడె కులవంతుఁడు, శ్రీమంతుఁడె సుభగరూప జితకంతుఁడు సూ|
శ్రీమంతుఁడె గుణవంతుఁడు, శ్రీమంతుఁడె సిద్ధ సేయుషే మంతుండునే (2-175)

క. "సిరిమి గల పెడఁగునైనను, సిరియింగల వారలెల్ల భూషింతురు, శ్రీ
పెడఁ బాసిన దూషింతురు. కరు బేదరికంబు కంటెఁ గష్టము గలదే?" (2-176)

ధనమూల మిదం జగత్తని, డబ్బు ఉంటేనే అందరూ చుట్టూ చేరతారని, డబ్బువల్ల కులము గుణము సుభరూపము సిద్ధిస్తాయని, డబ్బు ఉంటే ఎలాంటి వారినైన గౌరవిస్తారని, పేదని దూషిస్తారని లోకవాస్తవాన్ని వివరించే ఈ పద్యాలలో ధనం లేనివారి అవస్థలు చెప్పడం వల్ల జాలి · గౌరవ మర్యాద వర్ణనలో ధనం యొక్క లోద్దాపు చెప్పే సంఘటనలకు చెప్పడం వల్ల హాస్యం ఉన్నాయి.

10 సీ. "అమ్మహాగ్ర వ్యాఘ్ర మయ్యెడ హాజము లెంది
కుప్పించి శ్రీ నేలంటి, యిరువు దప్పి
నప్పుడు భుజంగంబు వేసువృక బ్రోగుచు
వాలమల్లార్చుచు, బాఁడికోల
నదరులు వారల నోరంతయుఁ దెఱచుచుఁ
గన్నులఁ గోపాగ్ని కణము లురల
మీఁదు మూచుచు ఘ్రాణ మేఁకి సుళుకరగ
ఘంకించు చుక్ర తీక్ష్ణాగ్ర ఘోర

తే. పక్కి నిక్కాల పొలత రవమ్ము గాటువఁ
గాలు ద్రవ్వుచు నుండెఁ దుల్లాలమూల
మున, మొగంబున రౌద్రంబు మును కానంగ
విజయపాలుని చిత్రంబు విస్ఫురింప " (3-81)

విజయ పాలుడన్న రాకుమారుడు దుర్గమార్గాలు అయినా లెక్కచేయక వేటకు వెళ్ళాడు. పొద్దువాలిపోయింది. అంతలో పులి అతని వెంటపడింది. విజయ పాలుడు చెట్టెక్కాడు. ఆహారంకోసం సమయం చూసి వేటు వెయ్యటానికి యత్నిస్తున్న పులి కదలికలు కళ్ళకు యథార్థ దృశ్యీకరణ. పగలే ఆ పులి బుసలు కొడుతూ, తోకను ఆడిస్తూ, నోరంతా తెరచి కోరలు ప్రదర్శిస్తూ, కోపావేశంలో చెట్టుపైకి ఎక్కడానికి యత్నిస్తూ ఆ చెట్టు మొదలు దగ్గర కాలితో త్రవ్వుతూ ఉన్నది. ఆ ప్రకృతి అనుభావాలు సహజ రమణీయంగా వర్ణించాడు కవి.

11 దుర్మార్గుని నడవడి ఎలాంటిదో ఇక్కడ ఇలా వివరించాడు.

క. " తనకాక యాపద వచ్చిన, ననికరమున దానిఁ బాసి కాచిన యయ్యు
న్గొన్నిదినంబుల మదిఁ గీడ్పాటొం పని చూచుఁ గృతఘ్నుఁ డెన్ని భంగులనైనన్
(3-91)

కృతఘ్నుడైనవాడు ఉపకారికి సైతం అపకారాన్ని చేస్తాడు. ఇతరుల పూర్వం తనకు ఇతరులు చేసిన మేలునుకూడ మరచిపోతాడు. కష్టాలు తొలగగానే, తనకష్టాన్ని తొలగించిన వారికి సైతం విఘ్నాలు చేయాలని అన్నివిధాల కీడు కలిగించి వేగాడని కృతఘ్నుని స్వభావాన్ని వర్ణించిన పద్యమిది.

12 వర్షాలు వెలిసి వెన్నెలకాలం వచ్చింది. శరదృతువు కావటం వల్ల

ప్రశాంతమైన ప్రకృతి, మరొక పక్క పైరు పచ్చలు బాగా ఎదిగి ఫలవంత మయ్యే కాలమది. చెఱకు తోటల నీడలలో నిలిచి పండిన పండ్లకోసం కాపున్న పిల్లలను జారిచేష్టలను జక్కన సహజ సిద్ధంగా వర్ణించాడు.

"బాలలు లీలతో, బలుసుఁ బండుల బాయఁ దనర్చి పండిన
ప్రాతిన రాజనంబులకు వచ్చు శుకంబులఁ జేర నీక వే
వాల రవంబులం జెఱకుఁ దోటల నీడల నుండి పాదరు
స్ఖలిత హావభావ రమణీయకరాంకుశ సాంగసాంముడినె" (4-39)

చెఱకు తోటల నీడలలో ఆడుతూ పాడుతూ బాగా పండిన వడ్లకోసం వచ్చే చిలుకలను వాటిదగ్గరకు రానీయక పెద్దపెద్ద అరుపులతో వాటిని తోలుతున్నారట. ఈ పద్యంలో పిల్లల చేష్టలు వారి యథార్థ దృష్టి వర్ణనవల్ల జాతి భాసిస్తున్నది.

13 విదర్భ రాకుమారిని విక్రమార్కుడు వివాహం మాడిన తరువాత మొదటి సారిగా నాయిక కేళీగృహంలో ప్రవేశించిన వేళ ఆమె స్థితిని జక్కన ఇలా వర్ణించాడు.

క. "లోపలికి నరుగ నులుకుచుఁ, బైపై మిథ్యారహస్య భాషలఁ గాల
క్షేపము సేయుచు, జెలులం, బ్రాపొందుచు నుండె నబల తారపు లజ్జన్" (4-218)

నాయిక అవస్థావర్ణన వలన ఇది జాతికి ఉదాహరణ. కేళీగృహంలోని నాయకుని వద్దకు వెళ్ళాలంటే భయం. గడపదాకా వచ్చింది. ఏదో ఒట్టొట్టి మాటలతో చెలులతో రహస్య సంభాషణా చేస్తున్నట్లు నటించి కాలక్షేపం చేసింది. సిగ్గుతో ఆలస్యం చేస్తున్న నాయికను ఒక చెలి త్రోసివేయుచున్నది.

సీ. "కలువ రేకుల మీఱు కలికి కన్నుల కాంతి
మేలుకట్టు ముత్యాల మెఱుగువెట్టు ……

తే. సాంద్ర ఘనసార ధూపిత సౌరభంబు
లలిత యూర్పుల నెల్తావి నతిశయిల్ల
మందిరాభ్యంతరము సొచ్చె మ్రానుదేటి
భీతి మృగనేత్ర ప్రియసఖీ ప్రేరణమున" (4-219)

మేలుకట్లు కట్టిన ముత్యాలతో మెరుగు పెట్టినట్లు ఆమె కన్నులున్నాయి. నిండు చంద్రుని లాంటి ఆమె ముఖంలో నిలువుటద్దము చెలువు చేస్తున్నది. నెలకట్టు (రాతికట్టడం)కి లాపడం చేసిన కెంపులను మించు ఎర్రని లత్తుక అలదిన పాదాలతో భయం చేత నెమ్మది నెమ్మదిగా ఊర్పులను వదులుతూ, ఆ ఊర్పులతో ఆ మందిరంలోని పరిమళ ధూప సౌరభాన్ని కదలిస్తూ ప్రియసఖి, బెదురు చూపులతో చెలికత్తె ప్రేరణతో లోనికి ప్రవేశించింది. ఇది కూడ నాయిక అవస్థను తెలిపే జాతి. దీనిలో పాఠు ఆలంకారిక చమత్కృతి చూపిస్తున్నది. ఆమె కన్నుల కాంతి మేలుకట్లను, పాదారవిందముల ఎరుపు నెలపట్టు కెంపులను (రాతినేలపై లాపడం చేసిన కెంపులు) మన్నని చెక్కుల గల సుందరి ముఖం నిలువుటద్దంలో చెలియని, పచ్చని శరీరకాంతి బంగారు కుడ్యములను గౌరవించడం ఇవన్నీ అతిశయోక్తులు కావున ఇది ఆలంకారిక చమత్కృతికి ఉదాహరణ.

14 కమలాంకరునికి అతని తండ్రి యిలావేలుపను చెప్పిన సందర్భంలోది ఈ క్రింది పద్యం

క. "కల్లాడు చయుపని పుత్త్రుడు

శత్రుఁడు ఋణకారి యైన జనకుఁడు, మిగులన్

శత్రువు రూపసి యగు సతి

శత్రువు దుశ్చరిత యైన జననీ తలంపన్" (5-154)

చదువు సంధ్యలు లేక మూర్ఖుడైన పుత్రుడు శత్రువువంటివాడు. అప్పులు చేసి వంశగౌరవాన్ని మంటగలిపిన తండ్రి ఆ కుటుంబానికి శత్రువు. అందగత్తె అయిన భార్యకూడ శత్రువే. ఆమె సౌందర్యం చేత పరులను ఆకర్షింప చేసుకోవటం వంటి దుశ్శీల అయినప్పుడు మిక్కిలి శత్రువుగా పరిగణించ బడుతుంది. చెడువర్తన గలిగిన తల్లికూడ శత్రువు. తల్లిదండ్రుల మంచితనాన్ని బట్టి వారి పిల్లలకు సంఘంలో మంచి గౌరవం లభిస్తుంది. పిల్లల సత్ప్రవర్తనాదుల వల్ల వంశప్రతిష్ఠ నిలుస్తుంది. సంఘంలో కుటుంబానికి గౌరవం కల్పించటంలో చిన్నాపెద్దా అందరిదీ పెద్దపాత్రే. ఈ పద్యంలో జాతి, నీతి ఉన్నాయి.

15 విక్రమార్కుని ఆస్థానానికి సందర్శనార్థం వచ్చిన సిద్ధుడిలా ఉన్నాడని జక్కన వివరించాడు.

సీ." ఆదినాథుని యపరావతారము పూని

మత్స్యేంద్ర నాథుని మహిమఁ దవిలి

సారంగ నాథుని సామర్థ్యమును బొంది

గోరక్షనాథుని గుణముఁ దాల్చి

సిద్ధబుద్ధుని బుద్ధి చిత్తమునం జేర్చి

ఖనిరు విద్యాధిక ఘనతఁ జేర్చి

మేఘనాథుని మంత్రవైఖరి వహియించి

నాగార్జున ముని కళాశ్రీ గమించి

5. యా విరూపాక్షుఁ డితఁడన నలరియుల్లి
యట్టి నవనాథ సిద్ధుల నైక్యమైన
మోహనాకృతి యితఁడను మూర్తిఁ దనరి
చిన్మయ స్వాంతుఁడగు నాకల సిద్ధవరుడు." (6-4)

6. పాదములందు బంగరపుఁ బావలు పెట్టి, దుకూల కంథబ్రో
మొందము గోఁచి దాల్చి, జనమోహన మారణ ధాతువాదయం
త్రాది సమస్త విద్యల సమర్థులనం దగు శిష్యపంక్తియ
త్యాదరశీల సిద్ధులు యందుఁ దనుం గొలువన్నయార్హతిన్" (6-5)

16 ఆ కాలంలో శైవ మతానికి అధిక ప్రాచుర్యం ఉంది. నవనాథులు శైవమత వ్యాపకులు. శైవ మతస్థులే నవనాథులను కొలుస్తారు. చిత్రమార్యుని ఉత్సవానికి వచ్చిన సిద్ధుడు నవనాథులందరి రూపాలను ఒక చోట చేర్చి ఏకరూపంగా నిలబెట్టినట్లున్నాడు. ఈ వచ్చిన సిద్ధుడు మాయలు చేయగలవాడు, సామర్థ్యం గలవాడు, సద్గుణాలు, సద్బుద్ధి కలవాడు, విద్యాధికుడు మంత్రతంత్రాలు తెలిసినవాడు. చూడటానికి సాక్షాత్తు పరమేశ్వరుడు మానవ అవతారమెత్తినట్లు చిరునవ్వులో ప్రకాశించాడు. బంగారు పావుకోళ్ళు, తెల్లని వస్త్రాలు ధరించి, జన సమ్మోహన విద్య (వశీకరణ విద్య), మారణవిద్య (చంపడం) ధాతువిద్య (లౌకిక విద్య లేదా పరుసవేది విద్య) యంత్ర విద్య మొదలైన సమస్త విద్యలలో ఆరితేరిన శిష్యగణాన్ని

---

ఆదినాథుడు, మత్స్యేంద్రనాథుడు, సారంగనాథుడు, గోరక్షనాథుడు, సిద్ధబుద్ధి, ఖనిరుడు, మేఘనాథుడు, నాగార్జునుడు, విరూపాక్షుడు అనేవారు నవనాథులు.

వెంటపెట్టుకొని వచ్చాడు. ఈ పద్యంలో సిద్ధుని రూపవర్ణనచే జాతి ఉన్నది. జక్కన కాలం నాటి వివిధ మంత్ర తంత్ర విద్యలు, అవి సాధించిన సిద్ధుల వివరణ ప్రజల నమ్మకాలను తెలియ చేసినందున వార్త కూడ ఉన్నది అని చెప్పవచ్చు.

17 తెలవారు చున్నదని సంజ్ఞగా కోడి కొక్కొరోకో యన్నది. కోడికూత సవ్వడికి ఎక్కడివారక్కడ హడావిడి పడినారని వర్ణించిన ఈ క్రింది పద్యంలో జాతి, చమత్కారం ఉన్నాయి.

"రాయిడి కత్తెలైన పెనుఁబ్రాయిడి యత్తల యిండ్లఁ గోడ్రముల్
సేయు విలాసినుల్ మునుకు సెందఁగ, వేశ్యల ప్రకటదాపులం
బాయని కాముకుల్ వెలుకఁబాఱి కలంగఁగ, ప్రొసెఁ గొక్కొరో
కోయని కుక్కుట స్ఫురిత కుంఠిత కంఠ కఠోర నాదముల్" (6-73)

ఉపద్రవాలు తెచ్చిపెట్టే (రాచిరంపానపెట్టే) అత్తల యిళ్లలో కోడళ్లుగా ఉన్న విలాసినులు సంతాపమందేటట్లు వేశ్యా ప్రకట దాపులను వదలని కాముకులు పారిపోయి కలత చెందేటట్లు ఒక్కసారి కొక్కొరోకో అని కర్ణకఠోరంగా కోడి కూతలు వినిపించాయి. కోడి కూతపెట్టగానే అత్తల అరడులు పడే కోడళ్లకు, వేశ్యల వద్దనున్న విటులకు అప్పుడే తెల్లవారిందా అన్న నిరాశలో కోడికూత కర్ణకఠోరంగా వినిపించింది. ఈ పద్యంలో తెలవారు ఝామున కోడికూతలకు కలత చెందే కాముకుల అవస్థ వర్ణన వలన జాతి విలాసినులకు విటులను కలతపెట్టినట్లు కోడికూత వర్ణనలో చమత్కారం ఉన్నాయి.

18 స్త్రీ పరధ్యాన వర్ణనల్లో గల ఈ క్రింది పద్యాల్లో చమత్కారం జాతి ఉన్నాయి.

ఆ. "మగడు చన్న దెసకు మనసును బనియున్న
చెయ్యు వెలుగ వడిన, చెవులు సోరని
వృద్ధవనిత కథలు వెడవెడ నూకొంచు
నుండె వగల నాగిరి యుత్పలాక్షి" (6-113)

భర్త వియోగంలో బాధపడుతున్న కామమంజరిని ఒక వృద్ధాంగన సేదతీర్చ బూని ప్రయత్నించింది. కామమంజరి కథవిని ఆమెకు సేద తీర్చి ఉపచార వచనాలను చెప్పింది. అయినా కామమంజరి ఇంకా పరధ్యానం లోనే ఉన్నదని కవి చమత్కారంతో ఆమె విరహాన్ని ఆమె వ్యగ్ర మనస్థితిని పై పద్యంలో వర్ణించాడు. వృద్ధవనిత కథలేవీ ఆమె చెవులకు వినిపించటం లేదు. మనస్సు పరిపరి విధాల పోతున్నది. ఎప్పుడో ఈలోకంలోకి వచ్చినప్పుడు మాత్రం 'ఊఁ' అని ఊకొడుతున్నదని ఆమె పరధ్యానాన్ని వర్ణించాడు కవి. పరధ్యానంలో ఉండి కాలక్షేప కథలను వింటున్నదాస్త్రీ. ఈ కథలను 'వృద్ధవనిత కథలని' అనటంలో ఆనాటి సమాజంలోని కాలక్షేప కథలివి అని తెలుస్తున్నది.

19 క. "పతి కలుగు కంటె సౌఖ్యము
సతులకు నొండొకటి గలదె చర్చింపంగా
బతి లేమి సర్వ శూన్యము
పతి గలిగిన సతికి నింద్ర పద మది యేలా?" (6-117)

భర్తతోటి జీవితమే స్త్రీకి సుఖవంతం. భర్త లేకపోయినరోజున ఇంద్ర పదవి వచ్చినా, సిరిసంపదలున్నా మనస్సుకు సుఖముండదు కదా! పై పద్యంలో

ఛాందసుల్ని జీవిత వర్ణనచే శాంతి, నీతి భాసిస్తున్నాయి.

20. జక్కన కాలంనాటి యోగి వర్ణనమిది —

సీ. "మత్తి కాటుక పొత్తు మరగిన నునుఁ గెంపుఁ
జూపులఁ గలికి మించులు నటింపఁ
బెక్కు వన్నెల కంథ చక్కఁ జిక్కక నిక్క
చనుదోయి కెలకులఁ జొక్కళింప
సంకుఁ బూసల క్రొత్త సరుల నిగారించి
కంబు కంఠము నూత్న కాంతి నాసఁగఁ
బలుగుఁ గుండలముల ప్రభఁ బ్రోది చేయుచుఁ
జెక్కులఁ జిఱునవ్వు చెన్ను మీఱ
తే. యోగ దండాగ్రగత పాణియుగళి మీఁదఁ
జిబుక భాగంబు నిలిపి, రాచిలుక తోడ
సకల విద్యలు సంభావ సరసగోష్ఠిఁ
గలసి భాషించు యోగీంద్ర కాంతఁ గనియె" (7-14)

"భైరవ రక్ష" అంటూ తిలకమిస్తూ 'సర్వథా జనిత రసప్రసంగములు' వినిపించగల నేర్పరి ఆ యోగిని. కొంచెం ఎఱుపుదనం కలిగిన కళ్లకు బాగా కాటుక పెట్టింది. పెక్కు రంగుల చింకిగుడ్డను చనుదోయి మీద కట్టుకున్నది. శంఖు ఆకారపు పూసల దండలను, పెద్దపెద్ద కుండలాలను ధరించింది. యోగ దండం పైన రెండు చేతులు ఉంచి, ఆ చేతులపై చుబుకము (గడ్డము) ఆనించి కూర్చున్నది. పక్కనే రామ చిలుక కూడ ఉన్నది. ఆ యోగీంద్ర కాంత అన్ని విద్యలలో ఆరితేరినది. సరసగోష్ఠి సలుపగలిగినది.

జక్కన కాలంలో గారడి చేయగల స్త్రీలు యోగులు సిద్ధులు అనేకమంది ఉన్నట్లు వర్ణించాడు. పై పద్యంలోని స్త్రీ కూడా ఒక యోగినికాంత, ఆమె వస్త్రాభరణాలు మొదలైనవి వర్ణించి, ఈ పద్యంలో జాతిని పొందుపరచాడు జక్కన.

21 కంచిలో ధనగుప్తుడనేవాడు తన డబ్బంతా ధూర్తులకు దుర్మార్గులకు దానం చేశాడు. చివరకు అత్తగారింటికి వెళ్ళి అక్కడ తన భార్య నగలను దొంగిలించటానికి ఆమెను చంపబోయాడు. ఈ సందర్భంలోనిది ఈ క్రింది పద్యం.

క. "అటుగాన నెన్ని భంగులఁ, గుటిలత్వము కూడు గాఁగఁ గుడుచురు మగవా,
రిటువంటి వారి మదిలో, నెటుగా నమ్ముదురు సతులు హితులని పతులన్"
(7-131)

భర్త భార్య బాగోగులను చూడాలి. అటువంటి స్వధర్మాన్ని మానవత్వాన్ని మరచిపోయి ప్రవర్తించే దుష్టులైన భర్తలను నమ్మటం ఎలా అని జక్కన కవి ప్రశ్న. జక్కన కాలంలోను ఇలా పతితలైన పురుషులున్నారు. కుటిలుడైన భర్త పక్కలో బల్లెం లాంటి వాడు. ఇలాంటి పురుషులున్నంత కాలం భార్యలు భర్తలే హితులని నమ్మడం ఎలా? అంటాడు కవి. పై పద్యంలో జక్కన కాలంనాటి పురుషులందు చెడ్డపురుషుల వర్తన వర్ణనచే జాతి చెప్పబడినది.

22 కంచిలోని ద్రవిళ బాల విలాసినుల వర్ణనమే క్రింది పద్యం -

సీ. "చెక్కుల క్రేవల సిరపు మించులతోడఁ
దరపాల తళుకులు తడఁబడంగఁ
గలికి క్రేఁగన్నులఁ గ్రమ్ము క్రొమ్మెఱుఁగులు
ముత్తె పాళియలపై మొయాడింప

గరగరనై యొప్పు కచభరంబుల లాచి
ఘనుగు సౌరభములఁ బ్రీతి సేయ
మించిన వన్నె చీరంచుల నెఱికలు
మేఖలా వళులతో మేలమాడఁ
తే. పసుపు నునుఁజాయ మైకాంతిఁ బసలు సేయ
సేవళంబులు చనుదోయి నిగ్గు జెనక
ద్రవిళబాల విలాసినీ తతులు మెఱయ
సిరికిఁ బట్టైన కాంచికా పురమునందు." (7-116)

చెక్కుల మీది తళుకులు క్రీగంటి చూపులు, గరగర ఒప్పు కచభారములు, రంగుల పట్టుచీరల కుచ్చులపై మేఖలమనే ఎనిమిది పేటల మొలనూళ్ళతో పసుపు లేఛాయలతో మెరిసే శరీరకాంతితో ద్రవిళబాల విలాసినులతో ఆ కంచి ఆవాసం. ఆ స్త్రీలు పట్టుచీరల కుచ్చులు కనబడేటట్లు కాసెపోసి కట్టిన మడతలపై మేఖలలు మెరుస్తున్నాయట. ఘనుగు (సుగంధ ద్రవ్యం) వాసనలు వెదజల్లే దీర్ఘకేశాలతో సేవళమైన చనుదోయి నిగ్గులతో ఉన్న ఆ కాంచీపుర బాలల వర్ణనచే ఈ పద్యంలో జాతి అలంకారిక చమత్కృతి ఉన్నాయి

23 సీ. "వెన్నెల జరియొడ్డు వెండి తీఁగెలఁబోలు
యజ్ఞోపవీతంబు లఱుత నమరఁ
గన్నె చెంగల్వ పూవన్నె మించిన నీరు
కావిదోవతి కట్టు కటిఁ దనర్ప
వెలిదమ్మి విరిమీఁద యెలదేఁటి గతి గంగ
మట్టిపై వేలిమి బొట్టు దనర

శిల కందుకముపైఁ గీలించు ముత్యాల
విధమున సిగఁ గప్పు విరులు మెఱయ

తే. లలిత నవయౌవనారంభ కలితమైన
మేని మెఱుఁగులు మెఱుఁగుల మెఱుఁగుఁ దెగడఁ
చంద్రధరు కృప బ్రహ్మవర్చసము గన్న
మారుఁడన నొప్పు విప్రకుమారుఁ గాంచె" (7-143)

వెండి బంగారాలలో మెలివేసి చేసిన వెన్నెల తీగెలవంటి యజ్ఞోపవీతం (జందెం), కన్నె చెంగల్వను మించిన నీలాల విభావళిని, తెల్లతామర మీద వాలిన ప్రాయపు తేటిలాగ భాసించేట్లు గంగామృత్తికను ఫాలపై వక్ర బొట్టును నొసట ధరించి, ఆటలో ఆడే నీలి చెండుపై సయ్యాటలు సాగించే ముత్యాల వలె శిరమున సిగమీద పూలను ధరించి అప్పుడే కొత్తగా యౌవనం ఆరంభమైన శరీర కాంతులతో పరమేశ్వరుని దయవలన బ్రహ్మవర్చస్సును పొందిన బ్రహ్మచారి అయిన మన్మథుడిలా భాసిస్తున్న విప్రకుమారుడు ఇతడు. పై పద్యంలో బ్రాహ్మణ వటువు రూప, వర్చస్సు వర్ణనలచే జాతి, ఆలంకారిక అభివ్యక్తి వలన చమత్కారం భాసిస్తున్నాయి.

24 భర్త నిద్రపోయిన తరువాత ఒకధూర్తురాలైన భార్య బ్రాహ్మణ వటువుతో సంగమింప యత్నించి అతనిని పిలిపించింది. ఆమె పిలిచిన కారణం కూడా తెలియకుండానే ఆమె వచ్చేలోగా పాముకాటుతో వాడు మరణించాడు. ఆ స్త్రీ అంతా సద్దుమణిగాక వచ్చి చూసింది. ఈ కథలో భీభత్స రసం, హాస్యం రెండు భిన్నరసాలు సమ్మేళనం చేయబడినాయి. ఆ శవాన్ని చూసిన ఆమె అవస్థను సహజంగా వర్ణించటం వల్ల ఇది జాతి వర్ణన.

"పుటపుట నగు చనుఁగవపై
బొటబొటఁ గన్నీరు ధారగఁ బురపురఁ బొకలం
దటదట గుండియ లదరఁగఁ
కటకట యిది నోము ఫలముగా కేమనుచున్" (7-153)

తాపంలో ప్రవృద్ధమౌతున్న చనుగవపై కన్నీళ్ళు బొటబొటా వాల్చి పురపుర పొక్కాయి (పురపుర పొక్కుట అనే క్రియకు అనుకరణ శబ్దం) ఆ శవాన్ని చూడంగానే గుండెలు తటతట (దడదడ) అదిరాయి. ఇదేమి నోము ఫలము, ఇదెక్కడి కర్మ అని కటకటా (అయ్యయ్యో) అని ఆ స్త్రీ రోదించింది. విరహంలో వేగిపోయి వచ్చిన ఆ స్త్రీకి అనూహ్యమైన సంఘటన ఎదురైంది. భోరున విలపించింది. సంభోగేచ్ఛలో పరుగిడి వచ్చింది. శవాన్ని చూసి భయపడింది. కన్నీళ్లు ధారలుగా ఏడ్చింది. గుండెలు బాదుకొంది. స్త్రీ రోదన స్థితి వర్ణనతో ఈ పద్యంలో జాలి ఉన్నది. పై పద్యంలో అన్నీ అనుకరణ శబ్దాలే. పుటపుట – ప్రవృద్ధమౌతున్న అన్న సూచనలో అనుకరణమిది. బొటబొట – కన్నీళ్ళు బొటబొటా కారటం అనుకరణ శబ్దం. బొటబొటా కన్నీళ్లు కార్చటం అన్న నుడికారం ఉండనే ఉన్నది. పురపుర పొక్కటానికి అనుకరణ శబ్దం. గుండెలు దడదడ అనటానికే తటతట అన్నది కూడ అనుకరణమే. పై పద్యంలో 'పుటపుట', 'బొటబొట', 'పురపుర', 'తటతట', 'కటకట' అన్న అనుకరణ శబ్దాలను సమయోచితంగా ప్రయోగించి శబ్దచమత్కారాన్ని సృష్టించాడు కవి.

25 "కరతాడన గళరవములఁ
బరిరంభణా చుంబనములఁ బైఁబడి పెనఁగన్

ధరణీసుర శవభూతము

కరిగమనం బట్టి ముకుళ గరాచె మొదలికినె" (7-157)

ఆమె శృంగార చేష్టల వర్ణన తోలన ఈ పద్యంలో జాతి భాసిస్తున్నది. కాని ఆపిరి మాత్రమే ఉన్నదో, లేక జరిగిన కథలో చెప్పినట్లు మరేభూతమో ఆ శవాన్ని ఆవహించి ఆ శవం నోట్లో ఆమె ముకుళ పడంగానే శవం నోరు ఠకుకున మూతపడింది. ఆమె ముకుళ తెగింది. తీరి నంతవరకే ఆశవంతో తాపాన్ని తీర్చుకో యత్నించిన ఆస్త్రీకి ముకుళకాస్తా శవం కొరికేసింది. అందువల్ల ఈ పద్యంలో కథన చమత్కారం భాసిస్తున్నది. ఆస్త్రీ శవమైథున ఉద్యుక్తయైనందున ఈ కథకు సంబంధించిన బీభత్సరసం ఈ పద్యంలోనే పరాకాష్ఠగా భాసించింది.

26 విక్రమార్కుని ఆజ్ఞమేరకు ఒక సువర్ణకలశం చెప్పిన పద్మావత్యాదుల కథా సందర్భంలోనిదీ క్రిందిపద్యం-

"హారి వరాంగనా జన విహారి విదూషక చక్రవర్తి, సం
సార సుఖైక సార ఘనసార పటీర విలిప్త మోహనా
కారుఁడనూన కాముక శిఖామణి పుష్పకరండ కుండునా;
జారుఁడొకండు వచ్చి పరస్త్రీలకి రెండవ మారుఁడోయనన్" (8-6)

విటిక జన సమూహములో విహరించువాడు. హాస్యయుత స్వభావం వల్ల వాడు విదూషక చక్రవర్తి, సంసార సుఖం యొక్క సారాన్ని మాత్రమే చందనంలా వంటపట్టించుకొన్న మోహనాకారుడు, ఏమాత్రం వెలితి లోటుపాట్లు లేని కాముక శిఖామణి, వాడు [illegible] కనిపించాడు. ఆజారుడు చూపులకు రెండవ మన్మథుడిలా కనబడుతున్నాడు.

ఆ జారుడు వచ్చేపోయేవారి మనస్సులు హరిస్తూ, విదూషకునిలా హాస్య సల్లాపాలు సాగిస్తూ పూలమ్ముతున్నాడు. వాడి రూపం ఎంత మోహనంగా ఉందో వాడి మాటల తీరు శృంగార రసాన్ని వంటపట్టించుకొని మరింత సమ్మోహనంగా ఉందని వర్ణించడంలో చమత్కారం, జారుని రూప చేష్టాదికాలచే జాతి వర్ణన పై పద్యంలో ఉన్నాయి.

27 సీ. "కాదమ చందురునిలోఁ గాదమ్ము వైవడి మించు
నటియించు సన్నపు నాభి వెట్టి
ములువడి ప్రావడ్డ వలరాజు డాగుల
మీఁద గంధపుఁ బూఁతల మేళవించి
చేఁటి ఱెక్కల కప్పుఁ దెగడెడు కొప్పున
బాగు మీఱఁగ వన్నెపాగ చుట్టి
తనరు జవ్వాది వాసనలచేఁ జెన్నొందు
చిన్ని నెఱిఁగి ఱేకు చెంపఁ జెరివి

తే. కప్పురపు సోన పలుకులఁ గమ్మదాంచి
గుబులు కానుచున్న విడియంబు సొబగులోడ
రమణఁ బూపట్టు పుష్పకరండు కుండు
మరుని కనుపుల్లి దాఁటని మరుఁడనంగ." (8-7)

వాడి ఫాలభాగమనే కాదమ చందురునిలోని కాదమవలె నానట కస్తూరితో చంద్రరేఖను దిద్దుకొన్నాడు. వలరాజు డాగుల వంటి నఖ క్షతాలు కనబడకుండా గంధపు పూతలు పూసి, నల్లని కొప్పుమీద తుమ్మెద రెక్కలలా వన్నెగల తలపాగను చుట్టి చెంపకు పచ్చపూ మొగలి రేకును

పెట్టు కాని, చల్లని మాటలతో, కమ్మటి వాసనలు వెదజల్లే అందాల వర్ణాలతో ఆ పుష్పకరండకుడు పూలమ్ముతున్నాడు. వాడి వేషాన్ని చూస్తే ఈశ్వరుని కంట్లో పడకుండా తప్పించుకున్న మన్మథుడిలా ఉన్నాడనడంలో ఆలంకారిక చమత్కారం, పుష్పకరండకుడి వేషధారణా వర్ణనలో జాతి ఉన్నాయి.

28 ఉ. "వచ్చి పురంబు వాకిట కుమారపు గోడెతనంబు తోడఁగ
నిచ్చకు వచ్చు చేడియల నెచ్చరికించుచు, ధూర్త కోటితో
మచ్చరికించుచున్, వెకిలి మాటలు మాయపుఁ గూచి మారపుం
బచ్చలు చూపుచున్, సెలవి పాఱఁగ నవ్వుచుఁ గేకరించుచున్" (8-8)

పూలు అమ్మటానికి వచ్చిన విటుడు పురద్వారం వద్ద నిలబడి కోడెతనంతో కొంటె చేష్టలు చేస్తూ, కంటికి నచ్చిన ఆడవారికందరికీ హెచ్చరికలు చేస్తూ, ధూర్త కోటితో పోట్లాడుతూ, వెకిలి మాటలు మాట్లాడుతూ కూచిమారపు చేష్టలు చేస్తూ పెదవుల చివరదాకా ఇకిలించి నవ్వుతూ, కేకరించి ఉమ్ముతూ వికృతత చేష్టలు చేస్తున్న విటుడి యదార్థ వర్ణన వల్ల ఇది జాతికి ఉదాహరణ.

29 "గన్నుండఁగఁ గను పాపను
గాన్న విధంబునను, సతులఁ గూడుకయును దాఁ
గన్నమిడి మనోధనములు
గ్రన్ననఁ గొనిపోవు, కన్నకాఁడుం బోలెన్" (8-9)

కంటిని అట్లే యథాస్థానంలో ఉండనిచ్చి కంటి పాపను తీసుకొన్నవిధంగా స్త్రీలను కూడకనే కన్నంవేసి వారి మనస్సులు దొంగిలించే కన్నపుదొంగలా ఆ జారుడు ప్రవర్తిస్తున్నాడని చమత్కారయుక్తంగా జారవర్తనను తెల్పి

ఈ పద్యంలో 'జాతి'ని రూపుకట్టించాడు కవి. ఆనాటి మోసగాళ్ళ వేషవర్ణనమంతా జక్కన చేసిన జార వర్ణనలో చూడవచ్చు.

30 స్త్రీల శౌర్యాన్ని గురించి, వారి చతురత గురించి జక్కన జలకేళి వర్ణన సందర్భంలో ఒకింత వివరించాడు —

సీ. "తవిద లంతయుఁ గూడి యొకర్తుఁ జెలరేఁగి
కరయంత్ర ధారలఁ గప్పి కప్పి
జలములో మునిగిన సఖుల యునికి తెలియంగ
సలిలంబులో నేలి సలిపి సలిపి
పంచవట్టుల నిల్చి పడఁతు లాందారులలో
నలవునఁ జల్లుఁ జోరాడి యాడి
సలిలకేళికి నోడి చను భీరువును బట్టి
జలపరాగంబు చల్లిచల్లి

తే. యెలనర నాందారు భుజము చేమూఁడి యూఁడి
సరస గతులను జెలఁగి మత్సరము లొక్కి
కినిసి లాడఁ దిన యింతుల గెలిచి గెలిచి
జలవిహారము సలిపిరి సంతసమున" (5-46)

స్త్రీలంతా చెలరేగి మరొక స్త్రీని ఒంటరిని చేసి ఆమెను కరయంత్ర ధారలలో ముంచెత్తారు. నీళ్ళలో మునిగిన వారి జాడ తెలుసుకొని ఆడుకొంటారు, పంచపట్టులపై నిలబడి నీటి జల్లులు చల్లుకొని ఆనందించారు. నీటిలోకి దిగి ఆడటానికి భయపడి పారిపోయే పిరికివాళ్ళను పట్టి వారిమీద నీళ్ళను చల్లారు. ఒకరితో ఒకరికి పోట్లాటలొచ్చినా మత్సరాలను సహించి, ఆట

మధ్యలో అలసి వెళ్ళేవారిని నెట్టి, ఇలా నానావిధాల స్త్రీలు ఆనందించారు. ఈ పద్యం జలక్రీడ వర్ణన సందర్భంలోనిది. చెలుల జలవిహార చేష్టాదికాల వలన ఇది జాతి.

31 "నెలవగు సంపద గలిగిన
నెలి దానం గుడువఁ గట్ట నేరని మనుజుం
డల మూలఁ జేనిఁ గట్టిన
వెలబొమ్మయె కాఁడె? యెన్ని విధముల జూడన్" (2-179)

ధనం ఉండీ అనుభవించని పీనాసివాడు చేనుకు కట్టిన దిష్టిబొమ్మలాంటి వాడని పోల్చడంలో చమత్కారం ఉన్నది. అలాగే పిసినారి స్థితి వర్ణనలో జాతి ఉన్నది. చేనుకు కట్టే దిష్టిబొమ్మల ప్రసక్తి వలన వార్త కూడ ఉన్నది.

32 "కాలది మీరిన లక్ష్మికి
నలరెడు భోగంబె రక్ష, యరసి చూడన్
జలపూర్ణ తటాకమునకు
నలవడఁగా వాటమైన యలుగుం బోలెన్" (2-180)

బాగా నిండిన తటాకం నుండి వరద రాకుండా ఒకమూల అలుగు ఏర్పాటు చేస్తారు. ఈ గండి కొట్టడం అన్న అంశం వ్యవసాయ సంబంధమైనది కావటం వల్ల వార్త. సమృద్ధిగా ఉన్న ధనాన్ని తటాకానికి ఉండే 'అలుగ' వలె సరైన మార్గంలో వ్యయం చేయాలన్న కవి మాటలో నీతి, దానధర్మతత్పరతను తెలిపే జాతి ఉన్నాయి. అలుగుతో పోల్చి దానధర్మాన్ని చెప్పడంలో ఆలంకారిక చమత్కృతి కూడ పై పద్యంలో భాసిస్తున్నది.

33 "వరసత్కులఁ గవయు శక్తియు
సరసాహారములు గదుచు శక్తియు, సిరిం
దరమైన దానశక్తియు
నారులకు లేదధిక భాగ్యయుతులకుఁ దక్కన్" (2-181)

బాగా ధనవంతులైనవారు శారదనిశలకోసం, షడ్రసోపేత భోజనాలకు దానాలు చేయుటుంనికి అవకాశం ఉన్నవారు. ఈ విషయాలలో ధనవంతులకు తప్ప మరొకరికి అవకాశం లేదు అని ఐకన్న కాలం నాటి భాగ్యవంతులు తమ ధనాన్ని ఎలా వ్యయం చేసేవారో చెప్పటంలో వార్త జాలి రెండూ ఉన్నాయి.

34 ఉ. "సంపదలు తరంగ సంచలంబులు రెండు, మూడు నాళ్లు దివసముల ప్రాయు
మాయు వరయ శారదాభ్ర పటలమని, యెఱిగి సీయుఁడు పరమాతము యొంతము"
(2-183)

కం. "ఏలా దాచెద రర్థము, లేలా యర్థులకుఁ బెట్ట, రేలా కుడువం
బోలరు ? నిలువదు సిరి పెను, గాలికిఁ గంపించు దీపకళికయుఁ బోలెన్" (2-184)

కం. "సిరియును నాయువుఁ గడున, స్థిరములు జయుఁ డుదయుఁ, డితి మతింతెలిసియుఁ జే
యరు ధర్మము, ధర్మస్సే. త్వరితంగతి యను పురాణ వచనము వినరే!" (2-185)

క. "తన చేసిన పురుషార్థము, తన సొమ్ముగ నెఱిగి నరుడు దానపరుండై
యనుభవియై మనవలదా? దినములచే మోసపోక తిరబుద్ధిన్" (2-186)

క. "ఇచ్చిచను నర్థ మెల్లను, విచ్చలవిడి నప్పదాల వితరణ గాదే
చచ్చియు విడువం డర్థము, నచ్చెరువుగ దాత లోభి యౌనా కాఁడో" (2-187)

పై పద్యాలలో దానప్రశస్త్యంతోపాటు లోభుల చరిత్ర ఉన్నది. కావున ఈ పద్యాలలో నీతి, శాంతి వార్తలున్నాయి. ఐకన్న కాలంలో పేసినారి బుద్ధిగల వారి

గురించి రాసిన నీతిపద్యాలివి. దాత తన ధనాన్ని అంతా విచ్చలవిడిగా పాత్రత నెరిగి దానం చేసి కీర్తిమంతులౌతున్నారు. ఇహలోకంలో ధనాన్నంతా ధారపోసి కీర్తిధనాన్ని అంతకంతకు మూటగట్టుకొనే దాత చచ్చిన తరువాత కూడా కీర్తిధనాన్ని విడువనందున లోభి పొనాకాండ్లోని చమత్కారం చూడుకంటి. కాబట్టి ఈ పద్యాలలో ఉక్తి చమత్కారం కూడా ఉన్నది.

## 4.2. భోజరాజీయములో జాతి వర్ణన

అనంతుని కవిత జాతులకు నీతులకు ఆలవాలం. ఏ పద్యం చూసినా యదార్థ లోకవృత్తం, నీతి. మంచి చెడ్డలు చేరిక సత్యవృత్తి, మానవతా ధర్మం, జాతి దయ వీటిలో ఏదో ఒక దానిని ప్రతిబింబిస్తూ ఉంటుంది.

1 పుష్పగంధిని వివాహమాడిన వ్యక్తి రాక్షసుని చేతిలో చెరబడ తాడని జాతకంలోనే ఉన్నది. జాతకరీత్యా అతడు రాక్షసునికి దొరికిపోయాడు. ఆ సందర్భంలో ఆ వరుని మనః స్థితి ఇది.

సీ. "ఏను బోయిన జాడ యెఱుఁగక నా తల్లి
దండ్రులు నెంతయుఁ దల్లడిలుచు
నుండుదురో నన్ను నోరంత ప్రొద్దును
నెత్తి పెంచిన దాది యెంత వగచు
చుండునో నా చేయి మున్నీగయులెల్ల
నను కూలు త్రై వచ్చు నాప్పుఁ డింద్రు
దల్పుఁడు దాంతెత్త లలఁదు నే నాకుడి
సిరి యొగ్గి యే సౌఖ్యములను లేక
ఆ. పుష్పగంధి యెంత పొగులునో యేఁ బోయి
వారి కెల్ల నుచిత వచన రచనఁ
జేసి యూఱడించి దీర్ఘుంబ వత్తునే
యాన నన్నుఁ బనుపు మనిన నతఁడు" (4-47)

దీనిలో వరుని వనస్థలి విశ్లేషణ మున్నది కనుక ఇది జాతి.

2 కం॥ “ పడతికిఁ గన్యాధర్మం
బెడలిన గాఁదు యగునె వెండి యెవ్వరి కైనం
గడిపోయిన పుష్పలు మఱి
ముడుచునె రసికుఁడగువాఁ డమోఘవివేకా!” (4-77)

అన్న మాటలలో ‘స్త్రీకి కన్యాత్వమే ధర్మం కన్యాత్వం లేని స్త్రీ జీవితం వాడిపోయిన పుష్ప లాంటిది. మరి ఏ రసికుడూ ఇష్టపడడని వివాహ సమయం వరకు స్త్రీ కన్యగానే ఉండాలన్నది నియమం!’ అంటూ కన్యాధర్మ వివరణచే జాతి, చెడిన పూలలో కన్యాత్వాన్ని పోల్చి చెప్పడం చేత ఆలంకారికంగా చమత్కారంతో భాసిస్తున్నాయి.

3 వివాహమై భర్తృ సమాగమ వేళ భర్తతోడి ప్రథమ సమాగమానికి ముందే విప్రుని కామవాంఛ తీర్చుతానని తాను పూర్వం ఇచ్చిన మాట గుర్తుకు వచ్చిన సందర్భంలో మదనరేఖ అనే రాకుమారి హృదయావస్థను వర్ణించే పద్యం, ఆ తరువాతి కథనంలో పద్యాలు జాతి వర్ణనకు మంచి ఉదాహరణ.

సీ॥ “ విప్రు పాలికిఁ బోయి వేగ వచ్చెదనన్న
నేప ధూతికల నాకు నిల్వరాదు
మగని కోరిక తీర్చి మఱి వత్తునని యేను
జనిన నసత్య దోషంబు వచ్చు
నీపూట దప్పించి యెల్లి చూచెదనని
పలికెదఁ జెలువుఁడు పాడిగాదు

పతితోన చెప్పి యీపని యొనర్చెద నన్న
నెలుఁగ రాదాలని హృదయ సరణి

ఆ. ధర్మ సూక్ష్మ మెట్టిదమియు ధర్మల ప్రబ
లంబు లెఱిగి నిశ్చయంబు సేయు
వార లెవ్వరిచట వారిఁజేర్చి యొకరితోఁ
జెప్పరాదు లోపు సేయరాదు ' (4-101)

తే. 'అంత సమ్యాంతి తన యంతరంగమందు
నతఁడు తనుఁ బొందఁ జైపడు నంతటంటె
మున్న యీ మాట వినిపింపకున్నఁ గార్య
మనువు పరచుట దుస్తరమని తలంచి ' (4-103)

ఉ. 'చెప్పఁగ జూచి సిగ్గువడుఁ జెప్పఁగఁ, జెప్పక యున్నఁ దీర, దేఁ
జెప్పెదఁ గాక యంచుఁ దెగి చెప్పఁ దలంచు, నిదేమి మాటగాఁ
జెప్పుదుఁ, జెప్పినం బతియుఁ జిత్తమునం గలుషించునో, పరుల్
చెప్పెడు వార్త కాదనుచుఁ జెప్పఁగఁ బూనుఁ, జెప్పఁగా దనున్ ' (4-104)

క. 'అప్పడతి యిష్టార్థంబున
ముప్పిరి గొను సంశయంబు ముంపునఁ బలుకేఁ
జెప్పక యిది మఱి యెవ్వరు
చెప్పెదరని చెప్పఁ బూనుఁ జెప్పఁగ వెఱచున్ ' (4-105)

ఈ విధంగా విచారించి చివరకు తన సమస్యను భర్తకు నివేదిస్తుంది. తనమీద మోహంలో ప్రాణం పోగొట్టుకొనే స్థితిలో ఉన్న గురు పుత్రునికి ఇచ్చిన మాట తప్పితే ఆపత్ ధర్మానికి గురియౌతానని తన ధర్మాన్ని

దాసు ఆచరించటానికి భర్తగా అతడు సహకరించ వలసి ఉన్నదని కూడ చెప్తుంది. చెప్పి 'నింక నిటమీఁద నీ చిత్త మెట్టులుండె నటుల చేసెద నానతిమ్మని...'' (4-109) భర్తను అడుగుతుంది. ఆ నూతన వరునికి ఆ విషయం వినగానే శిరము కంపించి ఆశ్చర్యంలో మునిగిపోయాడు. తేకతేక ఆమె మొదటి రోజే ఇంతటి పెద్దవిషయాన్ని మోసుకొచ్చిందనుకున్నాడు. ఆడువారు అసాధ్యులనుకొన్నారు -

క. ''అతివలు సాహస కర్మలు
అతి మాత్రము వారి బుద్ధి, యట్లై యుసికిం
జితు రామునకు నైనను
సతుల గెలువరాదు సహజ సౌందర్యమునన్'' (4-110)

అని అనుకున్నారు.

4. చ. ''పెనిమిటిఁ దిట్టుచున్ సతులఁ జ్రేల్చుచుఁ బంధులఁ గేలుకొంచు స
జ్జనుల నిరాకరించుచు ననఘ్యము లాడుచుఁ గన్నవారితోఁ
డన కలహించుచున్ జారని ధావులు చూచ్చుచు విందు వీడు వ
చ్చినఁ దల యంటఁ గట్టుకాని జిల్లునఁ జేయుచు బిట్టు మూల్గుచున్'' (4-120)

దుర్గుణాల రాశి అయిన స్త్రీ వర్ణన చేసిలో జాలి ఉన్నది. భర్తను దూషించటం పక్క కాలకు ఆరం మంచివారిని ద్వేషించటం, అబద్ధాలు ఆడటం పుట్టింటి వారితో పోట్లాడటం ఇష్టం లేని చోట్లకల్లా వెళ్ళటం, విందు వీడు వచ్చిన సమయాలలో సంస్కార హీనంగా ఉండటం ఇవన్నీ దుర్గుణాలు. ఇటువంటి స్త్రీలను ఎవరూ గౌరవించరు.

"తన కడుపార నుబ్బడిచి తానొక సాఁడును గూటి పాంథుఁ బో
వనియది వోలె మోము దిగవైచుచు నూరకె కాళ్లు దీడ్చుచున్
వనరుచు నింటి కాఁకటికి వచ్చిన వారల ముందరం దగం
బనివడి లేమి చెప్పుచు నభాగ్యుఁడు వీఁడని భర్త దూలుచున్" (4-121)

ఆ. "భాండశుద్ధిలేక పరగ దేవాతిథి
పూజనముల పొంత బోక నీచ
వర్తనమున మెలఁగు వనిత ప్రాణేశున
కుభయలోక హాని యొనరఁజేయు" (4-122)

ఇంటిల్లిపాదికన్నా తానే ముందు భోజించి ఆకలికి మొహం వాచినట్లుండి, కాళ్లు ఈడుస్తూ, తన దరిద్ర్యాన్ని తానే నలుగురికీ చెప్తూ, భర్తను తిడుతూ సూచీ శుభ్రం లేని ఇల్లాలు భర్తకు ఇహలోకంలోనే కాదు పరలోకం లోను హానిని కలుగ చేస్తుంది. దుష్ప్రవర్తన గల స్త్రీ చేష్టా వర్ణనచే ఇది 'జాతి'.

గోవ్యాఘ్ర సంవాద ఘట్టం మొత్తం జాతికి మంచి ఉదాహరణ. కాని ఒకటి రెండు ఘట్టాలు మాత్రమే ఇక్కడ ఉదహరించడం జరుగుతుంది.
5 గోవు తన మానసిక అవస్థని చెప్పుకొన్న తీరు మిక్కిలి దయనీయంగా ఉంది. ఇది జాతికి అద్దం పడుతుంది.

ఆ. "కన్న కడుపు గానఁ గడుఁ జిన్నగాన నే
నలతనిఁ బాసిఁ దూర మరుగునట్టి
వేళగాన దాని వీక్షించి రాకున్న
వగపు మాన దనిన వదలవైతి" (6-10)

ఇలా చక్కని జాతీయాలు, పదబంధాలు కూర్చి అనంతుడు జాతిని చిత్రించాడు

శపథాలలో పులికి మనస్సు కరగించి కాడుకువద్దకు వెళుతున్న గోవు వర్ణనలో శాంతి ఉన్నది.

6 పులికిఁ బ్రదక్షిణించి తలఁపుం బలుకుల్ సద్వినయంబు గాఁగ..." (6-18)

గోవు అస్ఖలిత విలాసయానంతో, చతుస్తనయుగ బలిసి పొదుగు వ్రేగుపడుపగ గంభీరమైన నడకతో వస్తుంటే వీధులలో ఆడుకొనే బాలకులంతా మిక్కిలి భయంచేత తొలగి పారిపోతున్నారట.

ఆయత లీలఁ దర్ప్యని రసాయనమై చెవిసోఁక నప్పుడుం
చేయునుచుం బ్రతిస్వనము పెల్లగఁ జూపుచుఁ బాటి ధేనువుల్
దాయఁగఁ బోయి వేడుక నాడల్లదలింపుచు వాల మార్చుచుం
బాయక గుప్పుచు గుఱించె బాల వృషంబు నిజాంగ యుద్ధముల్ (6-16)

బాల వృషభపు చేష్టల వర్ణనలుగల ఈ పద్యంలో శాంతి ఉన్నది. తల్లి స్వరం విని గుర్తించి తాను కూడ పెద్దగా ప్రతిస్వనం చేస్తూ దగ్గరకు పోబోయి ఆనందంతో శరీరం కదలిస్తూ తోకను ఆడిస్తూ పాలు త్రాగుతూ పొదుగును తలతో పొడుస్తూ తనవంతు పాలను త్రాగిందట.

7 తే. "కాడుకు చనుగ్రోలు చున్నంత దడవుఁ దల్లి
యడుగు దిరుగక కదలక యన్నచిట్ల
గాక మైనీఁగ సోఁకినఁ గదలకుండె
నెయ్యఁ బొంపారు ధేనువు నిలిచినట్లు" (6-20)

ఉన్నదా గోవు అనడంలో ఆలంకారిక చమత్కారం భాసిస్తున్నది. గోవు స్థితి వర్ణనవలన 'శాంతి' వ్యక్తమైంది.

పాలు త్రాగిన తరువాత బాలవృషభం ఆనందంతో ఆటలాడిన తీరు 'జాతి' వర్ణనలో కూడి ఉన్నది.

8 సీ. "పొట్ట పొంగునఁ దల్లి పొదిగి యాసి వీథికిఁ
బారి క్రమ్మఱుఁ బెద్ద పరువులోడఁ
దలయెత్తి చూచుచుఁ బిలుమాఱుఁ దనుతల్లి
పిలువంగ నిటునటఁ బాలసి యాడు
నేల మీఁద మోయిడి యేమేని మూర్కొనుఁ
బసిపెట్టి కానుచుఁ దల్ప్రాంత మందు
నంతంత బసిబిడ్డ లడ్డంబు సుడిపిన
బెంకించి మిన్నంటఁ జౌకళించు
తే. ఇట్లు శైశవ క్రీడల నెసంగుచున్న
కొడుకు తెసఁ జూచి కన్నీరు గ్రుక్కి కానుచుఁ
గటకటా యిట్టి నెత్తురుఁ గండు నిచట
పైచి పోవంగ వలసెనే నీచగతికి" (6-23)

బాలవృషభం శైశవ క్రీడల వర్ణనలో జాతి, తల్లి వేదనలో కరుణారసం ఔచిత్యవంతమైనందున రసౌచిత్య చమత్కారం ఇక్కడ భాసిస్తున్నాయి.

9 "తల్లులరుగు పేరఁ దనయుాడు కోడెలు
సదయులానురక్తి నెదురు వారు
దానుగూడి పొంటి తన యాత్మహీనతఁ
దెలిసి బిడ్డఁడంత దలఁగకున్నె?" (6-24)

అని తల్లి మనఃస్థితి కరుణారస భరితంగా వివరించాడు అనంతుడు. అలతి అలతి పదాలతో వైదర్భి రీతిలో సాగిన రచన కావటం వలన రీతి, రస పరమైన చమత్కారంతో పాటు 'జాతి' స్వభావికత కూడ వ్యక్తమవుతున్నది.

"ఆడుకుం మసలక భాషలు
కూడకు గాలిగాని వాని గొంకక యొరులె
గ్రాడిన సెయురుత్తరమీఁ
చూడకు విని వినని వాని చూపునఁ జనుమీ" (6-29)

గోవు తన వత్సమునకు చెప్పిన నీతులే అయినా వీటిలో 'జాతి', లోకజ్ఞత నింపుకొన్న వార్త ఉన్నాయి.

10 క. "ఒంటి చరింపకు పొలమున
నింటికిఁ గడు ప్రొద్దు గలుగ నేతెంచుచురా
వెంటఁ బడి పొడుచు గోవుల
జంటఁ జనకు, క్రయ్యఁబడక సందడియగుచోన్" (6-30)

క. "అంగజ కేళికి డిందెరుడు
శృంగవ్రాలను మసరు కలిసి పోరాడకు, వేఁ
కం గాలు ద్రవ్వి వృషభము
లంగడియకు తెవులుగొండులం గూడకుమీ" (6-31)

క "తోడుకు తినఁబోవ పసరము
బడిఁ బోకుము, యురగ గార్దభ క్షీరదాదుల్
నడుచు పథంబున కడ్డము
సుడియకు, దుర్జనుల మొలగూడ్ నిలువకుమీ" (6-32)

"నూంటుల దరులనుఁ లోఁబగు
పొంటటి కసవులను వెట్టి పచ్చిక యున్నన్
బ్రాతిపడి మేయఁబోకుము
మూతి నిడకు ముగ్ర సర్ప్యములు గల నీడన్" (6-33)

ఇవి సుద్దులే కాని 'జాలి'ని 'నీతి'ని నింపుకొన్న కరుణా రస భరిత పాస్త్రాలివి.

11 "నీను గతిగ యుండఁగనే
వ్యానికి నిను ముద్దు సేయ వాలాయ ముగన్
గాని, యిటు మీద నెవ్వఁడు
గానికిఁ గై కొనక చులకఁగాఁ జూచుఁజుమీ" (6-34)

"చులుకన జలరుహ తంతువు,
చులుకన తృణ కణము, దూది చులకన సుమ్మీ
యిలనెగయు ధూళి చులకన
చులుకన మతి తల్లిలేని సుతుఁడు కుమారా!" (6-35)

అంటూ తానుపోయిన తర్వాత తన కుమారుని స్థితిని సుద్దులు చెప్తున్నట్లుగా కనిపించే మాటల లాగనే వ్యక్తం చేశాడు కవి. లోకవృత్తం కూడ ఇమిడి ఉన్న ఈ పద్యాలు జాతి వార్తల మేలుకలయిక అని చెప్పవచ్చు.

12 "సుక్కిన యంగుళములు, దళ
మెక్కిన దేహమును, గాంతి యెడలిన మొగమున్
మక్కిన చెవులును, ముడిగిన
ముక్కును పై వచ్చు మనుజు ముదిమియఁగనియెన్" (1-97)

కుష్ఠు వ్యాధి వలన వేళ్ళన్నీ ముడుచుకొని పోయాయి. శరీరం మొద్దుబారి పోయింది. ముఖంలో జీవకళ పోయింది. చెవులు నిస్సారమై పోయినై. ముక్కు కొస సంకోచించుకొని పోయింది. మనుషుడను వాడికి కుష్ఠువ్యాధి సోకినప్పటి రూపవర్ణన యిది. దీనిలో జాతి ఉన్నది.

13 "రాతి బొమ్మకైనఁ జైతన్య మొసగించి
కరఁగఁ జేయ వచ్చుఁ గాని మఱియు
రమణి తైన యంతరంగంబు గరఁగింప
నంగ భవున కైన నలవి గాదు" (5-173)

రాతినైనా కరగించ వచ్చును గాని నాతి గుండె కరగించటం కాదుపని అని చెప్పటంలో చమత్కారం, స్త్రీ అవస్థా వర్ణనచే 'జాతి' ఉన్నాయి.

14 "అనినన్ బొబ్బలు పెట్టుచుం దసలఁగా నాక్రోశి యింటింటికిం
జను గాండ్లోరు బొవ్వు నొంటి చనినం జంకించుఁ జెన్నొక్కఁగ
న్గాచి, ఛీ లిల్లి నగళ్లు పెట్టఁ దరు లెక్కుం దొగ్గ నద్దంబున
చ్చు నడుంచుక్ మటి వెళ్ళించుఁ గికురించున్ దొంగరించుం బారివే"

(వావిళ్ళవారి ప్రతి భోజరాజీయం 5-253)

"పాడు గానయులే మర్కట
మడువ ననుయు వెదకి వెదకి యలసిన యెడనే
కిడు నుండి యేని గానం
బడుఁ గోయని యార్చి వెంటఁబడి వడి బాలుఁగన్"

(వావిళ్ళవారి ప్రతి భోజరాజీయం 5-254)

"ఇవ్విధమునఁ బురమంతయు,
నివ్వాల నవ్వులను తేగి యెప్పటి రాలన్
రువ్వంగ బెగడి రయమున,
నవ్వనచర మేగె దుర్గమగు కానలకునే"

(వావిళ్ళ వారి ప్రతి - భోజరాజీయము 5-255)

కోతిని రాజప్రాసాదం నుండి తరుమమని రాజు అనగానే అక్కడి వారంతా బొబ్బలు పెడుతూ కేకలేస్తూ ఆ కోతిని అదిలించారు. అది ఆ చోటును వదలలేక భయంతో ఇంటింటికి వెళుతుంది. సందులలో గొందులలోకి వెళ్ళిపోతుంది. ఒకటే వెళ్ళడానికి భయపడుతుంది, తరుము కొస్తున్న మూకలను చూసి తెల్లబోతుంది. అగడ్తలను పాకుతుంది, చెట్లెక్కుతున్నది. అడ్డం వచ్చిన చోట వెక్కిరిస్తుంది, కళ్ళుగప్పి, దాక్కుంటూ దాటుకు పోయింది. ఎటో వెళ్ళిపోయింది లే అని వెతికి వెతికి వేసారిన గుంపుకి ఎక్కడి నుండో మళ్ళీ ప్రత్యక్షమౌతున్నది, అదిగో అని అరచి వెంబడి వారు తరుమగా మళ్ళీ వెంటనే ఎటో తప్పుకుంటూ ఊరంతా తిరిగి, అటుఇటు చేరి రాళ్ళు రువ్వుతుంటే పారిపోయి అడవిలోకి చేరింది. ఈ పద్యాలలో కోతి స్వభావ చిత్రణ, కోతిని తరిమే గుంపుల చేష్టల స్వభావ వర్ణనచే 'జాతి' ఉన్నది.

15 రాక్షసుడు వేటలో మర్కట స్త్రీని చంపిన సందర్భంలోనిదీ పద్యం—

చ. "తనులత యుల్కిపోవ బెడిదంబుగఁ గ్రొన్న నిశాస్త్ర వేదనన్
"వనచర కాంత చెట్టులికి నాథుని కౌఁగిలి వాసి కీచుకీ
చని కడు జిమ్మరించుచు రయంబునఁ దత్తరు శాఖనుండి మే

దిసిఁబడి చచ్చుచో నసుర వీర కానం గనుఁగొంచు నుండఁగనే" (5-94)

రతి సమయాన భర్త కౌగిలిలో ఉన్న మర్కట స్త్రీ, బాణపు వేటునకు శరీరము చచ్చిపోయి కౌగిలి వదలి, కీచు కీచని మరణ వేదనతో అరుస్తూ చెట్టు కొమ్మపై నుండి వేగంగా నేలపై పడి చచ్చిపోయింది. ఇదంతా బాణం వదలిన ఆ రాక్షసుడు చూస్తుండగానే క్షణంలో జరిగిపోయింది. ఒక కరుణారస భరిత సంఘటన మరణవేదన, మర్కట స్త్రీ దీనస్థితి వర్ణనచే ఈ పద్యంలో జాతి ఉన్నది.

16 ఎవరైనా అబద్ధాలాడి మోసం చేసి పెద్దమనిషిగా చలామణి అయినా చివరకు పట్టుబడితే ప్రజలంతా చుట్టూ చేరి వాడికి ఎట్లాంటి శిక్ష పడాలో నానావిధాల కోరుకుంటారు. ఒంటరిగా ఎవ్వరూ ఆ మోసగాడిని ఏమీ చేయలేరు. కాని సామూహికంగా జనం చేసే నినాదాలలో జన సమూహ స్వభావం తెలుస్తుంది.

సీ. అప్పుడు గాంధారి యన్యాయ శీలునిఁ బట్టి కాల్చి కాలంపఁ బాడి యండ్రు
కాంధారితని సందు సందుల చక్కఁగా బాడి దనలకింపఁ బాడి యండ్రు
కాంధారితని కండలంతంత దిగఁ జెక్కి భక్షింపు మని పెట్టఁ బాడి యండ్రు
కాంధారితనిఁ దలక్రిందుగాఁ గట్టించి పై చర్మ మొలిపించఁ బాడి యండ్రు
ఆ. కాంధారితనిఁ బట్టి గుదియల మొత్త దింత, బాడియండ్రు మతియు బహువిధముల
బలుకు పౌరజనుల కలకలం బడిపియం, వీరసుతుఁడు కుంభిఁ జేరఁ బిలిచి" (5-316)

అన్యాయం చేసిన వాడిని కాల్చి కొంచాలన్నారు, సందులన్నీ చక్కగా తిప్పించి అవమానించాలన్నారు. వాడి కండలన్నీ దిగజెక్కి పారెయ్యాలన్నారు, తలక్రిందుగా వేలాడ దీసి చర్మం ఒలిపించాలన్నారు. బాగా బాదచాలన్నారు,

ఒక మోసగాడో, దొంగో, దొరకక దొరికితే జనం చూపే న్యాయ నిర్ణయం ప్రాపం నాటికీ నేటికీ ఉంది. ఇదంతా మూక మనస్తత్వ స్థితి. ఈ పద్యంలో మూక మనస్తత్వ స్వభావ వర్ణన వల్ల ఇది జాతికి ఉదాహరణ అయింది.

17 చ. "శిశువులు కూడు కూడనుచుఁ జిందఱ వందఱ సేయ నాఁడు దా
రసనము లేక ప్రాఁచ్చు చెడి యంటులు గట్టి చరించుచుండ దు
ర్దశలకు నెల్ల మూలమయి దారక యప్పుడు నీరెలుంగులన్
మసకము లట్టు లూటాడు సమర్థుల మోముల వ్రేలు చుండఁగనే" (6-149)

దరిద్రునికి సంతాన మెక్కువ. రోజువాడికి ఆకలి ఎక్కువ. పిల్లలంతా తిండి తిప్పల కోసం చిందర వందర చేస్తున్నారు. ఆడవారు కూడు లేక కండ చెడి అంటులు కట్టిన జడలతో తైలసంస్కారం లేక, మలిన వస్త్రాలతో నీరసంగా తూలుతూ మొహాలు వేలాడేసుకొని ఉన్నారు. అన్నదాన విప్రుని కథలోనిదీ పద్యం. అతని అన్నల ఇళ్ళల్లో దరిద్రం ముట్టుకొనగా ఆ కుటుంబాలు ఎలా ఉన్నాయో వివరించిన పై పద్యంలో జాతి ఉన్నది.

18 వార్ధక్యాన్ని వర్ణించే ఈ క్రింది పద్యం జాతికి మరొక ఉదాహరణ.

ఆ. "కలయ నరసె వెండ్రుకలు ప్రుడ్డెఁ జర్మంబు
వీపు వంగె బామలు వ్రేలఁబడియెఁ
గన్నులనువు దప్పెఁ గదలె దంతంబులు
కణఁక లడఁగె శిరము వడఁక దొడఁగె (6-169)

వెండ్రుకలు కలయ నెరిసాయి. శరీరమంతా ముడుతలు పడింది, వీపు వంగిపోయింది, నాసలు వ్రేలాడుతున్నాయి. కన్నులకు చూపు తగ్గిపోయింది. దంతాలలో బలం తగ్గి కదిలిపోయాయి. తల వణకటం ప్రారంభించింది. ఇవన్నీ వార్ధక్య లక్షణాలు.

## 4.3. సింహాసన ద్వాత్రింశికలో జాతి వర్ణన

ఈ క్రింది ఉదాహరణలని కేవలం జాతి ప్రతిబింబిస్తున్నది.

1 రాజుగారి చిన్న భార్యకు నెల తప్పింది. ఆమె రూపమంతా మారి పోయింది.

ఉ. "చెక్కులు వెల్లఁబాఱెఁ గడుఁ జిట్టుములయ్యె మొగంబు వాడెఁ జ
న్మొనలు నల్లఁగూడె నడుమున్ దరులుం బలియారె నారు సాం
పెరెటఁ గనుంగవ వైకల్యపు లేర్పడె నష్ట మనంబు కోరికల్
పెక్కు విధంబులం బరఁగెఁ బ్రీతిగ నాతికిఁ జీర చికిలెనన్" (3-28)

క. "పొట్ట కడుపు మెఱుఁ గెక్కెం
జిత్తంబున జడను దాఁచెఁ జెలి కత్తెలతో
నాల్గెలి పలుకఁగ ప్రియాన్నడు
మొత్తనిపై నడుఁచుని నియర మేకాను ఆసూర్పన్" (3-29)

క. "కామ్మకుఁ బులు సింపయెబోను
గన్నని మన్నలకంటెఁ గడుఁ జవికెక్కెం
దమ్మి మొనమొగ్గ లెక్కిన
లమ్మెదలనఁ జన్నుదోయి యుద కప్పారెన్" (3-30)

ఆ రాణికి చెక్కులన్నీ పాలిపోయాయి. అరుచి మొదలైంది, మాటికి చిట్టుములొస్తున్నాయి (చిన్న ఉమ్ములు అరుచి చేత కలిగేవి). ముఖం వాడిపోయింది. చన్మొనలు నల్లబోరాయి. నడుము వెడల్పైంది. కన్నులలో మెరుపు ఆవహించింది. ఎన్నో కోరికలు పుట్టాయి. మనస్సులో శృంగార చేష్టలుడిగి, జడత ఏర్పడింది. గట్టిగా మాట్లాడదు. స్తబ్ధంగా ఉంటుంది.

మెల్లగా నడుస్తుంది. నిద్ర లేవడమే విసుగ్గా తోస్తుంది. ఆమె తిండిలో కూడ తేడా వచ్చింది. పులుసు ఇంపుగా ఉంటుంది. మట్టికూడ తినటం మరిగింది. ఇవన్నీ గర్భిణీ లక్షణాలు. ఈ పద్యాలలో గర్భిణీ స్త్రీ ఆకార, మనోవికార, ఆహార విషయవివరణచే బాగా భాసిస్తున్నది.

2 సీ. "వెలఁదులు వీని నవ్వింప నోయని నవ్వు
వేడుక మూతియు విరుచుచుండు
నూఁకరలిచ్చు నుయ్యెయ్యాలఁ జేరిన
నడు మెత్తి వైచు ముందలయు నెత్తు
జోలలు పాడిన భావించు నాలించు
చుండు నేడుపు మాను నుగ్గు లడుగుఁ
గోరి దుగ్ధములఁగ నంగుష్ఠంబు నోరిలో
నిడుకొను దాఁ జన్ను గుడుచుభంగిఁ

తే.గీ. చిన్ని పాదములను జేతుల నాడించు
జవన గలిగి మెరయ రవళి తన్ను
బారగలి ఫణీంద్రు పోలికఁ దలయెత్తి
యారడుఁ బలుక నందు నంద్యుఁ బూను." (3-48)

దగ్గర చేరిన స్త్రీలు నవ్విస్తే ఓయని నవ్వేవాడు, ఆనందంలో మూతి విరుస్తాడు, ఊఁ కొడతాడు, ఉయ్యాల దగ్గరకు ఎవరైనా వచ్చినట్లు శబ్దం అయితే చాలు ఎత్తుకోమన్నట్లు నడుమెత్తుతాడు. జోలలు పాడితే ఆలకిస్తాడు. ఏడుపు మానేస్తాడు. ఉగ్గులు అడుగుతాడు. బొటన వేలు

నోట్లో పెట్టుకొని చన్ను లాగుతున్నట్లు భావించుకొంటాడు. కాళ్లు చేతులు ఆడిస్తూ ఉయ్యాలలో కాళ్ళ కదలికలలో జీవన గతిని కదులుతాడు. బోర్లాపడి పాములాగా తలయెత్తి చూస్తాడు. పిలిస్తే పిలుపు ఏ దిక్కునుండి వచ్చిందో నని అలా కలియచూస్తాడు. పసివాని సహజ సిద్ధమైన చర్యల వర్ణన ఇది.

3 మరికొన్ని నెలలు గడిచాయి. ఆ బాలుడు మరికొన్ని విద్యలు నేర్చాడు.

కం. "కూర్చుండ నురమునం జని
నేర్చును విద్దెంబు సేయ నేర్చును లీలం
దార్చుచుఁ దప్పటడుగు లిడఁ
గూర్చు జనని చెట్ట పట్టుకొని నడఁ బొందున్" (3-49)

కం. "విందులు విందు లనుచు పి
ఱిందనుఁ బిల్వంగ నగుమొగం బలరంగా
నందియలు మొరయఁగాఁ గురు
లుం దూలఁగ వచ్చి యంకతలఁ గప్పుకానున్." (3-50)

కూర్చుంటున్నాడు, పొర్లుతూ పాకుతున్నాడు విద్దెయు (బాలక్రీడావిశేషము. తలిదండ్రులు పాదాలపై శిశువును కూర్చో పెట్టుకొని కాళ్ళతోపాటు శిశువును ముందుకు వెనుకకు కదిలించటం. కాళ్లు కొంచెం పైకెత్తి శిశువు భయపడకుండా ఆడించటం. ఆడిస్తూ 'విద్దెంవిద్దెం బలారం' అంటూ శిశువుని నవ్విస్తారు) ఆడిస్తే చేతులుపట్టి పాదాలపై కూర్చోబెట్టుకొని ఎత్తునకు లేపి

బాధించినా భయపడటం లేదు. భయం లేకుండా తప్పటడుగులేస్తున్నాడు. తల్లి చెయ్యి పట్టుకొని నడుస్తున్నాడు. చిందు వేసి చెప్పి పిలిస్తే నవ్వుతూ పరుగెత్తుకొస్తున్నాడు. తల్లిని చుట్టు కొంటున్నాడు. ఉయ్యాలలోని ఉగ్గుపాపడు ఇన్ని చేష్టలు నేర్చి చిందు త్రొక్కే దాకా ఎదిగాడు. ఈ పద్యాలలో జాతి ఉన్నది. శైశవ క్రమవికాస అవస్థా వర్ణనయిది.

4 దరిద్రుని జీవితం మిక్కిలి దుర్భరమైనది.

"ధాత్రి దరిద్రుఁడు సభలన
పాత్రుఁడు కడు మ్రుచ్చు మిత్ర బాంధవుల యెడం
బుత్ర కళత్రంబుల యెడ
శత్రుండఁట వాని బ్రతుకు చాలాఁ గాదే" (3-194)

ఆనాటికీ ఈనాటికీ నిత్యసత్యమిది. దరిద్రునికి పాండిత్యం, తెలివి తేటలు ఉన్నా వాడికి సభలలో పాత్రత లభించదు. మిత్రులు, బంధువులు వాడిని దొంగగా చూస్తారు. అనుమానిస్తారు. సంతానం, భార్య వీళ్ళందరు శత్రువుగా చూస్తారు. అవమానిస్తారు. అటువంటి వాడి బ్రతుకు చులకన. దారిద్ర్యాన్ని మించిన మరొక కష్టం లేదు. సమాజంలో వాడికి విలువే ఉండదు. ఇక్కడ దారిద్ర్యం యొక్క స్థితి, దరిద్రుల పట్ల లోక వర్తన వర్ణించటం వల్ల జాతి వార్తలు రెండూ ఉన్నాయి.

5 ఒక బ్రాహ్మణుడు నిరుపేద స్థితికి దిగజారిపోయాడు –

"పరుఁ గుక్కి తేయ నేలం
బడి పొరలగ రాదు లొంగఁ బడితిని దల దా
జడగట్టెఁ గట్టఁ గోకయుఁ

గడువం గూడును నెఱుంగఁ గుండుట దక్క" (8-207)

సీ. "కుండల ముందటఁ గూర్చుండి పడుచులు
గంజికి నేడ్చుచు గదల లేరు
మోకాళ్ళఁ దలలిడి ముడిఁగి నిద్రింతురే
కాలంబునను మేనఁ గప్పు లేక
యతి దరిద్రునకు నిల్లాలౌట కంటెను
బిచ్చుట గడు మేలు సతుల కెల్ల
బాపకర్మునిఁ బెట్ట వట్టుట మొదలుగా
నిడుమ లేకాని యొం డెఱుఁగ ననుచు

ఆ.వె. మగువ తెగి పల్కె నప్పుగ మాన్ప లేక
జీర్ణదేహుండు ధనము లార్జింప లేక
యూఁత కోలయుఁ దోడుగా నాయ్య వెడలి
దూర మరుపెంటి యడవిలోఁ జేరినాఁడు."

పడుకోటానికి కుక్కి మంచం అయినా లేదు. నేలమీద పడి పొర్లటం వల్ల ముసలి బ్రాహ్మణునికి వీపికి చిగబట్టింది. తైల సంస్కారం లేక జుట్టు అంటు గట్టింది. కట్టుకోవటానికి చీర లేదు, తినటానికి తిండి లేక నానాయాతనగా ఉంది సంసారం. పడుచులు గంజినీళ్ళ కోసం కుండల ముందు కూర్చుని కదలలేక పోతున్నారు. ఏడుస్తున్నారు. నీరసంతో మోకాళ్ళ మీద తలకాయ లానించి ముడుచుకొని నిద్రపోతున్నారు. ఒళ్ళు కప్పుకోవటానికి వస్త్రాలు లేక నానా బాధగా ఉంది. అతి దరిద్రునికి ఇల్లాలు కావడం కన్నా అడగడం మేలని, పెళ్ళి అయింది. మొదలు దరిద్రం తప్ప రెండో వేదే

తెలియదని ఇల్లాలు బాధపడుతుండేది. బ్రాహ్మణుడు ఈ దరిద్రాన్ని తప్పించు కోవటానికి. డబ్బు సంపాదించే ఓపికలేక ఊత కర్ర పట్టు కొని అడవి దారి పట్టాడు. బ్రాహ్మణుని దారిద్ర్యావస్థ వర్ణనచే ఇది జాతి.

6 దరిద్రుని గతితోపాటు సంపన్నుని స్థితిని కూడా వివరించాడు కవి.

" ఇలలో నెవ్వని కర్థము
గలవాఁడు మాన్యుఁడు కులీన కార్యజ్ఞుఁడు ని
ఘనుఁడు బలవంతుఁడు శూరుఁడు
కుల తిలకుఁడు సభ్యుఁ డధికగుణ గణ్యుండగున్" (3-195)

డబ్బున్న వాడు దాత, వారినందరు గౌరవిస్తారు. వారు ఏపని చేయటాని కైనా తగినవారు. నిపుణులు. అన్నింటికీ మించి సమాజంలో వారు బలవంతుడు; శూరుడు, కులతిలకుడు, సభ్యుడు, అధిక గుణగణ్యుడు అని ఇన్ని విధాల కీర్తింపబడతాడు. ఒకరి డబ్బు ఉంటే చాలు అన్ని రకాల విశేషణాలు వచ్చి చేరుతాయి. ఇదంతా నేడు రాజుల లోకజ్ఞత. ఈ పద్యానికి కూడా జాతీయార్థాలున్నాయి. నాటి సామాజిక విలువలు సంపన్నుడికి, దరిద్రుడికీ మధ్య ఉండే తారతమ్యాలను వివరించాడు కవి.

7 కృష్ణాభ్యుదయ సందర్భంలో బాలికలంతా పూలుకోయటాన్ని వర్ణించే పద్యమిది

సీ." ఎలమావి జొంపంబు లెవ్వియో మనుచునాం
దారులకుఁ జూపుచుఁ దిరుగువారుఁ
గరములుఁ బల్లవాలంకారములుఁ దడఁబడం
దాయుచుఁ బువ్వులు గోయువారుఁ

బాలు పొరఁ దనువులు పుష్పవల్లులతోడఁ

గూడ దాఁగురు మూఁత లాడువారు

చిన్నని యేలలఁ జీపులు రెట్టింపఁ

తీఁగె యుయ్యాల లెక్కి యూఁగువారు

తే.గీ. బువ్వుఁ దేనియఁ గురియంగఁ బొన్న లెక్కి

మొల్లపూలక్షింతు విరులకు మెలఁగువారు

నగుమొ బాలికలు వనవిహారలీల

తెనయఁ జెలఁగిరి వనలక్ష్ములనఁగ నచట" (3-164)

వనలక్ష్ములవలె విహరిస్తున్నారని పోల్చటం చమత్కారం. వనంలోని పూలన్నీ కోస్తూ పాటలు పాడుతూ ఊగుటుయ్యాల లూగుతున్న బాలికల వనవిహార వర్ణనలో స్వభావోక్తి జాలి ఉన్నది.

8 "వెన్నలి త్రేలఁగాఁ బిటఁకి వ్రేటఁడు యొయ్యనఁ దిండికెద్దగాఁ

చన్నుల మీఁదఁ ద్రిక్కటిసి సందెటి దండలు పొంగ నిక్కఁగా

సన్నపుఁగౌను తీఁగఁ గడు సన్నముగా మని త్రేళ్ళ నిల్చిలాఁ

బొన్నలు గోసెఁ జేతులను బుప్పొడి యొప్పెడు కాయ్మ కాయ్మలన్"

(3-165)

చిటూరు కామ్మనున్న పూలు కోయటానికి ప్రయత్నం చేస్తున్న బాలికను చిత్రలేఖనం గీసినంత వివరంగా వర్ణించాడు గోపరాజు. తల పైకెత్తటం వల్ల జడ వ్రేలాడుతున్నది. నడుము సాంచి చేతులు పైకెత్తి, మునివేళ్ళతో ఎంతో జాగ్రత్తగా పొన్నలు కోసే ఆమె చేతులనిండా పుప్పొడి అంటుకు పోయింది. అయినా చిటూరు

కొమ్మలన్నీ వంచి సందె దండల ఒత్తిడిలో ఊగు కొస్తూనే ఉంది. గోపరాజు ఈ వర్ణనలో శృంగార రసం చిరజిమ్మే వాస్తవిక వర్ణచిత్రాన్ని గీసి జాలికి అవకాశం కల్పించారు.

9 వీణ మీద గాంధర్వగీతాలను ఆలపిస్తున్న నాయిక వర్ణనయిది.

సీ. " చిన్ని చన్నుల మీఁదఁ జేర్చిన వీణియ
చే దోయిగా శ్రుతి శ్రేణులఁ దీర్చి
సరిగమ పధను లన్సప్త స్వరంబుల
గమకంబు లయ విభేదముల నెఱపి
నాదామృతం బున ననిచిన క్రియఁ దంత్రిఁ
చెనగాని నఖకాంతి గానలు సాఁగ
రాగ కదంబంబు రంజిల్లఁ జేయుచు
నాలతి వేనుల కమ్మల్ల మెసఁగ

ఆ.వె. గాన రస వశమునఁ గనుఁగవ మోడ్చుచు
బోటిఁ గూడి వాణి బోటిఁ బోలె
గారి బాడు చున్న కన్యకారత్నంబుఁ
జూచె నచట బాల ఖేచరుండు." (5-114)

వీణను కుదురుగా పట్టుకొని శ్రుతి సరిచేసి, సప్త స్వరాలను, గమకాలను లయ విభేదాలను వీణపై ఆలపిస్తూ రాగకదంబాన్ని కూర్చుతూ, గానయోగి లీనమై పరవశం చేత కన్నులు మూస్తూ గారి వేయి సంబంధించిన గీతాలను ఇమె ఆలపించే తీరు చూపులకు సాక్షాత్తు సరస్వతి దేవిలాగ భాసించింది.

వీణపై గానాన్ని ఆలపిస్తున్న ~~ఈ~~ నాయికను జీమూత వాహనుడు చూచిన సందర్భంలోనిదీ పద్యం. ఈ పద్యంలో జాతి ఉన్నది.

10 "నెమ్మిఁ బచ్చని కుప్పసంబును నీలిచీరయుఁ జేలయుం
దమ్మి పూసల పేరు నెల్లని ధాతు బొట్టును జూడనం
గమ్ములైఁ దగు సొమ్ములుగాఁ జిడికత్తి కాసె నమర్చి పిం
ఛమ్ముల న్నిలుఁ గేలఁ బూనాకని యంతఁ జెంచరు డెంచుచున్" (8-9)

పైన పచ్చని కుప్పసము వల్లెగా, నీలిచీరను చుట్టి తమ్మిపూసల పేరును మెళ్లో ధరించి, నొసట ఎల్లని గైరిక తిలకాన్ని బొట్టుగా ధరించి, అంగవస్త్రానికి అలంకారంగా పిడికత్తిని కట్టి దట్టి చుట్టి చేతిలో పికిలి పిట్టను పట్టుకొని చెంచు విక్రమార్కుని ఆస్థానానికి వచ్చాడు చెంచు జాతి వేషధారణా వర్ణనచే ఇది 'జాతి'.

11 వేటగాళ్ళంతా తలొక దిక్కుకు పరుగుతీసి దాగిన జంతువును దాగినట్లు పెద్దపులులవంటి క్రూరజంతువులను వేటాడుతున్నారు. ఇంతలో ఒక వరాహం కనపడింది.

సీ. "పొంతాళ మీఁగినపందిఁ బోరికిఁ జిల్లు
క్రైవడి నందంద కాలు ద్రవ్వఁ
గను సన్నఁ బ్రాణములఁ గల్పఁ బూనిన మాదిరి
గన్నుల మిణుగురుల్ గ్రమ్మ జూచు
దిగ్గజంబులు మది బెగ్గిలి ల్రుగ్గఁగా
జంకించు గతి వెక్కసము గ రొప్పు

నరుకని హయముల నరికట్టఁ జనులేక
గాన వెండ్రుకలు నిక్క గొప్పరించు
ఆ.వె. తిరుగఁ బోవ నడ్డమగు కులగిరులఁ దునుము
వాఁడి యిడు భంగిఁ గోరలు తేఁడి కాంచుఁ
గాల మృత్యువు లేఁగిన కరణి లోక
మాకులంబుగఁ గవిసె నయ్యేకలంబు." (8-33)

పంటొలాన్ని అవ్వీన అడివరాహంలో కయ్యానికి కాలు దువ్వుతున్నట్లుగా అకల్చుకున్న కాలులో నేలను త్రవ్వుతున్నది. కనుసైగల లోకే ప్రాణులను కాళ్ళకు తినే ట్లు యెము గురుబున్నట్లుగా భ్రాంతి గొలిపే ఎర్రని కళ్ళలో చూస్తున్నది. దిగ్గజాలు కూడ గడగడ లాడేట్లు వెకిలిసంగా రాస్తున్నది. సూర్యుని రథాలను అడ్డుకోవటానికన్నట్లు ఒంటి నిండా ఉన్న వెండ్రుకలను నిక్కపొడిచింది, కులపర్వతాలను పడగొట్టగలిగిన శక్తితో అటు ఇటు తిరుగుతున్నది. వాడి కోరలు బైటకు పెట్టి, మృత్యుదేవతలాగా ఆ అడవిపంది సంచరిస్తున్నది. అడవి పంది బలం దాని ఆకార వికార చేష్టల వర్ణన చే ఇది జాతి.

12 సీ. "గజములం తిసి మృగంబులఁ
జెండాడు గోరు లంకుశముల కాలడి మేలఁ
జాలంబు తన చేతఁ జుట్టిన తీవ్రల
వెక్క బాట్టుల శ్రీయ నక్కజుయుగఁ
నాకఁ పెట్టునఁ బ్రబల నుత్తిఁ గూలఁగఁ జేయు
కాల దండాకృతి వాల మెసఁగ

మది( గ్రోధవహ్నికి మొదలైన
నిప్పుల పెంపున( గన్నుల కెంపు గదుర
ఆవె. భ్రమిత వీరరసము పట్టిన కడవనా
దనరు రౌద్ర రసము దాన యగుచు
నవని మ్రింగుమాడ్కి నావులించెడు మహా
వ్యాఘ్ర మొకటి కానవచ్చె నెదుట."

పెద్దపెద్ద జంతువులను కూడ చెండాడగల అంకుశాల్లాంటి వాడిగోళ్లు, ఇంతవరకు చంపిన జంతువులెన్నో లెక్కకట్టటానికి గీసిన గీతల్లాంటి చారలు ఒళ్లంతా అలుముకున్నాయి. కాలదండం లాంటి తోకతో, మదిలో క్రోధానలం సూచించే నిప్పులాంటి కళ్లతో, వీరరస భాండమేమో అన్నట్లు, రౌద్రరసమే రూపుకట్టినట్లు, భూమినంతా ఒక్కసారి మింగేటట్లు నోరంతా తెరచి ఆవులిస్తూ పశుల మారి అయిన పులి ఒకటి విక్రమార్కునికి ఎదురు పడింది.

జాతి. చమత్కారం కలిపిన వర్ణనమిది

13 అయితే నవాబు లేదా గరీబు అన్నట్లు ఒక జూదరి డబ్బున్న రోజున అట్టహాసంగా హోటాయలలో పెచ్చురేగుతూ వచ్చి, గుడిదగ్గర వీధులలో ఇచ్చకాలాడే వేడుకలలో ఆడి పాడి వెళ్లాడు. మరునాడు అతి దీనంగా తయారై దరిద్రంలో కనబడ్డాడు. ఒక్కరోజులోనే ఇంత మార్పుకు లోనైన ఆ వ్యసనపరుణ్ణి చూసి విక్రమార్కుడు ఆశ్చర్యపోయాడు.

సీ." చెంగావి వలిపెంబు( జెలువార ధరియించి
దలముగా మేన గంధంబు( బూసి

తిలకంబు కస్తూరిఁ దీర్చి జాజులఁ గలి
గొట్టులఁ బూదండ గాఁ గొప్పు వెట్టి
కందు దుప్పటి గప్పి యందియ డాకాలఁ
గీలించి పువ్వుల కోల వట్టి
సిద్ధమౌ కుచ్చుల యుద్దాలు కిల్లని
మ్రోయఁగా నుల్లాసమునఁ జెలంగి

ఆ.వె. నలువు రేవురు సంగడీ లెలమితోడఁ
బాఁక లంకులు నోటిలోఁ బిసికొనుచు
జాణ తనమున నట్టహాసములు నాలయ
చెప్పు రేగుచుఁ గాలివేఁగా వచ్చినాఁకఁడు" (10-83)

కం. "మఱునాఁడు పెదవులెండఁగ
నెఱిచెడి వదనంబు వాఁడ నిస్పృహ్యముతో
గుఱి గోఁచి గట్టుకొని క్ర
మ్మఱ వచ్చినాఁడు దుఃఖమతి శాక్యులతోయై." (10-85)

చెంగావి ధోవతి కట్టాడు. ఒళ్ళంతా దట్టంగా గంధపు పూతల పూశాడు. నొసట కస్తూరి తిలకాన్ని తీర్చాడు, పొడుగైన జాజి మాలలు కొప్పులో పెట్టుకున్నాడు. నల్లని దుప్పటి కప్పుకున్నాడు. అందెలు ధరించి, పువ్వుల కోలపట్టి కుచ్చుల ఉద్దాలు (చెప్పులు) కిఱ్ఱని మ్రోగేట్లు ఉల్లాసంతో నడుస్తూ నలుగురైదుగురు సంగడీలతో కలిసి, అటుకులు వడలు నోట్లో పోసుకుంటూ జాణలాగ, అట్టహాసాలు చేస్తూ, పెచ్చురేగి పోయారు

వచ్చారు. ఆ రోజు జూదంలో డబ్బంతా పోగొట్టుకొని పెదవు లెండిపోగా, కళ లేకుండా వాడిన మొహంలో, నిస్పృహలో, చిన్నగోచి కట్టుకొని దుఃఖమయలిసాకృతిలో వచ్చాడు.

ఈ క్రింది ఉదాహరణాలలో జాతి వార్తలు విశదమై ఉన్నాయి.

14 "కులసతికి సిగ్గ క్షత్త్రియ

కులజునకుఁ జయము వర్తకున కోపిక యయుం

గలియికి విలసనము వి

ప్రులకు స్విద్యయును దగిన భూషణములగున్" (4-168)

విద్యా ప్రాముఖ్యాన్ని వివరించిన పద్యమిది. బ్రాహ్మణునకు విద్య, కులసతికి సిగ్గు, క్షత్రియునకు జయము సాధించడం, వర్తకునికి ఓపిక, కలియికి విలయాం, ఉండవలసిన లక్షణాలు అని వర్ణలక్షణ వివరణలో జాతిని నీతిని వివరించాడు కవి. ఈ క్రింది పద్యాలు కూడ ఇటువంటివే.

క. "పరులకు సోదరులకు భూ

వరులకుఁ గానరాదు సర్వవశ్యము లానె

వ్వారికి చిక్కినఁ గొట్టి గుణో

త్తర వృద్ధి బడయు విద్య లనఘన మెప్పుడున్" (4-169)

క. "పరభూమికిఁ జనుచోఁ ద

స్కరులకు నగపడదు ద్రెంచఁగా నెచ్చటనె

వ్వరికైన హితులనఁ జేయును

ధరలో మఱి విద్యఁ బోలు ధనములు గలవే" (4-170)

విద్యా ధనాన్ని ఇతరులకు, సోదరులకు, రాజులకు భాగాన్ని ఇవ్వనక్కర్లేదు. తానొక్కడే అనుభవించవచ్చు. ఒక వేళ ఇతరులకు ఇచ్చినా రెట్టింపు అవుతుందే కాని తరగదు. పరదేశం వెళితే దొంగలు దొంగిలిస్తారన్న భయం లేదు. ఈ ధనం ఉన్నట్లే కనబడదు. ఎక్కడైనా ఎలాంటి వారినైనా మిత్రులుగా చేస్తుంది. విద్యాధనాన్ని పోలిన ధనం లేదు ఈ భూమిలో. దీనిలో విద్యాధనమును వివరించి జాతికి నీతిని వివరించాడు కవి.

15 వారకాంతల విషయంలోని స్త్రీలందరూ లాగే "తమ నేర్పులం గానరాకుండు నానందరసంబున మాటలు తొట్రుపడఁ బలుకుచుం బయ్యెదలు సవరించుటలు మఱచి లజ్జలు దూలంగ బహుప్రకారంబుల నున్మత్త భావంబులు దాల్పం" ప్రవర్తిస్తున్నారు (4-266).

"కెంపు మనంబులోన నటియింపఁగఁ జెక్కులమీఁదఁ గన్నులం
గెంపు వహింప మోవిఁగల కెంపు చలింపఁగ ఘర్మబిందువుల్
పెంపెసలార ముద్దు మొగముల్ మెఱుపెక్క రతాంత సంగతిన్
సొంపు వహించి రంగనలు సోలుచు నమ్మధిరామదంబునన్" (4-267)

వారకాంతలు బహిరంగంగా ఆడేవారు. తప్పతాగిన స్త్రీలు మనస్సులో ఆనందం పొందుతూ కళ్లు చెంపలు ఎరుపెక్కగా ముఖమంతా కందిపోయి చెమటలు పట్టి తూలుతూ రతాంత సంగతి సొంపుతో మదిరలో మత్తెక్కిపోయారు. ఆ మైకంలో పిచ్చిపిచ్చిగా మాటాడుతూ ఆడుతున్నారు. ఇది తాగిన స్త్రీలలో ఉన్న వారకాంతల యదార్థ స్థితి వర్ణన కనుక జాతి. నాటి సాంఘిక స్థితిని కూడ తెలపడం చేత ఇందులో వార్త కూడ ఉన్నది.

16 కలహకంఠకుడనేవాడు ఈతనికి గిల్లికజ్జాలు పెట్టి కాని వీరులను 'రా' కొట్టి పిలిచి, కోరం తిప్పించి కత్తియుద్ధానికి తలపడి, చేతులలో శక్తిని ప్రదర్శిస్తుంటాడు. ఏ యుద్ధం లేకపోయినా రణగాణా ధ్వని సృష్టించి కయ్యానికి కాలు దువ్వి కత్తియుద్ధానికి దిగిన ఇద్దరు వీరులు కలహకంఠుడు ఏకాంగవీరుడు. వారి వేషధారణా యుద్ధ సన్నద్ధతను గోరంట్ల ఇలా వర్ణించాడు.

సీ. "కలంకంబు వలిపెంబు గట్టిగాఁ గాసించి
చెలికాడు కాసెపై బలియఁ జుట్టి
దేహంబు కప్పుగా లోహ కంచుకతేల
బిగి బిగిగల నల్లజీరు రయక్కి
వక్షస్థలంబున రక్షరేఖల పేరు
పరులాయె యులుసు దగ ధరించి
తిలకంబు దళముగాఁ దీర్చి చుంగులపోగ
తలముడిలోఁ బూల్తె మలవరించి
ఆ.వె. తేలఁ బుల్లతియును నీలి సూటునఁ బూని
కేలి గలిఁ గటారి కాలు వట్టి
సంగడీలు గాల్వాఁ జనుదెంచె నాక మల్ల
గజము భంగి కలహకంఠకుండు." (7-45)

క. "నగు మొగ మలరఁగఁ గస్తురి
తిగురు మొయిన్నలఁదిగా సెతిడపై మెఱయన్
మగతనముఁ గటారియుఁదో
డుగ నయ్యేకాంగ వీరుఁడుం జనుదెంచెన్" (7-47)

అంచు ధోవతిని కాసె బోసికట్టి, కాసె కట్టుపైన చెలిగ్రాడు చిర్రుగా చుట్టి నిగనిగలాడే నల్లని చిగురు బొత్తంలా పట్టించి, వక్షస్థలం మీద లాకెట్లు రక్తపూసల పేరు, దండ లాయెత్తులు ధరించి, నాపటు ధట్టంగా తిలకాన్ని తీర్చి, తల వెంట్రుకలలో పాటు చుట్టగా చుట్టి, చుంగులు కనబడేట్టుగా తలపాగను ముడివేసి, ఒక చేతిలో పుల్లటి (సాంధన చేసేవాళ్ళ గుర్తిక నాటెడు కోల) నీలినూలు ధరించి మరొక చేతిలో కేళికి వెళుతున్నట్టు కటారి కోలపట్టి స్నేహితులను వెంట బెట్టుకొని కలహ కంఠుడనే వాడు మదగజంలా సిద్ధపడ్డాడు. కస్తూరి తిగురు శరీరానికి పట్టించి, కాసె గట్టి కటారికత్తి చేతపట్టి ఏకాంగ వీరుడు కూడ నవ్వుకుంటూ కలహకంఠుని చేరాడు. వీరుల వస్త్రధారణాది వివరాలే ఇది జాతి. ఇలాంటి సమూహంలోని కొందరు మోక్షుల నడవడికను వ్యక్తం చేస్తున్నది కనుక వార్త.

17 దేవాలయాలలో నర్తించటానికి దేవదాసీలు ఉండేవారు. కథా సందర్భంగా గోపరాజు ఈ విషయాన్ని వివరించాడు. కాసవేశ్వర స్వామిని నృత్తగీత వాద్యాలతో సేవించటానికి యనమండుగురు స్త్రీలు వచ్చారు.

ఉ.వె. "గానభిక్షు వేడం హీన స్వరంబున
పదరు కాంయ లంది పట్టినట్టి
వీణియలకు లయలు విప్పుచెప్పుదు భంగి
నందు మగురు పాడి రందముగను" (8-168)

"సంధ్యాది గీతములను సు
తాళము ధ్రువ గురువు లఘుయుతంబుగ దయలో
మోహనమున చెడకుండగ

తాళము వాయించె నొకతె తద్గతి కాలఁదిరి" (8-169)

తే.గీ. "గళరవంబు లమర గమకంబు లేర్పఁ బేర్చు
రాగమున మనంబు రంజిలంగఁ
బ్రియుని మోవి నధర బింబంబు చుంబించు
నాసెఁ గ్రోలు వట్టె వనిత యొకతె." (8-170)

తే.గీ. "మూర్ఛనైన బట్టి ముఖరునిఁ జేయఁదు
ననిన భంగి సతి మృదంగ మంది
కంకణములు తాళగతి మ్రోయ వాయించెఁ
దాయికీలలకు నెఱ్ఱి మచ్ఛరంబు." (8-171)

ముగ్గురు అందంగా పాడారు. వారిపాట శ్రోతలకు అందాలు విప్పిచెప్పేటట్లు ఉంది. ఒకస్త్రీ తాళం వాయించింది. సాంగాదితాళాలను తాళయుక్తంగా ధ్రువము (ఇది ఒక తాళ విశేషము) లఘువులు (ఒకదెబ్బకొట్టి వేళ్లు లెక్కించుట, ఇవి సంగీతంలో తాళాన్ని తెలిపే రాగకాలమానాలు) క్రమం తప్పక స్పష్టంగా తెలిసేటట్లుగా ఆ తాళం వాయించింది. ఒకస్త్రీ పిల్లనగ్రోవిని ఊదింది. గాయనీమణుల గానాలకు అగ్గళ్ళుగా గమకాలను పలికిస్తూ, రాగాన్ని పేర్చుతూ అధరము చుంబించు ప్రియునివలె పిల్లగ్రోవిని పెదవుల చెంత చేర్చి పాడింది. మరొకస్త్రీ మృదంగాన్ని వాయించింది. మూర్ఛను కూడ ముఖరునిగా చేసేటంత చాతుర్యాన్ని ఒలికిస్తూ రాగతాళాలకు అనుగుణంగా తన చేతి కంకణాలు ధ్వనించేట్లుగా వాయించింది. స్త్రీలకు కష్టమైన పనేదీ లేదంటాడు గోపరాజుకవి.

"తత ఘన మద్దళాదినినదంబులు అర్వదినాల్గు హస్తని
ర్గతులును దృష్టివిలాసములుఁ గన్నుల పండుగ గానఁ దాళసం
గతులు చెలంగఁ బాదకటకంబులు మ్రోయఁగ నాట్యమాడెనా
కిన్నెర లీలు కాదు క్రొమ్మెఱుఁగు క్రైవడిఁ దత్రసభావవృత్తిగన్ (8-172)

స్త్రీలు వివిధ వాద్య స్వరగతులు నడుపగా ఒక స్త్రీ నాట్యమాడింది. 64 హస్తాలను (నాట్యముద్రలు) పట్టి చూపించింది. కన్నులలో దృష్టివిలాసాలను అభినయించింది. తాళసంగతులకు తగ్గట్టు ఆడింది. గీతంలోని రసభావ వృత్తిని అభినయించి మరీ నాట్యం చేసింది. ఈ పద్యాలలో స్త్రీల వాద్యాది వివరణాలే కాక దేవదాసీ విషయ వివరణాలే కాక అభివ్యక్తిలో చమత్కారం చూపిస్తున్నాయి.

ఈ క్రింది ఉదాహరణాలలో జాతిలో కూడిన నీతి ప్రతిబింబిస్తున్నది. నీతి అనేది ఒకానొక యదార్థ సత్యం కనుక నీతిని, జాతిలో భాగంగా గ్రహించవచ్చు.

18 కం. "చుట్టములకుఁ దలిదండ్రుల,
కెట్టియెడం బ్రియము సెలుప నెఱుపని చదువుల్
గట్టిగ నెఱుఁగని పుత్రుఁడు,
పుట్టుట కులమునకుఁ దెవులు పుట్టుట సుమ్మీ" (4-166)

కం. " తను వుల్లము మగ పుట్టువు
గను పట్టెడు నట్టిరూపు గల మొండుగఁ బా
యను మూర్ఖుండును బలుతెరు
వనమున భవనమునఁ దగిన వాసన గలదే (4-167)

తల్లి దండ్రులకు , యజమానులకు ప్రియాన్ని కలిగించాలి. చదువులు ప్రౌఢచదువు లుగా చదివితే వాక్ శుద్ధి లేక పనికి రాకుండా పోతాడు. చదువులు కట్టిగ చదువని వాడు అప్రియాన్ని కలిగించేవాడు కులానికి పట్టిన తెగులు లాంటివాడు. ఉత్తమమైన పుటక గలిగినవాడు గుణవంతుడు. వాసనలేని ఎర్రని మోదుగపువ్వు వనంలో నిరర్థకమైనట్లే మూర్ఖుడు కూడ కులంలో నిరర్థకమైనవాడుగా పరిగణింప బడతాడు. పై పద్యాలలో జాతి, నీతి ఇమిడి ఉన్నాయి.

19 ఔదార్యగుణం మరీ ఎక్కువైతే రాజుకైనా దరిద్రం వచ్చి చేరుతుంది. కాబట్టి ధనాన్ని నిలుపుకోవాలి. డబ్బుంటే చాలు సమాజంలో ఎంతటి గుర్తింపు నైనా సంపాదించవచ్చు.

తే.గీ. "ధనము గలుగువాఁడె ధన్యుండు మాన్యుండు
ధనము గలుగువాఁడె ఘనుఁడు జగతి
ధనము గలుగువాఁడె తగవుల కర్హుండు
ధనము గలుగువాఁడె మనుజవిభుఁడు." (5-283)

తే.గీ. "ధనము గలిగ నేని ధర్మార్థ కామమో
క్షముల నడచు నడత జరుపవచ్చు
ధనము గలుగువేళ జనులెల్లఁ దమవారు
ధనము లేనివానికి చావు" (5-284)

క. "మును జనకుం గానున్నది
పనివడి యగు నారికేళ ఫల రసము క్రియం
జననున్నది ధనుఁ గరి గ్ర

కుట్రిన త్రుంగిన వెలగపండు గుంజును బోలెన్" (5-286)

ధనముంటేనే అందరూ గుర్తిస్తారు, గౌరవిస్తారు, న్యాయమార్గాన నిలబెడతారు చతుర్విధ పురుషార్థాలకు ధనమే కారణం. డబ్బు ఉన్నవాళ్ళు అందరూ నావాడు నావాడని పొగడుతారు. ఆ ధనం లేనివాడి జీవితం మరణానికి దారితీస్తుంది. మనకు రావలసిన సొమ్ము ఎట్లైనా కొబ్బరి కాయలోని నీళ్ళు చేరినట్లు వచ్చి చేరుతుంది ఎంత జాగ్రత్త పడినా పోవాల్సిన సొమ్ము ఏనుగు మింగిన వెలగపండులాగా కనబడకుండానే చేజారిపోతుంది. ఈ పద్యాలలో యథార్థవివరణలతో జాతి, నీతి ఉన్నాయి.

## 4.4. పంచతంత్రము లోని జాతి వర్ణన

1 కోతి - లొగని పని కథలో కోతి జాతుల వర్ణనయిది -

సీ. "గుడి యొక్క లరులపై గుప్పించునవియును
దరువుల పై నుండి దాటు నవియు
మరుతర శాఖల నూఁగాడు నవియును
ప్రాకారముల ప్రాఁకి పాఱు నవియు
గోపురంబుల మీఁదఁ గూర్చుండు నవియును
గోళ్ళఁ బ్రక్కలు వీఁపు గోఁకునవియు
నిక్కుచు బొమలెత్తి వెక్కిరించెడు నవి
యొకదానితోఁ బోరి యోడు నవియు

తే. నిక్కు వానర యూధంబులిట్లు నల్గు
సహజమగు చాపలంబున సంభ్రమింప
వాలిగిరుల నాక వృక్షవానరంబు
దూరముగఁ జూచె నా చిత్రేరణముని." (1-91)

వానరాల చేష్టల వివరణమిది. కొన్ని కోతులు గుడి గోపురాలపై కుప్పిగంతులు వేస్తున్నాయి. కొన్ని చెట్ల కొమ్మలు పట్టి ఊగులాడుతున్నాయి. కొన్ని ప్రాకారాలపై పరుగెడుతున్నాయి. గోపురాలమీద కూర్చుండేవి కొన్ని, గోళ్లతో వీపులు బరుకునేవి కొన్ని; మరికొన్ని నిక్కి కనుబొమలెత్తి వెక్కిరించేవి. కొన్ని ఒకదానితో ఒకటి పోట్లాడుకుంటున్నాయి. ఇవన్నీ కోతుల సహజ గుణాలు. కోతుల సహజ చేష్టా వర్ణనచే యిందులో జాతి ఉన్నది.

2 సంజీవకుడు అనే ఎద్దు అడవిలో సంచరించిన తీరు ఇది. దాని కాలు విరిగి పోయిందని భావించి యజమాని అడవిలో వదిలేసి వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళకు అది బాగా మేత మేసి బలంగా తయారైంది.

“విరిగిన కాలు వచ్చి యడతే క్షతి నాయువు కల్మిఁ జేసి యే
డ్తెఱఁ జని పూరి మేసి కడుఁ దియ్యని చల్లని నీరు త్రాగి పై
యెఱుఁగక సత్త్వ సంపద వహించి భయంబు బాక యుండ లేక య
క్కొలఁకు నాకనాడు ఱొప్పి యెసఁగ న్నదికిఁ వడి నేగుచున్నెడన్” (1-78)

బాగా మేయటం వల్ల విరిగిన కాలు తిరిగి వచ్చింది. తియ్యని చల్లని నీళ్ళు తాగి ఒళ్ళు తెలీక సత్వసంపదతో భయం లేకుండా తయారైందని ఎద్దు పుష్టిగా బలిసి ఉన్నస్థితి వర్ణనకనుక జాతి.

3 తే. “అల్పజలముల మొరపయి గడరి పారు
నల్ప ధాన్యమె యుదవు మూషకాంజలికిని
స్వల్ప ఫల మబ్బెనేనియు స్వల్పమనక
యల్పుఁడానందమును బొందునల్పతేల” (1-102)

అల్పులాన్ని గురించిన స్వభావ వివరణగల ఈ పద్యంలో జాతి ఉన్నది. కొద్ది జలము ఉన్న వాగు పారుతుంది. ఎలుక దోసిలికి అల్ప ధాన్యమే చాలు. అలాగే అల్పుడు అల్పసంతోషాన్ని మాత్రమే పొందుతాడు. కొద్ది విజయానికే పొంగిపోయే అల్పసంతోషి ముందుకు వెళ్ళి మరింత అభివృద్ధిని సాధించలేడన్న నీతి ధ్వనిస్తున్నది పద్యంలో.

4. "అఱిముఖతి నంతంతఁ దఱుచు ప్రోవులు గట్టి
యఱువఱలై యున్న యరదములును
దొండముల్ గొమ్ములుఁ దోఁకలు మస్తకములు
ఖండంబులైన వేదండ తతులుఁ
జరణంబు లూరులుఁ గంధరములుఁ
దునకలై పడియున్న తురగములును
గంకణాంగదములఁ గడు నాళ్ళు విఱిగిన
బాహుదండంబుల భట కులంబుఁ
గీ. గలిగి భీభత్స రౌద్ర శృంగారములకు
నాస్పదంబుగఁ గనుపట్టు నట్టివేళ
కౌతుకంబునఁ జూడఁగాంచి కదియు నంత
నవల నొక మహాధ్వని గుండె లవియ నిగుడ" (1-151)

యుద్ధభూమిలో నక్క చూసిన విశేషమిది. తొట్రుపాటులో అక్కడక్కడా విరిగి అరవరలై ఉన్న రథాలు ఏనుగుల తొండాలు, కొమ్ములు, తోకలు, తలలు విరిగిపడిన ధనస్సులు, కాళ్ళు, కంఠాలు విరిగిన గుర్రాలు, ఖండాలుగా విరిగిపడిన భటులు నానా భీభత్సంగా ఉంది. నక్క చూసిన యుద్ధభూమి వర్ణనలా వాస్తవ వర్ణనయున్నది. ఈ ఖండ భాగాలన్నీ దానికి ఆహారం. ఈ పద్యంలో స్వభావోక్త్యలంకార శోభ, రసచమత్కృతి ఉన్నాయి.

5 ఒక పెద్ద ధ్వని వినగానే నక్కకు గుండెలదిరి పోయాయి.

"అమ్మహాధ్వని విని యత్యంత భయములో
మృగధూర్త మట్టిట్టు మొదల వెఱచి

కను మూసి తెఱవ నెక్కడ జాల్తునని బుద్ధి

శోకించి కను విచ్చి చూచు నంత

ధారుణిఁ బడియున్న భేరీ ముఖంబునఁ

దరుశాఖ గాలిచేఁ దాఁకు చుండఁ

బాడుగని అనలోనఁ బాడయిన-భయమెల్లఁ

బోయిన నా భేరి డాయవచ్చి

గీ. యచ్చుపడి గాన యధిక భీతి

జారి పోవఁగఁ జూచితిఁ బట్టు విడిచి

సొలవకిది భాగ్య దేవత చూపె నాకు

నమూయ నా నక్క యాఁకట నిల్పని తలంచె" (1-152)

తరుశాఖ గాలికి కదిలి డోలుని తాకడం వల్ల పెద్ద శబ్దం అవుతున్నది. ఆ శబ్దానికి నక్క భయపడి అటు ఇటు కదలలేక కళ్ళు మూసుకొని, కన్ను తెరిస్తే చచ్చిపోతానని భయపడి శోకించి ఎలాగో కన్ను తెరచి చూసింది. నక్క స్వతః సిద్ధమైన చేష్టలవలన దీనిగా జాలి ఉన్నది.

6

"గురు సరసీ తటంబునకుఁ గాకోలర వృద్ధాకఁ డేఁగు దెంచి ని

శ్చల నియమ వ్రతాచరణ భావము తోఁపఁగ మోము వంచి కం

ధరముఁ గుదించి కన్నుఁగవ దార్కొన మూసిన దానిఁ జూచియు

చ్చైలుడైన కర్కటం బాదట జేరి మునియూక్తుల నల్లి యిట్లను నేఁ" (1-225)

ఒక వృద్ధ కాకెర చేపలను తినటానికని వచ్చి ఒంటి కాలిమీద నిలబడి మెడ వంచి, కన్నులు మూసి తపమాచరించు చున్నట్లు నటిస్తూ నిలబడింది.

శిలలా కొంగ వేటకోసం నిలబడిన తీరును సహజ సుందరంగా వర్ణించటం వల్ల జాతి ఉన్నది. పాత్ర చిత్రణలో కథన చమత్కారమున్నది.

7 ఈవి చెరువు ఎండిపోతున్నది యారంగంబుల లాగా జాలరులు వస్తారని, మిమ్మల్ని వేరొక చెరువులో ఉంచుతానని చెప్పి చేపలను మోసగించిన కొంగ

"ముదుకన నాకొకటిం గలచి మొక్కల మీయనుతో పాటిగా
నాకు శిలాతలంబు దయనూడి రయంబున మొక్కి వచ్చివే
యేకటకిం గొంచుఁ బోయి యదియుం దిని క్రమ్మఱం బాఱువెంటిగా
నకటా దీని మత్స్యముల నన్నిటిఁ జంపెను గార్ష్యమేర్పఁగన్" (1-232)

ఒక్కొక్క దాన్నే తీసుకెళ్ళి దూరంగా బండమీద పెట్టుకొని తినటం మొదలుపెట్టింది. ఈ పద్యంలో పాత్రౌచిత్య వర్ణనతో చమత్కారం, జాతి భాసిస్తున్నాయి. కావలసినన్ని చేపలను కాంక్షతీర తిన్నది కొంగ. కొంగ చేపలను పట్టుకుపోయి తినటాన్ని సహజంగా వర్ణించటం చేత జాతి.

8 కొంగ చేపలను మోసగించి చంపితిన్న తరువాత ఎండ్రిని కూడ బండవద్దకు తీసుకెళ్తుంది. అక్కడ చచ్చిన చేపల వాసనను గ్రహించిన ఎండ్రి ఈ కొంగ చేతిలో తాను మోసపోయానని బాధపడుతుంది. అప్పుడు ఎండ్రి మనోభావనలు వర్ణించే పద్యం ఇది.

సీ. "వైరంబు కాదుగాదు వసుధ నెవ్వారికి
నట్టిది బలవంత మయ్యెనేడి

తగిన సాహాయ్యంబు దలఁగూర్చు కాని

పగ సాధింప వలయు మల్లాహతీల

బలముఁ గూడక మున్న పగతుండు తలవేచి

గాదగాని చిక్కించు కొనియె నేని

నాయుగక పగఱుత్రె నులికి చంపుడు వెండెం

రణమున వారిచేఁ జచ్చు టొండెఁ

సీ. బాంతి కలకాల మెయ్యాఁడు బ్రతుకు నంచుఁ

ప్రాణ సందేహమునఁ దెగుఁ బ్రాజ్ఞుఁ డెఱింగి

సాహసము చేయ వాకును సమయ మనుచు

నులికి కాకెర కంఠంబుఁ గాలికి చంపె." (1-242)

శత్రుత్వం కాయాలని ఎవ్వరు కల్పించుకోరు. అది తప్పని సరైతే విహారిక విధంగా ఎదుర్కొవాలి, అని మనస్సులో ఎంత్రి తర్జన భర్జన సాగించి చివరకు యుద్ధానికి తెగించింది. ఎంత్రి మాగళ్ల వ్యాపార విధరణాచే దీనిలాగా జారి ఉన్నది.

9 సింహానికి ఆహారంగా అనమంతు వెళ్ళిందని తెలిసిన కుందేలు —

సీ. "పలుకు విన్న మాత్రఁ బ్రాణంబు చలియింప

సేనక మధ్యుడు మార్గఁ జాలఁ దూలి

తెలిసి కన్ను దెఱచి దృష్టించి తలయూఁచి

తిగుట ఋట్టి యాజ్ఞ మృగల నారికి" (1-255)

కుందేలు యొక్క అవస్థా వర్ణనలో స్వాభావసిద్ధమైన జాతి ఉన్నది. జంతు పాత్రలను మానవీకరణం చేసి చెప్పటం వలన చమత్కారం భాసిస్తున్నది.

10 సింహం దగ్గరకు వెళుతున్న కుందేలు ఆలస్యం అయినందుకు భయపడుతున్నట్లుగా చేసిన వర్ణన:

క. "అడుగులు తొట్రు పడంగా
నడలొందిన యడియ పోలె నయ్యెడలన్
బుడమిఁ బడి మ్రొగ్గి లేచుచు
గడుసరి యగు శశక మొయ్యఁ గదియం జొచ్చెన్" (1-262)

అడుగులు తడబడుతున్నై. అక్కడక్కడా కూలబడి పోతున్నది. నేలమీదపడి మొగ్గలేస్తున్నది, మళ్ళీ లేస్తున్నది. ఆ గడుసరి కుందేలు నెమ్మదిగా సింహం దగ్గరకు చేరింది చివరకు. ఈ పద్యంలో జాతి, మానవీకరణ వలన, కుందేలు తెలివితో నటించిన విధానం వలన చమత్కారం భాసిస్తున్నది.

11 దూబగుంట నారాయణకవికి వర్ణనలను కానీ, జాతులు, వార్తలను పోషించటంలో కాని శ్రద్ధ లేనట్లున్నది. కథాకథనం మీద మాత్రమే దృష్టి సారిస్తాడు. ఆ కథ మొదలు పెట్టినప్పటి నుండి ముగించేదాకా ఒకటే కథన వేగం. జాతులు వార్తలు చమత్కారాలను పోషించలేదు. ఈ విధి నీతి శాస్త్ర కథనమే కాని కావ్య కథనం కాదు. నీతులు మాత్రం అందంగా చేరుస్తాడు. జాతివార్తల ప్రయోగం తక్కిన కథాకావ్యాలలో కంటే తక్కువగా కనిపిస్తాయి.

నక్క తనకు దొరికిన ఆహారాన్ని చూసి పొంగిపోతున్న సమయంలో దాని చేష్టలను వర్ణించే పద్యం:

గీ. "దాఁటు నూరల పెట్టుఁ దలఁకు దిక్కులు సూఁచుఁ
దాఁకనుఱుకుచుఁ గదియఁ దాఁగుఁ దొలఁగు
మోడి చేరనరుగు మూర్కొనుఁ దార్కొనుఁ
గాలు ద్రవ్వు నిసుము గలయఁ జల్లు" (2-88)

ఆ కళేబరాలను దాటుతుంది. ఆనందంలో ఈలవేసింది. దిక్కులు చూస్తుంది. దగ్గరకెళ్తోంది, మళ్ళీ దూరంగా పోతుంది, వాసన చూస్తుంది తాకుతుంది కాలుతో తవ్వుతుంది ఇసుక కలయజల్లుతుంది.

12

"ఎఱుకయును ధార్మికత్వము నింత లేని
కొడుకు పుట్టిన నేటికిఁ గొంత తలంపఁ
ఈఁడి పాఁడి విధంబులు చూపలేని
గొడ్డుటావైన వలదని యెడ్డుగాదె" (1-51)

"పెక్కండ్రు సుతులు గలరని
యెక్కించిన ఫలము గలదె యేకంబును దెం
పెక్కిన కులదీపకుఁడగు
నొక్కఁడె తనయుండు చాలు నక్షత్ర మీఁదన్ (1-52)

తెలివి తేటలు ధార్మికత లేని సంతానం చూడు పాడి లేని గొడ్డుటావు లాంటిది. ఎక్కువ ఎంతోమంది సంతానం ఉన్నా ఫలితం ఏముంది. వంశానికి దీపం లాంటి వాడు ఒక్కడైనా చాలని చెప్పటంలో ఉక్తిచమత్కారం నీతి ఉన్నాయి.

13 సీ. "ధనవంతు గర్వంబు దాఁగున కేలండు....." (1-338)
దమనకుడు పింగళకుడను రాజుతో చెప్పిన నీతివార్తయిది. ధనవంతునికి గర్వం లేకుండా ఎలా ఉంటుంది. వ్యసనపరుడికి ఆపదలు రాకుండా ఉండవు. స్త్రీని చూస్తే మతి చలించకుండా ఎలా ఉంటుంది. కాలాంతరమున రూపం చెడిన తరువాత గౌరవం ధనం ఎలా సిద్ధిస్తాయి. దుష్టుడి వద్ద ఎవరుంటారు. చిరకాలం సుఖంగా ఎవరుంటారు కానిగుణములు విడిచి ఇహపర వైభవాలను పొందువాడు పుణ్యపురుషుడు. అతడే త్రైలోక్య సంపూజ్యుడు మహాత్ముడు అనబడుతాడని వివరించింది. ఇక్కడ ధనవంతుడు వ్యసనపరుడు మొదలైనవారి స్వభావ వర్ణనవల్ల నీతితోకూడిన జాతి ఉన్నది.

14 తే. "భాగ్యవశమున బుద్ధి సంపన్నుఁడగును
బుద్ధిబలమున నృపులకుఁ బూజ్యుఁడగును
నృపుల మన్నింప నయకళానిపుణుఁడగుచుఁ
బూని రాజ్యంబు నడుపు ప్రధానుఁడగును" (1-106)

అదృష్టం ఎంతటిదో వివరించాడు కవి. అదృష్టవంతునికి బుద్ధిసంపన్నత, దానివల్ల రాజపూజ్యం, తద్వారా నయకళానిపుణత, తద్వారా ఉన్నత పదవులు వస్తాయని ఈ అన్నింటికీ అదృష్టమే కారణమని నీతిని, జాతిని వివరించాడు కవి.

15 క. "తనవడి సత్పురుషులు
కానియాడఁగ నుబ్బకయు గుణముగ దద్వ్య
ధనము న్వదలక యుండిన,

మనుజుఁడు పూజ్యుఁడు జన సమాజము లోనన్" (1-23)

తే. "ఎవ్వరెవ్వరి యాత్మల కెద్ది హితము
వారి వారికి ననుగుణ వర్తనమున
బుద్ధి మంతుఁడు శ్రేయంబు వొసఁగ మెలఁగి,
యెలని వస్తువిఁగాఁ జేయు నార్జనంబు" (1-125)

మంచి నడవడి కలవాని ప్రవర్తన వర్ణన చేయాలి, ఏది సత్ప్రవర్తనో వివరించటం వల్ల నీతి ఈ పద్యాలలో ఉన్నాయి. సత్పురుషులు లోకంలోని ఏ నడవడికను మెచ్చుకొంటారో దాన్ని వదలకుండా జీవితాంతం ఆచరించిన వాడు సమాజంలో పూజ్యుడు అవుతాడు. ఎవరెవరికి ఏది ఇష్టమో తెలుసుకొని ప్రవర్తించిన వాడు బుద్ధిమంతుడు ధనాన్ని కూడ సంపాదించగలడు అని పైపద్యాలలో లోకనీతిని బోధించాడు కవి.

## 4.5. షోడశకుమార చరిత్రములో జాతివర్ణన

వసంతమాసం వచ్చింది. విరిసిన పూలపైనుండి మకరందాన్ని గ్రోలే తుమ్మెదల వర్ణన ఇది.

1 సీ॥ వా ... ... ... ... (క్రమిదష్టం)

... ... రబు లేక మొనఁగ

మెఱుఁగారు ఆకులు నెఱిదప్పి యుండాటిఁ

గడువ సందడి పడి ... ... ...

... ... ... ... ... ...

కుత్తుల కాలఁదుయ గ్రోలి గ్రోలి

అవ్వా... ... ... రగమ్మ

పుప్పొడి తిత్తులఁ బూరలి పొరలి

చెలువు మిగిలిన యెఱ్ఱటి కాలఁకులందు

తాటులై కూ ... ... ...

.... .... .... .....

మన్నసంగని మెఱుఁగువానిఁ గ్రేళ్ళ దా" (1-14)

సీ. రాజిల్ల పుష్పరాగంబుఁ బరఁగించు......" (1-15)

తుమ్మెద స్వభావ వర్ణనచే ఇది స్వభావోక్తి జాతి.

2 వర్ణించబడే వస్తువు యొక్క జాతిలక్షణం అంటే స్వరూప స్వభావాలు తెలపబడేటట్లు సహజ సుందరంగా సాహిత్య స్ఫూర్తి కలిగేటట్లు చెప్పడం జాతి. వర్ణ్యవస్తువు సమకాలీన సమాజంలోని వాస్తవం అయి ఉండాలి ఈ క్రింది పద్యంలో చోరవర్ణన మున్నది.

మిడి గ్రుడ్లును గోర మీసంబులు యయోభు
జములు విస్తీర్ణ వక్షః స్థలంబు
నతి కఠినంబుఁ గాలాంజనాభము నైన
విగ్రహంబును గురుజ వెండ్రుకలును
నీలాంబరంబును నిర్దయ భావంబు
నత్యంత భయదంబు నగుచుఁ దనరు
ఘనతర నిబిడాంధ కార భయంకర
శబర సేనా పురస్సరుఁడు వాలె
ననయ నక్షత్ర రత్న చౌర్యమున కంబ
రంబుఁ బ్రాకె నయత్నిన రజ్జువనఁగ
మెఱసి యసి దీప్తి పుంజంబు మిన్ను ముట్టఁ
బోరుఁ దాకొండు వచ్చి యా సుదతిఁ జేరి. (5-72)

ఇదంతా చోరుని ఘోర రూపాదివర్ణన. మిడి గుడ్లు, కోర మీసాలు ఎత్తైన భుజాలు, విశాలమైన ఎదద, కాలాంజనం వంటి నల్లని శరీరం, గరుకు వెండ్రుకలు, చీకటిలో కలిసిపోయే నల్లని వస్త్రం ధరించాడు. రూపం భయంకరంగా ఉంది. ఇది స్వరూపవర్ణన కనుక జాతి.

3 గర్భిణి అయిన స్త్రీని వర్ణించే ఈ క్రింది పద్యం రూపవర్ణనాత్మకమైన జాతికి ఉదాహరణ.

"మానినీ రత్నంబు మధ్యంబు లోడన
వలుదలై యూరులు చెలువు మిగిలె
సుదతీ లలామంబు చూచుకంబులు నల్లబె

యారుగప్పురి యొప్పురఁ దారుఁగె
నలినీలకుంతల యంగవల్లిక తోడఁ
బలుచగాఁ బైకుల పలుకఁబూని
శీతాంశు బింబాస్య చెయ్యుల తోడన
నలసంబులయ్యె నేత్రాంచలములు
బింబలోచన నడపుల జడను దోఁచె
ఛాయ నెమ్మదిఁ గోర్కులు సందడించెఁ
దరుణి నాలుక చవులకు నెరవువడియె
జెన్ను దలిరుగుచు గర్భద శ్రీ కలమున" (1-23)

4 పూర్వం ప్రతీహారులతో పాటు ప్రతీహారిణులు కూడా ఉండేవారు. వెన్నెలకంటి అన్నయ్యకవి తన కాలం నాటి ప్రతీహారిణి రూపాన్ని ఇలా వివరించాడు.

సీ." చిత్రజాజ్ఞా లక్ష్మి చేతి పూసెలకట్టె
కరణి బెత్తము గేలఁ గరము మెఱయ
గనక కుంభములపైఁ గాయు వెన్నెలవోలెఁ
జన్నులఁ జందనచర్చ దనరఁ
జరులాలసాలాసంగి శారదాభ్రము వోలెఁ
గట్టిన వెలిపట్టు పుట్టమరయ
వదనేందునకుఁ బొంచి యొదిగిన రాహువుఁ
గర్ణభాగమున ఖడ్గంబు వేల
రమణీశిఖామణి యున్న శృంగార రసమయిలీల

మట్యెపైఁ గరజానుశ్ర లాంద్ర మొకర
యల్లనల్లన యా ప్రతీహార కాంత
వినయ మెసఁగంగ నిల్చి విన్నవించె" (6-4)

చేతిలో వెత్రం ధరించింది. వక్షస్థలం మీద చందనం పూసుకున్నది తెల్లని పట్టుచీర ధరించింది. నడుమున దట్టీకి కట్టిన ఖడ్గము వ్రేలాడుతున్నది. ఈ పద్యంలో రూపవర్ణనచేత జాతి నిరూపణ జరిగింది. ధరించిన వస్తువులకు శృంగార రస స్ఫోరకమైన ఉపమాలంకారాలను కూర్చి ఆమె శృంగార రస స్వరూపిణిలాగా ఉన్నదనటంలో చమత్కారం చూరు చేసుకొన్నది.

## 4.6. సకల నీతి కథానిధానములో జాతి వర్ణన

1 క. "అతివినయం బల్పాంతము
ప్రతి పరిచయ మధిక మిత్ర వాత్సల్యమతి
స్తుతి చేయుట యివి ధూర్త
ప్రకృతికి చిహ్నములు (తెలియ నందెవ్వరికిన్" (2-358)

ధూర్తుడు ఎప్పుడు అతివినయాన్ని ప్రదర్శిస్తాడు, అతిపరిచయాన్ని నటిస్తాడు. మిత్రత్వాన్ని, వాత్సల్యాన్ని ఎంతగానో పైకి ప్రకటిస్తాడు. బాగా పొగుడుతాడు. ఇవన్నీ ధూర్తుల లక్షణాలు. ఈ గుణాలను కనబరచి ఎదుటి వాళ్ళను మోసగిస్తాడు. ధూర్త స్వభావ వివరణచే ఇది జాతి.

2 వారాంగన స్వభావాన్ని గురించి వర్ణించే ఈ రెండు పద్యాలలో జాతియొక్క చమత్కారాలు మిళితమై ఉన్నాయి.

సీ. "కౌగిలి నొకనికి నిచ్చుఁ గామించు నొకనిని
నలుగు నొకనితోడఁ గలియు నొకనిఁ
బలుకు నొకనితోడఁ బులకించు నొకనిఁ
దర్శించు నొకనిఁ దగులు నొకని
నొకని రమ్మని పిల్చు నొకని కాసలు చూపు
కనుసన్న నొకనికిఁ గాంక్ష సేయు
సన్నించు నొకనిఁ బంతము చెప్పు నొకనికిఁ
బ్రియుకుఁ వేరొకని దిక్కు చూచు

తడవ్వ నాకట్టని మనమునఁ దలఁచు నాకని
వన్నె యొకనికి నాకనికి వలపుఁ జెప్పు
నిండ నాకఁడుండు నాకని బాసిండ(?) గలయు
వారవనితలఁ దెలియ నెవ్వారు గలరు ''     (2-330)

వారకాంతల పటయండితిని ద్వివిధాలుగా మెచ్చించాలి. పై వారకాంతల చేష్టల వర్ణనలూ జాలి, సామాజికంగా బాధాకర నడువడికను చెయ్యడంచేత వార్త, ఉక్తి చమత్కారం ఉన్నాయి.

"వెకుల బూటకంగల వెలఁదియైన
యొక్కామిని యేలఁ దమనమ్మునకును దా
దక్కఁగఁ దలఁచిన పసిఁడి కొఁ
దకుగను నది లేక యున్నఁ దక్కక తకునే. "     (2-331)

ఎంతయుండి విటులలో కలిసి మెలసి తిరిగినా ఎవరికో దక్కదు బంగారానికో దక్కితే దక్కుతుంది. లేకపోతే దానికి లేదు. ఇది వారి స్వభావం

3 " ఉద్యోగాన్వితుఁడగునే
సద్యః ఫల మిష్టభోగ సంపదలబ్బున్
వేద్యముల గుహ్యములుని
రుద్యోగికి కార్యజాల మూరక పోతియున్ "     (3-119)

ఉద్యోగస్తునికి ఇష్టమైన భోగాలు, సంపదలు, అన్నీ చేకూరతాయి. నిరుద్యోగికి ఏపని చేసినా ఫలితం సిద్ధించక, పనులన్నీ ఊరకే చెడిపోతాయి. అందుకే ఉద్యోగం పురుషలక్షణం అన్నారు పెద్దలు.

నిరుద్యోగికీ , ఉద్యోగికీ భేదాన్ని చెప్పే యాంత్రిక కార్యసిద్ధి ఫలితాలను వివరించటంలో జాతి, నీతి ఉన్నాయి.

4 "చుట్టల యని కలకాలమిని
పెట్టిన ద్రవ్యములు మెసఁగి ప్రియముడుగ యదిన
అట్టొకటి ప్రభువు మీదనుఁ
కట్టుక మతి చనరు గ్రామకరుల (?) లభంగిన్" (3-229)

చుట్టాలమంటూ చేరి పెట్టినదంతా తృప్తిగా కడుపునిండా భుజించేసి, ఆ తినటం అయిపోయాక పోతూపోతూ పెట్టినవాడికి అట్టు కటి కట్టిపోతారు గ్రామ కరుల లాంటివారు ఈ చుట్టాలు. చుట్టాల ప్రవృత్తిచే ఇది జాతి. లోకవర్తనంచేత వార్త.

5 కం. "ఒక పరిఁ జెప్పిన కార్యము
వికలము గాకుండ వ్రాసి విద్యాఢ్యుఁడై
సకల జనంబులు పొగడఁగ
సకలజ్ఞుఁడు కరణమనఁగ జను లోకమునన్" (4-31)

ఒక్కసారి చెప్పగానే విని, పని చెడిపోకుండా జాగ్రత్తగా రాసి విద్యావంతుడై ప్రజల మన్ననలంది సకలజ్ఞుడుగా కరణం వ్యవహరిస్తాడు. కరణీకం చేసేవాడు ఎంత మేధావి. విద్యావంతుడో వివరించాడు [illegible]. ఉపమానంగా జాతి ఉన్నది. సమకాలీనమైన కరణాల నేర్పరితనం కూడ చెప్పబడటం చేత వార్త.

6 క.॥ "బలయుతుఁడై యింగిత చే
ష్టలు దెలిసి కురూపిగాక శౌచాఢ్యుఁడై
యల పెంపుగక నృపహిత గతి
కలవఁడు ప్రతీహారి సుజనుఁడని పొగడు వసుధన్" (4-32)

ప్రతీహారిగా ఉద్యోగం చేసేవాడికి కావలసిన అర్హతలు ఇవి: బలవంతుడై ఉండటం, ఇంగిత జ్ఞానం కలిగి ఉండటం, కురూపి కాకపోవటం, శుచి-శుభ్రం, ప్రశాంతత కలిగి ఉండటం, అయ్యుతేక రాజుహితం కొరకు కష్టపడగలగటం. ఇవి ప్రతీహారులకుండవలసిన లక్షణాలు. ఈ పద్యంలో జాతివార్తలు కలిసి ఉన్నాయి.

7 క.॥ "కులశీల సత్యధర్మము
లలవడి తను నెదిరి నెఱిఁగి యౌనాననగన్
లలిత ప్రవీణ గుణములు
గలవాఁ డధిపతికి రాచకార్యము నడుపన్" (4-33)

రాచకార్యాలు నడిపే ఉద్యోగికి కావలసిన అర్హతలు చెప్పబడటం చేత ఇందులో జాతి, వార్తలు కలసి ఉన్నాయి. కులము, శీలము, సత్య పాలన, ధర్మవర్తన, తను ఏమిటో, ఎదుటివారు ఏమిటో తెలుసుకొని ఔననగల లలిత గుణము గల సౌమ్యుడైతే బాగు. రాచకొలువులో ఉద్యోగాలకు చిన్నవైనా గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవటం తెలిసి ఉండాలి.

8 క.వ. "ఆయుర్వేద చికిత్సో

పాయంబులు తెలిసి చదివి యార్యశ్లాఘ్యంబున్

గాయ సుకుమారతయుఁ గల

ధీయుక్తుఁడు వైద్యమునకు దేవర గాఁడే" (4-34)

ఆయుర్వేద వైద్యాన్ని అధ్యయనం చేసినవాడు. అంతేకాక ఆ చికిత్స ఉపాయాలు తెలిసినవాడు, మంచితనం గౌరవం సంపాదించినవాడు సుకుమార శరీరుడు, బుద్ధికుశలుడు అయిన వైద్యుడు. ఆ వైద్యానికి దేవుని లాంటి వాడు. ఇవన్నీ వైద్యుని గుణగణాలు. వైద్యవృత్తికి కావలసిన లక్షణాలు.

9 "మతిగలిగి ధైర్యవిద్యా

స్థితుఁడై తగుమాటలాడు నేర్పెఱిఁగి పరే

ంగితములఁ గనుగొని మెలఁగెడు

నతఁడు మహీపతికి యాప్తయగు సచివుఁడగున్" (4-30)

ఆప్తంగా ఉండే ఉద్యోగికి మంచి తెలివితేటలు, ధైర్యం, విద్యాసంపన్నత, సందర్భానికి తగినట్లు మాట్లాడగలిగిన నేర్పు, ఇతరులను అర్థం చేసుకొనే ఇంగిత జ్ఞానం, సమయానుకూలంగా తెలుసుకొని మెలిగే తెలివిగల ప్రవర్తన మొదలైన లక్షణాలుండాలి. ఈ పద్యంలో ఉద్యోగి లక్షణాల వివరణ జాతి వార్తలు ఉన్నాయి.

10 అపహార వర్ణకథలో చౌర్యవృత్తి గురించి వివరించాడు -

చ. "బలపము గావిచీరయును బంతి కసీసపు గోక, బొంకుబేమం

ధుల ముడి సన్ని సంధాతి చతుష్టయము దీప విలోకి పేటికకు
కరుల వదనంబు కచ్చె సెల కట్టియు, మూడు సిరుబు సన్నచె
ప్పులు దాన కోల వాలుకయు భూషణ రాజిగ జారమూర్తియై
(4-186)

గోడ బ్రాల వ్రాసి కూర్చుండి భూమికి
మొకాటి గోడ నేల చెక్కె త్రవ్వి,
కనుము చేసి లోనఁ గాళ్లను మును సాచి
యరసి బొజ్జ యొత్తు మంత దేవి (4-187)

కాకను పైకి జారిపోనివ్వని కానిబోసిన పంచవలె కట్టి బొక్కెమందుల ముడి లోను, దీపాలను ఆర్పేటి పురుగుల పెట్టెలో, కుక్కలను నోరుమూయించటానికి కచ్చసెలకట్టి, ముఖాన్ని దాచుకునే నెల్లు గుడ్డ, గట్టిగా రాకుండా ఉండటానికి సన్నచెప్పులు, దోసకోల ఇన్ని ఆభరణాలు అలంకారాలలో ఆ దొంగ వృత్తికోసం బయల్దేరాడు. కన్నం వేయదల్చిన ఇంటిగోడకి చేరబడి (గోడ బ్రాల) కూర్చుండి భూమికి మొకాటి గోడ నేలను చెక్కి త్రవ్వి, కన్నం చేసి లోపలికి కాళ్లు పోనిచ్చి తరువాత తన శరీరమంతా పోనిచ్చి బొజ్జ అంతా దీప్తకొన్నాడు.

11 ఈ క్రింది పద్యాలలో వివిధ ప్రాణుల జాతి లక్షణాలలో మంచి వాటిని వివరించి, వాటిని మానవుడు అనుకరించాలనే నీతిని బోధించాడు కవి. ఈ పద్యాలు జాతి నీతులకు మంచి ఉదాహరణాలు. జంతువుల స్వభావ వర్ణన వలన 'జాతి', ఉపదేశ ప్రయోజకమైన నీతి ఉన్నాయి.

క. "కాలమున మేలుకాంచుటయు
నాలంబునఁ బారకునికి నాప్తులకెల్లన్
బాలిడుట బలిమి రతియును
నాలును కుక్కుటము నందు నరుడెఱుఁగదగున్" (4-42)

సకాలంలో మేలుకోవటం యుద్ధంలో పారిపోకుండా నిలబడటం, ఆప్తులకు అందరికీ ఆహారాన్ని భాగాన్ని పంచటం, బలిమి రతి సల్పడం ఇవన్నీ కోడి చేష్టలు. ఉదయాన్నే నిద్ర లేవటం ఆరోగ్యదాయకం. ఈ ఆరోగ్యకరమైన పనులన్నీ మానవుడు కోడి నుండి నేర్చుకోవాలనే నీతి, కోడి వర్తన వివరణ చే జాతి ఉన్నాయి.

"రతి గూఢత్వము దూర
ష్టి(?) యునుఁ గాలమున గ్రాస సంగ్రహము ప్రమా
దిత లేమి యనాలస్యముఁ
బలివచ్చును కాకియందుఁ బంచ గుణంబుల్" (4-43)

రతిని రహస్యంగా జరపటం, దూరదృష్టి, ఆహారం దొరికిన రోజుల్లోనే బాగా సంపాదించి దాచుకోవటం ప్రమాదం (పొరపాటు) లేకుండా బతకటం, అలసత్వం (సోమరితనం) లేకుండానే పనులు చేయటం ఇవన్నీ కాకి జాతి లక్షణాలు. వీటిని కూడా మానవుడు నేర్చుకోవాలి.

"వైశంబ మేలుకాంచుటయు
నాలస్యము స్వల్పభుక్తి యధికరతి హితమున్
మేటియగు నిద్ర శౌర్యము
కౌలేయ గుణంబులారు కని మనవలయున్" (4-44)

వేళకు మేలుకోవటం, ఆలస్యం చేయక పోవటం, కొంచెంగా ఆహారాన్ని తినటం, యజమాని మేలు కోరటం, మంచి నిద్ర పోవటం, శౌర్యము అనే ఆరు గుణాలు జాతి కుక్కలలో ఉంటాయి. వీటిని కూడ మానవుడు అలవరచు కోవాలి.

"అలసియును మోపు మోయుట
చలికిని వేడిమికి నోర్చు చనుటయు తుష్టిన్
మెలగుటయు గార్దభమున కు(
గల గుణములు నరులు మూడు గని కావలయున్" (4-45)

అలుపోర్చి పనిచేసే గుణం గాడిదనుండి నేర్చుకోవాలి. గాడిద అలసిపోయినప్పటికీ మోపు మోస్తుంది. చలికి వేడికి చలించదు. శీతోష్ణ సుఖదుఃఖాలలో సమభావ వ్యవహారాన్ని [illegible] గాడిద నుండే నేర్చుకోవాలి

12 విక్రమార్క కథలో పేద బ్రాహ్మణునితో అతని భార్య వ్యాకులములు లేని ఫలము నిష్ప్రయోజనమని ధనముల మీద జగత్తని వివరించింది.

"ధనము గలవాడె పుణ్యుడు
ధనమే సౌభాగ్య కరము ధర్మస్థితికిన్
ధనమే మూలము గావున
ధనహీనుండె వ్యర్థుడు ప్రాణాలనుండియున్నన్" (1-79)

అని ధనవంతునికే పుణ్యం పురుషార్థం లభిస్తాయని, ధనము లేనివాడు

జీవన్మృతుడని వివరించాడు. ధనవంతుని స్థితికి నిర్ధనుని అవస్థను వివరించిన ఈ పద్యంలో 'జాతి' ఉన్నది. ఈ క్రింది పద్యం కూడా అటువంటిదే.

13 "పసిడి గలుగు వాని పలుకులు పలుకులు
పసిడి గలుగ వాని బలిమి బలిమి
పసిడి గలుగు వాని బలగంబు బలగంబు
పసిడి లేని గుణియు బాడియతడు" (1-80)

సంపద లేని వాడికి మంచి గుణాలున్నా వాడు పాపాత్ముడే. ఈ పద్యంలో వ్యంగ్య చమత్కారం ఉన్నది. సమాజంలో డబ్బున్నవాడిదే రాజ్యం. వాడు చెప్పిందే వేదం. అదే చెల్లుబాటు ధనవంతుడికున్న విలువను వివరించే ఈ పద్యంలో జాతి, నీతి, సత్యగతమైన చమత్కారం ఉన్నాయి.

14 "ఒక నేత్రము నేత్రంబే
యొక పుత్రుడు పుత్రకుండె యూహింపంగా
నకట బహుసుతులు గావక
యొక సుతునింగనుట, లేక యుండుట గాదే" (2-241)

ఒకపుత్రుడు పుత్రుడు కాదు అని సామాజిక నీతి వర్ణన చేత జాతి, నీతి ఉన్నాయి. అలంకారికంగా చెప్పడంవల్ల చమత్కారం ఉంది.

15 "సంతానము సుఖహేతువు
సంతానము మోక్ష సిద్ధి సాధన మగుటన్
సంతతి వడయగ వలయును

సంతానము లేమి నరక సాధన గాదే" (2-263)

సంతానాన్ని వృద్ధి చేయక పోతే పితృదేవతల ఋణం తీరదు. ఋణత్రయం తీరనిదే మోక్షం సిద్ధించదు. ఇక ఇహలోక విషయాలలో సౌఖ్యాలకు కారణం సంతానమే. పుత్ర సంతతి లేకపోతే పున్నామ నరకాన బడతారు. ఈ పద్యం జాతికి, నీతికి జీవాలయము. ఆనాటి సంఘంలో సంతాన వంతులు కాని వారికి ఎటువంటి ఫలితాలు ఇహలోక పరలోకాలలో ప్రాప్తిస్తాయో ఈ పద్యంలో అలతి అలతి పదాలలో వివరించబడింది.

16 "చక్కనిదైనను గుణాయుతు

మిక్కిలిగా హృదయమిచ్చి మెలగెడి దైనన్

మక్కువ సేయక పరసతి

దిక్కు గనుంగానని వాడె ధీరుడు సుమ్మీ" (2-252)

అందచందాలున్నా, హృదయమిచ్చి అన్యోన్యంగా ఉండేదైనా సరే ఆ పరస్త్రీని కన్నెత్తి చూడరాదన్నది నియమం. ఇందులో నీతి, జాతి ఉన్నాయి

## 5.0. శ్రీనాథయుగపు కథాకావ్యాలలో వార్త

వార్త అంటే 'సమకాలీన సామాజిక జనజీవన చిత్రణ' అని 3.3.3. (పుట:110) లో చెప్పటం జరిగింది. ఈ అధ్యాయంలో శ్రీనాథ యుగపు కథాకావ్యాలలోని వార్త చిత్రణ ఏవిధంగా జరిగిందో ప్రదర్శించ బడుతుంది.

## 5.1. విక్రమార్క చరిత్రములో వార్త చిత్రణ

1. కవి తన సమకాలీన సమాజంలోని వివిధ అంశాలను సందర్భానుగుణంగా చెప్పి కథను నడిపిస్తాడు. ఉదాహరణకు కథాభాగంలో వీలుచేసుకొని వస్త్రవిశేషాలు, శాస్త్రవిశేషాలు, ఆనాటి ప్రజల అలవాట్లు మొదలైనవి వివరించటం. జక్కన తన సమకాలీన వ్యవస్థను 'విక్రమార్కచరిత్ర'లో రూపు కట్టించాడు. ఆ కాలంలో కాంతలు వివిధరకాల దోహద క్రియలను చేసేవారు. ఈ దోహద క్రియలవలన పుష్పించని ఆయా జాతుల వృక్షాలు పుష్పిస్తాయి. ఈ క్రింది పద్యంలో ఏయే తరువులు ఎటువంటి చర్యల వలన పుష్పిస్తాయో వివరించాడు -

సీ." బాల రసాలంబు పైఁ గేలు సాఁపదు,
తిలకించి చూడదు తిలక తరువు
సంపెంగె ముఖరాగ సంపద నలరింప
దదు గనకొక్కము నెక్కె యడర నీదు
పొంత పెంపార్పఁ జూపదు ప్రియాళువుఁ జేరి

కుచవీథిఁ గూర్చుచు కురవకంబు
కర్ణికారముఁ బాడఁగన్న మాటాడుచు
సింధువారము మీఁదఁ జేర్చ దూర్చు
తే. ననుచు సురపొన్నఁ గనుఁగొన్న నవ్వుదెప్పుడు
పొగడఁ బుక్కిటి మధువునఁ బ్రోదిసేయ
నిందుముఖి దోహద క్రీడ లీల విడిచె
నలరు విలుకాని ముఖుల కాల్వ నుతికి"

(విక్రమార్క చరిత్ర 1-133)

మామిడిని చేతితో తాకటం, తిలక తరువుని తిలకించి చూడటం, సంపెంగను చూడటం, అశోకమును పాదముతో తాడనము చేయటం, ప్రియాళువు (మొరటి) వద్దకు వెళ్ళి పాట పాడటం, కురవకమును కౌగిలించటం, కర్ణికారము (కొండగోగు)ను చూచి మాట్లాడటం, సింధువారము (వావిలి) నకు ముఖానిల స్పర్శ కలిగించటం, సురపొన్నను చూచి నవ్వటం, పొగడ మీద పుక్కిటిలో మధువును ఉమియటం. ఇవన్నీ దోహద క్రియలని శాస్త్రాలు చెబుతున్నాయి.* శాస్త్రాంశాల వివరాలన్నీ పార్ట్ 2లో అభివర్ణించను.

---

* "స్త్రీణాం స్పర్శాత్ ప్రియంగు ర్వికసతి బకులః శీధు, గండూష సేకాత్ పాదాఘాతా దశోకః, తిలక కురుబకౌ వీక్షణాలింగనాభ్యామ్. మందారో నర్మవాక్యాత్ పటు మృదు హసనాత్ చంపకో వక్త్ర వాతాచ్చూతో గీతాన్నమేరుః వికసతి చ పురో నర్తనాత్ కర్ణికారః" (వాచస్పత్యమ్ - పుట: 3769)

కాపున ఈ పద్యంలో పూర్తి వివరణమున్నది. మన్మథ బాణాల బారికి లోలోపల భయమంది నాయిక దోహద క్రియలను మానివదని అనటంలో ఉక్తిచమత్కారం భాసిస్తున్నది.

2 ఆంధ్రులలోని గురుకులాలలో అభ్యసించే విద్యల గురించి

సీ. వేదశాస్త్ర పురాణ వివిధాగమంబులు... తేజమున నొప్పు భట్టి ద్వితీయు డగుచు విక్రమాదిత్యుని కసమాన విక్రముండు" (1-190) అని వివరించాడు.

ఆకాలంలో వేదశాస్త్ర, పురాణ, ఆగమాధ్యయనం, కావ్య, నాటక అలంకారిక శాస్త్రాలను ఆమూలకంగా నేర్వటం, ధర్మశాస్త్రం, అర్థశాస్త్రం, కామశాస్త్రాది విషయాలను కూలంకషంగా అభ్యసించటం, వివిధ వాహనాల ఆరోహణా అవరోహణాల మర్మకర్మాదికము, నృత్య గీతాది లలిత కళాశాస్త్రాల అధ్యయనం చేసి విద్యార్థులు జ్ఞానార్జన చేసేవారు. ఈ అధ్యయన శాస్త్రాల వివరాలు బట్టి సమకాలీన విద్యావిధానం చెప్పబడటం వల్ల ఇక్కడ వాస్తవ చిత్రణ జరిగింది.

ఈ అంశాలను క్షుణ్ణంగా నేర్వడంలో భట్టి విక్రమార్కులు ఇద్దరూ నేర్చినా. విక్రమార్కుడిది ప్రథమ స్థానం, భట్టికి ద్వితీయ స్థానం అని ఒకే పద్యంలో ఇరువురి రాజకుమారుల విద్యార్జన క్రమాన్ని వివరించి, ఔచిత్య పరమైన చమత్కారాన్ని పొందించాడు ఇక్కడ. భట్టి, విక్రమార్కుల విద్యాభ్యాసాన్ని రెండు పద్యాలలో వేర్వేరుగా నడిపించక ఒకే పద్యంలో నడిపించి వారి స్థానాలను నిర్ణయించటంలో ఆ రాజకుమారులిరువురి శౌర్య పరాక్రమాల వివరణ భేదాన్ని చెప్పే చమత్కారాన్ని కూడ సాధించాడు కవి.

3 ఆసనాలలోని మర్మాలు తెలుసుకోవటం, భూతశుద్ధి, మంత్ర సిద్ధులు - అస్త్రశస్త్రాలు మొదలైనవి ఉపదేశంలో గురుముఖతః తీసుకోవటం ఆచార

మంత్రోపదేశం తరువాత ఆ అధిదేవతలకు ఆయుధాలకు బలులు, జప హోమాలు జరపడం ఇవన్నీ ఆక్కన కాలంలో ఉన్నాయి.

సీ॥ సిద్ధాదులగు కోష్ఠసీమలు పరికించి
నామానుగుణము నిర్ణయము చేసి
యథోచిత దీక్షాకాల మూహించి యథాశిక్షఁ
జేసి జీవస్థాన సిద్ధి దెలిపి
కూర్మాసనాదుల మర్మంబు లెఱిఁగించి
యష్టాంగ వివరణం బాచరించి
భూతశుద్ధి తెఱంగు బోధించి మాతృకా
విన్యాస సరణి యుపన్యసించి
తే. యావరణ శక్తి పీఠాది దైవతములు
బలులు జపహోమ లక్షణావళులు సెప్పి
సప్రయోగోప సంహరణ ప్రవీణుఁ
జేసి, బ్రహ్మాస్త్ర మిచ్చె నబ్జాసనుండు." (2-36)

విక్రమార్కుడు బ్రహ్మలోకానికి వెళ్లాడు. అతని పరాక్రమానికి మెచ్చి బ్రహ్మ, బ్రహ్మాస్త్రాన్ని ప్రసాదించారు. కోష్ఠసీమలు పరిశీలించి, నామానుగుణంగా వాటిని నిర్ణయించి, దీక్షకు సరియైన కాలనిర్ణయం చేసి దీక్ష ఇచ్చిన తరువాత జీవస్థాన సిద్ధి అంటే ఎక్కడ కోరిక ఈడేరునో ఆ అంశాన్ని వివరించాలి. ఆ సిద్ధి పొందదలచిన వానికి కూర్మాసనం మొదలైన ఆసన మర్మాలు తెలియాలి. అష్టాంగాలను వివరించి చెప్పాలి. భూత శుద్ధి ఎప్పుడు? ఎలా చేయాలో తెలియజేయాలి. మాతృకలు (బ్రాహ్మి,

మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ ఇవి సప్త మాతృకలు) వాటి పూజా విధానం, ఆవరణ, ఆ ఆవరణాల్లో ఉండే శక్తులు, ఆ ఆవరణాలలోని బీజాక్షరాలు, బీజాక్షరానికి నిర్దేశించబడిన అధిదేవతలు, ఆయా దేవతలకు జరపాల్సిన బలులు, జపాలు, హోమాలు, తర్పణాలు మొదలైన శాంతి కార్యాలు తెలుసుకొన్నవాడే సిద్ధిపొందటానికి అర్హుడౌతాడు. మంత్ర పూరితమైన ఆయుధాలు లేదా అస్త్రాలకు ప్రయోగం, ఉపసంహారం తెలిసి ఉండాలి. ఆయా శక్తులు క్షుద్రం, సాత్త్విక శక్తి మొదలైన. విధాలుగా ఉండి సాధన వల్ల లోబడతాయని వాటికి బలులు మొదలైన శాంతులు చేసి సాధించాలని ఆనాటి ప్రజలలోని నమ్మకం. క్షుద్ర మంత్ర తంత్ర విద్యలకు [illegible] కాలంలో ఉన్న విలువను వివరించటం వల్ల ఈ పద్యంలోని వార్త ఉన్నది.

4 విక్రమార్కుడు ఇంద్రసభకు న్యాయ నిర్ణేతగా వెళ్ళాడు. రంభ ఊర్వశుల నాట్యాన్ని వీక్షించి ఊర్వశి నాట్యాన్ని శాస్త్రబద్ధమని నిర్ణయించాడు.

సీ. శృంగార మేపార రంగవల్లిక యందు
గీత సామగ్రి యంగీకరించి
కరతలామలకంబు గాఁ గరాంబుజయుల
సర్వమాత్రాంతరంబు నభినయించి
భావింప నరుదైన భావమర్మంబులు
మెలఁగుఁ జూపులలోన మేళవించి

తాన మానములలోఁ దాళ నిర్ణయ తేలఁ
జరణ పల్లవముల సంగ్రహించి
తే. యఖిలమును మెచ్చ ప్రత్యక్ష మైనయట్టి
నాట్య విద్యాధి దేవత నాఁ దనర్చి
భరత శాస్త్ర మర్మజ్ఞ యా ప్రౌఢ మెఱసె
నూర్వశీకాంత వేల్పుఁ బేరోలగమున." (2-91)

ఇరువురి నృత్యం అద్భుతంగానే ఉన్నా ఆ ఇద్దరిలోను మేటిగా ఊర్వశిని నిర్ణయించాడు విక్రమార్కుడు. శాస్త్ర సమ్మతమైన విధానానికి అనుగుణంగా ఈ నిర్ణయం ఉంది. రంభ సర్వాఙ్గంబుల నటనా చాతురిలో ప్రౌఢనని గర్వంతో శాస్త్ర విరుద్ధంగా నర్తించింది.

ఊర్వశి శృంగార రసాన్ని మేళవించిన గీతికలో. అర్థానికి తగినట్లుగా ముద్రలు పడుతూ, అడుగులు వేస్తూ, అరుదైన భావ మర్మాలను చూపులలో మేళవించి తాన మానములలో, తాళలయకు అనుగుణంగా పాదాభినయం చేస్తూ భరత శాస్త్ర మర్మజ్ఞురాలైన ప్రౌఢలా నాట్య విద్యాధి దేవతలా ఊర్వశి ఆడింది. భరత నాట్యం అభినయ ప్రధానమైనది. భావ మర్మాలను చూపులతో అభినయించటమే కష్టం. అయినాను అరుదైన భావాలను అభినయించింది. అభినయంతోపాటు లయవిన్యాసాన్ని అంతే ప్రాధాన్యంగా చూపింది. ఇక రంభ నాట్యంలో అభినయ కౌశలమే లేదు. అభినయ కౌశలం లేని నాట్యం రసాస్వాదన లేని శబ్దాడంబర కావ్యం లాంటిది. ఒట్టి కదలికలు మాత్రమే నాట్యమనిపించవు.

ఈ పద్యాలలో జాతి వార్తలున్నాయి. జక్కన కాలంలో భరత నాట్యానికి ఉన్న ప్రాశస్త్యం ఎంతటిదో తెలుస్తున్నది. ఆంగికాభినయాల తో పాటు, గీత సామగ్రి భావమూన, తాళనిర్ణయాలు తదనుగుణంగా ముద్రలు అడుగులు వేయటం అన్న భరతనాట్య శాస్త్ర వివరణను బట్టి వార్త విశదమవుతున్నది. ఇక నాట్యవిద్యాధి దేవతగా నర్తకి నాట్యవిలాస వర్ణనచే జాతి కూడ వర్ణితమైనది.

5 వర్షఋతువు వర్ణన సందర్భంలో ప్రజలు ప్రకృతి మార్పులను కొన్నింటిని వర్షసూచనలుగా భావించటాన్ని వివరించారు. ఈ విధమైన వర్ణన శ్రీనాథుని హరవిలాసంలో కూడ ఉన్నది.

సీ. "గగన రత్నము కట్టు మొగులలో నుదయించెఁ
జరమ దిక్కునఁ దోఁచె శక్రధనువు
పూర్వాపర వ్యాప్తిఁ బొలుపారె జలరేఖ
లాలోలగతి వీచె మూలగాలి
మెఱుఁగు మొత్తంబులు మెఱసె నుత్తరమునఁ
గడఁగె దక్షిణపు మేఘముల గములు
ప్రాలేయ భానుఁడు పరివేష గతుఁడయ్యెఁ
దారకంబులు నింగి సంచరించె

తే. నెఱల పెనుపట్టె నేలపైఁ గాలుఁ బొచ్చె
మొనసి చీమల గమి గ్రుడ్లు మోవఁ దొడఁగెఁ
కుజము కానగొమ్మ డిగి క్రింది కొమ్మమీఁది

నిలువుఁ గైకాను పులుఁగుల యెలుగు లెచ్చె." (4-27)

ఆకాశంలో కఱ్ఱుమొగులు (మేఘాలు) దొంతరలుగా ఏర్పడినాయి. పశ్చిమ దిశలో ఇంద్రధనుస్సు ఏర్పడింది. తూర్పునుండి పడమటి వరకు ఆకాశంలో జలరేఖ కనబడింది. మూలగాలి లోలోగతిగా వీచింది. ఉత్తర దిక్కున మెరుపులు మెరిసాయి. సూర్యుడు ఎండవేడిమి లేక ఉన్నాడు. సూర్యుని చుట్టూ పరివేషము (వరదగుడి, గాలిగుడి) కట్టింది. వర్షానికై ఎదురు చూస్తూ చాతక పక్షులు ఆనందంలో నింగికి ఎగసాయి, చెదలు పట్టాయి. నేలపై పొర్లాయి. చీమలు గుంపులుగా పోతున్నాయి. పక్షులు చెట్ల పైకొమ్మల నుండి దిగి కిందికొమ్మలపై నిలిచి కూతలు పెడుతున్నాయి. ఇవన్నీ వర్షాగమన సూచనలే.

6 "తూనీఁగలాడెఁ దోయనిధిఁ దోరపు మ్రోఁత జనించెఁ, బంక్తులై
కానఁబడెన్ బలాకములు, కప్పయెలుంగు చెలంగె నిర్జల
స్థానము లందుఁ, గుంజము తుదం గృకలాసము నిల్చి నింగికై
యానన మెత్తె, భూమిరజ మంగములన్ జెరయించెఁ బిచ్చుకల్." (4-28)

తూనీగలు తిరగటం, ఆకాశంలో ఉరుములు ఉరమటం, కొక్కెరలు (కొంగలు) బారులుగా ఆకాశంలో సంచరించటం, నీళ్ళులేని ప్రాంతాలలో నుండి కప్పలు పెద్ద పెట్టున అరవటం, చెట్టు కొమ్మ చిట్ట చివర నిలిచి తొండ తలయెత్తి ఆకాశాన్ని చూడటం, పిచ్చుకలు మట్టిలో పొర్లటం ఇవన్నీ వర్షాగమన సూచనలు. కవి తన కాలంనాటి ప్రజల నమ్మకాలను వివరించాడు. ఇది ప్రకృతి వర్ణన వర్షారంభానికి ముందు ఉండే యదార్థ వాతావరణము. వర్షసూచనలుగా ప్రజల

భావించిన అంశాలను వివరించి పై పద్యాలలా వార్తా కథనాన్ని చూపించారు జక్కన.

7 సీ. "మించు కన్నుల గొరగించు రాజాన్నంబు
నుపయింపరాని సద్యోఘృతంబు
నవ్యలేప మానంబులగు పిండివంటలు
నుజ్జ్వలంబై యొప్పు నాలుపుఁ బప్పు
మది కింపుఁ జెందు కమ్మని పదార్థంబులు
బహుపాక రుచులైన పాయసములుఁ
దగు వాసనా వాసితములైన పచ్చళ్లు
వడియఁ గట్టిన యానవాల పెరుఁగు

తే. సరస మధుర రసావళీ సముదయములు
పంచసార సమంచిత పానకములుఁ
గమ్మకస్తూరి నెత్తావిఁ గైపు చేసి
యూరుఁగాయలుఁ జల్లని యుదకములును" (4-188)

వ. "మరియుఁ బచనరచనా రంజితంబులగు ...." (4-189)

పై పద్యంలోను, వచనంలోనూ రాజభోజన వర్ణన చేశారు జక్కన. అప్పుడే కాచిన నేయి, పిండివంటలు, పొట్టుతీసిన పప్పుతో వండిన పప్పు. పాయసాలు. సువాసనలతో ఘుమఘుమలాడే పచ్చళ్ళు. నీళ్ళన్నీ వడగట్టారా అన్నట్లు భాసించే గడ్డపెరుగు, తియ్యని మామిళ్ళు, పంచదారలాంటి తియ్యని పానకాలు, కమ్మకస్తూరి వాసనలను మించిన ఊరగాయలు, రాజుగారి విహార విందులో

పెట్టారు. ఇవన్నీ ఒకఎత్తు చల్లని మంచినీళ్ళు ఒకయెత్తు. అది మండు వేసవి అయితే ఇక చెప్పనక్కర లేదు చల్లనీళ్ళ విలువ. ఇవన్నీ శాఖాహారులకి వడ్డించినవి. మాంసాహారులకు రకరకాల మాంస కూరలు, పండిన మంచి మామిడి పళ్ళు, అరటి పళ్ళు. సుగంధ జలాలను పెట్టి తృప్తిపరచి భోజనానంతరం తాంబూలం, వస్త్రాలు, ఆభరణాలతో సత్కరించారట. ఈ అంశాలన్నీ జక్కన కాలం నాటి యాత్రా విశేషాలే, సామాజికాంశాలే.

8 ఈ క్రింది పద్యం కాంచీపుర వర్ణన సందర్భంలోనిది.

సీ. "ఏ వీథిఁ జూచిన నెప్పుడు విద్యార్థుల
వేదశాస్త్రాలాప విలసనంబు
ఏయింటఁ జూచిన నిష్టాన్న భోక్తలై
యతిథులు గావించు నతుల వినుతి
ఏమేడఁ జూచిన నిందీవరాక్షుల
సంగీత విద్యా ప్రసంగ మహిమ
ఏతోటఁ జూచినఁ జూతపోతంబులఁ
కలికి రాచిలుకల కలకలములు

తే. కొలఁకు లెయ్యది చూచినఁ గుముద కమల
కలిత మకరంద నిష్యంద గౌరవంబు
ఎల్ల భాగ్యంబులకుఁ దాన యెల్లయైన
కంచిఁ జూడని కన్నులు కన్నులగునె?" (7-114)

ప్రతి వీథిలోను విద్యార్థులు చేసే వేద శాస్త్ర ఆలాపన విలసనాలు వినబడు

తున్నాయి. ఏ ఇంట్లో చూసినా అతిథులు ఇష్టాన్న భోక్తలై ఆ ఇళ్ళను కీర్తిస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ మేడల పైనుంచి సంగీత విద్వత్ప్రసంగాలు చేసే స్త్రీల కంఠాలు వినబడుతున్నాయి. తోటలన్నీ మామిళ్ళతో పక్షులతో ఇంపుగొలుపుతున్నాయి. వీటిలో కంచి పట్టణ వర్ణనవల్ల జాతి, అక్కడి జన స్రవంతి వివరాలతో పాటు, చమత్కారము భాసిస్తున్నాయి. ఇంతటి పేరొందిన చూడదగిన పట్టణము కాబట్టే కవి కంచిని చూడని కళ్ళు కళ్ళుకావు అన్నారు.

9 ఇంతటి పండితులు నివసించే కంచిలో అధములుకూడ ఉన్నారు. ధనగుప్తుడు అనేవాడు తన డబ్బును దుర్వినియోగం చేశాడని చెప్పిన సందర్భం లోనిది ఈ క్రింది పద్యం.

సీ. " బందికాండ్రకు నిచ్చి పతిరాసకుల కిచ్చి
కూడి యాడెడు ధూర్తకోటి కిచ్చి
కుంటెనీలకు నిచ్చి కోడెనీలకు నిచ్చి
మిన్నక వారకామినుల కిచ్చి
జూదరులకు నిచ్చి ఇచ్చకాండ్రకు నిచ్చి
జారవిలాసినీ సమితి కిచ్చి
యుద్ధగాండ్రుల కిచ్చి యుద్ధమల్లుల కిచ్చి
వారక యుబ్బించు వారి కిచ్చి
తే. మరియు జోగుల కిచ్చి విద్వరుల కిచ్చి
మధుపానముల కిచ్చి పామరుల కిచ్చి

యెల్ల ధనమును ధనగుప్తుఁ డొసఁగ మెచ్చి

పచ్చపయికంబు లేకుండ వెచ్చపఱచె" (7-124)

పురాణ క్షేత్రమైన కంచిలో పండితులు, సంగీత విద్వాంసులతో పాటు దుర్వ్యసనులు కూడ ఉన్నారు. బండిపోటు దొంగలు, పరిహాస సల్లాపాలు చేసి డబ్బు పోగు చేసుకొనేవారు. ఆటగత్తెలు ఆటగాళ్ళు అయిన ధూర్తులు, జారకాంతలు, జూదరులు, చమ్మకాండ్రు (విటులు), జారలు, విలాసినులు, ఇచ్చకాండ్రులు (ఇచ్చకాలాడే వారు), పెద్ద పెద్ద మల్లులు, ఊరికే ఎదుటి వారిని మాటలతో ఉబ్బించి (పొగిడి) డబ్బు కాజేసేవారు, మాయాజోగులు, ఢిమ్మరులు, కూడ ఆ కంచిలో ఎక్కువగానే ఉండేవారు. నానావిధ జన స్వరూపాన్ని వివరించిన ఈ పద్యంలో వార్త ఉన్నది. వీరందరికీ ధనాన్ని ఇచ్చి చేతిలో చిల్లిగవ్వలేకుండా తయారైనాడు ధనగుప్తుడు.

10 సీ. "నిలువుటుత్తము సూడ, నెచ్చెలిలో నాడ

సరసోక్తులకు నవ్వ, సరులు గ్రువ్వఁ

జిత్తరువులు వ్రాయఁ, జిలుకఁ బెంచిలిస్సేయ

సరసాన్నము భుజింప, మరు భజింపఁ

దల్లి చిత్తము పట్టఁ, దారహారము వెట్టఁ

గ్రొవ్విరులు చేరుఁ గూర్పఁ, గురులు దీర్పఁ

గనక సౌధము చేరఁ, గమ్మ జాజులు గోర

నాట్యరంగము ద్రొక్కఁ, నటన కెక్కఁ

తే. హంస నడపింప, జలకేళి కలలింప

వీణె వాయింపఁ, బాన్పుపై విశ్రమింప

నెఱుఁగ; కీల్గొంటు నాఁడాక యేఁడుగాఁగ

బాలవలయంబుఁ జింతించుకే తెత్తెంగి" (4-147)

ఈ పద్యాలలో నాయిక విరహ వర్ణనతోపాటు, ఆనాటి రాకుమార్తెలు నేర్చు విద్యలు, వారి ప్రవర్తన, కాలక్షేపంకోసం వారు చేసే పనులు వివరించటం వలన ఇది వార్తకు ఆలయాలం. పూలమాలలు అల్లడం, చిత్రలేఖనం వ్రాయటం, చిలుక పెళ్ళిళ్లు చేయటం, కేశాలంకరణలు, నాట్యం చేయటం, నటన నటించటం, జిలేబీ, వీణా వాయించటం మొదలైన విషయాలలో వివిధ లలిత కళలలో ఆనాటి అంతఃపురస్త్రీలు నేర్పు సంపాదించేవారని ఇక్కడ వర్ణన వలన తెలుస్తున్నది.

11 "రతిరతిరాజ మూర్తులగు రాముఁడు రాకాయరుండు నాండారుల్

సీత లలితాక్ష బావనుల సేసలు పెట్టిరి, మందమారుతుల్

చెలఁ చలన ప్రసంగములచే నిలరేతర కోరకావలుల్

చతురతఁ జల్లియాడు నవజాతిలతా సరాకారలీలలన్" (7-78)

తరువులపై తీగెలు మెల్లని గాలికి కదులుతూ సంభాషణలు చేస్తుండగా అరవిరిసిన మొగ్గలు చతురతను చల్లి ఆడుకొంటున్నట్లు వధూవరులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకొన్నారు.

తలంబ్రాల ఘట్టంలో వధూవరులకు ఉత్సాహాన్ని కలిగిస్తూ చుట్టూ ఉన్నవాళ్ళంతా ఇరుపక్షాలుగా చేరి రకరకాలుగా ఉచిత ప్రసంగాలను చేస్తుంటారు. ఈ అంశాన్నే ఆలంకారికంగా చెప్పి కవి చమత్కారాన్ని సాధించాడు.

మంద మారుతంలా హాయిని కొలిపే సంభాషణాలతో హారంలా చతురతను చల్లి ఆడుకానే నవజాతి సహకారాల్లాగా అక్షింతలు పోసుకున్నారట. ఈ పద్యంలో జనకన కాలం నాటి తలంబ్రాల వేడుక వర్ణనతో పాటు, ఆలంకారిక చమత్కృతి ఉన్నాయి.

12 రాజధర్మ వివరణ సందర్భంలోని ఈ క్రింది పద్యాలలో వార్త ఉన్నది.

సీ. "పరమ ధర్మజ్ఞుల బ్రాహ్మణ ప్రవరుల
నరసి రక్షింతువే యను దినంబు
... ... ... ... ... ...

తే. ... ... ... ... ... ...

బంధు వర్గంబు బోషింతె బహు విధముల?
సకల వర్ణాశ్రమాచార సరణి తప్ప
కుండ నియమించెదే యథోచితముగను?" (4-7)

క. "సప్తాంగ రక్ష సేయుదె
సప్తోపాయముల బరుల సాధింతె మదిన్
సప్త వ్యసనము లుడుగదె
యాప్తుల రక్షింతె సింహాసనాంక మహీశా" (4-8)

క. "మంత్రంబును రక్షింపుదె
తంత్రాచరణంబులందు దక్షత మతిపై
మంత్రము పరమంత్రి మన
స్తంత్రా సకల ప్రభావ సంపన్నులతోన్" (4-9)

క. "ఆజ్ఞ వెలయింతె దిక్కుల
యజ్ఞాది క్రియల సురల నలరింతువె? నీ
తిజ్ఞుల( బరిపాలింతువె
సుజ్ఞాన పరీక్ష చేసి సుకవుల మనుతే" (4-10)

రాజు బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలి. ప్రజలను కన్నతండ్రిలా పాలించాలి. పరపీడన లేకుండా చేయాలి. దీనులకు దాన ధర్మాలు చేయాలి. రాజంటే ప్రాణం ఇచ్చేవారిని అన్ని విధాల గౌరవించాలి. బంధువర్గాన్ని పోషించాలి. చతుర్విధ వర్ణాశ్రమ ధర్మాల్ని అన్ని విధాల పోషించాలి. అన్ని వర్ణాలవారు వారివారి ధర్మాలను తప్పుచరించకుండా చూసే బాధ్యత కూడ రాజుదే. స్వామి, అమాత్యుడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము అనే ప్రకృతులను లేదా సప్తాంగాలకు రక్షణ కల్పించి, పరిపాలనను కట్టుదిట్టం చేయాలి. సామము, భేదము, దానము, దండము, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలము అనే సప్తోపాయములతో శత్రువులను వశం చేసుకొనగలగాలి. మద్యపానము, స్త్రీ లోలత, మృగవేట, ద్యూతము (ఇవి కామము వలన పుట్టేవి), వాక్పారుష్యము, దండపారుష్యము, అర్థ దూషణము ( ఇవి క్రోధం వలన కలిగేవి) అను సప్త వ్యసనాలను రాజు లేకుండా చూసుకోవాలి. కవులను సంరక్షించాలి. మంత్రాలోచన, స్వదేశరక్షణా తంత్రములలో చిత్తైకాగ్రత కలిగి ఉండాలి. రాజ్యం నలుదిక్కుల తన ఆజ్ఞలు జారీ అవుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలి. యజ్ఞ యాగాదులు నిర్వహించాలి. నీతిజ్ఞులను గౌరవించాలి. సుజ్ఞాన పరీక్ష చేసి సుకవులను ఆదరించాలి. విక్రమార్కునికి వేసిన ఈ కుశల ప్రశ్నలలో రాజనీతి విషయాలు, రాజు యొక్క విధులు, నడవడి లోకజ్ఞత వివరాలెన్నో [illegible]

బలగాలపైన అంశాలివి.

13 ఇక్కడ విక్రమార్క చరిత్ర ద్వితీయాశ్వాసంలో 98 వ వచనం అంతా పోర్త్ కు సంబంధించినది.

"అట్టియెడ నుభయ బలంబుల నుభయబలంబులును..." (2-98) యుద్ధ వేళలందు సైన్య సమూహాలను ఉభయములు, సేనాముఖములు, గణములు, వాహినులు, అక్షౌహిణులు, మొదలైన విధాలుగా విభజించే వారు. సేనాముఖం అంటే సేనకు ముందు భాగంలో ఉండేది. దీనిలో 3 రథాలు, 3 ఏనుగులు, 9 గుర్రాలు, 15 మంది కాల్బలం గలిగిన సేన. గణం లో 27 రథాలు, 27 ఏనుగులు, 81 గుర్రాలు, 135 కాల్బలం ఉంటాయి. వాహినిలో 81 రథాలు, 81 ఏనుగులు, 243 గుర్రాలు, 205 కాల్బలం ఉంటాయి. అక్షౌహిణిలో - 21,870. రథాలు, 81,870 ఏనుగులు, 65,410 గుర్రాలు 1,09,350 కాల్బలం ఉంటాయి. ఇలా విభజించిన సైన్యాలలో సేనాముఖాన్ని సేనాముఖం, గణాన్ని గణం, వాహినిని వాహిని, అక్షౌహిణిని అక్షౌహిణి ఎదుర్కొని యుద్ధం చేసేవారు. ఇది యుద్ధ నియమం.

ఆనాటి వారు వాడిన ఆయుధ విశేషాలనుకూడ ఇక్కడ వివరించాడు. అస్త్రశయము (ఈటె, కుంతము, బల్లెం), శరము (బాణం), కుంతము (బల్లెం) నారసము (అచ్చం ఇనుములో చేసిన బాణాలు) పరిఘము (బాణం, ఇనుపకట్ల 4 మూరలగుదియ పేక దండం) శూలము, కత్తులు బల్లెములు, కుఠారములు (గొడ్డళ్ళు) మొదలైన ఆయుధాలు వాడేవారు. ఇంకా క్షతగాత్రులు వారికి పరిసేవలు మొదలైన వాటి వివరాలవల్ల ఈ

వచనంలో 'వార్త' ఉన్నది.

ప్రాస (ఈటె), పట్టిస (అడ్డకత్తి) పరిఘ, క్షుర (కత్తి), చర్మ (డాలు), బాణాలు, బాణాసన (ధనస్సులు) (2-240) మొదలైన ఆయుధాలను పట్టి యుద్ధసన్నద్ధులయ్యేవారని ఆనాటి సైన్యం వాడే ఆయుధ విశేషాలను జక్కన వివరించాడు. అందుచేత ఈ పద్యంలో కూడ 'వార్త' ఉన్నది.

14 జక్కన అశ్వమేధ యాగ నిర్వహణ గురించి పంచమాశ్వాసంలో వివరించాడు.

వ. "విధ్యుక్త ప్రకారంబుగా మేధ్యాశ్వ బంధన బంధురంబైన యూపంబు చుట్టును ఖాదిరంబులును పాలాశంబులు బైల్వంబులుంగా నాటేసియు, దేవదారు మయంబులు రెండును ... ... ... (5-128)

యూప స్తంభానికి యాగాశ్వాన్ని కట్టేశారు. ఆ యూపస్తంభం చుట్టూతా ఖాదిరములు (కవిరి ఉండలు = తాంబూలంలో కూడ ఉపయోగించు కాచు దీనికి కాచు మొదలైన వస్తువులు చేర్చి చేసిన ఉండ) పాలాశయులు (ఆకుపచ్చనివి) పచ్చిక బయలుగా పరచేసి; రెండు దేవదారు వృక్షాల తరువాత ఒక శ్లేష్మాత్మక (జిగిరి తోడా నెలుపు చెట్టు) వృక్షం చొప్పున ఇరవై ఒకటి గుంజలు (యూపస్తంభాలుగా) నాటి, అలంకారార్థంగా అనేక శాతకుంభ యూపాలను (బంగారు స్తంభాలు) నాటి వాటియందు 100 జలచరాలను, 100 పక్షులను, 100 నాలుగుకాళ్ళ జంతువులిన్ని, 300 పశువులను అమర్చి వధాస్థలిలో ఒక గుర్రాన్ని చంపి దాని మాంసాన్ని ఆయా దేవతలకు ప్రియమైన ఆహుతులుగా ఇచ్చేవారని, రాణి మొదలైనవారు ముఖ్యమైన

ఆహుతులుగా చేయగా మిగిలిన గుజ్జు శరీరభాగాలను బుట్టలకొలది ఆహుతులుగా అగ్నిలో వేసేవారని జక్కన వివరించాడు. ఇది వార్తావచనం. ఇలా సామాజికాంశాల వివరణను చెప్పిన వచనాలను వార్తావచనాలుగా గణపవరపు వేంకటకవి పేర్కొన్నాడు. గణపవరపు కవి తన 'శ్రీప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసం'లో వార్తా వచనం శీర్షికన వచనాన్ని రాసి నాటి సమకాలీన జీవన వాస్తవాలను ఎన్నో చూపించాడు (అవతారిక – 78 వ వచనం)

## 5.2. భోజరాజీయములో వార్త చిత్రణ

1 అనంతామాత్యుడు తన భోజరాజీయంలో సత్యవాక్పాలన, సత్ప్రవర్తన అన్నదానం మొదలైన మానవ జీవనానికి సంబంధించిన అంశాలనే ప్రస్తావించాడు. అక్కడక్కడా సామాజికాంశాలను వివిధ రూపాలలో నీతి బోధ రూపంలోను వివరించాడు.

భర్తలను మోసం చేసి భార్యలు ఎన్ని మాయలు చేస్తారని, వారి మాయలు అన్నీ ఇన్నీ కావని పతివ్రతలుగ మాత్రం అటువంటి దుర్గుణాలు ఏవీ ఉండవని రాశాడు అనంతుడు (4-117).

క. " పతి తనకేడు గడయగాఁ
బతి యానతి మౌళిఁ బూని పతి చిత్తరుచిన్
గతి నడుచు నెల్ల మెలఁగెడు
సతి గల్గినఁ బుణ్యగతి సుసాధ్యము పతికిన్" (4-118)

అనంతుని కాలంలో పతివ్రతా ధర్మం మీద ఎక్కువ గౌరవం, నమ్మకం ఉండేవి. సతి ఎంత గుణవంతురాలు పుణ్యవతి అయితే ఆ భర్తకు పుణ్యగతులు అంతగా సుసాధ్యమౌతాయని నమ్మకం.

2 అనంతుని కాలంలో ఆనాటి సమాజంలోని ఆచారాలు ఎలా ఉండేవో వివరించాడు. అంతటి దుర్మార్గుల్ని కూడా వ్యాపారాన వెళ్ళిపోతారని సమాజం ఆ దుష్టులను వెలివేసేది. గోబ్రాహ్మణ సంహారంలో ఫలి :.. శపథంబులు పలుకక నమ్మజాల నన్నది. గోత్ర ప్రతియుదు ఇట్లు వేసింది.

సీ॥ "ఇంటికి నేఁగి నే నిచటికి రాకున్న
వెలయుల సంసర్గ విడువలేని
యతియొక్క గతికి, మధ్యస్థులమని కూడి
పొంది చెప్పెడి వాఁడు పక్షపాత
మతిఁ బల్కు నాతని గతికి, నిల్లడ సొమ్ము
నరుగోలు గాని ద్రోచు నతని గతికి
బొట్టియుఁ బెండ్లియు సంఘటించిన చోట
విరియఁ దన్నిన దుష్టు నరుని గతికి
తే. మిత్రుడై పొత్తు గుడిచి యమిత్ర భావ
మాచరించిన లోనిచ్చిన యతని గతికి
గొర్రెలుపవాస ముండంగఁ గుడిచినతని
గతికిఁ జనుదాన కార్యాల గాయతేల్నా!" (6-13)

స్త్రీ లోలుడైన యతి, మధ్యవర్తులై పక్షపాత బుద్ధితో వ్యవహరించే వారు, దాచమని ఇచ్చిన ధనాన్ని అపహరించేవాడు. స్నేహం, పెళ్ళి మొదలైనవి పొత్తు కుదిరిన వేళ వాటిని స్వార్థంతో చెడగొట్టే వారు. మిత్రునిలా నటించి, శత్రువుగా ప్రవర్తించే వారు. గొర్రెలను ఉపవాసముంచి తాను మాత్రం కడుపునిండా తినేవాడు మొదలైన వారంతా ఎలాంటి దుర్గతులకు పోతారో తాను తిరిగి రాకపోతే అటువంటి దుర్గతులకు పోతానని గొల్ల శపథం చేసింది. ఈ విధంగా ఒట్లు పెట్టుకోవటం నాటి మానవ జీవనంలో కనిపించే ఒక అంశం.

3 "ప్రల్లదమాడి పెద్దలకు బాధ యొనర్చునతండు లండ్రికిం…" (6-15)

సీ. "అపరాహ్ణ వేళయం దతిథి యాగాని వచ్చి
యడిగిన( బెట్టక కడుపువాని
గలిగి. నర్థాపేక్ష( గన్నియ( గానిపోయి
ముసలికి నిచ్చు లోభుని గలిగి(
బాపంబు లేకయె పత్ని( బరిత్యజిం
చిన వాని గలిగి. సాధ్వీల చయంబు
గ్రాసంబు లేక దుఃఖముల నొందగ నన
న్యాయ మాచరించిన వాని గలిగి,

తే. భారమాసిన ధనమీక [illegible]
హీనల( బలుమారు నడిగించు వారి గలిగి
బోవుదాన నింటికిని నే( బోయి మరలి
రాక లేకుంటినే( యుండలేక వర్ష!" (6-16)

ఈ పద్యాలలో నీతి, వార్త రెండింటిని వివరించాడు అనంతుడు. అబద్ధాలు ఆడి పెద్దలకు బాధ కలిగించకూడదు. తల్లిదండ్రులను ఎదిరించకూడదు. ఆకలిచే మేత మేస్తున్న ఎద్దును అదిలించకూడదు. భోజనవేళ ఆకలితో వచ్చిన వానికి పెట్టకుండా తినే ఇంగితం లేని ప్రవర్తనను విమర్శించాడు. ఇవన్నీ నీతులు.

శపథాల పేరుతో తనకాలంలోని సాంఘిక దురాచారాలని దుయ్యబట్టాడు అనంతుడు. డబ్బుకు ఆశపడి కన్నను ముసలివానికి ఇచ్చే బాల్య వివాహ దురాచారాన్ని అనంతుడు ఖండించాడు. ఏతప్పూ లేకుండానే భార్యలను వదిలేసే పురుషులను కూడ ఏవగించాడు. ఏ పొరపాటు లేకుండానే భార్యలను వదిలివేసే భర్తల సంఖ్య చెప్పుకోతగ్గ స్థాయిలో ఆ రోజుల్లో కూడ ఉండేదికాబోలు.

అందుకే అనంతుడు సందర్భాన్ని కుదుర్చుకొని మరీ ఇలాంటి మగవాళ్ళను విమర్శించాడు. అసలే ఇంట్లో తిండి తిప్పలకు కటకటలాడి పోతుంటే అనవసర వ్యయాలు చేసి సంసారాలు కూల్చుకొనే వాళ్ళు తాలి దగ్గర డబ్బు అప్పుగా తెచ్చుకొని ఆ అప్పు తీర్చకుండా దాంతనే తన యింటి చుట్టూ తిప్పుకొని పలుమార్లు అడిగించుకొనే నీచులు, పెళ్ళిళ్ళు స్నేహాలు చెడగొట్టే స్వార్థపరులు, స్నేహం చేసి వెన్నుపోటు పొడిచే వాళ్ళు, పొట్టకూటికోసం సేవలో చేరి యుద్ధ సమయాలలో పారిపోయి రాజులను మోసం చేసే పిరికి సైనికులు వీళ్ళంతా అనంతుని నాటి సమాజం. ఈ పద్యాలలో సామాజికాంశ వివరణాయలన వార్త ఉన్నది.

4 గోవత్సం ఎన్ని నీతులు ఉపదేశించినా తల్లి ఎడబాటును సహించలేక తానుకూడ పులివద్దకే వస్తానన్నది. నీకు శాశ్వతలోకాలు నాకు అగమ్యలోకాలా నా కాబట్టి నన్ను కూడ తీసుకొని వెళ్ళమన్నది ఆ పుత్రునికి తల్లి ఈ విధంగా ధైర్యాన్ని లౌకిక ధర్మాన్ని వివరించింది.

కం. " సంతతి యెడ తెగనంతన
నెంతటి పుణ్యగతులైన నెడతెగు నని సి
ద్ధాంతము విను నా తమ్ముడు! ... ...... ' (6-47)

క. " సుతుడు మహిం దల్లిదండ్రులఁ,
బ్రతిదినము ను బ్రోచు నన్న పాపాత్ములచే
మాతృలైన పిదపఁ బిత్రుదే,
వత పూజలఁ జేసి వారి వదలక బ్రోచున్ " (6-48)

"కాపున( బుత్ర జన్మము జగంబున భుక్తికి నిత్యముక్తికిన్
దాపల మార్గము, నిన్ను(గని ధన్యుల నాందిలి, మత్పవిత్ర వం
శావళి నీ కతంబున నిరంతరమై కానసా(గనేని నా
దేవనివాస మాదియగు దివ్య పదంబులు నాకు( జేకురున్" (6-49)

సంతానం లేకపోతే తంతు వృద్ధి ఆగిపోయినట్లే. సంతతి లేకపోతే ఏ విధమైన పుణ్యగతులు లభించవు. ఇది శాస్త్రాలు చెప్పిన విషయం. పుత్రులు మరణానంతరం శ్రాద్ధకర్మలతో పితృదేవతలను తృప్తిపరుస్తారని నమ్మకం. వేదాలు, వేదాంగాలు సర్వశాస్త్రాలు ఈ విషయాలను వివరించాయి. పుత్రుని కనడం వలన భుక్తి నిత్యముక్తి లభిస్తాయి. తమ పవిత్ర వంశావళి తమయొక్క అంతరించక తమ పుత్రులవలన నిరంతరంగా వృద్ధి చెందడం వల్ల ఆ తండ్రులతోపాటు తమ కీర్తి ప్రతిష్టలు కూడా ఈ లోకంలో తమ వంశం ఉన్నంతకాలం నిలుస్తాయని పెద్దల ఆశ. ఆనాటి సమాజంలో పుత్ర సంతానానికి ఉన్న విలువ, వివిధ శాస్త్రాంశాల వివరణ వలన ఈ పద్యాలలో వార్త ఉన్నది.

5 సీ. "సంగీత విద్యా ప్రశస్త మానసులతో(
గూడి వినోదించు( గాంత తడవు
సాహిత్య విద్యా విచార దక్షులతో(
గూడి వినోదించు( గాంత తడవు
నృత్త విద్యా కళాయుక్తుల చతురులతో(
గూడి వినోదించు( గాంత తడవు
వాద్య విద్యా నిరవద్య భావకులతో(

గూఢ విహరించు కాంతల తడవు

4\. శబ్దశాస్త్ర మంత్రశాస్త్ర ధనుశ్శాస్త్ర
తురగశాస్త్ర ముఖ్యలతోడ గోష్ఠి
నడుపుఁ గాంత తడవు నయశాస్త్ర వేత్తలు।
గూఢ మాటలాడుఁ గాంత తడవు " (2-85,86)

భోజరాజు పరిపాలనా వివరణా సందర్భములోనిదీ పద్యం. ఆనాటి రాజుల విద్యాగోష్ఠి, చర్చాంశాలు వారి వివిధ శాస్త్ర పరిజ్ఞానం గురించి అనంతుడు పై పద్యాంలో తెలియజేశాడు. పగలంతా రాజు సంగీత శాస్త్ర కోవిదులతో, సాహిత్య విద్యా విశారదులతో, నృత్యవిద్యా కళాయుక్తులతో, వాద్య విద్వాంసులతో కాలం గడిపేవాడు. ఇవికాక శబ్దశాస్త్రం, మంత్ర శాస్త్రం, ధనుశ్శాస్త్రం, తురగశాస్త్రం, నీతిశాస్త్రం మొదలైన వాటిని ఆయా శాస్త్రకోవిదులతో కలసి చర్చించేవాడు. మరికొంత సేపు తన ప్రియాంగనలతో కలసి పొద్దుపుచ్చేవాడని అనంతుడు వివరించాడు. ఆనాటి రాజులకుండే వివిధ శాస్త్ర పరిజ్ఞానాలు మొదలైనవి వాటి వివరణచే పై పద్యాంలో వార్త ఉన్నది.

6 "గురువుకు సేవ చేయుట దగుం దగు విద్యకై బరిగ్రహింపఁగాఁ;
గురువుగ నర్థమిచ్చి పడయందగు నొండె; సువిద్య యిచ్చువి
స్తరముగ విద్య సైకొనుట దానొక పక్షము, మూఁడురీతులం
బరగుట దక్క నాలవ యుపాయము లేదని చెప్పు శాస్త్రముల్." (2-116)

విద్య నేర్చుకోవటానికి మూడే మార్గాలు. అవి గురువుకు సేవచేయడం, డబ్బు ఇవ్వడం, లేదా తనకున్న విద్యను ఇచ్చి గురువునుండి అందుకు మారుగా మరో

విద్యను పొందటం అన్న మూడు మార్గాలే గాని నాల్గవ ఉపాయం లేదని కవి వివరించాడు. ఏనాడైనా విద్యను ఆర్జించాలంటే ఇవే మార్గాలు. విద్యార్జనకు సంబంధించిన లోకవృత్త విషయ వివరణా వలన శీలిలా వార్త ఉన్నది.

7 "మనుజులు తెల్ల విద్యలను బొచ్చి సాధింపఁ
గలరు గాని లోహకులము నెల్లఁ
బసిడిఁ జేయు విద్య పడయలే రెవ్వరు;
వట్టివిద్య భోజుడు భ్రమసించె" (2-39)

అనంతుని కాలంలో పరుసవేది విద్య గురించి బాగా ప్రచారం ఉన్నట్లున్నది. అనుపసరులలో క్షుద్రలోహాలను బంగారంగా మార్చే విద్య యిది. ఇదికాక భూత వైద్య, శబ్దభేది అన్న విద్యాలు కూడా ప్రచారంలో ఉన్నట్లు (2-104&108,112) అనంతుడు పేర్కొన్నాడు.

8 "తక్కువ జాతియందు వనితామణి యున్నను నీచమధ్యనైనం
దెక్కువ విద్య యొప్పుడిన సెంగిలి చోట సువర్ణమబ్బినన్
దక్కక పెన్విషంబున సుధారస ముండిన గ్రాహ్యమౌయంద్రు వారఁ
దొక్క మనుష్యమాత్రుడె మహోన్నతుడున్నట్ల రాజపూజ్యుఁడున్" (2-114)

సద్గుణ శీలవతియైన స్త్రీ తక్కువ జాతికి చెందినదైనా ఆమెను వెంటనే పరిగ్రహించాలి. నీచుడైన వాడైనప్పటికి వానివద్ద అధికవిద్య ఉంటే ఆ విద్యకోసం వానివద్ద శిష్యరికం చేయాలి. ఎంగిలిచోటనైనా సరే బంగారం ఉంటే స్వీకరించవచ్చు. అమృతం విషంలో ఉన్నసరే విడువకుండా తెచ్చుకోవాలనడంలో తాత్పర్యం వెల్లడౌతున్నది.

విద్యాభిక్షన కోసం ఎటువంటి వారినైనా అర్థించాలి. అవసరమైనది, విలువైనది అయిన వస్తువును దాని పరిసరాలతో పనిలేకుండా పరిగ్రహించాలనటంలో నీతి, లోకజ్ఞతవలన వార్త. అనేక ఉపమానాలచే చమత్కారం వెల్లడౌతున్నాయి.

9 కం." పుడమి నవప్రథ యగునెడఁ
బడఁతికి దేహంబు విడువఁ బాడియ కాదే
పడి కంటెఁ జావు మేలను
నానుడువు పురాతనము గాక నూతనపదమే." (7-87)

స్త్రీలు సంఘంలో నానా ఇక్కట్లు ఎదుర్కోలేక మరణమే మేలని భావించటం, జరిగింది. పైగా ఇది అనుభూతంగా వస్తున్న ఆచారం అని అనంతుడు తెలియ జేశాడు. పడుటకంటె చావు మేలని సామెతను కూడా వివరించాడు. అనంతుని కాలంలో స్త్రీలు కష్టనష్టాలు, ఏ అపరాధం లేకుండానే స్త్రీలను వారి భర్తలు వదిలివేయటం అధిక సంఖ్యలో ఉన్నట్లున్నాయి. భోజరాజీయంలోని అనేక కథలలో నాటి సమాజంలోని స్త్రీల దైన్యం చూచాయగా వివరించటం జరిగింది. ఇవన్నీ వాస్తవాలే.

10 డేగవేటల గురించి అనంతుడు చెప్తున్నారు.

ఆ." డేగ వేటయందు డెందంబు నిలిపి గో,
పాలవిష్ణు ముఖరి లాలకేలు
సహితుఁడై ధరిత్రి విహరింపఁ బోచ్చిన,
నంద సుతునిఁ బోలె నంద సుతుఁడు" (3-50)

వ. "... ... జనిచని తన చేతి డేగ నొక్క మహీరుహంబుపై నున్న విహంగంబునకు వైచిన." (3-55)

ఉ. “ఉవ్వను త్రోవలో నెదు రెదుంగని వేడ్కఁ బరాక్రమించుచో
నవ్విహంగంబు లద్భుతల రారుగ దారుణ నేత్ర రోచులన్
నివ్వెఱఁ గంది కాలూనఁగ నేరక మేదినిఁ గూలెఁ గాలినం
జివ్వన డేలిపోయి యొక చెట్టున బ్రాలెఁ గరంబు దవ్వులన్” (3-56)

కం. “పట్టెదను డేగననుచును
నిట్టలమునఁ జెలుల మొఱఁగి యుక్కడాఁగుల్
దట్టములై ముందట పెద
వెట్టినయటులఁ గలయఁ బాలయఁ బెట్టయు బ్రీతిన్” (3-58)

క. “అడుగులఁ జప్పుడు కాకుం
డెడు బట్టుగఁ గదియఁ బోయి డేగా! యనినం
జిందు గాడ్పుని యొక యెలమా
మిడి చిగురటు చూపుచుండె మొలఁచుక యంతన్” (3-59)

డేగ వేటలకోసం ఒక పెంపుడు డేగను ఎఱగా వదలటం. అది ఇతర పక్షుల మీదకు కాలుదువ్వేటప్పుడు ఆ పక్షులు ఆ డేగతో పోరాడటమో లేక నేలకూలటమో చేస్తాయి. వేటకోసం ప్రత్యేకంగా డేగలను పెంచటం ఆనాటినుంచి ఉండేది. పెంపుడు డేగలను పట్టుకోవటానికి ఇతరులు యత్నించటం ఉండేది. చిగురాకులు వాని కళ్ళకు చూపిస్తూ ఆశపెడుతూ, వెనక నుండి సడీ చప్పుడు లేకుండా వెళ్ళి పట్టుకోవటం కోసం యత్నించటం మొదలైన అంశాలలో వాస్తవికపాలు జాతి కూడ ఉన్నది.

11 కం. “సరిలేని యంజె, పోగటూ
లరుదగు జూడంబు, నెల్ల, మచ్చన గండ్లన్

వీరమగు సోమన గుంటలు

"సరసత మెయి నాడుచున్న సఖులం గనియెనే." (5-72)

అంజి అంటే బాలికాక్రీడా విశేషమని శబ్దరత్నాకరం ఇదే పద్యాన్ని ఉదాహరణగా చూపింది. అంజే అంటే అడుగు లేక పాదం. పాదాలు దగ్గరగా చేర్చి ఆడే కాళ్లాగజ్జా కంకాళమ్మ ఆటగాని లేక ఎవరి కాళ్లను వారు అరికాళ్లు రెండు కలిపి ఉంచి ఒకరి పాదాలపై ఒకరు పాదాలుంచి గుప్పిళ్లు మూసి ఆడే గుడుగుడు గుంచం ఆటగానీ అయివుండవచ్చు. ఇక సొగటాల అనేది అరుదైన జూదపు ఆటగా అనంతుడూ పేర్కొన్నాడు. దీనినే పగడసాల అంటారు. పాచికలు సారెలుగల పలకపై ఆడతారు. సొగటాల పలకపై గళ్లు చెక్కి ఉంటాయి. ఆడటానికి ఉపయోగించే కాయలను (పావులను) సారెలు అంటారు. దీనినే సొగటా సారెలు అని కవికర్ణరసాయనంలో సంకుసాల నృసింహకవి కూడా పేర్కొన్నాడు. పాతకాలపు ఇళ్ళల్లో కూడ అక్కడక్కడ ఇవి ఆడకపోయినా ఈ చెక్కలు చూడవచ్చు. శిలమీద కూడ గీసి ఉంచుతారు. బహుశా అష్టాచెమ్మాలాంటి ఆట అయి ఉంటుంది. అష్టాచెమ్మకి నలుచదరపు గళ్లు ఉంటాయి. పాతకాలపు చెక్కలపై చెక్కిన వాటిలో ప్లస్ గుర్తులాంటి చెక్కడం ఇలా చెక్కినవి ఇతర ఆకృతులలో చెక్కినవి అక్కడక్కడా చూస్తుంటాం. బహుశా ఈ సొగటాలాట కూడ చెక్కలపై పగడాలతో ఆడినదయివుండవచ్చు. 'నెత్తము' అనేది నెత్తపు పలకపై ఆడే పాచికలాట. నెత్తపు పలక అష్టాపదమయి (8x8 = 64 గళ్లతో) నలుచదరంగా ఉంటుంది. పందెం వేస్తూ ఆడే ఆట. ఈ రోజుల్లో దీన్ని గవ్వలాట అని కూడ అంటారు.

అచ్చన గండ్లు – చిన్నచిన్న గుండు రాళ్ళతో ఆడుతారు. 5 లేక 7 రాళ్ళతో ఆడుతారు. ఈ ఆటలోనే కాయలను ఒక చేతితో నేలపై విసురుతూ ఒక కాయ పైకెగరేసి తిరిగి అది చేతిలో పడేలోగా కొన్ని కాయలు దగ్గరకు జరుపుతూ వివిధ పద్ధతులలో ఆడుతారు. ఒక్కొక్క కాయ పైకెగరవేసి తిరిగి దాన్ని పట్టుకోకుండానే మరొకటి పైకెగరవేస్తూ వేగంగా ఆడితే చిటపటలు తేడా వాన చినుకులు అంటారు. ఒకకాయను పైకెగరవేసి నేలపై చూపుడు వేలుతో తాకి మళ్ళీ ఒక కాయను తీసుకోవటం, దాన్ని వేరే కాయలతో ఉంచటం తిప్పి నేల నేరటం చేస్తే నేరవ గింజాలు అంటారు. గిల్లుతూ ఆడితే గిల్లిగిచ్చుళ్ళు అంటారు. ఇలాగ అనేక రకాల భేదాలున్నాయి. వీటిని అచ్చంగిల్లాలు, రాళ్లాట, గచ్చకాయలు, కచ్చకాయలు ఇలా అనేక పేర్లతో పిలుస్తారు.

ఓమన గుంటలు – గుంటలున్న పలకపై వరుసగా ఒకరితరువాత ఒకరు చేతితోని చింతగింజలు ఒక్కొక్కటిగా వేస్తూ పోవటం

విస్పష్టంగా విన వచ్చిన మానవ సంభాషణలకు తోడ్పడి రాకుమారుడు మానవులతో పాలావాలాసులతో ఆడుకోవాలని ఉత్సాహంతో బయల్దేరాడు. ఆ మేడలలో స్త్రీలంతా వేడుకతో సుఖంగా ఆడుకొంటున్నారు. వారాడిన ఆటలన్నీ అవంటూమాయనీ కాలం నాటి తెలుగువారి ఆటలే. వాటి వివరణ వలన తెలుగు సంస్కృతి ఉన్నది.

12 కం. " అని తలంచి పెండె పలకయుఁ,

గనకపు సారెలును రత్నఖచితయుగళ పై

డిన పాచికలును తెప్పిం,

చి సముచితముగ నెత్తమాడఁ జేసిన నలరఁ దునే " (యామినీపూర్ణతిలక 7-121)

వ. "అంత నా వామాక్షి తన వామ హస్తంబున నం బాలక ధరియించుచు."

(వావిళ్ళవారి ప్రతి 7-128)

సీ. "సిరి దృక్చకోరికా నికరంబు కౌతుక సముకూర నృపవక్త్ర చంద్రుఁ జూచు
నరుణా బింబాధరా భరణా యితంబులై దంతంబులరదోఁపఁ బంటమడుగు
నలఁ దిచ్చు మధురోక్తి రామ్మాల వ్రయము శ్రోత్ర యుగ్మమునకుఁ బాలు విడుచు
మనుజుల రాగంబు మనకేల మరుఁడు రాగంబు సుమ్మనుచు వ్యంగ్యముగఁ బలుక

ఆ. బాసికలఁ గట్టు వాసన బూరయిరాయ, రమణిఁ గలయ గులికి రత్న ఖచిత
కంకణములు మొరయ గళ్ళన వైఖున, వ్వలక మీఁద సరస భాష లెసగ."

(వావిళ్ళవారి ప్రతి. 7-129)

కం. "దశవిధముల నెత్తంబుల, శశిముఖి యే నెత్త మెఱిఁగెఁ బయ్యెన నదిలో
వ్యసమగు ద్యూత విధిజ్ఞులు, ప్రశంస యొనరింప నా నృపతి లక్షింపన్."

(వావిళ్ళవారి ప్రతి 7-130)

ఉ. "నల్లులు రెండుఁ దాన జతనంబునఁ జేకొని యున్న యిండులం
గట్టి నృపాలు సారెలకుఁ గాలిడ నెందునుఁ జోటులేకయు
న్నట్టుగఁ జేసి యొట్టి సమయంబున నాడ్డిన సారె దిక్కుగ
నెట్టి యధాస్త్రవేది గెలిచెఁ జెక్కుగఁ దాంకఁగ వైచెవైచినన్." (వావిళ్ళవారి ప్రతి 7-131)

దీనిలో చదరంగం ఆట ఎత్తులు పందెం వివరించడం చేతవార్త, శ్రీ చేమకూర
వివరాలతో చమత్కారము ఉన్నాయి. వెండి పలకమీద బంగారుపావులు, పందెం
వేయడానికి రత్నాలు దానం చేసిన పాచికలు తెప్పించి పందెంవేయమని
రాజును పిలిచింది. వారాంగన రంగస్థలి చేష్టలవలన ఆట ఆడుతూండగా
ఆడేవారు జతలే ఎంతో సంభాషణా చాతుర్యాల వివరణ వలన జాతి వార్తలు

రెండూ ఈ పద్యాలలో ఉన్నాయి.

13 మ. "కని రశ్వత్థ బిల్వ బదరీ ఖర్జూర పున్నాగ చం
దన చించామ్ర తమాల తాల వట హింతాలార్జునాశోక కాం
చన జంబీర కదంబ నింబ ముఖ వృక్షశ్రేణిచే, జూడనా
ప్పిన యుష్మాశ్రమమును సలీలల జలాపేతాంబు కాసారమున్"

(వాసిష్ఠరామాయణము భాగవతీయము. 5-214)

అశ్వత్థ (రావి), బిల్వ (మారేడు), బదరీ (రేగు), ఖర్జూరం, పున్నాగ, చందన (గంధం), చించ (చింత). ఆమ్ర (మామిడి) తమాల (గానుగ), వట (మర్రి) హింతాల (కింకరాడి చెట్టు), అర్జున (తెల్లమద్ది చెట్టు), అశోక, కాంచన, జంబీర (నిమ్మ, మదురం), కదంబ (కడిమి) నింబ (నారింజ, వేప) మొదలైన వృక్షజాతులు ఆశ్రమ ప్రాంతంలో ఉండి చల్లదనాన్ని కలిగిస్తున్నాయట. ఇక్కడ అనేకరకాలైన వృక్షాలను పేర్కొనడం వల్ల ఇది వృక్ష వివరణకు సంబంధించింది.

14 బ్రాహ్మణుడు ఎదురువచ్చి ఢీకొస్తే శకునాలు (గండాలు) కల్గుతాయని నమ్మకం ఉండేది ఆరోజుల్లో.

ఉ. "వీడు కావ్యుఁబార మెట్టువేఁ మెఱుఁగ, గుడుము ఆర్జి యల్లఁ కాండు చెంత
నడుచు బాపనయ్య నాకెదురయ్యెఁ దా, నూఁకఁ గాల చేలమూర్తి కాను చు"

(వాసిష్ఠరామాయణం. 4-63)

కం. "కనియొక జోహార్చెట్టిన, నను దీవించుచును లేచి నాకన్నదిగా
వినుటయె యెట్టిది యొయ్యని నియమ మతి 'తని నాడుఁ దుల్లాయు మాదలచె"

(భీమఖండీయం. వాసిష్ఠరామాయణం 4-64)

క. "భర్తకు నీఁబూటి యంటే, శూద్రుని వచనంబు సద్విజుని దీయవనే...."

(వావిళ్ళవారి ప్రతి - 4-65)

బ్రాహ్మణ జాతి ఎదురైతే జోహారు పెట్టటం శూద్రాది జాతులకు ఉన్న అణుకువను తెలుపుతుంది. అంతేకాదు సద్విజుని కూడ తీరుతోచాడు. మేలు కలిగిస్తుందని ఆనాటి ఆచారాలు, నమ్మకాలు తెలియ చేయడంలో వార్త ఉన్నది.

15 పుష్పగంధి కథలో బాలురు బాలికలు నేర్చే విద్యల గురించి రచయిత వివరించాడు.

చ. "సరమల యుక్తిఁ జేసి గురుసన్నిధి బాయక యాముఁ దోలిఁ బ్రాఁ
జదువులు ధర్మ సంహితయు సామజ శిక్షయు నశ్వశాస్త్రముం
బారలేదు నస్త్ర సాధనయు భూపతి నీతియు గాన విద్యయున్
మొదలగు విద్యలెల్లఁ దుది ముట్ట నెఱింగెఁ బరిష్కృతంబుగన్"

(భోజరాజీయం, వావిళ్ళవారి ప్రతి 4-220)

క. "అలవని సోదరియుగ న, య్యలికలయుఁ దగఁ గావ్య నాటకాలంకార
ప్రతతులు లాగి నభ్యసించుచు, ఇతురలతో నుండె నాతఁ ప్రసమయమునయున్"

(వావిళ్ళవారి ప్రతి 4-221)

బాలురు ప్రాజయులైన వేదము, ధర్మసంహిత, సామజం (సామవేద శిక్షాపద్ధతి), శిక్ష, అశ్వశాస్త్రము, అస్త్ర సాధనం, రాజనీతి శాస్త్రం, గానవిద్య మొదలైనవి పూర్తిగా అభ్యసించేవారు. బాలికలు కావ్యాలు, నాటకాలు, అలంకారాలు మొదలైనవి అభ్యసించి పాండిత్యాన్ని గడించేవారు. దీనిబట్టి ఆనాటి బాలబాలికల పాండిత్యప్రకారాలిక సుస్పష్టంగా తెలుస్తున్నది. ఇదొక వార్త ఉన్నది.

16 పావకలోచనుడు, రాక్షసుడు ఇద్దరూ మల్లయుద్ధం చేశారు. ఆసందర్భంలో
మల్లయుద్ధాన్ని ఈ పద్యాలను గురించి అనంతుడు వివరించాడు.

వ." ... ... మల్ల సరణి గామచుం బలితెరచి భీమ సేనుం బోలవు
సింహ బలుండునుం బోలె ఆలానికై గదిసె ... ... సత్త్వహీనంబున వాని క్రిందు
పైచుకాని జాను ముష్టి ఘట్టనంబుల చేత నచేతనావస్థకుం దెచ్చి సత్త్వహీనం
బగు మూషకంబు పెకురపైచి యాడు మార్జాలంబునుం బోలెం గొంత తడవు
వీర వినోదంబు సలిపి... ... " (5—118 వచనం [illegible]ప్రతి)

ఇరువురు పరస్పరం మల్లయుద్ధంకోసం భుజాలు సరచుకొంటూ, కలియబడి ఒకరినొకరు త్రోసుకొంటూ, ఒకరి భుజాలను ఒకరు పట్టుకొని వేగంగా లాక్కొని దెబ్బతగిలించి, కారెనుబోతుల్లాగా పెనగులాడుతూ, కోపంతో మేకపోతుల్లా ఢీకొని తలపడుతూ; పందెపు కోడిపుంజుల్లాగా తలలను కాదియించుతూ, కాలయ నాగుల లాగా ఒకరినొకరు చుట్టుకొని, పెట్టుకొని క్రిందబడి పెనగులాడుతూ, నీటి ప్రవాహం లాగ ఇద్దరు క్రిందమీద పొరలుతూ మధ్యమధ్య అలసి నేలపైపడి క్షణంసేపు కన్నుమూసి మళ్లీలేరుకొని అయాలిపే లేచుకొని ఉగ్రంగా కండలు ఉబ్బించి, కలియబడి పిడిగుద్దులు గుద్దుకొంటూ ఎక్కువ తక్కువల్లేకుండా పోరాడారు. అది చూసేవాళ్లకు, శరీరం ఒకటే కాని కాళ్ళు వేరేమో అన్నంతగా ఒకరినొకరు చుట్టుకొని జయంకోసం పోరు సల్పారు. తరువాత ప్రతివీరుని బలహీనుణ్ణి చేసి క్రింద పడేసి పిడిగుద్దులతో స్పృహ తప్పించి ప్రేక్షకులకు వినోదం కల్గించడం కోసం పడిన వానిని, సత్త్వహీనమైన ఎలుకను పిల్లి గాలిలో ఎగరవేసినట్లు ఎగరవేసి రోషంతో కాలు చివరపట్టి గిరగిర తిప్పి, ఒడిసెను విసిరినట్లు, విసిరివాడిని ముద్దలాగా కూలేట్లు నేలమీద వేశాడు పావకలోచనుడు. ఆ రాక్షసుడు శరీరం చూస్తే

చెదరి వచ్చారు. వీరులు మల్లయుద్ధం చేసేటప్పుడు వివిధ పట్లు పడతారు. అవే పిడికిటి పోట్లు. తలకాడమడం, భుజాలను బలహీనం చేయడం, ఇవన్నీను. ఓడిన వాడిని పైకెత్తి పట్టి రంగస్థలంలో నాలుగ దిక్కులా త్రిప్పి కిందకూల వేయడం గెలిచిన వాడి విజయకేతన సూచి. మల్లయుద్ధానికి సంబంధించిన వివరాల వర్ణనలో ఈ వచనంలో వార్త ఉన్నది. మల్లయుద్ధ వీరులను, వివిధ పట్లను మరియు బంధు జాలాలలోను వాటి చక్రాలలోను పోల్చి చెప్పడంలో చమత్కారం కూడ ఉన్నది.

## 5.3. సింహాసన ద్వాత్రింశికలో నృత్త చిత్రణ

1 గోపరాజు కాలంలో నాట్యప్రదర్శనలు, పోటీలు జరిగేవి అనటానికి ఈ క్రింది పద్యాలు నిదర్శనం. రంభ ఊర్వశుల మధ్య ఇంద్రుడు పోటీపెట్టి వీరి ఎవరో చెప్పమని విక్రమార్కుని కోరి, "... సాంగ సంగీత వాద్యాది కృత్యములకు ననువు మెఱయఁ గూడి నిలువఁ దనుచు గంధర్వులకుఁ జెప్పి, మున్ను రంభ నాడుమన్నఁ దంత" (1-128)

శా. "గంధర్వుల్ పదునాల్గు దోషములు దక్కం వాద్యమానంబులన్
గాంధర్వంబు ధ్రువా ప్రబంధ సరణిం గావింపఁగా వాద్యముల్
థింథిం థిక్కిట థియ్యక్కతక్కిట థికతోం థికటక్కతా ఝుం కిటతాం
థింథాం ఝుంకకు ఝుకుట థిద్ధిగుడ థాంథీ యంచు మ్రోసెన్వెసన్" (1-129)

క. "జంభారి యెదుర నాట్యా
రంభమ్మున నూర్వశీ పరాజయ కృత సం
రంభయ యూర్వశియు జెలఁగ,
రంభయునై రంభ నిలిచె రంగస్థలిపై" (1-130)

క. "సురపతి పల్కునఁ గూడిన,
మురజ ధ్వనులకు వశమ్ముగా శృంగా
రరసము గురియఁగ నాడెను
తిరుపుల మురిపముల మెఱుపుఁ దీగయుఁ బోలెన్." (1-131)

పద్నాలుగు దోషాలు లేకుండ తగ్గిన తాళమానాలను గాంధర్వమును ధ్రువాదయం తో వాయించి జతులు పలికించారు గంధర్వులు. రంభ సంరంభంతో రంగస్థలము పైకి వచ్చి నిలిచింది. రంగస్థలము పైకి వచ్చేటప్పుడు తడబాటుగా రాలేదు.

తరువాత ఊర్వశి "సంగీత శాస్త్రాను సారంబుగా నిలిచి చెల్వొందుచున్

(1-132)
క. "తనువున శిలాలంబన
మును జేతుల నర్థవ్యక్షితము నేత్రయుగం
బున భావముఁ బదములఁ దా
ళనిర్ణయమ్మును మెఱయఁగ లాస్యము నెఱపన్" (1-133)

క. "సురనాయకుని తన నయనము
లరయఁగఁ దలచుట్టి వచ్చు ననుచు నిజముగాఁ
దిరుగుచుఁ బరి మరలి తా
బర పల్లవమై నటించె మరుగాడుగ క్రియన్." (1-134)

ఊర్వశి సంగీత శాస్త్రానుగుణంగా పాదుకు తగినట్లు నిలిచి చెల్వారుతూ, శిలాలంబన కనుగుణంగా శరీర కదలికలను చూపుతూ చేతులను అర్థవ్యక్షితము, కళ్లలో భావాల అభినయాన్ని పదములలో తాళ నిర్ణయాన్ని చూపి లాస్యాన్ని చేసింది. ఆమె కన్నులలో అభినయం చేయడం చూపరులకు ఆ కళ్ళు తలంతా చుట్టివచ్చినట్లుగా ఉంది. ఊర్వశి రంగస్థలం మీదకు రావటమే శాస్త్ర లక్షణంగా ప్రవేశించింది. మొదట అభినయం, తరువాతనే లయవర్తనం చేయాలి. అభినయం పునరుక్తి కారాదు.

అందువల్ల ఊర్వశియే మేటి అని శాస్త్రోక్తంగా తుంబురుడు తీర్పు చెప్పాడు. గోపరాజు ఈ పద్యాలలో నాట్యశాస్త్ర సంబంధమైన అంగాలను వివరించి పాత్రకు రూపుదిద్దారు.

2 గోపరాజు కాలం నాటి కావ్య దృశ్యకునాటిది –

గీ. "పరుగ నేలఁ గూఁతె బట్ట మేనుఁగుఁ ప్రాతె,
వేరుఁ గాకి కడుపు గూడి యుండె
చిన్న వారువముల కన్నుల నీరాఱె.
తీన నీకుఁ గేడు తెల్లమింక" (1-140)

పరుగ కూలటం, పట్టుష్టు చినుగు ధరించటం, కాకి కడుపుకూడి ఉండటం వారువము కన్నీరు కార్చటం రాజ పదమో కీడు. శకునాల వివరణ చేసినారు.

3 చ. "ఛాదలును జన్నిదోష్ఠములు దార్లు కన్నులుఁగాళ్లుఁ జేతులున్
వెడఁదలు మోముఁ గంఠము పెద్దకలుం గుటిల లల్లాటము
బాడువు నాడు త్రోడల్పు కడుపుం గడుపున్నడుప్ఘ ఘనం బగుం
జిడిముడి పాటులుం దాగరుఁ జేరలు దూస్తిని కాపు నేర్పుడున్" 1-214

చ. "నడుము కృశంబు పిన్న జఘనంబు కుచంబులు గట్టి పెద్దక
నెఱుపులు గన్నులా మెఱుఁగ నిగ్గులు కాంచు వింత భాగిజను
బడరుఁ బ్రియంబుఁ గోరుము నయంబు సమయంబులు దానఁ గోరుమే
క్షీరు తను రక్తపుష్ప పరంగిల శంఖినిఁ గా నెఱుంగుమీ" (1-215)

ఉ. "అన్నువ పైన కౌనుఁ గుటిలాలక పంక్తియుఁ బెన్ను మీఱఁగా
వన్నెలు గట్టుఁ బట్టమరు మంబులునుం దువుమంగ నేర్పుయా
యున్నెడఁ గన్నులార్పు సురతోత్కట నేర్పరి యర్ధ భుక్తిలోఁ
జిన్నని మాటలాడుఁ గడుఁ చిత్తిని చిత్ర వితిరియనే" (1-216)

ఉ. తెల్లని చీరలున్ విరులుఁ దిద్దుఁ దనంబును మెచ్చు వెండ్రుక
ల్లల్లన మెంచి యెల్లన కళలవక ముక్తి మేను గన్నులు
త్కళల్ల సరోజ రోచులు మృదుధ్వని కంఠము పాదియుదము
ల్లల్లవ కాంతు లాననము పద్మము పద్మిని జాతి కమ్మహిం సే (1-217)

దీనిలో శాస్త్రాంశ వివరణచే వార్త. వివిధ జాతి స్త్రీల వర్ణనచే జాతి ఉన్నాయి. స్త్రీలు హస్తిని, శంఖిని, చిత్తిని, పద్మిని అను నాలుగు విధాలు.

4 సవేయరం కథలో విజయపాలుడు వేటకు బయల్దేరగా ఈ క్రింది దుశ్శకునాలు కన్పించాయి.

సీ. పిల్లులు పోరాడె బల్లి యారక త్రుళ్ళె
దమ్మళి పాదసూరెఁ దుమ్మెరెదురఁ
దాలుఁగ వోయిన తేఁగ కాలులుచు నాకు కుళ్ళె
హలంతెంచెఁ గ్రంద పై నలచెఁ గాకి
యులుమఁ దాకర్కరదు నూనె తలతోడ నేతెంచె
మైల చీరల చాకి మ్రోలనెదిరెఁ
గొంకియును గారదడకయును తెక్కలపోలెదు
నేటిశిరంలయు దాటె నెరయు దిశకు
ఆ.వె. బైడు వెరవు దప్పుఁ బాల గుమ్మయుఁ బాడె
నాంటి తొడఁ బైఁడి కంటి వీచె
నెలుఁగు చేసెఁ బెద్దపులుగు పాయుచు వీచె
దబ్బి బొబ్బలిడియె నుబ్బలదర. (1-231)

ఆ.వె. "వానిఁ గనుఁగొని పరివారమున్ గలఁగుచు
శకున బలము లేదు చనకు మనిన
విజయపాలుఁడయియు నిజముల్ కల్లలో
తెలిసికొంద మనుచుఁ దిరుగఁడయ్యె. (1-232)

విజయపాలుడు బయల్దేరిన వేళ పిల్లులు పోట్లాడుకుంటూ కంటబడినై, బల్లిపడింది, కంపమీద కాకి అరచింది. మైలబట్టల మూటతో చాకలి ఎదురొచ్చింది, గాలి, గోరువంక, ఊకలపోతలు. పిట్టంత ఎడమప్రక్కకి దాటాయి. పెద్దపక్షి (గద్దగూబ) అరిచింది, పాముకనబడింది.

ఇవన్నీ అపశకునాలుగా ఆనాటి జనం భావించారు. ప్రజల విశ్వాసాలు నమ్మకాలు ఎలాంటివో దీనిబట్టి తెలుస్తుంది. ఆ నమ్మకాలని ఎదిరించి కీడు తెచ్చుకున్నవారు కూడా ఉన్నారు. అంటే ఏకీడు కలిగినా ఆ దుశ్శకునాలను లక్ష్యపెట్టకపోవటమే నని భావించేవారు. ఈ సామాజికాంశమైన నమ్మకాల వివరణాచే ఇది పాత్ర.

5 పక్షివేట వర్ణనము—

ఆ.వె. "అచటఁ జెమటకోక యమరించి కుడిచేతఁ
గడిఁది డేగఁ బట్టి యెడమచేత
నెఱక గాయపుఁ జికిలిఁ జెరివి వెలయిక్కించి
కౌజు కక్కెరలను గదియ వైచె." (1-235)

వ." ఇట్లు డాపటఁ బులుఁగుల నీక్షించి యొక పెట్ట సాళువంబు నెగయించిన" (1-236)

క. "తల్పున్క, పొంత రవము వి
యల్పథమున జలదనినద మనవియూగముల
లుకలొప్పల వృష్టి సమయమున
ల ల్పొంత్యాకాములు ఫాలె ధరప్రేంగులెన్." (1-237)

సీ. " కేరి జంబుల( గోరి కేరుడు ఘోరించి
పూరిరడ్లు( బుడకల బూడ్లె( గలిపి
పొలగుమ్మల నీలపాలు గా నానరించి
వెలిచెల మెలకువ వెలితి చేసి
బెగ్గురు కదుపుల బెగ్గిల మ్రగ్గించి
కొంగల పోగరెల్ల( ద్రుంగ( ద్రొక్కి
కకెర్ల నెత్తురు గ్రక్కించి కాకెర్ల
పింఢు గుండియలెల్ల బెండువరచి

తే.గీ. కారు కోళ్ళ నెండ( గారించి గొరవంక
చింక మింక వాని పొంక మడచి
చెమరు( బోడుగముల( జమరి కొం( బుల( జించి
సాహసంబు విజయపాలు( జేరె " (1-238)

వేటకాడు కుడిచేతి మణికట్టుకు గుడ్డను కట్టుకుంటాడు. దీన్నే చెమడు కోక అంటారు. ఈ చెమడుకోక మీద డేగను కూర్చో బెట్టు కొంటాడు. విజయపాలుడు కుడి-చేతి మణికట్టుకు చెమడుకోక కట్టుకొని, ఎడమ-చేతితో డేగను పట్టుకొని, రెక్కలు దువ్వి దాని ముఖాన్ని పరికించి కౌజు పిట్టల, పెద్ద జాతి కొంగలమీదకు తలపడమని పైకి

ఎగురవేశాడు. ఇలా పక్షులను డేగ చేత బంధించి, ఒక పెద్ద డేగను పైకి ఎగురవేశాడు. ఆ పెద్ద డేగ రెక్కలతో పెద్ద ధ్వనిచేస్తూ ఎన్నొరకాల పిట్టలను చంపి వర్షం కురిపించినట్లు కురిపించింది.

కిరిబి పక్షులను చూసి ఉల్లాసంతో తిరించి, పూరేడు (జీన వల్లంకి పిట్ట) పిట్టలను ఫుల్లఖిగా బూడిదలో కలిపినట్లు చదుముట్టించింది. పాలపిట్టలను నేలపాలుగా పడేట్లు చంపి, పెలిచి పిట్టలను మెలికపడగా చంపి, బెగ్గురు (సారసపక్షి) పిట్టల పొట్టలు పొడిచి కొంగలను చంపి కొక్కెర (పెద్దజాతి కొంగ) జాతి కొంగలను, కారుకోళ్ళు (అడవి కోళ్ళు), గోరువంకలు, చెమరబోలు (మూలకాకి) గుంపులను, కౌజులు మొదలైన జాతి పక్షులను వేటాడి చంపి నేలపై రాలిపడేట్లు చేసి మళ్ళీవచ్చి విజయపాలుని చేరింది.

ఈవిధంగా డేగవేట సంబంధ వివరణచే వివిధ పక్షిజాతుల వివరణ కలిగిన ఇది హర్షం. డేగ వేటాడిన తీరు వర్ణనచే జాతి ఉపమానాలుగా ఉన్నాయి. ప్రభువు డేగవేటలు మెండుగా ఉండేవని గోపరాజు చెప్పిన వివరణను బట్టి తెలుస్తున్నది.

6 ఉ. " అట్టి ఖగంబు వేఁటకు నరాధిప నందనుఁడిచ్చు మెచ్చు దుం
బిట్టల వెల్ల లోఁబడఁగ భూభుజుల కిచ్చుచుఁ జెక్కు వేడుకల్
. . . . . . . . . . . . . . . . . . . .
పట్టున మాలఁగాంచి యొక బారువ దండియొంచి యేపుగన్.(1-239)

సీ. " కాళ్ళమీలను ద్రుంచి కాలువ పెంకల కిచ్చి
వాలుగలను సంగడీల కిచ్చి

బొంప మీనుల చిన్న పడవ వ్యాళ్లకు నిచ్చి
మారువులఁ జనవు వారికిచ్చి
బేడ సంబుల నిచ్చి వేడుక కాండ్రకు
గెండెల బలు దుండగీల కిచ్చి
వెలిమొట్టలను దండువుల దలారుల కిచ్చిఁ
గాడిసెలఁ బరిహాసకులకు నిచ్చి
ఆ.వె. బకెర మొట్ట రాయ్లె పరిగ యింగిలికయు
చేర చింపు జెల్ల నారజెల్ల
కుంటుముకుర మొదలు కాని కలవన్నియు,
బంటువారికెల్ల నంటు యిచ్చె." (1-240)

వేటాడిన వస్తువులను తనతోటి వేటకు వచ్చిన వారందరికీ పంచి ఇచ్చి అక్కడుకట్టా మడుగులలోని నీళ్లు త్రాగుతూ ఒక జలాశయంలో చేపలు చూసి విజయపాలుడు ఒక బారువు చేపలను (బారువు అంటే 20 మణుగులు లేదా 2( తులాలు ) కాని అందరికీ పంచాడు. ఆ బారువు చేపలలో వివిధ జాతి చేపలున్నాయి. వాటి పేర్లను వరుసగా గోపరాజు వివరించాడు. కొర్రమీను, వాలుగలు, బొంపరలు, మారువులు, బేడసములు (ఎగిరిపడే చేపలు), గెండెలు, వెలిమొట్టలు, గాడిసెలు, బకెరమొట్ట, రాయ్లలు, పరిగ, యింగిలికయు, చేరచింపుజెల్ల, నారజెల్ల, కుంటముకుర మొదలైన 15 రకాల చేపలను పేర్కొన్నాడు గోపరాజు. అలాగే కాలువల్లో పనిచేసే వివిధ పనివారు వేటకు వచ్చారు. వారు కాలువ వెంకలు (కాలువలోని బంటు, పరిచారకులు), సంగడీలు (స్నేహితులు)

చనవు వారు (అనురాగం గలవారు). వేడుకకాండ్రు (వేడుకలు, వినోదం కల్గించేవారు), దండగీలు (కాంటెవారు), దండువుల తలారులు (అపరాధ పరిహారంగా సొమ్ము పుచ్చుకొనే తలారులు), పరిహాసకులు (హాస్యగాళ్ళు), బంట్లు (సేవకులు) ఇన్ని రకాల వారితో వేట సన్నాహం జరిగింది. వేటలో పాల్గొన్న నానావిధాలైన పక్షుల, చేపల, మనుష్యుల వివరణచేత, ఆ నాటి వేట తీరుతెన్నుల వివరణచేత ఇది వార్త.

7 వేటలోకి దిగిన రాయల పక్షి వేటలు సాగించి చేపలను ఆరగించి ఆ పైన అడవిలోకి వెళ్ళి ముందుగా కనిపించిన చిన్న చిన్న జంతువులను చంపింది.

క. "లాలిం దాలిం జింకల మనుబోతుల, బులిగడుపుల తెల్లనిర్ల యుప్పుల
మట్టియే
కలముల నెలుగుల నెలుబుల బలు విడిగొం దునిమె
జలము బలము నెన్నియును నే"
(1-243)

జింకలను, మనుబోతులు జాతి మగజింకలను, కడంజాలు (దుప్పి జాతిలోని ఒకరకం) తెల్ల, ఇట్టే, దుప్పి, ఎలుగు, పులులు మొ॥ జంతువులన్నీ వేటాడారం. వివిధ జంతు జాతి వివరణచేత, ఆనాటి వేట తీరుతెన్నుల వివరణచేత ఇది వార్త.

8 రాణి గర్భం ధరించింది, ఆ పుట్టబోయే శిశువుకు గండ్లు, చిక్కులు రాకుండా ఉండాలని చెలులందరూ మొక్కారు.

తే. "మూడు నెలలఁ జెలులు ముద్దులు వెట్టిరి

యలరుఁ గుడుము మైదు నెలలఁ బెట్టి
ఏడు నెలల మైయొక్క నెల్లి పాలమ్మకు
సలిపిఁ జూలు వెళ్ళ జరుపుకొనుచు" (3-33)

మూడు నెలల వరకు ముద్దలు పెట్టారు. ఐదో నెలలో కుడుములు పెట్టారు. ఏడో నెలలో ఎల్లి పోలమ్మకు మొక్కి చాలా శుభంగా వెళ్ళాలని మొక్కులు తీర్చారు. ఇవన్నీ ఆచార వ్యవహారాలతో కవి సమకాలీన సమాజంలో ఆచరణలో ఉన్న మొక్కుల సంప్రదాయాల వివరణతో కూడిన వార్త ఉన్నది.

9 శిశువు పుట్టగానే జరిగే కర్మలు వివిధమైనవన్నీ ఆచరించారు—

ఆ.వె. "శిశువు బొడ్డు మీఁదఁ బసిఁడి టంకంబిడి
యొంటన్న నాభి నాళ ముత్తరించి
ముక్తియములఁ నేల ముంచి యందిడి కను
దమ్ములందు సమ్మదమ్ము నెరుడ" (3-42)

క. "కలిఁ ద్రోఁచి నూనె వ్రేలిడి
తలపుల్లియ యందు నేతి తైలంబును గా
త్రీలంటి మెల్లగాఁ బాయ
గలరించి కుమారు నునిచి రాదాయు లటన్" (3-43)

పుట్టగానే శిశువు బొడ్డుమీద బంగారపు టంకాన్ని పెట్టారు. తరువాత నాభి నాళాన్ని కత్తిరించారు. శిశువును చేతులలో ఎదుకొని పెట్టారు. కళ్ళలో కలికం పెట్టి, నూనెలో వేలు ముంచి పుర్రెను పట్టించి, నేతిని ఒంటికి మొత్తగా రాసి, పాయగల రించారా శిశువుకు. పుట్టిన శిశువుకు బంగారు నాణాలు బొడ్డుపై అద్దించటం

ఆచారం. ఆ కాలంలో పురిటింట్లో శిశువుకు దాదులు జరిపే పరిచర్యల వివరాలు ప్రాంతీయార్తలు ఇవిగో ఉన్నాయి-

10 సీ. "క్రమమున దాదులక్కొడుకు నప్పుటితిన
జలకంబు దేర్చి యాంచలవసుతుని
కానరఁగాఁ గాటుకయును జుక్క బొట్టును
బాటించి యాగడపకు వెలుపటఁ
బొదికిళ్లఁ దవుడు నిప్పులఁ బ్రత్తిగింజలు
నిడి యడ్డముగఁ జిట్టు లిడి పైఁబ
వేపరెమ్మలు నీళ్ల పసుల గోపుల నించి
కాపులు పురిటిండు గట్టి చేసి
తే.గీ. యాయనముల కెల్ల వనితల రప్పించి
వారు దెచ్చినయవి వరుస నంది
పచ్చ కప్పురంపుఁ బలుకులు వెట్టి వి
డియము లిచ్చి రింపు నయము గలుగ" (3-45)

గోరు వెచ్చని నీటిలో తల్లిని, శిశువును స్నానం చేయించి - కాటుక, చుక్క బొట్టు పెట్టి, పురిటింటి గడపకు వెలుపల వైపు గుమ్మానికి ఊకల తౌడు, నిప్పులు పత్తిగింజలు పోసి, గడపయెగ్గర అడ్డంగా చిట్టు పోసి, కాగుతున్న నీళ్లలో వేపాకులు వేసి పురిటింటికి ఏ పీడలు రాకుండా కాపులు గట్టి చేసి. ఆయనాలకోసం ముత్తైదువలను పిలిపించి వారు తెచ్చిన ఆయనాలను స్వీకరించి, పచ్చకర్పూరం తోపాటు తాంబూలాలు ఇచ్చారు వచ్చిన వియువలకు.

గోపరాజు పురిటింటి విషయాలు, తత్సంబంధమైన నమ్మకాలు సవివరంగా తెలియ చేశాడు. గాలి ధూళి ఆశించకుండా తాడు, బొట్టు, నిప్పులు, పత్రికంఖలు వేయటం ఆనాటి యింటి నమ్మకం. వేడి నీళ్ళగా వేపాకులు వేయటం ఆరోగ్య విషయం. ఇచ్చుకుంటి వాయనం పుచ్చుకుంటి వాయనం అని వాయనాలకు పునిస్త్రీలను పిలవటం వారు తెచ్చిన వాయనాలు అందుకొని, తిరిగి వాయనాలు ఇవ్వటం స్త్రీల ఆచారాలు. ఇవి ఇప్పటికేవల జానపదుల చేతులలో మాత్రమే సంరక్షించబడి జానపద అంశాలుగా నిలిచిపోయాయి. గోపరాజు కాలంలో జానపదులైనా, అంతఃపుర వాసులైనా అందరి జీవితాలలోని నమ్మకాలు, మొక్కులు ఆచారాలు ఒక్కటే. ఈ పద్యాలాధారంగా ఉన్నది.

// క. "ఒనరించిన నీలని నడు
గని బొల్లనిఁ, గత్తలాని, గైరని, సారం
గని, జారని, జన్నని నియ
వని మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెదురన్" (3-141)

నానావిధ పరిజనంతో పాటు అనేక రకాల గుర్రాలను కూడ తెచ్చి నిలిపారు. ఆ నిలిపిన గుర్రాలు వివిధ జాతులకు చెందినవి. నీలని, నడుగని, బొల్లని, కత్తలాని (కవచం తొడిగిన గుర్రం) గైరని సారంగని జారని, జన్నని, నియవని మొదలైన జాతుల గుర్రాలను కూడ వేటకు సిద్ధం చేశారు. ఇవన్నీ యాత్రాంగాలే.

12 వన విహారానికి వెళ్ళి పుష్పాపచయం చేసి, జలకేళి సల్పిన ఆ స్త్రీలంతా పలురకాలైన పట్టు వస్త్రాలను, ఆభరణాలను ధరించారు చందన కావులు, పట్టెడు కావులు, చెంగావులు, కదంబ కావులు, కరకంచులు, బొమ్మంచులు, ముడుగు బొమ్మంచులు, ముయ్యంచులు, చిలుక బొళ్ళు, వెలిబొళ్ళు, నిండు వెన్నెలలు, ఉల్లిత బొంతల వన్నెలు, కంటికి వన్నెలు, పుప్పొడి వన్నెలు, రుద్రాక్ష వన్నెలు, నాగబంధాలు, పూజా బంధాలు, జలపంజరాలు, కామవరాలు, సురవరాలు, ఆరామమండలాలు, హంసావళులు, హరిణావళులు, మరగావళులు, గజావళులు, సింహావళులు, ద్రౌపదీ స్వయంవరాలు, లక్ష్మీ విలాసాలు, మదన విలాసాలు, వసంతవిలాసాలు, రత్నకీలితాలు, రాయశృంగారాలు, కనక దండెలు, గచ్చిలాలు, కర్పూర గంధులు, బారువపు గంధులు, శ్రీలోపులు, శ్రీరాయ భోగులు, శ్రీకృష్ణ విలాసాలు, జీబులు, సుగి పట్టాలు, సన్నవలిపెములు, వెలిపట్టులు, హరం బట్టు, పులిగోరు పట్టు, ఉదయరాగ పట్టు, నేత్ర పట్టు, వజ్రపట్టు మొదలైన 48 రకాల పట్టు వస్త్రాల గురించి వివరించారు గోపరాజు (3-188)

13 నాటి కాలంవారు ధరించిన ఆభరణాలు కూడా గోపరాజు తెలియ చేశారు (3-188). పాదముద్రికలు, మంజీరాలు, హంసకాలు (కాలి అందె), మణిరశనా గుణాలు, ముక్తాఫలావళులు, హారకాలు, అంగదాలు, అంగుళీయకాలు, గ్రైవేయకాలు, రత్నతాటంకాలు, భ్రమరకాలు, లాలాటికాలు మౌక్తిక జాలకాలు, శేఖరాలు, మొదలైన పధ్నాలుగు రకాల ఆభరణాలను గోపరాజు వివరించారు. అగరు, చందనం, హరిచందనం, ఘనసారం

ఉదయ భాస్కరం, మృగమదం, మొదలైన సుగంధ ద్రవ్యాలను కూడ వారు వాడేవట్లు వివరించాడు. ఇవన్నీ గోపరాజు కాలం నాడు వాడుకలో ఉన్న పట్టువస్త్రాలు, ఆభరణాలు, సుగంధ ద్రవ్యాలే. వాటినన్నింటిని సందర్భాను గుణంగా కావ్యంలో వివరించాడు గోపరాజు (3-188)

14 రాజు అయిన వారు నిర్వర్తించ వలసిన విధులు ఇవి.

సీ. "దుర్గ రక్షణయును దుష్టశిక్షణమును
శిష్ట పాలనమును జేయవలయు
వర్ణధర్మములును వనములు గుళ్లను
జలజాకరంబులు నిలుప వలయు
కృషియు వాణిజ్యంబు గృహజీవధనములు
నాయ వ్యయంబులు నరయవలయు
నటుల వర్ణుల సార్థులఁ బాత్రులఁ
బూజ్యుల విప్రులఁ బ్రోవవలయు

తే.గీ. బలముఁ దెంపుఁ గలిగి యలుకయుఁ గరుణయుఁ
జెలిమి నిలుకడయును జరుపవలయు
నయముఁ బ్రియము వైరి జయముఁ గాంభీర్యముఁ గాల్పు
నితర రాజగతుల నెఱుఁగవలయు." (4-83)

రాజైన వారు దుర్గరక్షణ - దుష్టులను శిక్షించటం, శిష్టులను రక్షించటం, వర్ణాశ్రమ ధర్మాలు సంకరం కాకుండా చూడటం. అడవులు సరైన రీతిలో పెంచటం, రక్షించటం, ఆలయ నిర్మాణాలు చేయడంతో చెరువులు మొదలైనవి

తప్పించటం, వ్యవసాయం, వాణిజ్యం మొదలైనవి సక్రమంగా జరిగేటట్లు ప్రోత్సహించటం. రక్షణ కల్పించటం, గృహ జీవ ధనాలు, ఆదాయవ్యయం మొదలైనవి సవివరంగా తెలుసుకోవాలి. వీటిలో రాజవిధుల వివరణ ఉండటం వలన ఇది వార్తాంశం.

15 సీ. " తిలకంబుఁ గొప్పు పుష్పముఁ బూఁతలును గను
పట్టఁగా మెలఁగెడు దిట్ట విటులు
నిలువు కిండ్లుఁ బాతిక పరక యుల్లి
గాని ముసుంగిడి చొచ్చుగూడు విటులు
బోటికత్తియలు వల్వాటును జిలువఁగా
మెరవడిఁ దాయోగు మేటి విటులు
గనియుఁ గానక యుండఁగా నోరపు సుఁగుల
నగవద్దుచూ నిల్చి దగిన విటులుఁ
ఆ.వె. బెట్టు లేమి వెడలఁ గొట్టిన బోటికిఁ
బూంచి పడుపు చెలఁచు క్రించు విటులుఁ
గందు కానఁగ వారకాంతల వాడలఁ
బల్లవింటివాఁడు పెచ్చు పెరిగె " (4-241)

ఇదంతా వేశ్యావాటికల వర్ణన. రకరకాల విటులతో ఆ వాడు అంతా సందడిగా ఉంది. కొందరు విటులు నుదుటిపై తిలకాన్ని ధరించి, కొప్పులో పూలు పెట్టుకొని, శరీరానికి పరిమళ ద్రవ్యాలు పూసుకొని తిరుగుతున్నారు. వీరు అంతో ఇంతో డబ్బున్న విలాసపురుషులు. మరికొంతమంది

పాలికో పరకో డబ్బు కొంగున ముడివేసుకొని అధరకు లగ్గఁబోటుకే
ఇరుకు ఇళ్ళల్లోకి రహస్యంగా వెళుతున్నారు. కొందరు విటులు పలుసార్లు
వేశ్యాలు పిలువగా వార్ల వెంట వెళుతున్నారు. కొందరు కనబడీ కనబడ
కుండా ఉండి ఓరయుసుగులు కనపడగానే నిలబడి వారి వెంట వెళుతు
న్నారు. కొందరు సొమ్ము ఎరపెట్టలేని కారణంగా వెళ్ళగాడితే ఆ అల్లు
నైన విటులు వెళ్ళిపోకుండా పొంచి నిలబడి, వేశ్యలను చేరి లబ్ధి పొందే
వారు. ఇలా బహు విధాలైన విటులు స్వేచ్ఛగా వేశ్యవాటికలలో
సంచరించటాన్ని విక్రమార్కుడు చూసినట్లు కథానుగుణంగా గోపరాజు
వర్ణించాడు. ఇది సజీవ సమాజ చిత్రణ కావటం వలన వాస్తవాంశం.

16 వార కాంతల ఇళ్ళలో వారి తల్లులు విటులకు కాపుగా ఉండి
ధన విషయంలో ఎంతో జాగ్రత్త వహించేవారు. వారకాంత తల ఒగ్గినా
తాని తల్లి చేరనీయదని విటులకు ఆ వయసతి వారకాంతలపై వెక్కసం
ఉండేది. వృద్ధ వారాంగనలను గురించిన అంశాలు విటుల వివరణ వల్ల
తెలుస్తాయి. కొందరు విటులు 'లంజియ తల్లుల చిరు సులకు వెరచి
తమలో లోను ఇలా మాట్లాడుకున్నారు. వేశ్యమాతల నిరాదరణ వల్ల
వారిని నిందించటం మొదలు పెట్టారు.

క. "మును మునుగ గాడరియాటుంగా,
డును మొదలుగనిడక చదు విటుని, బూనేక్రీ
జనని మెరు విడిచి కానునది,
ధనము పయింగాచియున్న దయ్యమే చుమ్మీ" (4-244)

క. "వారాంగన మధుర సవి
స్త్రారో కృతి యనగఁ బెల్లుఁ దజ్జనని వేడుం
జేరఁగనే దచట సహ
కార ఫలము పొందు నున్న కడుఁదురు చూపున్" (4-245)

క. " వెలయాలి తల్లి కూఁతుం
గలఁచి విటుఁడు వచ్చెనని గలుషించినఁ దాఁ
దలపోసి యుంగునది ని
ర్మల జలముగ మడుగులోని మకరము చూపున్" (4-247)

క. "పరికింప లంజతల్లికి,
దార యైనను ముచ్చుఁ దైన దాకినఁ జాలుం
బూరిగానునది యీపురిలో
నరమోహిని నంటియున్న నరభీతి సుమీ" (2-249)

క. "ధ్రువము నిక లంజతల్లిం,
గడు యారిన యట్టికీడు గలదే యథియె
యెవరుఁ జూచినఁ గూఁడునకు
నైరకోటము దాడ్ల సరియ యిందులకెల్లన్" (4-251)

క. "ఆ కూఁతుఁ గన్న యప్పుడు
చేకాని లజ్జనని యాకుఁ జెందుట వెడఁగై
లోకేశుఁడు పాయునకుం
గాకిఁ గలయారుముపేల కలుగఁగఁ జేసెన్" (2-253)

ఈ విటులు వారాంగనలను కలసి హాయిగా డబ్బు ఎగ్గొట్టి పోతారు. కాబట్టే వేశ్యామాతలు వారిని నానా రభస చేస్తుంటారు. పాపం విటులు వెళ్ళంగానే. ముందు గారియ మాంసం కూడు పెడుతుందని ఆశపడితే వారస్త్రీ తల్లి డబ్బు కోసం కాచుకు కూర్చున్న దయ్యంలాగా కటువుగా ప్రవర్తిస్తుందని ఒక విటుడు తన అనుభవాన్ని చెప్పాడు. మామిడి చెట్టు దగ్గర ఉన్న కందిరీగలాగ పండు వంటి వేశ్య వద్దకు పోనీయకుండా డబ్బుకోసం ముసురుకొంటుందని మరొకడు వివరించాడు. ఎవడైనా డబ్బివ్వకుండానే కూతురిని కలిసి వస్తే వాడిని మొసలి మింగినట్లే మింగుతుం దని మరొకడు తన అనుభవాన్ని చెప్పాడు. వచ్చిన వాడు దొర అయినా, తుచ్ఛుడైనా సరే ఈ ఊరిలో నరమోహినిని అంటి ఉన్న రాక్షసుడిలా వేశ్యతల్లి చంపుకు తింటుందని మరొకడు తన అనుభవాన్ని చెప్పాడు. వేశ్యల పాలిట వేశ్యమాతలు మొరుమేడి కాయలు, గుదిబండలు అని మరొక విటుడు చెప్పాడు. ఈ చర్చలవల్ల ఆనాటి సామాజికమైన ఒక అంశం వ్యక్తం చేశారు కవి.

17 వేశ్యా వాటికల్లో మద్య విక్రయం కూడ జోరుగా సాగేది విటులు కొందరు వేశ్యమాతలను నిందిస్తూ పొద్దుపుచ్చుతుంటే మరికొం దరు పానగోష్ఠికి వెళ్లారు. ఈ సందర్భంలో ఆనాడు వాడుకలో ఉన్న వివిధ రకాల పానీయాలను వివరించారు గౌరన. అవి కాదంబము, మాధవము, పైష్టవము, క్షీరము, సాసవము, వార్క్షము, రతిఫలము మొదలైన రకాల మద్య పానీయాలను పాకభేదాలను బట్టి తయారు

చేసేవారు. తీని తయారీలో మూలస్కంధము (కాండం), కుసుమాలు, ఫలాలు, విత్తనాలు మొదలైనవి చేర్చి చేసి ఈ ద్రవ్యాలలో పరిమళ ద్రవ్యాలను సువాసన కోసం కలిపేవారు (4-256). ఆ పెద్దపెద్ద పానపాత్రలన్నీ వీధులలో ఉంచి అమ్మేవారు. వీధులలో నిలిపిన పాన పాత్రలలో చంద్రబింబం నీడపడి తనలోని అమృతం కన్నా ఇదే బాగుందని చంద్రుడు ఆ పానపాత్రలలో చేరినట్లు (4-257) ఉందని కవి చమత్కరించాడు. పురుషులతో పాటు స్త్రీలు కూడ మద్యపానం సేవించేవారు.

సీ. " కామాక్షికిని మహాకాళికిఁ జండికి
నతిఁ జేయుచుఁ గాళి కంబికకును
వింధ్యవాసిని కేకవీరకు మున్నుగా
నెల్ల వేల్పులకు బలియిచ్చి మ్రొక్కి
ద్రాక్షయు నెఱ నెఱఁ దాల్చగా వండిన
నంబటి పొరకలు నంజుకొనుచు
గ్రుక్కెడు చవిచూడు మొకటియౌ మధువని
తీపులు దమలోనఁ జూపుకొనుచు
తే.గీ. నెట్టి వస్తువు లడియించె నీలఁ దనుచు
బెట్టఁ గాని యాడి యొడ్డి సాటఁ బట్టుమనుచుఁ
బాట్లుకాలఁ దిగఁ బొంట్లకుఁ బోసిపోసి
పరిణమించిరి యొండొరుఁ దరుణులెల్ల." (4-259)

ఆనాటి వారు వివిధ స్త్రీ దేవతలైన కామాక్షి, మహాకాళి, చండిక, సకల జేయని, కాళిక, అంబిక వింధ్యవాసిని ఏకవీర మొదలైన వారికందరికీ మద్యాన్ని చిందించి మొక్కి త్రాగేవారు. మధ్యమధ్య ఎర్రగా కాల్చిన మాంసపు ముక్కలను నంజుడి పోకలుగా నంజుకుంటూ, గుక్కెడు గుక్కెడు మధువు తాగుతూ ఇతరులకు కూడా చూపుతూ మధ్యమధ్య బ్రహ్మదేవుడిని ఈ పానకాలను సృష్టించినందుకు పొగడుతూ పొట్టలు పట్టినదాకా ఆ స్త్రీలంతా తాగేవారు. ఇదంతా సమకాలీన సామాజి కాంశాల వర్ణన కనుక వార్త.

18 గోపరాజు సందర్భం వచ్చినప్పుడల్లా ఎన్నో శాస్త్రాంశాలను వర్ణిస్తాడు. అట్లా వర్ణించిన శాస్త్రాంశాలలో యోగశాస్త్రానికి సంబంధించిన అంశాలు కొన్ని ఈ క్రింది పద్యాలలో ఉన్నాయి.

సీ. "క్షోణి పానీయ తేజో వాయుగగనాఖ్య
పంచభూతాంశ సంబంధమైన
మేనిలో కర్ణనాసానేత్ర జిహ్వాత్వ
గాహ్వయ పంచేంద్రియముల గూర్చి
శబ్ద గంధాంగ రస స్పర్శ సంజ్ఞిక
పంచవిషయములఁ బాలుపఱచు
ప్రాణప్రభృతి పంచపవన ప్రసారంబు
హృదయాది పదములఁ బాదలుబుద్ధిఁ

ఆ.వె. కూడి నిలిచి యుండు కుంభక పూరక

రేచకముల గలి విరేచకంబు(
జిత్త కమల చక్ర జీవాత్మ పరమాత్మ
యోగసాధనముల నానర( జెప్పి" (5-13)

సీ. "హఠయోగ మంత్రయోగాష్టాంగ యోగసా
ధన యోగలయయోగ ధర్మములకు
యమనియమాసనధ్యాన ధారణాశక్తి(
బవన నిరోధంబు( బట్టుకాలిపై
నాభిచక్రోపరి నలిన మధ్యంబున
నీవారశూక సన్నిభ విభూతి
వెలిగెడు తేజంబు వెలుగున( గర(గిన
యమునంబు మదిలోన నవ్య యార

తే.గీ. నందు గలుగుట సచ్చిదానందమయ్యె
నట్టి తేజస్స్వరూపుండె యమ్మహేశుండు
పంచవింశతి తత్త్వ ప్రపంచమునకు
నరయ(డె కారణా మూర్తి నారాయణుండు" (5-16)

ఈ విధంగా యోగశాస్త్రాంశాలు వివరించి వివిధ కరణాలు అయిన ముద్రలు పట్టటం, ఉచ్ఛ్వాస నిశ్వాసాది క్రియలు, భిన్న ఆసనాలను గురించి కూడ తెలిపాడు గోపరాజు. ఇలా శాస్త్రాంశాలను కథానుగుణంగా వర్ణించి వార్తను, శాస్త్ర చమత్కారాన్ని పొందుపరచాడు కవి.

గోపరాజు కాలంలో సిద్ధులు, యోగం, మంత్రాలు, ఆవహనాది క్రియలపై నమ్మకాలు ఎక్కువగా ఉండేవి

19 విక్రమార్కుడు మరణభీతి లేకుండా ఉండే సిద్ధయోగాన్ని చెప్పుమని కోరాడు.

ఉ. "అనిన న్యాసయుతుల్ జరామరణ శూన్యంబైన మృత్యుంజయం
బను మంత్రంబును హోమ తంత్రమును హవనద్రవ్య భేదంబు సా
ధన యోగంబుఁ గ్రమంబునం దెలిపి విద్యా దక్షిణానుగ్రహం
బున మన్నించి నరేంద్రు వీడుకొని విప్రుండేగె వింధ్యాద్రికిన్" (5-24)

జరామరణ భయాలు లేకుండా మృత్యుంజయ మంత్రాన్ని న్యాస పూర్వకంగా ఉపదేశం ఇచ్చి ఆ మంత్రాన్ని, మంత్రాధి దేవతకు చేయవలసిన హోమ తంత్రాలను, ఆ హోమంలో వాడవలసిన హోమ ద్రవ్యాలను మంత్ర సాధన మొదలైన వాటిని క్రమంగా వివరించి, దానికి ఫలితంగా విక్రమార్కుని వద్దనుండి దక్షిణను పొంది ఆ విప్రుడు వింధ్య పర్వతానికి వెళ్ళిపోయాడు. మంత్రాలు ఉపదేశించటం, ఆ ఉపదేశాలు స్వీకరించటం, శాంతి కోసం జప హోమాలు ఆచరించటం, హోమాన్ని బట్టి రకరకాల ద్రవ్యాలను వాడటం ఇవన్నీ సమాజంలోని నమ్మకాలు, ఆచారాలు. వీటి వర్ణన వల్ల ఇది వార్త అయింది.

20 ఏకాంగవీరుడు, కలహ కంటకుడు అనేవారు ప్రాణాపాయం లేకుండా కత్తి యుద్ధం ప్రదర్శిస్తామని చెప్పారు. యుద్ధ ప్రదర్శనలో వాళ్ళ పంతం తేలేటట్లు చెప్పుమన్నారు రాజు.

సీ. "పుల్లలి పెట్టిన భూమికిఁ గాసరిల
నెఱిరి పొడువకుఁ జేయుఁగుచున్న

ఉండుకై దప్పినఁ దప్పు క్రేళ్లురికిన
బంటంబు గాన్నఁ జౌంబళయు గాన్న
దాటికిఁ జొచ్చిన దాఁచిన మూసిన
నరువ నాడ్చిన బయలొసపడినఁ
జోగఁ బాడువకున్న లొఁగంబునకుఁ గాన్న
మడుపు గెంటిన వ్రేళ్లు మగుడఁబడిన
ఆ.వె. దాటు మాటులైన దలవంచి పొడిచిన
బారుగాఁ దలంచు పంత మెడిమె
కడిసి యొక్కపోటు పదిముఖంబులు గాఁగ
బారుమవాడఁ దేవరయుగులాన." (7-60)

ప్రత్యర్థి పై ఇన్నిరకాలుగా పోరాడుతున్నాడు ఏకాంగవీరుడు. ఒక్కచేత్తోనే పోరాటం చేస్తాడు ఏకాంగవీరుడు. ఇదొక వీరపద్ధతి. ఒక్కపోటు పదిరకాలుగా పొడుస్తావని చెప్పాడు. గురికోల అడ్డు పెట్టినా, అడుగు జారినా_ దెబ్బతీయటానికి ప్రత్యర్థి ఎదురు చూసినా, చేయి పట్టుతప్పినా పంతం పట్టినా. దాడి చేసినా, కత్తి దాచినా, మూసినా ఛాప తప్పుడు యుద్ధం చేసినా, కాలి మడమలో గెంటినా తారుమారు చేసినా, తలవంచి పొడిచినా అణుమాత్రం బారుగా యుద్ధం చేస్తాడు. న్యాయమార్గంలో ఒకపోటు పది విధాలుగా పొడిచి శత్రువును గెలువగలడు. ప్రత్యర్థి ఎన్నిరకాలుగా కత్తితో తలపడుతాడో ఏకాంగవీరుడు వివరించాడు.

కలయ కండు కురు కూరు లాంటి ఎన్ని విధాలుగా యుద్ధానికి తలపడగలడో వివరించాడు —

సీ. "మఱిఁ గాకదృష్టి నేమఱక రక్షించుచు
సూకర దృష్టిపైఁ జోకగాలిచి
గర్జన సేయక మార్జాల దృష్టిపైఁ
దరలక పరువెంచి తారఁగఁబోని
భల్లూక దృష్టి నవాంగ సంగతి గని
కపిదృష్టి వంచించి కాపు సూపి
చేష్టదప్పక గృధ్ర దృష్టి గనుంగాని
యెలయ్యున ఘనోదృష్టి నాడియఁ జూచి

ఆ.వె. మనసు వేఱఁ జూచియును జూడకున్నట్లు
దృఢముగాఁగఁ జోరదృష్టి నడఁగి
జంకి మీఁద నాడిసి శార్దూల దృష్టిఁ బైఁ
బడుట సురియ కాండ్రు పంత మొదియ" (7-62)

కం. " కొమ్మ ఇటి దృష్టులలోన నా
యిమ్ముగ పులి దృష్టిఁ జొచ్చి యెదు రొమ్ముకదా
రమ్మున నది లాలుపోటుగ
గ్రుమ్మెద నే నాండు లేక కుంభినిఁ గూలన్" (7-63)

కాకిలాగ ఏమరపాటు లేకుండా రక్షిస్తూ, సూకరం వలె మొండిగా అలుపక
పిల్లిలాగ నిశ్శబ్దంగా పిడి బిగియపట్టి కత్తిలాగ తయ్యఛించి,
భల్లూకంలాగ కదురుటిలో చూస్తూ, కోతివలె వంచించి, ప్రభువుచేత
కాపు కాయించి చేష్టలు తప్పక గ్రద్దవలె జాగ్రత్తగా ప్రత్యర్థిని పసిగట్టి
బకఉడుటన పాములాగ ఓరియ చూసి, చూసి చూడనట్లే నటించి,

ప్రత్యర్థి మనస్సును తెరచూసి, ధైర్యంగా దూరంగాక వెనక్కు తగ్గినట్లు తగ్గి ఇంకో, ఒకసారి ముందుకు ఉరికి పులిలాగ పైబడి యుద్ధం చేయడం లో కలయకంటకుడుదెబ్బ. కత్తి యుద్ధంలో సింహ దృష్టి, సూకర దృష్టి, మార్జాల దృష్టి, భల్లూక దృష్టి, కపి దృష్టి, గృధ్ర దృష్టి, ఫణి దృష్టి, చోర దృష్టి, పులి దృష్టి అని తొమ్మిదిరకాల దృష్టులు ప్రసిద్ధాలు. ఈ తొమ్మిదింటిలోనూ పులిదృష్టి ఉన్నతమైనది. తెగువ చూపి ప్రత్యర్థి ఎదురు రాయ్యన కత్తిలో పొడిచి, కుమ్మి కూల్చాలి. కత్తి వడిగా తిప్పటానికి వీరుడు ప్రత్యర్థి పట్లను గమనించటానికి, కాళ్ళ పట్లను పట్టటానికి నిశిత పరిశీలన కావాలి. కదనం తిప్పేటంత వేగంతోనే ప్రత్యర్థిని అంచనా వేయాలి. మోసగించాలి. నమ్మించాలి. ఒక్క పట్టున గెలవాలి. అందుకోసం వివిధ దృష్టులు ఎత్తుగడలు వేయాలి. ఇవన్నీ కత్తియుద్ధం లోని మెలకువలు.

తిరునాల జన సమూహంలో అక్కడక్కడా తలవరులను నిలిపి నలుగురు బిడ్డలను పిలిచి మధ్యలో నిలబెట్టి వాళ్ళ సమూహంలో కత్తులు రెండు సమానంగా ఉన్నాయో లేదో పరీక్షించి, యుద్ధ ప్రదర్శనకు సన్నద్ధమైన ఆ యిద్దరు బిడ్డలకు అనుజ్ఞ ఇవ్వబడుతుంది. వారు కృష్ణసర్పాలలాగ, పెద్ద పులులలాగ ఏనుగులలాగ సింహాల్లాగా పోరాడారు. (సింహాసనద్వాత్రింశిక 7-64865)

ఈ వివరాలన్నీ ఆనాటి కత్తియుద్ధాలకు సంబంధించినవి. కనుక వార్త.

21 గోపరాజు తనకాలంలో చెల్లుబాటులో ఉన్న నాణేలను గురించి వివరించాడు.

ఆ.వె. యెన్న నాల్గు మాడ లెత్తొక కర్షంబు
నాల్గు కర్షలైన నగుఁ బలంబు
పలము లొకట నూఱు తుల యగుఁ దులలొక్క
యిరువది యతి భార మిది మతంబు (7-141)

4 మాడలు = 1 కర్షము. 4 కర్షలు = 1 పలము. 100 పలములు = 1 తుల. 20 తులాలు = 1 భారం.

విక్రమార్కుడు బ్రాహ్మణునకు సువర్ణభారంతో సమానమైన కుండలాలను దానం చేసిన సందర్భంలోనిదీ పద్యం. ఇది నాటి సామాజికాంశ వివరణ కనుక వ్రాశా.

22 సీ. "దీమంపు వేటలు దామెన వేఁటలు
తెర వేఁటలును నేర్పు తెరతికలును
బండెమాడిన భంగిఁ బందుల నార్చియుఁ
బోటకాండ్రు నదుగు వేఁటకాండ్రు
సొంత మేయంబుతో సొంతమేయంబుల
పట్టెడు గాలుసులు పట్టివదల
భేరుండ గంభీరత్వ ముడిగించు
భేరీరవంబులు బోరుకొనఁగ

ఆ.వె. బారువయు నెక్కి యిత పరివారుడురుచుఁ
బోటుకాండ్రను వడిగల యేటుకాండ్రు
బాటువడ వెనక నరుదేర వేఁట గదలె
మందరంబున కవని పురందరుండు." 8-22

ఈ పద్యం ద్వారా ఆనాటి పది సర్పాలలో వేట వర్ణించబడింది. ఈ వర్ణనలో ఆకాలంనాటి వేటగాళ్ళు అనుసరించే పద్ధతులు ఉపయోగించే విధానాలు తెలుపబడినాయి. కనుక ఇది వార్త.

23 హిమవత్పర్వత ప్రాంతంలో ఉన్న సర్పయాగాన్ని విక్రమార్కుడు సందర్శించాడు.

సీ. "కన్నుల మిణుగురుల్ గ్రమ్మంగ గ్రుక్కుచు
బుస్సనుచుఁ వేఁడి పొగలు నిగుడఁ
గ్రుళ్ళఁ దయాయిన మన్నవ నల్లనాగులు నాగ
పెంజెరలును పెంటి పెంజెరలును
శంఖపాలకులను జాతినాగులు నుర్లఁ
బెంజెరలును నెల్లఁ బెంజెరలును
గూడ చేటులుఁ జిల్వ గులియలుఁ ద్రాచులుఁ
బెరజులు గుల్లపుఁ బెరజులచఁ
ఆ.వె. గలవు లక్షల్లన ఫెజ్జపాములును దుంప
నాగులును గాంటి గాండ్రులు సరియ కాకు
లేనయాలయుల్లైదు గులు? నీరు మొగముల
పాములును బెకుళ్ళత ధ్రువమున భూమి నుండు." (8-98)

ఇక్కడి కళ్ళలో బుస్సుమని వేడి పొగలు చిమ్ముతూ వెనుక మళ్ళీ పెరుగుతున్న నల్లనాగులు + నాగ పెంజెర (పెంజెర = కాండచిలువ దీనిలో అనేక జాతులున్నాయి), పెంటి పెంజెర, శంఖపాలకులు → జాతి నాగులు > ఎల్ల పెంజెర (రక్తపింజెర)

కరాకమేలులు, చిల్లుగుటియలు (భయంకర విషసర్పాలు), త్రాచులు, పరఖులు, గుల్లాపు పెరజులు, జెర్రిపోతు, దుంపనాగులు, కొంటిగాడులు, నరియ కొకుటలు, పిన వాలములు, జెడుగులు, ఇరుమొగములు మొదలైన పాముల జాతులన్నీ సర్పవనంలో ఉన్నాయని, గోపరాజు 19 రకాల పాముల తెగలని కథాసందర్భాన్ని కుదుర్చుకొని తీరికగా వివరించాడు. ఇది వ్యాఖ్యానం.

24 సీ. "చెప్పిన దీన నే సిద్ధియా నట్లయున్
నడిగిన నాకది యడుగఁ ప నేల
మేటి జూదరి యన వాఁడయో తిర్వడై
నాడు చదురుడను నే నడుగర్వనంబు
కృష్ణ యేమ అవర నంతయు జగరంబునం
దిగయుండు గారగాఁ దేలుపడిన
యచ్చులలాన నే యచ్చైనఁ దైకాని
మాటలాడిన యట్ల మేలు గలుగఁ

ఆ.వె. తలఁపు గలతె వచ్చుఁ గోరిన దాయము నఁగ
శకుని జూదము వేసి యచ్చుకలది యనఁగ
గెలుపు నాదిగ నాథుడు నిలుచనేర్చు
యెల్ల విదియేళ్ళ యడిపించియే నకాయు." (10-87)

ఆ జూదరి జూదం ఆటలో మేటి, అవసరాన్నిబట్టి ఆ ఆటలోనే మునిగిపోయి కృష్ణే ఎరుగకుండా ఆడుతుండాడు. ఎక్కువ తక్కువ పందాలను కాస్తూ, ఏ అచ్చు తీసుకున్నాసరే అడిగిన అచ్చుమాత్రమే పడేటట్లు పాచికలు వేయగలడు.

ఎదుటి వారి ఆటలో కూడ వీడి అచ్చు ఇది అని చెప్పి గెలువగలరు. ఈ కాలంలో జూదగాళ్ళు ఎటువంటి నైపుణ్యం కలిగి ఉండేవారో ఈ పద్యంలో తెలుపబడింది.

ఆ.వె. "ధనము గలుగఁ జూచి తమకంబు పుట్టించి
మొదల గెల్వనిచ్చి పిదప గెలిచి
నలువ్వురారసంగ బలవంతుఁడైనను
నిలువనీగ కాండ్రు నిమిషమునను." (10-88)

జూదం ఆడేటప్పుడు మొదటి రౌండులో ఎదుటివాడే గెలిచేటట్లు ఆడి ఆశ పుట్టించాలి. తర్వాత రౌండులో తాము గెలిచి నలుగురు చూసేటట్లు న్యాయం అనిపించేటట్లు మోసగించి ధనాన్ని కాజేయడం జూదరుల పద్ధతి.

25 కం. "ఎక్కుడుఁ గాసిన డాయము
లెక్కువ తక్కువలు గాక యేతీరంగా
నెక్కటి నెత్తమ్మున గా,
మ్రొక్కటియును నాడనేర నొకటటఁ బుమ్మా." (10-90)

క. "తగులు వెలివిద్యైనఁ గడుమె
చ్చుగ నాయుడుఁ బులుల యూదు జూదంబులలో
మిగులంగ నేర్పరి బాగిడి
తగుటన్ సాగటుల నీ నరిపౌరుషుండున్" (10-91)

ఇవన్నీ ఆ కాలంలోని జూదపు ఆటలు.

క. "ఒకదాక పట్టి పడివే

లకు నార్జుచు నాటి నష్టిలుభయము గరద
ఫ్లుక యిత్తురు గాంగ్రనుచరు
లకటా జూదంబులాడనవారలయు గలదే." (10-100)

ఒక్క రూపాయి పెట్టి పదివేలకు పందెంకట్టి ఆరుదూరం లాభం తప్పక తీసుకొంటారు. జూదంలో అసత్యమే లేదు. ఈ విధంగా ఆనాటి జూదగాండ్ర పద్ధతులు, జూదపు ఆటల పైనాలు వివరించడం వల్ల ఇది వార్త.

26 64 కళలలో దొంగతనం కూడా ఒక కళ. దొంగతనానికి వెళ్లేవాడు తన సరంజామా అంతా మోసుకొని వెళ్లేవాడు.

యుక్తికల: "నల్లచీరయు నాటక బూడిద గడ్డగోరును గాంకియుం
గోలయు నూలు గాళ్ళు పుర్యుల క్రోవి ముండ్ల బంతియునే
మైలమందుల కాయల కత్తెర మూడు గన్నుల గత్తియు
నేలి ఇండుల నల్లతూండ్లయు నేర్పులాడగ మ్రుచ్చులు"
(10-118)

మురికి వస్త్రాలు, బూడిద, గడ్డపారు (దొంగలు వాడే పనిముట్లు) కాంకి (రేకు) కర్ర, వెలుగును ఆర్పటానికి పురుగుల గూళ్ళు, ముళ్ళబంతి, మైలమందులు, కాయల కత్తెర, మూడు కన్నులు వేసే కత్తి, నేల ఇండు (ఇండు లాగ నిద్రపోగా సులభంగా చెక్కిన మాను కాయలు) మొదలైన సరంజామాతో నల్లని పూతలు పూసుకొని చీకట్లో కలిసిపోయి, దొంగలు వీధివీధినా తిరుగుతున్నారు. ఈ విధంగా ఆకాలంలోని దొంగలు వెళ్ళు దొంగతనాలు చేసేటప్పుడు ఎటువంటి పనిముట్లను ఉపయోగించేవారో వివరించిన ఈ సందర్భం వార్తకు ఉదాహరణ.

27 లెక్కలు పద్దులు రాసే రాతగాళ్ళు, కరణాలను గురించి గోపరాజు ఇలా వివరించారు.

ఆ.వె. "ప్రాఁతకాని నవ్వుఁగా దద్గృహముల
నుంచుకున్న వేళ యొక్క నాఁడె
వెరసు గూడు యనినఁ గరణాల వంచిత
న్యాయమునఁ గనర్థ ముచటఁ దెచ్చు." (11-96)

క. "ఒకదెసఁ దెచ్చిన యాయం
బొకదిక్కునఁ జెల్లు వ్రాసి యొకదెస వ్యయము
న్నొక దిక్కునఁ బన వ్రాసినఁ
బ్రకటంబుగ వాఁడు మిగులఁ బుణ్యాత్ముఁడగున్" (11-97)

క. "వసి వారణాసి యనఁగా
మహిఁ బరఁగిన దింయుఁ గపట మార్గంబుగ నా
క్రయమున వ్రాసినవానికి
నియమములు లేవు నరక మెదురై యుండున్" (11-98)

సీ. "రాని వైఁకరి చెల్లు వ్రాయుట యాయంబు
తక్కువైన వ్యయం బధికము చేత
లెక్క తరుగు పడుట లేని సంచయం బౌట
చెల్లు మరుగుట యును గల్ల పనులు" (11-99)

కరణాలు లెక్కల గణన వాస్తవికంగా రాయకుండా, ఏదో ఒక్కనాడే రాసి ఆదాయ వ్యయాలన్నీ చూపిస్తాడు. ఒకచోట తెచ్చిన ఆదాయాన్ని ఒకచోట చెల్లుగా రాయటం, ఒకచోట చేసిన వ్యయాన్ని, మరొకచోట రాసి

చూపించే వాళ్లు కపట మార్గాలలో లెక్కలు రాసేవారు. వాళ్లు చేసే మోసాలు అన్నీ ఇన్నీ కావు. దాని సొమ్ము కూడ చెల్లరాయటం, ఆదాయాన్ని తక్కువగా చూపించటం, వ్యయాన్ని ఎక్కువగా చూపించటం. లెక్కలు తుడపటం. లిపి సందియంగా అర్థం కానట్లు మూక అర్థం గోచరించేట్లు రాయటం, చెల్లు ధనాన్ని రాయక పోవటం ఇవన్నీ వాళ్లు చేసే మోసాలే.

క. "కరణము తన యేలిక కుప
కరణము నిర్ణయ గుణాఢ్యకరణము ప్రజకు
న్నరణము పగవారలకును
మరణము నాఁ జెల్లు నీతి మంతుండైనన్" (11-99)

నీతి మంతుడైన కరణం తన ప్రభువుకు ఉపకరణం (సాధనం) లాంటి వాడు. అతని నిర్ణయాలు మంచివే అయితే అవి ప్రజలకు శరణంగా ఉంటుంది. పగవారికి మరణంగా చెల్లుతుంది. ఇదంతా ఆనాటి లెక్కలు రాసేవారి పనులను సూచించిన ఉక్తి చమత్కారంలో కూడిన వాక్యకు ఇది ఉదాహరణ.

28 "ఎత్తు అది సైనను బలిదన,
చిత్తగతిం దగవు మీరి చెప్పిన పనియో
ఉత్తర మీయక చేసిన,
నుత్తమ సేవకుఁడు వాఁడె యుర్వీరమణా. (11-106)

చ. పనిచినఁ బోనియాఁ డాకఁడు పంచినఁ దానారఁబంచు నాకఁడుం
డను నిది గాదటంచు నెదురాడు నాకం డాకఁ డంటిఁ బోయిరా
దను నాకఁ డప్పు లోఁగినను సాపని గాదను నాకఁడుండు పా

వ్యసనగఁ జరించు నాకర్ఁడు ఆజ్ఞాభావ యేర్పాఱుఁ గష్ట సేవకుఁడతే

(11-107)

పంపించిన చోటుకి పోనివాడు. కాళ్ళ క్రింద బడి కాళ్ళులాగ లవబడుటు మరొకడిని పనికి పంపించేవాడు. నేను ఒకట్టే పోవాలా అనేవాడు, పని పూర్తయిపోయిస్తే ఇది కాదని ఎదురు సమాధానం చెప్పేవాడు, ఇప్పుడే నాకు రోగం వచ్చిందని సాకు చెప్పేవాడు. ఒకట్టే వెళ్ళడం కష్టం అని ఆగుంగాడు కాలయాపన చేసేవాడు. ఇది నా పని కాదని వదిలివేసుకునేవాడు, పొమ్మని చెబితే చలించేవాడు. ఈ ఏడుగురు కష్ట సేవకులు. సేవకులుగా ఉంచుకుంటారు కూడదు ఉండరాని లోకవృత్తాంతాన్ని తెలిపే ఈ పద్యాల ద్వారా ఉన్నది. ఒకరొకరైనా ఎదురు సమాధానం లేకుండా వెళ్ళి పని చేయగలవాడు మంచి సేవకుడు అని గోవిందులు తన సమకాలీన అనుభవాన్ని వివరించాడు.

## 5.4. పంచతంత్రములో వార్త చిత్రణ

పంచతంత్ర కావ్యంలో లౌకిక జీవనానికి సంబంధించిన నీతులు అధికం. ఇవి ప్రజలు లోకంలో సుఖంగా బతికే విధానాన్ని అంటే లోక వృత్తాన్ని చెప్తాయి కనుక 'వార్త'కు చెందినవిగా పరిగణించవచ్చు. అటువంటి లౌకిక నీతులకు కొన్ని ఉదాహరణాలు ఈ దిగువన పొందుపరచ బడ్డాయి. నీతి బోధ అధికంగా కలిగిన ఈ కావ్యాలలో జనజీవన చిత్రణ అంతగా కనిపించదు.

1 విజ్ఞాన హీనులైన పెద్దమంది సుతులను కనినందువల్ల ఫలితం లేదనే విషయాన్ని నారాయణ కవి ఇలా వివరించాడు.

సీ. "కలకంఠి గర్భంబు క్రాఁగి పోయిన మేలు
పుట్టినప్పుడు మృతిఁ బొందు మేలు
తగ బుట్టు కాలంబు దప్పిపోయిన మేలు
కన్యయైనను నఁట కంటె మేలు
కాంతుఁడం పరదేశ గమనుఁడైనను మేలు
మగువ గొడ్రాలైన మఱియు మేలు
పల్లవాధర పతి నొల్ల కుండిన మేలు
పడుచుక తెగులుచేఁ బడిన మేలు

గీ. గాక శాస్త్ర పరిజ్ఞాన ఘనులు గాని
సుతులు గల్గినఁ దండ్రికి సౌఖ్య గలదె
రూప బల విక్రమాఢ్యులౌటో భ్రష్టైన
నధిక ధన వంతులై నయవిధము లేల" (1-54-)

ఈపద్యంలో నీతి జాతి, వార్త, ఉక్తి చమత్కృతి భాసిస్తున్నాయి. అజ్ఞానులైన, అధములైన సంతానం వల్లనిదని చెప్పుటలో లౌకిక నీతి ఉంది.

౨ సీ. "కమనీయ విద్యయాఁ గామ ధేనువు భంగిఁ
గామితార్థంబులు గలుగఁ జేయు
సజ్జన విద్వాంస సంఘంబు లోపల
మానుగాఁ దన పెద్దమాన్యుఁ జేయు
నెన్ని దేశంబుల కేఁగిన సాయపై
తల్లి చందంబునఁ దన్నుఁ బ్రోచుఁ
బన్నుగాఁ దన పూర్వ పాపంబు విడఁగించు
సాధించు నిహపర సాధనంబు
గీ. నగ్నిఁ గాలదు రాజులు కలవి గాదు
నెవ్వ నావదు చోరుల పాలు గాదు
సోదరులచేత నెర్పఁ బంచుకొనరాక
వెలఁగు విద్యాధనమునకుఁ జేటు లేదు." (1-56)

విద్యాధనంయునికి సమాజంలో ఎంతటి గౌరవ ప్రపత్తులు లభిస్తాయో చెప్పాడు కవి. విద్యాగంధం ఉన్నవాడు తన కోరికలన్నీ తీర్చుకోగలడు సజ్జనులు, విద్వాంసుల సంఘం లోపల పెద్దరికాన్ని గుర్తింపును పొందగలడు, ఏదేశమేగినా తాను బ్రతుకగలడు. మంచి చెడు విచక్షణా జ్ఞానం తెలుస్తుంది. ఇహపర సాధన సిద్ధిస్తుంది. అంటే ఈ

లోకంలో బ్రతకటానికి కావలసిన లౌక్యం పరలోక గతికి కూడ మార్గం చూపిస్తుంది విద్య. విద్యావిధానానికి సమాజంలో ఉండే విలువను వివరించటం వలన ఇది పాత్రకు ఉదాహరణ.

3 సీ. "సంరక్ష సేయని స్వార్జమప్పుడె చెడు
వృద్ధిఁ బొందింపని విత్త మెడయు
ననుభవలకు రాని యర్థంబు గల్గియు
లేని ఫలమె కాని లేదు సుఖము
తగ నుపార్జించియు ధనము పాత్ర మెఱింగి
దక్షత నిడిన సంరక్ష యదియు
నిండిన సరసికి నెరయు పాటము గాఁగ
నలువులు దీర్చినట్లు కాన
తే. ధనము లార్జించి సంరక్ష తగ నొనర్చి
వృద్ధిఁ బొందించి యనువుగా వెచ్చపఱచి
నడవ నేర్చిన వాని జన్మంబు సఫల
మున్న వారల జీవన మెన్న నేల" (1-71)

డబ్బును సంరక్షించాలి. అది వృద్ధి చెందే మార్గాలు వెతకాలి. అనుభవించలేని డబ్బు డబ్బే కాదు. దానివల్ల సుఖం కూడ ఉండదు. నిండిన చెరువుకు నీరు వరదగా పొంగి పోకుండా ఒకమూల ఏర్పరచిన అలుగు లాగ అధిక ధనాన్ని కూడ జాగ్రత్తగా దారి మళ్ళించాలి. డబ్బు సంపాదించటమే కాదు. దాన్ని జాగ్రత్త చేసుకోవటం, పెంపుచేసుకోటం

మెప్పించటం తెలిసిన వాడే సమాజంలో బాగుపడతాడు. ఈ విధమైన ఆదాయ వ్యయ సంబంధమైన లౌకిక నీతిని, శాస్త్రాంశాలను తెలపడం వల్ల ఇక్కడ వార్త చిత్రించబడింది.

4 సీ. "వాలంబు సులిచియు నేలఁ గాళ్ళడఁచియు
ధాత్రిపైఁ బొరలియుఁ దాల్మి విడిచి
వదనంబుఁ దెఱచియు నుదరంబుఁ జూపియుఁ
జెక్కుఁ బాల్లను బట్టు కుక్క కాక
కడియుఁ దున్నమె కాని కడుపార నిడఁబోరు
నాగంబునకుఁ బ్రార్థనంబు తోడఁ
గబళశతంబులు కరమున కందియన్
నాకలి దీఱంగఁ నది భుజించు
గీ. నెంత కార్పణ్యపడినను హీనజాతి
కెవ్వరును నీరు కడునల్ప మిచ్చిరేని
ఘనమన కూరక యుండంగఁ గాంక్ష దీఱ
గురుతరార్థంబులిత్తురు ధరణిపతులు." (1-99)

విశ్వాసంతో సేవించే కుక్కకు కడుపునిండా ఇంత తిండి పెట్టటానికి కూడ వెనకాడతారు. అదే ఏనుగుకు మాత్రం ప్రార్థించి మరీ భోజన పదార్థాలు ఆకలి తీర పెడతారు. ఎక్కడైన హీనజాతి వాడికి కాసిని నీళ్ళు ఇవ్వటానికి ఈసడిస్తారు. గొప్పవాడికి మాత్రం కోరికతీర రాజులు కానుకలను ఇస్తారు అని తన సమకాలీన సామాజిక వాస్తవాల్ని నారాయణ

కవి వివరించాడు. సమకాలీన సమాజంలోని భేదభావాలకు అద్దం పట్టే ఈ పద్యం వార్తకు ఉదాహరణ.

5 క." ఘన విద్యా విక్రమయుతు
మనుజేంద్రులు సూచి మెచ్చరుటే బ్రతికెనఁగా
కనయంబుఁ దాఁక నుతిచిన
శునకయునకుఁ గడెలు కూడ సూడక యిడరే." (1-100)

హీన జాతి వాడు ఎంతగా విద్యాపరాక్రమాలు చూపించినా, రాజులు చూసి మెచ్చరు. నాలుగ రాళ్ళు కూడ విదిలించరని హీనుల దురవస్థను నారాయణ కవి వివరించాడు.

6 "నడవడి మంచిదైనను జనంబుల పెద్దగఁ జూతురాతనిన్
నడవడి చక్కఁగాని నరు నచ్చిన చుట్టములైనఁ జేరనీ
కెడ గలుగంగఁ దోలుదు రహీనతయున్ లఘువృత్తియున్నహీనన్
నడవడి చేత వచ్చుటది నైజము దీని నెఱుంగ వింతయున్" (1-108)

మంచి నడవడిక గలవాడికి సమాజంలో పెద్దరికం గౌరవం లభిస్తాయి. నడవడి సరిగా లేకపోతే ఆఖరికి చుట్టాలు కూడ చేరనీయరు. ఎడంగా తోలి పారేస్తారు. హీనంగా చూస్తారు. హీనత్వం, చిన్నతనం అనేవి నడవడివల్లే వస్తాయని సామాజిక సర్తింపుకు వ్యక్తిత్వ పెంపుకు నడవడిక ఎంత ముఖ్యమో వివరించడంలో నీతి, వార్త ఉన్నాయి.

7 "వీనికి విద్యలేదనరు వీడు కులస్థుఁడు గాఁడనారు మే

ధానిధి వేఁడుగాఁ డనరు తమ్ము భజించినఁ జాలు నెప్పుడున్
మానవనాథులన్ సటుల మవ్వ మెలఁగ్గిన పువ్వుఁబోఁడులన్
మానక పార్శ్వ సంశ్రిత సమాజముఁ బూని గ్రహింతు నిచ్ఛలన్"
(1-116)

రాజుల మనః ప్రవృత్తిని నారాయణకవి వివరించాడు. వాడు విద్యావంతుడో కాడో, సత్కులంవాడో, తెలివిగలవాడో, కాడో ఏమీ యోచించరు. భృత్యుడైతే తమ్ము కొలిస్తే చాలు, ఆ భృత్యుడు చెవిలో వేసిందల్లా మనసుకు ఎక్కించుకుంటారు. ఇది రాజసమాజ మనస్తత్వ వివరణ. నాటి రాజ సమాజ చిత్రణ కావడం వల్ల జాతి వార్తలు రెండూ ఉన్నాయి.

8 "కోప ప్రసాద చిహ్నము
లే పార్థివునందు భృత్యుఁ డెఱిఁగి
దీపించి వాఁడు నృపుచే
నేపారఁగ మనుచు నెక్కుఁ డెక్కుడు కరుణన్" (1-117)

రాజుల దగ్గర బతకటానికి కావలసిన లౌకికనీతి ఇది. లోకజీవన సంబంధమైన అంశాన్ని వివరించడం కనుక వార్త.

9 "హాలికుండొపి సమస్త బీజముల నయ్యైవేళలం జల్లఁగా
నెలమిం బుట్టిన కోమలాంకురముల వీక్షించి మున్నన్నఁ డాఁ
దెలియున్ సస్యఫలంబు లంకురాని నట్టిన్ బుద్ధిమంతుండు మ
ర్త్యుల యాకారము సూచి నిశ్చయము సేయున్ దద్గుణోవృత్తులన్" (1-130)

దీనిలో వ్యవసాయ కాలాల వివరణాచే వార్త, మనుషుల ముఖ కవళికలను బట్టి వారి బుద్ధులు తెలుసుకోగల వాడు బుద్ధిమంతుడని వివరించటంలో లోకజ్ఞత అంకురములను చూచి వ్యవసాయ ఫలమును తెలుసుకొన్నట్లు ముఖం చూడగానే మనస్తత్వాన్ని తెలియటం అనే పోలికచే ఉక్తి చమత్కారం గోచరిస్తున్నాయి.

10 "ఈతఁడు బుద్ధిమంతుఁడగు నీతఁడు సాంకురత్వఁ డిలఁగా
నీతఁడు లా జడుండని మహోన్నతుఁ డాత్మ నెఱింగి వారి నా
రీతుల నేర్పడ న్మనుపఁ బ్రీతి దలిర్పఁగ నట్టి వారలం
భూతల నాథునిన్ విడిచి పోవక కొల్తుర యెల్లప్పుడున్." (1-133)

ఇది రాజనీతి శాస్త్రాంశం. రాజు ప్రవర్తించవలసిన విధమేదో ఎలా ప్రవర్తిస్తే రాజును భృత్యులు వదలకుండా సేవిస్తారో వివరించాడు. బుద్ధిమంతులను తనపై ప్రేమ గలవారిని, తెలివి తక్కువ వారిని వేరుగా విభజించాలి. అందరినీ సమంగా లెక్కకడితే బుద్ధిమంతులు వైదొలగే ప్రమాద మున్నది.

11 క. "తురగంబులు నాయుధములు
నరుడుగ శాస్త్రములు వీణ యావాణియునే
ర్పరి యగు నరుండు నారియుఁ
బురుష విశేషంబు నొందు పొరి నుతి కెక్కున్" (1-134)

ఈ పద్యంలో స్త్రీ పురుషులు నేర్వవలసిన విద్యల గురించి చెప్పటం వలన వార్త ఉన్నది. పురుషులు శాస్త్రాలు, యుద్ధవిద్యలు నేర్చుకోవాలి, స్త్రీలు సంగీతం, కవిత్వం నేర్చుకోవాలి. ఇది ఆనాటి సామాజికాంశం కనుక వార్త.

12 సీ. "అవివేకి యగు రాజు నంటిన ప్రజలందు
నెట్టివారును మతి హీనులగుదు
రట్టి వారాసన్నులై మహోన్నతుఁ గాల్చి
రెడపక పెద్దలు విడుతు రపుడు
పెద్దలు విడిచినఁ బెఱిఁగి యన్యాయంబు
ప్రబలంబు గాఁగ ధర్మంబు తొలఁగు
ధర్మంబు తొలఁగిన ధాత్రీతలం బెల్లఁ
జీకాకు పడి రూపు చెడి యడంగు

గీ. రాజు పరిసర వర్తులు రాష్ట్రజనము
మున్న నశియించి చనుదురు మొసలేరు
గాన సర్వజ్ఞుఁడనఁగ లోకంబు చేత
వినుతి బొందినరాజు వివేకమయుఁడు" (1-140)

రాజు అవివేకిగా ఉండకూడదు. అటువంటి వాడిని అంటిపెట్టుకొని ఉన్నవారు కూడా మతిహీనులౌతారు. ఆ రాజుని గౌరవించరు. పెద్దలు అటువంటి రాజుకు దూరంగా తొలగి పోతారు. పెద్దలేని ఆ రాజ్యంలో ధర్మం నిలబడక పరిపాలన అస్తవ్యస్తమై పోతుంది. ఇదంతా ఆ కాలపు సమాజం మనుగడకు అవసరమైన నీతి కనుక ఇది వార్త.

13 రాజు రక్తం చాల రుచిగా ఉంటుందని అందుకు కారణం వారు తినే ఆహారం –

సీ. "శాల్యన్న ఘృతసూప శాక భక్ష్యములన్

వాసన గల రసావళులతోడ
బహు ఫలంబులు గల పానకంబులతోడఁ
కమనీయ మాంస ఖండములతోడ
మధురేక్షు గోక్షీర మధుపానములతోడ
సరసంబులైన పచ్చళ్ళతోడ
సుమనోజ్ఞ దధితక్ర శుద్ధ జలములతోఁ
పరిమళ గంధ పుష్పములతోడఁ" (1-323)

సమున్నతస్థాయిపై ఉండేదని ఈక స్పష్టంచెబుతుంది.

## 5.5. షోడశ కుమార చరిత్రములో వార్త చిత్రణ

1 వెన్నెలకంటి అన్నయ తన కాలం నాటి వివిధ విద్యలను నాయు మాత్రంగా పరిచయం చేశాడు.

సీ. " వేద వేదాంగము లవిధ పురాణేతి
హాసము లక్కు ధర్మార్థ శాస్త్ర
ములును నాయుర్వేదమును ధనుర్వేదంబు
భరత శాస్త్రంబును బంచబాణ
శాస్త్రంబు కామంద చాణక్య భార్గవ
కౌణ పదంత ముఖ్య ప్రదీప
భూపాల నయ శాస్త్రములు శిల్పి శాస్త్రంబు
గావ్యము ల్లక్షణ గ్రంథములును
నాటకంబులు నర్థ నానా కళా ప్ర
పంచమును సలపడంగ నేలించి యుద్ధ
కుంజర రథాంథ రోహణ కుశలుడై వి
రూఢి జెన్నొందె మగలంగ ప్రౌఢి మెఱసి" (4-34)

నాలుగు వేదాలు, ఆరు వేదాంగాలు, అష్టాదశ పురాణాలు, ఇతిహాసాలు, ధర్మశాస్త్రాలు, ఆయుర్వేదం, ధనుర్విద్య, భరతుని శాస్త్రము, కామశాస్త్రం మొదలైన శాస్త్రాలను కామందుకు, చాణక్యుడు, భార్గవుడు, కౌణ, పదంత మొదలైన ప్రముఖులు చెప్పిన వివిధ రాజనీతి శాస్త్రాలు శిల్పశాస్త్రం, కావ్యాలు, వివిధ లక్షణ గ్రంథాలు నాటక శాస్త్రాలు, వివిధ కళలు అభ్యసించాడు.

అన్నయని కాలంలో నాటక ప్రక్రియ ప్రచురంగా ఉన్నట్లున్నది. మదించిన ఏనుగును, రథాంగయానాలను కూడ రాజకుమారులు నేర్వటం కూడ పట్టుగల విద్యలే. ఇవన్నీ అన్నయ కాలంనాటి అధ్యయనాధ్యాపనలు. నాటి విద్యల వివరణ వల్ల ఇది వార్త.

2. గౌతమాది ఉద్భటులను కూడ తర్కంలో గెలువగలిగిన ఒక రాజకీరాన్ని సభకు తెచ్చారు. ఈ చిలుకకు ఎన్నోవిధాలైన కవిత్వం వచ్చు.

సీ. "అష్ట భాషల మధురాశు విస్తర చిత్ర
కవితలు చెప్పు సత్కవుల మెచ్చు
నామ్నాయములు నాల్గు నంగంబు లారును
నఖిల శాస్త్రంబులు నవగతములు
నూతన రీతుల ధాతు విభ్రమముల
రసములు మెఱయు వర్ణనము వాడు
నే పురాణంబుల నే కథ యడిగిన
దడబాటు లేక యేర్పడగ జెప్పు
శాలి నవధానములు వేనవేలు సూపు
నల్ల విజ్ఞాని నైనను సరకు గానదు
గౌతమునినైన వాదరి తర్కమున గెలుచు
నవధరింపు శుకేంద్రంబు నవనినాథ" (6-13)

ఇవన్నీ అన్నయ కవి కాలంనాటి విద్యలే. అన్నయ్య కవికి పరిచయమున్న

కవితా పద్ధతులే. ఒకేమిటి భాషలలో చమత్కారవంతంగా కవిత చెప్పగలవాడు. మధుర, ఆశు, విస్తర, చిత్ర కవితలు చమత్కారానికి పుట్టిన యిల్లు. వేద వేదాంగాలు, వ్యాకరణాది శాస్త్రాంశాలు సర్వ పురాణేతిహాసాలు ఎరిగిన వాడు అన్నయకవి. ఈవిధ కవితా పద్ధతుల పరిచయ మాత్రంగా చెప్పి వార్తను విరమించాడు.

3 సీ. "అఖిల ధనంబు శుల్కముగ నిచ్చెద నీకుఁ
దనయ నా కొసఁగి చేదార పోయుఁ
బుత్రార్థముగ నన్య పురుషుని కాంతగ
ననుమతి యిచ్చెద నవ్విధముగఁ
బుత్రునిఁ గనిన నా పుత్త్రుఁడై వాఁడు యు
పర్యంతి నను నూర్ధ్వ గతికి బుచ్చు
నాల్గు సంభోగ సౌఖ్యానంద కందళి
తాత్మ లాభంబై యడుగ నిప్పుడు
... ... ... ... ..." (5-98)

ఇది పంచమాశ్వాసం వైశ్య కన్య కథలోనిది. అన్నయ్య కాలంలో బహుభార్యాత్వం, కన్యాశుల్కం, నియమిత పద్ధతిలో పిల్లల్ని కనటం మొదలైన విషయాలు సర్వసాధారణమైన విషయాలు.

4 "పతి లేని సుతుఁడు గలుగుట
యతినింద్యాలుగడు మున్న యాజ్ఞవల్కము న
య్యోతిర పరమేశు నానతి

నతిసంతోషంబు నొందె నాక్షణ మాత్రన" (5-110)

ఇవన్నీ నాటి సమాజంలోని అంశాలు కనుక వార్త.

## 5.6 సకలనీతి కథానిధానములో పాత్రచిత్రణ

1 ఆ. "చెట్టు గొట్టి చేను చేసి నాఁగట దున్ని
గొల్లు గొట్టి నడిమి గుట్ట దీసి
సవర జేసి గొరుతగాగ జేసెవి శాఖ(?)
విత్తులంటికి కంచె వెలుగు వెట్టి" (1-348)

కం. "మిడుతలకు దప్పిబాతే
బ్రదు బాయఁగ పెఱిగి పేనువట్టకవలపై
సుడి చూవక యెలుకలచే
బడి నావ్వక జొన్న పెఱిగి పండగ నంటసే" (1-349)

చెట్టు గొట్టి చేను చేయటం, నాగలితో దున్నటం, గొల్లు కొట్టటం, గుట్ట తీరటం, సవర చేయటం, గొరులగాగ చదును చేయటం, విత్తులు నాటటం కంచె వేయటం ఇవన్నీ వ్యవసాయ సంబంధపు పనులు.

ఇక జొన్న పైరుకు నష్టం కలిగించేవి మిడుతలు, పేనుబంక ఎలుకలు ఇవేవీ దాడి చేయకపోయినా తీవ్రమైన గాడ్పులకు పంట వాడిపోవటం, తేమా అధిక నీటిచే దుబ్బుగట్టి పోవటం జరుగుతుంది. వీటిచే సుడివట్టక అని కవి వివరించాడు. జొన్న పంట గురించిన ఇన్ని విధాల సమాచారాన్నంతా ఎర్రయ అనుభవంతో చెప్పినట్లున్నాడు. ఇదంతా పాత్ర కథనమే.

2 రంభా ఊర్వశులు నాట్యం చేయగా విక్రమార్కుడు

తీర్పు నిచ్చిన సందర్భమిది.

క " భరతాచార్య మతంబున
నారవట్టగ రాని నృత్య మూర్తిని చూపెన్
వరుసం దత్తిళ మతమున
సరసముగా నాడె రంభ నక్రుడు చూడన్" (1-333)

ఆనాడు నాట్యరంగంలో భరతుడు, దత్తిళుడు మొదలైన వారి భిన్న భిన్న మార్గాలు ప్రచారంలో ఉన్నట్లు అన్నిమార్గాలలో కెల్ల భరతాచార్యుడు చెప్పిన పద్ధతులే శాస్త్రీయమైనవిగా గుర్తింపు పొందినట్లు పద్యాల వివరాల వల్ల తెలుస్తున్నాయి.

దత్తిళుని మతంలో అంగములు ప్రధానాంగాలు, ఉపాంగాలు, ప్రత్యంగాలు, రసాస్పద భావాన్ని కలిగించవని భరతశాస్త్రజ్ఞులు అంటారు. కేవలం ఆంగిక చాలనానికి ప్రాధాన్యమిచ్చే దత్తిళుని సిద్ధాంతానికి శాస్త్రీయత చేకూరదు. ఆంగిక చాలనంతోపాటు అభినయం కూడ అవసరం.

క. "అంగములు ప్రధానంబులు
పాంగ ప్రత్యంగయులు రసాస్పద భావం
బంగీకరింపవని యిది
సంగతి గాదనిరి భరత శాస్త్రజ్ఞ విధిజ్ఞుల్" (1-335)

క. "అంగ ప్రత్యంగము లే
అంగీకరణంబుగాఁగ నాడెను రంభా

భంగులు శాస్త్రక్రియలకు

భంగంబను నందు చూడు భరతవిధిజ్ఞుల్" (1-336)
వ " మఱియు శుద్ధాంగ విధాంగ దేశిమార్గ నృత్యంబుల నిపుణత చూపిన నూర్వశి మత్తల్లి హల్లీసక ప్రేక్షణ పేరణి కుండలి దండలాసకాది నృత్యంబులు విధాంగ లక్షణం బగుటను శుద్ధాంగ విధాంగంబులలో శుద్ధాంగంబుత్తమంబగుట నూర్వశి తెలిసిన..." (1-337)

రంభకు పోటీగా ఊర్వశి చేసిన వివిధ దేశిమార్గ నృత్యాలు శుద్ధాంగ విధాంగ లక్షణాలకు చెందినవి. శుద్ధాంగ, విధాంగాలలో శుద్ధాంగమే ఉత్తమమని శాస్త్రం చెబుతున్నందున ఊర్వశిని మేటిగ గుర్తించాడు విక్రమార్కుడు. ఊర్వశి చేసిన దేశీయ నృత్యాలలోని 'హల్లీసకము' అంటే స్త్రీలు చాలమంది మండలాకారంగా తిరుగుతూ చేసే నృత్యం. 'ప్రేక్షణ' అంటే నృత్తేక్షణా కన్నులతో అభినయించేది. 'కుండలి' అంటే కుండలాకార నృత్యం. దీన్ని 'గొండ్లి' అంటారు. 'దండలాసకము' అంటే కోలాటం 'పేరణి' అంటే భాండీపర నృత్యం అని శబ్దరత్నాకరము వివరించింది.

పర్వయ రాతలను బట్టి ఆనాటి రాజాస్థానాలలో స్త్రీలకు నృత్య పోటీలు జరిగేవని, వివిధ దేశీయ నృత్య పద్ధతులు ప్రచారంలో ఉన్నాయని, అందులో కొన్నింటిని మాత్రమే శాస్త్ర సమ్మతంగా భావించే వారని, వివిధ నాట్యశాస్త్ర పద్ధతులను నాట్యకర్త్రులు అభ్యసించే వారని స్పష్టంగా తెలుస్తున్నది. పై వివరాలన్నీ వారకు సంబంధించినవే.

3 తే. "దుష్టులగు స్వప్నములు ... ...?
తగిన దానంబు జేసిన దలగకున్నె
విక్రమార్కుడు దుస్స్వప్న విఘ్నుఁడగుచు
దానములు జేసి యాకీడు దలఁగి కావఁడె" (1-218)

ఉ. "కాసర వాహనుండనిన కాంచిన స్వప్నము కీడు వాపుకో
భూసుర కోటికిన్ ధనము పొసఁగు గాని ఎనెం ... ...
... వైభవంబులును వచ్చును దానము చేతనట్టిచో
దోషము వాయకున్నె ఇల దుర్మద ధూర్తులకైన నిమ్మహిన్" (1-219)

పీడ కలల వలన వచ్చిన కీడు పోగొట్టుకోవటానికి బ్రాహ్మణులకు ధనరాసుల నిచ్చేవారు. ధనాన్ని ఎంతగా దానంచేస్తేంతో అంతగా తిరిగి వైభవాన్ని పొందుతారు. పీడకలల కీడు పోగొట్టుకోవటానికి దాన ధర్మాలు చేసిన వ్యక్తి ఎంత పాపాత్ముడైన, దుర్మదాంధుడైన, ధూర్తుడైనాసరే దానంవల్ల పీడ వదిలి పోతుందన్నది ఎర్రయ్య కాలం నాటి గట్టి నమ్మకం.

4 ఎఱ్ఱయ కాలం నాటి తాంత్రిక శక్తుల గురించి కథాసందర్భంలో ఇలా వివరించాడు.

సీ. "తనువు జరారోగ తతిఁ జెడు బొందక
కాంతిఁ బొందించుట కాయసిద్ధి
అతి బాంధవార్థంబులను కూలఁగలిపి బరి
పుష్టంబు సేయుట భీష్ట సిద్ధి

ఆడినమాట సత్యాచార సంశీల

వర్తనం బొందుట వాక్యసిద్ధి

ఉచ్చరించిన మాత్ర మెచ్చి మంత్ర స్ఫూర్తి

మహిమలొసంగుట యంత్రసిద్ధి

తే.గీ. రాజ్య మప్రతిగ్రహ మౌట రాజ్యసిద్ధి

మోహ కోపంబు లడుగుట మోక్షసిద్ధి

విక్రమోద్దామ భుజశక్తి విజయసిద్ధి

అంతరంగ ప్రమోదంబు సర్వంలసిద్ధి" (1-114)

ఈ అష్టసిద్ధులను భేతాళుడు విక్రమార్కునికి ప్రసాదించాడు. ఆనాటి సమాజంలోని నమ్మకాలను వివరించే ఈ పద్యం ఇందుకు ఉదాహరణ.

5 విజయపాలుడు వేటకు బయల్దేరగా ఎదురైన అపశకునాలివి.

సీ. "ఎండిన తరువున నుండి కాకము గ్రోల్చె (?)

వత్సకు నరచుచు వచ్చె గోవు

రజకుండు మలినవస్త్రపు మూటతో వచ్చె

పట్టిన ఖడ్గంబు పడియెఁ బుడమి

చేల విహీనయై బాలిక పారుడూడె

తరుశాఖ విరిగి భూస్థలిని ద్రెళ్ళె

కుదిరలు వాపోయె కుడివంక దిక్కున

ముందట గూకటె ముం....

సవని బాయువు వడాకె నష్టంబు ప్రొగ్గె
కోట దెలిగించె బుబుగు దా గుండ్ర లాలిపె
డబ్బు లార బొబ్బి పరికె దబ్బిబ్బు గాగ
... ... ... ... ... ... " (2-23)

ఎండిన చెట్టుమీద నుంచి కాకి అరవటం మొదలుగా ఈ పద్యంలో చెప్పిన వన్నీ దుశ్శకునాలని ఆనాటి ప్రజల నమ్మకం. అందుచే ఇది వార్త.

6 క. "సంతానము సుఖహేతువు
సంతానము మోక్షసిద్ధి సాధన మగునే
సంతతి వడయగ వలయును
సంతానము లేమి నరకసాధన గాదే" (2-263)

క. "పరుని యనుజ్ఞను వేడ్కం
బురుషుని యెడనైన వనిత పుత్రుని బడయున్
బరమును దప్పదియాయంబు నకు
బొరి నిందయు రాదు వాడు పూజ్యుండగుటన్" (2-267)

ఆ కాలంలో హైందవ జాతిలో పుత్రుడు పున్నామ నరకం నుండి తప్పిస్తాడన్న నమ్మకం ఉండేది. సంతానం సుఖహేతువు. వార్ధక్య కాలంలో సంతతి తమ తలిదండ్రులను సంరక్షిస్తుంది. వారి ఆస్తిపాస్తులకు వారసులౌతారు. తలిదండ్రుల కీర్తి ప్రతిష్ఠలు నిలుపుతారు. అందుచేతనే సంతానలేమిచే ఇవన్నీ పొందలేరు కావున అది నరకప్రాయంగా భావించారు. భర్త వలన సంతానం కలుగనిచో భర్త కోరికపై, భర్త యిష్టానుసారం పర

పురుషునితో కలసి మరొక పుత్రుని పొందవచ్చు. ఇటువంటి పుత్రుని పొందటం నేరంకాదు. ఇటువంటి పుత్రుడిని క్షేత్రజుడు అంటారు. ఇది ఆనాటి సమాజంలో తప్పుగాదు కనుకనే ఇలా రాయగలిగాడు.

శ్లో॥ "యస్తల్పజః ప్రమీతస్య క్లీబస్య వ్యాధితస్య వా,
స్వధర్మేణ నియుక్తాయాం స పుత్రః క్షేత్రజః స్మృతః"

అని మనుస్మృతి (9-167). (మృతుడు గాని, నపుంసకుడు గాని, వ్యాధిగ్రస్తుడు గాని అయిన వాని భార్య స్వధర్మం కోసం పరునివల్ల పొందిన కుమారుణ్ణి క్షేత్రజుడు అంటారు.)

ఎర్రయ వివరించిన ఈ సామాజికాంశాలలో ఆనాటి కౌటుంబిక వ్యవస్థ వివరణ ఉన్నందువలన ఇది హేతు:

7 క. "వసుధ నాకటపురము వైశ్యుండు తన కూతుఁ
పిన్నవయసునందె పెండ్లి సేయ
యౌవనమున జారయై విప్రుఁ గలయంగఁ
నాంటి నాథుఁ డరుగు దెంచి యపుడు" (2-282)

చిన్నబట్టి బాల్య వివాహాల వలన యౌవనవతులైన ఆ బాలికలు జారలుగా మారటం మొదలైన సామాజిక దురాచారాల కథలే ఎక్కువగా ఉన్నాయి. బేతాళుడి చిక్కు సమస్యలలో ఇలాంటి వాస్తవ కథలు అనేకం ఈ గ్రంథంలో చూడవచ్చు.

8 "సుతుకడకు గుర్వు కడకున్
సతికడకున్ వేల్పుకడకు జనపతి కడకున్

పతి కడకు ప్రియముగా నేగెదు
నతఁ డూరక రిత్త చేత నరుగఁడు తగునా" (4-86)

సంతానం, గురువు, భార్య, దేవతలు, రాజు, భర్త, హితులు మొదలైన వారి సందర్శనమునకు వెళ్ళేవారు ఒట్టి చేతులతో వెళ్ళకూడదు అన్నది సదాచారం. ఇనాటిదే కాదు ఈనాటికీ ఉన్న ఆచారమిది. ఆచార వ్యవహారాల వలన ఇది వార్త.

9 బ్రాహ్మణులలో ఆరువేల నియోగుల వలెనే కాపులలో మున్నూరు కాపులు అనే శాఖ ఒకటి ఉంది. దానికా పేరు ఎలావచ్చిందో ఎర్రయ కవి వివరించాడు

చంద్రగుప్తుని నలుగురు భార్యలలో బ్రాహ్మణ స్త్రీకి వరరుచి, క్షత్రియ స్త్రీకి విక్రమార్కుడు, వైశ్య స్త్రీకి భట్టి, శూద్ర స్త్రీకి భర్తృహరి జన్మిస్తారు. చంద్రగుప్తుడు తన శూద్రభార్యకు ఇచ్చిన మాట ప్రకారం భర్తృహరిని రాజును చేశాడు. భర్తృహరి భార్యలలో పద్మమయూఖి కులట. ఆ విషయం తెలియ రాగానే భర్తృహరి విరక్తుడై రాజ్యాన్ని త్యజించి సన్యాసి అవుతాడు. అప్పుడు అతని తోటిన మూడు వందల మంది భార్యలైన కాపు పడతులు–

క. "ఏమి సేయువార మిటువలె మము డించి
నీవు చనిన పిదప నృపవరేణ్య
యనిన గడుట నూలు నాకులు లాడిని
గలిగి యుండ నట్టి కాలయుటుకు". (1-90)

వ. "విఘాతత్వంబు లేకుండునట్లుగ వరంబిచ్చితి బొందని చనియె నాట నుండియు శూద్ర కులంబు గాందలు మున్నూరనం బడెరంత." (1-91) ఇది మున్నూరు కాపుల కులనామం గురించి ఆకాలంలో లోకంలో చెప్పుకునే విషయం కావచ్చు. అందువల్ల ఇది వృత్తాంతం.

10 అనావృష్టి వచ్చినప్పుడల్లా దానికోసం శాంతులు చేయించటం ఒక ఆచారం. విక్రమార్కుడు కూడా రుద్రాభిషేకం, వారుణా జపాలు మొదలైన శాంతులు చేయించాడు అని ఎర్రయకవి వర్ణించాడు (1-282).

11 కం." చుట్టలమని కలకాలతిని
పెట్టిన ద్రవ్యములు మెసఁగి ప్రియముడిగె తుదిన్
అట్టొకటి ప్రభువు మీఁదను
కట్టుక యటె చనరు గ్రామకాంకు(?) లాభంగిన్" (3-229)

తిన్నంత తిని ఏదో ఒక అట్టు (నెపం) నెత్తిన వేసిన గాలిపోరు చుట్టాలు. ఈ విని ఎర్రయ చక్కగా చమత్కరించాడీ పద్యంలో. సమకాలికమైన గృహస్థుల సమస్య ఇది. కనుక వార్త.

12 ఆనాడు వేశ్యలు వ్యామోహానికి అర్హులు గాదనే విషయం ఈ క్రింది పద్యాలవల్ల తెలుస్తుంది.

సీ." పురిలోనఁ గామమంజరి యను కన్నియ
సయిదోడు రాగమంజరి యనంగ

నంగనాయకి నాట్యమాడఁగ నేర్చెడుఁ
బాలయు, మోహింపఁగఁ బాలతి నన్నుఁ
జూచి కామించిన, సుందరి మఱియన్యో
తెలివక నామోఁది ప్రేమఁ బూరల
నవ్వారకామిని యన్నలు తమ్ములు
దల్లియు నృపునకిఁ దత్కథంబు

తే.గీ. చెప్పుటయు భూమి నాయకుఁ డుప్పురమున
పల్లవుం డెవ్వఁడే వేశవనితఁ గూరలు
వాని దండించునని వాడ వాడలందుఁ
గంచు ఘంట సెలంగఁ జాటించుటయును" (4-197)

వేశ్యకాంత నాట్యమాడుతుండగా ఆమెను చూసి ఒకడు మోహించాడు. ఆ వేశ్యకూడ వానిని మోహించింది. ఆమెకు వివాహం చట్టరహితమని ఆమె అన్నలు, తమ్ములు, తల్లీ ఈ విషయంమీద రాజుకు ఫిర్యాదు చేశారు. రాజు వెంటనే వేశ్యను ఎవరూ వివాహమాడరాదని ఘోరంగా చాటింపు వేయించాడు. ఇది ఆనాటి సామాజికాంగం కనుక వార్త.

# 6.0. శ్రీనాథ యుగపు కథాకావ్యాలలో చమత్కారం

## 6.1. విక్రమార్క చరిత్రములో చమత్కారం

ఇతనిది రీతిసుభగమైన శైలి. అంటే కావ్యమంతటా రీతి గతమైన చమత్కారం అనుస్యూతంగా ప్రవర్తిల్లుతూ ఉంటుంది. దాదాపుగా అన్ని పద్యాలూ ఇందుకు ఉదాహరణాలే అవుతాయి. ఇది కాక ప్రధానంగా అలంకార ప్రయోగం చేత ఏర్పడిన చమత్కారం కనిపిస్తుంది. ఇది శబ్దాలంకారం చేత అర్థాలంకారం చేత సాధించబడింది. అక్కడక్కడ సన్నివేశగతమైన చమత్కారం, కథన నైపుణ్యం వల్ల వచ్చిన చమత్కారం, కవి సమయ వర్ణనలలో కూడిన చమత్కారం కూడా కనిపిస్తాయి. ఒకొక్క పద్యంలో ఒకటికంటె ఎక్కువ విధాలుగా చమత్కారాన్ని సాధించిన సందర్భాలు కూడా కనిపిస్తాయి.

1 రీతి గతమైన చమత్కారం:

(1) ఈ చమత్కారం కావ్యమంతటా కనిపిస్తుందని, దాదాపు అన్ని పద్యాలు ఇందుకు ఉదాహరణాలే అవుతాయని పైన చెప్పబడింది. ఒకటి రెండు పద్యాలు ఇక్కడ ఉదహరించబడుతాయి.

సీ. "పశ్చిమాంభోనిధి ప్రాంత దేశంబున

రంభిల్లు విద్రుమ కుంజమనగ

శిరమాద్రి శిఖర దేశంబునఁ గనుపట్టు
కమనీయ ఘనకల్ప గండమనఁగ
నపర దిక్కాంతయని యమరంగఁ గనుఁగాను
పద్మరాగంపు దర్పణా మనంగ
పశ్చిమ దిక్కాంత ఫాల భాగంబున
బాలుపొందు జేగురు బొట్టనంగ

తే. బూర్వకంథి వేలావన భూమిఁబండి
కాల నుక తుండ హృతి జిట్టు గదలి యపర
జలధిలోఁ బడు దాడిమీ ఫలమనంగ
నబ్జినీ బాంధవుఁడస్తమించె" (3-86)

(2) సీ. "శ్రీమదామ్నాయ లతా మూల కందంబు
పద్మినీ మదవతీ ప్రాణ ప్రదము
చక్రవాకానీక సంజీవ నౌషధ
మఖిల లోకాలోక నాంజనంబు
ప్రబలాంధకార నిగ్రహా కల్ప దీపంబు
హరిహర బ్రహ్మ విహార గృహము
కైరవ కాననోత్కర కాలకూటంబు
ప్రాలేయ విఘటనా కీలకంబు

తే. కల్మషాను సురక్షణా రక్షకుండు
సతత సన్మార్గ లంఘన జాంఘికుండు

దివిజ కల్లోలినీ సపత్ని గురుండు
భాను రుదయించె దేదీప్య మానుడగుచు ॥ (4-74)

(3) సీ॥ పాలఁటి వెనతి లోడఁ బురి నెమ్మి లన పురి
ప్రతి వచ్చునని పాముఁ బుట్టె నేని
యింతి నెమ్మొగ్గముతో నెనయుదునని యాక్షి
పట్టి విష్ణు పదంబు ముట్టె నేని
చాయ చన్నులతోడ సరివత్తుమని కోక
ములు దండగుండాన మునిఁగె నేని
యతివపై దారయుదునని సువర్ణశలాక
వహ్నిలోపలఁ జొచ్చి వచ్చె నేని
తే. నిక్కువంబుగ నవ్యాంగ నేర కజుఁడు
శుద్ధ పద్మంబు గనుటకుఁ జాలక మానె
ననిన నయ్యింబు జాలాయలక్ష్మి తోడ
నెలత పనితల నుపమింప నెట్లు వచ్చు. " (5-170)

(4) సీ. "చందురు నెలు వరజాలఁ జేయుటగాక
నెత్తమ్మి మీఁద దండెత్తఁ జూచు
బసిడి సలాకపైఁ బగలు చాటుటగాక
తొలకరి మెరుగులఁ దాడరఁ జూచు
గరి కుంభముల మీఁదఁ గాలు ద్రవ్వుట గాక
జక్కవ తోడ వక్కరించు

మగమీలలో మగ మాటలాడుట గాక
పుష్ప ధూపులకును బూయ్ను వెల్లు
తే. ననఁగ మోముఁ దనుప్పఁ జనుడాయి కనుడాయి
కనుఁగొనంగ నాప్పు, గాయు వార్ధి
శీమమగు గుణావళీ వధూమణికిని
సరియనంగ మగువ జగతి గలదె ?" (8-44)

(5) "భజలత భవ భుజఙ్గం, పాణిహేలా కురఙ్గం
ప్రమధ హృదయ సఙ్గం, బాల చన్ద్రోత్తమాఙ్గమ్
వరమకుట విశఙ్గం, వాసకైలాస శృఙ్గం
జిత మదన పతఙ్గం, శ్రీవిరూపాక్షలిఙ్గమ్" (2-222)

"స్మరలత సదయ లాఙ్గం, మౌళిగఙ్గోత్తరఙ్గం
సదయ లసదపాఙ్గం, శైలజాలిఙ్గి భృఙ్గమ్
నయన విధు పతఙ్గం, నాగభూషోజ్జ్వలాఙ్గం
త్రిపుర దనుజ భృఙ్గం, శ్రీ విరూపాక్ష లిఙ్గమ్" (2-223)

"నమిత సుమతి సఙ్గం, నాట్యలీలా భ్రుఙ్గం
కరధృత శయనాఙ్గం, కాలకూటాభిషఙ్గమ్
నిగమ తరు విహఙ్గం, నిత్యయుక్తాన్తరఙ్గమ్
సిత భసిత సురఙ్గం, శ్రీ విరూపాక్షలిఙ్గమ్" (2-224)

2. అలంకార గతమైన చమత్కారం:

(1) సీ. " పశ్చిమాంభోనిధి ప్రాంత దేశంబున
రంజిల్లు విద్రుమ కుంజమనగ
... ... ... ... ... " (3-86)

సూర్యాస్తమయ వర్ణనమిది. పశ్చిమ సముద్రంలోని పగడపు పొదరిల్లుగా, చరమాద్రి మీద కనిపించే ఏనుగుయొక్క రత్నమయమైన గండ భాగంగా, అపర దిక్కాంత చేతిలోని పద్మరాగంపు దర్పణంగా, పశ్చిమ దిక్కున ఉన్న ఏనుగు యొక్క ఫాలభాగమున రంజిల్లు జేగురు బొట్టుగాను, పశ్చిమ సముద్రపు చెలియలి కట్టపై పండి కాలయనే చిలుక చేత కబళించబడి, పశ్చిమ సముద్రంలో పడుతున్న దానిమ్మ పండుగా సూర్యుని పోల్చటం జరిగింది. ఇదంతా మాలోపమాలంకారం. ఒక్క సూర్యబింబానికి ఇన్ని ఉపమానాలు కూర్చి ఈ పద్యంలో అలంకారిక చమత్కారాన్ని సాధించాడు జక్కన.

(2) సూర్యాస్తమయానంతరం చుక్కలు వచ్చాయి—
"తదవసరంబున, జుక్కలు
చదలం గలయంగ నొప్పెసఁగి నిగిడెఁ, గడుం
గదిరిన గగన శ్రీ మెయి
నొదవిన ఘర్మాంబు కణ సముత్కర మనఁగన్" (3-87)

గగన కాంత శరీరం మీద పట్టిన చెమట చుక్కలవలె నక్షత్రాలు ఆకాశమంతా వ్యాపించాయని ఉత్ప్రేక్షలో అలంకారిక చమత్కారాన్ని పొందుపరిచాడు కవి.

(3) సీ. "కుంభోదకముఁ బోసి యంభోజముఖి పెంపఁ
జూతంబు కాయ్కలు సూపఁ దాఁ దాఁగె
ఫల రసంబులు వోసి బాలిక పోషింపఁ
జిలుక మోమెల్లగాఁ జేసి కాసియె
మూల మూలల దాఁచి ముద్దియ పాలింప
నలరులు ముకుళులై యుంటఁ దాఁచెమోఁ
బ్రాణంబుగా నింతి భావింపఁగా గాలి
యంతకు వెసనుండి యాక్రమించె
తే. వెలది చేసిన మేలెల్ల వీటఁ బుచ్చి
యివి యుపకార వైరులై యేపఁ జొచ్చె
జలజముఖులార! యకట పృష్టముల కెందుఁ
గొయ్మ్ గాని పోవ్వటారయ గుణము గాదె!" (4-156)

ఈ పద్యంలోని చూతము (మామిడి), చిలుక, అలరులు, గాలి అనే వాటికి గల సహజమైన గుణం నాయిక చేసిన మేలు వల్ల వచ్చినట్లుగా చమత్కరించబడింది. ఆమె ఔదార్యం వల్ల ఏర్పడ్డ గుణాలే ఆమెను వేధింప జొచ్చాయని చమత్కరించటం జరిగింది. పోషక పదార్థాల సహజ లక్షణాలు నాయికను బాధించేవిగా ఉన్నాయని ఉత్ప్రేక్షించటం వల్ల ఇందులోని చమత్కారం ఉత్ప్రేక్షాలంకారమూల చమత్కారం.

(4) "పసిడి కుండల మించు పాలిండ్ల మను మించు
కరమూలముల కాంతిఁ గొఁగిలింపఁ

గరమూలముల కాంతి కడలెత్తి యందంద
కేయూర దీప్తులఁ గేలుకానఁగఁ
గేయూర దీప్తులు గెలికొని పెరసుతోఁ
గంకణద్యుతి తోడఁ గాలుద్రవ్వఁ
గంకణ ద్యుతి సోయగము మీఱఁ బలుమారు
రత్నాంగుళీయక ప్రభలఁ జెనకఁ

తే. జనకు మెఱుఁగారు వెంగేలుఁ దమ్ములెత్తి
ప్రాణవిభు మౌళిఁ దలఁబ్రాలు వోయు
నప్పుడు, కాంతకు పై పులకలంకురించె
కోరకిత మల్లికా వల్లి కాయరు దాల్చె" (4-182)

ఈ పద్యంలో విదర్భ రాకుమారి విక్రమార్కుని శిరస్సుపై తలంబ్రాలు పోసిన తీరు వర్ణితము. నాయిక దోసిలిలో తలంబ్రాలు పట్టి చేతులు చాచి నాయకుని శిరస్సుపై పోసేటప్పుడు బాహుమూలముల చే వక్షోజములకు వత్తిడి. చేతులకు పెట్టుకొన్న ఆభరణాలు ఆమె చలనాయులవలన మిరుమిట్లు గొల్పడం, దోసిలి పట్టడం వల్ల చేతుల రాపిడికి కరకంకణాల గలగలలు, దోసిలిలో శిరస్సుపై తలంబ్రాలు పోస్తుండగా వ్రేళ్ళ కదలికలలో రత్నాంగుళీయకాల వెలుగులు చిందాయి. రాజు శిరస్సును ఆమె వ్రేళ్ళు స్పృశించినందున ఆమెకు పై పులకలు గలిగి మల్లెతీగవలె సిగ్గుచే ముకుళించు కున్నది. నాయిక చేష్టాది మనోభావ వర్ణనచే జాతి; అలంకారిక చమత్కారం భాసిస్తున్నాయి. పసిడి కుండలను మించు పాలిండ్లు వాటిని మించటానికి బాహుమూల కాంతి, దానిని మించాలని కేయూర

దీప్తులు, వాటిని మించటానికి కంకణద్యుతి. ఆకంకణద్యుతిమీద కాలు దువ్వటానికి రత్నాంగుళీయక ప్రభలు ఒకదానిని మించి ఒకటి పోటీ పడినాయని వర్ణించటం చేత దీనిలో కారణమాలాలంకారం భాసిస్తున్నది.

"ఇల నుత్తరోత్తరములకుఁ
బాలు పొందఁగఁ బూర్వపూర్వములు హేతువులై
యలరఁగఁ గారణ మాలిక
యలంకరణ రాజమయె నది యెల్లన్నకు"

(కావ్యాలంకార సంగ్రహము 5-222)

(5) సీ. "రాజకీర కుమార రాజి కక్షర శిక్ష
యొనరింప వచ్చిన యొజ్జ యనఁగ
గలకంఠ నికురంబకములకు వాక్పటు
విడిపింప వచ్చిన వెజ్జ నఁగ
దరు లతాతులకు నార్తవము మొసఁగ ముందు
సేయంగ వచ్చిన సిద్ధుఁ డనఁగ
సంపూర్ణాయ ప్రౌఢ దంపతీ నివహంబుఁ
గలుప వచ్చిన చెలికాఁ డనంగ

తే.గీ. మంద మారుతోద్ధూత మరంద బిందు
సిక్త షట్పద ఝాంకారవ తే విలాస
మకర కేతు ప్రతాప సమగ్రమై వ

సంత మితించె సంతతోత్సవ మెలర్ప." (5-3)

వసంత ఋతు వర్ణన యిది. కుమార రాజ కీరాలకు అక్షరాభ్యాసం చేయటానికి వచ్చిన ఉపాధ్యాయునిలాగ, కోకిల సమూహాలకు వాకట్లు (వాగ్బంధన) తెరపింప వచ్చిన వైద్యునిలా, వృష్టాదులకు యాత్రాకాంక్షని పోగొట్టటానికి మందు తయారు చేయటానికి వచ్చిన ఔషధ సిద్ధునిలా ప్రణయ కలహాలను కలుప వచ్చిన చెలికాడిలా వసంతం ప్రవేశించింది. ఇది ఉత్ప్రేక్షాలంకార మూలక చమత్కారం.

(6) విక్రమార్కుడు నాగకన్యకు ఒక దీపపు సెమ్మెచేత కథ చెప్పించాడు. చివరిలో మాటాడని ఆమె ఆ కథయని మాట్లాడింది. ఇంతలో సూర్యాస్తమయ మైంది.

"పగ తెల్లను తమ నేఁచిన
పగతెల్లను దలంచి యిరులు పృథుబలు దనపై
దెగి యెత్తి వచ్చునని రవి
పగ బెగడిన భంగి నపర వనధి నణంగెన్." (6-63)

కారణం కానిదానిని కారణంగా ఊహించి చెప్పాడు కవి. కనుక ఇది ఉత్ప్రేక్ష. రాత్రిని పరత్రాలాక పగలంతా భాను తీక్ష్ణతను ప్రకటించినందుకు వైరాన్నిపూని చీకటి తనపై దండెత్తి వస్తుందని, రాత్రికి భయపడి సూర్యుడు పశ్చిమ సముద్రంలో దాక్కున్నాడని, అలంకారిక చమత్కారాన్ని చూపించాడు ఇక్కడ. ఇందులో 'పగతెల్లను' అనే పదాల పునరుక్తి చేత శబ్ద చమత్కారం కూడ ఉంది.

(7) సీ. "కైసేసి పూర్వదిక్కామినీ మణి చూచు

పద్మరాగంపు దర్పణ మనంగ

వేయి కన్నులుగల వేల్పు టాయ్యెలి చేతఁ

జూపట్టు చెంబట్టు సురటి యనఁగ

విరహుల పై దండు వెడలంగఁ దమకించు

నసమాయుధుని కెంపు టరిగ యనఁగ

గల్పక భూజ శాఖా శిఖాగ్రంబున

భాసిల్లు పరిపక్వ ఫల మనంగ

తే. నభ్రమాతంగ కులపతి యాయుతనాప్తు

కనక ఘంటికో యనఁగ, లోకములనెల్ల

నుదయ రాగంబు రాగంబు నొదవఁ జేయ

నింద్రుఁ డుదయించె లోచనానందుఁడగుచు." (6-67)

పై పద్యంలో సూర్యాస్తమయ సమయంలోని సూర్యబింబాన్ని అనేక విధాలుగా ఉత్ప్రేక్షించాడు కవి. ఇందులో ఆలంకారిక చమత్కారం భాసిస్తున్నది.

(8) సీ. "గంగాప్రవాహంబు గాటిలు నని వసి

ష్ఠాదులనుష్ఠాన మాచరింత

నమృతంబు వెల్లువ యని నిలింపాదులు

మునుకాని తాసిక్త మురువిక్రాలి

దుగ్ధాంబు నిధి యని తోయజాక్షుడు శేష

పర్యంక మిడుకాని పవ్వళింపఁ

బరమేశు విశ్వరూపంబని బ్రహ్మర్షు
లమర దండ ప్రణామములు సేయ
తే. దలఁప ఘనక్షీరశరముల కాలది తెలిసి
బెరసి యెన్నిది దిక్కులఁ బారలి పొరలి
దట్టముగ నంతకంతకుఁ దనరి తనరి
యుల్బణంబుగ వెన్నెల నిట్లు వాఁడెనె" (6-69)

పొంగి పొరలే తెల్లని వెన్నెలను చూసి గంగా ప్రవాహమని వశిష్ఠాది మహర్షులు అనుష్ఠానం ఆచరించారట. అమృతమను కాని వేల్పులంతా దోసిళ్ళుపట్టి తాగారట. పాల సముద్రమను కాని శేషశాయి పవళించాడట. పరమేశ్వరుని విశ్వరూపమని బ్రహ్మర్షులంతా నమస్కరించారట. ఒక్క వెన్నెలను ఇన్ని విధాల పోల్చి చమత్కార వంతంగా చెప్పడం వల్ల పై పద్యంలో ఆలంకారిక చమత్కారమున్నది.

(9) క. "కిసలయ కింజల్క రజః
ప్రసవ ఫలాదుల ప్రభా పరంపర లెసకం
బెసఁగె మకరంద వృష్టికిఁ
బొసఁగంగా నింద్రధనువు పొడమిన భంగిన్" (5-5)

చిగురులు, కేసరములు, పుప్పొడులు, పుష్పాలు, కాయల కాంతి పరంపర ~~ఇట్లా ఉండగానే~~ మకరంద వృష్టి కురిసినందున ఇంద్రధనుస్సు పొడమి నట్లుగా ఉందని కవి ఉత్ప్రేక్షాలంకారంతో చమత్కరించి చెప్పాడు. ప్రకృతి వర్ణనలో ఖగోళ శాస్త్రాంశ విషయాన్ని జోడించి చమత్కరించటం వలన

ఈ పద్యంలో శాస్త్ర చమత్కృతి కూడా ఉందని చెప్పవచ్చు.

(10) " లలిత గతి న్మయూరికలు లాస్య మొనర్పఁగ, భేకభామినీ
కలకల నాదముల్వెలుఁగ, గర్జన వాద్యము లుల్లసిల్లఁగం
దళ కుసుమాంజలుల్ వెలయ, నర్తన శాలయనం దనర్చెభూ
తలము విచిత్రవారిద వితాన తిరస్కరిణీ సమేత యై" (4-35)

మయూరికల లాస్యం, భేక భామినుల (ఆడకప్పల) కలకల రావాలు, ఉరుముల వాద్యధ్వని, విరిసిన కందళ కుసుమాల అంజలి (నాట్యముద్ర) పట్టి భూతలం మేఘ మాలికలను తిరస్కరిస్తూ నర్తనశాలగా మారిందని వర్షధారలను వర్ణించటంలో అలంకారిక చమత్కృతి భాసిస్తున్నది.

(11) "శ్రీమదామ్నాయలతా మూల కందంబు
పద్మినీ మదవతీ ప్రాణ పదము
... ... ... ... ... –" (4-74)

వేదాలకు మూల కందం, పద్మినులకు ప్రాణ పదం, చక్రవాక పక్షులకు సంజీవనమనే ఔషధం లాంటివాడు, అక్షిలోకాలకు అంజనం లాంటివాడు, అంధకారాన్ని పోగొట్టే రత్న దీపం హరిహర బ్రహ్మాదులకు విహార స్థానం అయినవాడు, కలువల గుంపులకు కాలకూటం లాంటివాడు, మంచు కరగించు వాడు, రత్నసానువును (మేరు పర్వతాన్ని) సంరక్షించేవాడు, నిరంతర నస్నాన వ్రతుడు, పాంథులకి గురుడు, అటువంటి భానుడు ఉదయించాడు. భానూదయంతో ప్రాతఃకార్యక్రమాలన్నీ యథావిధిగా నడవవలసినవి. పై పద్యం సాంకేతిక విషయాలను విశేషణాలుగా చెప్పటం వల్ల పరికరాలంకారంగా వర్ణించ

బడింది. దీనిలో ఆలంకారిక చమత్కారం భాసిస్తున్నది.

12 సీ. " పోలతి వేనలి తోడఁ బురి నెమ్మి తన పురి
ప్రతివచ్చునని పాముఁ బట్టెనేని
... ... ... ... ... " (5-170)

ఈ పద్యం నరమోహిని అనే వారకాంత వర్ణనకు సంబంధించింది. జక్కన కవి కాలంలో ప్రజలలో ఒట్లు పెట్టుకోవటం, శపథాలు చేయటం మొదలైనవి ప్రచలితంగా ఉన్నాయి. ఆ శపథాలన్నీ ఆ వారకాంత సౌందర్యంలో ఇమిడ్చారు జక్కన. పామును చేత్తో పట్టుకొని ఒట్టు పెట్టటం గంగను ముట్టుకోవటం (శీర్షై ప్రమాణం చేయటం) గుండంలో మునగటం, నిప్పులో దూకటం మొ॥ ఆనాటి ప్రజలు శపథం చేసేటప్పుడు ఒట్టు పెట్టుకొనేటప్పుడు నిదర్శనాలు.

జక్కన తన కాలంనాటి ప్రజలు సాధారణంగా చేసే శపథాలు పొందుపరుస్తూ ఆ వారస్త్రీ వర్ణన చేశాడు. నెమలి తన పురి ఆస్త్రీ వేనలిలో సరివచ్చునని ప్రతిజ్ఞగా పామును పట్టుకొన్నది. ఆమె ముఖంతో సరిపోలుదునని కంజం విష్ణుపదాన్ని (గంగను) ముట్టింది. ఆమె కుచాలతో పోలుదామని కోకములు గుండంలో మునిగాయి. ఆమె మేనిఛాయతో సరితూగగలనని ఒట్టు పెట్టి సువర్ణ శలాక అగ్నిలో ప్రవేశించింది. అగ్నిలో పడటం వల్ల సువర్ణం పరిశుద్ధమౌతుంది. అప్పుడు ఆమె మేనితో పోలగలనని భావించి బంగారు శలాక అగ్నిలో దూకింది.

నెమలి పాముని పట్టుకోవటం, కమలములు నీళ్లలో ఉండటం, కోకములు

గుండంలో మునగటం, సువర్ణ శలాక నిప్పులలో పడటం ఇవన్నీ సాధారణ విషయాలు సహజసిద్ధమైన అంశాలు. కవి తన చాతుర్యంతో ఆయా పక్షులు వస్తువులు మొదలైనవి ఎందువల్ల అలా చేస్తున్నాయో వివరించి చెప్పారు. జక్కన కవి ఊహా చమత్కృతికి వర్ణనా ప్రతిభకు ఈ పద్యం నిదర్శనం. జక్కన కాలం నాటి ప్రజల ప్రయాణాల వర్ణన వల్ల ఈ పద్యంలో పాత్ర స్త్రీ సౌందర్య వర్ణనలో సాలంకారిక జాతి ప్రతిఫలిస్తున్నాయి.

13 జక్కన కవి ఊహా చమత్కృతికి మరికొన్ని నిదర్శనాలివి. కళావతి వర్ణన సందర్భంలో -

సీ." చన్నారి పొన్నారి చెరకుటద్దములపై
జిలుగువన్నె మొలకలు చెంగలింప .." (7-172)

అలాగే గుణవతి సౌందర్య వర్ణన సందర్భంలో

సీ. "చందురు నెలవర జాలిం జేయుట గాక
నెల్తమ్మి మీద దండెత్తం జూచు
.... .... .... .... .... " (8-44)

క్రమాలంకారంలో మోము, తనువు, చనుదోయి, కనుదోయి వర్ణించాడు కవి. ఆమె మోము చంద్రుని నెలవంక జాలిం చేయుటమే కాక నెల్తమ్మిపై దండెత్తాలని చూస్తున్నది. శరీర కాంతి పసిడి సలాకపై పగలు చాటటమే కాక లాలకరి మెరుపులను కూడ ధిక్కరించాలను కొంటున్నాయి, చన్నులు ఏనుగు కుంభస్థలం మీద కాలు దువ్వటమే కాక జక్కవలను వెక్కిరిస్తున్నాయట. కన్నులు గండు చేపల నుల్లంఘించి తామరాకుల పలకడమే కాక పూల బాణాలను

(మన్మథ బాణాలను) అవమానిస్తున్నాయి. అని అతిశయోక్తి భరితమైన అలంకారిక చమత్కృతిని

(14) "చక్రవాక స్తని శైవాల ధమ్మిల్ల
సంకీర్ణ జంబీర మందహాస ... " (7-139)

అన్న పద్యంలో వినాశినీ నదిని స్త్రీగా భావించి వర్ణించాడు. స్త్రీ వర్ణనకు కావలసిన అన్ని సాదృశ్యాలు నదిలో లభ్యాలు. శ్లేష ఘటనచేత జనించిన ఈ పద్యంలో అలంకారిక చమత్కృతి

(15) "క్రతు విధ్వంసము, బ్రహ్మహత్యయును, ధర్మద్వేషమున్, సోదరీ
సుత సంహారము నాదియైన దురిత స్తోమంబు లంటాసి, సా
శ్వత పుణ్యోదయుడయ్యె నగ్గిరి నివాసంబౌట రుద్రుండు
దుష్కృతముల్ వాయుట తెల్ప నేల జనులీ శ్రీపర్వతం
బెక్కినన్" (1-201)

దక్షయజ్ఞ ధ్వంసం, బ్రహ్మహత్య, ధర్మాన్ని ద్వేషించటం వంటి అనేక పాపాలు చేసిన ఈశ్వరుడు శ్రీగిరిమీద ఉండటం వలననే శాశ్వతమైన పుణ్యాన్ని సంపాదించాడు. ఇక సాధారణ ప్రజలు శ్రీగిరిని ఎక్కితే వారివారి పాపాలన్నీ పోవటంలో చిత్రం లేదని చమత్కరించాడు కవి. వ్యాజ నిందాలంకార యుక్త చమత్కారమున్నదిక్కడ. దక్షయజ్ఞాది విధ్వంసక క్రియలన్నీ వారివారి అహంకారయులు, అనర్థులను పోగొట్టటం కోసం ఈశ్వరుడు చేసిన ధర్మయుక్తమైన పనులు ఇవి. దేవాధిదేవతలకు దేవుడైన పరమేశ్వరుడే నివాసంగా మలుచుకొన్న శ్రీగిరి సాధారణులకు చెప్ప

నలచి కాని ఫలాన్ని ప్రసాదిస్తుందని కవి చమత్కారం.

3. కథన చమత్కారం:

జక్కన కథన చమత్కారానికి చక్కని ఉదాహరణమైన క్రింది పద్యం.

"అంతఁ జీకటి బెబ్బులి యాసలెల్లఁ
బాసి పోయిన కైవడిఁ బాసి పోవ
విజయపాలుని నెమ్మోము విన్నఁబోయి
తెల్లవారిన కైవడిఁ దెల్లవారె." (3-103)

ఇది సపేయిరా కథా భాగంలోనిది. పులికి భయపడి చెట్టెక్కిన విజయపాలుని ఎలుగుబంటు రక్షించింది. రక్షించిన ఎలుగును పులికి ఎరగా వేయబోయాడు. ఎలుగుబంటు ఆ ప్రమాదం నుంచి తప్పించుకున్నది. ఆ రాకుమారుడు లజ్జతో భయంతో ఉన్నాడు. రాత్రంతా ఓపికగా ఆహారంగోసం ఆ చెట్టు కింద ఎదురు చూసిన పులి వెళ్ళిపోయింది. తెల్లగా తెల్లవారింది. ఈ కథాంశాన్ని ఈ పద్యంలో వ్యంగ్య సూచనతో చమత్కరించాడు కవి. చీకటి బెబ్బులి ఆశలు బాసి పోయింది విజయపాలుని ముఖం. బెబ్బులి పోగానే అమ్మయ్య అని చిన్నబోయినతనం నుండి తెల్లవారినట్లు ప్రశాంతంగా ఉంది. అంటే రాత్రి గడచిపోయింది తెల్లగా తెల్లవారింది. కథాకాలాన్ని కథాకథన క్రమంలో చూపించి చమత్కారాన్ని కల్పించాడు కవి.

4. ఉక్తి వైచిత్రీ పూర్వక చమత్కారం:

(1) సీ. "రూప మొక్కటి రెండు రూపులై చెలువొందు
మూఁడు మొనల పోటు ముట్టుఁ బట్టు
బాహు చతుష్కంబుఁ బంచాస్యములుఁ బూను
షణ్ముఖుపైఁ బ్రేమ సలుపుచుండు
సప్తాశ్వ చంద్రు తీక్ష్ణాయులుగా నొప్పు
నెనిమిది మూర్తుల వినుతి కెక్కు
నవనిధీశ సఖుం డనఁగఁ గీర్తి వహించుఁ
బది కొంగులైన యంబరము గట్టుఁ
తే. బదునొకండు విధంబులఁ బ్రబలి కెక్కు
వెలయఁ బండ్రెండు గనుపుల విల్లుఁ బట్టుఁ
గర్మపాశలవిత్ర విఖ్యాతి మెఱయు
గాశిలో మేను దొఱఁగిన ఘనయశుండు" (2-192)

కాశిలో మరణించిన వాడు శివునిలో ఐక్యమై శివుడే అవుతాడని చెప్పే ఈ పద్యంలో అంకెల గారడీ కనిపిస్తుంది. ఒకొక్క అంకెను పెంచుతూ ఆ అంకెలను విశేషణాలుగా చేర్చి వర్ణించటం ఉక్తి వైచిత్రితో కూడిన ఒక చమత్కారం. కాశిలోని దైవం విశ్వేశ్వరుడు. రూపం ఒక్కటిగానే కనిపించినా రెండు రూపాలుంటాయి. అంటే అర్ధనారీశ్వరుడని అర్థం. మూడు మొనల పోటు ముట్టును ధరిస్తాడు అంటే శూలి. నాలుగు భుజాలు. పంచముఖాలు కలిగి

ఉంటారు. ఆరు ముఖముల కుమారస్వామి ఈశుని పుత్రుడు కాబట్టి అతని పై ప్రేమ చూపుతాడు. సప్తాశ్వములు రథాన్ని వాహనంగా గలవాడు సూర్యుడు. సూర్య చంద్రులు ఈశ్వరుని నేత్రాలు. అష్టమూర్తులుగా ఖ్యాతి కెక్కటం అంటే ఈశ్వరుడు అష్టమూర్తి. అష్టదిక్కులు భూమ్యాకాశాలు కలిపి పది కొంగులు గల వస్త్రము కట్టటం అంటే దిగంబరత్వం. పదునాకండు విధాలుగా ప్రణుతి కెక్కటం అంటే ఏకాదశ రుద్రులుగా పూజింపబడటం. పన్నెండు కణుపుల విల్లు ధరిస్తాడు (శివుని విల్లుకు పన్నెండు కణుపులు ఉంటాయి). ఈ విధంగా కాశిలో మరణించిన వాడు శివత్వాన్ని పొందుతాడని భావం.

(2) సీ." భామినీ మణి మధ్య భాగంబు కృశమని
కటి తటంబున నిల్పె గౌరవంబు
దాయనాలి వలి చన్నుదోయి కఠినమని
యడుగుల మార్దవం బలవరించెఁ
గమల లోచన కుంతలములు వక్రములని
తనువల్లికకుఁ జక్కఁదన మొసంగెఁ
బూఁబోఁడి చూపులు చంచలములని
మెలపు సెన్నడుపున మేళవించె
తే. నబల నఖములు క్రూరంబులని తలంచి
సౌమనస్యంబు గుణమున సంతరించె
నీరజాసనుఁ డెంతకు నేరఁడనుచు
జగము గొనియాడ నొప్పు నా చారుఁబోఁడి" (4-17)

ఈ పద్యంలో పరస్పర విరుద్ధాలైన గుణాలకు సామీప్యాన్ని కూర్చాడు కవి. కృశత్వం – గౌరవం; వక్రత – చక్కదనం, కఠినత్వం – మార్దవం; చంచలత – మెలపు; క్రూరత్వం – సౌమనస్యం. విరుద్ధ గుణాలను వివరిస్తూ భంగ్యంతరంగా స్త్రీ సౌష్ఠవ వర్ణన చేసి, ఆమె సౌందర్యాన్ని విలాసాన్ని కళ్ళకు కట్టించి ఈ పద్యంలో ఉక్తి వైచిత్రీ పూర్వక చమత్కారాన్ని సంతరించాడు కవి. స్త్రీ సహజ లావణ్య వర్ణన వలన ఈ పద్యానికి జాతి కూడ ఉన్నది.

(3) సీ." కమల గర్భునిఁ బుత్రికా కాముఁ గావించి
కౌశికు వెలయాలిఁ గవయఁ బనిచి
నిందిరా విభు గొల్ల యిల్లాండ్రఁ దగిలించి

రజనీశు గురుసతి రతి కానర్చి
రుద్రుని నర్ధ పౌరుషునిఁగా నావరించి
శకునిబాలకుఁ గామ సుఖము నేర్చి
కులిశాయుధునిఁ బట్టి కోఁడాటలాడించి
ఋష్యశృంగు తపస్సమాప్తి మాన్పి
తే. విషమశరునకు త్రైలోక్య విజయ మొసఁగె
నిట్టి చరితంబు తెలిసిన యట్టి నరులు
విజిత కాముల మనుమాట విడువఁదనుచుఁ
బల్కఁగలిఁ బల్కెఁ దోఁటలఁ జిలుకగములు." (5-11)

ఈ పద్యంలోని ప్రతి పాదంలోను ఒక విచిత్రమున్నది. ఇలా అనేక విచిత్రాలకు కారణం వసంతమేనని చెబుతూ వసంతుని మహాత్మ్యాన్ని వ్యంగ్యంగా చెప్పడం జరిగింది కనుక ఇది ఉక్తివైచిత్రీ పూర్వక చమత్కారం.

(4) "సన్నపు బల్లవములుగని
కన్నియ చనుమొట్టలనుచుఁ గనుఁగొని చిల్కల్
యెన్నక యుల్లసమాడరె
కన్నెరికము దొరఁగెఁ జెకుఁ గఱచిన దనుచున్" (5-31)

ఈ పద్యం పుష్పాపచయ సందర్భంలోనిది. లేచిగుళ్ళు కన్నియల చను కొనలను చెకుఁ గఱచినవి కాన యీ కన్నెరికం చెడినదని మర్మయుక్తమైన మాటలను ఊరకే ఉండక యథాలాప సల్లాపన చేయడం పౌరవనితల తీరు. ఇది జాతి. హాసమాటలలో ఉక్తివైచిత్రి ఉంది.

కనుక ఇది ఉక్తి వైచిత్రీ పూర్వక చమత్కారం.

(5) చ. "అర విరజాజి గుత్తి నరుణాధర దీధితిచే, నశోకమం
జరి ఘన స్తన ప్రభలఁ జంపక గుచ్ఛము నీలకుంతల
స్ఫురణఁ దమాల కందళముఁ బోలఁగఁ జేయుచు, నాకట ప్రౌఢయు
చ్చెరువుగ నైంద్రజాలిక విశేషముఁ జూపు సఖీజనాలికిన్" (5-34)

చెలులంతా పుష్పాపచయం చేస్తుండగా వారిలో ఇంద్రజాల విద్య నేర్చిన ఒక యెలనాగ మల్లె చెండును తీసుకొని యింతరంగులు చూపింది. తెలుపు రంగులో ఉంది మల్లెమాల. ఆ మల్లెచెండుపై అధరకాంతి ప్రసరింప చేసి అశోకమంజరిగా మార్చింది. ఆ దండ ఎర్రగా మారినట్లు కనబడింది. దానిమీద తన స్తన ప్రభలను పిలసిల్ల జేసి చంపక గుచ్ఛంగాను (పసుపు), నీలకుంతలాలుకప్పి తమాల కందళము (నలుపు) గాను మార్చి చూపించింది. ఇలా ఒక వస్తువునే మూడురకాలుగా చెప్పటంలో ఉక్తి వైచిత్రి ఉంది. కనుక ఇది ఉక్తి వైచిత్రీ పూర్వక చమత్కారం.

(6) సిద్ధుని మాటలు విని నాగకన్యను చూడటానికి విక్రమార్కుడు పాతాళానికి వెళ్ళాడు. ఆమె సౌందర్యానికి విస్తుపోయాడు.

సీ. "కురులు కప్పు దనర్చి యురులు గ్రమ్మక యున్నె
నగవు వెన్నెల మించు నిగిడెఁ గాక
చన్నులకట్ర వడాయి మిన్ను త్రాఁకక యున్నె
పయ్యెద వల యడ్డపడియెఁ గాక
కనుగందు మీలు వేకడచి పోవక యున్నె

చెవులను కాలువలఁ జిక్కెఁగాక

యౌననాంబుజమైతె నళులు పైకానకున్నె

మేను సంపెఁగ తావిఁ బూనెఁగాక

గీ. కొప్పు కనుబాలు డాఁకక యున్నె తల్లె

భూషణా ద్యుతులు లాకొడఁ బాపెఁగాక

లేఁప నచ్చెరువైన యీ తరళనయన

యవయవ శ్రీలలీల లేయని నుతింతు” (6-35)

వెంట్రుకలు నల్లగా చీకట్లు కమ్మినట్లున్నాయి. అయితే ఆ చీకట్లు ఏమైనాయి? నవ్వు అనే వెన్నెల వల్ల ప్రస్తుతం చీకట్లు కనిపించటం లేదు. చన్నులు చక్రవాక పక్షులే. అయితే ఎగిరిపోక ఇక్కడుండుకున్నాయి? పయ్యెదలనే వలలో చిక్కుకున్నాయి కనుక. కన్నులు గండుమీలే. అయితే ఇక్కడుండుకున్నాయి? చెవులనే చెరువులలో చిక్కుకున్నాయి కనుక. ముఖం పద్మమే. అయితే తుమ్మెదలు ఎందుకు మూగటేదు? శరీరం నుంచి సంపెంగ వాసనలు వెలువడుటం వల్ల. ఇది ఉత్ప్రేక్షాలంకారం. ఉక్తివైచిత్రి కూడా ఇమిడి ఉంది కనుక అలంకార ఉక్తి వైచిత్రి పూర్వక చమత్కారం.

5. శబ్ద చమత్కారం :

(1) “తమ్ములా కన్ను నెమ్మోము తమ్ములనఁగ

బింబమా యింతి కెమ్మోవి బింబమనఁగ

జాజి యా నాతి తేనవ్వు జాజి యనఁగ

రామ యొప్పారు లోకాభిరామ యగుచు.” (4-18)

శబ్దాలను విరువకుండానే రెండర్థాలను ఘటిస్తే అది అభంగశ్లేష. ఈ పద్యంలో రెండర్థాలను అబ్జ - తామరలు, కన్నులు; బింబం - దొండపండు, ఎర్రని అధరం; జాతి - జాజి, ఆమె తెల్లని నవ్వు. రామ - స్త్రీ, మనోజ్ఞం. అన్న అర్థాలను కూర్చి స్త్రీ సౌందర్యాన్ని శ్లేష చమత్కారితో వర్ణించారు.

(2) "[1] తిలకిత వసంతలక్ష్మి
[2] తిలకము లై నిరుపమాన తేజోగరిమం
[3] తిలకములు తరళనయనా
[4] తిలకంబులు చూడఁ జూడఁ దిలకము లాప్పెఁ" (5-9)

ఈ పద్యంలో తిలక శబ్దము అనేక సార్లు ఆవృతమైనది. పెక్కు అర్థాలలో తిలకశబ్దాన్ని వాడి అభంగ శ్లేష పూర్వక చమత్కారాన్ని సాధించారు జక్కన. 1 తిలకిత = ప్రకాశించినది. 2. తిలకము = బొట్టు; 3,5 తిలకములు = తిలక వృక్షాలు. 4 తిలకంబులు = చూపులు. ప్రకాశమానమైన వసంత లక్ష్మికి తిలకములుగా భాసించే తిలక వృక్షాలు తరళ నయనల చూపులను చూసి చూసి పుష్పించాయట. తరళములవంటి కన్నులు గల స్త్రీల దృష్టి సోకితే తరళ (తిలక) వృక్షాలు పుష్పించటం ఒక దోహద క్రియ.

(3) "భుజగ భవ భుజగ్నం, పాణి హేలా కురంగం ......" (2-222)
"స్మరగ సదయలాంగ్నం, మౌళి గంగోత్తరంగం ...." (2-223)
"నమగ సుమతి సంగ్నం, నాట్యలీలా భ్రుకుంగం..." (2-224)

పై శ్లోకాలలో లఘువ్యక్షరాలను పాటించటం, కవర్గ పంచమాక్షరం

మకారాల సంయోగంతో ప్రతి విరామంలోను నాదత సాధించడం తోపాటు ప్రతిశ్లోకం చివర 'శ్రీ విరుపాక్ష లక్ష్మీ' అన్న మకుటాన్ని వాడి స్తోత్ర లక్షణాన్ని కూడ చూపించారు జక్కన. ఇవి జక్కన శబ్ద చమత్కారానికి నిదర్శనాలు.

(4) "చల్లని మందని పైపైఁ
జల్లని మందాకటి లేదు, సతి డెందమునన్
జల్లఁదన మంద దయ్యెను
జల్లని మందులను తాప సంపద యుడించెన్" (1-138)

ప్రతి పద్య చమత్కృతి వెలయించగల జక్కన చూపిన శబ్ద చమత్కార మిది.

మకారాల సంయోగంలో ప్రతిపాదంలోనూ సాధక పొందుపరచటం తో పాటు ప్రతి శ్లోకం చివర శ్రీ విరూపాక్ష లిఙ్గమ్ అన్న మకుటంలో స్తోత్ర లక్షణాన్ని కూడా చూపించారు కవి. ఇవి ఆయన శబ్దచమత్కారానికి నిదర్శనాలు.

6. శబ్దార్థ చమత్కారం :

సీ. " వనగల వెన్నెల మిసిమి పుక్కిటఁ బట్టి
పొసఁగఁ జిల్లల నోళ్ళఁ బోసి పోసి
మన్నన క్రియ్యమల వెన్నెల తుంపరల్
చుమ్మని చెలులపై నుమిసి యుమిసి
కమ్మని వెన్నెల కడుపు నిండఁగఁ గ్రోలి
తెలివేఁక గన్నులఁ ద్రెచ్చి త్రెచ్చి
కన్నిచ్చలకు వచ్చు వెన్నెల క్రొన్నురు
వేఱి వే ప్రియురాండ్ర కిచ్చి యిచ్చి
తే. తఱచు వెన్నెల సుంపులఁ దాఁటి దాఁటి
యాఁకటను వెన్నెలలోనఁ దూఁటి దూఁటి
పలుచనగు వెన్నెలలోనఁ బాఁటి పాఁటి
మెలఁగెఁ బెక్కు చకోరంపుఁ బులుగు గములు "(6-71)

చకోర జాతి వెన్నెలతిని బ్రతుకుతుంది. ఇది కవిసమయ వర్ణనం. చకోర పక్షులు వెన్నెలను తనివి తీర అనుభవించాయని కవి చమత్కరించారు. కవిసమయ వర్ణనాపూర్వక చమత్కారమిది. శబ్దపునరుక్తి చేత అర్థ

సాంద్రతను (పునరుక్తమైన క్రియాపదం వ్యక్తం చేసే పని చాల ఎక్కువ గానూ అవిచ్ఛిన్నంగాను జరిగినట్లుగా సూచించటం) సాధించటం చేత శబ్దార్థ చమత్కారం ఇమిడి ఉంది.

7. సన్నివేశ చమత్కారం:

సువర్ణకలశం చెప్పిన కథ ఇది. పద్మావతి, గుణావతి, లీలావతి అను ముగ్గురు అక్కచెల్లెళ్ళు అందంలోనే కాదు జారత్వం నెరపటం లోను ఒకరిని మించిన వారు మరొకరు. పద్మావతి భర్తను నిద్రపుచ్చి జారుడిని లోపలికి కలిసింది. ఇక గుణావతి నవ్వులాటగా భర్తను పొన్నమాను ఎక్కించి అతని కళ్ళెదుటనే ఉపకాంతుని కందర్పక్రీడలో ముంచింది. లీలావతి ఆ జారుడు తన సోదరి అని అబద్ధమాడి భర్తతో సహా విటుడితో ఏకశయ్యపై చేరి ఆలుమగల ఆటలు ఆడదాము అని భర్తను మోసగించింది. ఆ జారుడు ముగ్గురు కథలకు చేష్టలకు విస్మయ మందినాడు.

"చిగురాకున్నను( గెంపు లే( దొడవు తీర్చెం జిత్రభుం, జిచ్చె(బో
నగు నేలాగు ఋణంబు వీరలక యెన్నండుంచ్చునమ్మా! యనుం
దగు(బో వీరికి నాకు సంగమము నా నాపాలి భాగ్యంబనున్
ముగురం గూర్చిన ముందు బ్రహ్మ ననుకే మ్రొక్కెదను 'జేజే' యనున్"
(8-80)

ఇంతటి సౌందర్య రాశులను సృష్టించటమే అద్భుతం. వీరికి ఆ జారుడితో ఇలాంటి ఋణాన్ని ఏర్పాటు చేయటం మరీ ఆశ్చర్యకరం. ఒకరు కాదు ఇద్దరు కాదు ముగ్గురు సౌందర్య రాశులను ఒకసారి సృష్టించి, కూర్చిన

మందం ప్రియమునకు 'జేజే' యని మ్రొక్కుకొన్నాడు ఆ జారుడు. చివరి పాదంలో భగవంతుని వ్యాజస్తుతి చేస్తూ ఆ జారుని తలపులను పద్యంలో ప్రత్యక్షంగా చెప్పడం వల్ల ఈ పద్యంలో చమత్కారమున్నది. ఈ సందర్భంలోని సన్నివేశం మొత్తంలోనూ చమత్కారం ఉంది కనుక ఇది సన్నివేశ చమత్కారం.

8. గుణాగతమైన చమత్కారం:

కావ్య గుణాలలో చమత్కార పోషణ చేసిన అంశాలు మచ్చుకు రేఖామాత్రంగా కొన్ని అనుశీలించవచ్చు.

(1) "కాలముఁ గాంచె నా నృపతి కుంజరుఁ, డంజన శైల విగ్రహా
ఖేలముఁ, బాల్య సాధన విభేదిత భూవివరోరు జాలకో
త్తాలము, ఘుర్ఘుర ధ్వని విదారిత ధాత్రి గహాంతరాళమున్
లోల విలోల చంచల విలోకిత రోషమహాగ్ని కీలమున్." (2-133)

అన్న వరాహ వర్ణనలో ఔదార్య గుణ శోభిత చమత్కారం ఉన్నది.

కం. "కతిపయ సంయుక్తాక్షర
వితతం బౌదార్యమయ్యె..."

కొన్ని సంయుక్తాక్షరములు గల బంధ మౌదార్యమౌ' అని కావ్యాలంకార సంగ్రహములో సన్నిధానం వారు వివరించారు (సూర్యనారాయణ శాస్త్రి, 1987 : 534)

(2) సీ. "కుంభీంద్రకముఁ జూసి యంభోజముఖి పెంప
జాలంబు కొమ్ములు సూతపదాలఁగ

ఫల రసంబులు వోసి బాలిక పోషింపఁ
జిలుక మోమెత్తగాఁ జేసి కావియె
మూల మూలల దాఁచి ముద్దియ పాలింప
నలరులు వలువకులై యుండఁదలఁచెఁ
బ్రాణంబుగా నింతి భావింపఁగా గాలి
యంతకంతకు దెసనుండి యాక్రమించె
తే. వెలది చేసిన మేలెల్ల వీటిఁబుచ్చి
యివి యకారణ వైరులై యేఁపఁ జొచ్చె
జలజ ముఖులార! యనిష్టములు కెందుఁ
గావ్యఁ గాని పోవ్రుటారయ గుణాయు గాదె!" (4–156)

అన్న నాయిక విరహ వర్ణనలో సమాధి గుణ శోభిత చమత్కారమున్నది. ఒకదాని ధర్మములు మరొకదాని కంటగట్టుట యనఁగా నారోపించుట సమాధి అని కావ్యాలంకార సంగ్రహంలో సన్నిధానం వారు వివరించారు. (సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానం 1987: 537).

(3) సీ.॰ వికచ నీరజ పత్త్ర మకరంద రస భాతిఁ
బసని చూపులఁ గృపారసము వాలుకఁ
జంద్ర మండల సాంద్ర చంద్రికా ద్యుతి భంగి
నానసంబున మందహాస మొప్పఁ
గనక కుంభ వినూత్న ఘనరత్న రుచి లీలఁ
బాలిండ్లఁ గుంకుమ పంక మలరఁ

కాంచన పాంచాలికాకీర్ణ హేమశాల

లలితాంగవల్లి మువ్వురవ తనర

తే. నాట్యములకు నెల్ల నెల్లయై యుల్లసిల్లు

నమ్మహాకాళి ప్రత్యక్షమై నరేంద్రు

శూలముఖమునఁ బడకుండఁ నేలఁబట్టి

నిజచరణ పీఠి చెంగట నిల్పుటయును." (2-57)

ఈ కాళికాదేవి వర్ణనలో ప్రసాద గుణమున్నది. శాంత రసం కూడ పరిపోషింపబడి, గుణ రస మిళితమైన చమత్కారం భాసిస్తున్నది. ప్రసిద్ధ పదములను వాడటం ప్రసాద గుణం అని సూర్యనారాయణ శాస్త్రి గారు వివరించారు. (సూర్యనారాయణ శాస్త్రి 1987: 529).

(4) సీ. "కలిఖల ప్రేరణాకుల వివర్ణుఁడు గాక

వర్ణించు నలచక్రవర్తి యనఁగ

గౌతమముని శాపభీతి చరిత్రుఁడు గాక

తనరారు పాకశాసనుఁడనంగ

జటి నిటలానలోత్కటు వీడితుఁడు గాక

సొంపారు నవయింటి జోదనంగ

రాహుగ్రహోరు నిగ్రహుఁడు గాక సుకాంతిఁ

జాలనొప్పెడు పూర్ణచంద్రుఁడనఁగ

తే. శీలఁ గడుఁ జెల్వు విభవంబు చేఁ దనర్చు

రూపమున నిక్కి నలరాజు రూఢి కెక్కె

గౌరవంబున రాజశేఖరుఁడు వోలెఁ
శైశవమున సాధ్వు నారాజశేఖరుండు" (7-54)

రాజశేఖరుని వంటి రాజశేఖరుడుగా ప్రియనాయకుని వర్ణిస్తూ అర్థం స్పష్టంగా గోచరించేటట్లు వర్ణించి అర్థవ్యక్తి అన్న గుణంతో చమత్కారాన్ని పోషించాడు జక్కన.

## 6.2. భోజరాజీయములో చమత్కారం

### 1. అలంకారిక చమత్కారం

(1) సందర్భోచితమగు సంధ్యా వర్ణనలో

క॥ "దంపతుల రాగరసము
పెంపో, మన్మథ తమంబు పెంపో యనఁగా
సొంపగు సంధ్యారాగ ప
రంపరయును జీకు వాలుఁ బ్రబ్బెఁ బయిపయిన్" (4-33)

కొత్త దంపతుల రాగరసం పెంపు అన్నట్లు, మన్మథతమస్సు శక్తి యేమో అన్నవిధంగా సంధ్యారుణిమ మాసి చీకట్లు పైపైకి వ్యాపించాయని పొద్దుపోతూన్న ఉత్ప్రేక్షించాడు. కనుక ఇది అలంకారిక చమత్కారం.

(2) "జలజభవాండ మెల్లఁ గలశంబు విధంబున, నందులోపను
జ్జ్వలమగు చంద్రికా పటలి సన్నుతి కెక్కెఁ బయః ప్రపూరమై
లలిత కలాలాప సదలంకృత చారు సుధామరీచి యిం
పుల గనియై తనర్చెఁ బయిఁ బాంపిరి గట్టిన మీఁగడో యనన్" (4-35)

ఈ పద్యంలో చంద్రికా పటలి పాలవలె, చంద్రుడు పాలపై కట్టిన మీగడేమో అన్నట్లుగా ఉన్నాడని ఉత్ప్రేక్షలో వర్ణించి అలంకారిక చమత్కృతికి రూపు దిద్దాడు కవి.

(3) గురుపుత్రుడు సోదరునితో సమానం. కాని వాడు మదనరేఖ రూపాన్ని చూసి మోహించి. ఆమె వారించటం వల్ల మూర్ఛపోయాడు. మళ్ళీ ఊహాగానంతరం

ప్రథమ సమాగము వేళ వస్తానని గురుపుత్రునికి మాటయిచ్చి ఎలాగో ఆ క్షణానికి ఆపదనుండి బైటపడి ఇల్లుచేరింది. ఆ సందర్భంలోనిది ఈ క్రింది పద్యం.

ఆ. "అరిగె రాజపుత్రి మరు సాయకము గాఁడ
దూంటి నాటి తిరిగి దానకు నేఁగ
నల్ల నిర్వికార యానంబు లోఁ గొని
సదనమైన తండ్రి సదనమునకు" (4-97)

గురుపుత్రునికి తిరుయాలరాగలనని వాగ్దానం చేసి యింటికేతెంచిన మదన రేఖను, గురి చూసి నాటి, తిరిగి అమ్ములపొది వచ్చిచేరిన మన్మథ బాణంతో పోల్చి చమత్కరించిన పద్యం ఇది.

మదన రేఖను ఒక ఉపకరణంగా పోల్చాడు కవి. ఆమె మన్మథ బాణంపై గురుపుత్రుని తాకింది. బాణాఘాతం వల్ల వాడు మూర్ఛనందాడు. ఆమె మాత్రం ఏ వికారం లేకుండా తిరిగి అమ్ములపొది చేరిన ఉపకరణం. కేవల ఉపకరణానికి ఏవిధమైన వికారాలు ఉండే అవకాశం లేదు. గురుపుత్రునికి ఆమె మాట ఇవ్వటం ప్రాణాపాయంనుండి విముక్తి కావటానికే గాని వానిపై ఆమె మరులు గొనలేదని కవి వివరించటానికి చేసిన వర్ణనమిది.

(4) మదన రేఖ తన భర్తతోడి ప్రథమ సమాగమానికి ముందే వచ్చి నీ కోరిక తీరుస్తానని గురుపుత్రునితో చెప్పి అప్పటికి ఆపదనుండి బైటపడటానికి అన్నది. ఆ సత్యవ్రతానికి వెరచి భర్త అనుజ్ఞతో

గురుపుత్రుని వద్దకు వెళ్ళింది. పశ్చాత్తాపంతో వాడు ఆమెను సోదరిగా భావించి దీవించి పంపాడు. గురుపుత్రుని స్పర్శలేకుండానే తిరిగివస్తున్న మదన రేఖను చూసి రాక్షసుడు —

ఆ. "తావి గానని పుష్పదామంబు విధమునఁ
జిదుమఁ బడని మావి చిగురు భంగిఁ
ద్రావబడని నవసుధాధార పగిదిని
జెలువఁ జూడు సురత చిహ్నలేదు." (4-163)

అని ఆశ్చర్యపోయాడు. చెక్కు చెదరని ఆమె లావణ్యం వాసన చూడని పుష్పగుచ్ఛంలాగ, చిదుమని మావి చిగురులాగ తుమ్మెదలంటని నవసుధాధారలాగా ఉన్నదనటంలో ఉపమాలంకారగర్భితమైన చమత్కారం ఉన్నది.

(5) 7-165లో 'చర్లింద రెండవ చంద్రుడు' అనే పద్యంలో భోజుని గొప్పదనం వర్ణింపబడింది. అటువంటి భోజుని కుమారుడే నవభోజుడు. అతడు —

"అవనికిఁ జందనంపుఁ గలయంపి, పయోధికి ఫేన చిహ్న, వృ
క్షవితతికిం బ్రసూనతతి, శైల చయంబునకున్ నిశాభ్ర నా
రవ, మరు వీథికిన్ సురతరంగిణి వెల్లియనంగ నొప్పు భూ
భువన విరోధుఁడైన నవభోజుని కీర్తి మనోజ్ఞమూర్తియై" (7-172)

భూమికి చందనపు కళ్లాపి, సముద్రానికి తెల్లని నురుగు, వృక్షసమూహాలకు పూలగుత్తులు, పర్వతాలకు నిశాభ్ర గౌరవం, ఆకాశమార్గాన గంగానది

వెల్లువ లాంటిదో నవభోగభూతి పరిపాలనలాగ కీర్తికూడా అలా వ్యాపించి ఉందని కవి రూపకాలంకారంలో చమత్కరించాడు.

(6) సీ. "అదె ప్రభాకర బింబ మది ప్రభాకర బింబమైన రాత్రి యేల కానవచ్చు
నదె చంద్రమండలం బది చంద్రమండలంబైనఁ గలంకంబు గానఁ బడదె
యదె రోహణాచలం బది రోహణాచలంబేని వియద్వీథి నేల మెలఁగు
నదె తటిత్సముదయం బది తటిత్సముదయం బేని నద్యుక్షమై యేగకున్నె
గీ. యనుచు జనులు విస్మయము నొందఁ దనదివ్య తేజమున దిశల దీటుకొనఁగ
మహికి నేఁగుదెంచె మహనీయ వైభవ, స్థానమైన వరవిమాన మొకటి"

(కాశీఖండం ప్రతి 6-117)

కల్పమందనుడు, పుష్పగంధి, బ్రహ్మరాక్షసుల సఖ్య సంధానకు దేవతలు మెచ్చి రాక్షసుని కోసం దేవవిమానాన్ని పంపారు. దాన్ని చూసిన వారంతా భ్రాంతికి గురైనారు. మొదట అది సూర్యబింబం అనుకున్నారు. సూర్యుడైతే రాత్రిపూట ఎలా కనిపిస్తాడు అని సరిదిద్దుకున్నారు. చంద్రుడేమో అనుకున్నారు. చంద్రుడైతే లోపల మచ్చ ఉండాలి కదా అనిపించింది. రోహణాచల పర్వతమేమో అనుకున్నారు. పర్వతమైతే ఆకాశమార్గంలో ఎలా కనబడుతుంది? అనే సందేహం కలిగింది. అది మెరుపుల సమూహమేమో అనుకున్నారు. మెరుపులైతే మధ్య మధ్య అదృశ్యం కావాలి కదా అనే వికల్పం కనిపించింది. చివరికి ఆ వింత పదార్థం ఏమిటా అని వారు అవలోకించసాగారు. ఇంతలో దేవవిమానం భూమిపైకి దిగనే దిగింది. ఇది నిశ్చయగర్భ సందేహాలంకారంలో సాధించిన చమత్కారం.

(7) "అవె శివజాపగా జలము లల్లవె యా యమునా జలంబులా
ధవళతయున్ వినీలతయుఁ దార్కొని చూడికి వేడ్కఁ జేసెయా
ధవ సరసాంగనాం బగుటఁ దత్పరిచారిక లక్షిఁ జందన
ద్రవమునఁ గాల్త కస్తురిని దక్కక రేకలు పెట్టినీయనన్" (2-18)

క. "గంగా యమునల విమలత
రంగంబులు ధవళ చామరంబులు, నసిళ్ళా
త్తుంగ బహుబర్హనివహము
లంగజ జనకునకు వైచునట్లొప్పెఁగడునే." (2-19)

ప్రయాగ నందలి గంగా యమునల సంగమ వర్ణనయిది. గంగాజలం తెల్లగాను, యమునా జలం నీలంగాను ఉంటుంది. ప్రయాగ మాధవుని నివాసస్థానం కావటంవలన అక్కడి పరిచారికలు కోర్కెచే తెల్ల చందనం తోను, కాల్త కస్తూరి (నలుపు) తోను రేకలు వరుసగా తీసినట్లున్నది. ఆ గంగా యమునల తరంగాలు కృష్ణునకు నెమలి పింఛపు చామరలను వీస్తున్నట్లు ఉన్నాయి. ఇలా ఉత్ప్రేక్షలచే అనంతుడు పై పద్యాలలో ఆలంకారిక చమత్కృతిని భాసింపచేశాడు.

(8) పుష్పగంధి యౌవనారంభ సౌందర్యాన్ని ఇట్లా వర్ణించాడు.

సీ. "బాలిక జఘనంబు ప్రబలెఁ దోరంబుగ
వెడవిల్తు నేకాంత వేదియనఁగ
వెలనాగ నూగారు నేర్పడి కడు నొప్పెఁ

పంచబాణుని మీనుపడగ యనఁగ
ముదిత తేఁజన్నులు మొనలెత్తి బలసె నం
గజుఁ డేలు మేటి దుర్గము లనంగఁ
గన్నియ నిడువాలుఁ గన్నులు మెఱుఁగెక్కె
వలరుని క్రొవ్వాఁడి యమ్ము లనఁగ
ఆ. నలివ నడుము మెఱసె రతిరాజు సాధన
గఱులనంగ, విమల కమల నేత్ర
పలుకు లమరె భావభవు మంత్రసారంబు
లనఁగ నాఁడు నాఁటి కందమగుచు" (3-34)

ఆమె విశాల జఘనము మన్మథుని ఏకాంత వేదికగా ఆమె లేత దనర్పు నూగారు మన్మథుని చేప పడగగా, ఆమె లేజన్నులు మన్మథుని మేటి దుర్గాలుగా, ఆమె వాలు గన్నులు వాడి బాణాలవలె ఆమె దేహమంతా రతిరాజు సాధన గరులుగా ఆమె మాటలు మన్మథ మంత్రాలుగా భాసించి నానాటికి వృద్ధి పొందాయి. దీనిలో ఆలంకారిక చమత్కారమున్నది.

(9) ఒక చాకెత ఒక సన్యాసిపై మరులుగొంటుంది. ఆ సన్యాసి తాను జితకాముడినని పలికి ఆమెను తిరస్కరిస్తాడు. ఇది దోషమని చెప్తారు. అయితే ఆ చాకెత పెడుచేసిన పెట్టి అతనిపై పడి తానె 'తనదు కౌగిటి దీర రతి తంత్ర శాస్త్రము నేర్పి' (4-161) వెళ్ళిపోతుంది. ఆ సంఘటనను కవి ఇలా వర్ణించాడు.

చ. "అరుగులు దూఱి నిస్పృహుల మంచుఁ దపోధన ముద్రఁ దాల్చినా
కడిమికి లావుగాక తిరుగంబడి యుండిన మండు నిల్తునే

నుడివడు వ్రేలుఁగాక యనుచు స్మర సుందరు చేసెనాఁ గన
ప్పుడుభూమి మునీంద్రు నిష్ఠకు నపాయ మొనర్చి యథేచ్ఛ మేఁగనన్"

(వాహ్లిక వారి ప్రతి 4-162)

నాకు లోబడక అడవిలో తిరిగితే మాత్రం ఊరుకుంటానా అని మదనుడు వ్రేలు చేసినట్లుగా ఉన్నదా సంఘటన. ఆ చూకెలను మదనుని వ్రేలుగా పోల్చడంలో చమత్కారం ఉంది.

(10) సీ. కొండ తెల్లను వెండి కొండఁ బోలఁగ గాను
దమనుండు ప్రథమ బృందంబుఁ బిలువ
జలధులన్నియు దుగ్ధ జలధిఁ బోలఁగఁ జక్ర
పాణి మెచ్చట్టైన బవ్వాళిశయ
సతులందఱును సరస్వతిఁ బోలఁగను బ్రహ్మ
పరికించి మట్టి తమ భాయ వెలుఁగ
ధంయులన్నియు నక్షత్రములఁ బోలఁగ వజ్రి
తన దంత కండువ తప్పింపిరుగ
దెసలుగలయఁ బర్వి వసుమతీతలమెల్ల, నిండి యాకసమున నిక్కటిల్లి
తారహార హీర ధవళమై చంద్రికా, జాల ముల్లసిల్లె జగమునందు"

(2-106)

వెన్నెల కాంతులకు కొండలన్నీ తెళతెళమని వెండి కొండల్లాగ భాసించడం వల్ల శివుడు ఏది వెండి కొండో తెలుసుకోవటానికి ప్రయాసపడాలను చితిచూడట. అన్ని సముద్రాలు తెల్లని వెలుగుచే పాలసముద్రంలా భాసించడం వల్ల విష్ణువు ఎక్కడ పడితే అక్కడే నిద్రపోయేటట్లుగా ఉంది. శ్రీలంతా తెల్లగా మెరిసి

పోవటంతో ఎవరు సరస్వతియో తెలుసుకోవటానికి బ్రహ్మ పరిశీలించి చూస్తున్నాడు. అన్ని ఏనుగులు తెల్లగా కనిపించే సరికి ఏది ఐరావతమో తెలియక ఇంద్రుడు దారి తప్పి తిరుగుతున్నాడు. అన్ని దిక్కులకు చేరి, భూతలమంతా నిండి, ఆకాశంలో వ్యాపించి నక్షత్ర తారాలలో తెల్లగా వెన్నెలలు నిండాయట. ఇదంతా అనంతుని ఉత్ప్రేక్షయే.

(11) "ప్రాగ్దిశా భామిని పశ్చిమాంగన చేతి కందిచ్చు నిద్దంపుటద్దమనగ
పడి( జకోరంబుల వడదీర్ప నమృతంబు నిలిపిన పటికంపు గలితియనగ
విరహులపై దండు వెడలు మన్మథునకు( బట్టిన ధవళాతపత్రమనగ
నమరేంద్ర రక్షితంబగు సుధాకలశంబు మీద( గట్టిన గొన్న మొగడనగ(

తే. తిమిర మడగ గుముద సమితి విజృంభింప(,
గమల వనములెల్ల( గన్నుమూయ
సకల లోకములకు సంతాపమే పార(
దూర్పువలన( దోచె( దుహిన కరుడు."

(భోజరాజీయం 2-103)

చంద్రోదయ వర్ణన ఇది. తూర్పు దిక్కు అనే కాంత పశ్చిమ దిక్కు అనే భామిని చేతికి అందించే నున్నని అద్దంలాగ, పగలంతా ఎండవేడికి వడదెబ్బ తిన్న చకోరాలకు వడదీర్చటానికి నిలిపిన అమృత భాండంలా, విరహులపై దండయాత్రకు వెళుతున్న మన్మథునికి పట్టిన గొడుగులాగ, అమృత కలశం మీద కట్టిన మొగడులాగ, చీకటిని పారదోలటానికి, కలువలను వికసింప చేయటానికి, కమలాలను కన్నుమూయించటానికి సకలలోకాల సంతాపాన్ని తీర్చటానికి చంద్రుడుదయించాడు. ఇందులో అలంకారిక చమత్కృతి ఉన్నది.

## 2. ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం

(1) పార్వతీ పరమేశ్వరులు తనువులు, మనస్సులు ఏకమై యొప్పు దివ్య స్వరూపులని చెప్పే సందర్భం లోని పద్యమిది:

ఉ. "బొందులు వేఱుగాని తలపోయఁగఁ బ్రాణము లేకమం చిలం
గొందఱు చేత మాటలవి కూరిమి పట్టునఁ బ్రాణముల్
బొందులు నేకమై తనరఁగాఁ బొల్చు శంకరు నిక్షువాని న
స్పందిత భక్తిమైఁ గదిసి బ్రాహ్మణపుంగవుఁ డానతాంగుఁడై"
(6-146)

మా శరీరాలే వేరుగాని ఇద్దరిలోని ప్రాణం మాత్రం ఒక్కటే అని కొందరు చెప్పుకొంటారు అవి పైపై మాటలే. కూరిమికి పట్టుగా శివపార్వతులు బొందులు, ప్రాణాలు రెండు ఏకమై కలిసి ఉన్నారు. అటువంటి అర్ధనారీశ్వరునికి బ్రాహ్మణ పుంగవుడు నమస్కరించాడు. ఇక్కడ ఒక లౌకికమైన అంశాన్ని ముందు చెప్పి తర్వాత అంతకంటె భిన్నమైన అంశాన్ని చెప్పటం చేత రెండవది అలౌకికం అనే భావం అభివ్యక్తమౌతున్నది. బొందులు వేరుగా ఉండి ప్రాణాలు ఒకటే కావటం లౌకిక విషయం. శివపార్వతులు తద్భిన్నమైన అలౌకిక తత్త్వ స్వరూపులు. అందుచేతవారు బొందులు ప్రాణాలు ఏకమైన రూపు దాల్చి ఉన్నారని చెప్పటంలో ఉక్తి వైచిత్రి ఉంది. కనుక ఇది ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం.

(2) "కలువలఁ దమ్ములన్ సమవికాసము నొందఁగఁ జేయుక్రాలుగ

న్నులు గల నీకుఁ బాన్పగు మహాహి రథంబును నాగ శత్రుఁ
డులయిన నీకు నారయఁ జతుర్భుజ! చేయఁగరాదె గోత్రవం
బులిరియును శత్రుభావములఁ బోనిడి మైత్రి యొనర్చునట్లుగన్"
(6-70)

గోత్రాద్రులు సఖ్య నిష్ఠకోసం పరస్పరం సంఘర్షణపడగా వాటి సఖ్యతత్పరతకు విష్ణువు ప్రత్యక్షమౌతాడు. విష్ణువును దేవతలు కొనియాడిన సందర్భమిది. కలువలకు తామరలకు ఒకే విధమైన గుర్తింపు నీయగల కన్నులు కలవాడు విష్ణువు. కలువలు తామరలు పరస్పర విరోధం కలవి అని కవిసమయం. అట్టి విరోధులను తన కన్నులను ఉపమేయాలు చేసి వాటిని సమానం చేశాడు. అదేవిధంగా శేష సర్పానికి, సర్పవిరోధి అయిన గరుత్మంతునికి సయోధ్య కూర్చిన సామర్థ్యం గలవాడు. కనుక గోత్రవనకు ధృతికి కూడా నీ సేవాభాగ్యం ప్రసాదించి శత్రుభావాలను పోగొట్టి మైత్రి కూర్చుమని దేవతలు ప్రార్థించారు.

(3) తే. "ఆడి తప్పినఁ జండాలుఁ డండ్రు గాని
కులము చండాలుఁ డైనను గాఁడు తెలియ
బొంకకున్నఁ జండాలుడె పో ధరిత్రిఁ
బుణ్యుఁడను మాట వినవయ్య! నృపలలామ!" (6-8)

ఈ పద్యంలో జాతి, నీతి ఉన్నాయి. కులము ఏదైన గుణమే ప్రధానం కాబట్టి లోకంలో కులానికన్నా గుణానికే ప్రాధాన్యమున్నదని తెలియ

చేస్తూ లోకనీతిని తద్వారా లోక వృత్తాంతాన్ని చెప్పి జాతిని రూపు కట్టించాడు కవి. చెప్పిన విధానంలో జాతి చండాలుని కంటె ఆడిన మా**టను** తప్పిన వాడే హీనుడని. బొంకని వాడు ఎట్టివాడైనా పూజ్యుడేనని చెప్పటంలో ఉక్తి వైచిత్రి ఉంది. కనుక ఇది ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారానికి ఉదాహరణ ఔతున్నది.

(4) సత్యోక్తి గొప్పతనాన్ని వివరిస్తూ అనంతుడు

క. "శత కూపాధిక దీర్ఘిక
శత వాప్యధికంబు క్రతువు, శత యజ్ఞ సము
న్నతుఁడొక సుతుఁడు, తత్సుత
శతకంబున కెక్కు డొక్క సత్యోక్తి నృపా!" (6-84)

వంద కూపాలకన్నా ఒక బావి మేలు. వంద బావులకన్న ఒక క్రతువు మేలు. వంద క్రతువులకన్న ఒక సుతుడు మేలు. వందమంది సుతుల కన్నా ఒక సత్యోక్తి మేలు. ఇట్లా చెప్పటంలో ఉక్తి వైచిత్రి ఉంది. చెప్పదలచుకున్న విషయాన్ని సహేతుకంగానూ, ఉత్కంఠ కలిగించే విధంగానూ చెప్పటం ఉక్తి వైచిత్రికి కారణం. ఇక్కడ వంద నూతుల కన్నా ఒక బావి మేలు. వంద బావులకన్నా యజ్ఞము మేలని అనటం లో అంతకంటె మంచిదిగా ముందు చెప్పబోయిన్న అంశమేమిటో అనే ఉత్కంఠ పఠితలో కలుగుతుంది.

(5) సీ. "మొదలు సామోపాయమున సర్వభూ ప్రజా
పరిపాలనము సేయఁ బాడిగాద

నడరి రెండవ యుపాయంబైన భేదము
ఆచరించుచుఁ బుణ్యపాపములయందు
మొగిఁ దృతీయోపాయమగు దాన విభవంబు
నెఱపు నర్థార్థి నికరమందు
నడఁచు చతుర్థోపాయమైన దండ క్రియ
యరుదరించు మృగయా విహారమందుఁ
తే. తనకు నెందును నెదురు లేకునికిఁ జేసి
చతురుపాయములకు నిట్లు గతి యొనర్చె
నౌర యితఁడంచు నీతిజ్ఞులాదరింప
బుధ పయోధి సుధాంశుఁడు భోజవిభుఁడు." (7-165)

ప్రజలయందు సామం, పుణ్యపాపాల పట్ల భేదం, అర్థులయందు దానం, వేటలో దండం అనే నాలుగు ఉపాయాలను [illegible] ప్రయోగిస్తాడని చెప్పడంలో ఉక్తి వైచిత్రి ఉంది. కనుక ఇది ఉక్తి వైచిత్రి పూర్వక చమత్కారం.

(6) కుంభి అనువాడు పావక లోముడు అనే లవణ మిత్రుని మోసగించి వాని భార్యను, రాజ్యాన్ని పొందాలనుకొంటాడు. ఆమె కుంభిని నిరాకరించి భర్త కోసం ఎదురు చూస్తూ కాలం గడుపుతుంది. ఈ సందర్భంలోనిది ఈ క్రింది పద్యం

ఆ. " రాతి బొమ్మకైనఁ జైతన్య మొదవించి
కరఁగఁ జేయవచ్చుఁ గాని మఱియు

రమణిపైన యంతరంగంబు గరగింప
నంగ భవ్యనిక్కైన నలవి గాదు." (5-137)

రాతి బొమ్మను కరగించటం అసాధ్యం. అదే సుసాధ్యం అని చెప్పటం వల్ల చమత్కారం ఏర్పడింది. ఉక్తివైచిత్రివల్ల సిద్ధించిన చమత్కార మిది.

(7) సీ."బహు భుజంగ మభోగ భారంబు శ్రీయయాళి
నురు జటాజూట మచ్చేరువు గాఁగ
శకలేందు మధ్య రేఖ గలిమ మెరుపుఁ
గన్ను ఫాలమున కకుజము గాఁగ
రజతాద్రిపై మంచు గ్రమ్మిన రగిది ఘ
స్మపుఁబూత యొడల విస్ఫూర్తి మగాఁగ
ధ్రువ లటిత్తుండింబు భవి నిల్పఁ బూడిచిన
పాలికఁ త్రిశూల మధ్యలము గాఁగ
తే. లలిత గళత్రిశ్వ చర్మంబు వెలయ భూరి
భుజగ భూషణా రాజి యస్ఫూర్తి యెసఁగ
నాలిఁ జందాల వేషంబు నుజ్జగించి
శంకరాకార మొందె వంజరవిభుండు" (7-134)

ఒక రూపం మరొక రూపంగా పరివర్తన చెందటం చాలా సహజంగా వర్ణించబడింది పద్యంలో. తలమీది జుట్టుముడి నాగాభరణ భూషితమైన జటాజూటంగా మారిపోయింది. నుదుటి బొట్టు మూసి ఉన్న మూడవకన్నుగా

మారిపోయింది. చుట్టూ కప్పి ఉన్న మంచు మై నలచిన బూడిదగా మారింది. ఈ విధంగా అంగాంగాలతోను ఒకేసారి రూపురేఖలు మారిపోయి చండాల రూపంలో ఉన్న వంజరుడు దివ్యాకృతిని పొందాడు. ఈ పద్యం చాక్షుని ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారానికి మంచి ఉదాహరణ.

(8) "చర్చింప రెండవ చంద్రుడు, మూడవ
యగ్నిని నాలవ యగ్ని దేవు(
పైదవ లోక పాలాక్షుడు(, ఆరవ పాండు
నందన, మేడవ చక్రవర్తి,
యెనిమిది యగు సన్మదీశుడు(, తొమ్మిద
యగు భోగపతి, పదియగు విరించి
పదునాకండవ చక్రపాణి, పండ్రెండవ
శూలి, పదమూడవ సూర్యోదననగు(,

తనరు(గాంతి, రూపమున(, ప్రతాపమున, స
త్యమున, ధర్మచరిత, సాక్షి, సుచిని
భూరి సత్వమున(, బ్రబుద్ధత(, గలయని
భూతిం దేజమునను భోజవిభుడు" (7-166)

నాయకుని ఇలా ప్రసిద్ధ పురాణ పురుషులతో ఉపమించి చెప్పడం వరకు మామూలుగా అందరు కవులు చేసేపనే. ఇక్కడ ఒక్కొక్క గుణానికి ఒక్కొక్క పురుషగణం పురాణ ప్రసిద్ధులై ఉండగా ఆ గుణానికి

భోజరాజు అపురుషగణంలో చేర్చదగిన వారు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పద్యాన్ని నడుపడంలో ఉక్తి వైచిత్రి ఉంది. ఉదాహరణకు సౌందర్యానికి అశ్వినీ కుమారులు ప్రసిద్ధులు. వారు ఇద్దరు. భోజుడు మూడవ అశ్వినీకుమారుడుగా ఇక్కడ చెప్పబడుతున్నాడు. కనుక ఇది ఉక్తి వైచిత్రి పూర్వకమైన చమత్కారం

(9) "చూపులు విష్ణుమూర్తులకు సొమ్ముగ, జిహ్వలు విష్ణుమూర్తి యా
లాప సుఖంబు (జెందగ, దలంపులు విష్ణుయశోల్లవ చింతకుం
బై పడుచుండు, నిట్టులగు భాగవతోత్తమ కోటిచే జగ
త్పవిత్రమైన యచ్చెరువుల తీర్థమునం దతదుండె వేడుకన్" (2-22)

ప్రయాగలోని భాగవతోత్తములు నిరంతర విష్ణు చింతనా పరులని ఉక్తి వైచిత్రిలో చెప్పి చమత్కారాన్ని కలిగించారు కవి.

10. పావకలోచనుని వద్దకు వచ్చిన సిద్ధవనితను అనంతుడిలా వర్ణించాడు.

క. "పెదవులు కదలెం గదలవు
రదనంబులు గానవచ్చె రావను పాటిన్
మృదువచన రచన తెనఁగఁగ
ముదిత యతని హృదయ కమలమున్ గరఁగించెన్"

(భోజరాజీయం, వావిళ్ళవారి ప్రతి 5-166)

పెదవులు ఎక్కువగా కదలకూడా, పలువరుస అంతగా కనిపించకుండా అని చెప్పటానికి 'కదలెను - కదలవు'; 'కానవచ్చెను - రావు' అనే

క్రియాపదాల ప్రయోగంలో ఉక్తివైచిత్రి ఉంది. దానికి తోడు ఆమె మృదువచన అని సమర్థించటానికి మృదువైన పదాలతో ఉపయోగించాడు కవి పద్యం అంతటా. కనుక ఇది ఉక్తివైచిత్రి కలదే, పదగత వైచిత్రి అయిన చమత్కారం.

(11) గోవు పులిని, తనపుత్రుని వద్దకు వెళ్ళి రావటానికి అనుజ్ఞ కోరింది. ఎన్నో దీనాలాపాలు పలికింది-

ఉ.- "గుమ్మెడు పాల నా సుతునకుం బరితృప్తి జనించుఁ గాని మాం
సమ్ము సమస్తముం గానక చాలదు నీ యుదరాగ్నికైన, ని
క్కమ్ముగ నిందులోఁ బ్రథమ కార్య వినిర్ణతి నీ వెఱుంగవే
పొమ్మనవన్న! వ్యాఘ్రకుల భూషణ! చయ్యనఁ బోయి వచ్చెదనే" (4-67)

ఈ పద్యంలో నాటకీయతతో పాటు తర్కం కూడా ఉంది. పులితో ఇలా తర్కించి మాట్లాడింది. గుమ్మెడు పాలు అయితే నా పుత్రునికి సరిపోతాయి. నీకు నా మాంసమంతా తింటే కాని ఆకలి తీరదు. మరి ఈ రెంటిలో ఎవరిపని ముందు చేయడం ఉచితం? అంటూనే పొమ్మనవన్న అని తన పుత్రుని పనే సులభమని ప్రాధేయపడటంలో ఉక్తివైచిత్రి ఉంది.

(12) "రతిఁ జేసిన కరకమలము
చలువల యతి మలినకరుఁ జేయుదాననుఁడీ
సతిఁ జేసెనఁగఁ జక్రిని
యతివ యొకతె గలదు బ్రాహ్మణాన్వయ మందున" (3-64)

బ్రహ్మ రతి చేసిన అందాలరాశిగా సృష్టించాడు. అతనితనాన్ని నిలుపుకోటం

కొరకు అప్పుడప్పుడు అటువంటి అందాలరాసులను సృష్టించాలనే కారణంగా ఈ బ్రాహ్మణ కన్యను సృష్టించాడు. ఇట్లా చెప్పటంలో ఉక్తి వైచిత్రి ద్వారా చమత్కారం ఏర్పడ్డాయి.

(13) శైలూషను చంపవచ్చిన విషసర్పం తానే ప్రాణాలు కోల్పోయింది పాము బారి నుండి తప్పించుకొని త్రిశటపడిన శైలూషను గూర్చి చెప్పిన పద్యంలో ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం గోచరిస్తుంది.

సీ. "చంపంగ వచ్చిన జముని దూతలకు లంచము పెట్టి వచ్చెనో చావనాల్కఁ
బొమ్మని మోదుకం బునఁ ద్రోచి వచ్చెనో యింటివారికిఁ జెప్పకిచటఁ జచ్చి
నట్లైన గొంపించురని చెప్పవచ్చెనో యేని పెండెమడు నచ్చెషయు. గరళి
వడిసెనో సర్పంబువా తప్పిపోయెనో శకునంపుఁ బుడుగ తీసారి బ్రమసి
గీ. తప్పఁ జెప్పెనో యింకేమి విధమునఁ, బ్రతికి వచ్చె నటనఁ బార్థివేంద్ర!
యమవధ తిరుపు మీరఁగ యొకొంత నేలనీ, బడుగు పంట మనుచుఁ బలికె నతఁడు"

(వావిళ్ళవారి ప్రతి- భోజరాజీయము 4-58)

యమదూతలకు లంచం పెట్టటం, చావను పాముని మొత్తకింది, త్రోచి రావటం, ఇంటివాళ్ళకి చెప్పరాలేదనటం చెయటికి విషం కరిగి పోవటం మొదలైన నుడికారాలను ప్రయోగించటంవల్ల ఉక్తివైచిత్రి ఏర్పడింది.

(14) సత్యవ్రతానికై గురుపుత్రుని చేరటానికి భర్త అనుమతికోసం పుష్పగంధి పడిన తత్తరపాటు ఇది.

క. "సజ్జ దిగి దిగక నెగడెదు
లజ్జ కదుఁక యూర్పిగించి లంబాలకయై

యజ్వని పత్ని యెదుటను యో

షిజన లజ్జ యిది యేమి చిత్రం బనఁగన్"

(వావిళ్ళవారి ప్రతి 4-264)

నవవధువు లజ్జతో పరుకదిగి దిగక, సిగ్గుముంచుకొస్తుండగా భర్త యెదుట స్త్రీరత్నం నానా అవస్థలు పడింది. ఆమె అత్తరపాటు వర్ణనలో జాతి, చమత్కారం ఉన్నాయి.

(15) పారవకలాయుడు ఈశ్వరుని స్తుతించిన సందర్భంలోనిదే పద్యం.

ఉ." ఆరు మొగంబు లాతఁడు మహాత్ముఁ డాతని ముద్దుసేయఁగా

నారు మొగంబులున్ గలయ నంబిక యేనును నీవుఁ గూడఁగా

నారు మొగంబులౌనటె రయంబున దయ్యని నీవు నవ్వటుం

జేయుటు యోగివర్యులకుఁ జింత్యమగున్ ముఖపంచకోజ్జ్వలా"

(వావిళ్ళవారి ప్రతి 5-201)

షణ్ముఖుడైన కుమారస్వామిని ముద్దు చేయటానికి ఆరుముఖాలు కావాలి. అందుకని పార్వతిని వేగంగా పిలిచాడు శివుడు. శివుడు పంచముఖుడు. పార్వతిని కూడ కలుపుకొంటే ఆరు ముఖాలౌతాయి. ఈ సంఘటన చూసిన యోగివర్యులకు ఆనందమయం. ఈ పద్యంలో సంఖ్యాపరమైన ఉక్తి వైచిత్రి, చమత్కారం ఉన్నది.

వె. శబ్దచమత్కారం:

(1) పంజరుని కథలో పంజరుని గురించి వర్ణిస్తూ -

కం." పంజరుఁడు ఖిలాత్రిల శుక

పంజరుఁడు విరోధి భయద బాహాబలధి
కుంజరుఁడు ధైర్యము నగౌ
మంజరుఁడున నొప్పు నతి సమంజస వృత్తిన్" (6-223)

పంజరుడు ఆశ్రితులకు పంజరం వంటివాడని, విరోధులకు కుంజరం (ఏనుగు) వంటి వాడని, యశోమంజరుడని వర్ణించి శబ్దాలంకారాన్ని ప్రయోగించి అద్భుతమైన శబ్ద చమత్కారాన్ని పోషించాడు కవి.

(2) "భోజుఁడు ప్రసన్న వదనాం
భోజుఁడు నఖిలార్థి కల్ప భూజుఁడు విలస
త్తేజుఁడు సంభృత సుకవిస
మాజుఁడు రూపాధిజిత మనోజుఁడు జగతిన్" (2-47)

ఈ పద్యంలో 'జుడు' అనే వ్యంజనం యొక్క పునరుక్తి వల్ల శబ్ద చమత్కారం ఉంది.

(3) "శుద్ధ పశువు యీ నరుఁడు ని, షిద్ధ సుఖము గల్గినప్పుడు చేకొనెనేని
శుద్ధ పశువు సూ నరుఁడు ని, షిద్ధ సుఖము గల్గినప్పుడు చేకొనఁడేనిన్"
(హంసవింశతి 5-250)

కంసాలి మోసం గురించిన కథలో ఒకరాజు పరకాయ ప్రవేశ విద్యచే కోతిగా మారాడు. కంసాలి రాజువేషంలో చేరి, ఆ రాణిని వరించాడు. పరస్త్రీ భోగం నిషిద్ధమైనా రాణిని స్వీకరించిన కంసాలి శుద్ధపశువు. రాజు శుద్ధ పశువుగా మారి (కోతి) మానవ కాంత పొందు నిషిద్ధం కనుక ఆమెను చేకొనలేక పోయాడని భావం. పద్యంలోని పాదయుగాన్ని ఆవృత్తి చేశాడు. శబ్దాన్ని విరువకుండానే పదాల అర్థాన్ని గ్రహించడం వల్ల ఇది అభంగ శ్లేష.

4. కథన చమత్కారం.

(1) వంజరుడన్న రాజు దగ్గరకు సమస్యా పరిష్కారం కోసం ఒక వేశ్య, ఒక క్షత్రియుడు, ఒక వైశ్యుడు, ఒక బ్రాహ్మణుడు, ఒక వెలమ వచ్చారు. కొంత కాలానికి వేశ్య మరణించింది. దానితో పాటు ఆ క్షత్రియుడు మరణించాడు. వైశ్యుడు దహన క్రియలకు ధనమిచ్చాడు. వెలమ కాటికి పెట్టాడు. బ్రాహ్మణుడు అస్థికలను గంగలో కలపటంతో గంగమహిమకు ఆమె బ్రతికింది. ఆమెతో పాటు క్షత్రియుడు బతికాడు. ఆ స్త్రీ కోసం నలుగురు వాదిస్తూ వాదాలతో తీర్పు ఇవ్వమని వంజరుని కోరారు. వంజరుని తీర్పు ఇది-

సీ. "ప్రాణ మిడి నెక్కటిఁ బుట్టించుటకు పేరు
ప్రీతి గావునఁ దండ్రి వగుదు వైశ్య!
వనజాక్షి పుట్టుతోడన నీవుఁ బుట్టితి
కాన సోదరుఁడవు క్షత్రియుండ!
యువతి కస్థికలఁ బూని యుత్తర క్రియలు సే
యుటఁ దనూజుఁడవు బ్రాహ్మణుండ! నీవు
అలనకు నున్నకాలము కూడఁ జీరయు
నడిచి చచ్చినఁ గట్టె తిడుటఁ జేసి
తే. నీవు భర్తవు గాఁదగు బూవె శూద్ర,
... ... ... ... ....." (7-29)

ఇలాంటి సమస్యలను చతురుని లోకజ్ఞత, వివేకం, చాకచక్యం ఉన్నవాడు మాత్రమే పరిష్కరించగలడు. బేతాళుడు విక్రమార్కునికి వినిపించిన కథలలో ఇటువంటి చిక్కు సమస్యలను విడదీయటం ఒక చమత్కార

విశేషంగా కనబడుతుంది. ఈ కథలో కూడ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులు పునర్జన్మ నొందిన వేశ్యకు వరుసగా తండ్రి, సోదరుడు, పుత్రుడు, భర్త ఎలా అవుతారో వివరించాడు ఆ రాజు.

(2) వంజరుని కథలోనిదీ క్రింది పద్యం.

క. "ఝషగర్భంబునఁ బొడమిన
ఝషకేతునిఁ గాంచి సంభవము నొందినయా
ఝషకేతు వనితఁ బోలితి
ఝషకేతు సమాన! చూడు సత్యపు సన్నన్" (7-112)

ఇక్కడ ఝష శబ్దంలో అనేకార్థాలు తెలిపి కథన చమత్కారాన్ని నడిపించాడు అనంతుడు. ఝషమంటే చేప. ఝషకేతుడు అంటే మన్మథుడు. ఝషకేతువనిత రతీదేవి. మన్మథుని కథలో వంజరుని పోల్చి చెప్పింది ఆమె. ఈ పద్యానికి తరువాత రాసిన వచనంలో ప్రహేళికా సమమైన ఈ పద్యంలోని పౌరాణిక కథను చెప్పి ఈ పద్య చమత్కారాన్ని వివరించాడు అనంతుడు (7-113) ఆ కథ ఇది!

ఈశ్వరుని కోపానికి మన్మథుడు బూడిదైపోగా ఒంటరిగా ఉన్న రతీదేవిని శంబరుడు అనేవాడు చెరబట్టాడు. ఆమె మాయావతి పేర సంగమం తప్ప అన్ని పనులు చేస్తూ అందుకోసం ప్రత్యేకంగా కృతక వనితను సృష్టించి తన పాతివ్రత్యాన్ని నిలుపుకొంటుంది. భస్మమైన మన్మథుడు రుక్మిణీ కృష్ణులకు ప్రద్యుమ్నుడుగా పుట్టాడు. అది తెలిసి ప్రద్యుమ్నుడిని శంబరుడు ఎత్తుకుపోయి సముద్రంలో పడేస్తాడు. అతడిని

ఒక చేప మింగుతుంది. ఆ చేపని ఒక చేపలవాడు పట్టి తెచ్చి శంబరునికి కానుకగా ఇస్తాడు. రతీదేవి చేపను కోసితే ముత్యపు చిప్పలోని ముత్యంలా ఆ బాలుడిని పైకి తీసి పెంచుతుంది. వాడు పెరిగి పెద్దవాడై శంబరుని చంపి ఆమెతో సుఖిస్తాడు. రతీదేవి చేతిలో పెరిగిన కారణంగా ఆమెకు పుత్రుడిగాను, రతిని వివాహమాడి భర్తగాను మారిన మన్మథుని కథకు సమాంతరంగా అనంతుడు చేసిన స్వకపోల కల్పనమే వంజరకథ. ఇది చాల పెద్దకథ. ఇదంతా అనంతుని కథాకథన చమత్కారానికి నిదర్శనం. కేవలం ఒక చిన్న పౌరాణిక ఘట్టం ఆధారంగా అనేక ఉపాంతర కథలు పేర్చుకొని వంజరకథను అల్లాడు అనంతుడు. వంజరుడు కూడ కొడుకుగా, సోదరుడుగా, భర్తగా మారి భార్యను పొందాడు.

5 అర్థగతమైన చమత్కారం:

(1) సీ. "కురువంక రమ్మని కూడరి చుట్టముఁ బిల్వ

'నాఁకలి గాదాల్ల' ననుచుఁ బెనగు

నతఁడును బోలె నాతల శోభనాంగియై

తనకు నా ధేను రత్నంబు దన్ను

భక్షింపుమని పట్టు పఱుప సద్విజ్ఞాన

శాలియై పరగు శార్దూల విభుఁడు

దానొల్లనని పల్కె దయలేని నాకకాంత

తదుపు మురుపుల్కి షితంబు లిట్లు ..." (6-68)

తనను తినమని కోరే ఆవును తినటానికి అంగీకరించని పులిని

చక్కని జాతీయాన్ని ప్రయోగించి చెప్పదలుచుకున్న అర్థాన్ని చక్కగా సమర్థించాడు. కనుక ఇది అర్థగతమైన చమత్కారం.

6 ఆలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం:

(1) నిరతాన్న దాన పరుడైన విప్రుడు వంజరునికి గంగాదేవి చెప్పిన కథనంతా జ్ఞాపకం చేసి సుశీలుని కావించాడు. ఆ సందర్భం లోనిదీ క్రింది పద్యం.

సీ. "గాఢ నీహారంబు గప్పిన దప్పునే
మార్తాండబింబ విస్ఫూర్తి పెంపు?
నీరుపైఁ గవిసిన నాఁడంగ నేర్చునే
ప్రకటిత దావ పావకుని వేఁడి?
మసికొక్క మడిచినఁ బస చెడిపోవునే
లలిత ననర్ఘ్య రత్నంబు కాంతి?
భూరి శైవాలంబు పొదివినఁ బోలియునే
విలసదంభోరుహ విభ్రమంబు?
.... ... ... ... ....
... ... ... ... ... " (7-131)

ఈ పద్యంలోని దృష్టాంతాల ప్రయోగంవల్ల ఆలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం ఉన్నది. ఈ క్రింది పద్యంలోకూడ ఇదేరకమైన చమత్కారం కనిపిస్తుంది.

(2) కం॥ "కంకుఁడయి ధర్మజుఁడు, వల

వలలుండై వాయుజుఁడు, బృహన్నలయైన
శంకుఁడు పార్థుఁడు, హాయన్
కింకరులై కవలుఁ దాల్లి గెలువరె రిపులముల్" (7-132)

ఈ పద్యంలో అధికంగా పౌరాణిక ఇతివృత్తాన్ని పాఠకునికి గుర్తు చేయటంవల్ల కథన చమత్కారం కూడ ఉన్నదని చెప్పవచ్చు.

(3) "ఆలోలాక్షి లలాట వక్త్ర సదృశత్వాప్తి కాంక్షఁ జంద్రుండు దా
బాలత్వంబు వహించి చూచియు నారెం బ్రౌఢత్వముం
బొందియున్
బోలం జాలక జాతిపొంది వగలం బొల్పేది లోఁగుందెఁగా
కాలోకింపఁ దదీయ బింబము కురంగాకారముం గూడునే" (3-157)

పుష్పగంధి లలాట రేఖతో సమానం కావటం కోసం చంద్రుడు బాలత్వాన్ని వహించాడు. కాని సమానం కాలేకపోయాడు. మరికొంచెం ప్రౌఢత్వాన్ని పొంది చూశాడు ఐనా సరిపోగలేదు. ఆమె లలాట రేఖతో సరిపోగటానికి మార్గమేమిటా అని ఆలోచించీ ఆలోచించీ లోలోపల బాధపడటం వల్ల చంద్రునిలో లేడి ఆకారంలో మచ్చ ఏర్పడింది. చంద్రునికి మచ్చ ఏర్పడటానికి కారణం ఇది. కారణం కానిదానిని కారణంగా చెప్పాడు కవి. కారణం చంద్రునిలోని న్యూనత. కార్యము నాయిక లలాట సౌందర్య విలాసం. కారణం ప్రస్తుతం కాగా కార్యాన్ని వర్ణించి అప్రస్తుత ప్రశంసలో వర్ణన చేశాడు కవి. అంటే చంద్రునిలో మచ్చ ఉన్నదని, నాయిక కళంక రహితమైన సౌందర్యంతో సుశోభితంగా ఉన్నదని కవి వర్ణనలోని

భావం. ఇది లక్ష్యార్థం. ఈ పద్యం అలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కృతికి ఉదాహరణం.

(4) "అమర మహీజంబు లైదును నైదు భూ
తములుగాఁ గూర్చి దేహము సృజించి
యతనుఁడై చరియించు నంగజు ప్రాణంబు
నెమ్మిఁ బ్రాణంబుగా నిర్వహించి
యదితిఁ దేవేంద్రుఁ డావిర్భవించిన
ఘనాంశంపుఁ బ్రాఙ్మునఁ బుట్టువాఁగ
భారతి దాదియై గారవం బారఁబో
షించు నట్లుగ నియమించెఁ గాక
నతని భవుఁడు కానినాఁ డిట్టి వితరణం
బిట్టి రూప మహిమ, యిట్టి విభవ,
మిట్టి విద్య యితని కెట్లు గల్గె ననంగ
భూమిఁ బ్రబలె రసిక భోజరాజు" (2-48)

కల్పవృక్షాలైదింటిని పంచభూతాలుగా కూర్చి భోజుని దేహాన్ని సృష్టించాడు బ్రహ్మ. అందువలననే భోజునికి ఇంతటి దానగుణం కలిగింది. మన్మథుని ప్రాణాన్నే భోజునికి ప్రాణంగా పోయడం వలన ఇంతటి రూపసంపద కలిగింది. దేవేంద్రుడు జన్మించిన ఘడియలలోనే జన్మించటం వల్ల వైభవం చేకూరింది. సరస్వతీదేవి దాదియై పెంచటం వలన ఇంతటి విద్యాసంపన్నత చేకూరినదని అతిశయోక్త్యలంకార

ఫలితంగా అనంతుడు చమత్కారాన్ని పరిపోషించాడు. అలంకారం అతిశయోక్తి అయినప్పటికీ విషయాన్ని చెప్పే విధానంలో వైచిత్రి ఉంది. కనుక ఈ పద్యంలో ఆలంకారిక ఉక్తివైచిత్రితో కూడిన చమత్కారం ఉంది.

(5) అనంతుని వక్రోక్తి చాతుర్యానికి ఈ క్రింది పద్యం నిదర్శనం

సీ. "కమల మొకటి నల్లగలువలు రెండు భృంగములు పెక్కెండు శంఖము నొకంటి
బిసకాండములు రెండుఁ బసిఁడి కుండలు రెండు నొప్పార సృజియించి
నాకట సగము
ఘన రథాంగ ద్వంద్వ కంబునఁ గమనీయ రంభా వ్యూరు స్తంభ రాజియుగ్మ
కమున మన్మథ శర సౌరభ్యయంబునఁ బల్లవ యుగమునఁ బరగఁ జేసె
ఆ. నాకట సగము రెండు నాగఁ బొందుపడఁ గూర్చి వీడకలించి పట్టి
నడుముఁ జేసె
నజుఁడు నాఁగ నింతి యవయవోల్లాసంబున, తీలఁ దెల్ప నప్పలి త్రయంబు" (7-149)

ఉపమేయ వస్తువులను స్మరించకుండా కేవల ఉపమాన వస్తువులలో కవిసమయాలను మాత్రమే గ్రహించి స్త్రీ సౌష్ఠవ సౌందర్య వర్ణన చేశాడు అనంతుడు. ఒక కమలము - మోము; రెండు నల్లకలువలు - కన్నులు; పెక్కు భృంగములు - తుమ్మెదల వంటి కేశాలు, ఒక శంఖము - శంఖాకారంలోని ముడుతలుగల మెడ; రెండు తామర తూండ్లు - సుకుమారమైన బాహువులు; రెండు పసిడికుండలు - వక్షోజాలు; వీటన్నింటినీ కలిపి శరీరంలోని ఒక సగభాగాన్ని (ఊర్ధ్వ భాగాన్ని) చేశాడు బ్రహ్మ. రెండవ సగభాగాన్ని రథాంగ ద్వంద్వం (రథచక్రాలు రెండు) - పిరుదులు; రంభావృక్ష స్తంభాలు రెండు - ఊరువులు; మన్మథ

శర గౌరచ్ఛాయం అయిన పల్లవ యుగం - పాదాలుగా తయారు చేశాడు. ఈ రెండు సగాలను పొందుగా అమర్చుతూనిక ఉడికలించే పట్టే 'నడుము' భాగాన్ని అతికాడట. వెరసి ఆ ఇంతి అతి సౌందర్యరాశి. అంగసౌష్ఠవం కలిగినది అని ఈ వర్ణనవల్ల తెలుస్తున్నది. ఇటులే అలంకారిక ఉక్తివైచిత్రీపూర్వక చమత్కారం ఇమిడి ఉంది.

7 రీతి చమత్కారం:

(1) “సార కవీంద్ర చాతక విశాల హిరణ్మయ వృష్టిధార, ని
స్సార దరిద్ర భార తరుషండ విలూన కుఠారధార, సం
సార కృశాను తప్త జన శైత్య కరామృత ధార గాక యీ
ధార తలంప నన్య వసుధా రమణీశ పురోపమానమే” (2-41)

ఇది భోజుని ధారానగర వర్ణనకు సంబంధించింది. కవీంద్రులనెడి చాతక పక్షులకు కనకవర్షంలాంటిది, నిస్సారం దరిద్రం అనే తరువులకు గుబురులకు గొడ్డలి పెట్టు వంటిది, సంసార కృశాను తప్తులైన జనులకు శైత్యకరామృత ధారలాంటిది. అటువంటి ధారానగరు గొప్పతనం చెప్పనలవి గానిది. ఈ పద్యంలో అంత్యానుప్రాస కనిపిస్తున్నప్పటికీ రీతి గతమైన చమత్కారం ఉన్నదీ పద్యంలో

(2) సీ.“నునులేఁత వెన్నెలకాడలు మెల్లనఁ ద్రుంచి పిల్లలుండగ మునకుఁ బెట్టునదియుఁ
చవియైన వెన్నెల చుంచులఁ గబళించి యింపారఁ బ్రియులకందిచ్చునదియుఁ
గడఁగి యింతటఁగాని వడదీర దనుభంగిఁ బసర వెన్నెలవెల్లి మునుఁగునదియుఁ
బగలింటి యాఁకలి పాయఁ బ్రేబ్రే బడి ముదురు వెన్నెల గ్రోలి పొదలునదియుఁ

తే. గడుపు నిండినఁ గసి కాటుకటించు నటియు,
గూడి యొండొంటిలోఁ జెరలాడు నటియు
నగుచు వెన్నెల తమ సొమ్మ యనిన యట్లు,
కాలి తరియించె జదలఁ జకోర చయము" (2-107)

వెన్నెల వెల్లువను ఆ చకోరాలు యంతగా ఆస్వాదించాయో కవి వివరించాడు. వెన్నెల తేటీగలు తుంచి పిల్లలకు పెట్టాయి ప్రియులకు అందించాయి. తనివి తీరక వెన్నెల వరదలో మునిగాయి, పగలంతా ఆకలితో మండి నందువల్ల ఏదో పైపై ముదురు వెన్నెలతిని పొట్టనిండకాన్కి, కడుపు నిండినా కసికాటు కరచినట్లు ఇంకా ఇంకా వెన్నెలను ఆత్రంగా భుజించాయి కాన్కి; ఒకటొకటి చేరి చెరలాడుతూ, నవ్వుతూ వెన్నెలంతా తమ సొమ్మేనని ఆకాశంలో చకోరాల సముదాయం విహరించింది. ఈ పద్యంలో సముదాయగుణం ఉంది. రచనాశైలి చమత్కారానికి కారణ మౌతున్నది.

8 వర్ణనా చమత్కారం:

(1) "ఇన్ని దినంబు లంఘ్రి కరహీనత నొందియు నిష్ఠఁ దాల్చిగ
ర్భన్నుత మైన పార్వతి ప్రసన్నతఁ బూర్ణత నొందె భాస్వసం
పన్నుఁడు నోయితండనుచు పావకలోకునిఁ జూడవచ్చున
ట్లున్నత పూర్వశైల శిఖరోపరిఁ దోఁచె బయోజ బంధుఁడున్" (5-208)

ఇది సూర్యోదయ వర్ణన. కథానుగుణమైన వర్ణనా చమత్కారమిది. శాపకారణంగా పావకలోకుడు చచ్చుపడిన అవయవాలతో పడివున్నాడు. వృత్తిపు చేయి మొదటిన దేవకన్య స్పర్శవల్ల ప్రాణం మందుదాలాతని

రాక్షస స్త్రీ శాప విమోచనాన్ని చెప్పింది. తోటలో పూలన్నీ ఎవరో కోసుకు పోతున్నారని, ఆ పూలదొంగలను కనుక్కోవాలని కాపున్న పాంచకలోమునికి సాక్షాత్తు భవాని దేవి పూలను కోస్తూ కంటపడి ఆశ్చర్య పాటుచే అతని ఒడిలో కాలువేసి భయంతో శివుని తలచుకుంది. పార్వతీ పరమేశ్వర సందర్శనం, శాప విమోచనం రెండూ జరిగాయి. భవాని వల్ల శాపవిమోచన మొందిన పాంచకలోముని ఘనతను తలచి అతన్ని చూడటానికై వచ్చిందా అన్నట్లుగా సూర్యుడు తూర్పు కొండపై నుండి తొంగి చూశాడు. అనగా రాత్రియామము గడచి తెల్లవారిందని కథతో కూడా కాలవర్ణన చేశాడు కవి. ఇక్కడ వర్ణన కథానుగుణం కావటం చేత చమత్కారం.

## 6.3. సింహాసన ద్వాత్రింశికలో చమత్కారం

### 1. ఆలంకారిక చమత్కారం

(1) చిత్రకూట పర్వతం మీది వనాన్ని వర్ణిస్తున్నాడు కవి ఈ పద్యంలో.

సీ." అందుల తీఁగె లింద్రాంగణాంగణములతోఁ
జెలిమి సేయుచు మిన్నగలయఁ బ్రాకు
నందుల వృక్షులు నందన వన కల్ప
తరువులతోఁ గూడి పెరుఁగుచుండు
నందుల క్రొవ్విరు లన్నదమ్ముల మాడ్కిఁ
జుక్కల వాసన కెక్కఁజేయు
నందుల సెలయేటు లాకాశ గంగతో
నడునలు సలుపుచు నాడుచుండు

ఆ.వె. నందుల మెలఁగు కరులైరావతముఁదాముఁ
గయుపుగట్టిమేసి మదము గురియు
నందుఁ గలుగు మౌను లాసప్తమునులతో
నిత్య సఖ్య గోష్ఠి నిలుపు రచట." (2-73)

అక్కడి తీగలు ఆకాశం నిండా వ్యాపిస్తాయి. అక్కడి చెట్లు కల్పవృక్షాలతో కలిసి పెరుగుతూ ఉంటాయి. అక్కడి పుష్పాలు చుక్కలకు సువాసనలను సమకూరుస్తాయి. అక్కడి సెలయేళ్లు ఆకాశగంగతో నడునలు సలుపుతాయి. అక్కడి ఏనుగులు ఐరావతంతో కలిసి మేస్తూ, మదజలాన్ని

స్రవింప చేస్తాయి. ఆ కొండపై ఉండే మునులు సప్తఋషులలో నిత్యం నక్షత్ర గోష్ఠి సలుపుతాయి. ఇది చిత్రకూట పర్వతం యొక్క గొప్పదనం. కవి ఇలా అతిశయోక్తి భరిత వర్ణనలచే అలంకారిక చమత్కృతి భాసిస్తున్నది.

(2) "అంబుజ మిత్ర తేజ! భవదగ్రకర ప్రసూతంబులైన దా
నాంబువులందుఁ బుట్టి భువనాంతము నిండుచుఁ గీర్తి పుండరీ
కంబు ప్రతాప సూర్యరుచి వికాస మొనర్పఁగ నాయసంబు ఛ్ఛం
గంబుగ లోనఁ బూని యధికం బగు వాసన నొప్పు నెప్పుడున్" (2-50)

సూర్యుని వంటి తేజము గలిగిన ఓ విక్రమార్కుడా! నీ చేతినుంచి స్రవించిన దానాంబువులలో భువన మంతా నిండునంత విశాలమైన కీర్తి అనే పద్మం పుట్టి. నీ ప్రతాపమనెడి సూర్యుని వలన వికసించి, ఆకాశమనే తుమ్మెదను కలిగి అధిక సువాసనలు వచ్చుతూ వెదజల్లుతూ ఉంటుంది అని విక్రమార్కుని కీర్తిని వర్ణించాడు ఈ పద్యంలో. రూపకం, అతిశయోక్తి అనే అలంకారాలను ప్రయోగించి చమత్కరించాడు కవి.

(3) విజయపాలుని కథలో కథానుగుణాంల వర్ణన చేసి చమత్కారాన్ని సృష్టించాడు కవి. గుర్రం పారిపోయింది. పులి వెంటబడింది. భయంలో విజయపాలుడు చెట్టెక్కాడు. చెట్టుపైన ఎలుగుబంటు ఉన్నది. ముందు నుయ్యి వెనుక గొయ్యిగా అతని పని తయారైంది. ఇంతలో చీకటి పడింది.

క. "గగనమణి సాంశుమయు క్రియ,

నెగసినఁ దల సూపకుండె యింతయు నతఁడు
ప్రంగరి చటిక్ బ్రాలిన పె
ల్లగు ఖగముల కరణిఁ జుక్కలయొప్పె నెరిక్" (1-255)

పగలంతా సూర్యుడనే డేగ వెంటబడి తరిమి, రాత్రి విశ్రమించాక ఆకాశంలో దాక్కున్న పక్షుల్లాగా ఉన్న నక్షత్రాలు బయట పడ్డాయి. అని ఉత్ప్రేక్షించటం వల్ల ఇక్కడ అలంకారిక చమత్కారం ఉంది.

(4) "దేహము లంటుఁదీఁగెలకుఁ దేఁకువ సూప నవీన గుచ్ఛక
గ్రాహక లైన కాంతలకు ఘర్మజలం బుదయించుచుం బ్రియ
స్నేహ రసాంకురంబు చెలువు చేకొనఁగా మకరంద బిందు సం
దోహ సమావృతంబు లనఁ దోఁచెఁ దదీయ ముఖారవిందముల్"
(3-167)

"కాంతుఁడు వోలె సోలి యలకంబులఁ బయ్యెద లొత్తుచు న్ఘన
శ్రాంతులు దీర్చుచు న్నిగలఁ జల్లని వాసన నావనస్థలో
పాంత నిదాఘ వారికణ హారి విహారి యనంగ నింటుల
న్సంతస మందఁ జేయుచు వసంత సమీరుఁడు వీచె నయ్యెడన్"
(3-168)

చిగురు వంటి దేహాలలో పూలగుత్తులను కోసిన కాంతలకు పుష్పాపచయ శ్రమచేత స్వేదము కలిగింది. అది చూడటానికి - స్నేహ రసాంకురతి చెలువు వలన చేకూరిన మకరంద బిందు సందోహం లాగా భాసించిందని, వారిదేహాలు, ఆకు తీగెలుగా, ముఖారవిందాలు పూలగుత్తులుగా, స్వేదం

మకరంద బిందువులుగా రాలాయని కవి వర్ణించాడు.

వసంత సమీరుడైన మెల్లని గాలి కాంతుని వలె స్త్రీల వారి పయ్యెదలను తాకుతూ వీచి, వారికి విశ్రాంతిని కలిగిస్తూ, మిగుల చల్లని సువాసనలతో, నీటి తుంపరలను మోసుకొస్తూ ఆ అలసిన బాలికలకు వీచి శ్రమను పోగొట్టాడట. ఇక్కడ పవనుడు కాంతుని వలె 'అలకఁ బులుఁ బయ్యెద లొత్తుచు' వీచెనని అప్రస్తుతం స్ఫురింపచేస్తూ వర్ణించి ఆలంకారిక వర్ణనా చమత్కృతులను ఈ పద్యాలలో నింపాడు గోపరాజు.

(5) "వెలికిలఁబడి యూఁదెడు నెడ
జలసంవృత గాత్రి యైన సతి వదనములో
నలవడఁగఁ జన్ను లొప్పెను
జలజాతము పొంతనున్న జక్కవ లనఁగన్" (3-180)

"ఓలాల యనఁగ నెచ్చెలి
యాలోలయను ముట్టవచ్చు నతిగని పెలుచన్
లోలాక్షి మునిఁగి యీఁదెను
మేలకడను నయన రుచులు మెఱయించు క్రియన్" (3-181)

" కాయమును చేరి మెలఁగం
గాయము నిర్మలము నధిక గంభీరము నౌ
నాయమడుఁగు గలఁగె ననఁగాఁ
గాయక చిహ్నములు దానఁగలుఁగుట యరుదే." (3-182)

" పొలఁతుల తనువుల జొంపిన

మలయజమును విరులు నెరయ మరుఁగాఁ బెట్టినయు

జ్వాల మగు వెన్నెలఁ జుక్కలు

గలయంగాని నిండియున్న గగనము భంగిన్" (3-183)

వెల్లకిలా పడి ఈదుతున్న స్త్రీ ముఖం పద్మంలాగనూ, ఆమె చన్నులను జక్కవ పక్షులతోను పోల్చి ఆలంకారిక చమత్కారాన్ని పోషించాడు కవి. ఓలాల యని చెలి వెంట పడగానే నీటిమడుగున దూరి చేపలై ఈదుతూ కనబడకుండా దాగిందా స్త్రీ. అంతటి నిర్మలం గంభీరమైన సరస్సు ఈ కామినుల ఈత వలన కలత బారింది - ఇక కాముకులైన వారి మనస్సులు కలత పడటంలో వింత యేమున్నది. వెన్నెలలో చుక్కలవంటి ఈతకు దిగిన స్త్రీలతో నిండి ఆకాశంలా భాసించిందా సరస్సు. ఇదంతా ఆలంకారిక చమత్కారం.

(6) కం. "లోకమున విగతదృష్టి వి

వేకంబునఁ జక్రవాక విరహానలధూ

మాకారంబున జనములు

చీకాకు పడంగ దెసలఁ జీఁకటి గప్పెన్" (4-99)

చీకటి చక్రవాక విరహానల ధూమంగా ఉత్ప్రేక్షించాడు కవి. ఆ విరహానల ధూమానికి కళ్ళు కనిపించక జనులంతా చీకాకు పడినారట. ఇదంతా ఆలంకారిక చమత్కృతి.

(7) "గడియ కుడుక భంగి గ్రహరాజు జలధిలోఁ

వ్రాలఁ జుక్కలు దలఁబ్రాలు గాఁగఁ

రెంపు హోమీయ వహ్ని క్రియ నొప్పఁగా ద్విజ
రాజు పెండ్లియాడె రాత్రి సతిని" (4-239)

గడియ కాగానే సూర్యుడు జలధిలోకి వాలిపోయాడు. చంద్రుడు రాత్రి అనే సతిని సంధ్యారూపా కాంతి హోమాగ్నిగా ఒప్పుగా వివాహమాడాడు. చుక్కలు తలంబ్రాలుగా భాసించాయని వివాహ విధిని వివరించి చమత్కరించారు కవి.

(7) సీ. "అనిమిష రక్షణాయత్త జీవనముల
గురు బృహస్పతుల సన్నుతియఁ దాల్చి
యధిక నాగేంద్ర సమారూఢ మహిమల
హరి శచీ నాథుల ననుకరించి
రాశీ భవన్నకర ప్రాభవంబుల
సౌరి కుబేరుల సాటి నొప్పి
కమలా వృతా యతా కార వైభవముల
బ్రహ్మ విష్ణుల తోడి పోటి మించి

ఆ.వె. సంతత ప్ర వాళ కాంతి వసంతక
బాల సూర్యుల సరి తీలఁ గ్రాలి
భూమి సర్వ దేవతా మయుం డనఁ జెల్లి
యెలమి నేఁడు వెల్ల నేలువాని" (2-160)

సముద్రాన్ని వర్ణించే ఈ పద్యంలో అతిశయోక్త్యలంకారంతో కూడిన చమత్కారాన్ని వెలయించారు కవి.

౭. ఆలంకారిక ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం

(1) "అందుల నాకచో జలక మాడుచు నుండఁగఁ దాల్మి మేదినీ
నందన వక్త్రవేణీ నయన స్తన కాంతులు జాతిరూపులై
యిందువయించె నాఁగ నతికెక్కుచుఁ బెక్కు దినంబు లంబుజేం
దిందిర మీన చక్రములు దేలుచునుండు సరోవరంబులన్" (2-74)

పూర్వం ఒకసారి మేదినీనందన ఆ పర్వత జలాలలో జలకమాడింది. ఆమె ముఖము, కేశాలు, నయనాలు, స్తనాలు జాతి రూపులుగా మారి ఈ జలాలలో పద్మం, తుమ్మెదలు, చేపలు చక్రవాకాలుగా నిలిచిపోయాయి. ఇందులో ఆలంకారిక ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఉంది.

(2) "సంచలిత పింఛ సముంచిత
పంచాయుధ మరకతాత పత్రం బనని
శ్చంచల శాఖాంచిత మగు
చించా వృక్షంబుఁ జూడఁ జిత్రజరూపం." (3-153)

పింఛాలు విరియించినట్లు, మన్మథుని మరకతమయమైన పొదిగిన ఛత్రం వంటి, నిశ్చంచలమైన కొమ్మలలో ఉన్న చింత చెట్టు సౌందర్యాన్ని కేవలం ఈ ఒక్క పద్యంలో వదలక మరి రెండు పద్యాలలో చింతకు ఆపేరు ఎలా వచ్చిందో పరిశీలించి ఆ ఫలితాలను విదూషకుడిలా చెప్పాడు.

"చింత మణి లేక మనుజులు,
చింతించిన కాలమునఁ జీవులు చేకూర్చుమని
శ్రీంతములఁగా నాదరించెదు
చింతకు సరిగలదె లోకచింతామణికిన్" (3-155)

"ఈ చింత వంటి సరిగా
నోచెల యమృతంబుఁ జెప్పునాప్పునెదానిన్
యాచవి గాని తమ జిహ్వాల
నేచవులను లేక చెడరె యింద్రాది సురల్" (3-156)

"భ్రాంతి వడి కల్పవృక్ష,
ప్రాంతంబునఁ గూడుఁ గూర్చుఁ బట్టిక సురల
శ్రాంతంబు జేసితి మదిఁ,
జింతించుటఁ జేసిరఁట గెఁ జింత యనంగనే" (3-157)

"యును జిగురునఁ బువ్వునన్
మన గాయల దోరపండ్లమతి యాఁగఁ బం
డిన పండ్ల నెల్లకాలము
దనియఁగ జివ్వలాసంగ నొండు తరువులు గలవే." (3-158)

"ఉడుపతి తనలో నమృతము
గడలుకానియుఁ జెరుకు చవ్వలుగాక కృశుడై
విడిచిన కళలన్నియు నీ
గాడిసెల రూపమునఁ జింతగాయలఁ గాయున్" (3-159)

" వెస నిర్మించిన బ్రహ్మకు

రసికుఁడుం ప్రేంకించుచు ఫలము రంజిల్లఁగ ష
డ్రసములలో నిడి నమలెడు
దెసఁగని నోరూరు నాఁడి తేప్పనికైనన్" (3-160)

"గరిత లేని యిల్లు దారలేని తగవును
జింతపండు లేని వంటచవియుఁ
జనవు లేని కొలువు శశిలేని రాత్రియు
ముక్కులేని మొగము నాకరూపు" (3-161)

'మనుష్యుల మనస్సులలో ఏ చింతా లేకుండా ఉండటానికి చింతించిన దాక్షి రుచులు కలిగించటానికీ వారిని నిశ్చింతులుగా చేయటానికి బ్రహ్మ ఈ చెట్టును సృష్టించాడు కాబట్టి ఈ చెట్టు చింత చెట్టు అయింది.'

'కల్పవృక్షం కింద నిలబడితే కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. కల్పవృక్షం కింద నివసిస్తున్న దేవతలకు దాని మహిమచే భ్రాంతి కలిగి నిద్ర పట్టక దేవతలంతా నిద్రకోసం అవిశ్రాంతంగా మనస్సులో ఈ చెట్టును గురించే చింతించారు. అందుకే దీనికి చింత అని పేరు.'

'చింత వల్ల లాభాలు అన్నీ యిన్నీ కావు. చింత చిగురుతో పప్పు, కూర, పచ్చడి మొదలైన ఆధరువులు చేస్తారు. పువ్వు, ఓమన గాయలు, దోరపళ్లు, ఆరపండినవి ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి. లోకంలో చింతను మించిన చెట్టే లేదు.'

అన్నిటికన్నా ఆశ్చర్యకరమైన అంశం చంద్రుడు తనలోనే అమృతాన్ని కలిగి ఉండి మహిమలు తెలియక తనలో తానే కృశించా

డటం. కృశించటం వల్ల ఏర్పడిన చంద్ర కళలు గాడిసెలగా (చంద్ర వంకలుగా వంగి ఉన్న చింతకాయలు) చింతచెట్టు కొమ్మలకు చేరాయట. చంద్రుడు కృశించటం వృద్ధి పొందటానికి కారణం ఏ శాపాలో కాదు. కాంతరుచి కోసం అలా కృశించేటప్పుడు గోరువంకగా ఏర్పడిన చంద్ర వంకలన్నీ చింతకాయలుగా అవతారాలెత్తాయనటం చమత్కారం. ఈ పద్యాలలో అలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం ఉంది.

(3) సీ. "పూర్వ దిక్పతి యొద్దఁ బాలుపారు గొడుగుపై
ఘటితమౌ మాణిక్య కలశమనఁగ
విబుధ బాలురఁ గూడి వేడుకతోడ జ
యంతుఁ డాడెడి బట్టు బంతి యనఁగఁ
బ్రాచీ వధూటికా ఫాలంభాగంబునఁ
బెట్టిన కెంపుల బొట్టనంగ
వెలివెలో నాడెడి దివస ఫణీంద్రుని
తలమీఁద నున్న రత్నంబనంగ
రక్తకాంతి మెఱయ రచిత రక్తాశోక
కింశుకాగ్ర గుచ్ఛ సంశయంబు
పొడుపుఁ గొండ మీఁదఁ బొడుతెరావెఁ ద్రైలోక్య
మందు నంబు భాను మండలంబు" (5-85)

ఇంద్రుని గొడుగుపైన తాపడం చేసిన మాణిక్య కలశంలాగ, దేవ బాలకులతో జయంతుడు ఆడే పట్టు బంతిలాగ, తూర్పుకాంత ఫాల

భాగాన పెట్టిన కెంపుల బొట్టులాగ, దినఫణీంద్రుని తలమీది రత్నంలాగ, రక్త కాంతితో, రక్తాశోక, కింశుక గుచ్ఛంలాగ తూర్పు కొండపై సూర్యుడు భాసించినట్లు కవి ఉత్ప్రేక్షించాడు. ఇది అలంకారిక చమత్కారానికి ఒక ఉదాహృతి. దీనిలో అలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం ఉంది.

(4) "ఆది మూర్తి క్రియ సహస్ర శాఖలను స
హస్ర పాదములను నవని గగన
భాగ పూర్ణమగుచు భవ్యమై ద్విజకుల
సేవ్యమైన తరువుఁ జేరె విభుఁడు." (5-60)

సీ. ఏమ్రాని మూలంబు లిలకు నాధారమై
శేషు పడగలతోఁ జెలిమి సేయు
నే వనస్థలి కొమ్మ లెక్కి యాడంగ ది
గంత బాలికలకు నందికోలు
ఏవృక్షమునఁ గల యిర్లహారిన మంధ
తమసంబునకు నూఁడఁ బిల్లియిల్లు
ఏ పాదపము క్రింద నెడనెడఁ గాలూఁద
రవి హయంబులకు విశ్రామ భూమి
యే మహీజము నిలు వెల్లపక్షుల కునికి
పట్టునాఁగ నెగడి ఫల భరముల
నొప్పారంగ మరకతాంచితైక స్తంభ

హర్మ్య సామ్యమందు నల్పి వటము."  (5-61)

విక్రమార్కుడు బహుదూరం ప్రయాణించి ఒక మర్రిచెట్టు క్రిందికి చేరాడు. సహస్ర బాహువులు, సహస్ర శీర్షాలు ఉన్న ఆది దేవుని లాగ భాసిస్తూ సహస్ర శాఖలతో, సహస్రమైన వేళ్ళతో భూమ్యా కాశాలకు విస్తరించి ద్విజ (పక్షి) కులముచే సేవింపబడుతున్నది. దాని వేళ్ళు భూమికి ఆధారంగా భాసిస్తూ ఆది శేషుని పడగలతో స్నేహం చేస్తున్నాయి. దాని కొమ్మలపై దిక్కులనే బాలికలు ఎక్కి ఆడుతున్నారు. దట్టమైన ఆ చెట్టు క్రింద ఉన్న చీకట్లు అంధ తమస్సు నిలువదగిన పుట్టిల్లు లాగ ఉన్నది. ఆ చెట్టు చివరలు ఆకాశాన్నంటి సూర్యుని రథాశ్వాలకు విశ్రాంతి ప్రదేశంగా ఉంది. దాని నిలువెల్ల పక్షుల ఆవాస మున్నాయి. ఎర్రని ఫలాలు పచ్చని దళాలతో మిళితమైన ఆ చెట్టు అబ్బురంగా మరకత కాంచితమైన స్తంభాలతో కట్టిన హర్మ్యం లాగ భాసిస్తున్నది. ఇదంతా గోపరాజు వర్ణనా చమత్కార వైభవం.

(5) "వివిధమైన మలకలైన దైవగతిని
సొమ్ము వాసిన మరి చేరు సొమ్ము నాఁగఁ
త్రిభువనము వెల్లఁ గలయఁగఁ దిరిగి గగన
రత్నమప్పుడు రత్నాకరమునఁ గలసె."  (4-96)

ఇది సూర్యాస్తమయ వర్ణన. ఎక్కడి నుండి వచ్చిన సొమ్ము అక్కడికే చేరు తున్నన్న లోకోక్తిని పురస్కరించుకొని గగన రత్నం (సూర్యుడు) లోకాలన్నీ తిరిగి తిరిగి మళ్ళీ రత్నాకరం (పశ్చిమ సముద్రం) లోనికే చేరాడు. ఇందులోని

ఆలంకారిక ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఉంది.

(6) సీ. "అపరాంబుధిఁ గ్రీడించు నంబరశ్రీ యొక్క
నిక్షిప్తమౌ కుంకుమ ముద్ద యనఁగ
నచట సంధ్యావధూ కర్ణంబు లెత్తుడి
క్షరి చేతి మణిమయ కలశ మనఁగ
వరుణుని ముంగిటఁ బరిచారకులు నిల్పఁ
బట్టిన రత్న దర్పణ మనంగ
నస్తాచలం బను హస్తి మస్తకమునఁ
దీరమైన రక్త చామర మనంగ
తే.గీ. నిఖిల దిక్పాలయాంత మాణిక్య మనఁగ
నిట్ట ప్రాఁకిన పవడంపుఁ జుట్టు యనఁగ
గట్టుతుద నున్న జేగురుగ గనంగ
నరుణ మండల మొప్పె దినాంత మందు." (4-94)

సాయం సంధ్యవేళ సూర్యబింబ వర్ణనయిది. ఇది ఉత్ప్రేక్షాలంకార సహిత ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం.

(7) సీ. "ఉదయాచలము చరిసున్న బంధూకంబు
కొమ్మను బాడయిన కుసుమ మనఁగఁ
దత్ప్రదేశంబునఁ జలకాని పొడతెంచు
నలినీలతా పక్వ ఫల మనంగ

విరహి మృగంబుల వేఁటాడు మదనుండు
తివిరి పెట్టించిన దివియ యనగ
నమరంగ నింద్రాణి యాఖండలుని నీరా
జించెడు పసిఁడి పళ్లెర మనంగ
తే. వాఁడు వాఁడన తన కెంపు వీడుచుండఁ
దిమిర పటలంబు కొంత మేఁరకుఁ జలింపఁ
దెలివి పడు లేఁత వెన్నెల మొలక లెత్తె
నిండుకాని యుండె నమృతాంశు మండలంబు" (4-107)

ఉదయాద్రి పై వెలసిన మంకెన చెట్టుకు పూసిన మంకెన పూవు వలె ఎర్రగా నీలి చెట్టుకు కాసి పండిన ఎర్రని నీలిచెట్టు పండులాగ (చీకటి నీలిచెట్టు, చంద్రుడు ఫలం) విరహులనే మృగాలను వేటాడటానికి మదనుడు పెట్టించిన దివిటీ వలె, ఇంద్రాణి ఇంద్రునికి నీరాజనం పట్టటానికి ఉంచిన పసిడి పళ్ళెంలాగ ఎర్రని చంద్రబింబం భాసించి, మెల్లమెల్లగా అది తన కెంపును వదులుతూ చీకటిని తరుముతూ కొంత పైకెగసి లేత వెన్నెల మొలకలెత్తి నిండుగా అమృతాంశుడు పరిపూర్ణమైన వెన్నెలలు పంచాడట. ఈ పద్యంలో ఉదయించే చంద్రుడు, క్రమంగా తెలుపెక్కి వెన్నెలలు కురియించటం వర్ణితాలు. చంద్రబింబాన్ని మంకెన పూవుగా నీలి చెట్టుకు కాసిన పండుగా మన్మథ దివిటీగా, పసిడి పళ్ళెంగా ఉత్ప్రేక్షించటి ఆలంకారిక చమత్కారాన్ని వెలయించాడు గోపరాజు.

(8) తే. "మిత్రుఁ డేగిన యెడరున మేరదప్పి
వాలి చీకాన్న యిరుల మన్నీలు పఱువ
యనయము గలిఁ గ్రొత్త వెన్నెల దీవలఁ బట్టి
రాజు చనుదెంచె గగన దుర్గమున కంత" (4-111)

గగనమనే దుర్గాన్ని సంరక్షించటానికి ఇరుల మన్నీలను నియమించ టానికి రాజు (చంద్రుడు) వచ్చాడనే అప్రస్తుతాంశంలో గగనాన్ని వ్యాపించిన చీకట్లను తొలగించటానికి చంద్రుడు వచ్చాడనే ప్రస్తుతా ర్థాన్ని స్ఫురింప చేయటం జరిగింది పద్యంలో. కనుక అప్రస్తుత ప్రశంసా లంకారం. ఇది ధ్వనిలోని చమత్కారానికి మూలం. కనుక ఈ పద్యంలో ఆలంకారిక ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఏర్పడింది.

(9) "తాలితాలి వేళ వెన్నెల నార మ్రింగుచుఁ
దనియఁ బిల్లల నోళ్లఁ బానిపి బానిపి
ముదురు వెన్నెలఁ బట్టి చదియంగ నమలుచు
మెచ్చుచుఁ బిల్లలకిచ్చి యిచ్చి
పండు వెన్నెల పొందుఁ బలుమాఱు నాకుచు
గమిగూడి యందంద కయిచి కయిచి
వెలినార సాఁగెడు వెన్నెల కాఁడలఁ
ద్రాకి మెక్కుచుఁ ద్రెంచి బాకిబాకి
తే. చూక్కి అత్రపవానహాయములోన సోలిసోలి
యద్ద మీఁదుచు గఱ్ఱపై నాఁగి యాఁగి

యెనసి బలఁగములఁ గూడ మెసఁగి మెసఁగి

కౌతికలు మూరిఁబుచ్చెఁ జకోర చయము" (4-114)

వెన్నెల లేతలేత తెలవెన్నెల - ముదురు వెన్నెల - పండు వెన్నెల - వెలినారసొంగెయు మరీ పక్వమైన వెన్నెలగా క్రమపరిణామాన్ని వర్ణించడంలో చమత్కారం భాసిస్తుంది. ఇది అలంకారిక ఉక్తి వైచిత్రి. తో కూడిన చమత్కారం.

(10) "లోకమున నిగల దృష్టిని

వేకంబునఁ జక్రవాక విరహానల ధూ

మాకారంబున జనములు

చీకాకు పడంగ దెసలఁ జీఁకటి గప్పెన్." (4-99)

చీకటి చక్రవాక విరహానల ధూమంగా ఉత్ప్రేక్షించాడు కవి. ఆ విరహానల ధూమానికి కళ్ళు కనిపించక జనులంతా చీకాకు పడినారట. ఇదంతా అలంకారికోక్తి చమత్కారాతి

(11) క. "గడియ కురుక ఖండి గృహంబు జలధిలో

వ్రాలఁ జుక్కలు దల బ్రాలుగాఁగఁ

గెంపు హోమ వహ్ని క్రియ సాధ్య గాఁజెలె

రాజు పెండ్లియాడె రాత్రిసతిని" (4-239)

గడియ కాగానే సూర్యుడు జలధిలోకి వాలిపోయాడు. చంద్రుడు రాత్రి అనే సతిని సంధ్యారుణ కాంతి హోమాగ్నిగా ఒప్పగా, వివాహమాడాడు. చుక్కలు వారికి తలంబ్రాలుగా భాసించాయని విషయాంతరాన్ని ఆవిరించి చమత్కరించాడు కవి.

3. ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారము

(1) "వనితలకు నురము నోరును
తను వర్ధము నిచ్చి రచ్యుత బ్రహ్మ శివుల్
ఘనుఁడా మువ్వుర మీఱుచు
జనపతి తన సతికి నిచ్చె సర్వాంగములున్" (1-206)

విష్ణువు, బ్రహ్మ, శివుడు తమ సతులకు వక్షస్థలం, నోరు, శరీరంలోని సగభాగం మాత్రమే ఇస్తే ఈ రాజు భార్యకు తన సర్వాంగాలను ఇచ్చాడని రాజు యొక్క కోమలతను చమత్కరించాడు కవి.

(2) విక్రమార్కుడు వేటకు వెళ్ళిన సందర్భంలో అక్కడి వివిధ రకాల చెట్లను చూస్తూ సార్థక నామాలుగా వాటిని వర్ణిస్తూ విదూషకుడు తన వాక్చాతుర్యంతో హాస్యాన్ని కలిగించాడు.

క. "నీ కైనయగు నాశ్రితర
క్షా కుశలత్వమునఁ దన్నుఁ గలసిన ప్రజకే
శ్లోక పిక మధుకరముల న
శోకంబులఁ జేయునిది యశోకంబు సుమీ" (3-149)

విక్రమార్కుని ఆశ్రిత లక్షణాన్ని చేపట్టి తన శాఖలపైకి చేరిన పక్షులకు శోకం లేకుండా చేసి ఇది అశోకమైంది. ఇది వృక్షశాస్త్ర సంబంధి చమత్కారమని చెప్పారు పొన్నెకంటి హనుమంత రావుగారు (హనుమంతరావు 1982:52).

(3) తన కూతురుకు వివాహం చేయదలచిన తండ్రి ఇద్దరు అల్లుళ్ళలో యెవరు జాణో తెలుసుకోవాలనుకున్నాడు.

" వనితా భోగము లంచము
ధనము సుభాషితము విరులుఁ దాంబూల ములుఁ బం
డిన పండ్లును సిద్ధాన్నం
బును దడయక కొన్నవాడె భువి జాణ యగున్" (4-59)

స్త్రీ భోగాన్ని, లంచాన్ని, డబ్బును, సుభాషితాన్ని, పూలను, తాంబూలాన్ని, పండ్లను, సిద్ధాన్నాన్ని ఆలస్యం చేయకుండా అనుభవించిన వాడు జాణ. మొగమాటం పడేవాడికి ఇవేవీ దక్కవు. ఇందులో ఉక్తివైచిత్రితో కూడిన చమత్కారం ఉంది.

(4) సీ." యమునా జలానీలమౌ చిమ్మ చీకటి
వెల్లువ జగమెల్ల నల్లనైన
దిగినఁ దప్పెద మని యగజ తోడను కూడి
తన వెండి కొండపైఁ దలఁకు చుండ
నీశాన మతి గానరా దని హరి అల్గి
దోయి గానమ్ము తాల్చిఁ బాయకుండ
దీనఁ జూసినఁ గావలె నని వాణితో
ద్రుహిణుఁడు బ్రహ్మ తెలిదమ్మి విడలకుండఁ
తే. తెలుపు నలుపును నదియెడ తెలివి దలఁగి
పల్లమును మిట్ట నెఱుఁగక యెల్ల జనులఁ

బుల్బు చేఁకులగలి నంటి పాక దరిఁ
యుండి యుదకంబు లోనియుదిఁగున్న వగరి." (4-102)

సీ. "ఈ వారుణీ రసం బీశుండు తన కడి
సమకూర కునికి విషంబు త్రావె
మధువైరి యగుట నీ మధువున కెడరయ్యె
హరి మాధవాఖ్యను శరణు సొచ్చె
నీ సురలేక గంగా సార మున్న యా
అలదేరెఁ జంద్రుండు బలుపు దరిఁ
యీ మదిరాస్వాద మెడలి విఘ్నేశుండు
పొగులఁగా లోలోనఁ బొట్ట యుబ్బె
ఆ.వె. నిట్టి మధువు గని పట్టి త్రావఁగలేక
శక్తి సేవ సేసె షణ్ముఖుండు
అనుచుఁ బాటురయిన యతిథి మైరేయంబుఁ
బొగడు చుండె నాకపాలుర వలె." (4-260)

క. "పరిమళమునఁ గొన్నయంతనె
పరవశమై మేను హర్షభరితం బగునే
సుర గలుగ నమృతమునకున్
సురలంబుధి త్రచ్చి రిట్టి చాద్యము గలదే." (4-261)

పై పద్యాలలో ఉక్తివైచిత్రితో కూడిన చమత్కారం ఉన్నది.

4. శబ్ద చమత్కారంతో కూడిన ఉక్తి వైచిత్రి:

(1) "వికలంబుగ నీయాసన
సకలంబును బుధ్యులందు సంపూర్ణముగా
యకుళంబు లందు నేలం
బకులం బిడి చేసె జూడు పార్థివ ముఖ్యా" (3-150)

"భిన్నాగము బలశంబర
భిన్నాగ మనంగ మిగుల చెంపొందిశయా
పున్నాగ మహర్థ రింఖము
పున్నాగ మనొజ్ఞ కీర్తి పూనాగనగా" (3-151)

"కంబూవయ హంసల నిల
యం బూర్ణిత మూలబంధ మంభోరుహగా
జంబూ వృక్షముల జూచితి
జంబూద్వీపంబు నెల నిజంబు హోంయన్" (3-152)

ఆయా వృక్షాలను వర్ణించే ఈ పద్యాలలో శబ్దచమత్కారంతో కూడిన ఉక్తి వైచిత్రి ఉంది.

(2) సీ. "లాతిలాలి సన్నపు జుంపురు లాలుకగా
వెసుడిమి లిమి యని మసురు వట్టె
బిసబిసయని గాలి బెట్టుగా బెడు పెడు
గటికలంతలు చినుకు లతిలెల
బిడుగు పెఠిల్లన బడియొనీయననగను
గడిచి యురుములు బెడుబెడు యనంగ
గ్రాకారు మెఱుగు లవుక్రొని మెఱయుగా

బూసియుఁ జేరుకు చూపఱుఁ బెనంగ

తే.గీ. నింగి కదుపులు వడిఁ గ్రుమ్మరించినట్లు
పాయలు వ్రేలాడఁ గట్టిన భంగి దోఁప
వాన బోరునఁ గురియంగ వఱదనుండి
మిట్టఁ బల్లాలు నొక్కటై మెరసె దివి." (3-97)

మొదట సన్నని తుప్పరలుగా పడిన వాన, దట్టంగా మబ్బు ముసురేసి గాలి వీచి కణికలంత చినుకులు రాలాయి, పిడుగులు పెళ్ళుమన్నాయి. మెరుపులు మెరిసి మాయం కావటం వల్ల అంతా చీకటిగా భాసిస్తున్నది. ఒక్కసారిగా కదుపులు కుమ్మరించినట్లు, పాయలు వేలాడగట్టినట్లు బోరున వానకురిసి నీరు వరదలై మిట్టపల్లాలను ఏకం చేసింది. ఈ పద్యాన్ని తాటితాటి, తిమితిమి బిసబిస పెటపెట - బెడబెడ - అనుకరణ మొదలైన ధ్వన్యనుకరణ శబ్దాల ఆవృత్తితో రచించాడు కవి. ఈ పద్యంలో శబ్దచమత్కారంతో కూడిన ఉక్తి వైచిత్రి ఉన్నది.

5. పదప్రయోగ చమత్కారం

(1) "కలువలవిందు జక్కవల కందువ వెన్నెల తీవ దుంప మ
చ్చుల మొదకోల మంగళుని చూపరి చూపుల యిష్టు జాయరా
తల వెలుగొంగ రాత్రికులత్రిమయు చల్లనిరాజు పంకజం
బుల ముకుగా గాయని యమృతుని మలిష్ఠు మఱిటి వెలింగె నయ్యెడన్.
(4-115)

ఈపద్యంలో గాయరాజు చంద్రు వీటి గల శశి, ఉడురాజు, మొదలైన సాధారణ

మైన విశేషణాలను కాక మరెన్నో పర్యాయ పదాలను ఒక్క చంద్రునికే వాడి పద్యమంతా నడిపించటం పాండితీ ప్రకర్షకు నిదర్శనం, చమత్కార వైదగ్ధ్యం.

6. పద ప్రయోగ ఔచిత్యంతో కూడిన చమత్కారం:

(1) "సంచిత పింఛ సముంచిత
కుంచాయుధ మరకతాంత పత్రంబున ని
క్కుంచల శాఖాంచితమగు
చించా వృక్షంబుఁ జూడు చిత్రవిరూపా!" (3-153)

విరూపాక్షుడు రాజుకు తోటలోని వివిధ వృక్షాలను గురించి వర్ణించి చెప్తూ చింతచెట్టును గురించి చెప్పిన పద్యమిది.

చింతచెట్టు మరకత మణులు పొదిగిన మన్మథుని ఆతపత్రంగా ఉందని చెప్తూ రాజును చిత్రవిరూపా అని సంబోధించటంలో పదప్రయోగమైన ఔచిత్యం ఉంది. ఈ ఔచిత్యవంతమైన పదప్రయోగం పఠితను ఆహా అనిపిస్తుంది. కనుక ఇది పదప్రయోగ ఔచిత్యంతో కూడిన చమత్కారం.

7 శయ్యాపరమైన చమత్కారం:

(1) "పద్మాకృతి రేఖలు కర
పద్మంబుల నొప్పు మఱియుఁ బద్మను వెనయై
పద్మావతి యను కన్యక
పద్మానన గలదు బాల పద్మిని యనగన్" (4-41)

ఇది శయ్యాగుణమైన చమత్కారం.

(2) "మున్నీటి పాపయు మున్నీటి తేపయు
నిల్లాలు నిల్లునై యెసగువాని
పాముల పగవాడు పాముల వగవాడు
తేరును బాన్పునై తేరువాని
గలువల చుట్టంబు గలువల వెట్టంబు
తన రెండు కన్నులై తనరువాని
పూవింటివాడును బూవింటివాడును
గారాపు బట్టలై గలుగువాని
జోడుతో కంటి జోగికి జోడుగా
నున్నవాని చెలువు మున్నవాని
అతి ముద్దియైన నల్లని వేల్పును
గంటు చెడని ముక్తిపంటగాదె" (2-138)

ఇది విష్ణువును వర్ణించే పద్యం. మున్నీటి పాప (లక్ష్మీదేవి) - మున్నీటి తేప (తేలే తెప్ప ఆదిశేషుడు) ఇల్లాలు. ఇల్లుగా ఉన్నవాడు; పాముల పగవాడు (గరుడుడు)- పాముల వగవాడు (పాములపై ప్రేమగలవాడు వాసుకి) తేరు - పాన్పుగా గలవాడు; కలువల చుట్టము (చంద్రుడు) - కలువల వెట్టము (కలువలవైరి సూర్యుడు) రెండు కన్నులుగా భాసించేవాడు; పూవింటివాడు (పూవు+ఇంటి = పూవు ఇల్లుగా గలవాడు బ్రహ్మ)- పూవింటివాడు (పూవు విల్లుగా గలవాడు మన్మథుడు) పుత్రులుగా గలవాడు; జోడుతో కంటి జోగి విషమదృష్టిగల ఈశ్వరుడు జోడుగా ఉన్నవాడు (శివ

కేశవులకు జోడు), పెక్కు రూపాలు గలవానిని, ఉగ్రదంష్ట్రుడైన నల్లని దేవుడైన విష్ణుని. వద్దకు వెళ్లాలనుకున్నారు ఆ రాజులందరూ.

ఈ పద్యంలో ముక్కంటి పొందు x ముక్కంటి తీపు; పాముల పగవాడు x పాముల పగవాడు; కలువల చుట్టము x కలువల వెట్టము మొదలైన వ్యతిరేకార్థక పదాలను ప్రయోగించటంలో చమత్కారమున్నది. పూవింటి వాడు (పూవు ఇల్లుగా కలవాడు, పూవు విల్లుగా కలవాడు) అని సభంగ శ్లేషను ప్రయోగించి శ్లేష చమత్కారానికి రూపుదిద్దాడు కవి. ఈ పద్యంలో పదాలపొందు చేత శయ్యా చమత్కారం ఏర్పడింది.

(3) సీ. "బలమున విజయునఁ బ్రాణ రక్షణమున
భీము భీమాగ్రజు భీమగురునిఁ
జెలువున సంకల్ప సిద్ధిఁ దేజంబునఁ
బద్మారిఁ బద్మజుఁ బద్మమిత్రు
శివభక్తిఁ గీర్తి విశిష్ట దానంబున
బాణు బాణారాతి బాణజనకు
నైశ్వర్యమున రతి నఖిలోన్నత స్ఫూర్తిఁ
గాయ సంహరుఁ గాముఁ గాయసంభుని
నష్ట భోగముల రణాటోపమున బుద్ధి
నింద్రు నింద్రతనయు నింద్రమంత్రిఁ
శ్రేణి సేయు ననుచు జనాలు పొగడంగ
నవని యేలె విక్రమార్క భూమిభుజుడు." (2-109)

ఈ పద్యంలో ప్రతి పాదంలోను చివర చక్కని పదాల పొందు కూర్చబడింది. దీన్ని ఆలంకారికులు శయ్య అని పేర్కొన్నారు.

"కదిసి పదంబులు ముందటి
పదములతోఁ బరమ మైత్రిఁ బలికి పరపదా
స్పద మన కుండిన గతులా
దది శయ్య ; ... ..." (కావ్యాలంకార సంగ్రహము, పు: 178)

8. శబ్ద చమత్కారం

కేవల శబ్ద చమత్కారానికి ఈ క్రింది పద్యాలు ఉదాహరణాలు.

(1) "కలకలఁ బలికెడు పక్షుల
కలకలములు సకలదిశలఁ గలయఁగఁ బాలయం
దళిదళి కులముగ దిశదిశల
దళదళములు విరియఁ బ్రొద్దు తళతళఁ బొడిచెన్" (1-287)

పక్షుల కిలకిలలతో పద్మపత్రాలు విరిసి పొద్దు తళుకున మెరిసింది. ఈ పద్యంలో లకారం, ళకారం పెక్కుసార్లు ఆవృత్తి చేయబడి లయానుప్రాసంతో కూడిన శబ్దచమత్కారంగా భాసించింది.

(2) క. "ముదముదన నందుల కప్పలు
వెద వెటరె వెట్టికొరు వెట్టిరె యెదురే
కదకద దక్కుము పొదపొద
యదె వరవర వాఁగు రూఁగు రసుదుం జెలఁగున్" (4-123)

చెరువులో నిండా నీరున్నది. కప్పలు కూడు గుంపులుగా చేరాయి. పక్షులు

నాటినవల్లో చిటచిటమని చూలెడు కప్పలు చేరాయి. పెట్టికారు పెట్టి నల్లు (పెట్టుబాతికి / కూతిలేని బాతికి) అన్నీ పొదలలోనే చేరి గుంపులుగా వరవర యాగురు ఊగురు అంటూ అరుస్తున్నాయి. ఈవిలా వరవర యాగురూగురు అన్న ధ్వన్యనుకరణ శబ్దాల ప్రయోగంలో శబ్దచమత్కారం ఏర్పడ్డది పద్యంలో

(3) "అంగీకృత శృంగారకు

రంగ నయనాంత రంగ రంజకంగ

ద్భంగి రవ హృద్యరయంగయ

భంగి సంగీతముఁ ఉగుదుఁ బవనుఁడు వీచెన్" (3-189)

నాటిని సర్వనామ తూలమైన 'ఇలి' గా భాసించేట్లు పుణ్యాను నాబెండ్లు పాడుతూ రచన చేయడంలో శబ్దచమత్కారం భాసిస్తున్నది ఈపద్యంలో.

"కాకులలోఁ గోకిలములు

కాకులఁ బడలేక కులయు గలయఁగఁ బవనం

దాకుల పొదూన దిరుగఁగ

నాకుల పంటయ్యె విరహులగు లోకులకున్" (7-9)

కోకిల తన గుడ్లను కాకి గూడ్లోనే పెడుతుంది. కాకి భేదం తెలియక పెంచుతుంది. గుడ్డు నుంచి బైటపడిన తరువాత అది కావ్ మనక కుహూ అని అన్నప్పుడు కాకులు పొడిచి పారేస్తే. శిశిర ఋతువు కావటం వల్ల చెట్ల ఆకులన్నీ గాలికి రాలిపడినై. చలికి తట్టుకోలేక గుహలలోనుండి కోకిల పిల్లలు కుయ్యూమన్నాయి. కాకులు తరిమాయి. కాకులు తరమడం వల్ల కోకిలలకు ఆకుల పంటైనది. కోకిలల కుహూకుహూ రావాల వల్ల

విరహులకు బకుల ఎంట్రైనది. ఇది కవి ప్రయోగ చమత్కారం. ఇది శబ్ద చమత్కారంతో కూడిన శబ్దవైచిత్రి.

9 కథన చమత్కారం

(1) 'సరసేయిరా' కథలో రాకుమారునికి మళ్లీ - మాటలు తెప్పించటానికి శారదా నందనుడు చేసిన ప్రయోగం అద్భుతం. కథన చమత్కారము కల్పించెది.

“ “స” జ్జన భావము గలుగ సు
హృజ్జనముల మోసపుచ్చు టిది నేరుపె నీ
యజ్ఞాడు యేఁదఁ దూరిన
యజ్ఞం బుప్పఁ జూపఁ జూచుట ది పౌరుషమే ” (1-299)

“ “సే” తువుఁ గని జలనిధిసం
జాంత ధనుష్కోటిఁ బడిన సత్య్వజ హాలికిం
బాలకయు వాయు పుత్ర వి
ఘూలికిఁ బాలకవె కాని కలిగలుగ దనా ” (1-301)

“ “యే” త్రజ్ఞాహోక్కులఘ్నుప
విత్ర సురుడ్రాహి చౌర్య విద్యాపరులుక్
మిత్రకునిష్ఠిలి యెరగఁ
బిత్రులు గలిగియును నరకమునఁ బడుదురనా ” (1-303)

“ “రా” జ! భవదీయుఁడైన ల
సూజునకు వృషభము నాఁడి సూలాగను విద్యా

ద్రాజికి ధనదానము నీ

రాజ్యజయమునం జేయు నిహపరంబులు గలుగున్" (1-305)

ఈ పద్యాలు ఒకొక్కటి ఒకొక్క అక్షరంతో ప్రారంభించి. కథ చెప్పటం దానిలో ఒకుమారుడు ఆ అక్షరాన్ని వదలి మిగిలిన అక్షరాలు సీయిరా, మీరా, రా ఇలా పలకడం, చివరకు అన్నీ ఆపి మాయాలు మనిషి కావడం ఈ కథలోని అద్భుతాంశం. ఇది కథన చమత్కారం.

(2) సీ. అంగుష్ఠ మడుగు గుల్ఫాంతరంబుల జీలు దొడ
జఘనంబు నాభి వక్షంబుల గుచయు
భుజమూలముల గళంబున జెక్కు మోవియు
నయనమ్ములు నురు మంతలయన నగ్గ
గలుగు తిథుల చంద్రకళల బెంపున జెక్కు
నారోహణా వరోహణము లెఱిగి
బీజ మంత్రాక్షర వ్యాప్తి ధృగ్బాణయుక్
యాదయాది మర్మంబు లెఱుగ జేయు
తే. నూఖయుఖాంకన ఖర చుంబన భూషణ
గ్రహణ లా ఘనముల గదల జూడిచి
చిత్రనయము దెలిసి యుత్తానశాయిల
ముఖ్య సురతంత్రముల గలంచె. (2-128)

ఈ పద్యంలో శృంగార రసాభాసం ఉంది. కథనపరంగా హస్యం ఉంది. కామశాస్త్రాంశాలు కూడా ప్రస్తావించబడ్డాయి. నాయకుడు అవి తీరని ఉడు ఒకడు మేడ మీద నున్న ఒక యువతిని చూసి మోహించి విష్ణుమూర్తిలాగ

వేషం కట్టి. ఆమెను ఆమె తండ్రిని మోసగించి ఆమెను వివాహ మాడి శృంగార మూర్తియై కామకేళిలో తేలియాడుడుం ఇక్కడ వర్ణించ బడింది. ఏడు అంగాలు చెప్పి కథనంలో చమత్కారం సాధించటం వల్ల ఇది కథన చమత్కారం అవుతుంది.

10. శాస్త్ర చమత్కారము:

గోపరాజు తన సింహాసన ద్వాత్రింశికలో రచించిన శాస్త్ర చమత్కారాలకు ఈ క్రింది వచనం చక్కని ఉదాహరణం.

వ. "చూడ్కి యనుష్టుప్ఛందంబును బోలె హంసరుతయుతంబై త్రిష్టుప్ఛందంబు బోలె భ్రమర విలసితంబై జగతీ ఛందంబును బోలె కుసుమ విచిత్రాంబరమై ... ... — ... ..." (5-54)

విక్రమార్కుడు 6 నెలలు రాజ్యం చేసి విసుగు చెంది 6 నెలలు దేశాంతరం వెళ్ళి కాలం పుచ్చటం అలవాటు. ఆ అలవాటుచే పరాక్రమవంతుడు కాబట్టి ఒంటరిగా బయల్దేరి ఒక అడవిని చేరాడు. ఆ వనం ఎంతో సుందరంగా ఉంది. అనుష్టుప్పు ఛందం వలె హంసలతో కూడి ఉంది. త్రిష్టుప్పు ఛందం వలె భ్రమరములతో అలరారుచున్నది. జగతీ ఛందం వలె కుసుమ విచిత్రాంబరం లాగా శోభిస్తున్నది. అతి జగతీ ఛందం వలె మత్త మయూర ములతో సేవితమైనది, శక్వరీ ఛందం వలె సింహోద్ధతాక్రాంత యమై విలసిల్లుతున్నది. అతిశక్వరీ ఛందం వలె సుకేసర భాసురమై సుందరంగా భాసిస్తున్నది. అష్టి ఛందం వలె హరిణీ సంకీర్ణమై అలరారు తున్నది. ధృతి ఛందం వలె మత్త కోకిలా కలితమై ప్రకాశిల్లుతున్నది.

అతి ధృతి ఛందం వలె శార్దూల విక్రీడిత లక్షితంబై ఉన్నది. కృతి ఛందం వలె ఉత్పల మాలా యుక్తమై ఉన్నది. ప్రకృతి ఛందం వలె చంపక మాలా సహితమై ఉన్నది. సంకృతి ఛందం వలె సరసిజ చిహ్నితమైన క్రౌంచ పదాంకితంబై ఉన్నది. ఉత్కృతి ఛందం వలె భుజంగ విజృంభిత సంగతమై ఉన్నది. ఇది శాస్త్ర విషయ పరమైన చమత్కారం. ఆ సుందర మైన వనంలో హంసలు, తుమ్మెదలు, కుసు-మాలు, మయూరాలు, ఏనుగులు, సింహాలు, హరిణాలు, మత్తకోకిలలు, శార్దూలాలు సంచరిస్తున్నాయి. ఉత్పలమాలలు, చంపకమాలలు, క్రౌంచ పక్షులతో సరస్సులు కలకల లాడుతున్నాయి. గోపరాజు ప్రతిభా పాండిత్యం ఇక్కడే కనబడుతున్నది. ఈ విధమైన వనాన్ని 13 రకాల ఛందస్సులతో పోలుస్తూ ఆయా వృత్తాలను వన్యవస్తువులుగా తీర్చిదిద్దాడు. ఇదంతా గోపరాజు వర్ణనా చమత్కృతి రచనకు ఒక మచ్చుతునక. ఛందస్సులు-వాటిలోని ఆయా వృత్తాలను చెప్పడం వలన సమకాలీన శాస్త్రాంత విచారా చేత యార్తమూడు ఉన్నది. ఈ వచనంలో పేర్కొనబడ్డ ఛందస్సులు, వృత్తాలు ఇవి:

| ఛందం | | వృత్తం |
|---|---|---|
| అనుష్టుప్పు | : | హంసరుతము |
| త్రిష్టుప్పు | : | భ్రమర విలసితం |
| జగతీ | : | (కుసుమ విచిత్రాంబరం) వృష్టి |
| అతి జగతీ | : | మత్తమయూరం |
| శక్వరీ | : | సింహోద్ధతం |

అతిశక్వరి : సుకేసర భాసురం

అత్యష్టి : మాలిని

ధృతి : మత్తకోకిల

అతిధృతి : శార్దూల విక్రీడితం

కృతి : ఉత్పలమాల

ప్రకృతి : చంపకమాల

సంకృతి : క్రౌంచపదం

ఉత్కృతి : భుజంగ ప్రయాతం

II. అర్థగతమైన చమత్కారం:

(1) "శిలలెల్లను లింగంబులు
సలిలంబులు దివ్యసింధు సారంబులు తీఁ
గలు సంజీవను లౌ ద్రుమ
ములు మందారములు చలులు ముక్తిపదంబుల్" (శి-144)

శ్రీశైల క్షేత్రం అదుగున పవిత్రమైనది కావటం వల్ల అక్కడి శిలలన్నీ శివలింగాలే. నీళ్ళన్నీ పవిత్ర గంగా జలాలే అక్కడి వృక్షాలన్నీ సంజీవను లవంటివే అయుగదుగున ముక్తి పారమ్యాల లభిస్తుందని శ్రీశైల మాహాత్మ్యాన్ని అర్థగతమైన చమత్కారయుతంగా చెప్పారు కవిగారు.

(2) ఏకాంగవీరుడు కలయూ కంతుని రంకొట్టి పిలిచి కచ్చితంగా బాలిద్దరూ మల్లురు. ఈ సందర్భంలోనిదే పద్యం.

ఆ. "కప్పలు పొగడు వేళఁ గాండ్రలు రతివేళ
సలుపు ముద్దువేళ సూరవరులు
రణము సేయువేళ రాకాట్టి పిలుచుట,
పొంది యుడియు యుగల భుజన శకుని!" (7-70)

ఈ పద్యం చాలా ప్రసిద్ధమైనది. ఇందులోని అర్థపరమైన చమత్కారం ఈ పద్యాన్ని ప్రసిద్ధి చేసింది

12 చిత్రకవిత్వగత చమత్కారం:

(1) విక్రమార్కుని కొలువుకు ఒక బ్రాహ్మణుడు వచ్చాడు. రాజును చూసి ఈ క్రింది పద్యం చదివాడు.

సీ. "రాజసము వదలక రసికత్వ మెడలక
శ్రీయశీల ముడుగక నయము చెడక
దీనులఁ జంపక దేశంబు నాయక
నీతియు జ్జగింపక నేర్పు గలిగి
శత్రులఁ జుట్టాల వెన్నుసొచ్చిన యట్టి
వారిని గాచిన వారిఁ బ్రజల
హర్షంబుతోఁ గాంచి యనాథయ మరుపుచు
మున్ను చెప్పినతీరిఁ జెన్నుమీరి
చేఁత లోటు లేక ప్రాణల విడువక
యశము కలిమి దయకు వశము గాఁగ
వసుధ యేలు రాజవర్గంబులోన న

యున్నీ శ్రీ విష్ణు మూర్తి యండ్రు నిన్ను." (7-75)

ఈ సీస పద్యంలో గీత పద్యంలో సహా 12 పాదాలు మొదటి అక్షరాలను క్రమంగా చేర్చి చూస్తే శ్రీ బ్రాహ్మణుడు విపనిమీద శబ్దాలతో తెలుస్తుంది. ఇది చిత్రకవితా పూర్వక చమత్కారం. కథా కావ్యాలలో ఇటువంటి చిత్ర కవిత్వ విన్యాసాలను కూర్చటం ద్వారా పాఠకులను రంజింప చేయడం కనిపిస్తుంది.

(2) గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో విక్రమార్కుడికి కృష్ణ సందర్శనం జరిగిన సందర్భంలో విష్ణువుపై దండకాన్ని రచించాడు.

"జయకృష్ణ! జయకృష్ణ! కృష్ణ! స్థిరాంబునందన స్థాన ...." (4-24)

(3) సీ. "రాజేంద్ర యాద్యక్షరములు వేరిటివాడు
నాద్యక్షరము మాన నచ్చువాడి
రెండక్షరములఁ బరిత్యజించిన నాడు
కర్తయౌఁ దుడిపిన గళ విభుండు
నాలుగు నుడిగింపఁ జాల నేర్పరి నైదు
విడిచిన బుధుఁడు నీ విధము గాదె
సర్వాక్షరంబులఁ జదివిమాపిన బుద్ధి
బలము గాఁగల యట్టి ప్రాభుఁడనఁగ
ఆ.వె. నేతి బీరకాయ నేతి గాకుండంగ
నిన్ని విద్యలందు నెన్నఁబడ్డ
సార్థనాముఁ డైన యర్థిగా నెఱుఁగుము

విబుధ పంకజార్క విక్రమార్క." (2-47)

రాజు నవ్వి, "చతురంగతజ్ఞ" అన్నది నీ పేరని తేలికగా కనుకొని చెప్పాడు.

చతురంగతజ్ఞ – అతి సమర్థుడు ఇది ఆరక్షరాల పదం.

తురంగతజ్ఞ – అశ్వశాస్త్ర మెరిగినవాడు 1వ అక్షరలోపం

రంగతజ్ఞ – నాట్యకారుడు. మొదటి 2 అక్షరాల లోపం.

గతజ్ఞ – గతమెరిగిన వాడు – మొదటి 3 అక్షరాలు లోపం

తజ్ఞ – నేర్పరి. మొదటి నాలుగక్షరాలు లోపించాయి.

జ్ఞ – బుద్ధిమంతుడు. చివరి అక్షరం మాత్రమే మిగిలింది.

ఇది అక్షరలోపమను చమత్కారం అని పొన్నెకంటి హనుమంతరావుగారు వివరించారు. (హనుమంతరావు 1982:38)

13 భాషాపరమైన చమత్కారం:

(1) "కలువల వైరి జక్కవలఁ గాయఁగఁ జూచిన దాల యుజ్జగం
బులకును సాక్షి యంబర విభూషణ మా నిలతాల్పు వేల్పును
ఫాలపతి కన్ను మిక్కిలి తలవాకిటి చీఁకటి వీడుకోలు నా
వెలుఁగుల ఱేడు తామరల విందు వెలుంగుచునుండె నయ్యెడన"
(5-89)

సూర్యుని వర్ణించే ఈ పద్యంలో చక్కని అచ్చతెలుగు సమాసాలతో కూర్చి భాషాపరమైన చమత్కారాన్ని వెలయించాడు కవి.

(2) విక్రమార్కుని ఆస్థానానికి వచ్చిన కవీంద్రుడు నాలుగు ప్రాకృత భాషలలో రాజుకు ఆశీర్వచన మిచ్చి దీవించాడు-

సీ. "దండ శూరాఢ్య పోద్దండ భుజాదండ
భూరి విశ్వంభరా భార ధుర్య
జంభారి పరికీర్తితాంభోజినీ మిత్ర
సూను సమాహూయ దానా రాయ
అక్కైన హృదయ దండాకట కేళక్కేళి
పులివత్ కణో వళః యకుదంకట
అంకకట్టిక్కి మయోలద సొందన
లవల వష్పోంత యలః కథీర
ధీర సంయతస్తు దేవ బంధక హాయ
ద ః కే సాకుట్ట మోరి ధర్మ సేవయ
అనుచు నాల్గు భాషలను రాజు దీవించి
సయన సంజ్ఞ నాసనయున నుండి." (2-46)

వివిధ భాషలు కలిపి రాయటం ఒక చమత్కారమని డాక్టర్ ఖానప్రెకంటి హనుమంతరావుగారు వివరించారు (హనుమంతరావు 1982: 78).

(3) సీ. "పెద్ద మొకము ఱోలు నిడ్డంబుగాఁ గట్టి
గాలి గ్రోలెడు పాముల్ని తోలఁ జాచ్చి
చలికాండు కూఁడు కై సాంమేన నయ్యంది
చదలేటి నిలయును జడల ఁజెరివి
తేనిక మోయులో నెలుక నిక్కిన యన్ని
బొజ్జ పాంపఁడు నీదు పజ్జ నడుమ
ముక్కోరు మొగముల ముద్దుల కాయురుండు

పురిగల పులుఁగుపై నరుగుదేర

ఆ.వె. వెన్నుఁడును నలువయును నిల్వేలుపులును

గాలిచూలి సుబ్బలి కొమ్మల గజ్జు 386

కలిమి కాండుకు నీ సెంటి నిలిచి తమరుచు

వెంటి యుకకంటి నిను గనుఁ గాంటి మంటి." (8-152)

శ్రీశైలం చేరిన విక్రమార్కుడు ఈశ్వర దర్శనం చేసుకొన్న సందర్భంలోనిదీ పద్యం. ఈ పద్యంలో అన్నీ అచ్చతెలుగు పదాలనే ప్రయోగించి గౌరనార్యుడు భాషాపరమైన చమత్కార ప్రాభవాన్ని రూపుకట్టించాడు.

(4) సీ. "ఇరుజోడు మొగముల యెల్లని కాయరుండు

నేర్చున బుమతిల్లఁ దీర్చుచుండఁ

దప్పని యోజతోఁ దన పిన్నపాపల

నాడింపఁ దెల్లని కోడెయుండఁ

గలియయా సిల్లఁ కలిమి నీనెడు చూడిగ్గఁ

బెంపుడు బిడ్డలఁ బెంచుచుండఁ

గమ్మని యమ్ములు గల్ల ముద్దుల పట్టి

చిల్లింగి చేతలు చేయుచుండఁ

ఆ.వె. గాలివ్రేలఁ గన్న గారాబుఁ గూతురు

మొదలి పెల్లుఁ గూడి మురియుచుండ

నల్లపాలవెల్లి యిల్లుగాఁ బుర

మెఱిఁగి చేయు మేటి దొరవు నీవ" (4-22)

నాలుగు ముఖాలు గలిగిన ఎర్రని కుమారుడు బ్రహ్మ నేర్పుగా పనులను చేస్తాడు. తెల్లని కోడలు సరస్వతీ దేవి పిల్లలకు ఆడిస్తుంటుంది. కలిమి ఇల్లాలు లక్ష్మీదేవి సంపదలనే చూపులతో పెంపుడుబిడ్డలను పెంచుతుంది. కన్నని అమ్ముల గల ముద్దుల కొడుకు మన్మథుడు చిల్లరి చేతలు చేస్తుంటాడు. కాని ప్రీతిగల కన్న గారాబు కూతురు గంగ ఆదిదేవుడైన శివునితో కాపురం చేసుకుంటున్నది. ఈ విధంగా విష్ణువు పాలసముద్రం ఇల్లుగా గలిగి సుఖంగా కాపురం చేస్తున్న గృహస్థుగా కీర్తించాడు భాస్కరుడు. ఈ పద్యంలో అచ్చతెలుగు సమాసాలతో భావస్ఫురకమైన చమత్కారాన్ని వర్ణించాడు కవి.

14. రీతిగతమైన చమత్కారం:

(1) "లంకేశారి పదాంకితంబులు ఘనాలంకార కూలంకషల్
పంకేజాకర సంకులాంతరములం బ్రవ్యక్త దివ్యాంగనా
సంకేతంబులు యాన కేతన ధనుష్షంకార శంకావహా
ఝంకారాళీ కులంబులుంగల మహాశైలస్థలుల్ చూచుచున్" (2-78)

రామపాద చిహ్నాలు చిత్రకూట పర్వతంపైన ఇంకా భాసిస్తున్నాయి. సెలయేళ్ళలో పద్మాలను ముసురుకొంటున్న తుమ్మెదల దండులో కూడి దేవతల సంచార సంకేతాలను సూచిస్తూ, మన్మథుని వింటినారి ధ్వనులను వినిపించే తుమ్మెదల ఝంకారాలు అక్కడ వినిపిస్తుంటాయి. అట్టి పర్వతాన్ని ఆ రాము చూశాడు. ఈ పద్యంలో రీతిగతమైన చమత్కారం ఉన్నది.

ఈ క్రింది పద్యాలు కూడ రీతిగతమైన చమత్కారానికి ఉదాహరణాలు.

ఉ. "భూరమణుండు గాంచె నతి భూరి పయోధర ఘూర్ణమానవి
స్తార ఘనః ప్రరూఢ పటుశాఖ మహావటజూటు మంచితో
ద్వైరుచ సంభృతైక ముని వీర కులోటజ వాటము న్సదా
నీరమణీ ప్రభాపటల చిత్రిత కూటముఁ జిత్రకూటమున్" (2-72)

సీ. "ధూళి పర్జన్య పటలి దూర్చు వాతెరు గాడ్పు
సారతురంగ ప్రసార మనఁగ
సంపూర్ణ జలమద శ్యామలాకృతులైన
యంబుదంబులు కుంజరంబులనఁగ
భూరి గర్జితములు భేరీరవములన
మెఱుపు లాయుధముల మెఱుఁగులనఁగ
నేకనాదములు మహాకాహళము లనఁ
జాతకంబులు భట్టసంఘ మనఁగ

తే. నక్రచాపము విజయ ధ్వజంబనంగ
నొప్పు భూతల విజేత జీవనోదయమున
నవని నాయక నీదు యాత్రోళి ధాక
ననుకరించుచుఁ దోఁచె వర్షాగమంబు" (3-96)

శా. "దిగ్భాయా మృగనాభి తేరునయు భాతి స్వీకృతాలంబాలతమః
ప్రాగ్భారంబు నిశావధూ చికుర భాసుర సత్కీర్తి వర్తిల్లఁగాఁ
బ్రాగ్భాగంబునఁ దచ్ఛిఖా విసిహాల ప్రయోత్కర క్రోధ్ధల
సద్భావంబునఁ దెంపు దోఁచె రజనీ రాజ ఉత్పత్తి వ్యాజమై" (4-104)

## 6.4. పంచతంత్రములో చమత్కారం

### 1. అలంకారిక ఉక్తివైచిత్రిలో కూడిన చమత్కారం

ఈ కావ్యాలలో చక్కని నీతులు, లోకవృత్తాన్ని మనసుకు పట్టించేలా చెప్పబడ్డాయి. అందుకు తోడ్పడిన సాధనం ఉక్తివైచిత్రి. చెప్పేతీరులో మంచి మంచి అర్థాలను మంచి మంచి ఉపమానాలలో గాని, దృష్టాంతాలలో గాని చేర్చి చెప్పటంవల్ల ఈ ఉక్తివైచిత్రి సాధించబడింది. కనుక ఈ కావ్యంలోని చమత్కారం సాధారణంగా అలంకారిక ఉక్తివైచిత్రిలో కూడి ఉంటుంది. నీతులను దృష్టాంతాదులతో సమన్వయం చేసికోటానికి పఠిత కొంత ఆలోచించ వలసి వస్తుంది కనుక చర్వ్యమాణా రమణీయత కూడ ఈ చమత్కారానికి కారణమౌతున్నది. పైన పేర్కొన్న ఈ లక్షణం కావ్యం అంతటా కనిపిస్తుంది. ఈ క్రింది ఉదాహరణలలో అలంకారిక ఉక్తివైచిత్రిలో కూడిన చమత్కారాన్ని గమనించవచ్చు.

(1) "తమ యుదకంబు తామె మును త్రావని భంగి ఫలించినట్టి వృ
క్షములు ఫలంబులం దినని చందమునన్ జలదంబు నీటస
స్యములకుఁ దృప్తిఁజేసి యవి సమ్మతిఁ గోరక యున్న యట్లను
త్తముల ధనంబు సజ్జనులఁ దాఁగాచును బ్రత్యుపకార నిస్పృ
హాత్మ" (1-73)

ఈ పద్యంలో నదులలోని నీరు, చెట్లకు ఫలించే పండ్లు, మబ్బు లలోని నీరు ఇతరుల కొరకు మాత్రమే వినియోగింపబడినట్లుగా ఉత్తముల సంపద సజ్జనులకు చేరుతుందని చెప్పటంలో ఉపమాలంకారం ఉంది. ఈ విధమైన ఉపమాలంకారాలు చూపటం వల్ల ఉపమేయమైన ఉత్తములు ఉపమానాలవలె నిస్వార్థపరులు అని చెప్పటంలో చమత్కారం ఉంది కనుక ఇది ఆలంకారిక చమత్కారం అయింది.

(2) సంజీవకుని కథలో (వృషభ - సింహం) మృగరాజు వర్ణనయిది.

క. " అభిషేకాది క్రియలను
విభవము లేకయును ఘోర విపినంబులలో
శుభగోన్నత విక్రమమున
బ్రభువై సింహము మృగాధిపతియై వెలసెన్" (1-80)

అభిషేకాది క్రియలు లేనప్పటికీ కూడ సింహం రాజుగా వెలుగొందు తుంది. కారణం శుభగోన్నత విక్రమం కలది కావటం. అది ఘోరారణ్యంలో కూడ రాజుగా ఉన్నదనటం చమత్కారం. పరాక్రమోపేతులకు ఏ ఆడంబరాలు అవసరం లేదని, వారెక్క డున్నా (అడవిలో ఉన్నా కూడ) రాణిస్తారని భంగ్యంతరంగా చెప్పటం లో ఉక్తివైచిత్రి ఉంది. ఇది ఉక్తివైచిత్రితో కూడిన చమత్కారం.

(3) "ఒడికముగాఁ బ్రయత్నమున నొక్క మహాశిలఁ గొండ మీఁదికిన్
గడపఁగ భార మబ్బుటది గ్రక్కున భూమికి డిగ్గఁద్రోవఁగాఁ

గడు సులభంబు యత్నగుణ గణ్యునకుఁ దనంగ బాగడాందు

ఉచ్ఛృంఖలం

బడుగక దుర్జనుం డనఁగ నుండుట దాసుకరంబు ధాత్రిలోన్"

(1-109)

గండశిలను కొండపైకి చేర్చటం ఎంత క్లిష్టమో మంచి కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించటం అంతే కష్టం. కొండపైకి చేరిన రాయిని ఒక్కసారిగా వదలి నేలపైకి దొర్లించటం ఎంత సులభమో ఆ సత్కీర్తిని పోగొట్టుకోటం అంత తేలిక అని మంచి దృష్టాంతాన్ని చూపి ఆలంకారిక చమత్కారాన్ని ప్రదర్శించాడు కవి.

(4) గీ. "అతి సమర్థుల కిల నసాధ్యంబు లేదు

పోల నుద్యోగికిని దూర భూమి లేదు

విద్యగల వాని కెందును వింత లేదు

వసుధ ప్రియ వాదికిని శాత్రవంబు లేదు" (1-114)

ఇది ఎంతో ప్రసిద్ధమైన పద్యం. చక్కని ఉక్తి వైచిత్రి ఈ పద్యాన్ని ఇంత ప్రసిద్ధిలోకి తెచ్చింది. ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారానికి ఇది మంచి ఉదాహరణ.

(5) కరటకుడు దమనకుని సింహ రాజు వద్దకు వెళ్ళి ఏవిధంగా మాట్లాడు తాయని అడిగినప్పుడు దమనకుడు అన్న మాటలివి!

క. "ఉత్తరయుఁ బాడు మెడుఁ బ్ర
త్యుత్తర ముత్తరము లేక యుత్తర మగునే
హత్తిన సువృష్టి వలనన్
విత్తులకుం బాడు మెసట్టి విత్తులుఁ బోలెనే" (1-19)

విత్తుల నుండి పుట్టిన విత్తులవలె – అంటే నాటిన విత్తు మొలకగా చెట్టుగా మారి వృద్ధించి, ఫలించి చివరికి విత్తులు లభిస్తాయి. అదేవిధంగా మాటకు ఒక సమాధానం పలికినపుడు ఆ సమాధానాన్ని విని గ్రహించి తిరిగి బదులు పలకటం జరుగుతుంది. ఈవిధంగా చెప్పటం లో ఉక్తి వైచిత్ర్యపూర్వక చమత్కారం ఉన్నది.

(6) "సూకర రూపంబు భీకరంబుగఁ దాల్చి
పుండరీకాక్షుండు పొగడ వడఁడె
మృగరూపమునఁ బుట్టి జగతిఁ బ్రసిద్ధుఁడై
ముని సురేంద్రుని చేత మ్రొక్కు గానఁడె
ఛాగ స్వరూపంబు షణ్ముఖుండు ధరించి
సురసమూహమునఁ బ్రస్తుతి గనఁడె
ఇంద్రాక్షు లిరువురు నెసగంగఁ బక్షులై
పృథుల సత్కీర్తులఁ బెంపు గనరె
గీ. యల్ప జంతువులని వారి నాదరింప
కుండెనే తొల్లి సురముని మండలంబు

గాన నీవును నను జులకఁగాఁదలఁపక
చిత్తమునఁ జేర్చి నాయందు చిత్తగింపుము" (1-137)

దమనకుడూ కరటకునితో పలికిన మాటలివి. సూకర రూపం దాల్చినప్పటికీ విష్ణువును అందరూ పూజిస్తారు. లేడిగా పుట్టిన ముని భరతుడు. ఇతడు కూడ దేవేంద్రాదుల చేత పూజింపబడ్డాడు. కుమారస్వామి మేకపోతు రూపాన్ని ధరించి నప్పుడు కూడా దేవతల చేత గౌరవించబడ్డాడు. డేగ, పావురం రూపాలు ధరించినప్పటికీ (శిబి చక్రవర్తి దగ్గరకు వెళ్ళినప్పుడు) ఇంద్రాగ్నులకు గౌరవ భంగం కలగ లేదు. కనుక ఎవరినీ చులకనగా చూడరాదు. ఇట్లా చెప్పటంలో పూర్వ పురాణ గాథలను జ్ఞాపకం చేయటం, వాటిని దృష్టాంతాలుగా చూపటం-ద్వారా నీతి బోధ చేయటం జరిగింది. ఈ విధంగా ఈ పద్యంలో విచార్యమూలా రమణీయమైన ఉక్తి వైచిత్రి ద్వారా సాధించబడిన చమత్కారం భాసిస్తున్నాయి.

(7) "అసమర్థుఁడైన యోధుఁడును
నసమాన సమర్థుఁడైన యయోధుండునన
వ్వసుధాధిపునకుఁ గాఁబడా
రెనఁగఁగ నా శక్తి భక్తులెఱుఁగఁగ వలయున్" (1-138)

యోధుడు అయోధుడు కూడ ఏ సందర్భంలో రాజుకు కారకాకుండా పోలేరని చమత్కారంగా చెప్పాడు కవి. యోధుడు అసమర్థుడైతే

ఏపనీ చేయలేడు కనుక పనికిరాడు. మన మాటని కాదనివాడు సమర్థుడైనా మనకు పనికిరాడు. ఇటువంటి లోపాలున్న ఈ ఇద్దరు భృత్యులవల్ల రాజుకు ఏమీ ఒరగదు అనే నీతిని చమత్కారంతో రంగరించి వెలయించాడు నారాయణ కవి. ఇందులోని చమత్కారం మొదటి రెండు చరణాలలోని విశేషణ విశేష్యాల ప్రయోగంలో ఉంది. 'అసమర్థుడైన హితుడు' 'సమర్థుడైన అహితుడు' అనటంలో మొదటి పదబంధంలో విశేషణం (అసమర్థుడు) వ్యతిరేక పదం. విశేష్యం (వ్యతిరేక పదంకాని) సాధారణ పదం (హితుడు).

రెండవ పదబంధంలో దీనికి పూర్తిగా తారుమారు చేసి ప్రయోగించటం కనిపిస్తుంది. అంటే విశేష్యం (అహితుడు) వ్యతిరేక పదం. విశేషణం (సమర్థుడు) సాధారణ పదం.

(8) "మంచి గుణములు గలయట్టి మనుజునందు
స్వల్ప గుణమైన నది ప్రకాశంబు నొందు
శ్వేతగిరి శిఖరంబుపై శీతకరుని
కిరణ జాలంబు మెఱువడిఁ బొరయు కరణి" (1-362)

"కాని గుణములు కలయట్టి వాని యందు
మంచి గుణములు పైకొని మించలేవు
సురుచిరోరు నిశాకర కిరణజాల
మంజనాద్రిపైఁ బ్రసరించి యడఁగినట్లు" (1-363)

ఈ పద్యంలోని దృష్టాంతాలు ఇక్కడ చెప్పబడుతున్న నీతిని సుబోధకం చేస్తున్నాయి. కనుక ఇది అలంకారిక ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం.

(9) అవివేకి అయిన రాజుని సేవించటం ఎటువంటిదో వివిధ దృష్టాంతాలతో దమనకుడు పింగళక రాజుకు ఇట్లా చెప్పాడు.

సీ. "దారుణాటవి రుదితంబుఁ జేసినయట్లు
చేరి శవంబుఁ గై చేసినట్లు
నిర్జలం బైనచో నీరజం బిడినట్లు
వట్టి చోటను విత్తు వెట్టినట్లు
సారమేయము తోఁకఁ జక్కఁ గట్టినయట్లు
చెవిటి కీకాంలంబు చెప్పినట్లు
తనరఁ జీకునకు నద్దంబుఁ జూపినయట్లు
వెలియిడిలో నెయ్యి వేల్చినట్లు

గీ. చాల వివేకి యైనట్టి జనవరేణ్యుఁ
దగిలి కొలుచుట నిష్ఫలత్వంబు సేయు
సేవకుల కెల్ల భంగి విశేష బుద్ధి
నిల వివేకంబు గలరాజుఁ గొలువవలయు" (1-364)

ఈ పద్యంలో కూడ దృష్టాంతాలంకార పూర్వకమైన ఉక్తివైచిత్రి సహిత చమత్కారం కనిపిస్తున్నది.

(10) ఉపమేయం ఉపమానం కంటె గుణవత్తర మైనది లేదా బలవత్తర మైనది అని చెప్పటంలో ఒక ఆలంకారిక ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఉంది. ఈ క్రింది రెండు పద్యాలు అందుకు నిదర్శనాలు.

(అ) "వజ్రమును రాజతేజంబు వసుధ మీద
నతి భయంకర మగు నందు నశనిపాత
మొక్కనిన కాని నాశింప దుష్టరిపుల
రాజతేజంబు చెఱచు సరాష్ట్రముగను" (1-419)

పిడుగు, రాజతేజం రెండూ అతి భయంకరమైనవి కాని పిడుగు ఒకరిని మాత్రమే నాశిస్తుంది. రాజతేజం మాత్రం సరాష్ట్రంగా (మొత్తంగా) అందరినీ నాశించగలదు.

(ఆ) అనేక పురుషులను మరగిన ఒక గోపకాంత సౌందర్య వర్ణనయిది.

సీ. "కరికుంభయుగ మతి కాఠిన్యమగుఁగాని
యా కాంత చనుదోయి కింత వెలితి
దళితార విందంబు తెలివి మేలగుఁగాని
యా యింతి మోములో నీడు గాదు
మెఱసి నిల్చిన కారు మెఱుగు మేలగుఁగాని
యా కామ్య తనుకాంతి కింత కాదట
మించి కెంజిగురాకు మెఱయుచుండునుగాని

యీరాతేమ పరములకీడు గాదు

సీ. అనుచుఁ గానియాడ తలఁపుల కగ్గలించి
కమ్మ విల్తుని మ్రోయు సాయకమ్మనంగఁ
జారు శృంగార మోహనాకార యగుచుఁ
బ్రబలి కెరలిన గోపాల బాల యొర్తు" (1-456)

2. కథన చమత్కారం

(1) ఒక మంగలి భార్య భర్త ముక్కు కోశాడని వీధులన్నీ తిరిగి అందరికీ చెప్పి, రాజును న్యాయం కోరుతుంది. ఆ రాజు నిర్దోషి యైన మంగలికి దండన విధిస్తాడు. అప్పుడొక భిక్షుకుడు రాజుతో ఇలా అంటాడు.

"మేష యుద్ధ మధ్యంబున మెలఁగి యొక్క
శివయు నాషాఢ భూతిచేఁ జిక్కె నేఁడు
దూదరి సాలీని సతిచేత దూతికయును
ముప్పుగను దూల్చె స్వకృత దోషములనె యనుచు" (1-212)

అది విని వెంటనే రాజు మంగలివాని దండన తొలగించి, వాని భార్యకు దేశ బహిష్కారం విధించాడు. ఈ పద్యంలో కథన చమత్కారమున్నది. మంగలి తప్పు చేయలేదనటానికి ఆధారం లేదు. ఆ బిచ్చగాడు ఒక గురువు. తన అజ్ఞానం వల్ల ఆషాఢభూతి అనే దుర్మార్గుని నమ్మి శిష్యునిగా గ్రహించాడు. తన సొమ్ము మూటను వాడి చేతికిచ్చి నీటిలోకి

చిగారు. అక్కడ రెండు పొట్టేళ్లు పోట్లాడుకుంటున్నాయి. వాటి తలలు బద్దలై మాంసం పైటకు వెలువడింది. ఆ రక్త మాంసాలకు ఆశపడి వాటిని తినవచ్చిన నక్క వాటి మధ్య పడి నలిగి చచ్చింది. ఆ నక్క రక్తం వరదగా నీళ్ళలో కలిసింది, అది చూసి భయపడి ఆ గురువు ఆషాఢభూతిని పిలిచాడు. కాని వాడు అప్పటికే సొమ్ములతో సహా పారిపోయాడు. ఆ గురువు అలసిపోయి ఒక సాలెవాని ఇంటి అరుగుపై కూర్చున్నాడు. ఆ సాలెవాడు భార్యను చెడు తిరుగుళ్లు తిరగ వద్దని కూటికి గుడ్డకు లోటు లేకుండా చూసుకుంటానని బతిమాలాడు, భయపెట్టాడు. చివరకు ఆమెను ఒక స్తంభానికి కట్టి నిద్రపోయాడు. ఇంతలో ఒక దూతిక వచ్చి భార్య స్థానంలో తానుండి వానిభార్యను ఉపనాయకుని వద్దకు పంపింది. నిద్రలో లేచి కోపంలో ఆ సాలె తనభార్యే అనుకొని ఆమె ముక్కును కోశాడు. భార్య రాగానే దూతికను పంపించి, నేను పతివ్రతను, ఇదిగో నా ముక్కు నాకు వచ్చిందని చూపించి మోసగించింది. దూతిక భర్త రాజాస్థానంలో మంగలి. వాడు భార్యను పొది తెమ్మన్నాడు. ఆ దూతిక ఒక్క కత్తి తెచ్చి యిచ్చింది. కోపంలో వాడు దాన్ని విసిరేశాడు. కత్తి తగలక పోయినా తగిలినట్లు నటించి ఆమె ముందే తెగిన ముక్కును చూపించింది. పై పద్యంలో ఈ మూడు కథల రహస్యాలు చెప్పి చిక్కువిడదీసి సిద్ధార్థి అయిన మంగలికి శిక్ష తప్పించాడు ఆ భిక్షుకుడు

ఒక చిక్కు ప్రశ్న ఇవ్వటం దాని చిక్కుముడి విప్పటం అట్లా విప్పుతూనే చమత్కార భరితమైన కథలను చెప్పటం వంటివి సింహాసన ద్వాత్రింశికలో ఉన్నాయి. ఈ కావ్యం అలాంటి చిక్కు ప్రశ్నే తలెత్తి కథ నడిపి, చివరలో ఒక పాత్రలో ఆ చిక్కును విడిపించటం ఒక చమత్కారం. కథాకావ్యాలు కథల గుచ్ఛాలు ఆ చిన్న కథలో ఏదో ఒక వింత, విశేషం, అద్భుతం చిక్కు ప్రశ్నలు జీవన సందేహాలు పేర్చుతూ ఆ చిక్కులు విడదీస్తూ కథన శైలి నడపటం ఒక చమత్కార వైచిత్రి.

(ఇ) ఈ క్రింది రెండు సందర్భాలలోనూ పూర్వ పురాణ గాథా స్మరణ పూర్వకమైన కథన చమత్కారం కనిపిస్తుంది.

(అ) సీ. "కాంతాయ దండంబు గైకొని యనుమతి
కంకుభట్టను నాయకంబు దాల్చె
నడబాల తనయున నభయుడై పాయని
వలలుడు నాఁగ నవ్వులన నిలిచె
నటవేషమున నింద్రనందనుఁడాకయొడు
పేడి తనంబునఁ బెంపు దాలుఁగె
హయ శిక్షకుండయి యాలగాపరియునై
మాద్రేయు లుండిరి మహోయతాలఁగి
తే. కృష్ణ సౌభాగ్య రేఖ సులక్షిత్త యయ్యున్
నిలిచె సైరంధ్రి యనుపేర నీచవృత్తి

బలపరాక్రమ వంతులౌ పతులు గలిగి

బ్రతుకగా వారు మగుడుంగ బ్రతుక నాథ" (3-301)

ధర్మరాజాదులు మారు వేషాలలో అజ్ఞాతవాసం గడిపారు. నీవు కూడ ఉలూకయుల ఊరినుండి కొంతకాలం అజ్ఞాతంగా ఉండుమని సలహా చెప్పాడు చిరంజీవి.

(ఆ) సీ. "తాపస వేషంబు ధరియించె రాముఁడు

బంధన ప్రాప్తుఁడై బలి యడంగె

వనవాస గతులైరి వగఁ బాండు తనయులు

యాదవు లన్యోన్య హతులఁ జనిరి

ఘోర దుర్దశ నొందె కుంతె నైషధరాజు

శరతల్ప గతుఁడయ్యె శాంతనవుఁడు

వాయసరూపంబు వాసవుఁడు దాల్చె

దశకంఠు దుర్మని స్థితికి నొదిగె

తే. సర్వమును దైవవశమున జరుగు జగము

గాన నేరక తాఁ గర్తగాఁ దలంచు

మూఢ చిత్తుఁడు సుజ్ఞాన మూర్తియైన

పురుషుఁ డిన్నియు నెఱిఁగి సుస్థిరత నుండు" (3-354)

దైవానుకూలత లేని పౌరుష వ్యాపారం నిరర్థకమని నీతి చెప్పిన సందర్భంలోనిది పద్యం.

౩. శబ్దగతమైన చమత్కారం

ఈ కావ్యంలో అధిక సంఖ్యలో కాకపోయినా అక్కడక్కడా శబ్ద గతమైన చమత్కారం కూడా కనిపిస్తుంది. ఒకటి రెండు ఉదాహరణలు:

(1) సీ. " అనిచను నయ్యుపమన్యుఁ డర్ధరాత్రపువేళఁ
గదలుచుఁ గల యయులోకములఁ గూర్చి
కాని మంత్రులును దాను గాదుగాని పరితెంచి
యతి కట్టు కాని మత్తి తిరుగు యాడఁ
గాదలి పదిలంబుగా నసంఖ్యల నిల్పి
తాను గాన్పింటిలో లోను జూచ్చి
యధిక నిద్రాసక్తి నంది మే నెఱుఁగక
కాకంబు లున్నట్టి కందు వెతికి
యులికి కాన్పిఁటి కంఠయుల్ నలికివైచి
యేచి కాన్పిఁటి వక్షంబు లూచివైచి
కదిసి కాన్పిఁటి పార్శ్వయుల్ చదిపివైచి
గ్రుచ్చి కాన్పిఁటి కడుపులు వ్రచ్చివైచి" (3-15)

కూర్చి, పరితెంచి, నిల్పి, చూచ్చి, వెతికి, నలికివైచి, ఊచి వైచి, చదిపివైచి, వచ్చివైచి కేవలం క్రియా పద ప్రయోగాలతోనే సీసమంతా నడిపించి భీభత్స రస విషయాన్ని స్ఫురింపచేశాడు కవి. దీనిలో క్రియాపద ప్రయోగ వైచిత్రి ఉన్నది.

(2) ధనగుప్తుడు - చోరుడు కథలో ధనగుప్తుడనే ముసలివాడి పడుచు భార్య భర్తకు ఎప్పుడూ ఎడమొగం పెడమొగం. ఒక్క సారి కూడ భర్తను తాకనీయ లేదు. అలాంటిది ఒకరాత్రి వాళ్ళింటికి దొంగ వచ్చాడు. ఆమె మెడలోని సొమ్ముల కోసం యత్నించాడు.

క. "తాడగిన తాడుపుల దీప్తులు
వాడుబడి చేఁకట్లు దూలఁదూలఁగ దనపైఁ
దాడిడిన హస్తయు సోఁకిన
బడలుక మేల్కాంచి చూచి భయకంపితయై"
(3-184)

ఈవిధంగా డకార ఆవృత్తిచే ఆమె తత్తరపాటు వర్ణించి శబ్ద చమత్కారాన్ని వివరించాడు కవి.

(3) దొంగకు భయపడి ఏనాడూ భర్తను తాకని ఆ పడుచు ఇల్లాలు

వ. "తన జీవితేశ్వరుడున్న దిక్కునకు నభిముఖియై (3-185)

సీ. కరికుంభముల కంటెఁ గఠినమైన చనుదోయి
యుగళిచే బిగియార నొత్తియొత్తి
బిసకాండముల కంటెఁ బస మించు కరయుగ
నళిన యుగళ కంఠంబు నలమి యలమి
పల్లవంబులకంటె బాగైన కెంజేల
లలితాంగి యల్లన తెలిపి తెలిపి

ఏకనాయకున కంటెఁ బెంపొందు నెలఁగున

బింబోష్ఠి పలుమారు పిలిచి పిలిచి

తే. తెలుపు నంతట మేల్కని తెలిసి వాఁడు

తనకుఁ బ్రియకాంత చేసిన ధన్యతకును

మేను పులకాంకురంబుల నీనుచుండ

నాలసి సౌభాగ్యంబు నిధిలోన నోలలాడె" (3-186)

ఆమె హావభావాలకు మేల్కొని ఆ భర్త ఇన్నాళ్ళకిలా జరగటానికి కారణమేమని అడిగాడు. సైగలతో దొంగని చూపించింది. ఆ కోమటి ఇంట్లో ధనమంతా రాశి పోసి దొంగకు కానుకగా ఇచ్చాడు. నీవల్ల భయంతో నే నాభార్య నన్నిలా కరుణించిందన్నాడు. నావల్ల నీకు మేలు జరిగింది అంతే చాలని ఆ ధనాన్ని నిరాకరించి ఆ దొంగ వెళ్ళిపోయాడు.

**4. రీతిగతమైన చమత్కారం:**

రీతిగతమైన చమత్కారం పాటించిన సందర్భాలు కూడ అక్కడక్కడా కనిపిస్తాయి.

సీ. "రంగదుత్తుంగ తరంగ సంఘంబులు

సరసాభినయ కలాప్పములు గాఁగ

బహువిధ ప్రచలన పాఠీన పఙ్క్తులు

ధవళ విలోల నేత్రములు గాఁగ

సురుచిర స్నిగ్ధ పాండుర ఫేన పటలంబు

చారుతరోల్లు హాసంబు గాఁగ

లాలిత భూరి బాల ప్రవాళంబులు

విరిసిన ఘన జటాభరము గాఁగ

తే. ఘుమఘుమ ధ్వని వాద్యఘోషములు గాఁగ

జండు తాండవాడంబర శంభు మూర్తిఁ

బోలునని తన్ను జనములు పొగడునట్టి

వర్ణనకు నెక్కె యొప్పు మహార్ణవంబు" (4-5)

## 6.5. షోడశ కుమార చరిత్రములో చమత్కారం

1 ఆలంకారిక చమత్కారం

(1) సీ. "ఘన రేణువులు గప్పి ఖచర విమానముల్
మంటి ముద్దలు వోలె మింటఁ దనర
దట్టంపు రజములఁ దారకంబులు బ్రుంగి
యవనిఁ బాఁతిగ ముత్తియముల బోల
మెలఁగ మిడుకరంక మేఘ వర్ణంబులు
దట్టంపు ధూళిచేఁ దల్లడిల్లఁ
బాంసువు వాడివినం బక్షుల ప్రకరంబు
యాబలలాగునఁ దోఁచు చుండ
దరువులెల్లను రూపేది దారవులయ్యె
నడువులన్నియు బడిలల గెడవులయ్యె
మెయిట్లలన్నియుఁ జేడి కాలు మెట్టు లయ్యె
నరవరేణ్యుని సైన్యంబు నడుచుటయును" (6-76)

విమాన వర్ణన సందర్భంలోనిది పద్యం. దీనిలో ఆలంకారిక చమత్కారం ఉన్నది. ధూళి కమ్ముటం చేత ఆ విమానాలు సుదూరం నుండి మట్టి ముద్దల్లాగ, భాసిస్తున్నాయి. కొంచెం దగ్గరకు వచ్చేసరికి తారకలలాగా, ఇంకొంచెం దగ్గరకు వచ్చేసరికి ధూళి కమ్మిన పర్వతాలలాగ భాసించాయట.

స్త్రీ వర్ణన సందర్భంలో —

(2) సీ. "గవిసెన వ్రచ్చిన నవకాంతి నొప్పారు
వలరాజు కాంచనవల్లి యనఁగ
పేటిక వెలుచిన బెడఁగు మీఱుచునున్న
పూవిల్తు రత్నంబు బొమ్మ యనఁగ
నాలుకాప నందంద మెఱుఁగులు చల్లెడు
పుష్పబాణుని ఖడ్గపుత్రి యనఁగ
నలుక నిద్దమ్ముసుంగు దొలఁగఁ బుచ్చిన నాఫు
భావజు పట్టపు దేవి యనఁగ
మెఱసి వెడలంగ వెలుఁగొందు మెఱుఁపుఁ బోలె
ముసుఁగు వ్రచ్చినఁ దనుదీప్తి ముసుఁగు వడఁగఁ
జూడఁగన్నుల పండువై సొబగు మీఱు
కామినీమణి రూపంబు గానవచ్చె" (6-134)

నవకాంతులు ఒప్పారు మన్మథుని విల్లు అనిపించే విధంగా పేటికలోని అందాల బొమ్మ అని తోచేటట్లుగా, మెరుగులు చిందే మన్మథుని ఖడ్గపుత్రికలా మన్మథుని పట్టపు దేవి వలె, తళుకుమనే మెరుపులా ఆ స్త్రీ అందం ఇనుమడిస్తున్నది. ఈ పద్యంలో స్త్రీ సౌందర్య వర్ణన చక్కని ఉత్ప్రేక్షలు కలిగి చమత్కారంతో భాసిస్తున్నది. ఈ పద్యాన్ని శైలీగతమైన చమత్కారానికి కూడ ఉదాహరణగా పేర్కొన వచ్చు.

(3) చ. "జలదము పొంతఁ గ్రొమ్మెఱుఁగు చూడ్కిన శైలముఁ జేరియున్నట్లు

ష్పలతిక భంగి రాయుకడ చంద్ర సముజ్జ్వల లక్ష్మి పోలికన్
య్యలఘు నిశాడు క్రమోలఁ జెలువారెడు నాసతిఁ జూచి యానిశా
ర్భల మొక చేరికిం గానక రాగముఁ గౌతుకముం దలిర్పఁగనే" (7-20)

అనురాగ బద్ధ అయిన నాయిక వర్ణనమిది. మేఘాల వద్ద మెరుపులా, శైలము చెంత పూతీగవలె, రాయుని దగ్గర ప్రకాశించు లక్ష్మివలె ఆ స్త్రీ ఉన్నదని వర్ణించటంలో అలంకారిక చమత్కారం ఉన్నది.

## 2 ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం

(1) ద్వితీయాశ్వాసంలో బారకాంతల వర్ణనలో చమత్కారాన్ని నింపారు అన్నయ్యకవి.

" శుకు డైన నవ్వేటి జోటులఁ జూచిన
భంగంబు నొందు దర్పకుని చేత
శివుఁడైన నప్పురి చెలువలఁ జూచిన
మరులొందు భావ సంభవుని చేత
శరజన్ముఁడైన నప్పురి కామినులఁ గన్న
రాగాంధుఁడగు రతిరాజు చేత
వరయుఁడైనను నన్నగర కాంతలను గన్న
మదనాతురుండగు మదను చేత
బ్రహ్మచర్యంబులకు నెల్లఁ బాయు దెరువు
వివశ నియమంబులకు నెల్ల వీడుకోల్లు
మహిత భోగంబులకు నది మందిరంబు

ల ... ... .... న్మథోల్లాస పురము " (2-144)

చక్రాని ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఉన్నది పద్యంలో. ఆ పురంలోని స్త్రీల అందాన్ని 'ఆహా' అనుకునేలా చమత్కరించి చెప్పాడు కవి. వారకాంతల తీపి పలుకులు పట్టుదల శృంగారచేష్టలు బ్రహ్మచర్యానికి ఒడికట్టింపు నియమాలన్నీ విడిచి పెట్టించ గల దీక్షితులైన పౌర కాంతలు ఆ పురంలో వసిస్తున్నారు. వారి మందిరాలన్నీ మన్మథ మందిరాలే నని ఉక్తి చమత్కారాన్ని ప్రయోగించాడు కవి.

(2) "హరునిటలాగ్ని రూపఱియు నంగజు(డప్పుడ పుట్టె రాఘవే
శ్వరుడు శపించినం బికరవంబులు గ్రమ్మఱ(గల్గె రాహుని
ష్ఠుర గతి(బట్టి మ్రింగినను సోముడు వెల్వడి వచ్చె(జెల్ల(బో
విరహుల(బొందియున్న నని వీడియు వీడ దయేమి సేయుదున్"

(8-27)

ఈశ్వరుని మూడవ కంటిచే దహించబడిన మన్మథుడు అప్పుడే వసంతంలాగ మళ్ళీ ఉద్భవించాడు. రాహువు మింగినా చంద్రుడు మళ్ళీ అతని కంఠంనుండి వెలువడి పునరుజ్జీవితుడైనారు. అదేవిధంగా విరహులను పట్టినశని వీడిపోయినా వదలక మళ్ళీ పడుతున్నాడని విరహుల తాపాన్ని చమత్కరించాడు కవి. ఇది ఉక్తివైచిత్రిలో కూడిన చమత్కారం.

(3) "ఈ చంపకము పాటలనీ మావి క్రొనీడ

మానినీ రత్నంబు మరుని నోఁచె
నీ మాధవీ లత నీ యశోకము తోడ
నబ్జలోచన వివాహంబు చేసె
నీ కేళికుల్య లోన నెలనాఁగ ప్రౌఢిరా
యంచల కవల నిండించి యాడె
నీ పుష్పపొదలలో నీ రత్న వేదిపైఁ
జెలువ బొమ్మల పెండ్లి చేసె మున్ను
భూపనందన యీ సురపొన్న పొంత
ముత్తియంబుల పందిరి ముదిత వెట్టి
ప్రేమ నాడెదు చెలిదు నీ భామ చూడ
మానవేంద్రుని హృదయంబు మరులు కొనఁగ" (8-38)

నాయిక చంపక వృక్షం నీడలో మన్మథుని నోము నోచింది. మాధవీ లతకు అశోక వృక్షానికి వివాహం చేసింది. రాజహంసలను నిండించి ఆడింది. పూ పొదలలో బొమ్మల పెళ్ళిళ్ళు చేసింది. సుర పొన్నల చెంత ముత్యాల పందిరివేసి ఆడినది. ఈ నాయిక చేష్టలన్నీ నాయకుని విరహానికి కారణమైనాయి. ఇందులో నాయకుని విరహానికి కారణమైన కొన్ని సంఘటనల జ్ఞాపకాలను చక్కగా గుదిగుచ్చి చెప్పటంలో ప్రసాద గుణ భరితమైన చక్కని ఉక్తి వైచిత్రి లో సాధించబడిన చమత్కారం ఉంది.

(4) సీ. తొలుత కౌఁగిటఁ జేర్చు బూచి సెజ్జావుల

క్రోవి యైనదియె యాక్రోవి యొకాఁ
మానిని గండూష మధువు సోఁకునఁ బూచె
పొగడ నొప్పినది యాపొగడ యొకాఁ
నలినాక్షి పద తాడనంబునఁ బూచెను
శోక మైనదియె యశోక మొకాఁ
యెలనాఁగ మెఱుఁగు జూపులఁ బూచె భూజాత
తిలక మైనదియె యాతిలక మొకాఁ
యువ్వనములోన నిన్నియు నెఱుఁగకున్నఁ
దరుణి కౌఁగిటఁ జేర్చిన కురవకంబు
నాకుఁ జూపినఁ బరిరంభణంబు చేసి
నట్టులైనఁ గృతార్థుఁడ నగుదు నబల." (8-41)

నాయిక కౌగిలిలో చేరి పిల్లగ్రోవి అయినది క్రోవివృక్షం. ఆమె పుక్కిలి ఉమ్మటం వల్ల పొగడ చెట్టు పొగడ బడింది. పాద తాడనం చేత అశోకము కీర్తి వహించింది. ఆమె చూపులవలన తిలకవృక్షము శ్రేష్ఠమైనది. ఆమె కౌగిలిచే కురవకము దోహద క్రియలను పొందాయి నాయిక చేసిన దోహద క్రియలను భంగ్యంతరంగా చెప్పడం వలన ఉక్తి వైచిత్రితో కూడిన చమత్కారం ఏర్పడింది. ప్రసాదగుణం తో కూడిన వైదర్భీరీతి కూడ ఈ చమత్కారానికి సహకరిస్తున్నది.

3 ఆలంకారిక మైన ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం :

(1) సీ. "తరుణి నీ కుచపర్వతము లెక్క గాఁ గోరి

దారుణోన్నత పర్వతంబు లెక్కి
మగువ నీ ముఖ చంద్ర మండలాకృతిఁ జూడ
దమకించి బహుమండలములు చూచి
యంగన నిన్ను రాగాబ్ధి ముంచఁ దలంచి
యతి దుష్కరంబైన యబ్ధి మునిఁగి
జలజాక్షి నినుఁ జూపు వలఁ దగుల్పఁగఁ బూని
పలు పాటులను విధి వలలఁ దగిలి
కనకపురము గాంచి కడుఁ బ్రమోదము నొంది
నిన్నుఁ గూడు నను చు నున్న చోట
నేల వచ్చితి చెడు కేల యీ దశ నొంది
తేల నన్ను నాంచెదిందు వదన" (6-149)

నాయకుని విరహవర్ణన సందర్భంలోనిదీ పద్యం. నాయిక సందర్శనం కోసం అతడు పడిన పాట్లివి. కుచ పర్వతములు బదులు పర్వతములనెక్కి, ముఖ చంద్రుని చూడుగోరి బహు మండలములను తిరిగి, ఆమెను రాగాబ్ధిలో ముంచ దలచి తానే అబ్ధిలో మునిగి, ఆమెను చూపుల వలలో తగిలించబోయి తానే విధివలలో చిక్కుకున్నాడా నాయకుడు. ఆలంకారిక మైన ఉక్తి వైచిత్రికి ఇది చక్కని ఉదాహరణ.

4 శబ్ద చమత్కారం

(1) "మెచ్చు నాకా యార్యయిచ్చకు.

వచ్చునాకో రాజశుకము వాక్యములలరించ
దెచ్చునాకా చిలుక యెంతకుఁ
దెచ్చునాకో మరుఁడు నన్నుఁ బట్టిఁ దేకున్నన్" (8-14)

పద్య పాదాలలో ఆదిప్రాస వేసి శబ్ద చమత్కారాన్ని చిత్రించాడు కవి.
ఇటువంటిదే మరొక పద్యం -

మ. "శిథిలెం జేతుల కంకణంబులు సఖీ బృందంబుపై మచ్చికల్
వదలెన్నల్క మధువు దూరవయులన్సాసంతి కాం వచ్చెచే
నదలెన్ ధైర్యము చిత్త సంభవ శరవ్యంబై మనోబ్జంబు గ్ర
కదలెన్ మైఁ బరితాప వహ్ని పొదలెం గంజాక్షి పత్రాక్షికిన్"
(8-20)

శ్రిదిలెం, వదలెన, నిదలెన్, కదలెన్ అన్న శబ్దాలను ఆదిప్రాసగా వేసి శబ్ద చమత్కారాన్ని చిత్రించాడు కవి.

5. రీతి గతమైన చమత్కారం

ఉ. "భట్టి యుగంధ రాది నరపాలక మంత్రి మహా ప్రయాసం
ఘట్టన ధీధురంధర వికార విదూర విలాస బంధురా
పట్టు పటావళీ కనక భద్రమదావళ భూరి భూషణా
రట్టు జయాజిరత్న నికర క్రమ పూజిత కాల కంధరా" (6-182)

దీనిలో శబ్ద చమత్కారం ఉంది. రీతికి సంబంధించిన చమత్కారమిది. దీర్ఘ సమాసాల తోనూ గాఢ బంధములోను ఓజోగుణం ఈ పద్యంలో దర్శనీయం అవుతుంది. గౌడి రీతి ఓజోగుణ ప్రాధాన్యం

కలిగి ఉంటుంది. కనుక ఇక్కడ రీతి గతమైన చమత్కారం ఉంది.

(2) "శారద నీరద నారద
పారద బిస శారదాభ్ర భాస్వరిత యశః
పూర ఘనసార పూరిత
సారస గర్భాండ భాండ సదన సశౌండా" (6-183)

వర్ణ పునరుక్తిలో శబ్దగతమైన చమత్కారం కనిపిస్తుంది. పద్యంలో దీర్ఘ సమాసం వల్ల ఓజోగుణం, ఆర్భటా గౌడీ రీతి ఉన్నాయి.

6. రస చమత్కారం

"సుదతి యా రూపంబు చూచిన యట్లైన
తలపై రెప్పలు వ్రాలవైచు
భామ యా రూపంబు పలికిన యట్లైన
వేడుక మాటలు వినగ గోరు
నింతి యా రూపు దన్నెల యుంచినట్లైన
నర్థిఁ జేరఁగఁ జన నప్పళించు
గాంత యా రూపంబు గదిసిన యట్లైన
నాలింగనము సేయ నాస సేయు
నివ్విధమునఁ జిత్త మెంతయుఁ దగిలినఁ
దన్ను మఱచి యుండె ధవళ నయన
లలిత చిత్ర మగుటఁ దెలిసియుఁ దెలియక
మరుఁడు దన్ను మిగుల మరులు కొలుప" (8-7)

శృంగార రస సమంచితమైన స్త్రీ వర్ణనయిది. దీనిలో రసచమ
త్కారమున్నది. శ్లేష చమత్కారం కూడ భాసిస్తున్నది.

## 6.6. సకలనీతి కథానిధానము లో చమత్కారం

### 1. కథన చమత్కారం:

ఎర్రయ రాసిన సకలనీతి కథానిధానంలోనూ చిక్కుసమస్యల లో కథన చమత్కారం ఉంది. చిక్కుసమస్యలలోనూ వాటికి పరిష్కారాల లోనూ అద్భుత రసానందాన్ని కలిగిస్తాయి. ఈ కథలు రెండు మూడు ఉదాహరణాలు ఇక్కడ పొందుపరచడం జరిగింది.

(1) కథా చమత్కారాలలో పొడుపు ప్రశ్న వేసేది కొన్ని అయితే అంకెల గారడీ చూపేవి కొన్ని. వీటికి భిన్నమైన మరొక చమత్కారమిది కొన్ని వస్తువులతో సౌంజ్ఞలు చేసి ఆ వ్యక్తి తన ఊరు, పేరు చిరునామాలు తెలియ చేయటం. ఆ సంజ్ఞ చేసిన వారి పేరు మొదలైన ఆ సంజ్ఞల ఆధారం గానే మేధస్సుతో ఉపయోగించి తెలుసుకోవాలి. సాధారణంగా ఇలాంటి సంజ్ఞా చిక్కుప్రశ్నలకు ఏ మేధావి యైన మంత్రికుమారుడో సమాధానం చెబుతాడు. ఈ క్రింది వచనంలో పొడుపు, పద్యంలో సమాధానం ఉన్నాయి. ఆ పొడుపుకు తగిన విడుపు ఇది.

వ." కమల ద్వయంబు కర్ణ ద్వయంబు మోపి పుచ్చి దంతంబుల ఖండించి చరణ యుగళంబున ప్రైచి మఱియొకట కమలంబు కుచంబుల నదిమి కంఠించి తలయూచి పురంబున కరిగిన... (2-87)

వజ్రమకుటుడు అనే రాకుమారుని చూసి ఈ విధంగా ఒక యువతి ఇలక మాయయా కొన్ని సంజ్ఞలు చేసింది. రెండు కమలములు చెవుల దగ్గర ఉంచింది. మళ్లీ తన దంతాలతో ముక్కలు చేసి కాళ్ళకింద

వేసి తొక్కింది. ఇంకా కమలము తనకుచములపై అదిమి కంపించి తలఊపింది. అతను తిరిగి వచ్చి తన మంత్రి కుమారునికి ఈ చిక్కు ప్రశ్నను మంత్రి కుమారుడిలా విడదీశాడు

సీ. "శ్రవణముల నంబుజములు సోనుపుట కర్ణోత్పల
ములని పురంబున నాకు నిక యనుట
దనజంబు దంత ఖండన మొనర్చుట దంత
ఘాతక మంత్రి ప్రసూతి ననుట
పద్మంబు తన పాద పద్మంబులకు మోర
నాక్షనామంబు పద్మావతి యనుట
యంబుజము కుచస్థలంబున నదుముట
తన (కుని) వే ప్రాణనాథుండనుట

తే. కంతుమందుడ నా వెంట గదలు మనుట
తలగడల్చుట గూఢ వర్తనము లనుట
యనుచు నెఱింగించి యమ్మంత్రి యధిపుగాను చు
నరిగె రత్నావతి నియెడు పురమునకును" (2-88)

చెవుల ప్రక్కన పువ్వులుంచి ఆమె తన ఊరిపేరు కర్ణోత్పలం అని తెలిపింది. పుష్పాలు పళ్ళతో కొరకటం ఆమె తండ్రి దంత ఘాతకుడు అనే మంత్రి అని తెలపటానికి. పద్మాలు కాళ్ళకింద వేసి తొక్కింది అంటే ఆమెపేరు పద్మావతి. కుచాల మీద అదమటం ఆమెకు రాకుమారుడే ప్రాణనాథుడని చెప్పటం కోసం. వణకటం తన వెంట రమ్మనమని సూచించటం. తల కదిలించటంవల్ల రహస్యంగా రమ్మనమని చెప్పినట్లైంది. ఈ విధంగా

ఆమె భావాలను సంజ్ఞలద్వారా ఎట్లా తెలిపిందో మంత్రి కుమారుడు రాజుకు విశదీకరించి చెప్పాడు.

రాజకుమారుడు, మంత్రి ఇద్దరూ ఒక భూసుర వృద్ధాంగనను పంపి తమ గురించిన వివరాలను మంత్రి కుమార్తె పద్మావతికి చెప్పుమన్నారు ఆ పద్మావతి మళ్లీ సైగతో చేసింది.

"ఆ విధమా నిరోయతో రయంబున నేగి రహస్య వేళ ప..
ద్మావతి గాంచి రాజసుతుఁడాడిన మాటల భంగి చెప్పఁబ
ద్మావతి ఘుశ్రష్ట లిప్త (?) ఘన సారకరంబిల గండుపాళికల్
వాచిరి వేసినన్ జరఠయామ విలోచన వచ్చి యుంకెనయ్యె" (2-90)

ఆ వృద్ధాంగన చెంపపైన పాచిశీగ కర్పూరం కలిపిన రసంలో ముద్రలు వేసింది. పద్మావతి తనపై అలిగి చెంప దెబ్బ వేసిందని భ్రమించిన ఆ వృద్ధురాలు తిరిగి వచ్చి. ఆమె నాపై ఎప్పుడు అలుగలేదు పైగా కొట్టిందని చెంప చూపించింది. దీని మంత్రి కుమారుడు –

తే. "కాను పంపదె శుక్ల పక్షంబు పదియు
దివసముల దాక నిచట కేతేర వలదు
దనుచు ఘన సార యుతమ ముద్రహస్తములను
సొంక్కు చేసిన యదిగాని చెరపు గాదు." (2-93)

శుక్లపక్షం కాబట్టి పదిరోజుల దాకా రావద్దని ఆమె చేష్టల కర్థం అని వివరించాడు. మళ్లీ పదిరోజుల తరువాత ఆ ముసలి దూతికను పంపించారు.

క. "అమ్మగువ కుంకుమలదుచు

నమ్మునయసలి యురమునందు నంకిలములుగా

ముమ్మడి రేఖలు నిలుపుచు

బొమ్మన్నను వచ్చి నపులి పుట్రుని కనియెన్" (2-95 )

మళ్ళీ వచ్చి పద్మావతి నోరు విప్పలేదని అనపొట్టమీద కుంకుమ అక్షి వేళ్ళతో గీతలు గీసిందని చూపించింది. రాకుమారుడు ఆశ్చర్యపోయాడు. కాని మంత్రి కుమారుడైన -

వ. "బుద్ధి శరీరం ఓట్లని యె యుట్లేల పరవశుండు ప్రేతవి తారకుస్థలను దివస త్రయానంతరంబునం జను తెమ్మని పట్టించు మనిన నర్థాంగీకారంబున నుండె నంత" (2-97)

అని చిక్కు విప్పి చెప్పాడు. మళ్ళీ మూడు రోజుల తర్వాత వాళ్ళు రాతికేసు పంపించారు. పద్మావతి - పొత్తి చేరిచ్చి యిరాయ అని అడుమీద వ్రేలించి దించి ఆ ముదుసలిని పంపించింది. (2-98)

సూర్యోదయమయింటూకా, మధ్యరాత్రి అయిన తర్వాత రమ్మని దీని అర్థంగా తెల్సుకొని ఆ రాకుమారుడు వెళ్ళి కేళి సలిపాడు. ఈ కథ బేతాళుడు విక్రమార్కునికి చెప్పినది. ఈ బేతాళ కథలలో ప్రతి కథ చివర ఒక చిక్కు ప్రశ్న వేస్తాడు బేతాళుడు విక్రమార్కుడు సరైన సమాధానమే చెప్పాలి వివరించాలి. ఆ సమాధానం విన్నదాని కన్నా ఆ వివరణాలు పాఠకులకు మెదడుకు మేతలాంటివి. ఇవన్నీ కథన చమత్కారాలే.

(2) ఒక దొంగ ఒక యువతిని ఓలి ఇచ్చి వివాహమాడతాడు. సంతానం పొందక ముందే ఆ దొంగ చనిపోతాడు. చనిపోయేముందు

ఒక బ్రాహ్మణుని ద్వారా గర్భవతియై సంతానాన్ని కని నాకు సద్గతులు కల్పించమని కోరి అట్లా చేస్తానని మాట తీసుకొని మరణిస్తాడు. ఆమెకు అట్లా చేయడం ఇష్టంలేదు అయినా భర్తకు ఇచ్చిన మాట ప్రకారం గూఢంగా ఒక విప్రుని కూడి కుమారుని కంటుంది. కాని పెంచకుండా వదలి వేస్తుంది. ఆ పిల్లవాణ్ణి సంతానహీనుడైన ఆదేశపు రాజు చేరదీసి పెంచి రాజ్యానికి రాజును చేసి మరణిస్తాడు. అప్పటికి అతని జన్మకు కారకుడైన బ్రాహ్మణుడు కూడ మరణిస్తాడు. తన జన్మవృత్తాంతం ఎరుగని ఆ కొడుకు రాజే తన తండ్రి అనుకొని, తండ్రికి మోక్షం కలిగించాలనుకొని పిండం పెడతాడు.

హస్తములు పిండభుక్తికి
శక్తముగా మూడు దోఁచె జనపతి సుతుఁడే
హస్తమున నిడుదునో యని
నిస్పృహుడయి నిలువలేక నివ్వెఱపడియెన్ (2-274)

అప్పుడు బేతాళుడు ఈ కథను చెప్పి అతడు ఏ చేతికి పిండాన్ని అందించాలి అని ప్రశ్నిస్తాడు. పిండం కోసం మూడు చేతులు వచ్చాయి వాటిలో ఒకటి పెంపుడు తండ్రి రాజుది, రెండోది బీజదాయి బ్రాహ్మణునిది. మూడవది దొంగ చేయి (తల్లిని పెళ్లిచ్చి వరించిన వాడు). దొంగకే పిండం పెట్టాలని తీర్పునిస్తాడు. అసలు తండ్రి తల్లికి భర్త అయిన వాడే. అతనికి ఇతను క్షేత్రజుడు అనే కుమారుడు. ప్రశ్నకు చిక్కు విడిపోయింది. శాస్త్ర ప్రకారం చిక్కు విడదీశాడు విక్రమార్కుడు.

ఒకే పద్యంలో కథనంతా చెప్పి చిక్కు సమస్యను కూడ ఇచ్చి నైతే ఇలాగ చమత్కారాన్ని చూపించాడు ఎర్రయ. ఎర్రయకు

కథలను వేగంగా వినిపించటమే ముఖ్యం. ఎక్కడా ఆపకుండా కథలను గుదిగుచ్చి చెప్పారు ఈ కవి. వర్ణనల జోలికి వెళ్ళే సమయం లేనందువల్ల ఉక్తి చమత్కారం, అలంకారిక చమత్కారాల జోలికి వెళ్లడు.

సీ. "బ్రహ్మస్థలాగ్రహారమున విష్ణుస్వామి
సుతులు నల్వురు భూమిసురులు నలిరి
వచ్చుచుగా నొక యోగి వరునిచే సంజీవ
నాది విద్యలు నేర్చి యడవిలోన
నొకట సింహము చచ్చియున్న నందొకరుండు
నస్థులు గూర్చె నానంతర నొకండు
చర్మంబు గప్పె మాంసమును రక్తంబును
బుట్టించె, బ్రాణంబు బోసె నొకడు
ఒట్లు నలువురు దయ విద్యతెలుగకారకు
నాచరించిన గేసరి లేచి వారి
నలువురను బట్టి తినియె నా క్షణమె యడంగ
వీరిలోన బాపి యెవ్వండు విక్రమార్క" (2-287)

కేవల జంతువైన సింహానికి ప్రాణం పోసినవాడే పాపాత్ముడని విక్రమార్కుడు వివరించాడు.

(3) సోమప్రభ అనే కన్యకథలో శివాలయంలో ఆమె సోదరుడు భర్త మరణిస్తారు. ఆమె కూడా ఆత్మహత్యకు పాల్పడుతుంది. కాళికాదేవి ప్రత్యక్షమై ఆ ఇద్దరికీ ప్రాణాలు ఇస్తాను; వారి శిరస్సులను వారి మొండేలకు

కలవమని చెప్తుంది. సాయుత్రుడు పొరపాటున ఒకరితల ఒకరికి అతికిస్తుంది. ఇద్దరు బ్రతుకుతారు.

క. "పెనిమిటి తల, యనుజునకును
పెనిమిటికిని ననుజు తలయు పెరసినవారు
బిట్టున లేచి నిల్చిరిద్దఱు
వనరుహ ముఖి యెఱుగు పడియె వరుడెవ్వండో" (2-179)

అని బేతాళుడు అడిగిన చిక్కు ప్రశ్నకు "సర్వస్య గాత్రస్య శిరః ప్రధానం" అని తలను బట్టే భర్తను నిర్ణయించుకోవాలని బదులు చెప్పాడు విక్రమార్కుడు.

(4) మందారవతి అన్న యువతిని వివాహం చేసుకోవాలని ముగ్గురు బ్రాహ్మణులు వెళతారు. ఇంతలో ఆమె మరణిస్తుంది. ఆమె ఎడబాటు సహించలేక ఒకడు ఆమె అస్తికలను తీసుకొని కాశీకి వెళ్తాడు. ఒకడు కాటిలోనే బూడిదకు భక్తితో కాపలా ఉన్నాడు. మరొకడు దేశాంతరం వెళ్ళి సంజీవని విద్య నేర్చుకొని వస్తాడు. ముగ్గురు కలిసి ఆమెను బతికిస్తారు. ముగ్గురిలో ఆమె భర్త ఎవరని బేతాళుడు విక్రమార్కుని అడిగాడు. ఈ చిక్కుకు విక్రమార్కుడే విడదీశాడు. అస్థికలు తీసికొన్నవాడు పుత్రుడు, ప్రాణం పోసిన వాడు తండ్రి, బూడిదకు కాపున్నవాడు భర్త (సకలనీతి కథా నిధానం 2-114 టు 120) అని చిక్కు సమస్యను పరిష్కరించాడు.

(5) బేతాళుడు చెప్పిన మరొక చిక్కు సమస్యల కథ (2-162 టు 169) భోజన సంగుడు, నారీసంగుడు, శయ్యా సంగుడు అనే ముగ్గురు సోదరులు రాజు దగ్గరకు వెళ్లారు. భోజన సంగునికి రాజు షడ్రసోపేతమైన భోజనం పెట్టిస్తారు. ఆ అన్నం కమురిన వాసన వచ్చిందన్నాడు అతడు. రాజు

విచారించగా ఆ ధాన్యం శ్మశాన భూమిలో పండించిందని తెలిసింది. నారీ సంగునికి ఒక స్త్రీతో పాన్పు దగ్గర చూపించారు. పాన్పు చేరే సమయానికి ఆమె మేకవాసన వస్తున్నదని ఆమెను తిరస్కరించాడు. రాజు విచారిస్తే ఆమె మేకపాలు తాగి పెరిగిందని తెలిసింది.

శయ్యా సంగునికి మెత్తనైన పాన్పు వేయగా వాడు పడుకొన్నాడు ఆ పాన్పు కింద ఒక వెంట్రుక ఉన్నది. అది తన శరీరానికి ఒత్తుకుంటున్నది అన్నాడు. ఈ ముగ్గురిలో అతి సుకుమారుడెవ్వరు! అని భేతాళుడు ప్రశ్నించాడు. మొదటి ఇద్దరూ బుద్ధి కుశలతతో లోపాలను గుర్తించారు. శయ్యా సంగుడే సుకుమారుడు. అతని శారీరక సుకుమారత్వమే లోపాన్ని గుర్తించేలా చేసింది. అని తీర్పు ఇచ్చాడు విక్రమార్కుడు.

౨. ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం:

పురుషులు వివిధంగా స్త్రీలకు లొంగి ఉంటారని ఈ పద్యంలో చెప్పాడు కవి.

"హరుఁడును హరియును నజుఁడును
శిరముల నురమునను వదన సీమల యందున్
తరుణులఁ దాల్చిరి పాయక
నరులెంతటి వారి పాయు నారీజనులన్" (1-15)

ఇందులో ఉక్తి వైచిత్రిలో కూడిన చమత్కారం ఉంది.

౩. ఆలంకారిక చమత్కారం:

క:: కనుమరి లోయుప్పుఁ బిందుం

బనలయములోఁ గాచి నీటఁ నార్చిన ఖంగనే
దిననాథుఁడస్త మించిన
వనరుహముల నెగయు వలిరవంబు చెలఁగన్" (1-96)

సూర్యాస్తమయ వర్ణన సందర్భమిది ఉత్ప్రేక్షాలంకార పూర్వక చమత్కృతి ఇది. లోహపు గుండును అగ్నిలోనుండి తీసి నీటిలో చల్లార్చిన విధంగా సూర్యుడస్తమించాడట. సూర్యాస్తమయం కాగానే ఎండ వేడిమి పోగానే పక్షులన్నీ చెట్లనుండి ఒకసారి పైకెగిరి ఆనందంలో కేరింతలు సల్పినాయి. ఇది ఆలంకారిక చమత్కృతి.

(2) స్త్రీల మనస్సులు తెలుసుకోవటం కష్టమని కవి చమత్కరించాడీ క్రింది పద్యంలో.

క." నరలిఖితంబులు చదువను
పరిమళముల దయగట్టఁ బవనము మరువన్
సురపథముఁ గాలువ వల్లునుఁ
దరుణుల చిత్తంబు తెలియఁ దరమె జలంపన్" (3-10)

# 7. ముగింపు

ఈ సిద్ధాంత గ్రంథం ప్రక్రియా పరమైన విమర్శకు సంబంధించినది. విషయం ప్రాచీన సాహిత్యానికి సంబంధించినది. 15వ శతాబ్ది తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలకు ఆలవాలమైనది. ఆ యుగకర్త అయిన శ్రీనాథుడు స్వయంగా అనేక ప్రక్రియలను చేపట్టాడు. ఆ యుగంలో ఉవ్వెత్తున ప్రచారాన్ని సంతరించుకొన్న ప్రక్రియలలో చెప్పుకోదగినది కథాకావ్య ప్రక్రియ.

అన్ని కావ్యాలకు కథ అవసరమే. కేవల కాలక్షేపం కోసం జనసామాన్యాన్ని ఆశ్చర్యవిభ్రమాలతో ఆకట్టుకోగలిగిన '... కలియుగ, పావన భూపాల కథలు బంధుర కావ్య, శ్రీ వెలయగ ...' (సకలనీతి కథానిధానం ఆ.1 - పద్యం19) ఆంధ్ర భాషలో కావ్యాలను రచించారు కవులు.

బామ్మలు, నాయనమ్మలు, తాతమ్మలు, అమ్మమ్మలు, జేజెమ్మలు, కాకమ్మలు మునిమాపువేళ ముంగిళ్ళలో మనుమలను, మనుమరాండ్రను కూర్చోబెట్టుకొని వారికి సంభ్రమాశ్చర్యాలు కలిగే విధంగా కథలు చెప్తుంటారు. ఆ కథలద్వారానే నీతులు ఉపదేశిస్తుంటారు. విదేశీయులు వీటిని గ్రాండ్‌మా టేల్సు (Grandma tales), ఓల్డ్ వైఫ్స్ టేల్స్ (old wives tales) అన్నారు. 15వ శతాబ్దంలోనే జక్కన కవి వీటిని వృద్ధవనితా కథలు అన్నాడు.

"మగడు చన్నదెసకు మనసును జనియున్న
చెయ్యి వెలుగు పడిన చెవ్వుల పారని
వృద్ధ వనిత కథలు వెడవెడ నూకొంచు
నుండి వగల నాగిలి యుత్పలాక్షి"

(జక్కన విక్రమార్క చరిత్రము : 6-113)

ఇటువంటి కాలక్షేప కథలన్నీ ఎక్కిపేర్చి కావ్యలక్షణాలను ఆపాదించి వాటిని రాయటం వల్ల, ఈ కథలకు కావ్యత్వం సిద్ధించింది. సాధారణంగా వీటి లోని విషయం మనుష్యులు, జంతువుల మొదలైన పాత్రలకు సంబంధించి ఉంటుంది. జంతు జాలాలకు మానవత్వం ఆపాదించి రాజనీతిని నీతిని సామాజికాంశాలను కూరుస్తూ కథాకథనం జరుగుతుంది. సాహిత్యంలో ఈ కథాగుచ్ఛాలు కథాకావ్యాలుగా ప్రత్యేక ప్రక్రియగా ఏర్పడినాయి. తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలకు శ్రీనాథయుగం ఆలవాలమైంది. అట్లాగే కథాకావ్య ప్రక్రియకు కూడ. కథాకావ్యాలు ప్రత్యేక ప్రక్రియగా గుర్తింపు పొందటానికి ప్రధానహేతువు అవి జాతీ వార్తా చమత్కారాలకు ఆలవాలం కావటం. జాతీ వార్తా చమత్కారాల శ్రీనాథుని చాటువులలో పుట్టి పెరిగి అనంతర కాలంలో ఒక ప్రస్థానంగా రూపు దిద్దుకున్నది. అందువల్ల కథాకావ్యాలలోని జాతీ వార్తా చమత్కారాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయవలసిన ఆవశ్యకం ఏర్పడింది.

ఈ అధ్యయనంలో కథాకావ్య ప్రక్రియలో కావ్యాలు అధికంగా వెలువడిన శ్రీనాథయుగాన్ని గ్రహించి ఆయుగంలో వెలువడిన కథాకావ్యాలలో జాతీ వార్తా చమత్కార ప్రయోగం ఏవిధంగా జరిగిందో విశ్లేషణాత్మకంగా అనుశీలించటం జరిగింది.

ఈ సిద్ధాంత గ్రంథంలోని విషయం ఏడు అధ్యాయాలుగా విభజించబడింది.

మొదటి అధ్యాయం 'పరిచయం'లో పరిశోధనకు ఎంచుకొన్న విషయాన్ని పరిచయం చేసి దాని పరిధిని వివరించాను. శ్రీనాథుని కాలం నాటి

ఆరు కథాకావ్యాలు వాటిలోని ఇతివృత్తాన్ని స్థూలంగా పరిచయం చేశాను.

రెండవ అధ్యాయం 'కథాకావ్యాలు' లో కథాకావ్యాలు - ఆవిర్భావం, వికాసం, సంస్కృత కథాకావ్యాలు, తెలుగు కథాకావ్యాలు గురించి వివరించాను. కథాకావ్య లక్షణ నిర్దేశం చేశాను.

మూడవ అధ్యాయం 'జాతివార్తా చమత్కారాలు: సిద్ధాంత చర్చ' లో జాతివార్తా చమత్కారాల ప్రస్తావన, జాతి శబ్దవ్యుత్పత్తి, జాతి శబ్దాన్ని లాక్షణికులు ప్రయోగించిన తీరు, విమర్శకులు విమర్శించిన వైనం; వార్త శబ్ద వ్యుత్పత్తి, వార్తకు వివిధ విమర్శకులిచ్చిన అర్థాలు వివరణాలు, జాతి వార్తల మధ్య భేదం, తెలుగు కావ్యాలంకారికుల్లో చమత్కార ప్రసక్తిని వివరించాను.

నాలుగవ అధ్యాయంలో శ్రీనాథయుగపు కథాకావ్యాలలోని జాతి చిత్రాను విశ్లేషించి ప్రదర్శించాను.

అయిదవ అధ్యాయం శ్రీనాథయుగపు కథాకావ్యాలలో వార్తా చిత్రాను ప్రదర్శించాను.

ఆరవ అధ్యాయంలో శ్రీనాథయుగపు కథాకావ్యాలలోని చమత్కార ప్రయోగాన్ని విశ్లేషించి ప్రదర్శించాను.

# ఉపయుక్త గ్రంథ సూచి

## తెలుగు


1. *ఆంధ్రమహాభారతము*. నన్నయ.

2. *ఆముక్తమాల్యద*. శ్రీకృష్ణదేవరాయలు.

3. ఆరుద్ర. 1966. *సమగ్ర ఆంధ్ర సాహిత్యం*. (10వ సంపుటం). మద్రాసు: యమ్. శేషాచలం అండ్ కంపెనీ.

4. కనకదుర్గ, జె. 1992. *కొఱవి గోపరాజు సింహాసన ద్వాత్రింశిక: మధ్యయుగ జనజీవనం*.

5. కామేశ్వరరావు, R.L. 1987. *మహాకవి రఘునాథ భూపాలుడు*. హైదరాబాదు: రచయిత.

6. *కావ్యాలంకార సంగ్రహము*. రామరాజభూషణుడు.

7. *కుమార సంభవము*. నన్నెచోడుడు.

8. కులశేఖరరావు, M. 1975. *చేమకూర కవితా వైభవం*. సికింద్రాబాదు: యువభారతి.

9. గంగప్ప, యస్. 1972 'వాల్మీకి చరిత్ర - రఘునాథరాయల రచనారీతులు' *ఆంధ్రప్రభ*. ఆదివారం 9-7-1972.

10. చంద్రశేఖర రెడ్డి, రాచపాలెం. 1992. *ప్రాచీనాంధ్ర కవుల సాహిత్యాభిప్రాయాలు - అభిరుచులు*. హైదరాబాదు: తెలుగు అకాడమి

11. చిన్ని కృష్ణయ్య, దేవళ్ళ (సం). 1982. *కువలయాశ్వ చరిత్రము*. (సవరం చిననారాయణ కవి). హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

12. తిరువెంగళాచార్యులు, వేదాల. 1964. 'చేమకూర వెంకటకవి'. *విజ్ఞాన సర్వస్వము* (*తెలుగు సంస్కృతి*). హైదరాబాదు: తెలుగు భాషా సమితి

13. దుర్గయ్య, పల్లా. 1968. 'పీఠిక'. *జక్కనకవి విక్రమార్క చరిత్రము*. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. (పుటలు 1-47)

14. ధర్మారావు, టాపీ. 1968. విజయవిలాసము హృదయోల్లాస వ్యాఖ్య. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

15. నాగయ్య, జి. 1983. తెలుగు సాహిత్య సమీక్ష. (ద్వితీయ భాగం) తిరుపతి: నవ్యపరిశోధక ప్రచురణలు.

16. బైచరాజు. పంచతంత్రము

17. భూమయ్య, అనుమాండ్ల. 1983. కొఱవిగోపరాజు సాహిత్య విశ్లేషణ. హనుమకొండ: శ్రీమతి లక్ష్మి. A., 6856. లష్కర్ బజార్

18. మాధవరావు, విన్నకోట. 1976. కథాకావ్యాలు. గుడివాడ: రసోదయ ప్రచురణ.

19. రాజవాహన విజయము. కాకుమాని కవి

20. రాజేశ్వర శర్మ, అమరేశం. 1980. 'దండి కావ్యాదర్శమేమి?' విమర్శిని (పరిశోధన పత్రిక: 5). నవంబరు 1980.

21. రామకృష్ణశర్మ, గడియారం. 1982. 'పీఠిక'. కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశిక. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. (పుటలు i-ix)

22. రుక్మాంగద చరిత్ర. ప్రౌఢకవి మల్లన.

23. లక్ష్మీనరసింహారావు, పుయ్యూరు. 1988. కువలయాశ్వచరిత్రము: ఒక పరామర్శనము. సెలపాడు: ఇందుమౌళి గ్రంథమాల

24. ఆకానందం, జంగా. 1993. చేమకూర వెంకటకవి సారంగధర చరిత్ర సమగ్రసమీక్ష. గుంటూరు: రచయిత.

25. వరాహపురాణము. నంది మల్లన, ఘంట సింగయ

26. వాల్మీకి చరిత్ర. రఘునాథ నాయకుడు

27. విజయవిలాసము. చేమకూర వెంకటకవి.

28. వెంకటరమణ, పమిడిపాటి. 1962. 'రఘునాథ రామాయణము'. భారతి. సంపుటి 39, సంచిక 10. అక్టోబరు 1962.

29 వెంకట రామరాజు, కలిదిండి. 1983. విజయవిలాసానుశీలనము. భీమవరం: రచయిత

30. వెంకటరావు, నిడుదవోలు. 1960. *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయము*. మద్రాసు: మద్రాసు విశ్వవిద్యాలయం.

31. వేంకట సుబ్బరామశాస్త్రి (తెలుగు వ్యాఖ్యాత). *మనుస్మృతి*. (కుల్లూక భట్టు అర్థ ముక్తావళీ వ్యాఖ్యాన సహితము). మద్రాసు: బాలసరస్వతీ బుక్ డిపో. (1928వ సంవత్సరపు వావిళ్ళ వారి ప్రతికి పునర్ముద్రణం)

32. *వైజయంతీ విలాసము*. సారంగు తమ్మయ్య.

33. *శబ్దరత్నాకరము*. బహుజనపల్లి సీతారామాచార్యులు.

34. శివకుమార్, హరి. 1973. *కేతన*. వరంగల్లు: శ్రీకృష్ణ ప్రచురణలు.

35. *శ్రీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము*. గణపవరపు వేంకటకవి. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు. (1977) సం. వేదం వేంకటరాయ శాస్త్రి.

36. శ్రీరామచంద్రుడు పుల్లెల (వ్యాఖ్యాత). 1979. *కావ్యాలంకారః*. హైదరాబాదు: రచయిత.

37. సుందర రామయ్య 1990. *భారతీయ వారసత్వ సంస్కృతి*. హైదరాబాదు: తెలుగు అకాడమి

38. సుజాతారెడ్డి, ముదిగంటి, గోపాలరెడ్డి, ముదిగంటి. 1986. *సంస్కృత సాహిత్య చరిత్ర*. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.

39. సుబ్రహ్మణ్యం, జి.వి. 1991. *సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు*. హైదరాబాదు: తెలుగు అకాడమీ

40. సూర్యనారాయణశాస్త్రి, మల్లాది. 1982 a *సంస్కృత వాఙ్మయ చరిత్ర. ప్రథమ సంపుటము* హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు.

41. సూర్యనారాయణశాస్త్రి, మల్లాది. 1982 b. *సంస్కృత వాఙ్మయ చరిత్ర. ద్వితీయ సంపుటము*. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు.

42. సూర్యనారాయణ శాస్త్రి, సన్నిధానము (వివరణ కర్త). 1987. *కావ్యాలంకార సంగ్రహము (నరస భూపాలీయము)* (ఆరవ ముద్రణము) మచిలీపట్టణము: యం. శేషాచలం అండ్ కంపెనీ (ప్రథమ ముద్రణ 1945)

43. *సూర్యరాయాంధ్ర నిఘంటువు* (తృతీయ సంపుటము)

44. హనుమంతరావు, పొన్నెకంటి. 1982. ఆంధ్ర సాహిత్యము – చమత్కార వైభవము.
గుంటూరు: మారుతీ బుక్ డిపో

45. హరిశ్చంద్రోపాఖ్యానము. శారద.


## సంస్కృతం


46. అగ్నిపురాణమ్.

47. అథర్వవేదం.

48. అర్థశాస్త్రమ్. కౌటిల్యుడు

49. ఋగ్వేదం.

50. ఔచిత్య విచార చర్చ. క్షేమేంద్రుడు.

51. కాదంబరి. బాణ భట్టు.

52. గురుబాల ప్రబోధికా

53. చమత్కార చన్ద్రికా. విశ్వేశ్వర కవిచంద్రుడు.

54. తైత్తిరీయ బ్రాహ్మణమ్.

55. దండి. కావ్యాదర్శః

56. నానార్థ రత్నమాలా.

57. భట్టి కావ్యం. భట్టి.

58. భామహుడు. కావ్యాలంకారః

59. మనుస్మృతి

60 మమ్మటుడు. కావ్యప్రకాశికా

61. వాచస్పత్యమ్. తారానాథ వాచస్పతి. The chowkhamba sanskrit series Varanasi. (1962)

62. శబ్దకల్పద్రుమః. రాజా రాధా కాన్తదేవ. The chowkhamba sanskrit series Varanasi (1961).

63 సరస్వతీ కంఠాభరణమ్. భోజదేవుడు.

## ఇంగ్లీషు

64. English Sanskrit Dictionary. Monier Williams.

65. Haughton, G.C. (Tr.) 1982. Manava Dharma sastra OR The Institutes of Manu. (4 IK Edn.). AES Reprint of Haughton's 1825. New Delhi: Asian Educational services.

66. Raghavan, V. 1973. Studies on some concepts of the Alamkāra Śāstra. Madras: The Adayar library and Research centre, The Theosophical society.

67. The students' sanskrit-English Dictionary. V.S. Apte.